ఆంధ్రభాషాభివర్ధనీ ప్రచురణము -1.

ఆంగ్లేయ రాజ్యాంగ నిర్మాణచరిత్ర

::0::

ప్రథమ భాగము.

మదరాసు గవర్నమెంటు ట్రాన్స్లేటరుగారగు

గోటేటి కనకరాజు బి. ఏ, బి. ఎల్., గారిచే

రచియింపబడి

:0;

ఆంధ్రభాషాభివర్ధనీ సంఘము (లిమిటెడ్) వారిచే

ప్రకటింపబడియె.

1910

కృష్ణాస్వదేశీ ముద్రాక్షరశాల

మచిలీపట్టణము.

మూల్యము 1—4—0

గురుభ్యోన్నమః

లోకోపకార దీక్షారతుడును

ఆంధ్రగద్య కవితాపితామహుండును

అశుద్ధచారిత్ర మహామహిముడును

ఏకేశ్వర మానసికారాధనా ప్రతిపాదకుండును

అనాథ సుందరీ శోకాపనోదకుండును

ప్రభుప్రసాదిత రావు బహద్దరు బిరుదాంకితుడును

అస్మజ్జ్ఞానదాన గురుడును

నగు

కందుకూరి వీరేశలింగం పంతుల వారికి

గురుదక్షిణగా

నీగ్రంథము సమర్పింపఁబడెను

విషయసూచిక

::o::

ఉపక్రమము.

హిందూదేశము విశుద్ధస్వరాజ్యభాగ్యము ననుభవించిన పూర్వకాలము నందు మతసాంఘికి రాజకీయాచారములు శ్రుతిస్మృత్యనుసారములుగా రాజులచేఁ బాలింపబడుచుండినవి. పారమార్థిక విషయమునమనలో సనాతనముగ స్థిరపడిన మూలసిద్ధాంతములు జనులలో నాచంద్రార్కముగ వర్థిల్లునట్లు జాగరూకులై యప్పు డప్పుడు శిష్టులు ప్రాచీనాచారములను మార్చుకొని నూతనాచారముల నవలంబించి పురోవృద్ధికి మార్గప్రదర్శకులగుచుండిరి. స్వదేశరాజులపాలనమునకు భంగము కలుగనియెడల మనయాచారము లిట్లు కాలానుగుణ్యములుగమారి దేశాభివృద్ధి కనుకూలసాధనములుగా నమిరియుండును. మన దేశమందు క్షాత్రసంపద యంతరించి విద్యాసంపద వృద్ధియగుట వలన విదేశరాజులపాలనము సంప్రాప్తమై పారతంత్ర్యము సిద్ధమయ్యెను. మహమ్మదీయుల రాజరికము మన దేశమున స్థిరపడిననాటనుండి నేటివఱకును రాజులు మనమత సాంఘికాచారములను బ్రజలకు విడిచిపెట్టి తమకు యుక్తమని తోఁచినట్లు రాజ్యతంత్రమును మార్చుకొని దేశమును బాలించుచున్నారు. అందుచేఁబూర్వము రాజులచే వహింపఁబడిన దేశాచార సంరక్షకభారము ప్రజలపైఁబడెను. విలక్షణాచారాభిమానులగు విదేశరాజులకాలములోవారు స్వదేశాచారముల విషయమున జోక్యముపుచ్చుకొనకపోవుట మన దేశమునకు క్షేమకరమని చెప్పుటకు సందేహములేదు. అయినను, ధర్మమురాజానుమతముగ జరుగవలసినదగుటచేతను, బరిపాలకు లవలంబించిన మహమ్మదీయ క్రైస్తవమతముల వ్యాప్తికొఱకై మతప్రవర్తకులు దొరతనమువారి బలమునూఁతగొని తీవ్రసంకల్పులై ప్రయత్నములు చేయుచుండుటచేతను, పారతంత్ర్యదైన్యోపహతులగు హిందువులు విదేశవిలక్షణాచార సంసర్గము చేరకుండఁ దమ యాచారములను గాపాడుకొనుటకే పరితపించవలసినవారైరి. సముద్రయానము నిషేధింపఁబడుటచే విదేశవాసుల యాచారపరిజ్ఞానమునకు దూరగులైరి. విలక్షణాచారవంతులగు విదేశరాజులుతమ మతసాంఘికా

చారములకు విరోధులుగఁ గన్పట్టుటచే వారి సంసర్గము వలన మనదేశస్థులాచారవిషయములందు లాభము నొందఁ జాలకపోయిరి. ప్రాన్స్ రాజ్యనిపాతకాలమున, నాదేశవాసు లవలంబించిన నిర్మూలసంస్కార ప్రయత్నము లాంగ్లేయులకుఁగూడఁ బ్రాకుననిభయభ్రాంతులై యాంగ్లదొరతనమువారు స్వదేశరాజకీయ సంస్కారముల మాట కట్టిపెట్టి వానినిగూర్చి తలపెట్టినవారిని ఘోరశిక్షల పాలుచేయుటకు శాసనములను జేసి, తమ కున్న రాజ్య పద్ధతులను గాపాడుకొనుట కెన్నియోపాట్లుపడిరి. ఆకాలముననట్టి నిర్బంధన శాసనము లవసరములని ప్రజలు సహించియూరకుండిరి. ఇట్లు ప్రబలమగు దేశోపద్రవము తటస్థించి నప్పుడు జనులను భయకంపము లావహించి, కాలానుగుణ్యముగఁ జేసికొనవలసిన సంస్కారముల విషయమున వివేకమును జంపివేయును. ఈకారణములచే ననేక శతాబ్దములనుండి మనయందాచారములలో నివృత్తిధర్మము మితిమీఱివృద్ధియై మనదేశమును శ్రేయోభివృద్ధులకు దూరము చేసినది.

ఆంగ్లేయులు మనదేశమునందు నెలకొల్పిన రాజ్యతంత్రము కొనసాగుటకు మనదేశస్థుల కాంగ్లవిద్య నేర్పుట యావశ్యకమైనందున దొరతనమువారు విద్యావిషయమునఁ బనికలుగఁ జేసికొని యాంగ్లవిద్యాభ్యాసము వృద్ధిచేసిరి. రాజసంరక్షణము లేక స్వదేశవిద్య నానాటికి క్షీణదశకు వచ్చినది. విదేశచారిత్రపరిశ్రమము చేసిన యాంగ్లవిద్యామహితులు మన యాచారములను మార్చి దేశము నభివృద్ధికిఁ దీసికొనివచ్చుట కనేక ప్రయత్నములు చేయుచున్నారు. కాని, వర్తమానస్థితి గతులను బట్టి సువ్యక్తములుగాఁ గనఁబడు నాచారలోపములను మాత్రము వీరు గణనచేయుచుందురు స్వదేశవిద్యావివేకములేనివారగుటచే వీరు సంస్కరింపఁదలఁచిన యాచారములు మన మతాచారములకు మూలబీజములుగల శ్రుతిస్మృతి ధర్మములను గాపాడుటకుఁ గాలగతిననుసరించి పుట్టినవని గాని, అట్టి ప్రధానప్రయోజనమునకు భంగము లేకుండ సంస్కరించుట యావశ్యకమని గాని వీరు తలపెట్టరు. అందుచే వీరు సంకల్పించిన సంస్కారములు దేశాచారముల పూర్వసందర్భములను జెడఁ

గొట్టు స్వభావము గల్గివై సామ్రాజ్య విప్లవకారుల నిర్మూలప్రయత్నము లను బోలియుండును. ఆంగ్లేయుల గ్రంథపరిశోధనమువలనను, వారి యాచారపరిచితి వలనను, వీరికిఁబట్టుపడిన స్వదేశాచార విలక్షణములగు విదేశాచార ధర్మములకు మీరు ప్రాముఖ్యతనిచ్చి సంస్కారపద్ధతులనల్లుదురు. పాదులేనిబీజము వర్థిల్లదుగనుక నట్టి విదేశధర్మముల యభ్యాసమెరుగని మనదేశీయులందీసంస్కారబీజములు నాటుకొనక వ్యర్థములగుచున్నవి. స్వధర్మస్వదేశాచారపరిజ్ఞానము మన యాంగ్లవిద్యార్థికుల కావశ్యకమైయున్నది.

ఇట్లనుటచే సంస్కార ప్రయత్నముల నొల్లని హిందూజన సామాన్యమునకు స్వధర్మ విజ్ఞాన మున్నదని నా యభిప్రాయముగాదు. మన సాంఘికాచారములం దెన్నిలోపములు వచ్చిచేరినను, నట్టిలోపము లీయాచారములకు జీవకళనిచ్చు మూలధర్మములు పెంపొందచుండ నణగుపెట్టఁగలవుకాని వానిబీజములను జంపఁజాలవు. అందుచే నిట్టి మూలబీజములు పామరులయందు సంకుచితముగను (Limited) పండితులయందు విపులముగను (Enlarged) నాటియుండును. పండితపామర సామాన్యముగ నందఱును నూతన సంస్కారపరుల వర్తమాన ప్రయత్నములకు సుముఖులు కాకపోవుట కిదియే ప్రధానకారణము. పామరజను లీ సంస్కర్తలమాట చెవిని బెట్టక పోవుటకుఁ దగుకారణములను వాగ్రూపమున స్పష్టపఱచుటకు శక్తులుకాక వారినాదరింపక పండితుల యభిప్రాయము నాశ్రయించుకొని యుందురు. అందుచేస్వధర్మవేదులగు మన పండితులకు విదేశచారిత్ర పరిజ్ఞానమావశ్యకమై యున్నది.

వర్తమానస్థితియందు విద్యార్థికులు సంస్కృత భాషాభ్యాసముచేసి స్వధర్మ స్వదేశాచార పరిజ్ఞానమును సంపాదించుకొనుటయు, స్వధర్మసంవేదులగు పండితులాంగ్ల విద్యాభ్యాసముచేసి ప్రపంచజ్ఞానమును సంపాదించుకొనుటయు దుస్సాధ్యమని చెప్పనక్కఱలేదు. ఉభయభాషా బోధకములగు విద్యాలయములు బయలుదేరవలెను. ఉభయనాగరికతా ప్రతిష్ఠాపనాచార్యులై దేశభక్తులు మార్గము చూపి మనదేశముయొక్క పునరభివృద్ధికి దారి తీయవలెను.

ఇంతియకాక మనవిద్యాధికులు కడచిన యిరువదినాలుగు వత్సరముల నుండియు నాంగ్లదేశమున వర్ధిల్లుచున్న రాజకీయాచారములవంటి రాజ్యపద్ధతులను మనదేశమున నెలకొల్పవలెనని పాటుపడుచున్నారు. అట్టి యాచారములనుబట్టి రాజ్యతంత్రమును నడపుకొనుటకువలయుఁ గ్రియాదక్షతయు, రాజ్యతంత్రవిజ్ఞానమును, రాజకీయానుభవమును, సర్వజనైకమత్యమును, నేకజాత్యభిమానమును, నేకభాషావ్యవహారమును, నేకమతావలంబలమును, మనదేశస్థులకు లేవనియు, వివిధవర్ణములవారికి విద్యాసంపదయందు స్థిరపడియున్న తారతమ్యమునుబట్టి యధికారమంతయు నగ్రజాతులచేతికివచ్చి నిరంకుశముగను, ప్రజాస్వాతంత్ర్య నిర్బంధకముగను మనదేశస్థులచేతిలో రాజ్యతంత్రము నడచి దేశోపద్రవకరమగుననియు, నందుచే పార్లమెంటు మూలమునఁ బ్రజాప్రతినిధులచే నాంగ్లదేశమున నిర్వహింపఁబడుచున్న రాజ్యపద్ధతి మనదేశమునకు సరిపడదనియు 'దొరతనము వారు తలఁచుచున్నారు. దొరతనమువారి యభిప్రాయము చాలవఱకు యథార్థమని యీచారిత్రమును జదివినవారికి గోచరముకాఁగలదు

మనదేశములో విద్యాసంపదయు, వార్ధికకళాసంపదయు నొక్కరి యందే కూడుకొనుట కవకాశములేకుండ వర్ణాశ్రమ ధర్మములేర్పడి మత రాజకీయ సాంఘికాచారములును వార్ధికకళలును వేర్వేఱుగ వృద్ధినొందినవి. ఇన్నిటికిని విద్యాసంపదయే నాయకత్వము వహించి యగ్రగణ్యముగ మనదేశమందుఁ బాటింపఁబడుచు వచ్చుటచే, దానివలన నేర్పడిన నివృత్తిధర్మములే మనదేశస్థుల పౌరుషవృత్తులను నడపుచున్నవి నివృత్తిసంపద జనసామాన్యమునందు వృద్ధినొందుటకు నిగ్రహదీక్ష విశేషముగఁ గావలసియుండును. అందుచే నిగ్రహసంపదయే ప్రధానపురుషార్థముగ నెంచఁబడు మనదేశస్థులు వివేకవంతులు బోధించువిధులకు (Duties) బద్ధులై నడచుకొనుట కలవాటుపడి స్వామిత్వ (Rights) స్వాతంత్ర్య (Liberties) ధర్మములు నెఱుఁగనట్లుండును. అందుచే మనయందు ప్రవృత్తి నివృత్తులకు సామరస్యము వృద్ధికాలేదు. సత్వప్రధానమగునట్లు ప్రవృత్తివృద్ధినందనందున మన దేశస్థులు నేలవిడచి సాముచేయువారై పరతంత్రులైరి.

ఆంగ్లేయులందట్లుకాక విద్యయు, క్షాత్రమును, విత్తమును, వర్ణాశ్రమధర్మ వివక్షతలేక యందఱియందును గలిసి వర్థిల్లినవి. అందుచే విద్యాసంపదయు క్షాత్రసంపదయు విత్తసంపదకుఁ బరతంత్రములైనవి. ఆంగ్లమత సాంఘిక రాజకీయాచార చారిత్రమంతయు విత్తసంపద చేతనే నడుపఁబడినది. అందుచే నైశ్వర్యవంతులగు రాజులును లార్డులును జిరకాలము దేశమునఁ బ్రముఖులైజనులఁ బాలించిరి. ఆర్థిక కళావిజృంభణము వలన వర్తకసంఘము వారు ఘనులైయిటీవల రాజ్యభారము వహించిరి. ఈ కళామాహాత్మ్యమువలన స్వామిత్వ స్వాతంత్ర్య ధర్మములు ప్రజాసామాన్యమునం దభివృద్ధినొందుటచేఁ బందొమ్మిదియవశతాబ్దమునందుఁబ్రజాప్రతినిధులకుఁ గూడ రాజకీయ వ్యవహారములందు నాయకత్వము లభించెను.

ఇట్లు నివృత్తిసంపదయే పరమార్థముగా వర్థిల్లిన మన సనాతన నాగరికతకును, విత్తసంపదయే పరమార్థముగా వర్థిల్లిన! యాధునికాంగ్లేయుల నాగరికతకును, సంబంధము దెల్పినఁగాని, యీ చారిత్ర కథనమువలన మన దేశస్థులకుఁ బ్రయోజన ముండదనియెంచి కేవలము చారిత్రకాండ నీగ్రంథ రూపమున మొదటిభాగముగను, నీచారిత్రమును నడపిన సిద్ధాంతకాండను మఱియొక గ్రంథరూపమున రెండవభాగముగను బ్రచురింపఁ దలపెట్టితిని.

ఈ గ్రంథమునం దాంగ్ల రాజకీయాచారముల యుత్పత్తిస్థితుల చారిత్రభాగము నుచ్చటింపఁబడినది. జర్మనులాంగ్లదేశమునకు వలసవచ్చి యచ్చట వేర్వేఱురాజ్యములనుసంపాదించుకొనుటయు, నీరాజ్యములలో నైకమత్యము లేకపోవుటవలన డేనులుమొదలగు విదేశజనులువారిపై దండెత్తి దేశము నాక్రమించుకొనుటయు, నాత్మరక్షణార్థమీరాజులు భిన్నభావమునువిడచి మొదట ముగ్గురు వేర్వేఱురాజుల పాలనక్రిందను, నిటీవలనేక రాజపాలన క్రిందను సంక్షోభవించి, సంఘశక్తిమాహాత్మ్యమును గనుఁగొనుటయు, నైను విలక్షణజాతులుగా విడియున్నవారు దేశరక్షణమను నేకప్రయోజన పరిశ్రమమువలన సమష్టిజాత్యభిమానమును జేర్చుకొని విదేశీయులనుండి దేశమును గాపాడుకొనుటయు, బహుదేవతారాధన పరులై, తామసప్రధానులై

నిత్యవైరములతోఁ గాలముగడపుట కలవాటుపడినవారు, క్రైస్తవమతావలంబులై సాత్వికవృత్తియు నాగరికతయు నేర్చుకొని యేకమతాభిమానులగుటయు, నభిజాత్యైశ్వర్య మహిమచేఁ గొంతకాలము రాజులును, బిమ్మట లార్డులును, బ్రజాకోటికి స్వాతంత్ర్యము నియ్యకనిరంకుశులై ప్రభుత నెఱపుటయు, నార్థికకళా విజృంభణముచేఁ బ్రజలు స్వామిత్వస్వాతంత్ర్య ధర్మములను నేర్చుకొని మొదట వర్తకసంఘమువారును, బిమ్మట ప్రజాబాహుళ్యమును, రాజ్యతంత్రమునందుఁ బ్రవేశముగనుటయు, మతప్రవర్తకులు జనులవివేకమును దిగఁద్రొక్కి మూఢసిద్ధాంతములను నమ్మించుటకుఁ బదునొకండవ శతాబ్దము మొదలు పంతొమ్మిదియవ శతాబ్దమువఱకు జనులనుగడు బాధలపెట్టి తుదకు వ్యర్థసంకల్పులగుటయు, వర్తమాన రాజకీయాచారములందలి సుగుణములను మాత్రము గణనచేయుచు దేశక్షేమమును (Stability) గాపాడుటకుఁ బాటుపడు కన్సర్వేటివులనియు, నందలి దుర్గుణములను మాత్రమే గణన చేయుచు నూతనాచారములను దెచ్చిపెట్టి దేశమున కుపయోగము (Progress) ను సంపాదించుటకుఁ బాటుపడు లిబరలులనియు రెండు శాఖలుగావిడిపోయి దేశభక్తులు యోగక్షేమములను గూడఁ గట్టుచుండుటయు మొదలుగాఁగల యాంగ్లేయులయితివృత్తముయొక్క మొదటి భాగము నీ గ్రంథమున విస్తరింపఁబడినది.

రెండవభాగమందు సిద్ధాంతకాండనుగూర్చి ముచ్చటింపఁబడును. క్రియాకర్మయోగులని చెప్పఁదగిన యాంగ్లేయుల రాజకీయచారిత్రము దేవతారాధనరూపక భావనాకర్మయోగులగు మనదేశస్థులకు రుచింపదనియెంచి పైనివివరింపఁబడిన చారిత్రమునందాంగ్ల మహాజనులను నడపించిన క్రియాకలాపమునకుఁ బ్రేరకములగు సిద్ధాంతములనుగూర్చియు, నీ సిద్ధాంతముల వలన నాంగ్లేయులలో నేర్పడిన పురుషార్థములను గూర్చియు, మనసనాతన ధర్మములకును వీరిసిద్ధాంతములకునుగల సంబంధమును గూర్చియు, నీసిద్ధాంత విచారణమువలన స్వధర్మవిజ్ఞానధనులు చేకొనవలసిన లౌకికకర్మసూత్రముల (Principles of practical conduct) పరిమితినిగూర్చియు, విద్యార్థులు పాటింప వలసిన పారలౌకికజ్ఞానసూత్రముల పరిమితిని గూర్చియు, రెండవ భాగమందు వివరింపఁబడును.

ఆంగ్లవిద్యార్థులను స్వదేశ జ్ఞానసూత్రములను స్వధర్మవిద్వాంసులకు విదేశధర్మసూత్రములను సూచించుటయే యీగ్రంథరచనయొక్క ముఖ్యోద్దేశ్యము. ఉభయభాషాపండిత మండనులనిట్టి సూత్రగ్రహణమున కీగ్రంథము పురికొల్పి యీవిషయములనుగూర్చి చర్చించు విస్తృతగ్రంథరాజములన జదువునట్లు వారి నవహితులఁజేయఁ గలిగినయెడల, సంకల్ప సిద్ధినొందినవాఁడనై సంతసిల్లుచున్నాఁడను.

ఏలూరు
12-9-09

గోటేటి కనకరాజు


బ్రిటానియా
ద్వీపములు
ఎడింబరో
ఐరిషు సముద్రము
ఆంగ్లేయ సముద్రపుకాలువ

ఆంగ్లేయరాజ్యాంగనిర్మాణచరిత్ర

1వ అధ్యాయము

ప్రాచీనవృత్తాంతము.

449 — 1066

—:0:—

ప్రస్తుత మింగ్లండని పిలువఁబడు దేశము పూర్వకాలమందు బ్రిటానియా యని వాడఁబడుచుండెను. ఇందలి యాదిమనివాసు లెవ్వరో తెలిసికొనుటకు విశ్వాసార్హమైన యాధారము లేవియుఁ గానఁబడవు. కెల్టులనఁబడు నొక జాతివారు కడు ప్రాచీనకాలమందే యీ దేశస్థులను జయించి దేశము నాక్రమించుకొన్నట్లును, వారిని రోమురాష్ట్రనివాసు లగు రోమకు లోడించి మూఁడువందలయేబదిసంవత్సరములు రాజ్యము చేసినట్లును చారిత్రములవలనఁ దెలియవచ్చుచున్నవి. రోమకుల రాకకుఁ బూర్వము దేశ మరణ్యమయమై యుండఁగా, రోమకులే బాటలేర్పఱచియు, పట్టణములను నిర్మించియు, కృషివాణిజ్యాదులను వృద్ధిచేసియు, ననేకవిధముల దేశమును బాగుచేసిరి. రోమకులును కెల్టులును గాక పిక్టు లను నాటవికులు కొందఱు రోమకులకు లొంగక దైవమిచ్చిన కొండలే కోటలుగా బ్రిటనునకుత్తరదిశను స్వతంత్రులై మనుచు, అప్పుడప్పుడు బ్రిటనుమీఁదికి దండెత్తి వచ్చి కొల్లఁగొనుచు నుండిరి. బ్రిటనునకుఁ దూర్పుదిసనున్న జర్మనీదేశములో ఆంగిలులు, జూటులు, సాక్సనులు నను మూఁడు తెగల మోటుజనులు

నివసించుచు నీటిబొంగరులై పడవలమీఁద నితరదేశములమీఁదికి దండెత్తి కొల్లపెట్టుచు జీవించుచుండిరి. ప్రపంచచరిత్రములోఁ గడు ప్రాచీన కాలమందే మిక్కిలి నాగరికతనొందిన స్పానియా, ఫ్రాన్సు, ఆఫ్రికా మొదలగు సామంతరాజ్యములను దన యేలుబడిలోనికిఁ దెచ్చుకొని రోమక రాజ్యము మిక్కిలి ప్రఖ్యాతి గాంచినది. రాజ్యము వృద్ధియైనకొలఁది సామంతభూముల నితరుల దండయాత్రలనుండి కాపాడుకొనుట దుర్ఘటమయ్యెను. ఐదవశతాబ్దము ప్రారంభమునాటికి సామంతదేశము లన్నియు రోమకరాజ్యమునుండి విడిపోయి తుదకు స్వదేశమగు ఇటలీ దేశము నిలుచునో లేదో యను భయముఁగలుగఁజేసెను. ఈ సమయమునందు పిక్టు లొకవంకను జర్మనుదేశమునుండి శాక్సనులు మఱియొకవంకను బ్రిటానియాను ముట్టడించిరి. బ్రిటానియా సంరక్షణార్థము మా దేశమున రోమకప్రభుత్వమువారు నిలిపిన రక్షకభటుల నదివఱకే ఇటలీని గాపాడు నిమిత్తము వారు తీసికొనిపోయిరి. మూఁడు శతాబ్దములు రోమకప్రభుత్వమునకుఁ దలయొగ్గి స్వాతంత్ర్యభాగ్యము నెఱుఁగక మనిన బ్రిటానియాప్రజలీ పిక్టులను శాక్సనులను మార్కొనలేక, తమ యాపదలను రోమకప్రభువులకు నివేదించుకొని సాహాయ్యముకోరి విఫలమనోరథులైరి. అందుపై వీరు జర్మనీదేశమునకే పోయి మడిమాన్యములిచ్చుట కొడఁబడి జూటులను దేశమునకుఁ దెచ్చుకొని వారి సాయమున శత్రువుల నోడించిరి. (క్రీ.శ. 449).

నాటనుండియు జర్మనీదేశమునుండి ఆంగిలిలును శాక్సనులును జూటులును బ్రిటానియాకుఁ దెగలుతెగలుగాఁ బెక్కుమాఱులు దండెత్తివచ్చి బ్రిటనులతో యుద్ధముచేసి వారి నోడించి దేశము నాక్రమించుకొనిరి. వీరిలో నాంగిలిలు తక్కినవారికంటె బలగమునందును బలమునందును నధికులై దేశమును బాహుళ్యముగ నాక్రమించుకొని కాలక్రమమున జూటులను శాక్సనులను దమలో నిమిడించుకొనిరి. ఇట్లు విజృంభించిన యాంగ్లేయులను బట్టియే దేశమునకు బ్రిటానియా యను పేరు మాసిపోయి యింగ్లాండు అను పేరు వాడుకలోనికి వచ్చినది.

ఆంగ్లేయుల యాచారవ్యవహారములను గూర్చియు రాజ్యాంగధర్మములను గూర్చియుఁ గొంత విచారింపవలసియున్నది. ఆంగ్లేయాదు లింగ్లాండునకు సతీసుతదాసపశు సంతానములతో వచ్చి యుండుటచే, తమ తొల్లిటి నివాసస్థానమగు జర్మనీదేశములోని రాజకీయ సాంఘికాచారములనే ఇంగ్లాండున వాడుకొనుచుండిరి. వీరు దేశమునఁ గాలుపెట్టకమునుపే రోమకులు స్వదేశమునకుఁ బోయియుండుటచే, రోమకసంపర్కము వీరి కంటలేదు. వీరిచేఁ బరాజితులగు బ్రిటనులు దేశమునకుఁ బశ్చిమభాగమున నొదిగియుండి కొంతకాలము తలదాచుకొని, విజయదీక్ష వహించి మీఁదమీఁదకు వచ్చుచున్న యాంగ్లేయాదుల ధాటికాగలేక తుదకు వేల్సు కంబ్రియామండలములను మాత్రి మాధారము చేసికొనవలసినవారైరి. ఆంగిలేయులతోఁ జిరకాలము నడచిన యీయుద్ధములలో బ్రిటనులలోని బలపరాక్రమమహితులగు ప్రముఖులు హతులైరి. కొందఱు విదేశములకు వలసపోయి ప్రాణములు దక్కించుకొనిరి. మిక్కిలిపందలు జేతలపాలిటి బానిసలై యూడిగములు చేయుచుండిరి. నష్టశేషులగు కెల్టు లాంగిలాదులతో నన్యోన్యవివాహములాడ వారిలో నిమిడిపోయి పేరుమాసిరి. అందుచే జర్మనుల యాచారములు మార్పుఁజెందక యాంగ్లదేశమున స్థిరపడినవి.

చారిత్రములకందని కడుప్రాచీన కాలమందు జనులు స్థిరనివాసములులేక, పశువులేధనముగాఁ గలిగి, వారిసంరక్షణకు వలయుపచ్చికబయళ్లు గల ప్రదేశములం దనువగునంతవఱకు నిలుచుచు, అనువుదప్పిన వెనుక మఱియొకచోటును వెదకికొనుచు సంచారశీలురై యుండుచువచ్చిరి. కొంతకాలమున కీ సంచారవృత్తి మాని యొక్కొకచోట స్థిరపడి నివాసమేర్పఱచుకొనిరి. జర్మనీదేశములో జనులిట్లు స్థిరనివాసములను గదుర్చుకొని, స్వతంత్రులై మఱికొన్ని జాతులుగా విడిపోయి యుండిరి. అన్ని జాతులవారును భూమిని సాముదాయముగా నుంచుకొని అందలి పచ్చికబయళ్లను సమష్టిమీఁద జనులందఱు ననుభవించుచు, సేద్యభూమిని సంవత్సరమునకొకసారి పంచుకొని పంట యయినతరువాత సేకము చేసికొనుచుండిరి

ఈ భూములను వీరిలో స్వతంత్రుల (Freemen) గు వారే పంచుకొను నధికారముగలిగి యుండిరి. ఏకజాతివా రందఱు నొక సభగాను, అందఱు జాతులును గలసి యొకసభగాను నేర్పడియుండిరి. రాజకీయవ్యవహారముల విషయములోఁ గొందఱు ప్రభుకోటివారనియు కొంద ఉమ్మరావులనియు (Aristocracy) మిగిలినవారు ప్రజాకోటియనియు వేఱుపడియుండిరి. రాచరికము స్వతంత్రులయందే యుండుచు వచ్చినది. కొన్నిజాతులవారు ప్రత్యేకముగఁ గొన్నిగొప్పకుటుంబములనుండి రాజును నియమించుకొనుచు వచ్చిరి. అయినను రాజు సర్వాధికారిగాక, కులపెద్దయై యుండెడివాడు. అన్నిజాతులవారికిని మొత్తముమీద నొక ప్రజానభయున్నది. ఈ సభ వారు న్యాయవిచారణ నిమిత్త మొక పెద్దను నియమించుకొనుచు వచ్చిరి. ఈ న్యాయకర్తకు న్యాయనిర్ణయమునందు సాయముచేయుటకై యొక్కొ-క్క మండలమునకు నూఱుగురు చొప్పున సహకారు (Assessors) లేర్పఱుపఁబడుచుండిరి. యుద్ధసమయములందన్ని జాతులవారిని నడపుటకొక నాయకుని ప్రజాసభవారు పరాక్రమవిశేషమును బట్టి నియమించుచుండిరి. ప్రతిమండలమునుండియు నూఱుగురు భటులీతని నాయకత్వమునకు లోఁబడి సేనగా నేర్పడుచుండిరి. సాధారణముగా న్యాయాధిపతియే సేనానాయకుడుగా నుండుచువచ్చెను. ఈనాయకుని యుద్ధసమయమం దంగరక్షసేయుచుఁ గాపాడుటకును, యుద్ధాభావమం దాతని గౌరవమును ఘనతను గాపాడుటకును, పరిజనులు కొంప ఉండుచువచ్చిరి. ఈ నాయకునకు నధికారము బహు స్వల్పము. దేశీయరాజకార్యము లన్నియు స్వతంత్రులతోఁ గూడియున్న ప్రజాసభవారు నిర్ణయించుచుండిరి. ఆ యా మండలముల కేర్పడిన న్యాయకర్తలు కలసి యొకసభకూడి సామాన్యవ్యవహారములను బరిష్క-రించుచు ఆవసరమును బట్టి ప్రజాసభవారి తీరుమానమునకు వారి యెదుటఁ బెట్టుచుండిరి.

బానిసలకును స్వతంత్రులకు మధ్యతరగతివారు కర్షకులుండిరి. వీరికి రాజకీయ స్వాతంత్ర్యములులేవు. స్వతంత్రుల మాన్యములను గుత్తపు

చ్చుకొని కొన్ని [illegible]
[illegible]

[illegible] జర్మను లందఱు సామాన్యముగా [illegible] సంబంధమును బట్టి కులభేదమును అధికారభేదమును ఏర్పడుచువచ్చినవి.

ఆంగ్లదేశమునకు జర్మనులు తెచ్చిపెట్టుకొన్న యాచారము సంక్షేపముగా నిచట సూచింపఁబడినవి. ఈ విదేశదండయాత్రవలన జర్మనుల యాచారములు కొంతవఱకు మార్పుఁజెందినవి. ప్రప్రథమమున బ్రిటానియా యందు నివాసము లేర్పఱచుకొన్న యాంగిలేయాదుల నాయకునకు రాజను పేరు వాడుకలో లేదు. అతని నాయకత్వమే యిట్టి విదేశవాసమునకుఁ బ్రధానమైనందున ఈనాయకులు రాజనామమును బెట్టుకొనుచువచ్చిరి. ఐనను నీరాజశబ్దమునకు భూమితో సంబంధములేక జర్మను ప్రవాసుల(Colonists)నాయకుఁడని మాత్రము సూచించుచువచ్చినది. మనదేశములో రాజులు సూర్యవంశము వారమనియు, చంద్రవంశము వారమనియుఁ జెప్పుకొన్నట్లే జర్మనురాజులు నువోడెను అను దేవతాంశ సంభూతుల మని చెప్పుకొనుచువచ్చుటచే, రాజశబ్దము పవిత్రవంతమై ఆనామధారులయెడఁ బ్రజలకు భయభక్తులు పెంపొందించి యాతనిశక్తి యనంతమని తోఁపింపఁజేసెను. ప్రజాబాహుళ్యముచే నియమింపఁబడిన వాఁడే రాజను యాథార్థము కాలక్రమమున మఱుగుపడిపోయెను.

ఆంగ్లదేశమునకు రాకపూర్వము జర్మనులు బహుదేవతారాధనపరులు. రోమకదొరతనము వారాఱవశతాబ్దమున క్రైస్తవమతబోధకుల నిగ్లాండునకుఁ బంపిరి. అప్పటి యాంగ్లరాజు భార్య క్రైస్తవమతాభిమాని యగుటచే రోమకమతబోధకుల నాదరించి కాంటర్బరీ నగరమున నొక క్రైస్తవదేవా

లయమును గట్టించెను. నేటివఱకును ఇంగ్లాండునకంతకును నీ యాలయమే ప్రధానాలయమై వర్ధిల్లుచున్నది. క్రైస్తవమతబోధకులు పనిచేయుచు రాఁగా మొదట రాజును పిమ్మట ప్రజలును మతమును మార్చుకొనిరి. తుదకీ మతము దేశమంతట వ్యాపించి బహుదేవతారాధనమును రూపుమాపెను. ఈ మతము నవలంబించుటకుఁ బూర్వము జర్మనులు తామసప్రధానులై, ఆభిజాత్యగర్వభూయిష్ఠులై. అన్యోన్య కలహములు పెట్టుకొని వివాదశీలురై యనాగరికులై యుండుచువచ్చిరి. క్రైస్తవమత మాహాత్మ్యము వలన నాంగిలేయాదుల తామసప్రవృత్తి పోయి సాత్వికధర్మము వారి యందభివృద్ధిపొంది నాగరికత హెచ్చి వినయ వివేకములును నైకమత్యభావమును నలవడినవి. మతముతోఁబాటు రోమకుల యుత్తమరాజ్య పద్ధతులును విద్యాసంపదయు న్యాయవిధులును నాంగ్లేయుల కలవడినవి. కొంతకాలమునకు జర్మనుల ప్రాచీనరాజకీయాచారములు కూడ మాఱిపోయినవి. ఆంగ్లేయులలో మతవిషయమున నాచారభేదము లేర్పడఁగా, ఈభేదములను సవరించి ధర్మనిర్ణయముచేయుటకై రాజులు మతధర్మజ్ఞసమితి (Ecclesiastical synod) నిగూర్చుచు పరిష్కరించుచు వచ్చిరి. ఈ సమితిసభలను మార్గప్రదర్శకములుగాను గొని వేర్వేఱు రాజ్యములుగా విడిపోయి తగవులాడుచున్న యాంగ్లరాజ్యముల వారేకీభవమును నేర్పుకొనిరి. మొదటనుండియు మతవ్యవహారములు రాజకీయవ్యవహారములతోఁ గలిసిపోయినవి. ఆంగ్లదేశమందలి వేర్వేఱు రాజ్యముల మతసాంప్రదాయము లన్నియు 668 లో నేక ముఖముగాఁ జేయఁబడి కాంటుబరి ప్రధానాలయము యొక్క నాయకత్వముక్రిందికిఁ దేఁబడినవి, అందుచే దేశమందలి వేర్వేఱు రాజ్యములలో లౌకికవిషయములం దెట్టి తగవులుండినను మతవిషయము లందుమాత్ర మైకమత్యము గలిగియున్నవి. ఈ మతాచారైకమత్యమే రాజకీయ విషయములందుఁ గూడ వేర్వేఱు రాష్ట్రములకు సంఘీభావమునకు దారిచూపినది. దేశమునకువచ్చిన మొదటి మతబోధకుల తరువాత రాజకుటుంబము వారే మతాచార్యులుగ దేవాలయ

ములం దేర్పడిరి. అందుచే రాజకీయవ్యవహారములకును మతవ్యవహారముల కును స్థిరసంబంధ మేర్పడినది. రాష్ట్రవిదుషసభ (witenagemote) లో నీ మతాచార్యులు ప్రముఖులై రాజునకు ముఖ్య మంత్రులుగా నుండు చువచ్చిరి. న్యాయవిచారణయందుఁ గూడ మతాచార్యులే యెక్కుడుగా జోక్యముపుచ్చుకొనుచు వచ్చిరి.

ఆంగ్లేయదేశమునకు వచ్చిన జర్మనువీరులందఱు నొక్కసారిగా బ్రిటా నియా నాక్రమించుకొనక మూఁడునాలుగు సంవత్సరములవఱకు కొన్నిశత ములుగను సహస్రములుగను సేనలతో నప్పుడప్పుడు వచ్చుచు దేశమునుస్వాధీ నపఱుచుకొనుటచే, ఒక్కొకసారి గెలువఁబడిన భాగమొక్కొక్క రాజ్య ముగా నేర్పడినది. ఇట్లేర్పడిన రాజ్యములుపైని వివరించిన కారణము వలన నానాటికి సంక్షీభవించి వెస్సెక్సు మెర్సియా నార్తంబర్లాండు నను మూఁడురాజ్యములుగాఁ గొంతకాలము స్థిరపడినవి.

ఈవేఱుపడినరాజ్యములు మూఁడును నేకమై వెస్సెక్సురాజ్యము క్రిందికి వచ్చుటకు డేనులదండయాత్ర దారితీసినది. డేనులు ఇంగ్లాండునకుఁ దూర్పు దిశనున్న నార్వేస్వీడను దేశవాసులగు నీటిదొంగలు. ... తెగని దండ యాత్రలు నడిపించి డేనులు దేశమును గొల్లఁగొనుచు రాఁగాఁగా వారివలని బాధను నివారించుకొను నిమిత్తము చిన్నరాజు లప్పుడు బలాఢ్యుఁడుగా నున్న వెస్సెక్సు రాజునాధిపత్యము నంగీకరించిరి. డేనులును నాంగ్లేయు లును బూర్వకాలమున నొకకూటస్థుని వంశమువారేయైనందున వారి యాచార సాంప్రదాయము లంతగా భేదించి యుండవు. ఎనిమిదవ శతాబ్దాంతమందు డేను లాంగ్లదేశము మీఁదికి దండయాత్ర లారంభించిరి. మొదట నేనుబది వత్సరములవఱకు దేశమును గొల్లఁగొని చేతికందినదానిని దీసికొనిపోవుటతో డేనులుతృప్తిపొందిరి. కాని పిమ్మట వారీ దేశమును నాక్రమించుకొన నారం భించి యింగ్లాండునకు దక్షిణముననున్న వెస్సెక్సుమండలము తక్కఁదక్కిన దేశమంతయు స్వాధీనము చేసికొనిరి. క్రీ. వె. 871 సం॥ నుండి 901 వ సం॥

[illegible]
[illegible]
[illegible]
[illegible]
అంతియు బాలవారి శౌర్యమునై పరంపరగా వచ్చుచున్న [illegible] ములను సూత్రీకరించియు, వారికి భాషలో గ్రంథములను రచించి పదకావ్య సౌభాగ్యముచే నాంగ్లభాష కలంకారము జేర్చియు, [illegible] [illegible] మహోపకారియై ఆల్ఫ్రెడ్డు రాజ్యమేలెను. ఐననాతడు దేశమునుండి డేనులను వెడలగొట్టలేకపోయెను. వెసెక్సున కుత్తరమునున్న దేశమంతయు డేనుల స్వాధీనమందే యుండెను. ఆల్ఫ్రెడ్డుయొక్క పుత్రుండును పౌత్రుండును, ప్రపౌత్రుండును, వీరశిరోమణులై డేనులయాక్రమణలో నున్న దేశమునుగూడ వెస్సెక్సుమండలాధిపత్యము క్రిందికిఁదెచ్చిరి. పిమ్మట రాజ్యముచేసిన యెడ్గారురాజు వెసెక్సు మెర్సియా నార్తంబ్రియా యను మూఁడురాజ్యములుకూడిన యింగ్లాండునకు రాజై 959 వ సం॥ లోఁ బట్టాభిషిక్తుఁడయ్యెను. కాలక్రమమున నాంగ్లదేశమున నివసించు డేనులాంగ్లేయులలో నిమిడిపోయి వేఱుపేరు లేనివారైరి.

ఎడ్గారురాజు 975 వ సం॥ లోఁ బరంపదించునాటి కాతని కొమరుఁడు మైనరును నసమర్థుఁడును నగుటచే నార్వేస్వీడను దేశములందలి డేనులకు మరల దండయాత్రలమీదికి బుద్ధిపోయెను. డేనులు పూర్వమువలె నీటిదొంగతనమే వృత్తిగాఁగల మోటుజనులుగారు. ఆంగ్లేయులవలె నే వారును క్రైస్తవ మతావలంబులైన యుద్ధనైపుణ్యమును బహుజన సమీకరణశక్తిని నలవరచుకొని దేశమును సంపాదించుకొనుటయే ముఖ్యోద్యమముగా గలిగి యీ దండయాత్రకుఁ బ్రారంభించిరి. దేశము డేనుల స్వాధీనమై యాంగ్లరాజకుటుంబమువారికి సింహాసనము దూరమయ్యెను. ఐనను విజయులగు డేనులకంటె బరాజితులగు నాంగ్లేయులే యధిక సంఖ్యాకులై యుండుటచే నాంగ్లరాజ్య పద్ధతులుమాత్రము మార్పు

...పతేము. 1042 లో మొదలై [illegible] వారు నాంగ్ల సింహాసనము తిరిగి దక్కెను [illegible] గుర్తించెను. ఈతని తరువాత నతని మేన [illegible] 1066 లో నాంగ్లదేశముపై దండెత్తి దేశమును స్వాధీనము చేసికొనెను. ఈ విలి యము ఫ్రాన్సుదేశములో నొక మండలమగు నార్మండీ కి [illegible] ప్రభువు). ఈతని విజయమునుబట్టి యాతనికి "[illegible]" (the Conqueror) అను పౌరుష నామము వచ్చెను ఈతం [illegible] ఇంగ్లాండును నేలిన రాజులు నార్మనురాజు లనబడుదురు. మొదటి నలుగురు నార్మనురాజు లును రెండవ హెరాల్డును దప్ప తక్కినరాజు లందరును నేటివరకు నాంగ్ల వంశమువారే సింహాసనము నలంకరించిరి.

2 వ యధ్యాయము

నార్మనురాజులకుఁ బూర్వము రాజ్యతంత్రము.

ఆంగిలేయాదులు జర్మనీనుండి బ్రిటానియాకువచ్చునప్పటికి వారిలో వాడుకలోనున్న రాజకీయాచారములు పూర్వాధ్యాయమున వివరింపఁబడినవి. బ్రిటానియాకు వచ్చినతరువాత కుల పెద్ద రాజయ్యెను. డేనుల రాచఱికము వలనఁగాని నార్మనురాజుల రాచఱికమువలనఁగాని యాంగ్లేయ రాజకీయాచారములు పూర్ణముగామారిపోయి స్వరూపముచెడక, కాలక్రమమున స్వభావసిద్ధమైన సంస్కారములకులోఁబడుచు నేటివఱకు నవిచ్ఛిన్నముగా నాంగ్లదేశమున వెలయుచున్నవి. అందుచే వాని విచారణ యీ సందర్భమున నవసరమైయున్నది.

జర్మనువీరు లింగ్లాండునఁ గుదురుపడినప్పుడు తమకు స్వాధీనపడిన దేశము నెట్లు తమలోఁ దాముపంచుకొనిరో తెలిసికొనుట కాధారములంతఁగా లేవు. రక్తసంబంధమునుబట్టి యొక్కొక్క కులముగా నేర్పడినవారినుండి నూఱుగురుచొప్పున జర్మనులలోని యన్నికులములనుండి యుద్ధభటులు సమకూడి సేనగా నమరి ఇంగ్లాండు నాక్రమించుకొన్న వారయినందున నిట్లు చేరిన కులములవా రందఱు సమముగా భూవిభాగము చేసికొనియుందురని చెప్పుటకు సందేహములేదు. ఒక్కొక్క కులములోఁ జేరిన నూఱుగురు యుద్ధవీరులును దమ పాలికివచ్చిన భూమిని మిక్కిలి దగ్గఱచుట్టఱికముగలిగి తమలో నిమిడియున్న కుటుంబములవారికిఁ బంచిపెట్టియుందురు. ఈ కుటుంబమునకు వచ్చినభూమిలోఁ గొంతభాగము కుటుంబయజమానికి సంపూర్ణ హక్కుభుక్తములతోఁ బ్రత్యేకించి తక్కిన భూమిని కులమువా రందఱును సామాన్యముగా భుక్తపఱుచుకొనుచు సాముదాయకభూమిగా నుంచుకొనిరి. ఇట్లు కుటుంబములకుఁ బంచిపెట్టఁబడఁగా మిగిలిన భూమిలోఁ గొంత

భాగము దండయాత్ర నడపిన కులనాయకుఁడు తనస్వంత యుపయోగార్థము విడఁదీసికొనును. అతనికిఁ గ్రింద బనిచేసిన యుపనాయకులును దండనాధులును గూడ నిట్లే కొంతభూమిని విడఁదీసికొనిరి. ఈ విధముగా విభాగమైన భూములుగాక మిగిలియున్న భూమి కులమువారికి సాముదాయక భూమిగా భుక్తము జరుగును. అప్పుడప్పుడు వేఱు వేఱు దండయాత్రలవలన నేర్పడిన కాలొనీలు కలిసి పెద్దవైన కొలఁదిని, వెస్సెక్సు రాజ్యము బలవంతమై తక్కిన రాజ్యములను దనలో నిమిడించుకొని యింగ్లాండు దేశముగా వృద్ధి పొందినకొలఁదిని, ప్రత్యేకమండలముల సాముదాయకభూమి ప్రత్యేక రాజ్యముల సాముదాయకభూమిగాను, ప్రత్యేక రాజ్యములభూమి ఆంగ్లేయుల సమిష్టిసాముదాయకభూమిగాను పరిణమించినది. ఐనను ప్రత్యేక భూస్వాములు స్వంతహక్కుగా భూమిననుభవించు నాచారమే యంతకంతకు బాహుళ్యమైనది. అందుచే నింగ్లాండునందలి భూమియంతయు నార్మను రాజులకుఁ బూర్వము సాముదాయక భూమి యనియు, ప్రత్యేకభూస్వాస్వభూమియనియు రెండువిధములుగా నుండుచువచ్చినది.

సాముదాయక భూమి వలననే దొరతనమువారికి భూమిశిస్తు వచ్చుచుండును. రాష్ట్రసభ (National Council) వారి యనుమతిలేక ఈ భూమికిఁ గ్రయవిక్రయములు చేయఁగూడదు. శిస్తు నిర్ణయించిగాని, కొంతకొలువుచేయ నొడఁబఱచిగాని, దొరతనమువారీ భూమి నితరులకియ్యవచ్చును. సాముదాయక భూమినుండి మాన్యములను గొన్నవారు దొరతనమువారిచే నిర్మింపఁబడిన దుర్గములను వారధులను బాగుచేయవలెను; రాజుగాని రాజకీయోద్యోగులుగాని సంచారము చేయునప్పుడు కావలసిన సామాగ్రిని సన్నాహము చేయవలెను; వారికిఁ గావలసిన బండ్లను గుఱ్ఱములను సిద్ధముచేయువలెను. భూస్వాముల భూస్వాస్థ్యముల మీఁద నిట్టి బాధ్యతలులేవు. రాజు కోరినప్పుడే భూస్వాములు యుద్ధము చేయువలెను. దుర్గములను వారధులను మరమ్మతు చేయవలెను.

భూస్వాముల [illegible] లక్ష్యకాంతము చేయుచుండవచ్చును; [illegible] సంపన్నులగు నా [illegible] వచ్చును. రాజు [illegible] స్వాములవలెనే [illegible] క్రియుండవచ్చును. కాలక్రమమున [illegible] సామాన్యులుగాం బ్రజలకు [illegible] స్వాముల స్వాధీనమైపోయెను. [illegible] విశేషము గా [illegible] యుంబడెను. [illegible] పెద్దయునంబడువాని [illegible] నా [illegible] నాచారము ప్రబలిన కొలంది సామంతాయకట్టు [illegible] దివాణపు భూములుగా మారిపోయెను. నార్మనురాజులు రాజ్యమునకు వచ్చినతరువాత సామంతాయకట్టు భూము మంతయు రాజుగారి దివాణపుభూములైయు ప్రాంత పేరును మొదలే పోంగొట్టుకొనెను.

పూర్వము రక్తసంబంధమును బట్టి యేర్పడిన వంశముల యొక్క గౌరవాగౌరవములను బట్టి రాజకీయస్వాతంత్ర్యము లేర్పడియున్నవి. వీరికి భూమితో సంబంధము పెరిగినకొలంది భూమిసంబంధములనుబట్టి రాజకీయ విభాగములు చేయుబడుచు వచ్చెను. పూర్వము రక్తసంబంధమునుబట్టి కులము లని వాడంబడు వానికిప్పుడు స్థలసంబంధమునుబట్టి గ్రామ మని వాడుక యేర్పడెను. గ్రామమున కొక్క గ్రామసమితియు ఒక గ్రామాధ్యక్షుండును నుండెను. నూఱుగ్రామములు కలిసి యొక శతకూట (hundred) మును, నూఱు శతకూటములు కలసి యొకమండలము (shire) ను నయ్యెను; మండలము లన్నియు గలిసి రాజ్యమేర్పడెను. ఒక్కశతకూటములోం జేరినవారి సివిలు క్రిమినలు వ్యవహారములను జక్కంబెట్టుటకు శతకూటసమితి (the hundred gemot) యనంబడు సభయొకటి గలదు. శతకూటమునం జేరినగ్రామములనుండి గ్రామమునకు నలుగురు ప్రతినిధులచొప్పున నేర్పడినసభికులు గలిసి యొకశత కూటసమితి (the hundred gemot)గా నేర్పడుచుండిరి. ఈ శతకూట సమితివారిని సభచేయుటకును వారితీరుమానముల నమలుజరుపుటకును నొక పెద్ద (Ealdorman)యేర్పడియుండును. ఈపెద్దను శతకూటము వారం

దఱును వోటుచేసి నియమించుకొనుచుండిరి. జర్మనవీరులు దండయాత్రలు నడిపి యప్పుడప్పు డేర్పఱుచుకొన్న రాజ్యము లన్నియు వెసెక్సురాజ్యములో నిమిడిపోయినతరువాత నీ చిన్నరాజ్యములు మండలము (shire) లయ్యెను. మండలరాచకార్యములను జక్కఁబెట్టుటకు నొకపెద్దయు ఒకషరీఫు (Sheriff) అను నుద్యోగస్థుఁడును నుండిరి. మండలసభవారు కొంతకాల మీ పెద్దను నియమించుచుండిరి. ఇటీవల నీ యుద్యోగముకొన్ని గొప్పకుటుంబములలో వంశానుక్రమముగా స్థిరపడెను. రెండవ యుద్యోగస్థుఁడగు షరీఫు, రాజప్రతినిధి యైనందున రాజే వానిని ప్రాయికముగా నియమించుచువచ్చెను. ఈతఁడే మండలసభలో న్యాయాధికారియు, న్యాయము నమలుజరుపువాఁడును, దివాణపు భూములను గాపాడువాఁడును నైయుండెను. మండలములోని నీ యుద్ధభటులకు మాత్రము మండలపెద్ద నాయకుఁడైయుండెను. మండలపెద్దవలె నీ షరీఫు వంశానుక్రమముగా వారసత్వముచే నుద్యోగమునకు వచ్చినవాఁడు గాక రాజుచే నియమింపఁబడినవాఁడగుటచేత నే భావిచారిత్రములో రాజులు సెంట్రలు గవర్నమెంటు వద్ద నేర్పఱచుకొని అన్నిమండలములను దమచేతియం దుంచుకొని దొరతనమువారి బలమును బెంపుచేసి దేశమం దల్లరులు పుట్టకుండఁ గాపాడుకొనఁ గలిగిరి.

సామాన్యజనులు కాపురముండుటకు గ్రామములును (tun) రాజు మేజస్ట్రేటు, ఉమ్మరావులు (nobles) మొదలగువారు కాపురముండుటకు (burg) పట్టణములును నేర్పడినవి. సిరిసంపదలు వృద్ధియైనకొలఁది గ్రామములే పట్టణములుగ మాఱుచు వచ్చినవి. సాముదాయక భూముల మీఁదఁ గ్రొత్తపట్టణములు బయలుదేరుచు వచ్చినవి. పట్టణములలోని స్వతంత్రు లందఱును గూడియుండు నగరసమితి (burg-gemot) యొకటి యుండి దానికి ముఖ్యమేజస్ట్రేటే యధ్యక్షుఁడు (gerepa) గా నుండును. అనేక పేటలతోఁ గూడుకొన్న గొప్పపట్టణములలో నీ సమితి ప్రచారము శతకూటము నందున్న ప్రకార ముండును.

దుర్నీతులవలన సంఘమునం దల్లరులు పుట్టకుండఁ గాపాడుకొను నిమిత్తము కొన్ని సంఘరక్షక సమితులును వర్తకుల రక్షణార్థము వణిక్సమితులు నుగూడ నుండుచు వచ్చినవి. నగరసమితివారితో సంబంధము లేకుండ నీ వణిక్సమితులు వేఱుగాఁ గొంతకాల ముండుచు వచ్చినవి కాని యిటీవల నగర సమితిలో నిమిడిపోయినవి.

లండనుపట్టణమున కసుఁ బ్రాచీనకాలమునుండియు నితరపట్టణముల కంటె ఘనతవహించి రాజకీయస్వాతంత్ర్యములను గలిగియున్నది. సామాన్య పట్టణముల రాజకీయాచారములు శతకూట సమితిని బోలియున్నవిగాని లండనునగరముయొక్క యాచారములు మండలసభవారి రాజకీయాచారము లను బోలియుండును. మండలములో శతకూటములు వేఱుపడియున్నట్లే లండనుపట్టణము కొన్నివార్డుల (wards) క్రింద విభజింపఁబడినవి. శత కూటమున కొకసమితి యున్నట్లే వార్డునకు వార్డుసభ (wardmoot) యొకటి యేర్పడి దానికి వార్డుమెంబరు నియమించుకొను వార్డుపెద్ద (ealdorman) యొకఁడుండెను. లండనున కంతకును మొత్తముమీఁద నొక మునిసిపలు కోర్టుండెను. నార్మనురాజులలో మొదటివాఁడగు విలియము లండనునకు మొదటపట్టా నిచ్చెను. ఆ కాలమునకు మతవిషయముల కొక మతాచార్యుఁడును (bishop) ను లౌకికవిషయముల కొక నగరముఖ్యుఁడు (part-reeve) ను నగరబాహుళ్యముమీఁద ముఖ్యాధికారులై యుండిరి.

క్రైస్తవమతము దేశమున బాగుగా వ్యాపించి ప్రతిగ్రామమందును దేవాలయములు వెలసినతరువాత, మతవ్యవహార సౌకర్యార్థము దేశము కొన్ని భాగములుగా విభజింపఁబడినది. చిన్నయూళ్ల (parishes) కొక్కొక మతాచార్యుఁడు (priest) చొప్పునను, శతకూటము మొత్తమున కంత కంటె గొప్పమతాధికారియగు డీను (dean) ను, మండలమున కంత కంటె ఘనుఁడును (Archdeacon) నగరముల కంతకంటె ఘనుఁడును (Metropoliton) ఇట్లు స్థలగౌరవమునుబట్టి మతాచార్యులేర్పడి మతవ్యవ హారములను నమర్థించుచుండిరి.

ఇఁకజనులలోని న్యూనాధిక విభాగినులనుగూర్చి చెప్పవలసియున్నది. అందఱికంటెను నికృష్టపదవిలో నున్నవారు సేవకులు (slaves). వీరిలో వంశపరంపరగా దాసిస్థులైవచ్చువారుకొందఱును, కాలవక్రతచే నట్టి దుర్గతికిఁ బాలైనవారు కొందఱును రెండువిధముల వారలు గలరు. ప్రప్రథమమున జర్మనులు బ్రిటనుల నోడించి వారిని దాసులను జేయఁగా వారి సంతతివారు వంశపరంపరగా దాసిస్థులైవచ్చుచుండిరి. జర్మనుదేశమునుండి స్వతంత్రులతోఁ గూడివచ్చిన దాసుల సంతతివారును మొదటితరగతిలోని వారే కుటుంబపోషణమునకు దారిలేక యజమానులచే విక్రీతులైన దారపుత్రాదులును, ఋణదాతలకు ఋణము తీర్చుకొనలేక యూడిగమున కొడఁబడువారును, నేరములు చేసి స్వాతంత్ర్యమును గోలుపోయిన వారును దాసిస్థులై రెండవతరగతిలోఁ జేరుచువచ్చిరి.

తక్కిన జనులలో సత్కుల ప్రసూనత్వముచేఁ గొందఱు ఘన గౌరవములను బొందుచు వచ్చిరి. ఇటీవల దేశమును సంపాదించుకొను కాలమున బలపరాక్రమములే గౌరవనిధానములైనందున యోధులకే గౌరవము సంప్రాప్తమగుచువచ్చినది. మొదట దండయాత్ర నడపి బ్రిటానియాయందు రాజ్యమును సంపాదించిన రాజున కాత్యంతిక సహకారులకే ఘనత యచ్చినది. ఈ సహకారిభటులపై నాయకుఁడు లార్డు అని పిలువఁబడెను. ఈ సహకారులే నోబిలులు (ఆంధ్రభాషలో వీరినమ్మరావు లందురు.) అని వాడఁబడుచు కడుగౌరవపదవి ననుభవించుచుండిరి. రాజపరివారకులు గాక, లార్డులకుఁగాని, మండల పెద్దలకుఁ (ealdorman) గాని, మండల మతాచార్యులకుఁ (bishops) గాని, పరివారకులుగా నుండు వారు కూడ నోబిలు పదవినుండి రాజపరిపాలనకంటెఁ గొంచెము తక్కువ తరగతిలో నుందురు. ఈ యమ్మరావు లందఱును మాన్యములు గలవారే యైనందునఁ గొంతకాలమునకు భూస్వామ్యము గలిగియుండుటయే గౌరవనిధానమయ్యెను. అయిదునాగళ్ల (నాగలిభూమియనఁగా సుమారు 100 యకర

ములు) భూమిగల స్వతంత్రుఁడు నోబిలు అనఁబడును. ఇట్లు భూస్వామ్యమునుబట్టి గౌరవపదవి తటస్థించుటవలన జర్మనుల పూర్వపు రాజకీయాచారములు మాఱిపోయెను. పూర్వము జర్మనులలో సత్కులమందుఁ బుట్టినకారణముచేఁ గులపెద్దకును ఉమ్మరావులకును గౌరవ మెంతయున్నను. కులసభలలో స్వతంత్రజనులసంఖ్యయే యధికముగ నుండుట వలన ప్రజాబాహుళ్యము వారి యిష్టానుసారమే రాజకార్యములు నడచుచుండుట తటస్థించెను. ఇప్పుడు రాజును రాజపరివారకులగు నుమ్మరావులును సంఘమందు ఘనులై ప్రజాశక్తిని దిగద్రొక్కి తమకుఁదోచినట్లు వ్యవహరించుట కారంభించిరి. పూర్వము గౌరవముకొఱకు రాజపరిచర్య నభిలషించి యుత్తమకులమునఁ బుట్టినవాఁడెవ్వరో యొకలార్డునకుఁ బరిచర్య చేయక తప్పదని యేర్పడినది. ఒకసారి యొకలార్డు పరివారములోఁ జేరినతరువాతమఱియొకలార్డునొద్దకుఁబోవుటకై నోబిలునకు స్వాతంత్ర్యములేదు.

దేశజను లందఱకును నాయకమణి రాజు. ప్రజలే సర్వాధికారులు. రాజు ప్రజలను నడపువాఁడుకాని వారిపై యధికారి కాఁడు. రాష్ట్రసభ (witan) వారు రాజును నియమించుకొందురు. అందుచే రాజప్రజాప్రతినిధి రాష్ట్రసభవారి తీరుమానములే రాజశాసనములు. సాముదాయక భూములు రాజభూములై, రాజు ప్రజానాయకుఁడే గాక దేశమునకును బ్రజలకును గూడ ప్రభువులై మాఱిపోఁగానే, రాజున కధికార మధికమయినది. రాజద్రోహమునకుఁ బూర్వము జుల్మానా యేర్పడియున్నది; ఇప్పుడుశిక్ష విధింపబడినది. దేశసంచారము చేయునప్పుడు రాజునకును బరివారమునకును భూతాధికమును ప్రజలే సిద్ధము చేయవలెను. భూమిలోనున్న పాతులును, సంతపన్నులును, బందిపోసీలుపన్నులును, ఘనులును, కోర్టులలోవిధింపఁబడిన జుల్మానాలును రాజులే గొప్పపదవిలో నున్న యుమ్మరావులనునిగ్రహించుటకుఁ గాని అనుగ్రహించుటకుఁగాని యధికారము రాజునకు మాత్రమేకలదు. సేనకంతకాతఁడే నాయకుఁడు. స్వతంత్రులుయుద్ధసేవనుండి కొంతధనము రాజునకుఁ గప్పమిచ్చి తప్పించుకొనవచ్చును.

దేశముయొక్క సమష్టిరాజకార్యములను దీర్చుటకు రాష్ట్రసభ (witanagemot) యొకటి గలదు. ఇది జర్మనుల ప్రజాసభలనుబోలి యుండును. దీనినిప్పటి పార్లమెంటునకు మాతృకయని చెప్పవచ్చును. పూర్వకాలమందు దేశము భిన్నరాజ్యములుగా విడిపోయియున్నప్పుడు మండలసభలే యొక్కొక్క రాజ్యమునకుఁ జాలియున్నవి. మండలసభకు మండలములోఁ జేరియున్న ప్రతి గ్రామమునుండియు గ్రామాధ్యక్షుఁడును (Ealderman) నలుగురు గ్రామప్రతినిధులును రావలసియున్నది. చిన్న రాజ్యముల సమీకరణమువలన నేర్పడిన గొప్పరాజ్యములో నిట్టి మండలసభలనేకములు చేరియుండుటచే, గ్రామములనుండి కూడ ప్రతినిధులు రాష్ట్రసభకు వచ్చుట సాధ్యముకానందున నొక్కొక్క మండలమునుండి గ్రామాధ్యక్షులును, మండలమతాచార్యులును, రాజకుటుంబమువారును, రాజ పరివారకులును మాత్రము రాష్ట్రసభకుఁ జేరుచుండిరి. కాఁబట్టి ప్రస్తుతపు పార్లమెంటువలె రాష్ట్రసభ ప్రజాప్రతినిధిసంఘ మని పూర్ణముగాఁ జెప్పుటకు వీలులేదు. కాని ప్రజాభిప్రాయమును దెలిసికొనుట కిదియే ముఖ్యాధారముగ నెన్నఁబడెను. పదుమూడవ శతాబ్దమున మొదటి యెడ్వర్డు రాజ్యము చేయునప్పుడే ప్రజాప్రతినిధి పద్ధతి బాహుళ్యముగా నవలంబింపఁబడి పార్లమెంటుసభ గూర్పఁబడెను.

రాష్ట్రసభవారి (witan) కిప్పటి పార్లమెంటువారికి లేని యనేకాధికారము లుండుచు వచ్చినవి. దుష్పరిపాలనము చేసిన రాజులను వారు పదభ్రష్టుని జేయఁగలిగి యుండిరి. వెసెక్సు, నార్తంబ్రియా, మెర్సియా యను మూఁడు రాజ్యములుగా దేశము విడియున్నప్పుడు రాష్ట్రసభవారు నార్తంబ్రియా రాజులను దుష్పరిపాలనమున కనేకపర్యాయములు పదభ్రష్టులను జేసిరి. వెసెక్సురాజును ముమ్మారు తొలఁగించిరి. నార్మను రాజుల ప్రభుత్వము తరువాత నాంగ్లరాజు నీ సభవారు (అప్పుడు వీరికి పార్లమెంటు అను వాడుకవచ్చినది.) ముమ్మారు పదచ్యుతుని జేసిరి. 1327 వ సం॥లో

రెండవ యెడ్వర్డును, 1399 వ సం॥లో రెండవ రిచార్డును 1688 వ సం॥లో రెండవ జేమ్సును నాంగ్లపార్లమెంటువారు సింహాసనమునకు దూరము చేసిరి.

రాజును నియమించు నధికార మీ రాష్ట్రసభవారియందే యున్నది. దేశ మనేక రాజ్యములుగా విడియున్నప్పుడు గూడ రాజు ప్రజాప్రతినిధి సభవారి చేతనే నియమింపఁబడుచు వచ్చెను. ప్రతి రాజ్యమునందును రాజకుటుంబ మొండుచువచ్చినది. ఆ కుటుంబమువారిలో సమర్థుఁడగు వానిని సభవారు రాజత్వమునకు నియమించుచు, అసమర్థులను మైనర్లను దిగవిడుచుచు వచ్చిరి.

దొరతనమువారు చేయు ప్రతిపనిలోను రాష్ట్రసభవారికిఁ బనిగలిగి యుండెను. రాజుతోఁగలిసి యీ సభవారు చట్టములను జేసియు, యుద్ధమునకు సేనను సమకూర్చియు, శత్రువుతో సంధిచేసియు, సాముదాయక భూమినుండి మాన్యము లిచ్చియు, మతాచార్యులను మండలపెద్దలను నియమించియుఁ దీసివేసియు, నేరస్థులయొక్కయు నిస్సంతులై చనిపోయిన వారి యొక్కయు సొత్తులను రాజున కిప్పించియు, సివిలుక్రిమినలు కేసుల లో న్యాయవిచారణ చేసియు నన్నివిధములను బనిగలిగియుండిరి. ఒక్కొక్కప్పుడు ఆల్ఫ్రెడ్డువలె రాజు బుద్ధిశాలియైనచో నాతఁడు సభవారి యను మతిని గూడఁగట్టుకొని రాచకార్యముల నన్నిటి నాతఁడే చక్కఁబెట్టుచు వచ్చెను. ఒక్కొక్కప్పు డిట్లు జరిగినను మొత్తము మీఁద రాష్ట్రసభవారి యాలోచనయు నంగీకారమును బుచ్చుకొనకుండ రాజులు క్రొత్త శాసనములను జేయలేదు; క్రొత్త పన్నులను గట్టలేదు.

నేరముచేసిన వానిపై నేరమును నేరము జరిగిన చోటికిఁ దూరముగా నొక పట్టణమున విచారించుటవలన లాభము లేదని యెంచి, నేరవిచారణనిమిత్తము గ్రామములలోను శతమూరములలోను సభలను జేసి నేరము జరగిన

చోటునకు జుట్టుపక్కలనుండు జనులందఱి యెదుట న్యాయవిచారణపూర్వకాలమందుఁ జేయుచువచ్చిరి. ఒక కుటుంబములోనివాఁ డెవ్వఁడైన నేరము చేసినప్పుడా కుటుంబమువా రందఱాతనిని (బట్టి తెచ్చుటకు బద్ధులైయుండిరి. ఇందువలన బాగుగాఁ బని జరుగనందున గ్రామములోనివారీ పనికిఁ బూనుకొని రక్షకసమితుల నేర్పఱచుకొనిరి. ఇంతకంటెను సుకరముగా నేరస్థులను బట్టుకొను నిమిత్త మిటీవల శతకూటము లనేకభాగములుగా విభజింపఁబడినవి. తుదకీ పద్ధతికూడ మాఱిపోయి, స్వతంత్రులలోఁ బదిమంది కొక్క సమాజముగా నేర్పఱచి, వారిలో నెవ్వరి నెప్పుడు హాజరు పెట్టవలసివచ్చినను నందఱు సమానబాధ్యులై యుండునట్లు ప్రమాణములు చేయించుకొనిరి (frank pledge). ఈ పదిమంది సమాజమునకు నొక పెద్ద యుండెను. నేరస్థుఁడు బయటపడి శిక్షితుఁడైనయెడల నాతఁడు తన యాస్తినుండి పరిహారమియ్యవలెను, లేక స్వయముగా శిక్ష ననుభవించవలెను. ఆతఁడట్లు చేయక పాఱిపోయినయెడల, ఆతఁడు చేరియున్న సమాజము వా రాతఁడుచేసిన నేరముతోఁ దమకు సంబంధము లేదని ఋజువు చేసికొనవలెను; తప్పిన యెడల నాతఁడు చేసిన నేరమున కేర్పడిన జుల్మానా యీసమాజమువా రిచ్చుకొనవలెను.

సివిలు క్రిమినలు వ్యవహారములను బరిష్కరించుటకు శతకూటసమితియు, (the hundred moot) మండలసభయు (the shire moot) నేర్పడియున్నవి. శతకూటసమితి శతకూటపుపెద్ద (ealderman) యొక్క యధ్యక్షతక్రింద నెలకొకసారి సభకూడును. ఇందు సమకూడిన స్వతంత్రు లందఱు న్యాయాధికారులై న్యాయవిచారణ చేయుచుండిరి, ఇట్లు పనిచేయుట కష్టముగాఁ దోచినందునఁ గొంతకాలమునకు సభవారు తమలోఁ బండ్రెండుగురిని న్యాయవిచారణకు నియమించుకొనుచుండిరి. సివిలు క్రిమినలు వ్యవహారములు గలవారు ముందీ శతకూటసమితికి రాకుండ పైకోర్టులకుఁ బోరాదు. ఈ సభవారు వసూలుచేయు జుల్మానాలు రాజునకు రావలెను గనుక వానిని జమచేయుటకు రాజప్రతినిధి సంవత్సరము

నకు రెండుసారులీ సభకు వచ్చుచుండెను. ప్రాచీనకాలమునుండియు నీశత కూటములోఁ జేరిన కొంత భాగముపై నధికారము మతాచార్యులకో, అందుండు గొప్పభూస్వాములగు లార్డులకో రాజులిచ్చుచుండుటయు, వారుతమ నగరులందు కోర్టులు పెట్టి తామే సివిలు క్రిమినలు వ్యవహారములను బరిష్కరించుటయుఁ గలదు. అందుచే నానాటికి శతకూట సమితికి బలము తగ్గిపోయినది.

నూఱు శతకూటములుకలసినమండలమున కొక మండలసభయేర్పడి సివిలుక్రిమినలు వ్యవహారములను బరిష్కరించుచుండెను. శతకూట సమితిలో న్యాయముపొందని వారిసభవారియెదుట నప్పీలు చేసికొనుచు వచ్చిరి. వీరి వలనను న్యాయము దొరకని యెడల రాజున కప్పీలు గలదు. ఈ మండల సభవారిని ప్రతి సంవత్సరమునకు రెండుసారులు సమావేశము చేయుచుండును. మండలపెద్ద (Ealderman)యు, మండలమతాచార్యుఁడు (Bishop) ను, తక్కిన రాజకీయోద్యోగస్థులును, భూస్వాస్థ్యములుగల లార్డులును, గ్రామములనుండి నలుగురేసి స్వతంత్రులును గ్రామపురోహితులును, ఈ మండలసభ నలంకరించి న్యాయవిచారణచేయుచు వచ్చిరి. కాని శతకూట సమితులయందువలెనే యీ మండలసభలయందుఁ గూడ పండ్రెండుగురు ప్రతినిధులు న్యాయవిచక్షణచేయుచు తీరుమానములను జెప్పుచుండిరి. ఈ ప్రతినిధులు నేరముమోపఁబడినవాఁడు నేరము చేసినాఁడా లేదా యని విచారించుటలేదు. వచ్చిన నేరమును గూర్చియే శిక్షవిధించవలెనని మాత్రమునిర్ణయించుచువచ్చిరి. పిమ్మట నేరముమోపఁబడినవాఁడుప్రమాణముమీద నేరముచేసినదియులేనిదియుఁజెప్పవలెను. ఈతఁడు సత్యసంధుఁడును నమ్మదగినవాఁడును నని పండ్రెండుగురు సాక్షులు ప్రమాణము చేసినయెడల నేరము ఋజువైన ట్లెంచఁబడును. శతకూట పెద్దగాని మండలపెద్దగాని ప్రమాణము చేసినయెడల నాలుగు ఱమ్మరావుల ప్రమాణముతోసమానము. ఒక్కయుమ్మరావుయొక్క ప్రమాణము పండ్రెండుగురు సామాన్యజనుల ప్రమాణముతోఁ దుల్యము. నేరము మోపినవాఁడును మోపఁబడినవాఁడును గూడ క్రోధ

ముచేతను సాక్షికముచేతను బలిచేయుమని ప్రమాణముచేయవలెను. ఒకానొకప్పుడు నేరము చేయుచుండగాఁ బట్టుకోఁబడినప్పుడును, నేరము నిశ్చయముగా జరగినట్లితర సాధనములు ప్రబలముగా నున్నప్పుడును పండ్రెండుగురు సాక్షులను సంపాదించుకొన లేనప్పుడును, వెనుక ఘోరమయిన యసత్యమున కొడిగట్టినప్పుడును, నేరము మోపఁబడినవాఁడు స్వతంత్రులలోనివాఁడు గానప్పుడును కాగిన యినుముకాని సలసల కాగిననీళ్లుగాని చేతఁబట్టుకొని కాలకుండ నిలువవలెను. నేరము చేయనివానిని దేవుఁడు కాల్చకుండఁ గాపాడుననియు, నేరస్థుఁడైనయెడలఁ గాల్చుననియుఁ దలఁచి యీ పద్ధతిని వారవలంబించి యుండురు. సివిలుకేసులలో సాక్ష్యమిచ్చు నిమిత్తము పట్టణమునకు ముప్పది ముగ్గురును, చిన్నపట్టణములకు బండ్రెండుగురును, కని విని యెఱిఁగినసంగతిని యథార్థము తప్పక చెప్పెద మని ప్రమాణములు చేయించి, యేర్పాటుచేయుచువచ్చిరి. క్రయ విక్రయములలో నిద్దఱుముగ్గురు సాక్షుల ప్రమాణములనుబట్టి తీరుమానములు చేయఁబడుచు వచ్చినవి.

3 వ అధ్యాయము.

—:o:—

విదేశరాజుల పరిపాలనము.

—:o:—

1066 - 1154

—:o:—

ఎడ్వర్డుదికన్ఫెసర్ రాజు 1066 సం॥లోఁ బరంపదించు నాఁటి కాతని తరువాతి రాజ్యార్హుఁడగు నాతని యన్న మనుమఁడు పసివాఁడై యుండుటచేతను, కాలస్థితిని బట్టి విక్రమశాలి యగు రాజు కావలసి వచ్చుటచేతను, తన బావమఱఁది యగు హారోల్డు తన వెనుక రాజు కావలెనని ఎడ్వర్డు చెప్పి చనిపోయెను. ఆంగ్ల రాష్ట్రసభవారిందున కనుగుణ్యముగా నాతనినే రాజుగా నియమించుకొనిరి. అంట ఫ్రాన్సులో నెడ్వర్డు మేనమామ ఆంగ్లసింహాసనముపైఁ జిరకాలము నుండి కన్ను వేసికొని యుండెను. పూర్వ మెప్పుడో యెడ్వర్డుతరువాతఁ దాను రాజగున ట్లాతనిచే నియమింపఁబడి యుండఁగా రాష్ట్రసభవారు మఱియొకనిని నియమింపఁ గూడదని విలియము మిషపెట్టి యింగ్లాండుపై దండెత్తి హారోల్డు నోడించి రాజ్యము నాక్రమించుకొనెను. ఆతని విజయాట్టహాసమునకు వెఱచి రాష్ట్రసభవారతని కీ పట్టము గట్టిరి. విజయభూపుఁడను పౌరుషనామముతో నీతఁడు నాఁటనుండియు రాజ్య మేలెను.

విలియముతోడి యుద్ధమునకుఁ బూర్వము, దేశమునందలి చిన్నరాజ్యము లన్నియు ముందు వెసెక్సు రాజ్యమునకు లోఁబడెననియు, ఈ సమీకరణమువలన నాంగ్లదేశమంతయు నేకరాజ్యమైనదనియు, అటుపిమ్మట నీచిన్నరాజ్యముల ఘనతపోయి యవి మండల (shire) ప్రాయము లైనవని

యు, పూర్వము రాజులుగా నుండుచువచ్చిన నీ మండలాధికారు లాంగ్లరాజపరివారకులై లార్డులైరనియు వారికింద నోబిలులనఁబడు నమ్మరావులు బయలు దేరి గౌరవభాజను లైరనియుఁ బూర్వాధ్యాయమునఁ జెప్పియుంటిమి. విలియము తోడజరిగిన యుద్ధములో నీ మండలాధిపతులు విశేషముగాహతులైరి. కొందఱు దేశమునుండి వెడలఁగొట్టఁబడి వారిజమీలు దివాణమునకుఁగలుపఁబడెను. ఇట్లే యమ్మరావులభూములుకూడ దివాణమునకుఁజేరెను. వారిలోఁగొందఱు కొంతభూమిని విలియమునకర్పించి మిగిలినదానిని నిలఁబెట్టుకొనిరి. విలియముతోడ నార్మండినుండి వచ్చిన పరివారములో బలపరాక్రమశాలురకును, మంత్రులకును, సామంతులకును, ఈ దివాణపు భూములనుండి జమీలను బోషకభృతిగ విలియము మాన్యము లిచ్చెను. అందుకుఁ బ్రతిఫలముగ వారు యుద్ధములలో రాజునకుఁ జేయూఁతయై నిలిచిపోరుటకును రాజునకుఁ గానుకలిచ్చుటకును నొడఁబడిరి. ఇట్లుమాన్యములను బొందినవారీ చారిత్రమందు బారనులని వాడఁబడుదురు. అదనుగలిగినప్పుడు విలియము బారనులను బిలువనంపినయెడల బారనులు తమక్రిందిరయితులను బోగుచేసి యచిరకాలములోఁ దలఁచినప్పుడు వేలకొలఁది యుద్ధభటులను సమకూర్చుచుండిరి. ఈబారను జమీందారు లేకమై రాజునెదిరించుట కవకాశము లేకుండఁ జేయుటకై యొక్కొక్క జమీలోని భూము లన్నియు నొక్కచోట నుండక దూరస్థము లగు ననేకస్థలము లందుండున ట్లమర్పఁబడెను. ఈ యేర్పాటుచే మండలమం దొక్క బారనునకనేక భూములు లేకపోవుటచే అతఁడొక్కఁడే నొక్కరాజుపైఁ దిరుగఁబడుట కవకాశములేక యితరబారనులను ప్రజాసామాన్యమునుగూడఁ, గూడఁగట్టుకొనుట యావశ్యకమయ్యెను. విలియము తరువాత రాచరికమునకు వచ్చినరాజులు నిరంకుశాధికారము వహించి రాజకీయాచారములకు వ్యతిరేకముగాఁ బనిచేసినప్పుడు బారనులు ప్రజలపక్షముననుండి రాజునుప్రతిఘటించుట కిదియే కారణము.

ఆంగ్లసింహాసనమునకు రాకపూర్వము విలియము ఫ్రాన్సులో నొక మండలమునకుఁ బ్రభువై (duke) యుండుటచే విదేశరాజ్యపద్ధతుల కల

నాటుపడిన వాఁడయ్యెను. ఆ యాచారములలోని లోపముల నెఱిఁగిన వాఁడు గనుక వానినాంగ్లదేశమునఁ దెచ్చిపెట్టక యాంగ్లరాజకీయ పద్ధతులనే యవలంబించి రాజ్యముచేసెను. చిన్నరాజ్యము లన్నియుఁ గలిసిపోయి యేకరాజ్య మగుటవలన రాజ్యములు మండలప్రాయము లైనను ఆ రాజ్యములోని రాజకుటుంబముల వారికి విశేషముగా జమీ లుండుచువచ్చినవి. వారే సివిలుక్రిమినలు వ్యవహారములను దీర్చుటకు న్యాయాధికారులై వారిజమీలలో కోర్టులను బెట్టుకొని శతకూటసమితుల యొక్కయు మండలసభల యొక్కయు బలము తగ్గించివేసిరి. వీరిగర్వ మడఁచినఁ గాని దేశమునకు క్షేమముగలుగదనియెంచి విలియము వీరి యధికారమును దగ్గించి వేసి తిరుగా శతకూటసమితులను మండలసభలను నెలకొల్పెను; ఈ సభలకును జమీందారులకోర్టులకును నొక్కొకపరీక్షను నియమించి ఆతఁడే న్యాయకర్తయై వ్యవహరించున ట్లేర్పఱచెను. ఈ పరీక్షను నియమించు నధికారము తనయందే యుంచుకొనుటచే, మండలసభవారితో నిమిత్తము లేకుండ విలియము తన శాసనముల నమోఘముగఁ జెల్లించుకొనుచుండెను. జమీలపైఁ గప్పమువిధింపఁబడి దివాణమునకుఁ జెల్లుచుండు దేశాచారమునే రాజు బలపఱచి, గ్రామములందలి కొందఱు పెద్దమనుష్యులను జూరీలనుగ నియమించి, వారుప్రమాణముమీఁదఁ జెప్పినచొప్పున గ్రామగుడికట్టు యొక్కయు గ్రామమందలి ప్రత్యేకమాన్యముల యొక్కయు పరిమితస్వభావములను వానివలన దివాణమునకుఁ జెల్లవలసిన పన్నులను దెలిపెడు రిజిస్టరు (Domesday book) నొకదానిని వ్రాయించి భూమిపన్నులను స్థిరపఱచెను. పూర్వమునలెనే రాష్ట్రసభను (witan) నిలిపి సంవత్సరమునకు మూఁడుసారు లా సభ చేయుచు రాజు దేశాచారమును బట్టి శాసనములను నముబుజరపుచు వచ్చెను. ఇటీవల నీ ప్రజాసభకు రాష్ట్రసభ యను పేరు తప్పిపోయి రాజుగారికోర్టు (Curia Regis)అనుపేరు వాడుకలోనికివచ్చెను. ఎడ్వర్డుమొదలగు పూర్వపురాజులు చేసిన శాసనములలో నవసరమైన మార్పులను మాత్రముచేసి, శాసనబద్ధముగాక యాచారశరణ్యా

ములై యున్న వానిని నిర్ధారణచేయునిమిత్తము విలియము మండలమునకుఁ బండ్రెండుగురు ప్రతినిధులను నియమించెను; నార్మనులకు నార్మనుల పద్ధతులను ఆంగ్లేయుల కాంగ్లేయుల పద్ధతులను నడిపించెను. తమ్మును బాధించు జమీందారులను జంపివేసి యాంగ్లేయులు పగతీర్చుకొనుచుండిరి. ఈ యాచారమువలన నార్మనులకా పగ గలుగకుండ, ఏ శతకూటములో నార్మను దేశస్థుఁడు చంపఁబడిన నా శతకూటములోని జను లందఱు జవాబుదారులగునట్లు విలియము శాసించెను. జమీలను మాన్యములుగాఁ గొన్న నార్మనులు రాజుపైఁ దిరుగఁబడకుండఁ గాపాడుకొనుట కుపాయముగా నాంగ్ల రాజులు పూర్వము దేశరక్షణార్థము నిలఁబెట్టిన యాంగ్లమూల సైన్యములనే (standing army) విలియముకూడ నిలిపి ఆంగ్లేయులు తిరుగఁబడి నార్మను బారనులను, నార్మనుబారనులు తిరుగఁబడి నప్పు డాంగ్లేయులను సహాయముచేసికొని ప్రజ లందఱను దనవశమం దుంచుకొనఁగలిగెను. ఈ జమీందారులు తమ జమీలను విభజించి రయితుల కమర్చుకొని, తాము కోరినప్పుడు యుద్ధములలోఁ దమనిమిత్తమై రయితులు పోరునట్లు నిర్ణయించుకొని రయితుల యర్థములను బ్రాణములను జమీందారులు తమ చేతిలో నుంచుకొనియుండిరి. రయితు లీ జమీందారులతోఁ గలిసిరాజుపైఁ దిరుగఁబడుదు రను భయముగలిగి, యజమానుని యెడలనే కాక రాజునెడలఁగూడ రయితులుభక్తి గలిగి యుండునటుల వారిచే విలియము ప్రమాణములు చేయించుకొనెను.

ఆంగ్లేయులు క్రైస్తవమత మవలంబించిన నాఁటనుండియు, ఆంగ్ల రాజపదవికి వచ్చిన రాజుల కధికారము తననుండియే వచ్చిన దని రోమకపీఠాధిపతి యగు పోపు చెప్పుకొనుచు వచ్చెను. విలియము పారమార్థిక విషయములందు పోపుయొక్క యధికారమును మన్నించు వాఁడైనను, రాజకీయవిషయములందు మాత్రము పోపుయొక్క ప్రమేయమునకవకాశమియ్యక, తన యంగీకారములేనిది ఆంగ్లమతాచార్యులకు శ్రీముఖములైనఁ బంపఁ

గూడదని శాసించెను. ఇంతవఱకు మతాచార్యులు స్వతంత్రులై యుండిరి. విలియము వీరికి స్వాతంత్ర్యము నీయక వారిచేఁ దన శాసనములకు దాసోహములఁ జేయించుకొనుచు, వెనుకటి మతాచార్యుల స్థానమున నార్మనుపురోహితులను నియమించుచువచ్చెను. రాజువలన మాన్యములను గొన్న వారిని రాజానుజ్ఞలేక బహిష్కారము చేయుటకు మతాచార్యులకు స్వాతంత్ర్యము లేదు. మతధర్మజ్ఞపరిషదులు (synod) రాజానుమతము లేక యే చట్టమును జేయరాదు; అట్టి యనుమతి పూర్వకముగఁ జేయఁ బడినచట్టమున కైనను, రాజు చేసినది స్థిరపఱుపఁబడు వఱకు, ప్రజ లా చట్టములకు బద్ధులుకారు. ఇంతకుఁ బూర్వము మతసంబంధము లగు నపరాధములను ఇతర సివిలు తగాదాల వలెనే షరీపు యొక్క సాయమున మతాచార్యులు మండలసభలలోను గ్రామసభలలోను విచారించుచుండిరి. అట్టి యధికారము మండల సభలనుండి తొలఁగించి రాజు మతవిషయకాపరాధశిక్ష నిమిత్తము ప్రత్యేకముగ మతాచార్యసభ (spiritual court) ల నేర్పఱచెను. ఈసభలు గాక సివిలు క్రిమినలు వ్యవహారములను దీర్చుటకుఁ బూర్వపు గ్రామసభలును, శతకూట సమితిసభలును, మండల సభలును బారనుల కోర్టులును బనిచేయుచుండెను. రాష్ట్రసభ రాజుగారి కోర్టుగా (Curia Regis) మాత్రి యీ మండలసభలనుండి యప్పీళ్లను విచారించుచుండెను. నార్మండిలోనున్న మండలముయొక్క రాజకార్యములను జక్కబెట్టి కొనుటకు విలియ మప్పుడప్పుడు ఫ్రాన్సు దేశమునకుఁ బోవలసివచ్చుటచే నాతనిస్థానమున నాంగ్లరాజ్యవ్యవహారములను సమర్థించు నిమిత్త మొక ప్రతినిధి (justicer) నేర్పఱుచుకొనుచుండెను.

విలియ మిట్లు దేశమునకు దృఢపరిపాలనము నేర్పఱచుట యందు బనిఁ గలిగియుండగా, 1074 వ సం॥ లో నిద్దఱు నార్మను జమీందారు లాతని నెదురొక్కనిరి. వారిని వెంటనే సులభముగా నతఁ డోడించెను గాని, నార్మండిదేశమునం దీతని కొమారుఁ డగు రాబర్టు ఫ్రాన్సురాజుయొక్క సాహాయ్యమునుచేపట్టి, తండ్రిపైఁదిరుగఁబడెను. ఇట్లుతండ్రియుం గొడుకును

గొంతపడి పోరి సంధి చేసికొనిరి. ఇంతట పరాసురాజు సంధికొడఁబడక మఱింత కలహమునకుఁ గాలు ద్రవ్వఁగా నాతని తోడి సంగరమందు విలియ మెక్కిన గుఱ్ఱము బెదరెను, విలియము జీనుపై ముందరకుఁ బడి యా దెబ్బచేఁ బ్రాణములఁ గోల్పోయెను.

విలియముయొక్క ముగ్గురు పుత్రులలో మొదటివాఁడగు రాబర్టు బలహీనుఁడును జంచలచిత్తుఁడగుటచే నాతనిని నార్మండిరాజ్యమునకును, పరాక్రమశాలి యగు రెండవపుత్రుఁడు విలియమును నాంగ్లరాజ్యమునకును విజయభూషణుఁడు నియమించి హెన్రీ యను మూఁడవపుత్రునకుఁ గొంతధన మిచ్చెను. ఆంగ్లరాష్ట్ర సభవారీ విలియమునకుఁ బట్టముగట్ట నొడంబడుటచే నీతఁడు రెండవ విలియ మను పేర రాజ్యముచేసెను. విలియము తండ్రివలె బలపరాక్రమములుగల వాఁడే కాని, ఆతని నలంకరించిన సుగుణము లీతనికి లేనందున ఈతని రాజ్యమందు దేశము మిక్కిలి కంపించెను.

ఈతఁడు రాజ్యమునకు వచ్చిన కొలఁదికాలములో నార్మను బారను లీతనియన్న రాబర్టును బురస్కరించుకొని యాయుధహస్తులై యెదిరించిరి. దేశస్థు లగు నాంగిలేయులకు బహుమానము లిచ్చెద నని విలియము కపటవాగ్దానములఁ జేయగా వా రందఱు రాజునెడల భక్తియుక్తులై రాజు పక్షమునఁ బోరి బారనుల నోడించిరి. దేశము చల్లారినవెనుక విలియము నిర్భయముగా జనులఁ బీడింపఁ జొచ్చెను, విజయభూషణుఁడు (Conqueror) బారనులకు జమీలను మాన్యమిచ్చినప్పుడు వాటితో నొక నిర్ణయముచేసెను. బారను చనిపోయినప్పు డాతని వారసు మైనరయినయెడల, మేజరగువఱకును ఆతని జమీవలన వచ్చినయాదాయము దివాణపు బొక్కసమునకుఁ జేయుచుండుట కేర్పాటుజరిగెను. మేజరయినవెనుక కిశోరుఁడగుబారను రాజునకుఁ గానుక నర్పించి జమీ పుచ్చుకొనుచుండెను. రెండవ విలియము ధనకాంక్షాపీడితుఁడై జమీలను జమీదారులను బీల్చి పిప్పిచేసి మితిలేని ధనమును గూడఁబెట్టెను. ఈ మైనరు కన్యక యైనయెడల విశేషధనము శుల్కముగాఁ

బుచ్చుకొని వరున కిచ్చుచుండెను. దేవాలయములకు మతాచార్యుల నేర్పఱచు నధికారము రాజుచేతిలోనే యుండుటచేత ఆచార్యుఁడు పరంపడించగా నాతని స్థానమున మఱియొకని నియోగించుటకుఁ దడవుచేసి, ఆమధ్య కాలములో దేవస్థానమాన్యముల వలన వచ్చు నాదాయమును విలియము దానే యనుభవించుచు, క్రొత్త యాచార్యుఁడు రాఁగానే యాతని వలనఁ గానుక లందుచుండెను. నార్మండి యందుఁ గూడ విలియమునకుఁ గొన్ని జమీలుండుటచే నచ్చటి కప్పుడప్పుడు పోవలసినవాఁడై తనస్థానమున నింగ్లాండులోనుండి రాజకార్యములను జక్కఁబెట్టుట కొక రాజప్రతినిధి (Justice) ని తండ్రివలెనే యేర్పఱుచుకొనుచుండెను. ఇంగ్లాండునకు మరలివచ్చినపిదప కూడ నీ యుద్యోగము నిలుపఁబడుటచే నది స్థిరమయ్యెను. ఈ యుద్యోగస్థుఁడే రాజున కాంతరంగికమంత్రికుఁ డగుటచే నీతఁడు కాలక్రమమున ప్రధాని యయ్యెను.

రెండవవిలియము తండ్రివలె మృగయావినోది యగుటచే 1100సం॥లో నొకనాడు వేఁటఁ దగిలియుండ బాణహతుఁడై కాలధర్మము నొందెను. విజయభూషణు (The Conqueror) నకు రాబర్టు అను నార్మండి డ్యూకొకఁడును రెండవ విలియ మొక్కఁడును, హెన్రీయనువాఁ డొకఁడును ముగ్గురు పుత్రు లుండి రని వ్రాసియున్నాము. ఆంగ్లరాజు మరణము హెన్రీ చెవినిఁబడగానే యాతఁ డింగ్లాండునకు వచ్చి పట్టాభిషిక్తుఁడై మొదటి హెన్రీ యను పేరుతో రాజ్యము చేసెను. ఈతఁడు తండ్రిని సోదరుని బోలిన పరాక్రమ మహత్త్వముఁ గలవాఁడగుటచే నార్మను బారనులు విక్రమప్రభు ముంగలఁ దమయాటలు సాగవని యుద్దేశించి దుర్బలుఁడగు రాబర్టును బురస్కరించుకొని యాతనికి రాజ్యాధిపత్య మిప్పింప సమకట్టి రాజుపైఁ దిరుగఁబడిరి. విజయభూషణునకుఁ బూర్వమాంగ్లేయులకుఁ బన్ను లంతగా లేవు. నార్మను ప్రభువుల కాలములలోఁ బన్ను లధికమై ప్రజలు మిక్కిలి బాధల నొందియుండిరి. మొదటి విలియము క్రొత్త పన్నులు కట్టినను బ్రజల క్షేమముకోరి రాజ్యము చేసినందున నాతని

యెడఁ బ్రజలకు భక్తి గలిగెను. ఆతని కొమారుఁడగు రెండవ విలియము
కూడ తండ్రివలె సత్పరిపాలనముఁ జేయునని యాశపడి యాతని యందుఁ
జేరి వైరులతోఁ బోరినప్పటికి పన్ను లెక్కువజేసి యాతఁడు ప్రజలఁ బీడిం
చెను. అందుచేఁ బ్రజలు తన పక్షముననుండి బారనుల కలహ మడఁచుటకు
సాయముచేయుదు రను నమ్మకము హెన్రీకి లేక ఆంగ్లరాజపరిపాలనా
పద్ధతుల నెలకొలిపెద ననియు న్యాయ విరుద్ధమైన పన్నులను గానుకలను
బుచ్చుకొన ననియు, దేవస్థానవ్యవహారములలోఁ దా నడ్డమువచ్చి మతా
చార్యుల బాధపెట్ట ననియు జమీదారులు వారికి లోఁబడిన రయితులవలనఁ
గూడ నెక్కుడు శిస్తులు వసూలు చెయ్యఁగూడదనియు, మొదలగు నిర్ణయ
ములను జేసి ప్రజలకొక స్వాతంత్ర్యరక్షకపత్రిక (Charter of
liberties) నిచ్చెను. అందుచేఁ బ్రజ లత్యంత రాజభక్తితో రాజుపక్ష
మునఁ జేరి బారనుల నడఁచిరి. ఇంతియకాక వెనుకటి యాంగ్లరాజ వంశ
రాజులను స్కాట్లండు రాజపుత్రికయుఁ నగు యువతిని హెన్రీ వివాహ
మాడుట వలన దేశమునకుఁ బ్రభుభక్తి మిక్కుట మయ్యెను. ఇప్పుడు
రాజ్యము చేయుచున్న యెడ్వర్డు చక్రవర్తిగారీమె సంతతివారే. ఈకార
ణములచే 1101 సం॥ లో నార్మండి నుండి రాబర్టు ఆంగ్లరాజపదవిని యుద్ధ
ములో జయింపఁ దలంచి వండెత్తగా ప్రజలసాహాయ్యముచే హెన్రీ వాని
నోడించి దేశము విడిచి పోవునట్లు రాబర్టును సమ్మతి పరుపఁ గలిగెను.
ఫ్రాన్సుదేశములోని అంజవ (Anjou) మండలాధికారియు ఫ్రాన్సురాజును
గలిసి నార్మండిలో హెన్రీ యెడల నయిష్టులుగానున్న బారనులకు సాయ
ముచేసి కలఁతపెంచిరిగాని, హెన్రీ 1128 వ సం॥ వారిని బరిమార్చి
నార్మండి మెయిను మండలములను నాంగ్లరాజ్యమునకు సామంత దేశము
లనుగాఁ గలిపెను.

క్రైస్తవు లందఱకును బీఠాధిపతియైయున్న రోమకపోపునకు నాంగ్ల
మతాచార్యు లందఱు లోఁబడి యుండవలయు ననియు, వారి నిమంత్రణాధి

కారము లౌకికప్రభుమాత్రుఁ డగు రాజువశమందుఁగాక పీఠాధిపతియందుం డవలెననియు నాకాలమున మతాచార్యుల కొక పట్టుకల యుండుటచే, హెన్రీకిని వీరికిని యభిప్రాయభేద మేర్పడినది. దేవస్థానపుమాన్యముల విషయమునమాత్రము రాజశాసనములు చెల్లునట్లును, వానితో సంబంధించినంతవఱకు మతాచార్యులు రాజునెడల భక్తియుక్తులై యుండునట్లును, మతాచార్యపదవికిఁ గ్రొత్తగవచ్చినవారు తచ్చిహ్నములగు నుంగరమును సిలువప్రతిమను పీఠాధిపతి యగు పోపువలనఁ బొందునట్లును, రాజు మతాచార్యులతో సమాధానముచేసికొనెను. ఆచార్య నిమంత్రణాధికారము పూర్వమువలెఁ బ్రత్యేకముగ రాజునందే యుండక తద్విషయమున పోపునకుఁ గొంతసంబంధము కలుగఁజేయఁబడెను. చిరకాలము దేశమున కరిష్టదాయకమై దానినెన్నియో వెతలపాలుచేసిన యీ పోపుయొక్క యధికారమున కీ రాజుకాలమునందే బీజము నాటఁబడి విజృంభించినది.

రాజుతో వైరముపెట్టుకొని ప్రతిఘటించిన బారనుల జమీలు దివాణమునకుఁ గలియుటచే అవి రాజభృత్యు లగువారికి మాన్యములుగ నియ్యఁబడెను. అందుచే రాజువశమం దుండుటకు సమ్మతింపక నిరంతరము స్వతంత్రులగుటకుఁ దరివేచుచు కలహములుపెంచుచున్న బారనుల మూలపట్టులు కదలి, వారిస్థానమున రాజవిధేయులై రాజ్యమునకితరకారణముల వలనవచ్చిన కష్టములనుతొలఁగించుటకు రాజునకు సహకారులైవర్తించు పిల్లజమీఁదారులు బయలుదేరిరి. వీరినే హెన్రీ మఱింత సన్మానించి మండలకరగ్రాహులగు షరీఫులుగను న్యాయాధికారు లగు జడ్జిలుగను నియమించుచుండెను. రాజుదేవతాపూజ చేసికొనుట కేర్పడిన దేవాలయపంచలి పురోహితులను హెన్రీమంత్రిమండలముగా నేర్పఱచుకొని వారిపై చాన్సెలరు అనునొకయధ్యక్షుని నియమించెను. రాజు నార్మండికి వెళ్లినప్పుడుగాని రాజధానిని విడిచినప్పుడుగాని రాజస్థానమునుండి రాజ్యతంత్రమును నడపించు రాజప్రతినిధి (Justice) మంత్రిమండలికిఁ బైయధికారి. రాజపరివారకు లగు బారనులను

జేర్చి రాజప్రతినిధియొక్క యధ్యక్షతకింద వారిని సుప్రీముకోర్టుగా నేర్పఱచెను. దీని నే రాజసభ (The Curia Regis or King's Court) యందురు. అంతఃపఱ కమలులో నున్న చట్టములలో నవసర మగు మార్పులఁజేసి రిజిస్టరు చేయుటయు, గ్రామమండలసభలలో నేర్పడిన క్రొత్త చట్టములను రాజాంగీకార మిచ్చి స్థిరపఱుచుటయు, కక్షిదారుల విజ్ఞాపనపయిని క్రిందికోర్టులలో విచారణజరుగుచున్న దావాలను దమకోర్టునకుఁ బిలిపించుకొని న్యాయముచేయుటయు, కడపటి అప్పీలుకోర్టుగా సివిలుతగాదాలను దీరుమానములు చేయుటయు నీ కోర్టువారి పని. వివిధమండలములందుఁ బనిచేయుచున్న షెరీపులను సుప్రీముకోర్టుజడ్జిలకు ఖుజేదారులుగఁజేసి వారి యోగక్షేమములను విచారించునటు లేర్పాటుచేయుటచే సుప్రీముకోర్టునకును మండలస్థములగు తక్కినకోర్టులకును సంబంధ మేర్పడినది. దివాణముయొక్క ఆదాయవ్యయములను జక్కఁబెట్టుటయు, కట్టవలసినపన్నుల నిర్ణయించుటయు, దివాణపు రివిన్యూ వసూలగునట్లు జాగ్రత్తపెట్టుటయు మొదలగు రివిన్యూవ్యవహారముకూడ వీరిమీఁదనెయుండెను. ఆఱునెలల కొకసారి ప్రతిమండలము నుండియు షెరీపువచ్చి, భూమిపన్ను, కోర్టులలో వసూలుచేయఁబడిన జుల్మానాలు, జమీలనుండి చెల్లవలసిన కానుకలు మొదలగు వానిని వసూలుచేసి దివాణమునకుఁ జెల్లించుచుండెను. భూమిపన్నులఁగూర్చి ప్రజల విన్నపములను విచారించుట కి రాజసభలోని కొందఱు దేశసంచారము చేయుచుండిరి. వీరు కాలక్రమమున న్యాయవిచారణలుకూడ చేయుచువచ్చుటచే సర్క్యూటు జడ్జీ లయిరి.

ఇష్టానుసారము చేయఁబడుమార్పులకు లోఁబడియుండు పూర్వపు రాజ్యతంత్రముకంటె హెన్రీయేర్పఱచిన పద్ధతి స్థిరమైనదై మార్పులేని మామూలుత్రోవ గలదగుటచే, నీతనిరాచఱికమునఁ బన్నులు బలమై భారముగలిగించినను, క్షామములచేతను సాంక్రామికరోగములచేతను బ్రజలు బాధలపాలైనను, దేశమందలి యల్లరులు మట్టుపడి శాంతికలిగెను. అందుచే నార్మను

లకును నాంగిలేయులకును మైత్రి వర్ధిల్లెను. రాజధానియందలి కోర్టులతో మండలసభలకును శతకూటములకును నింతవఱకును నిత్యసంబంధ మేర్పడక పోవుటచే, ఏకరాజశిక్షితులమై కష్టసుఖములను సమముగాఁ బంచుకొన వలసిన యేకజాతివార మను సమష్టిజాత్యభిమానము పెంపొందుటకింతవఱకవ కాశము లేకపోయెను. అట్టి జాత్యభిమానమును బ్రజాసామాన్యముయొక్క హృదయసీమలందు దృఢముగఁ బాదుకొల్పిన దీ హెన్రీయొక్క పరిపాలనమే యని చెప్పవచ్చును. వేల్సుమండలమున నేటికిని వెల్షుజాతివారను పేరనున్న యాదిమనివాసులును ఐర్లాండు స్కాట్లాండు మండలములందుండు పిక్టులును నార్మను ప్రభువులతో వలసవచ్చిన నార్మనులును, ఆంగిలేయులును కొందఱు డేనులును ఇట్లొకరితోనొకరు సంబంధములేని యైదుజాతులవారు దేశమునందున్నను దేశీయ రాజ్యతంత్రములను బాలించురాజుల పాలనమువలనను, ఇంగ్లాండునే కాపురముగాఁ జేసికొని దేశస్థుల క్షేమమే రాజునకు క్షేమమని యేలిన విదేశరాజుల వలనను, సమష్టి జాత్యభిమానము పుట్టి విదేశీయుల దండయాత్రలకుఁ జోటు దొరకక దేశమునకుఁ దుదకు మేలే కలిగెను. ప్రపంచచరిత్రలో వివిధజాతుల వారు కాలక్రమమున నేకదేశవాసులై పరస్పర భేదములను దేశసమష్టి ప్రయోజనము వచ్చినప్పుడు మఱచిపోయి, అందఱు నేకఫలాపేక్షులై అందఱి సామాన్య లాభముకొఱకును వ్యవహరించవలెనను వివేకమును నేర్చుకొన్నారు. ఇంగ్లాండుదేశమునందు స్థిరపడిన పంచజాతులవారును నిట్టి సమష్టి జాత్యభిమానమును నేర్చుకొనుటకీ రాజు నెలకొల్పిన రాజ్యపద్ధతులే కారణములు. ఈజాత్యభిమానమే యింగ్లాండును నాంగ్లేయుల చేయిదాటకుండఁ గాపాడినది.

హెన్రీ యేకపుత్రికా సంతానవంతుఁడు. ఇంతవఱకు నారీరాచరికము నెఱుఁగని వారగుటచే, నాంగ్లేయులా మెకుఁ బట్టముగట్టరను భీతినొంది

బారనులచేతను జమీందారులచేతను మతాచార్యులచేతను దీనితరువాత నామెను రాణిగా నంగీకరించునట్లు హెన్రీ ప్రమాణమును జేయించుకొని 1135 వ సం॥లోఁ బరమపదించెను.

ఈ వార్త చెవిఁబడగానే, హెన్రీ మేనల్లుఁడును, విజయభూపాలునకు దౌహిత్రుఁడును నగు స్టీఫెనుపక్షమును బ్రజ లవలంబించి యాతనికిఁ బట్టాభిషేకము చేసిరి. ఇష్టానుసారము రాజును నియమించుకొను స్వాతంత్ర్య మాంగ్లేయులకుఁ గ్రొత్తది కాదుగదా! స్టీఫెను దుర్బలప్రభువగుటచే నార్మనుబారనులు సంతసించి, హెన్రీకొమార్తె యగు మాటిల్డా రాణియౌటకు విషయమునఁ జేసిన ప్రమాణముల నుల్లంఘించి, దేశమునకు రాజే లేఁడనునట్లు నిరంకుశముగ వర్తించుచు, దొంగలగుంపులఁ గూర్చుకొని, వారికి వాసయోగ్యముగ భయంకరదుర్గములను గట్టి, ప్రజలను బడరాని బాములపాలు చేసిరి. వెనుకటిరాజులవలె నాంగ్లభటుల సాహాయ్యమున పేక్షించిన యెడల బారనుల గర్వమును స్టీఫెను అనాయాసముగ నడఁచియుండును. ఈతఁడు మాఱుతోవఁద్రొక్కి, కూటి కాసించి యుద్ధము చేయు విదేశభటులఁ బోగుచేసి, బహుకష్టముతో హెన్రీకూడఁబెట్టిన ధనమును వెచ్చఁబెట్టి దివాణమునకు దారిద్ర్యమును దెచ్చిపెట్టెను. అంట మాటిల్డా రాజ్యము జయింప నుద్యమించి విఫలమనోరథయై నార్మండికి మరలెను. ఆమెకొమారుఁడగు హెన్రీ నార్మండీమొదలగు ననేకఫ్రాన్సు మండలముల కధిపతియై యింగ్లాండుపై దండెత్తఁగా స్టీఫెనుయొక్క పీడాకరమయిన దుష్టపాలనమునకు విసికి, ప్రజ లాతని విడిచి హెన్రీపక్షము పట్టిరి. మఱియొకదారిఁగానక స్టీఫెనుజీవితాంతము వఱకు నాంగ్లరాజ్యమనుభవించునట్లును పిమ్మట హెన్రీ పట్టాభిషిక్తుఁడగునట్లును సమాధానపఱచుకొని, దేశమునగర్వించియున్న బారనులనాతని సాహాయ్యమునణఁచి వారిదుర్నయములను బూడెదలోఁ గలిపి 1154 వ సం॥లోఁ గాలధర్మము నొందినందున రెండవహెన్రీ యను నామముతో హెన్రీ రాజ్యమునకు వచ్చెను.

అధ్యాయము-4

—:o:—

ఆంజవ వంశ రాజులు.

రెండవ హెన్రీ-1154-1189.

నార్మండీలో నున్న యీ హెన్రీని యింగ్లాండుపైయుద్ధయాత్రకుఁ బురికొల్పి, స్టీఫెనుతో సంధిచేసి, ఆతనివెనుక పట్టాభిషేకము చేసినవాఁడు కాంటరుబరి ప్రధానాచార్యుఁడు. ఆతని ప్రియశిష్యుఁ డగు థామసుబెకెట్టు హెన్రీకి బహిఃప్రాణమని చెప్పఁదగిన యాంతరంగికమిత్రుఁడు. వీరి సాహాయ్యముచేతనే పూర్వాధ్యాయాంతమందుఁ జెప్పఁబడినవిధమున దేశమందలి కల్లోల మడఁచి శత్రుదుర్గములను బూడిదలోఁగలిపి హెన్రీ మరల రాజుసభ (the King's Court)ను రివిన్యూకోర్టు (Exchequer)ను బునరుద్ధారణము చేసెను. బెకెట్టును ఛాన్సెలరు పదమందు నిలిపి ఆతని మంతనముతో మొదటి హెన్రీ ప్రారంభించిన రాజ్యపద్ధతులను వృద్ధిచేసెను. స్టీఫెను తెచ్చి పెట్టుకొన్న కూలిపదాతులు దేశమునుండి సాగనంపఁబడిరి. ప్రామ్యుపెఁగుంపటివలె బారనులు దేశమునకు నిత్యము పీడాకరు లగుటచే, వారిబల ముడఁగించుటకుఁ గొన్నిమార్పులు చేయఁబడెను. జిల్లాలయందుండు బారనుకోర్టులలో బారనులే న్యాయాధికారులై తీరుమానములను జేయుపూర్వాచారము మాన్పింపఁబడి రాజుగారి రివిన్యూకోర్టునుండి సంచారిజడ్జిలు ఆకోర్టులకుఁ బోయి న్యాయపరిష్కారముచేయు పద్ధతి నెలకొల్పఁబడెను. రాజునకుఁ జెల్లవలసిన కప్పములను బారనులనుండి వీరే స్వీకరించుచు దివాణమునకుఁ జేర్చుచుండిరి. మఱియుఁ బూర్వపుపద్ధతి చొప్పున నింతభూమి గలవాఁడొక్కొక భటునిచొప్పున రాజుకొలువునకుఁ బంపవలెను. ఈ భారము బారనులమీఁద నుండుటచే, వారుకొందఱు భటు

లను జీతబత్తెములిచ్చి యెల్లప్పుడు తమ వశమం దుంచుకొనుచు, దుర్బలుఁలైనప్పుడు వారి సాహాయ్యమున రాజుపైఁ దిరుగఁబడుచుండిరి. ఈ పద్ధతి నరాజుమాన్పించి, భటులను బంపుటకు బదులు గనింత భూమిగలవాఁడింత చొప్పునఁ గప్పముగట్టవలెనని మార్పుచేయుటవలన, బారనులు పదాతులను గూర్చుకొనుట కవసరము తప్పిపోయి వారు రాజునెదిరించుట కవకాశము లేకపోయెను.

మతవిషయక వ్యవహారములను బరిష్కరించుటకు సివిలుకోర్టుల యధికారమునకు లోఁబడని మతకోర్టులను విజయభూషణుఁడేర్పఱచెను గదా. మతాచార్యులను బురోహితులను నేరములను జేసినప్పుడు వారిని విచారించుటకు కోర్టునారే యధికారము నవలంబించి క్రిమినలుకోర్టులయధికారమును నిరాకరించిరి. ఈ మతకోర్టులోని యధికారులు మతాచార్యులగుట వలన నరహత్యకుశిక్షవిధించుటకు జంకి నేరమునకుఁ బ్రాయశ్చిత్తమును, ఉద్యోగభంగమును శిక్షలుగా నేర్పఱచుకొనిరి. అందుచే నేరమునకుఁ దగిన శిక్షలేక మతప్రవర్తకులు నేరములను నిర్భయముగాఁ జేయుచుండిరి. వీరు క్రిమినలుకోర్టుల యధికారమునకు లోఁబడునట్లు చట్టమును జేయవలెనని హెన్రీ సంకల్పించి, బకెట్టును కాంటరుబరి ప్రధానాచార్యునిగా నియమించి, తన యుద్యమమును గొనసాగించుకొనఁ జూచెను గాని, బెకెట్టు రాజునకు మతవిషయములలో నేమియు సంబంధ ముండఁ గూడదను పట్టుదల గలవాఁడగుటచే, రాజున కాతనిపై ద్వేషము హెచ్చి, క్లారెండను నగరమున 1164 వ సం॥ లో నొక సభను గూర్చి మతాధికారుల మీఁదను, దేవస్థాన మాన్యములమీఁదను రాజునకుఁ గల యధికారము యొక్క పరిమితిని నిర్ణయింప నియమించెను. విజయ భూషణుఁడేర్పఱచిన పద్ధతు లావని రాచటికమునాటనుండి స్థిరపడియుండుటచే, వాని నాధారపఱచుకొని యీ సభవారు ధర్మనిర్ణయము చేసి రపోర్టు వ్రాసిరి. నేరము చేసిన మతప్రవర్తకులను దండించు నధికారము క్రిమినలు కోర్టువారి దనియు, మతకోర్టుల తీరుమానములపై నప్పీళ్లను రాజే విచారించవలెన

నియు, రాజానుమతి పొందకుండ రోమకపీఠాధిపతి యగు పోపునకు నప్పీళ్లనంపఁగూడ దనియు, రాజభృత్యులను రాజు గారి దేవాలయ పురోహితులను రాజాజ్ఞ లేక బహిష్కారము చేయఁగూడ దనియు మొదలగు నియమములు రిపోర్టులోఁ బరిష్కరింపఁబడెను. బెకెట్టు వాగ్రూపకముగ వీని కంగీకారమును సభలో సూచించినను, బిమ్మట వానిని దిరస్కరించుటచే, రాజాగ్రహము నకుఁ బాతుఁడై యింగ్లాండు విడిచి ఫ్రాన్సుదేశమునకుఁ బలాయనుఁడయ్యెను. రాజు అతనిపక్షమువారిని 400 మందిని దేశమునుండి వెడలఁ గొట్టెను. ఇంతటిలో బెకెట్టు వలని ప్రతికక్ష రాజునకు వదలదయ్యెను, హెన్రీ తన జ్యేష్ఠపుత్రుఁడు ముందు రాజు గావలెనను సంకల్పముగల వాఁడై, తనకిమ్మట విందునకవరోధము రాకుండఁ జేయవలె నని యాతనికిఁ దన జీవితకాలములోనే యార్కు ప్రధానాచార్యునిచేఁ బట్టాభిషేకము చేయించెను. పట్టాభిషేకము జేయించునధికారము మింతవఱకుఁ గాంటరుబరి మతాచార్యులయం దుండుటచే, బెకెట్టు ఫరాసుదేశమునుండియే యార్కుదేవాలయ పురోహితులనందఱను వెలివేసెను. హెన్రీతనకొమారుని పట్టాభిషేకము వ్యర్థ మగు నని భీతినొంది, బెకెట్టునొడఁబఱచి దేశమునకు రప్పించుకొని, ఫ్రాన్సుమండలముల యోగక్షేమములను జూచుకొనుట కచ్చటికివెళ్లియుండఁగా, బెకెట్టుపూర్వమువలెనే రాజాజ్ఞావిద్వేషియై పోపుపక్షము పట్టియున్నట్లు రాజు విని దురాగ్రహావేశముచే బెకెట్టునుఁ గొన్ని కఠినోక్తు లాడెను. ఆ వాక్యములను బట్టి బెకెట్టును జంపుటకు రాజాజ్ఞ యైనదని భ్రమపడి రాజభటులు ఫ్రాన్సునుండి కాంటరుబరికి వచ్చి 1172 సం॥ లో బెకెట్టును జంపిరి. పోపు రాజుపైనీ నేరము మోపి బహిష్కారము చేసెద నని శ్రీముఖము నంపెను.

బెకెట్టువలని యాటంక మాతఁడు పరదేశగతుఁడు కాఁగానే తొలఁగుటచే, హెన్రీ రాజ్యతంత్రములో నవసరమైన మార్పులను జేయఁగలిగెను. ప్రతిసంవత్సరమును రాష్ట్రసభవారిని సభగూర్చి చట్టములలోని లోపములనుసవరణ చేసెను. గ్రామకంఠము దాటి పొలిమేరలో నైనను బరదేశి

బనచేయఁగూడదు; గ్రామమందు బనచేయుటకైనను, అతనియొక్క ప్రవర్తనకుఁ బూఁచిపడు జామీనుదారు లుండవలెను. అట్టిపంచజనుల ప్రమాణపట్టిక సంచారిజడ్జీల యెదుట దాఖలు కావలెను. గ్రామమునకు నలుగురును నాలుగ్రామముల మొత్తముమీఁదఁ బండ్రెండుగురును పెద్దమనుష్యులు ఆయాదేశవాసులచే జూరీలుగా నియమింపఁబడి, వారు రాజభక్తితోఁ బని చేయునట్లు ప్రమాణము చేయుటకును, వారు కాపురముండు ప్రదేశమందు నేరము చేసినవారిని విచారణ కప్పగించుటకును జట్టు మేర్పఱుపఁబడెను. నేరస్థులు చేసిన నేరముయొక్క స్వభావమును నిర్ణయించు న్యాయాధికారమీ జూరీలయందే యుండినను, వారే నేరమును రుజువు చేయుచు సాక్షులై యుండిరి. నేరము మోపఁబడిన వానిబంధువులును జుట్టుపక్కలవారును నాతఁడు నేరము చేయలేదని ప్రమాణము చేసిన యెడల నిర్దోషి యని తీర్పు చేయు పూర్వాచారము రద్దుపర్చఁబడెను. జూరీలవిచారణ ముగిసిన వెనుక కాలిన యినుపకణికను నేరస్థుఁడు చేతితోఁ బట్టుకొనఁగలిగినను, నీటఁ జొచ్చి తేలక మునిఁగినను, వానిని నిర్దోషి యని హెన్రీకాలమందు వదలిపెట్టుచుండిరి. 1216 సం॥లో నీయాచారము పరిహరింపఁబడువఱకు నవలంబనములో నుండెను. అటుపిమ్మట జూరీల తీర్మానముచొప్పున నేరస్థులకు శిక్ష విధింపఁబడుచు వచ్చెను. మండలసభలలో షెరీఫు అనుపేర రాజుచే నియమింపఁబడిన యుద్యోగస్థుఁ డొకఁడుండి మండలవ్యాపారములను దీర్చుచుండెనని మొదటిహెన్రీ చరిత్రమందుఁ జెప్పఁబడినది. ఇట్టి షెరీఫు పనియందు రెండవహెన్రీకాలములోఁ జాలవఱకు బారనులే యుండిరి. ఈతఁడు నార్మండీ మొదలగు ఫ్రాన్సుమండలముల రాచకార్యములను జక్కఁబెట్టుకొనుటకుఁ బోయియున్నప్పుడీ బారనుషెరీఫులు క్రమముగా బని చేయనందున, వారి వర్తనమును గూర్చి విచారణ చేసి వారినందఱ నాపదవినుండి తొలఁగించి, వారికంటెఁ దక్కువయోగ్యతఁగల వారయ్యును రాజుగారి రివిన్యూ కోర్టునకు సంబంధించిన విధేయుల నాస్థానమునకు నియోగించి కడిఁది బారనుల మగఁటిమిఁ దూలించెను.

హెన్రీ రాజ్యమునకు వచ్చినప్పటికి ఇంగ్లాండునకుఁ బశ్చిమోత్తరదిశనున్న యైర్లాండు ద్వీపముయొక్క స్థితి మిగుల శోచనీయముగనుండెను. అప్పటి దేవాలయములు క్రమమైన కట్టుబాటులు లేకయుండెను. ప్రపంచమందలి ద్వీపము లన్నియు రోమక పీఠాధికారమునకు లోఁబడినవే యని యొక స్వప్నము నాపీఠాధికారి యగు పోపు తనయం దారోపించుకొని ప్రభుత్వము నెఱపుచుండుటచే, ఐర్లాండును హెన్రీకిఁ బోపు బహుమానమిచ్చెను. ముష్కరు లగునా ద్వీపవాసులచే నవమానితుఁడై వెడలఁగొట్టఁబడిన యొకమండలాధిపతి హెన్రీని శరణు చొచ్చి యాద్వీపము పయికి దాడివెడల రాజును బురికొల్పెను. ఈ కారణములచేఁ గొందఱాంగ్లబారనుల సాహాయ్యమున హెన్రీ యా ద్వీపముపై దండెత్తి దానిని జాలవఱకు వశపఱచుకొనెను. యుద్ధయాత్రకుఁ బోయిన యీ బారనులాద్వీపమున నిత్యనివాసములఁ గూర్చుకొని యచ్చటనే స్థిరపడిరి. వీరిట్లు స్వతంత్రులైన యెడల రాజుపై నెదురొడ్డఁగలరని యూహించి హెన్రీ మఱింత వరూధినీసమూహమును జేర్చుకొని యాద్వీపముపయిఁ గవియఁగా నచటివా రాతని యాధిరాజ్యమునకు కొడఁబడిరి. ఇట్లు రాజు ద్వీపమునంతను గ్రమక్రమముగా స్వాధీనపఱచుకొన సమకట్టియుండ, నార్మండీలోఁ గొమాళ్లవైరము బలమైనందున రాజచటికిఁ బోవలసి వచ్చెను. బెకెట్టుయొక్క బలాత్కారహత్యకుఁ గినుకవహించియున్న పోపును సమాధానపఱచుకొను తలంపుతో, ఫ్రాన్సునకుఁ బోకపూర్వ మైర్లాండు మతపరివర్తకులలోఁ బోపుయొక్క యిష్టానుసారముగఁ గొన్ని మర్యాదల నేర్పఱచి పిమ్మట ఫ్రాన్సునకుఁ బోయి యచ్చటి పోపు ప్రతినిధియొక్క క్షమార్పణ గోరి బెకెట్టుమరణమువలని దోషమును బాపుకొనెను.

అచ్చటఫరాసు(France)లో హెన్రీయొక్క జ్యేష్ఠపుత్త్రుఁడు, పట్టాభిషేకముతోఁ దనకు రాజ్యాధికారము సద్యస్సిద్ధమై యలవడీన ట్లూహించి దర్పితుఁడై ఫ్రాన్సు దేశాధిపతియొక్క బలము నూఁతగాఁ గొని, స్కాట్లండు రాజుయొక్కయు, నార్మను బారనులయొక్కయు, తనసోదరులు మొద

లగు వారియొక్కయు సాయము చేపట్టి, తండ్రిపైఁ దలపడెను. ఇట్టి యిక్కట్టున నాంగ్లప్రజలు రాజభక్తి యతిశయిల్ల రాజునకుఁ దోడై నిలుచుటచే, హెన్రీ శత్రుమూకల తుదను దూలింపఁ గలిగెను. స్కాట్లండు రాజును జెఱపట్టి, తనకు లోఁబడియుండి కప్పమిచ్చు పద్ధతిమీఁద నాతని విడిపించి యాతని రాజ్య మాతని కిచ్చి వేసెను. ఈ యనుభవముచేఁ దెలివి తెచ్చుకొని హెన్రీ విదేశ పరాధీనులఁగాని, పూర్వపు పద్ధతి ననుసరించి కూర్చఁబడిన స్వదేశ పదాతులను గాని నమ్ముకొనుట ప్రమాదమనియు, దేశప్రజాసామాన్యమునంతను నమ్మినఁగాని దేశమునకు శత్రుభయము దొలఁగ దనియు నిశ్చయించి రాష్ట్రరక్షక సైన్యము నీ క్రొత్త పద్ధతి నవలంబించి సమకూర్చెను. ఇంతట హెన్రీ కొమాళ్లు తండ్రిపైఁ గలహించి యాతనిని కడుకష్టముల పాలుపఱచిరి. రిఛార్డు అను మధ్యముఁడును జాను అను కనిష్ఠుఁడును దక్క తక్కిన పుత్రు లందఱు పరంపదించిరి 1189 వ సం॥లో హెన్రీ స్వర్గస్థుఁడు కాఁగా, సింహవిక్రముఁడను బౌరుష నామమును వహించిన రిఛార్డు రాజ్యమునకు వచ్చెను.

అధ్యాయము-5

——:O:——

ఆంజవ వంశ రాజులు.

——:O:——

మొదటి రిఛార్డు;— జాను; 1189-1216

రిఛార్డు అను పేర నాంగ్లదేశము నేలిన రాజులలో నీతఁడు మొదటి వాఁడగుటచే నీతనిని మొదటి రిఛార్డు అనివాడుదురు. ఈతఁడు సింహవిక్రముండు (the Cour-de-Lion) అను బిరుదునకుఁ దగినట్లు వాసికెక్కిన బల పరాక్రమశాలియనుటకు సందేహములేదు. కాని, రాజ్యతంత్రమును జక్కఁగా నడపుసామర్థ్యముఁగల బుద్ధిశాలి కాఁడు. క్రైస్తవమతమువారి కందఱు కునుజగదేక పవిత్రస్థానమైన జెరూసలేము దేవాలయమును మహమ్మదీయులు తురుష్కులా కాలమున ముట్టడించి యధీనము చేసికొని, అచటికిఁ దీర్థయాత్రికుఁ బోవు క్రైస్తవభక్తులను బడరాని బాములఁ బెట్టుచుండుటచే నప్పటి వివిధ దేశాధీశు లేకమై తురుష్కుల క్రూర గ్రహణమునుండి యా దేవళమును విడి పింప సమకట్టిరి. ఆ రాజమండలితోఁ గూడి జెరూసలేమునకుఁ దనపరా క్రమ మహత్వమును బ్రకటింప నత్సుకుఁడై రిఛార్డు అందునకు వలయు ధనమును గడుదుర్నీతి నవలంబించి ప్రజలనుండి స్వీకరించెను. జీససు మహర్షియొక్క మహిమను గాని, ఆతని శాంతివాక్యములను గాని నమ్మక బైబిలులోని ప్రాచీనకాండము నమ్మెడియూధులు (jews) మిక్కిలిభాగ్య వంతులై ఋణములిచ్చి వడ్డిరూపమున విశేషముగ ధన మార్జించుచుండిరి. ఆ కాలమున వడ్డికి బదులిచ్చుట క్రైస్తవమత సాంప్రదాయములకు విరుద్ధ మని యెంచబడుటచే, కేవల రాజానుగ్రహముచేఁ గాక క్రైస్తవమత సంకులమైన నాంగ్లదేశమున యూధులుకాలు పెట్టుటకే యర్హతలేకపోయెను. అందుచే రిఛార్డు వారిని దేశమున నుండనిచ్చినందులకు మితిమీరినధనమును

బుచ్చుకొనెను. తండ్రికాలమునఁ గప్పముగట్టుట కొడంబడి రాజ్యమును గొన్న స్కాట్లండురాజు నట్టి నిర్బంధమునుండి విడిపించి కొంతధనమును వార్జించెను. షరీఫు మొదలగు గొప్పయుద్యోగములను వేలమువేసి యెక్కుడుధనమిచ్చిన వారి కిచ్చుచువచ్చెను. చరాస్తిపై పన్ను గట్టుటకుఁ గొత్తగాఁ బ్రారంభించి ఉన్నచరాస్తిలోఁ బదవవంతు పన్నుగాఁ బుచ్చుకొనెను. ఇట్లు పోగుచేయఁబడిన ధనరాశితోఁ జెరూసలేమునకు సమరోద్ధతుఁడై పోయును గాని తక్కినరాజులతో వైరముపెట్టుకొని యొంటరిగాఁ దురుష్కులతో నెదురొడ్డి యోడిపోయెను. రిఛార్డు ప్రచ్ఛన్నముగా దేశమునకుఁ బాఱివచ్చుచు మార్గమున రోమకచక్రవర్తి పాలఁబడి, కొంత ధనమిచ్చి విడిపించుకొని యిల్లుచేరెను. ఇంగ్లాండున రెండుమానములు మాత్రముండి, ఆ స్వల్పకాలములో ననేకవిధముల వెనుకటివలెనే యనేకపన్నులఁ గట్టి రిఛార్డు ధనము పోగుచేసి, ఫ్రాన్సుదేశమున నాంగ్లరాజుల యధీనముననున్న మండలములను స్వాధీనము చేసికొనఁ దలపెట్టియున్న ఫ్రాన్సురాజుతో నైదువత్సరములు పోరి రణనిహతుఁడై 1199 వ సం|| లోఁ బరమపదించెను.

రిఛార్డు పదిసంవత్సరములు పేరునకు రాజ్యభారమును వహించినను విదేశపర్యటనముతోఁ గాలము గడపెనందున యభ్యుదయము నందెను. అంతట కఠినమైన పన్నులను గట్టి దేశము రాజప్రతినిధులచేఁ జక్కఁగాఁ బాలింపఁబడినను బ్రజలు సులభముగా వానిని భరింపఁగలిగిరి. సాహితీ గ్రంథబాహుళ్యము విస్తరించెను. నేటివఱకును జగదేకప్రసిద్ధమై వెలుఁగుచున్న ఆక్స్ఫర్డు సర్వకళాశాల (University) యీకాలమునందే స్థాపింపఁబడెను. శిల్పశాస్త్ర నైపుణ్యము వృద్ధియగుటచే సంపన్నులు మ్రానితో నిండ్లు కట్టుకొనుట మాని అందముగా ఱాతితో మందిరములఁ గట్టుకొననేర్చుకొనిరి. రెండవ హెన్రీ యేర్పఱచిన రాజ్యపద్ధతి నవలంబించి రాజప్రతినిధులు రాచకార్యములను నడపించుటచే సెంట్రలు గవర్నమెంటు రపడి బారమును తిరుగఁబడి స్వతంత్రత వహించుటకు నవకాశము లేకపో

యెను. వేర్వేరు మండలములవారు కోరుకొన్న జూరీలను సెంబ్రిబ గవర్న మెంటువారు [illegible]ష్టకు రక్షించి న్యాయవిచారణ చేయించుచుండుటచే ప్రతినిధుల నేర్పఱచుకొను నాచారము ప్రజాసామాన్యమున కలవాటుపడి పార్లమెంటుసభ యేర్పడుటకు మార్గమేర్పడినది.

ఆల్ఫ్రెడ్డు మొదలగు నాంగ్లరాజుల కాలమునందు వెలసియున్న గ్రామములనుగూర్చియు, శతకూటములనుగూర్చియు, వాచకులు చదివియే యున్నారు. నార్మనురాజులకాలమందు గ్రామములు పెరిగి శతకూట పరిమితిగలవై పెంపొందినవి. ఇవి రాజుయొక్క స్వంతస్వాస్థ్యముగ నెన్నఁబడుటచే రాజే న్యాయవిచారణచేయుచు షరీఫులమూలమునఁ బన్ను వసూలు చేయుచు వచ్చెను. షరీఫులు పట్టణములను గుత్తకుఁ బుచ్చుకొని, తమ కిష్టము వచ్చినట్లు పన్నుకట్టి వసూలుచేయుచు బాధపెట్టుటచే మొదటి హెన్రీకాలమున లండను పట్టణవాసులు షరీఫుతో నిమిత్తము లేకుండ తామే రాజునకు జవాబుదారులై పన్ను చెల్లించునట్లు స్వతంత్రపత్రికను సంపాదించుకొనిరి. లండనువలె పెరిగిన యితరపట్టణములకూడ దానివలె స్వతంత్రత వడయుటకు యత్నించుచు రిఛార్డుకాలమున నిట్టి భాగ్యమును సంపాదించుకొని మ్యునిసిపలు గవర్నమెంటు పొందిరి. ఏ పట్టణము వారా పట్టణమునకు షరీఫును నిర్ణయించుకొనుచు వచ్చిరి. పట్టణమునకు వెలుపలి కోర్టులతో సంబంధములేక పట్టణహద్దులలో నున్న న్యాయస్థానముల నుండే న్యాయము పొందుచుండిరి.

ప్రజాసామాన్యముయొక్క స్థితిగతులనుగూడ విచారించవలసియున్నది. నార్మనురాజుల నాటనుండియుఁ బ్రజలు ప్రభుకోటి యగు నార్మనులుగను, ప్రజాకోటి యగు నాంగ్లజనసామాన్యముగను వేర్వేఱుగ విడిపోయి స్వస్వధర్మముల ననుభవించుచుండిరి. ఆంగ్లజనబాహుళ్యమునకు గవర్నమెంటుతోడి సంబంధము సడలినది, సంపన్నులు భూస్వాస్థ్యములను, బిరుదులను, రాజకీయస్వాతంత్ర్యమును గోల్పోయిరి. ప్రజాసామాన్యము లార్డులకు లోఁబడిన రయితులైరి. లార్డువలన విముదలపొందినగాని యాకర్షకుఁడు స్వతం

తగిఁడు కాఁజాలఁడు. లార్డ్సువలని బాధలనుండి కాపాడురక్షలేదు. ఇట్టిసి చపలనుఁ దప్పికొంత యాధిక్యత ననుభవించువారాంగ్లేయప్రజలలో లేక పోలేదు. యుద్ధసేవకావిధికి బదులుగాఁ బన్నుల నిచ్చు స్వతంత్రభూస్వాములును, లండను మొదలగు పట్టణవాసులును, మతప్రవర్తకులును పూర్ణస్వాతంత్ర్యము ననుభవించుచు తమ రాజకీయవ్యాపారములను దామే దీర్చుకొనుచుండిరి.

ఆంగ్ల ప్రజాసామాన్యమునకుఁ దొలఁగిపోయిన స్వాతంత్ర్యమును, రాజకీయస్వత్వములు (Political Rights) బిరుదులును, భూములును, ఉన్నత రాజకీయోద్యోగములును ప్రభుకోటివా రగు నార్మనులపా లయ్యెను. రాజుతో నిరతము పోరుపెట్టుకొని నిరంకుశముగ నేలవలెనని యీనార్మనులు తగవులాడుటచే మొదటి విలియమాదిగా మొదటి హెన్రీకాలమువఱకుఁ గొంతవఱకు రాజునకు లోఁబడి యుండవలసిన వారయ్యెను, స్టీఫను కాలములో నన్యోన్యజయేచ్ఛాగ్రస్తులై యొకరినొకరు చంపుకొని, నామమాత్రావశేషులైరి. నార్మనుల ప్రాభవ మిట్లు పడుటఁ గలసియుంటచే, వారిస్థానమున నాంగ్లఘనులకుదురుపడి, దేశక్షేమముకొఱకు పాటుపడు దేశభక్తులై స్వాతంత్ర్యభాగ్యము మెక్కువోక వర్ధిల్లఁజేసిరి.

రిఛార్డు మరణానంతర మాతని కనిష్ఠసోదరుఁ డగు జాను రాజయ్యెను. ఈతఁడు కుమార్గుఁడై దుష్పరిపాలనము చేసినందున, నార్మండీ మొదలగు ఫ్రాన్సుదేశములోని మండలముల ప్రజలు ఫ్రాన్సు రాజును శరణు వేఁడిరి. అతఁడు నార్మండీ మొదలగు మండలములమీఁదికి దండెత్తి యనాయాసముగా వానిని స్వాధీనపఱచుకొనెను. విదేశమండలము లిట్లు నష్టమైపోవుట యాంగ్లదేశమునకు మిక్కిలి క్షేమకరము. ఫ్రాన్సుమండలముల బలమునుజూచుకొని నిరంకుశముగఁ బాలించుటకు మునుపటివలె రాజున కవకాశము తప్పిపోయి, ఆంగ్లదేశ క్షేమమే తన క్షేమమని దేశాభిమానముఁ గలిగి యేలుటకు రాజునకును రాజునందుఁ బూర్ణవిశ్వాసముఁ గలిగి మనుటకు ప్రజలకును సమయము వచ్చెను

తన దుర్బలత్వముచేఁ గొంత రాజ్యమును నష్టపఱచుటయే గాక రోమక పీఠాధిపతి యగు పోపునకుఁ బాదాక్రాంతుఁడై నీచపక్షము చేసికొని జానుదేశమునపఖ్యాతి తెచ్చిపెట్టెను. కాంటరుబరి ప్రధానాచార్య స్థానమునకుఁ గ్రొత్తవానిని నియమింపవలసివచ్చి, తన నియమమునకు నంగీకరింపక ప్రతిపక్షులైయున్న మతాచార్యులను వంచలేక, పోపును దగవరిగాఁ గోరి పోపు ఉభయపక్షములవారి నియమము నంగీకరింపక వేరొకయాచార్యుని నియమించఁగా జాను వాని నిరాకరించెను పోపు ఇందున కాగ్రహించి, జాతస్నానమృతస్నానములు తప్ప తక్కిన మత సంస్కారము లేవియు జనులకు జరుగ కుండునట్లు నిషేధించి, దేశమందలి దేవాలయములను గట్టి పెట్టించెను. అందునకుఁ బ్రతిక్రియగా రాజు దేవాలయములను గొల్ల వెట్టెను. ఆంగ్లదేశముపై దండెత్తి జానును సింహాసన భ్రష్టునిజేసి రాజ్యమును గానుకగాఁ బుచ్చుకొనుమని పోపు ఫ్రాన్సు రాజును హెచ్చరించెను. ప్రజలకు భక్తి యున్నయెడల, రాజీ యాపదను తొలఁగించుకొనియుండును. ఆంగ్లబారను లీతని క్రౌర్యమును భరింపఁజాలక రాజుపై నెదురొక్కనిరి. కొందఱిని దేశమునుండి వెడలనడఁచియుఁ గొందఱి పుత్రసంతానమును గారాగృహ బద్ధులఁజేసియు, చంపివేసియు ననేకవిధముల రాజు దేశకంటకుఁడయ్యెను. అందుచే వేఱుగతిగానక, జానుకడునీచవృత్తినవలంబించి పోపునకుఁ బాదాక్రాంతుఁడై, రాజ్యము నాతని పీఠమునకర్పణఁజేసి, ఆపీఠమునకు వశవర్తుఁడై సామంతరాజుగ దేశము నేలుట కొడఁబడి తిరుగపోపువలన రాజ్యమును బరిగ్రహించెను. పోపుతోడి వివాదలు బలముగానున్నకాలమున జానువలన దేవస్థానములకు వచ్చిన నష్టమును నిర్ధారణ చేయుటకును, ప్రజలకష్టసుఖములను నిరూపించుటకును బారనులుసభలుచేసి, మొదటిహెన్రీప్రజలకిచ్చిన స్వాతంత్ర్య రక్షకపత్రిక నాధారముచేసికొని, దేశక్షేమకర మగుపాలనాపద్ధతులను స్థిరపఱచి యొకశాసనమును వ్రాసి రాజునకు నివేదించుకొనిరి. అతఁడు ప్రజలకోరికల నెఱవేర్చనందున బారనులును నగరజనబాహుళ్యమును నేకమై యాయుధములధరించి రాజుపైఁ గవి

సిరి. తప్పించుకొను సాధనములేక జాను 15 వ జూను 1215 తేదీని స్వాతం త్ర్యనిర్ణయమహాశాసనమును ప్రజల కిచ్చెను. దీని కింగ్లీషున చార్టరను పేరు న్నందున, వ్యవహార సౌకర్యార్థము దీనిని చార్టరనియే వాడుదుము. ఇందలి నిర్ణయముల నిచట సంగ్రహముగా వివరించెదము.

దేవస్థానములకాచార్యనియామకము క్రొత్తగఁ జేయవలసివచ్చినప్పుడు, మఠాచార్యులేనిర్ణయకర్తలు; రాజునకు ప్రమేయములేదు గొప్పజమీలు వారసులకు సంక్రమించినప్పుడు, రాజునకుఁ జెల్లవలసినపన్ను స్థిరపఱుపఁబడెను. అట్టి వారసు మైనరైనయెడల జమీనిరాజు కాపాడి, మామూలుగావచ్చు రాఁబడిని మాత్రము వసూలుచేయవలెను. మైనరు వారసులకు దంపతులఁ గూర్చునపుడు. వారి పరువుమర్యాదలను గాపాడవలెను; వితంతువులను స్వేష్టాన్యతిరేకముగ వివాహ మాడునట్లు రాజుబలవంత పెట్టఁగూడదు. రాష్ట్రసభవారి పూర్వాంగీకారము పొందకుండ రాజునకే యితరపన్నుకూడ జమీల నుండి వసూలు చేయుటకు నధికారములేదు. నలువదిదినములకు ముందే ప్రధానాచార్యులకును, గొప్పజమీందారులకును, ఇతరభూస్వాములకును దెలియఁజేసి యొకచోట సభాస్థలిని నిర్దేశించి, అట్టి రాష్ట్రసభను గూర్చవలెను. లండను మొదలగు గొప్పపట్టణముల కిదివరకున్న స్వాతంత్ర్యములు నిలఁబెట్టఁ బడెను. న్యాయసభల మూలమున రాజు ద్రవ్యార్జన చేయఁగూడదు. క్రమమైన న్యాయవిచారణ జరుగకుండ రాజు స్వేష్టానుసారముగ నెవ్వరిని దండింపరాదు. కర్షకుల కుండు వ్యవసాయపు బశువులు మొదలగు వ్యవసాయోపకరణములను గాని, వర్తకులకుండు వర్తకద్రవ్యములను గాని, స్వతంత్రునకుండు భూస్వామ్యమును గాని నష్టపఱచులాగున జరిమానాలను విధింపక, నేరమునకుఁ దగినయట్లు దండన జరుగవలెను. సివిలు తగాదాలు సుకరముగాఁ దీరుమాన మగునట్లు క్రొత్తగ సివిలు కోర్టులు స్థాపింపవలెను. భూమి హక్కును గుఱించి వచ్చుతగాదాలను సంవత్సరమునకు నాలుగుసారులు జడ్జీలు దేశము తిరిగి పరిష్కరింపవలెను. రాజు వేటకొఱకు క్రొత్తగఁ బెంచినయడవుల నేలబాలుచేయవలెను.

యుద్ధములు లేని కాలమందు, విదేశములనుండి వర్తకులు నిర్బంధకరమైన పన్నులు లేకుండ దేశమునకు వచ్చి వర్తకము చేసికొని యిష్టమువచ్చినప్పుడు వెళ్లవచ్చును. తగిన వెలకుఁ గొనకుండ రాజునిమిత్తమైనను బ్రజలనుండి యేవస్తువు పుచ్చుకొనరాదు. రాజీ శాసన నిబంధనలను మీఱకుండఁ గనిపెట్టుటకు జమీందారులు తమలోఁ దగువారిని యిరువది యైదుగురిని నియమించుకొనుటకును, శాసనానుబంధములకు వ్యతిరేకములు జరిగినట్లు వీరిలో నలుగురికిఁ దోఁచినప్పుడు రాజు వెంటనే సవరణ చేయుటకును, నలువది దినములలో నిట్టి సవరణ జరుగనియెడల నీ యిరువది యైదుగురును రాజుయొక్కయు, రాణీయొక్కయు సంతానముయొక్కయు స్వాతంత్ర్యమునకు భంగము లేకుండ వారి మందిరములను భూవసతులను జప్తు జేసిగాని మఱి యేయితరోపాయముల చేతఁగాని నిర్బంధించి రాజుచే సవరణచేయించుటకు బారను జమీందారులకు స్వాతంత్ర్యమీయఁ బడెను.

దేశీయప్రజలందఱీ శాసనమును సంపాదించుకొనుటకుఁ బాటుపడినందున నిందలి నిబంధనలు ప్రజాలాభముకొఱకు నేర్పడియున్నవి. పూర్వపు రాజపద్ధతులప్రకారము, దొరతనమువారి బలము దృఢముగ నుండకపోవుటచే బారనులు స్వలాభాపేక్షులై రాజుపై నెదురొక్కనుచు వచ్చిరి. రెండవహెన్రీ యేర్పఱచిన రాజ్యతంత్రము బారనుల తిరుగబాటునకుఁ గంపించుపాటిదికాక స్థిరపడినందున, రాజు బలము నిరంకుశమై జనులను రాజు బాధించుట కవకాశముగలిగెను. రాజును లొంగదీయుటకు నొక్క బారనులేకాక ప్రజాబాహుళ్యముకూడ నైకకంఠ్యముగ దేశసామాన్యలాభముకొఱకు కలిసినఁగాని, రాజునకెదురొడ్డ వలనుపడదయ్యెను. బారనులకుఁ బ్రజాసాహాయ్యమిట్లనివార్యమగుటచేతనే, పెద్దజమీందారుల నష్టానుసారము రాజు బాధించుట కవకాశము లేకుండ నిబంధనలేర్పడినట్లే ఆ జమీందారులక్రింది రయితులను వీరు బాధింపకుండ నియమములేర్పఱుపఁబడినవి.

నిరపాయమైన నిర్బంధవశమున జాను ఈ శాసనమున కంగీకరించినను, దానిని నెఱవేర్చుట కాతని కిష్టము లేదు. పోపుకూడ నీతనికి సాయపడి యీశాసనమును రద్దుపఱచెను. అందుచే జాను తన్ను నిర్బంధించిన బారనుల దండింప మొదలు పెట్టఁగా ప్రజలు దీనులై ఫ్రాన్సురాజపుత్రునకు సింహాసన మిచ్చుట కొడఁబడి జానువలన పీడను బరిహరించుకొనుట కా రాజును బిలుచుకొనివచ్చిరి. ఈ యుద్ధములో విజయపక్షము స్థిరపడకపూర్వమే జాను రోగగ్రస్తుఁడై 1216 వ సం॥లోఁ [illegible]గతి నొందెను.

అధ్యాయము-6

—:o:—

స్వాతంత్ర్యనిర్ణయ మహాశాసనము -1216-1307

—:o:—

అంజవ రాజులు-మూఁడవ హెన్రీ; మొదటి ఎడ్వర్డు-

—:o:—

జాను పరంపవించు నప్పటికి, ఆతని కొమారుఁ డగు హెన్రీ తొమ్మిది సంవత్సరముల యీడుప్రాయము వాఁడు. అతఁడును ఆతని కొమారుఁడు మొదటి ఎడ్వర్డును తొంబది సంవత్సరములు రాజ్యము చేసిరి. పార్లమెంటు సభ యేర్పడుటయే వీరి రాచరికమువలన దేశమునకుఁ గలిగిన ముఖ్యలాభము. రాచరికమువలని ప్రజాపీడను దొరతనమువారికి నివేదించుకొని తన్నివారణము నొందుటకు పార్లమెంటుసభవంటి యొక స్థిరమయిన సాధనము లేని యెడల, జానువలన ప్రజలు పొందిన చార్టరునుబట్టి రాజ్యతంత్రమును నడపించునట్లు రాజును నిర్బంధించు వేరుసాధనము లేదు. మూఁడవ హెన్రీ ధనము కావలసి వచ్చినప్పుడు చార్టరునిబంధనల కనుగుణ్యముగ రాజ్యము చేసెద నని వాగ్దానములను జేసి, ధనము పోగుపడఁగానే యిష్టానుసారముగ వర్తించుచుండెను. ఆతనిని మార్గమునకుఁ దెచ్చి, ఆ శాసన నిబంధనలను నడపింపఁ జేయుటకై, జానుపై నెదుర్కొన్నట్లే యీతని మీఁదను నెదుర్కొనుటకు జమీందారులును నగరవాసులును బ్రజాబాహుళ్యమును బలుసారులు కలిసి పని చేయుచు వచ్చిరి కాని, ఏదేనొక నియమము చొప్పున సమకూడినవారు కాకపోవుటచే, వీరిలో వీరు అంతఃకలహములు పెట్టుకొని కార్యమును నెఱవేర్చుకో లేకపోయిరి. ప్రతిగ్రామమునకును, ప్రతి మండలమునకును, ప్రతినిధుల నేర్పఱచుకొని వ్యవహరించుకొనుటకుఁ బ్రజా

లలవాటు పడినవారు గనుక, ఈ ప్రతినిధి పద్ధతి నవలంబించి జనమును బోగుచేసి, ప్రజానాయకు లగువారు రాజుపైఁ బ్రతిఘటించుటకు నేర్చుకొనిరి. మూఁడవ హెన్రీకిఁ దరువాత రాజ్యమునకు వచ్చిన మొదటియెడ్వర్డు తండ్రివలె ప్రజానురాగమును విడనాడక, వారిభక్తిని కూడఁగట్టుకొనియే యుండినవాఁడుగనుక, యీ ప్రతినిధి పద్ధతినవలంబించి యాతఁడురాష్ట్రసభను సమకూర్చి వ్యవహారముల నడపుచుండెను. ఈ పద్ధతిచొప్పున నేర్పఱుపఁబడిన రాష్ట్రసభకే పార్లమెంటుసభయను పేరువాడుకలోనికి వచ్చెను.

మూఁడవ హెన్రీ మైనరుగా నున్న కాలములో రాజ్యభారమును బూనిన రాజప్రతినిధులు మిక్కిలి వివేక చాతుర్యముతో దేశక్షేమము కోరి రాజ్యతంత్రమును నడపించిరి. జాను వలనఁ బొందఁబడిన చార్టరును నిలఁబెట్టుటచే, ఫ్రాన్సురాజు చెట్టఁబట్టిన యాంగ్లబారను లాతని విడిచి పెట్టిరి. అందుచే నాతఁడు యుద్ధమునఁ బరాజితుఁడై సంధిచేసికొని తనదారిని బోయెను. మూడవ హెన్రీ మేజరై రాజ్యభారమును స్వయముగఁ బూనిన 1232 మొదలు రాజునకును బ్రజలకును వైరములు తలయెత్తి ప్రబలమయ్యెను. ఈతఁడు దుర్బలుఁడును, చలచిత్తుఁడును, అమితవ్యయము చేయువాఁడునై, దేశాభిమానము లేక విదేశజనుల సన్మానించి యాంగ్లపును లన్యూనత పఱచుటచే, ప్రజల కీతనిపై ద్వేషము గల్గియుండెను. దుర్వ్యయము చేయువాఁ డగుటచే నిరంతరము ధనసంపాదనమునకుఁ గఠినమైన పన్నులఁ గట్టుచుండెను. ఇందునకుఁ దోడు రాజసన్మానమునొంది గొప్పయుద్యోగముల నున్న విదేశపరివారజనులు నానావిధములఁ బ్రజలనుబాధించి ధనము కూడఁబెట్టుకొనుచుండిరి. పోపునకు రాజు భృత్యుఁడైయుండుటచే, దేవాలయముల యాదాయము నుండి పదవ పాలు పోపు స్వీకరించుచుండెను. ఇట్లు జనబాహుళ్యమునకును, గౌరవపదవుల నున్న గొప్పజమీదారులకును మతప్రవర్తకులకును గూడ రాజుపైని గోపముదయించుటచే, దేశమందు సంక్షోభ మెక్కుడయ్యెను. ఒకటిరెండు సారులు రాజుపై నెదురొడ్డిని స్వాతంత్ర్య రక్షణార్థము కొన్ని నిబంధనలను జేయించి

రిగాని, రాజు వానిని నెఱవేర్చుట కిష్టములేనివాఁడై బారనులతో నంతఃకలహములఁ బెంచఁ బాటుపడుచుండెను. రాజు దౌష్ట్యమునకుఁ బ్రాణములు విసికి, 1231 వ సం॥ లో బారను లందఱు గలిసి ప్రతిమండలము నుండియు నలుగురుప్రతినిధుల చొప్పున జమచేయుటకు నాహ్వానపత్రికలను దేశమంతటను వెదఁజల్లిరి. రాజీవార్త విని ఆ ప్రతినిధులు తన యెదుట సమకూడునట్లుత్తరువు చేసియొకసభ చేసెను. ఇదియే యాంగ్ల దేశమునఁ గూడినప్రథమపార్లమెంటు. ప్రజామోదకరముగ నీ సభయందేమియు నిర్ధారణ కానందున రాజునకును బ్రజలకును మధ్యవర్తియై తగవు దీర్చుటకు ఫ్రాన్సుదేశపు రాజును గోరుకొనిరి. ఫ్రెన్సు దేశములో రాజు నిరంకుశాధికారములతో నేలవలసిన యావసర ముండుటచే, ఆతనికి, రాజు నధికారమున కొంగుఁతవచ్చు నేర్పాటు లిష్టములేకపోయెను. ఆంగ్లదేశమందు రాజునకట్టి నిరంకుశాధికారము లేదను సంగతి యాతనికిఁ దెలియును. అందుచే చార్టరుతరువాత వచ్చిన పద్ధతులను నిషేధించి, తత్పూర్వ దేశాచారమును చట్టములను, చార్టరును నాధారపఱచుకొని యాతఁడు తీరుమానము చేసెను. గొప్పజమీదారుల యనుమతి లేకరాజీపన్నును గట్టఁగూడ దని చార్టరులో నిర్ణయింపఁబడి యున్నంత మాత్రమునఁ బ్రజల స్వాతంత్ర్యమునకు భంగము లేదని గాని రాజు నధికారమునకుఁ గొఱఁతవచ్చిన దని గాని, మనము తలంపఁగూడదు. రాజ్యతంత్రమును నడపించుటలో రాజే స్వతంత్రుఁడు. రెండవ హెన్రీ యేర్పఱచిన పద్ధతిని బట్టి రాజునకుఁ బ్రజలవలన యెట్టినిర్భంధమును లేదు, మంత్రులను నియమించుటకును, తొలఁగించుటకును నాతఁడే యధికారి; ఇష్టానుసారము దొరతనమును సాగింపఁగలఁడు. దేశరక్షకభటుల కాతఁడే నాయకుఁడు; న్యాయసభల కాతఁడే యజమాని. చట్టములను మార్చుటకును, క్రొత్తవానిని జేయుటకును, ఆతఁడే స్వతంత్రుఁడు. ఇంతియకాకపోపుర కీతఁడు భృత్యుఁడగుటచే, అతని సాహాయ్యమున రాజెవ్వరి యడ్డము లేకుండ నడుచుకొనఁగలఁడు. ఈకారణముచే ఫ్రాన్సురాజు తీరుమానమునకు బారను లంగీకరింపక, ఆయుధపాణులై రాజుపై నెదురొడ్డిపో

రాణి పుత్రపరివార సహితముగ రాజును చెఱఁబెట్టిరి. ఇతర శరణ్యము లేక మూడవ హెన్రీ బారనుల యిష్టానుసారముగ వారితో సంధి చేసికొనెను. మండలమునకు నలుగురు చొప్పున ప్రతినిధులను జేర్చి పార్లమెంటుసభ నొకటి సమావేశము చేసిరి. క్రొత్తనిబంధనలతో నొక పాలనాపద్ధతిని వారు నిర్ణయించిరి కాని, రాజు భార్య (ఫ్రాన్సు)రాజు సాహాయ్యముచే దేశముపై దండెత్తుటకు సమకట్టుచుండుటచే, బారనులు క్రొత్తత్రోవ తొక్కిరి. పైపార్లమెంటులో పట్టణములనుండియు ముఖ్యములైన పేటల నుండియు ప్రతినిధులను రప్పించలేదు. కాఁబట్టి యీ లోపమును సవరించి మఱియొక పార్లమెంటును గూర్చి, రాజుపై యుద్ధము సాగించుటకు తీరుమానము చేసికొనిరి. ఈ యుద్ధములోఁ బ్రజానాయకుఁడు హతుఁడు కాఁగా తక్కినవారు రాజుతో సఖ్యపడి, చార్లసునకు బద్ధుఁడై రాజ్యము చేయునట్లు రాజుతో నొకనిబంధనను జేసికొని యుద్ధము విరమించిరి. ఈ సఖ్యము నొడఁగూర్చుటకు మొదటి యెడ్వర్డు మిక్కిలి పాటుపడినందున మూఁడవ హెన్రీ మరణానంతర మాతనికి పట్టము గట్టిరి. హెన్రీ, రిచార్డు, విలియము, మొదలగు పేరులవలె గాక, ఎడ్వర్డు అను పేరు ఆంగ్ల నామము. ఈతఁడు విదేశీయులకుఁ జోటియ్యక, దృఢమైన శాసనములను జేసియు, రాజ్యాంగములను బలపఱచియు, ప్రజలకు ఘనులవలన గాని రాజువలనఁ గాని యెట్టిబాధలు కలుగకుండఁ గాపాడియు, పన్నులు కట్టుట మొదలగు రాజకీయవ్యవహారములలోఁ బ్రజలకు జోక్యము కలుగచేసి వారి యంగీకారముతో రాజ్యతంత్రముల నడపించియు, తాను యశోవిశాలుఁడై దేశమునకు ఘనతను సంపాదించి యేలిన దొడ్డరాజు. ఈతని సత్పరిపాలనమునందే రాజకీయవ్యవహారములందు రాజు నిరంకుశుఁడై పనిచేసి దేశమును బాధపెట్టకుండఁ గాపాడుకొనుటకును, తమస్వాతంత్ర్యములను రక్షించుకొనుటకును బ్రజలు చక్కఁగా నేర్చుకొన్నారు. ఈతని రాజ్యకాలములలో ననేకచట్టములు చేయఁబడెను. ఈ చట్టనిర్మాణములో మొదటి ఎడ్వర్డు స్వతంత్రముగాఁ బనిచేయక, జనానురాగముతోఁ బనిచేసి

తనబలమును బెంపుచేసి కొనఁదలఁచి, ప్రజాప్రతినిధులను బిలిపించి పార్లమెంటు సభలను దఱచుగాఁ జేయుచు వచ్చెను. ప్రతినిధులను బిలుచుటలోఁ బ్రజాసామాన్యమును విడిచి బారనులను మాత్రము గౌరవింపవలె ననిగాని, మతాచార్యులను గూర్పుకొని పట్టణములవారిని విడువవలె ననిగాని, నియమములేక, ఆ యా సమయానుగుణముగఁ బనిచేయుచు వచ్చెను. 1295 వ సం॥ లోఁ జేయఁబడిన సభకుఁ బట్టణవాసులైన వర్తకులును, గ్రామనివాసులైన సామాన్య భూస్వాములును, గూడఁ బిలువఁబడిరి. గొప్పపట్టణములనుండి బట్టణమున కిద్దఱును, గొప్ప పేటలనుండి పేట కిద్దఱును మండలమున కిద్దఱును ప్రతిదేవస్థానమున కొక మతాచార్యుఁడును ప్రధానమతగురువులును, బారనులును, ఈసభకు వచ్చియుండిరి. నానాఁటికి చిన్న దేవాలయములనుండి చిన్నయాచార్యులు సభకు రాక మానుకొనిరి గాని, ప్రజాసామాన్యమునుండి ప్రతినిధులు మాత్రము నిరంతరాయముగా పార్లమెంటులోఁ గూడుచుండిరి. ఇట్లేర్పడిన పార్లమెంటు పద్ధతి 1832 వఱకును జరిగి, ఆ వత్సరమున కొన్నిమార్పులను జెందినది.

తండ్రి రాజ్యముచేసిన కాలములో రాజుతో యుద్ధము చేసినబారనుల బల మడఁగించి జనసామాన్యమునకు వారివలనఁ గలుగు నిబ్బందులను నివారించుట కెడ్వర్డు ప్రయత్నించెను. బారనుల వశమందున్న జమీలపై వారికి సర్వాధికారముండెను. వీరి యధికారముల కాధారములను సంచారిజడ్జిలు విచారించునట్లు రాజు శాసనము చేసి వానిని నిర్ధారణముచేసెను. సంవత్సరమునకు 300 నవరసుల రాఁబడిగల స్వతంత్రభూస్వాము లందఱు నైటు అనుబిరుదు నొంది యుద్ధమందు బంటులై పోరునట్లును అటులఁజేయని యెడల విశేషముగాఁ బన్నులుచెల్లించునట్లును రాజుత్తరువుచేసెను. ఇంతవఱకుఁదక్కువపదవిలోనున్న స్వతంత్రులిందువలన బారనులతోసమానగౌరవము గలవారగుటచే బారనులగర్వ మడఁచుటకీ శాసనము తోడుపడెను. మఱియు జమీలను రాజువలన మాన్యముగాఁగొన్న బారనులు తమభూములను రయితుల కమ్ముకొని వారికి లార్డులై గౌరవమునొందుచుండిరి. ఈ

యాచారమును మాన్పించి, మొదట మాన్యము లిచ్చిన రాజులకే యీ జమీదారుల రయితులు ఆశ్రితులు కావలయు ననియు, ఆ రయితులకు రాజే లార్డు అనియు నొకశాసనమును చేసి దేశమందలి రయితులకు తానే లార్డయి, బారనుల బలమునకుఁ గొఱంతపెట్టెను.

దేవస్థానములకు జమీదారులు విశేషముగా భూవసతు లిచ్చుచుండుటచే నాఁనాటికి దేవాలయములకు గొప్పమాన్యము లేర్పడి, దివాణమునకుఁ బన్ను నష్ట మగుచుండెను. భూమి పన్నియ్య నక్కఱ లేకుండ మాన్యముల ననుభవించుటకై, భూస్వాములు దేవునకు మాన్యము లిచ్చి, వాని ధర్మకర్తల వలన శాశ్వతకవులు పుచ్చుకొని పన్నుబందెలు లేక భూము లనుభవించుచుండిరి. లౌకికులభూములతోఁ బాటు వీనికిఁగూడ పన్నుకట్టి వసూలు చేయుటకు రాజొకచట్టమును జేసెను. పోపు ఈ పన్ను చెల్లించనక్కఱ లేదని శ్రీముఖము పంపుటచే మతాచార్యులు రాజాజ్ఞను దిరస్కరించిరి. అందుపై, వారి వ్యవహారములను సివిలు క్రిమినలు కోర్టువారు పరిష్కరింపఁ గూడదని రాజు నిషేధించెను. రాజరక్షణము లేక రాష్ట్రమందు జీవించుటకు సాధ్యపడనందున, మతాచార్యులు రాజాజ్ఞ మన్నించి పన్నులియ్యవలసినవార లైరి.

ఫ్రాన్సుదేశమందలి నష్టశేషములైన మండలములను గాపాడుకొనుటకు వచ్చుటకు 1297 సం॥లో రాజు సేనను బంపవలసివచ్చెను. అందునకు బారనులను బిలిపించి సభచేసి రాజు తన యభిమతమును దెలియఁజేయఁగా బారనులు విదేశమందుఁ గొలువుచేయుటకుఁ దిరస్కరించిరి. బారనులను విడిచి, ప్రజలనుండి ధనమును సేనను స్వయముగా సమకూర్చుటకు రాజుప్రయత్నముచేసి, వర్తకుల వర్తకద్రవ్యములను జప్తుచేసి, సేనకు ఆహారపదార్థములను బంపవలె నని జనుల కాజ్ఞాపించి, విదేశమందు యుద్ధముచేయుటకు సంసిద్ధముగా నుండుఁడని భూస్వాములఁ బిలువనంపెను. అందుపైఁ బ్రముఖు లగువారొక మహజరు వ్రాసి రాజునకుఁ బ్రజల కష్టము

లను దెలియఁబఱచుకొనిరి. వానిని పెడచెవినిబెట్టి రాజు ఫ్రాన్సుదేశము నకుఁ బోయెను. ఇచ్చట దేశాభిమానులును దమప్రాణిక మానక లండను పట్టణమునకుఁ బోయి యచ్చటి ముఖ్యుల సాహాయ్యమును గూడఁగట్టుకొనిరి. అప్పుడు తండ్రిస్థానమునఁ బ్రతినిధిగా నుండి రాజ్యభారమును బూనియున్న రాజపుత్రుఁడగు ఎడ్వర్డు ప్రజలకోరికలఁదీర్చు నిర్ణయములను నిర్ధారణచేసి యొకసనదు వ్రాసి తండ్రిగారి యంగీకారమునకుఁ బంపి, రాజసమ్మతిము సంపాదించి ప్రజలను సమాధానముచేసెను. ఆచారవిరుద్ధముగా రాజుకట్టిన పన్నులు చట్టవిరుద్ధము లనియు, ఇదియొక యాచారముగాఁ బుచ్చుకొని ముందెన్నఁడిట్టి పన్నులు రాజు వసూలు చేయఁగూడ దనియు, పార్లమెంటు యొక్క అనుమతిలేక కొత్త పన్నులను రాజు కట్టఁగూడదనియు, నిందువలన నిర్ణయింపఁబడెను.

మూఁడవహెన్రీయును మొదటియెడ్వర్డును రాజ్యముచేసిన తొంబదియేండ్లును రాజు నిరంకుశముగాఁ బన్నులుగట్టి ప్రజలను బాధించకుండఁ గాపాడుకొనుటకుఁ బ్రజలు రాజుతోఁబోరి, తమకు సంరక్షకముగను రాజునకు అంకుశమువలెను బనిచేయు పార్లమెంటు మహాసభను సంపాదించుకొను ప్రయత్నములతోఁ గడచినవి. రాజునకు సొమ్ము కావలసినప్పుడెల్లఁ బ్రజలు స్వాతంత్ర్యమును బలపఱచుకొనుటకు సమయము కలుగుచువచ్చెను. ఆ కాలములో రాజ్యతంత్రమును నడపుటకు విశేషధన మక్కఱలేదు. మితముగా వ్యయము చేసికోఁగలిగినయెడల, రాజునకు వంశానుక్రమముగ వచ్చిన మాన్యముల వలనను రాజువలన మాన్యములను గొన్న జమీదారుల వలన వచ్చు కానుకుల వలనను పోగుపడిన ధనమే రాజ్యాంగమును నిర్వహించుటకుఁ జాలును. కాఁబట్టి రాజునకు వచ్చునీధనముతోనే యాతఁడు గడపుకొనవలెననియు, ఏవిధమైన పన్నులు గట్టఁగూడ దనియుఁ బ్రజలపక్షమున నాయకులై రాజుతోఁబోరుచు వచ్చినవారు వాదించుచువచ్చిరి. ఇందుచేతనే స్వతంత్రముగ రాజునకుఁ బన్నుగట్టుట కధికారము స్థిరపడక పార్లమెంటు సభమూలమునఁ బ్రజానుమతి చొప్పున రాజు పన్నుకట్టవలసిన

వాఁడయ్యెను. యుద్ధమునకుఁగాని, మఱి యే యితరప్రయోజనమునకుఁ గాని ధనము కావలసివచ్చినపుడు, ప్రజలు తమ స్వతంత్రతకు భంగకర ములగు రాజకృత్యములను వారించినఁగాని ధనమియ్య మని పట్టుపట్టి, రాజుని విధమున నిర్బంధించి తమ యిబ్బందులను దొలఁగించుకొనుచు రాజు నిరంకుశుఁడై యేలకుండునట్లు రాజ్యతంత్రమును సవరించుకొనఁ గలిగిరి.

అధ్యాయము 7

—:o:—

ఆంజవవంశ రాజులును
లాంకాస్ట్రియన్, యార్కిస్టు రాజులును — 1307-1485

—:o:—

ఎడ్వర్డు II. 1307-1327
ఎడ్వర్డు III. 1327-1377
రిచార్డు II 1377-1399
హెన్రీ IV. 1399-1413
హెన్రీ V. 1413-1422
హెన్రీ VI. 1422-1461
ఎడ్వర్డు IV. 1461-1483
ఎడ్వర్డు V. 1483
రిచార్డు III. 1483-1485

పిమ్మట రాజ్యమునకు వచ్చిన రెండవ యెడ్వర్డు ప్రజల కనుకూలమైన చట్టములను మీఱకుండ రాజ్యము చేయునట్లు ప్రమాణముచేసి పట్టాభిషేకము నొందెను. ఈతఁడు విషయలోలుఁడైన దుర్బలుఁ డగుటవలన, ఎవరో యొకమంత్రిని నమ్ముకొని యాతని చేతి కీలుబొమ్మవలె నాతఁడాడించిన ట్లాడుచుండెను. ఈ మంత్రులు రాజుక్షేమమునుగాని దేశక్షేమమునుగాని పాటించక స్వలాభమును జూచుకొనుస్వభావము గలవారై యుండిరి. ఇందు మొదటివాఁడు జనకంటకుఁ డగుటవలన, అతనిని విదేశమునకుఁ బంపుమని బారనులు పట్టుపట్టిరి. రాజిందున కంగీకరింపనందున, రాజునకు దేశపరిపాలనమునందు జోక్యమును దప్పించి, 21 మతాచార్యులును జమీందారులును రాజ్యము చేయునట్లు 1311 లో పార్లమెంటుతో స్థిరపఱచిరి. రాజమంత్రి దేశమునుండి వెడలఁగొట్టఁబడెను. వెనుకటి రాజులు దేశక్షేమమునుగోరినవారై బారనుల మదమడఁచి ప్రజలకువారివలన బాధలు గలుగకుండఁ గాపాడిరి. ఇప్పుడు బారనులీచట్టమువలన తమచేతిలో రాజ్యతంత్రము నంతను నుంచుకొని బలాఢ్యులగుటకు యత్నించిరి. రాజిందున కంగీకరింపనందున, బారనులా

యుద్ధపాణులై రాజు నెదుర్కొని మంత్రిని విచారణ లేకుండఁ జంపివేసిరి. ఇంతట స్కాట్లండురాజుతో ఎడ్వర్డు యుద్ధముచేసి యోడిపోయినందున స్కాటులు దేశమును గొల్లగొని పీడించుచువచ్చిరి. హతుఁడైన మంత్రి స్థానమున బారనులనాయకుఁడు మంత్రియై స్కాటుల పక్షపాతి యయ్యెను. అందుచే బారనులాతనిపై ద్వేషించి, రాజుపక్షమును చేపట్టి యాతనినోడించి యురిదీసిరి. పిమ్మట 1322 లో పార్లమెంటు సభకూడి, 1311 లో బారనులు పార్లమెంటులో స్థిరపఱుచుకొన్న రాజ్యపద్ధతిని రద్దుపఱచి, ఇఁక ముందు రాజకార్యము లన్నియు పార్లమెంటులో నిర్ధారణమైన చొప్పున జరుగవలె ననియు, రాజును మతాచార్యులును, జమీందారులును, ప్రజాప్రతినిధులును పార్లమెంటులో సభికులుగా నుండవలె ననియు నొకచట్టము చేసిరి. పార్లమెంటుసభలోఁ బ్రతినిధులమూలమున రాచకార్యములను బరిష్కరించుకొనుటకుఁ బ్రజాబాహుళ్యమునకు స్వాతంత్ర్య మీ చట్టమువలన స్థిరపడెను. ఆ కాలమున రాజునకు మంత్రులుగా నున్నవారు కడు దుర్మార్గులగుటవలన, వారి శత్రు వొకఁడు ఫ్రాన్సుదేశమునుండి సేనను పోగు చేసికొని యింగ్లాండునకు రాఁగా, బారనులనేకులు వారిపక్షము పట్టి 1327 లో మంత్రుల నురితీసి, రాజును గారాగృహమున కంపి, పార్లమెంటుయెదుట రాజ్యభారమును బూనుట కసమర్థుఁడ నని యాతనినోట ననిపించి రాజ్యమునకు నీరు విడిచిపెట్టించిరి. కొంతకాలమునకు కారాగృహమందే రాజు క్రూరవధకు బలియై యుసురు బాసెను.

ఆతని కొమారుఁ డగు మూఁడవ యెడ్వర్డు దీర్ఘకాలము రాజ్యము చేసెను. జానుకాలములో నష్టమైనవి గాక మిగిలియున్న ఫ్రాన్సుమండలముల నా దేశపురాజు వశపఱచుకొనఁ దలపెట్టి యుండుటచే, వానిని కాపాడుకొనుట కా దేశమునకు 1337 లో యుద్ధయాత్ర చేయవలసివచ్చెను. ఈ యుద్ధమును రాజు 36 సంవత్సరములు గడపి జయశాలియై పెక్కుకయ్యములలో విజయము నొందుచు వచ్చెను గాని తుదకు మూఁడు ప్రదేశములను మాత్రము కాపాడుకొనఁగలిగెను. 1337 లోఁ బ్రారంభింపఁబడిన యీ కదనము

నూఱేండ్ల యుద్ధమను పేర, ఆఱవ హెన్రీ 1453 లో నొక్క మండలమును నిలబెట్టుకొని తక్కినపరాసు దేశము గోలుపోయిన నాటివఱకు, జరిగెను. ఈయుద్ధము దేశమునకు లాభకారి కాకపోయినను, దానివలన ప్రజలయందు స్వజాత్యభిమానమును దేశాభిమానమును వృద్ధినొందినవి. ఇట్టి చిరకాలయుద్ధమునకు విశేషముగ ధనము కావలసియుండుటచేత, దాని నియ్యవలసివచ్చినప్పుడెల్ల పార్లమెంటువారు ప్రజల కనుకూలమైన చట్టములను జేసి రాజానుమతిఁ బొందుచువచ్చిరి. 1340 లోఁ బుట్టిన చట్టమును బట్టి పార్లమెంటువారి యనుమతిలేక రాజేవిధమైనపన్ను కట్టఁగూడ దని స్థిరపడెను. మరుసటి సంవత్సరమున బారనులు మొదలగు గొప్పవారు లార్డ్సుశాఖవా రనియు, పిల్లజమీందారులును పట్టణవాసులును మొదలగువారు కామనులనబడు ప్రజాశాఖవా రనియు నిర్ణీతముగా వేఱుపడి పార్లమెంటునకు రెండుశాఖలుగా స్థిరపడిరి. ఇదివఱకు రాజమంత్రులు పార్లమెంటువారికి జవాబు చెప్పవలసిన విధి లేకపోవుటచే, ఇష్టానుసారము ప్రవర్తించుచు వచ్చిరి. ఇప్పుడట్లు కాకపార్లమెంటుకు లోఁబడి రాజ్యము నడుపునట్లును వారి కుత్తరవాదు లగునట్లును, నిబంధన లేర్పడెను. దేవస్థాన మాన్యములు విరివి యగుటచే మతాచార్యులు ధనవంతులై ప్రవృత్తిమార్గపరు లగుటఁజూచి, వారిపై జనులకు ద్వేషము పెరిగెను. మతాచార్యులు రాజకీయోద్యోగము చేయఁగూడ దని శాసింపఁబడెను. జీససువలె మతాచార్యులు నివృత్తిపరులై సంపదలు గోరక మతవిషయములందే కాలము గడుపవలెనని బోధించు మతబోధకులు వెడలిరి. సంపదాంధులై యున్న ఈ మతప్రవర్తకులకు రోమకపోపు మూలబలమై యుండుటచే, పోపుబల మడిగించుటకుఁగాను, ఆంగ్లదేవాలయములకు పోపు ఆచార్యనిమంత్రణముఁ జేయఁగూడ దనియు, ఆంగ్లదేశమందలి ప్రతికక్షివివాదములు విదేశన్యాయసభలకుఁబోఁగూడ దనియు, జానుకాలములో పోపునకుఁ జెల్లించుటకేర్పడిన సాంవత్సరిక సుంక మియ్యఁగూడదనియు పార్లమెంటువారు చట్టములఁజేసిరి.

మూడవ ఎడ్వర్డు 1377 లోఁ బరమపదించినందున, పదునొకండువత్సరముల ప్రాయముగల ఆతని పౌత్రుఁడగు రెండవ రిచర్డు రాజ్యమునకు వచ్చెను. ఈ కాలమున ఫ్రెంచివారింగ్లాండును గొల్లపెట్టుచుండుటచే, ఈతని పినతండ్రి వారితో యుద్ధముచేసి యోడి జనకంటకుం డయ్యెను. ఈ యుద్ధమునకు వలయుధనమునిమిత్తము జనసామాన్యమునకుఁ దలపన్ను కట్టఁబడెను. భూములను గవుళునకుఁబుచ్చుకొన్న సేద్యగాండ్రు ఈనామదార్లకు కొంత నౌకరీచేయు పద్ధతి యుండెను. దీనిని మాన్పించి, నఫాకింద ద్రవ్యము నిచ్చి నౌకరీపరతుల మాన్పించుకొనవలె నని రయితులను, నౌకరీపద్ధతి నిలఁబెట్టుకోవలె నని యీనాందారులును దగవులాడుచుండిరి. ఇందునకుఁ దోడుగా రాజు పినతండ్రియొక్క దుష్టపరిపాలనముచేతను, దుర్భరమైన పన్నులచేతను, జనులు కంపించుచుండిరి. ఈ కారణములచే జను లొక్కుమ్మడిగా సంక్షోభించి, యాయుధహస్తులై రాజు నెదిరించిరి. రాజుమైనరయినను శాంతము దెచ్చుకొని, ప్రజలకోరికల నెఱవేర్చెద నని వారి నూరడించెను. ఈనాందారు లీ యల్లరులకు జడిసి రయితుల కోరికలఁ దీర్చిరి. పూర్వాధ్యాయములందుఁ జెప్పఁబడిన కర్షకుల దుస్థితి నానాఁటికిమారి వారు చిన్నచిన్న యీనాందారులైరి. పాటకజనముయొక్క స్థితి మారి మంచిమార్గమునకు వచ్చెను. రిచర్డు మైనరుగానున్న కాలములో పార్లమెంటులో లార్డుశాఖవారు బలాఢ్యులై తమకు లాభకరముగా రాజ్యతంత్రమును మార్పఁజూచిరి గాని, ఆతఁడు మేజరయి రాజ్యము పూనినతరువాత, లార్డుల నవమానించి పార్లమెంటుతో సంబంధములేకుండ నిరంకుశముగ రాజ్యమేలెను. అందుచే మతాచార్యులును లార్డులును దిరుగఁబడి రాజును ఖయిదుచేసి, రాజ్యపదమున కసమర్థుఁడని యందుండి తొలఁగించిరి. ఆతని సోదరపుత్రుఁ డొకఁడుండఁగా పార్లమెంటువా రాతని నిరాకరించి, ఈ రాజు వంశముతో దూరసంబంధము గలహెన్రియను వానికి 1399 లోఁ బట్టముగట్టిరి. ఈతఁడు నాలవ హెన్రి.

బారనులలోఁ గొంద ఱిందునకు సమ్మతించక, రెండవ రిచార్డుపక్షము పట్టియుండుటచేత ప్రజలు వారితోఁ బోరి వారిని యమపురి కంపిరి. రిచార్డుకారాగృహములోఁ జంపఁబడినట్లు చెప్పుకొందురు. హెన్రీరాజ్యకాల మంతయు వేల్సులోను స్కాట్లండులోను బుట్టిన కల్లలవలనను, ఫ్రెంచివారితోడి పోరాటములవలనను నల్లకల్లోలముగఁ గడచెను. మఱియు వెనుకటిరాజులవలె నీతనికి వంశపరంపరాధీనమైన అర్హత(హక్కు)సింహాసనమందులేక పార్లమెంటువారి యనుగ్రహమే యందునకు ముఖ్యాధారమైనందున, ఆతండు పార్లమెంటువారి యిష్టానుసారము నడచుకోవలసిన వాఁ డయ్యెను. అందుచే నీతనిరాజ్యములోఁ బ్రజల యధికారము మిన్నుముట్టెను; వారి సెలవులేక పన్నులు కట్టఁబడలేదు. దివాణపుఖర్చులు వారి సెలవుమీఁద జరుగుచుండెను. దివాణపుఖర్చునకు వలయుధనమును వారే యియ్యవలెను. 1413లో నాల్గవహెన్రీ కాలధర్మమునొంది ఆతని కుమారుఁ డగు నైదవహెన్రీకిఁ జోటుచేసెను.

ఐదవహెన్రీ ధీరోదాత్తుఁడును, ఉదారచిత్తుఁడునై ప్రజానురాగముతోఁ బాలించెను. ఈతని కాలమంతయు ఫ్రాన్సుదేశముతోడ యుద్ధము చేయుటతో సరిపోయెను. ఈతఁడు యుద్ధమందు విజయుఁడై ఆ దేశములోని యుత్తరభాగము స్వాధీనము చేసికొనుటచేతను, 1415 లో జగద్విఖ్యాతమైన అజనుకోర్టు యుద్ధమున శాశ్వతకీర్తి పొందుటచేతను, ఈతనిపైఁ బ్రజానురాగము మిక్కుటమయ్యెను. ఈతఁడు స్వర్గస్థుఁడగు నప్పటికీ తని కొమారుఁ డగు నాఱవహెన్రీ 10 మాసముల పసిపిల్లవాఁడు. ఈతనిదీర్ఘమైనారిటీవల్లను, మైనారిటీవదలిన తరువాత దుర్బలుఁడై కుత్సితమంత్రులున్నడపినట్లు నడుచువాఁ డగుటవల్లను బారనుజమీందారులు పెచ్చుపెరిగి రాజ్యాధికారము తమచేతులలో నుంచుకొనుట కుద్యమించినవారై యుద్ధములు ప్రారంభించిరి. 1450 లో నీరాచటికములోఁ బ్రారంభమైన యీ యుద్ధమునకు బారనుల జండాలమీఁద గులాబిచిహ్నములనుబట్టి ఆంగ్లచరిత్రలో గులాబియుద్ధ మని పేరుగల్గినది. ఈ యుద్ధము 1450 మొదలు 1485 వఱకు నిరం

తరాయముగాఆఱవహెన్రీ, నాలవఎడ్వర్డు, అయిదవఎడ్వర్డు, మూడవరిచార్డు అనురాజచతుష్టయము యొక్క దొరతనములకడవఱకుముప్పదేనువత్సరములు ప్రజ్వరిల్లి 'బారనులను నామమాత్రావశేషులఁ జేసినది. ఆఱవహెన్రీ కాలమందే (ఫ్రాన్సు)దేశమందొక మండలము తప్ప తక్కిన దేశమంతయు నా రాజుపాలయ్యెను. గులాబియుద్ధములో నాఱవహెన్రీ దేశమువిడిచి పాఱిపోయి స్కాట్లండులోఁ దలదాచుకోవలసిన వాఁడయ్యెను, మూఁడవ రిచార్డు తనసోదరుఁడగు నాలుగవ యెడ్వర్డుయొక్క కొమారుఁడగు నైదవయెడ్వర్డు పదుమూఁడువత్సరముల మైనరైనందున రాజప్రతినిధియై రాజ్యమేలుటకు సోదరునిచే నియుక్తుఁడయ్యెను అన్నకొమరుకును జంపుటచేత ప్రజలాతనిపై ద్వేషముగలవారై నాల్గవహెన్రీ యొక్క సోదరిసంతతివారి కల్లుఁడైనహెన్రీ ట్యూడరును బిలిపించి, యాతని సాహాయ్యమున మూఁడవ రిచార్డును జంపి 1485 లో నాట్యూడరుకుఁ బట్టము గట్టినందున నాతఁడు నసప్తమహెన్రీ అను పేరరాజ్యము చేసెను. 1154 లో రెండవ హెన్రీ రాజ్యాధికారగమునుబూనినది మొదలుగా నాంగ్లదేశము నేలిన ఆంజవ వంశము మూఁడవ రిచార్డు మరణముతో 1485 లో ముగిసెను.

ఆంగ్లేయులు దేశమును కాణాచిగా నాక్రమించుకొన్న నాఁడువెలసియున్న స్వతంత్రులు, కర్షకులు, బానిసలు అనుప్రజల శాఖాభేదములను గూర్చి చెప్పియుంటిమి. నార్మనురాజులవలన జమీలను మాన్యముగాఁ గొన్న వారిని బారను లనియు, ఉమ్మరావు లనియు, జమీదారు లనియు, ఘనులనియు ననేకనామములతో వాడియున్నాము. నానాఁటికి గ్రామములు పట్టణములై కాయకష్టములచే జీవించవలసినవారు కూడా నభివృద్ధికివచ్చిరి. సప్తమ హెన్రీ యొక్క రాజ్యము ముగియువఱకు దేశమున స్థిరపడి యున్న ప్రజాశాఖలను గూర్చియు, రాజ్యతంత్రనిర్వాహకమునందు వారు సంపాదించుకొన్న స్వాతంత్ర్యములను గూర్చియు, పార్లమెంటు సభయొక్క క్షేమములను గూర్చియు నిచట సంగ్రహముగఁ జెప్పవలసియున్నది.

జాను రాజ్యమునకు వచ్చినదాదిగా, రాజు దుర్బలుఁడై కుమంత్రుల మంతనమును విని దేశమును బాధ పెట్టినప్పుడు, బారనులే ప్రజానాయకులై రాజును దారికిఁదీసికొని వచ్చుచుండిరి. మూఁడవ ఎడ్వర్డు విజయశోభితుఁడును, ఉదారగుణసంపన్నుఁడు నగుటచే, బారనుల పరవశమును ఫ్రాన్సు దేశముపై నడపించి బారనులను హద్దులో నుంచఁగలిగెనుగాని, ఆతనితరువాత వారు బలయుతులై కలహములకుఁ గాలు ద్రవ్వుచుండిరి. అప్పటికే గొప్పజమీదారుల సంఖ్య సన్నమయ్యెనుగాని, ఉన్నవారి జమీలు విశాలములగుటవలన, తమ జమీలలో నున్న రయితులను బరివారముగాఁ గూర్చుకొని, వారి కశ్వములను ఆయుధముల నిచ్చి వారిని వెంటఁ బెట్టుకొని రాజున కెదురొడ్డుచుండిరి. ఆఱవ హెన్రీ యొక్క దుర్బలప్రభుత్వములో నీ కడిఁది బారనులు తమ కర్షకపరివారముతో నజేయులై విక్రమించి యుండిరి. వీరి కుటుంబములలో కొన్ని కాలక్రమమున నశించుటచేతను, గులాబియుద్ధములో మిగిలిన వారు హతులగుట చేతను, దేశమునకు వీరివలన పీడ తొలఁగి పోయెను. అయినను ప్రాచీనబారను కుటుంబములు నిలిచియున్నంత కాలము, వారే ప్రజానాయకులై, రాచరిక దుర్నయముల నడఁచుటకుఁ బ్రజలను నడపుచుండిరి. అందువలనఁ బ్రజలు నానాఁటి కనుభవశాలులై బలాఢ్యు లగుచువచ్చిరి గాని, బారను సాహాయ్యము లేక స్వతంత్రముగ రాజుయొక్కయు రాజకీయోద్యోగులయొక్కయు పరివారము నెదిరించుపాటి ధైర్యసాహసములు వారికిఁ గలుగలేదు. అందుచేతనే గులాబియుద్ధము సాంతమగునప్పటికి బారనులు నిర్మూల మగుటవలనఁ బ్రజలకు నాయకులులేక, రాజునకు బలము హెచ్చెను.

పార్లమెంటు సభలో లార్డుల శాఖయొకటియు, ప్రజాశాఖయొకటియు వేఱువేఱు అధికారతారతమ్యములతో వెలసియున్న వని వ్రాసియుంటిమి. ఈ లార్డు లనగా నెవ్వరో కామను లనఁబడు ప్రజాశాఖవా రెవ్వరో విచారించవలసియున్నది. జమీదారు లందఱు లార్డుల శాఖలోని వారు. హిందూ లావలెగాక ఇంగ్లీషు లా ప్రకారము తండ్రియాస్తి యంతయు జ్యే

ష్ఠపుత్రునికే కాని తక్కిన కొమాళ్లకు రాదు. లార్డుపదవిలో నున్న తండ్రి చనిపోఁగానే, ఆతని జ్యేష్ఠపుత్రుఁడు మాత్రము లార్డుఅయి, తక్కినవారు కామనులలోనే జేరుదురు. ప్రజాశాఖ వారి నిఁకముందీ గ్రంథములో కామను లని వాడుదుము. కామనులలోని వాఁడు ధనాధికుఁడై యున్నతపదవి సంపాదింపఁ గలిగినయెడల, రాజాతనికి లార్డు బిరుదము నియ్యవచ్చును. జాను కాలపు చార్టరు ప్రకారము రాజువలన మాన్యములను గొన్నవారందఱు పార్లమెంటుసభకుఁ బిలువఁబడవలసియున్నను, రాజు లట్లుచేయక గొప్పజమీదారులను మాత్రము రప్పించుచుండిరి. స్వల్పభూస్వాము లనేకు లుండుటచే, రాజు వారిని పిలుచుట మానివేసెను. కొందఱిని పిలిచినను వారు దూరప్రయాణములకు వెఱచి పార్లమెంటునకు వెళ్లుట మానుకొనిరి. ఈ కారణములచే రాజుచే ప్రత్యేకముగ సమను జేయఁబడిన జమీదారులే లార్డుశాఖవారైరి.

రాజువలనఁ బ్రత్యేకసమను పొందని చిల్లజమీదారులును, గొప్పకుటుంబమునఁ బుట్టినవారును, పట్టణములనుండు నాగరికులును, మండలసభవారినుండి స్వతంత్రభూస్వాములచేఁ దమ ప్రతినిధులుగఁ గోరఁబడినవారును, కామనుల శాఖవారు మండలసభలలోను, శతకూటములలోను జేరుట కర్హతలేని కర్షకులును గాయకష్టములచే జీవించుచు మడి మాన్యములులేని పాటకజనములు, పట్టణ వాసులయ్యును మునిసిపలు సభలోఁ జేరని నాగరికులును పార్లమెంటు సభకుఁ బ్రతినిధులను బంప నర్హతలేనివారు సంవత్సరమునకు 30 నవరసుల నఫావచ్చు మాన్యము లేనివారు పార్లమెంటు నధికత్వమున కర్హులు కారని 1430 లో ఆఱవ హెన్రీ శాసించెను. ఈ ప్రతినిధులను నియమించుటలోఁ బ్రజలు స్వతంత్రముగాఁ బనిచేయుటకుఁ గొన్నియాటంకములు గలుగుచు వచ్చెను. ఒకప్పుడొక లార్డు అడ్డము వచ్చి, తనకిష్టులైనవారిని నియమింప మండలసభవారిని నిర్బంధపెట్టుచుండెను. రాజు పక్షమునఁ బనిచేయు షరీపు అడ్డము వచ్చి రాజుపక్షమువారిని నియమింపఁజేయఁ బాటు పడుచువచ్చెను. ఇట్టి దురాచారముల

ను మాన్పుటకై, మండలసభవారందఱు సమకూడిన సభయెదుటనే ప్రతినిధి నిర్ణయము జరుగవలె నని 1496 లో నాలుగవ హెన్రీ శాసించెను.

ఈకాలమున పార్లమెంటు సభికత్వము గౌరవార్హ మని ప్రజలు తలంచినవారు కారు. ఇందున కనేక కారణములున్నవి. ధనము కావలసి వచ్చినపుడే రాజు పార్లమెంటు నిమిత్తము ప్రతినిధులను బిలువనంపుచు వచ్చెను. రాజునకు ధనమిచ్చుటకు కామనులకు సమ్మతిలేదు. పల్లెలమీఁద కట్టఁబడినదానికంటె పట్టణములమీఁద పన్ను అధికముగాఁ గట్టఁబడుచుండెను. అందుచేఁ బార్లమెంటు సభకు బ్రతినిధులను మాపట్టణములనుండి పిలువకుండ ననుగ్రహింపు మని కూడఁ గొన్నిపట్టణములవారు రాజునకు పిటీషను లిచ్చుకొనిరి. పార్లమెంటు సభకుఁ బోయినవారికి జీతములిచ్చెడు నాచార మీ కాలమునఁ గలదు. ఈ జీతము లిచ్చుకొనలేక కొన్నిమండలములు ప్రతినిధులను పార్లమెంటునకుఁ బంపుట మానుకొనిరి. ఈ జీతముల కాసించి యైనను, ప్రతినిధులు పార్లమెంటునకుఁ బోవుట కిష్టపడకుండిరి. అచటికిఁ బోయినయెడల, రాజు కోరికచొప్పునధనమిచ్చుటకంగీకరింపవలసియుండెను. ధన మిచ్చుట కంగీకరించినయెడల, తమ్మును బ్రతినిధులనుగా నియమించిన మండలములవారికిఁ గష్టముగా నుండుచువచ్చెను. అందుచేతనే యొకప్పు డాక్సుఫర్డు పట్టణమువారు కొందఱు నగరజనులను ప్రతినిధులుగాఁ గోరినప్పు డా ప్రతినిధులు పార్లమెంటునకుఁ బోవుట కిష్టపడక పట్టణము విడిచి పాఱిపోయిరి. దొంగలను, కూనీచేసినవారిని భటులు వెంటనంటి తీసికొని వచ్చునట్లు ఈ ప్రతినిధులవెంట బంటులు వెన్నాడి వారిని బలవంతముగ పార్లమెంటులోఁ గూర్చుండఁ బెట్టవలసి వచ్చెను.

పార్లమెంటుయొక్క అంగీకారము లేకుండఁ గ్రొత్త పన్నులు కట్టకూడ దనియు, క్రొత్తచట్టములను జేయఁ గూడదనియు శాశనములు పుట్టిన వనియిదివఱకు వ్రాసియుంటిమి. ఇప్పుడు కొత్తచట్టములను జేయవలసివచ్చినప్పుడు, బ్రజాశాఖవారగు కామనులు, ఆ చట్టనిబంధనలను సూత్రప్రాయముగ వ్రాయుదురు. దానికి బిల్లు అనిపేరు. కామనుశాఖలో నీ బిల్లు స్థిర

పడినవెనుక లార్డ్సుశాఖవారు దీనిని గుఱించి తర్కించి దాని నామోదించవచ్చును. నిరాకరించవచ్చును. లార్డ్సుశాఖవారుగూడ ఆబిల్లును కామోదించిన యెడల, రాజానుమతికొఱకు కది పంపఁబడును. అప్పుడా బిల్లును రాజు మార్చుట కధికారము లేదు. తన యిష్టానుసారము దాని నంగీకరించవచ్చును. పిమ్మట ఆబిల్లుచట్టము(law)అగును. రాజునిరాకరించిన యెడల బిల్లురద్దుపడును. నాలుగవ హెన్రీకాలములో ధనముకొఱకు రాజు పార్లమెంటును బిలిచినప్పుడు దేశక్షేమముకొఱకు కామను లోక శాసనమును జేయింప సమకట్టి ఆ శాసన నిబంధనలను ఇప్పటివలె బిల్లు రూపమున వ్రాయక పిటీషను రూపమున వ్రాసి రాజునకు నివేదించుకొనుచుండిరి. రాజు ఆపిటీషనులోని నిబంధనల నిచ్చవచ్చి నట్లు మార్చి శాసనము చేయుచువచ్చెను. 1414 లో కామను లిట్టి మార్పులకు విసికి, తాము పిటీషనులో వ్రాసికొన్న నిబంధనలలోని మాటలనైన మార్చకుండ రాజు శాసనమున కంగీకరించునట్లు లేక నిరాకరించు నట్లు పార్లమెంటువారు నాలుగవ హెన్రీవలన నొక శాసనము నొందిరి. ఇట్టి పిటీషనునకే తరువాత బిల్లు అని పేరువచ్చినది.

రాజు ఇచ్చవచ్చిన మంత్రిలను నియమించుకోవచ్చును, తొలఁగించవచ్చునని మూఁడవ హెన్రి చారిత్రములో వ్రాసియుంటిమి. ఈ మంత్రులు పార్లమెంటుసభ కుత్తరవాదులై, వారివలన నేర్పఱుపఁబడుచు, వారివలనఁ దొలఁగింపఁబడినఁగాని మంత్రిలను తిన్నగా రాజ్యము నడిపించునట్లు చేయఁగల యంకుశ ముండదు. ఈ యధికారము పార్లమెంటునకు మూఁడవ హెన్రి కాలములో లేదు. తర్వాత ఎడ్వర్డుIII, రిచార్డు II , హెన్రీ VI ప్రభుత్వములో మంత్రిలు దుష్పరిపాలనము చేయఁగా వారిపై పార్లమెంటు నెదుట కామనులు నేరముమోపి రుజువుచేయుటయు, లార్డ్సులు శిక్షించుటయుఁ దటస్థించుటచే, మంత్రిలపై పార్లమెంటుకు నానాఁటి కధికారము కలిగెను.

ఈకాలమందలి మతాచార్యుల స్థితిగతులనుగూర్చి యొకింత చెప్పవలసి యున్నది. సివిలు కోర్టులతో సంబంధములేకుండ మతాచార్య సభలను

పేరవిజయఘోషణుండు క్రొత్త సభలను స్థాపించెనని చెప్పియున్నాము. ఇంతియు కాక కాంటరుబరిపట్టణమున నొకటియు, యార్కుపట్టణమున నొకటియు రెండు మతసభలను స్థాపించుకొని మత వ్యవహారములను జక్కఁబెట్టుకొనుటకుఁ గావలసిన నిబంధనలను జేసికొనుచు, తమలోఁ దాము పన్ను గట్టుకొని కావలసిన ధనమును పోగుచేసికొనుచు, దొరతనమువారి పార్లమెంటుసభతో సంబంధము లేకుండఁ బనిచేయుచుండిరి. అందుచేతనే చిన్నదేవాలయముల మతాచార్య ప్రతినిధులకు పార్లమెంటుసభలో మొదటి యెడ్వర్డు చోటిచ్చినప్పుడు, వారు సభకురాక మానుకొనుటయు, రాజుగారిచేఁ బ్రత్యేకముగ సమను చేయఁబడినవారే వచ్చుచుండుటయుఁ దటస్థించినది. నానాఁటి కితర విషయములలోఁ గూడ మతాచార్యులస్థితి క్షీణదశకు వచ్చుచుండెను. జానుకాలమువఱకు మతాచార్యులే ప్రజలపక్షమున నాయకులై నడపించిరి వాస్వాతంత్ర్యమును గాపాడుచుండిరి. జానుకాలము మొదలు మొదటి యెడ్వర్డు కాలమువఱకు మతాచార్యులు పోపునకు లోఁబడినవారై, ప్రజాక్షేమమునం దాదరణము లేనివారగుటవలన బారనులు ప్రజలపక్షమునఁ బోరాడుట కారంభించిరి. మొదటి యెడ్వర్డు నాఁటినుండియు కామనులు ప్రబలులై స్వాతంత్ర్యమును బలపఱచుకొన నారంభించిరి. ఇట్లు మతాచార్యులు క్రమక్రమముగ రాజకీయ వ్యవహార దక్షత విషయమున వెనుకఁ బడిరి. పూర్వము దేశసామాన్యముకంటె మతాచార్యులే విద్యావంతులును పండితులును నై యుండిరి. ఇటీవల వీరి కీ గౌరవము కూడఁ దప్పిపోయెను. మతబోధకులు క్రొత్తవారు బయలుదేరి మతాచార్యుల మూఢమతమును ఖండించి సహేతుకముగ వాదించుచుండిరి. మతాచార్యులా నూతనబోధకులను బాధపెట్టి వారి బోధనలను మాన్పింపఁ బాటుపడిరి. అందుచే విద్యాధికు లయినవారు, సహేతుక వాదమును విడిచి మూఢ సిద్ధాంతముల గౌరవింపఁ జాలరు గనుక మతాచార్యులపై గౌరవమును విడిచిపెట్టిరి. గరువమును, కలిమియు, దొరతనమును గూడమతాచార్యులనే ఆశ్రయించి యుండుటచేత, వీరికి మత

బోధయందుత్సాహము తగ్గిపోయినది. వీరిని తమపనుల యందవహితులై పనిచేయునట్లు దండించు పోపుకూడ ధనమదాంధులై యుండిరి. నూతన బోధలు బయలు వెడలిన కొలఁది మతాచార్యులకు మూఢ సిద్ధాంతముల యెడల నమ్మకము కూడఁ దగ్గిపోయెను. వీరి ధనసంపద నానాఁటికి పెరుగుటయే కాని తరుగుటలేదు. కనుక జనులకు వీరిపైని సహిష్ణుత పెంపొందెను. మొదటి యెడ్వర్డు చేసిన శాసనమువలన, దేవస్థానములకు మాన్యదానములు వృద్ధికాకుండ నిలుపఁబడెను. 1414లో పార్లమెంటువారు విదేశ మతాచార్యుల మాన్యము లన్నియు రాజు పరముచేసిరి. ఇంతియకాక, క్రిమినలు కోర్టులలో విచారించుట కర్హముకాని పరువునష్టము మొదలగు సివిల్ నేరములు మతాచార్యుల కోర్టులలోనె విచారింపఁబడుచుండెను. ఈకోర్టులలో జడ్జీలుగా నున్న మతాచార్యులు లంచములు పట్టుట మొదలగు దురాచారములఁ గలిగియుండుటచే వీరియెడ ద్వేషము బలమయ్యెను. మఱియు జాను పోపుయొక్క ఆధిక్యతనుఁ గేలొగ్గిన దాదిగా పోపు ప్రతి విషయములోను నడ్డము వచ్చుచుండెను. అందుచే 1301లో రాజుపై పోపున కధికారము లేదనియు, 1366 లో పోపునకిచ్చుటకు జాను సమ్మతించిన సాంవత్సరిక రుసుము చెల్లించఁబడఁ గూడదనియు, 1353, 1365, 1393 లో ఇంగ్లాండులోని దావాలు పోపు వద్దకు రోమునకు పోఁగూడదనియు, 1351, 1362, 1390,లో నాంగ్ల దేవాలయములకు పోపు మతాచార్యనియమము చేయఁగూడదనియుఁ జట్టములు చేయఁబడెను.

స్వంతభూములులేక కవులునకు సేద్యము చేయుకర్షకులను స్వతంత్రులకు వలె గ్రామవ్యవహారములందును మండల రాచకార్యములలోను ప్రవేశము లేదని చెప్పియున్నాము. కాలక్రమమున వీరి కట్టి దుస్థితి తొలఁగిపోయి స్వాతంత్ర్య భాగ్య మబ్బినది. సేద్యగాం డనేకవిధముల

స్వతంతు్రి డగుటకు మార్గములు గలవు. యజమానునకుఁ బ్రతిఫలమిచ్చి కాని, మత ప్రవర్తకులలోఁ జేరిగాని కర్షకుఁడు స్వతంత్రుఁడు కావచ్చును. మునిసిపలు పట్టణములో యజమానునకులోఁబడక యొక సంవత్సరముమీఁద నొకదినము వాసము చేసినయెడల, స్వతంత్రత వచ్చుచుండెను పరతంత్రులగు కర్షకులకు స్వాతంత్ర్య దాన మిచ్చిన యెడల దేవునకుఁ బ్రీతి యగు నని మతాచార్యులు జమీదారులకు బోధించి వారిచే నట్లు చేయించుటవలన నసేవులకు సేవకాబంధము విడిపోవుచు వచ్చెను.

స్వసేవకు మారుగా ధనరూపమున ఈనాందారులకు నఘాయిచ్చుట కొడఁబడుచి కృషికులు సేవనుండి తప్పించుకొనుచుండిరి. 1349 లో దేశమంతట నల్లుకొన్న ప్లేగువ్యాధివలనఁ బాటక జనము సగమగుటచే మిగిలిన వారు విశేషముగఁ గూలి అడుగుచు వచ్చిరి. అందుచే లార్డులు ధనము పుచ్చుకొనుట కంగీకరింపక రయితులవలన నూడిగము చేయించుకొనుటకే పట్టు పట్టుచుండిరి. సేవకు లెక్కువ కూలి కోరఁగూడదని శాసనములు కూడ బయలుదేరినవి. అందుచే 1381లో రెండవ రిచార్డు కాలమునందుఁ గర్షకులు తిరుగఁబడి యుద్ధమునకు డీకొనిరి. ఈయుద్ధము వలన వారి కోరికలు నెరవేఱలేదు గాని నాఁటనుండియు వారి యిష్టము సాగుచు వచ్చెను. ఇట్లు జరుగుచు రాఁగా రాఁగా గులాబి యుద్ధము 1485 లో ముగియునప్పటికి దేశమందు స్వతంత్రహీనులైన కర్షకులజాతి నిర్మూలమైనది. ఇట్లు సేద్యగాండ్రు స్వతంత్రులగుటవలన సేద్యము చాలవఱకు తగ్గిపోయి, పాటక జనమునకు దారిద్ర్య మబ్బినది. ఆకాలములో ఉన్ని (wool) వ్యాపారము ప్రబలముగా నున్నది. జర్మనుదేశములో ఉన్నితో వస్త్రములు నేయు నేతగాండ్రు ప్రవీణులైయుండిరి. అందుచే నింగ్లాండునుండి యాదేశమునకు ఉన్ని విశేషముగా నెగుమతి చేయఁబడుచుండెను. ఉన్ని తయారుచేయునిమిత్తము వర్తకులు విశేషముగ భూములను సంపాదించి గొఱ్ఱెలకుఁ బచ్చిక బీళ్లుగా మార్చివేసి సాగుబడి తక్కువ చేసిరి. కూలిలేక కూటికి మొగమువాచిన పాటక జనముయొక్క దారి

ద్రవ్యవశను ప్రధానము చేసికొని యీకాలమున దేశము దుర్భిక్షమనుభవించినదనియు, వర్తక వృద్ధివలనను, చేతిపనుల (ఇండస్ట్రీ) వృద్ధివలనను ప్రజాబాహుళ్యమభివృద్ధి నొందుటయు స్వాతంత్ర్యలాభము నొందుటయుఁ ప్రధానము చేసికొని యీకాలమున దేశము సుభిక్షమనుభవించినదనియుఁ జారిత్రకారు లీపదునేడవ శతాబ్దమును వేఱువేఱుగా వర్ణింతురు.

అధ్యాయము 8.

ట్యూడరు రాజులు-1485-1603

హెన్రీ VII (1485-1509) ; హెన్రీ VIII (1509-1547) ; ఎడ్వర్డు VI (1547-1553)

గులాబి యుద్ధములో లంకాస్టరు వంశపు బారనులు కొంతకాలమును యార్కు వంశము వారు కొంతకాలమును ముందంజవేసి జయైశ్వర్యతోఁ బోరాడుటచే నన్యోన్య ద్వేషము వీరిరువురియందు రగులుచుండెను. సప్తమ హెన్రీ లంకాస్టరు బారనులవంశము వాఁడు. ఈతనికి వంశపారంపర్యముగా వచ్చిన యధికారము లేకుండ రాజగుటచే, యార్కువంశమువారి వలన నెట్టియాపద రాకుండ వారివంశములోని సుందరిని వివాహమాడి పత్నీ సయుతముగాఁ బట్టాభిషిక్తుఁడై వారిని సమాధాన పఱచుకొనెను. కాని బారనుల బలము పూర్తిగాఁ దగ్గించుటకుఁ దగు శాసనములఁ జేసినఁగాని తనకు రాజ్యము నిష్కంటకము గాదని నిశ్చయించుకొని యొకక్రొత్త కోర్టు స్థాపించెను. ప్రతిబారను వద్దను ఆయుధపాణులై కోరినప్పుడు యుద్ధము చేయు పరివారజనులుండిరి. కోర్టులలో బారనులపై నే వ్యవహారము వచ్చినను వారిపక్షముననుండి గెల్పించుటకు బద్ధులైన యాశ్రితులు కొంద ఱుండిరి. ఇట్టి మూఁకలను బారను లుంచుకొనఁగూడదని యిదివఱకే రాజులు శాసనములను జేసి యున్నను అవి అమలు జరుగుటలేదు. ఆ ప్రాంతచట్టములను మీరిన జమీదారులను విచారించి శిక్షించుటయే హెన్రీ యేర్పఱచినయీ క్రొత్తకోర్టు యొక్క ముఖ్యోద్దేశము. ఈజమీదారుల మగఁటిమికి మిక్కిలి జడిసిసామాన్యులు వారికి వ్యతిరేకముగఁ దీర్పుచెప్ప వెరతురను భీతిచే రాజునొద్ద మంత్రులుగానున్న గొప్పయుద్యోగస్థులే యీ

కోర్టులో జడ్జీలుగా నియమింపఁబడిరి. లిఖిత వాగ్రూపముల రాజునకును మంత్రులకును వ్యతిరేకముగ మాట్లాడినవారిని రాజద్రోహులని యీకోర్టులోనే శిక్షించుచు వచ్చిరి. అయిన నీరాజుకాలములో నల్లరులు లేకపోలేదు. క్రొత్తపన్నుకట్టు నిమిత్తము పార్లమెంటువారి యంగీకారమును బొందుటకు రాజు ప్రయత్నము చేసినప్పుడు రెండు సారులు దిరుగబాటు జరిగెను. అందుచే పార్లమెంటుతో సంబంధము లేకుండ స్వతంత్రముగ సొమ్ము వసూలు చేయుటకు రాజులనేకోపాయములను బన్నెను. తనమంత్రుల ద్వారమున దేశమందలి ధనవంతులను బిలిపించి వారిని ధనమిమ్మని కోరి జమచేయుచు వచ్చెను. గులాబియుద్ధపునల్లరులలోఁ బ్రజలు మఱచిపోయిన ప్రాఁతచట్టములను వెదకించి, వానిని మీఱినందుకుఁ గఠినముగ జుల్మానాలు వేసి యీరూపమున విశేషముగ సొమ్ము పోగుచేయుచువచ్చెను. ఈవిధముగ ధనవంతుఁడగుటచే నీతని పదమూఁడు సంవత్సరముల రాజ్యకాలములోను పార్లమెంటును బిలువనక్కఱ గలుగలేదు. ఒక్కసారి మాత్రము ఫ్రాన్సుదేశముమీఁద యుద్ధము చేసెదనని నటించి పార్లమెంటుసభగూర్చి ధనము నాకర్షించెను. ఆకాలమున నాంగ్లసింహాసనమునకు ముఖ్య కర్తనని యొకవంచకుఁడు బయలుదేఱఁగా ఫ్రాన్సుస్కాట్లండు రాజు లాతనికి సహాయులైరి. ఇట్లయిదు సంవత్సరములు జనులు కలవరపడిరి. తుదకు రాజు ఇంగ్లండుతో సఖ్యపడి యీవంచకు నురిదీయించెను. కొందఱు బారనులప్పుడప్పుడు తిరుగబాటు చేయుచువచ్చిరి. కాని వారిప్రయత్నములు కొనసాగనందున వారు నిర్మూలము చేయఁబడి వారి మడి మాన్యములు దివాణము పరమయ్యెను. ఇట్లు దేశమందలి యంతఃకలహముల సమయించి, విదేశరాజులతో సఖ్యము బలపఱచుకొన నుద్యమించి, తనకొమార్తెను స్కాట్లండు రాజునకు వివాహము చేసియు, స్పానియాదేశపు రాజుకూతురును మొదట తన పెద్దకొమారునకును ఆతఁడు వెంటనే చనిపోయినందున పోపుయొక్క సెలవు పొంది ఆవితంతువును తన రెండవకొమారుఁడగు హెన్రీకిని వివాహము చేసి, స్కాట్లండు తోడను స్పానియాతోడను స్నేహము బలప

అమకొనెను. మఱియు నైర్లాండు నందుఁ దగిన చట్టములు లేనందున, ఇంగ్లాండునందములోనున్న చట్టములన్నియు నాదేశమందమలు జరుగవలయు ననియు, రాజుసెలవు లేకుండ ఆదేశమందు పార్లమెంటుసభ చేయఁగూడ దనియు, అట్టిసెలవుపొంది కూడినపార్లమెంటు వారే చట్టము చేసినను రాజుయొక్కయు నాంగ్లపార్లమెంటుయొక్కయు నంగీకారమును బొందినఁగాని అది శాసనము కానేరదనియు, నిర్ణయించి యైర్లాండును స్వాధీనము చేసికొనెను. ఇట్లీరాజు చేసిన యేర్పాటులవలన స్వదేశమందలి బారనులవలనను, విదేశమందలి రాజులవలనను దేశమునకు సంక్షోభము తగ్గించి సుభిక్షముగ రాజ్యము చేసినను, ఈతఁడు లోభియై ప్రజలబాధపెట్టి ధనాకర్షణము చేయుటచే 1509 లో నీతఁడు చనిపోయినప్పుడు ప్రజ లంతగా విచారించలేదు.

ఈతని కొమారుఁడగు నెనిమిదవ హెన్రీ ప్రజానురాగము కోరినవాఁడై ముప్పది యెనిమిది సంవత్సరములు రాచఱికము చేసెను. జనప్రీతినిగూడఁ గట్టుకొనుట కుపాయముగా ధనార్జనలోఁ దండ్రికి సాయము చేసిన మంత్రుల నురిదీయించెను. ఈకాలమున నిటలీ దేశ మరాజకమై యున్నందున ఫ్రాన్సురాజును స్పానియారాజును ఆదేశమునుక్రిందికి దండెత్తి, కూడినంతదేశము నాక్రమించుకొనఁ దలపెట్టి యిద్దరును గూడ హెన్రీ సహాయము నపేక్షించిరి. అందుచే నాంగ్లజనులకు గర్వము హెచ్చి, తమంతటి పరాక్రమశాలురు లేరనుకొనుచు నుబ్బి తబ్బిబ్బులగుచుండిరి. హెన్రీ తండ్రివలె మితవ్యయము చేయువాఁడు కానందునఁ దండ్రి కూడఁబెట్టినదెల్ల వెచ్చపుచ్చి, ధనము సంపాదించుటకుఁ గఠినమైన పన్నులు విధించెను. వానిని జమచేయుట కనేకోపాయములను బన్ని మంత్రి పాటుపడెను. కాని 1525 లో ప్రజలు తిరుగఁబడఁగా రాజు కట్టిన పన్నులను అద్దుపఱచుకొనవలసి వచ్చెను. ఇంతట ఫ్రాన్సు స్పానియాలకు జరుగుచున్న యుద్ధములలో స్పానియా ప్రభువు చేతిలో ఫ్రాన్సురాజు చిక్కెను. వెనుకటిరాజుల కాలములో నష్టమైన ఫ్రాన్సునందలి సామంతమండలములను దిరుగ

సంపాదించుకొనుట కిదియే సమయమని హెన్రీ తలంచి, ఫ్రాన్సురాజును సింహాసనమునుండి తొలఁగించి తనకు సామంతరాజులఁగా నేల నొడఁబడు మఱియొకని నాస్థానమున నిలుపుమని స్పానియా ప్రభువుతో హెన్రీ మంతనమారంభించెను. ఆతని కోరికఁ దీర్చిన యెడల నాంగ్లరాజునకు బలము హెచ్చునని యెంచి యాప్రభు విందున కొడఁబడక, ఆదేశమును దనవశమందే యుంచుకొనుటకుఁ బూనియుండెను. అందుచే హెన్రీకి స్పానియాప్రభువు మీఁద వైరము పెరిగెను. అతని మేనత్త హెన్రీయొక్క జ్యేష్ఠసోదరుని మొదట పెండ్లాడె ననియు ఆతఁడు వెంటనే చనిపోయినందునఁ బిమ్మట హెన్రీకి వివాహము చేయఁబడెననియు, స్పానియాతోడ స్నేహము పెంచుకొనుటయే యీవివాహముల ముఖ్యోద్దేశమనియు నీతని తండ్రి సప్తమ హెన్రీ చారిత్రములోఁ జెప్పియుంటిమి. ఈరాణివలన ఎనిమిదవ హెన్రీకిఁ గలిగిన సంతానములో మేరీయను నొకకొమార్తె మాత్రము సజీవియై పుత్రసంతానము బాలారిష్టములకు బలియైనందునను, తనకంటె నామె వయోధికురాలైనందునను, స్పానియారాజుతోడి నెయ్యము పోయి కయ్యము సంప్రాప్తమగుటచేతను, హెన్రీ మఱియొక జవరాలి పయి వలపుగొని యామెను విసర్జింపఁ దలపెట్టి యుండెను. మృతసోదరుని కళత్రమును క్రైస్తవమతాచారము చొప్పున వివాహమాడుట దూష్యమగుటచే, పీఠాధిపతియగు పోపు తగు కారణములను విచారించి యిట్టి దాంపత్యమునకు నంగీకరింపవలసి యుండెను. అట్టి యంగీకారమునుగూడ ఆకాలపు పోపువలనఁ గూడఁగట్టుకొని హెన్రీ యీ రాణిని వివాహమాడె నని చదువరు లెఱింగి యున్నారు. ఇప్పుడు మఱియొకరు పోపుస్థానమునం దున్నందున, వెనుకటిపోపుయొక్క యంగీకారము ధర్మవిరుద్ధమని శ్రీముఖము నిమ్మని రాజు పోపును గోరెను. ఆకాలమున పోపు చెప్పెడు మత సిద్ధాంతములు బైబిలులోనివి కావని ఖండించుచు లూథరనుమతసంస్కర్త యొకఁడు బయలుదేఱి పోపునెడ జనులకు భయభక్తులు తొలఁగునట్లు బోధించుచుండెను. ఆ సంస్కర్తయొక్క వాద

మును ఖండించి పోపు పక్షమున, హెన్రీ యొక్క ఖండనభాష్యమును వ్రాసి పోపువలన మతపోషకుఁడను బిరుదు నొందెను. అందుచే రాజు కోరినట్లు పోపువలన శ్రీముఖము నవలీలగ సంపాదించుకోవచ్చునని తలఁచియుండెను. కాని యప్పుడు ఇటలీని ముట్టడించియున్న స్పానియారాజుచేతఁ జిక్కి పోపు బహుకష్టముతోఁ బ్రాణములు దక్కించుకొని బయలుపడెను. ఇంతియ కాక స్పానియారాజు జర్మనుదేశమునుగూడ నేలుచుండెను. జర్మనీలు లూథరు సంస్కర్తయొక్క పక్ష మవలంబించి చాలమంది పోపును విడనాడియుండిరి. వారిని దిరుగ పోపుపక్షమునకు స్పానియారాజు కూడఁ గట్టఁగలఁడని పోపు ఆతనిపై గంపెడు ఆశ పెట్టుకొని యుండెను. ఈ కారణములచే హెన్రీకోరికనుదీర్చి స్పానియారాజు నాగ్రహమునకుఁ బాత్రుఁడగుట కిష్టపడక, పోపు తనస్థానమునఁ బ్రతినిథిగ నుండి యీ వ్యవహారమును బరిష్కరించుటకొకని నిఙ్గ్లాండునకంపెను. ఈ ప్రతినిధి తీరుమానమున కంగీకరింపక, పోపువలననే యీ ధర్మమీమాంస నిర్ణయింపఁబడవలెనని పట్టుపట్టుటచేత నాప్రతినిధి వచ్చినదారిని మరలి పోవలసివచ్చెను. పోపువలన విదేశకోర్టులు హెన్రీవిచారింపఁబడుటకుఁ బ్రజ లంగీకరింపరైరి. అందుచే వివాహబంధము తెగక పోపుపై రాజునకు ద్వేషముపుట్టియుండెను. ఈ వైరవృత్తాంత మింతటితో విరమించి యీ కాలపు మతాచార్యులనుగూర్చి యొకింత చెప్పవలసియున్నది.

ఆకాలమున మతప్రవర్తకులకు మడిమాన్యము లమితముగా వృద్ధియైనందున వారు భోగపరాయణులై మతబోధక వ్యాపారమునందు పాలుమాలియుండిరి. పూర్వకాలమునందు పోపులు వివేకులును సద్గుణసంపన్నులు నగుటచే గౌరవపాత్రులై క్రైస్తవ ప్రపంచమునకుఁ బీఠాధిపతులై, రాజువలన దేవాలయములకును బ్రజలకును బాధ కలిగినప్పుడు వారిపక్షముననుండి కాపాడుచువచ్చిరి. పదునాలుగవ శతాబ్దమందు పోపు ఫ్రాన్సురాజుచేఁ జిక్కుకొన్నప్పటినుండియు ఇంగ్లదేశమునకును ఫ్రాన్సునకును బ్రతికక్షలు ప్రబలుటచే పోపునెడల నాంగ్లజనులకు విశ్వాసము

తగ్గిపోయెను. ఫ్రాన్సు రాజగృహమునుండి విడివడినపిమ్మట పీఠాధికారముకొఱకు తగవులేర్పడి యొకప్పు డిద్దఱు ముగ్గురు పోపులేర్పడుచు వచ్చిరి. ఈయల్లకల్లోలములఁ జల్లార్చుటకు మతాచార్యులు సభకూడి 1417 లో నొకపోపును నియమించిరి. నాఁటనుండియు రాజులవలె గజాశ్వాది భోగములతోఁ దులఁదూఁగుచు విద్యల భోజులై కొందఱును కౄరులై ప్రజలపీడించి కాలము గడపుచు, పీఠాధిపతులు తమ యుచిత కృత్యములందుఁ బ్రమత్తులైయుండిరి. పూర్వమువలె రాజువలన మత ప్రవర్తకులకును బ్రజలకును నిక్కట్టులు వచ్చినప్పుడు పోపు లడ్డపడక మానుకొనుటయేకాక తామే రాజుకంటె నెక్కుడుగఁ గట్నములను కానుకలను బుచ్చుకొనుచు వారిని బాధించుచుండిరి. ఈ కారణములచే మతాచార్యులను మతాధిపతులను మంచిమార్గమునకుఁ దేవలెననియు, ఆంగ్లదేశమత ప్రచారమునుగూర్చి పోపున కేవిధమైన జోక్యములేకుండఁ జేయవలెననియు, మతమందవాంతరముగ వచ్చిచేరిన మూఢసిద్ధాంతములను మూలకుఁ దోసి క్రీస్తుశిష్యులు బోధించిన మూలసిద్ధాంతముల నెలకొల్పవలెననియు, ననేకులు సంకల్పించుచుండిరి. మతమును సంస్కరింపవలెనను కోరికకు ముఖ్యసహకారికారణము ముద్రాయంత్రములే. ఇప్పటివలె సీసపుటక్షరములతో యంత్రద్వారమున గ్రంథములను వేనవేలుగా నచ్చువేసి దేశమున వెదఁజల్లుట కాంగిలేయులు 1476లో నూతనముగా నేర్చుకొనిరి. అంతకుఁ బూర్వము వ్రాసికొని గ్రంథములను జదువవలసి వచ్చుటచేత వ్రాతనేర్చిన కొంద ఱికే కాని యితరులకు విద్యాధన మందనిమ్రానిపండువలె నుండెను. మనదేశములో నున్న భాషలన్నిటి యందునకంటె సంస్కృతమున శాస్త్రసాహిత్య గ్రంథము లనేకములు వ్రాయఁబడి యున్నట్లే యిరోపా ఖండమునందుఁ బ్రాచీన కాలములో నాగరికత ననుభవించిన గ్రీసుదేశములోను రోములోను లాటిను గ్రీకుభాషలలోను విశేషముగా గొప్ప గ్రంథములు వ్రాయఁబడి యున్నవి. అందుచే మన దేశమందు సంస్కృతగ్రంథములను గౌరవముతోఁ జదివి

నట్లే గ్రీకు గ్రంథములను రోమనులలాటిను భాషాగ్రంథములను ఈట్యూడరు రాజుల కాలములో విద్యావంతులు చదువుచు వచ్చిరి. గ్రీకుభాషలో నున్న బైబిలు ఆంగ్లీకరింపఁబడి యీ ముద్రాయంత్రములు వచ్చినతరువాత అందఱిచే బాహుళ్యముగాఁ జదువఁబడుచు వచ్చినది. అందుచే మత సిద్ధాంత విమర్శ దేశమునందు వృద్ధియై పోపుయొక్క మూఢసిద్ధాంతములు బైబిలులో లేవనియు అవి సహేతుకములు కావనియు స్పష్టపడెను. మత విషయములందు పోపునెడల గౌరవము తగ్గిపోయినందున ప్రజలాతని యాధిపత్యమును నిరాకరించిరి. మతాధిపతులయు ఆచార్యులయు మూఢ సిద్ధాంతములను ఖండించుచు ననేక సంస్కర్తలు గ్రంథములు వ్రాసిరి. సోమరి తిండిపోతులకు మూలపట్టులైన చిన్న మఠములు మాన్పఁబడి వాని కాధారములైన మాన్యములును ధనమును విద్యాలయములు స్థాపించుట కుపయోగింపఁబడెను.

ఈకారణములచే భార్యను విసర్జించుటకు రాజునకు పోపు సాయము చేయనందున పోపుయొక్క ప్రతినిధిపై రాజు నేరముమోపి యాతని ధనమును దివాణమునకుఁ జేర్చుకొని వాని నుద్యోగమునుండి తొలఁగించెను. ఆతని ప్రతినిధిత్వమునకు లోఁబడినందునకు మతాచార్యు లందఱిపై నేరము మోపఁబడఁగా ఈ నిందఁ బాపుకొనుటకు విశేషముగ ధనము చందాచేసి పార్లమెంటులో బిల్లుచేయించి రాజున కర్పించిరి. ఆ బిల్లులో రాజే దేవాలయము లన్నింటికిని ప్రధానాధికారి యని వ్రాయించినఁగాని ధనము స్వీకరింపనని రాజు పట్టుపట్టి పంతము నెగ్గించుకొని మతాచార్యుల లోఁబఱచుకొనెను. నేరముచేసిన మతాచార్యులు క్రిమినలుకోర్టులో శిక్షింపఁబడకుండఁ దప్పించుకొను నాచారము చాలవఱకు రద్దు పఱుపఁబడెను. మఠములకు భక్తులు ధనదాన మియ్యఁగూడదని నిషేధింపఁబడెను. పోపుయొక్క యధికార మిట్లన్ని విధములఁ దగ్గింపఁ బడినను హెన్రీ కోరికను పోపు తీర్చక రాజునకును రాణికిని విడియాకు లియ్యఁగూడదని యాజ్ఞ చేసెను. అందుచే 1533 లో నాంగ్లమత వ్యవహారములను వారి ప్రధా

నాచార్యుఁడే తీర్పఁ దెలెననియు ఆతని తీరుమానములపై పోపునకు అప్పీలు చెయ్యఁగూడదనియు పార్లమెంటులో రాజు శాసనము చేయించి కాంటరుబరి ప్రధానాచార్యుఁడు రాజునకును రాణికిని తగవు దీర్చునటుల నేర్పఱచెను. రాణి యాతనికోర్టునకు రాక నిరాకరించినందున ఆమె పరోక్షమందే వివాహబంధ విమోచనము చేయఁబడెను. మరుసటి వత్సరమున నాంగ్ల దేవస్థానముల కాచార్యులను నియమించుటలో పోపునకు జోక్యముండఁగూడదనియు పోపున కేవిధమగు పాదపూజలును సమర్పింపఁగూడదనియు పార్లమెంటువారు చట్టము చేసిరి. దీనితో పోపున కాంగ్లమతాచార్యులతోడి యనుబంధము మొదలంట తొలఁగి పోయెను. ఈ శాసనమునకు వ్యతిరేకముగ మాట్లాడిన ప్రాచీనమత పక్షమువారు శిక్షాపాత్రు లగుచు వచ్చిరి. మతాచార్యులపై రాజున కధికారము లేదనినయెడల రాజద్రోహ నేరమగునని 1534 లో నొక చట్టము పుట్టెను. మతాచార్యు లందరిచేత నిట్టి ప్రమాణములు చేయించఁబడెను. ఈ ప్రమాణమున కొడఁబడనివారు ఉరి దీయఁబడిరి. మతాధిపతు లీ విషయమున భిన్నాభిప్రాయు లగుటఁ గనిపెట్టి వారి నడతనుగూర్చి దర్యాప్తులు చేయఁబడెను. వారి ప్రవర్తన నీతి బాహ్యముగ నున్నట్టు తేలినందున చిన్నమఠము లన్నియు నాశనము చేయఁబడునట్లును వారిద్రవ్యము రాజునకుఁ జెందునట్లును 1535 లో నొక శాసనము చేయఁబడెను. తుదకు 1539 లోఁ జిన్న పెద్ద వివక్షత లేకుండ మఠము లన్నియు నాశనము చేయఁబడి వాని మాన్యములు విక్రయింపఁబడెను. పోపుయొక్క యధికారమును దొలఁగించుటయు, మతప్రవర్తకుల మఠ మాన్యములను దివాణమునకుఁ గలుపుకొని మఠముల నుద్వాసన చేయుటయు రాజునకును పార్లమెంటునకును జేతిలోనున్న పనులే కనుక సుకరముగ నవి నెఱవేఱెను గాని మతవిషయమున చిరతరాభ్యాసకముగా నడచుచున్న విశ్వాసములను సంస్కర్తలు చెప్పినచొప్పున మార్చుకొనుట ప్రజాబాహుళ్యమువారి వశమందున్న పని యగుటచే దుస్సాధ్యము గదా! అందుచే మత సిద్ధాంత సంస్కారమునుగూర్చి తగవులాడుటతో నీ రాజుయొక్క కడపటి

రాజ్యకాలమును దరువాత సింహాసనమునకు వచ్చిన యిద్దఱు రాణుల కాలమును నల్లకల్లోలముగ సంక్షోభించెను.

పూర్వము బైబిలు చదువకుండ రోమక పీఠాధిపతియే యీశ్వరావతారమనియు అతఁడు చెప్పినదె యీశ్వరవాక్యమనియు నమ్ముచుండిరి. క్రీస్తవమతము క్రొత్తగాఁ బ్రపంచమున వ్యాపించినప్పు డదివఱకున్న బహు దేవతారాధనపరుల కర్మకాండ కొంతవఱకు క్రైస్తవ మతములోఁ జేరినది. దీనిని పోపులు విమర్శలేకుండ అవలంబించి యుండిరి. జీససు బోధించిన మతము మూఢకర్మలులేని పరిశుద్ధాస్తిక మతమగుటచే బైబిలు చక్కఁగాఁ జదివిన వారి కీ కర్మకాండ వ్యర్థకాలయాపన యని తోఁచక మానదు. బైబిలు చదివి కర్మకాండను నిరసించి పరిశుద్ధాస్తిక సిద్ధాంతములను బోధించినవారిలో మొదటివాఁడు లూథరు అనుజర్మను సన్యాసి. ఈ సిద్ధాంతములు నానాఁటి కింగ్లాండునందుఁ బ్రబలి ముద్రాయంత్రములు బయలు వెడలినతోడనే విజృంభించెను. ఈ నూతనసిద్ధాంతముల నవలంబించినవారిని ప్రొటెస్టంటులనియు ప్రాచీన సిద్ధాంతముల నవలంబించినవారిని కాథొలిక్కులనియు నాంగ్లభాషలో వాడుదురు. ఆంధ్రభాష కివి నూతనపదములగుటచే ఈ మాటలే యీ గ్రంథమున వాడఁబడును. పోపుపై ప్రీతి ఘటించి యుండుటచే హెన్రీ నూతనపద్ధతిని కొంతవఱ కవలంబింపవలసిన వాఁడయ్యెనుగాని ఆంతర్యమునఁ ప్రాచీనపద్ధతియందు విశ్వాసము గలవాఁడగుటచే, ప్రాటెస్టెంటులు చెప్పినదెల్ల నంగీకరింపఁజాలక యుభయులకును మధ్యమార్గము నవలంబించెను. హెన్రీ కడపటిభార్య ప్రొటెస్టెంటుపద్ధతిలోని దగుటచే నానాఁటికి వీరిపక్షము బలమయ్యెను. మఱియు 1547 లో హెన్రీ పరంపదించినందున అతని మైనరుకొమారుఁ డగు నాఱవ యెడ్వర్డు పక్షమున రాజ్యతంత్రమును నడపించిన మంత్రిమండలి కీ నూతనపక్షమువాఁడే నాయకుఁడయ్యెను. ఈతనిపేరు సోమరసెట్టు. దేశమందలి దేవాలయము లన్నిటిలోను విగ్రహములను దీసివేయవలెననియు కర్మకాండ కట్టిపెట్టి మానసిక ప్రార్థనలను మాత్రము జరుపవలెననియు నీతఁడు శాసించి కమీష


నరులను బంపి దేవాలయములందలి విగ్రహములను దీసివేయించుటచే జనబాహుళ్యమున కీ మార్పులు కంటకముగ నుండుటయె కాక కాథొలిక్కుమతావలంబులైన విదేశరాజులు మతావేశముచే నింగ్లాండు మీఁదికి దండెత్తుట కనువుగలిగెను. ఇట్టివిపద్దశ గలుగకుండ వాదింపఁ దలపెట్టి దూరదర్శియగు నెనిమిదవహెన్రీ స్కాట్లండురాజును దనపక్షమునకుఁ ద్రిప్పకొని ఆతనిచే నా దేశ మతాచారములనుగూడ నింగ్లాండునందువలె మార్పింపఁ బాటుపడెను గాని ఆతఁ డీతనిమాట పెడచెవినిబెట్టి ఫ్రెన్సు యువతిని పెండ్లియాడి ఆ దేశాధీశునితో సఖ్యము చేసికొని యింగ్లాండుపై 10,000 సైన్యమును బంపఁగా నారు పరాజితులై మరలి పోవలసిన వారైరి. విదేశప్రచార మిట్లుండఁగా మతవిషయములందు సోమెరసెట్టు చేసినమార్పులకు జను లిష్టపడకుండిరి. ఉన్ని వర్తకము వృద్ధియగుటచే సేద్యభూములు గొఱ్ఱెలబీళ్లు గా మాఱి కాయ కష్టములవలన జీవించువారికి జీవనములు తప్పిపోయి దేశదిమ్మరులు వృద్ధియైరి. వీరిని దండించుటకుఁ గఠినమైన చట్టములు చేయఁబడెను. ఈ కారణములచే కామను లెదిరించి యల్లరులు మొదలుపెట్టిరి. ఇవి వెనువెంట నడఁచఁబడి వీని కుత్తరవాదియగు సోమరసెట్టు ఉరి దీయఁబడెను గాని ఆతనితరువాత రాజ్యతంత్రము నడపినమంత్రియు స్వలాభాపేక్షుఁడై దుష్పరిపాలనము చేసినందున జనులకు శాంతి గలుగలేదు. ఇంతట నాఱవయెడ్వర్డు 1553 లో చనిపోఁగా ఎనిమిదవ హెన్రీ యొక్క (divorced wife) విసృష్టపత్నీ సంతానమగు మేరి రాజ్యమునకు వచ్చెను.

అధ్యాయము 9

ట్యూడరు వంశరాజులు.

మేరీ (1553-1558); ఎలిజబెత్తు (1558-1653).

మేరీ ప్రాచీనమతాచార పక్షపాతియగుటచే, ఈమె రాజ్యము పూనుట ప్రజల కెంతయు నామోదకరముగ నుండెను. ఎనిమిదవ హెన్రీ పరమపదించినపిమ్మట బయలువెడలిన మతాచార సంస్కారము లన్నియు మాపుచేయఁబడి ఆనాఁటి మతాచారపద్ధతి పునరుద్ధారణము చేయఁబడెను. రోమకపీఠాధిపతి కధిరాజును జర్మనుమండలములకుఁ జక్రవర్తియునగు స్పానియారాజు మేరికి మేనమామయగుటచే వాతని కొమారుని మేరీ వివాహమయ్యెను. ఈ వివాహము ప్రజల కిష్టములేక రాణిపై నెదురొడ్డిరి; కాని వారి ప్రయత్నములు విఫలములయ్యెను. ఈ వివాహమువలన మేరీ ధైర్యము తెచ్చుకొని పోపునకు వ్యతిరేకముగఁ దండ్రికాలమునఁ జేయఁబడిన చట్టములను రద్దుపఱిపించి ఆంగ్లదేవస్థానములమీఁద పోపుయొక్క యాధిపత్యమును మరల నెలకొల్పెను. కాథొలిక్కు లీసమయము గనిపెట్టి ప్రొటెస్టంటులను మతాచార్యులయొద్దకుఁ బిలిపించి తమ నూతనాభిప్రాయములను మార్చుకోవలెననియు తప్పినయెడల విదేహదహనమునకుఁ బాలు గావలెననియుఁ దీర్మానించి ప్రజలకు భయము కలుగున ట్లాప్రొటెస్టెంటు లుండునెలవులలోనే వారిని సజీవముతో నగ్నిప్రవేశము చేయించి చంపిరి. కాని రాణి యనుకొన్నట్లు ప్రజలు భయాక్రాంతులై కాథొలిక్కు పక్షమునకుఁ దిరుగుటకు మాఱుగా సత్యమని నమ్మిన నూతనసిద్ధాంతముల కొఱకు ప్రాణములను బలియిచ్చిన యా భక్తాగ్రేసరులయెడ గౌరవమధికమై వారి నూతనాభిప్రాయముం దెక్కుడు ఆదరము గలవారైరి. ఆఱవయెడ్వర్డు కాలమున



ఎలిజబెత్తు రాజ్ఞి.

Queen Elizabet

దివాణముపాలై విక్రయింపఁబడిన మఠముల మాన్యములు క్రయముపొందిన వారినుండి తీసికొనఁబడి, నాశనముచేయఁబడిన మఠములు కొన్ని మరలస్థాపింపఁబడెను. ఈకారణములచే నీయుద్యమము బ్రిజాప్రియము [illegible] బాటుకుఁ గారణమయ్యెను గాని యది వెనువెంటనే నణఁపఁబడెను.

అంతట స్పానియా రాజ్యమునకుఁ గర్తయయిన మేరీభర్త యింగ్లాండును సాయముదీసికొని ఫ్రాన్సుమీఁదికి యుద్ధయాత్ర నడపఁగా, ఆదేశమందు నష్టములైన యాంగ్లసామంతమండలముల మీఁదఁబడి ఫ్రెంచివారు స్వాధీనము చేసికొనిరి. ఈనష్టమాంగ్లజనులకు దుర్భరపరాభవముగఁదోఁచినందున మేరీయెడల విప్రీతి మఱింతరవుకొనెను. దివాణమునకు వెనుకటిరాజులు చేర్చిన ధనము వెచ్చింపఁబడుటయు కాక, ఋణభారము నెక్కుటయు మయ్యెను. రాణి మతిప్రచారమందుఁ మగ్నయైయుండుటచే, దేశరక్షకభటులుగాని, యుద్ధనావలబలముగాని క్రమమైన స్థితియందుండక దీనగతినుండెను. మేరీ ప్రజానురాగములేక విచారగ్రస్తురాలై 1558 సం॥లోఁ గాలధర్మము నొందెను; నామెసపత్నిసోదరియగు ఎలిజబెత్తురాణి సింహాసనము నలంకరించెను.

ప్రాచీనమత మొక్కఁ బెట్టునఁ బెచ్చిపెట్టి మేరీమతవిషయమున పోపునకాధిపత్యమిచ్చుటచేతను, జనాభిమతమునకు వ్యతిరేకముగ స్పానియారాజును బెండ్లియాడుటచేతను, విదేశీయులాంగ్లేయుల స్వాతంత్ర్యమున కడ్డమువచ్చుట కవకాశముగలిగెను. పోపుయొక్క విదేశాధికారమాంగ్లమతవిషయమున మరలఁబొడుకొనెను. ప్రొటెస్టంటుల నూతనసిద్ధాంతముల యెడల జనులకుఁ బూర్ణమైన యాదరములేకపోయినను, స్వాతంత్ర్యప్రవృత్తికలవాటుపడిన వారగుటచేఁ బోపుయొక్క యధికారమును దొలఁగించుకొనుట కుత్సుకులైయుండిరి. ప్రొటెస్టెంటులనేదేశమున నున్నను రూపుమాపవలెనని స్పానియారాజుబద్ధకంకణుఁడైయుండెను. ఫ్రాన్సుతోడియుద్ధమింకను దువసుట్టలేదు. ఫ్రాన్సురాజు స్కాట్లండు

రాణిని వివాహమైత్రీఘ్నములోఁ గుంపటివలె నుండెను. ఈస్కాట్లండు రాణి యొనిమిదవ హెన్రియొక్క సోదరికి మనుమరాలగుటచేఁ బ్రొటెస్టెంటు మతాభిమానినియగు నెలిజబెత్తుకంటె, కాథోలిక్కు మతాభిమానిని యైన స్కాట్లండు రాణియే యాంగ్లరాజ్యభారమును బూనిన బాగుండునని కాథోలిక్కులు సంకల్పించుచుండిరి. ఇట్టిశత్రుత్వ మధ్యమున నూతనమతమును దెచ్చిపెట్టినయెడల ఫ్రాన్సుస్పానిషూ రాజులతో 'ఎలిజబెత్తు' వైరము పెంచుకొనక తప్పదు. ఆరాజులాకాలమునఁ బరస్పర విరోధులై యున్నందున, స్పానియా రాజునుదన పక్షమునకుఁ జేర్చుకొనుట యామెకు వివేకపక్షముగాఁ దోఁచెను. స్కాట్లండు రాణియాంగ్లసింహాసన మధిష్టించిన యెడల నాంగ్లబలమును ఫ్రాన్సునకా మెతోడు చేయునను భీతిచేఁబ్రొచీవ మతాభిమాని యయినను, స్పానియా రాజు ఎలిజబెత్తుపక్షముననే యుండవలసి వచ్చెను. అందుచే మనరాణి ఫ్రాన్సు స్పానియా రాజులిద్దఱి తోడను సఖ్యము చేసికొనెను.

ఇట్టికల్లోలములో నింటిపోరు వినాశహేతువు గనుక ప్రాచీన మతముపట్లగాని నూతన మతముపట్లగాని పాక్షికము జూపక ఎలిజబెత్తురాణి యుభయ మతములవారికిని సమాధాన మగునట్లుల నారాధనకాండనమర్చి యుభయములను సమాధాన పఱచఁదగు ప్రయత్నములు చేసెను. మేరీ మతాధిపతులకుఁ గ్రొత్తగానిచ్చిన మాన్యములు మరల దివాణమునకుఁ గలుపఁబడెను. మతవిషయములన్నిటిలోను రాణియే సర్వాధికారిణియనిశాసింపఁబడెను. రాణీయొక్క యీనూత్న నాకైకారమునమలు జరుపుటకు హైకమీషనను కోర్టు క్రొత్తగా స్థాపింపఁబడెను. అర్థము తెలియని సంస్కృత భాషలో నున్నమంత్రముల నంఘ్రప్రాయముగ మనవారు చదువుచున్నట్లే, ఆదేశమందారాధనకాలమున లాటినుభాషంగర్మకాండము జదువుచుండు పూర్వాచారము మాన్పఁబడి వాడుకగల భాషలో నారాధన జరుగునట్లేర్పఱుపఁబడెను. పోపునకు దాసులైయున్న విదేశరాజుల దండయాత్రలు

దేశమును బీడింపుమనన్న భయము జనులకుఁ బుట్టియుండుటచే సామాన్యులందఱు అను నిష్టములేకున్నను జనులలో మతక్లేశముల [illegible] నేరముగఁ జేయుటకీమాన్య సహకారిగా నుండునను నమ్మకములో [illegible] వారడఁగియుండిరి.

పైఁజెప్పినవిధమున ఫ్రాన్సు స్పానియారాజులను సముఖులఁ జేసికొన్నను, స్కాట్లాండుతోడి వైరము ఎలిజబెత్తునకుఁ దప్పలేదు. స్కాట్లాండులో నూతనమతము విరివిగా వ్యాపించియుండుటచే [illegible] వారలందఱు పోపుయొక్క యధికారము విసర్జించి [illegible] కాండను మార్చుకొనియుండిరి. విగతభర్తృకయై ఫ్రాన్సునుండి స్కాట్లండు రాణి దేశమునకు వచ్చినపుడామె పాటించిన మతాభిమానమును లక్ష్యపెట్టువారు లేకపోయినందున ఫ్రాన్సుభటుల సహాయమును దెచ్చుకొని తన మతమును మగటమిచే దేశమున వ్యాపింపఁజేయఁ దలపెట్టియుండెను. ఫ్రెంచివారి ప్రమేయమునొల్లక ప్రాటెస్టంటులాంగ్లరాణిని సహాయము వేడికొనిరి. ఎలిజబెత్తు ఎనిమిదవ హెన్రీకి ధర్మపత్ని వలనిసంతానము కాదనియు తానేడవ హెన్రీకి మనుమరాలునగుటచే నాంగ్లసింహాసనమునకు ముఖ్యకర్తననియు నీస్కాటుల రాణి ప్రచురము చేయుచుండినందున నామెను ప్రతిఘటించుచున్న ప్రాటెస్టెంటులకు ఎలిజబెత్తు సహాయము చేసెను. అంతట పోపు ఎలిజబెత్తును 1570 సం॥న బహిష్కారము చేసి, స్కాట్లాండు రాణి పక్షమునుండి యామెకు సహాయము చేయుండని కాథోలిక్కులకు శ్రీముఖము నంపెను. ఆకాలమున ప్రాటెస్టెంటుల కుప్రమాపృటకు బద్ధకంకణులై పనిఁజేయుచున్న కాథోలిక్కు లెందఱో గలరు. [illegible] మున్నంత యుద్రేకమైనందున వీరు [illegible] డీయుట కనేక కుతంత్రములఁ బన్నుచుండిరి. అందుచేనెలిజబెత్తు ఆత్మసంరక్షణార్థము మాతెగవారు దేశమందెక్కడనున్న నుద్యోగములఁ బాడుబ్రిలఁజేసి [illegible] దాఁచుటకూడ రాజద్రోహమని శాసించెను.

రాజ్యమునకు వచ్చినప్పుడు ఎలిజబెత్తు స్పానియా రాజుతోఁ జేసికొన్న స్నేహము ముప్పదిసంవత్సరముల వఱకు నిలిచియుండెను. ఐన నీకాలమున స్పానియు లాంగ్లేయుల నపహాస్యము సేయకపోలేదు. మనరాణి కాలములో నాంగ్లేయుల సముద్రనావికా నైపుణ్యము వృద్ధియైనందున నంతగా నచ్చనీచములఁ బాటింపని నావికులు స్పానియావర్తకుల యోడలఁ గొల్లఁగొని దోఁచుకొనుచుండిరి. స్పానియా రాజు వశమందున్న ఒలందు ప్రాంత భూములయందలి ప్రాటెస్టెంటులు రాజుయొక్క ప్రాచీనమతమును విడనాడి స్వాతంత్ర్యము నార్జించుకొనుట కారాజుతోడి వైరమునఁ దగిలియుండగా ఎలిజబెత్తు వారికిఁ దోడ్పడుటకు సమ్మతింపలేదు గాని నూత్నమతాభిమానముచే నాంగ్ల పౌరు లరహస్యముగ నా ప్రాటెస్టెంటుల పక్షమున రాజుతోఁ బోరుచుండిరి. అంతట నాంగ్లదేశమున కాథొలిక్కులు రాణిని జంపి స్కాట్లండురాణి నాంగ్లసింహాసనమున నెలకొల్పుటకై 1583 సం॥ లో నొకప్పుడును 1586 సం॥ లో నొకప్పుడును గుతంత్రముల బన్నిరి. ఈకడపటి ప్రయత్నములలో స్కాట్లండురాణియుఁ జేరియున్నందున నామె నురిదీయవలసివచ్చెను. ఈ వార్తవిని యూరోపుఖండపు కాథొలిక్కులందఱు క్రోధావేశ పరవశులై కంపించిరి. ప్రాచీనమతమును నిల్వఁబెట్టుటకుఁ గత్తి చేఁబట్టుఁడని పోపు కాథొలిక్కుల నుత్సాహించెను. స్పానియారాజు లెక్కలేని నావిక సైన్యమును సిద్ధముచేసి [illegible] పెను. ఆతఱి నాంగ్లనావికుఁడొకఁడు స్పానియానౌకలఁ [illegible] వారిపైఁగలిసి నలుబదియోడల ముంచివేసెను [illegible] సంవత్సరము వఱకుఁ దిరిగి చూడరైరి. ఈలోన స్పానియారాజు యుద్ధసన్నద్ధుడయ్యె. 1588 సం॥ లో నూటముప్పది రెండు స్పానియాయోడలను, రెండువేలయేనూరు ఫిరంగులను, ఎనిమిదివేల నావికభటులను, ఇరువదివేల కాల్బలమును, గూర్చుకొని స్పానియు లింగ్లాండును ముట్టడించిరి. ఈయాపదను నివారించుకొనుటకు మతభేదములను మఱచిపోయి దేశాభిమానమును జాత్యభిమానమును నతిశయింప నాంగ్లప్రాటెస్టెంటులును కాథొలిక్కులును ముప్పిరిగొన్న యావేశముతో సమకూడి యేనుబది యోడలఁ

గూర్చుకొని తొమ్మిదివేల ప్రసిద్ధ నా[illegible] [illegible] నెదు ర్కొనిరి. ఆఱు ప్రాతవోడలను మంట[illegible] [illegible] ఆంగలులు స్పానియుల యోడలమధ్యనడపింప [illegible] ఇంగ్లండు నౌకావిడిచి ప్రవాహమధ్యమునకుఁ బోయెను. [illegible] స్పానియులను ఆంగలులు తఱుముచుండ గాలివెదు[illegible] [illegible] ద్చెను. నాలుగువేల స్పానియులు గతించిరి. [illegible] నౌకలయు నోడెక్కియు నష్టమయ్యెను. స్పానిషు నావికు[illegible] [illegible] తమ జుట్టిపోవలెనని యత్నించుచుండఁగాఁ దుపానువచ్చి [illegible] చేసెను. తునకేఁబదియూడు యోడలును, [illegible] కభి ముఖులైయున్న పదివేలసైనికులును స్పానియాకుఁ జేరకొనిరి. [illegible] నావికులు స్పానియుల ద్వీపములను గొల్లపెట్టిరి. [illegible] స్పానియా రాజు మఱియొక యుద్ధనౌకాయూథమును సిద్ధముచేసె [illegible] గాని తుపానుచే నది నాశమగుటచే 1597 సం॥ నాటికి స్పానియా వలని భయ మింగ్లండునకుఁ దొలఁగిపోయెను. సముద్రముమీఁద నాంగలుల పరాక్రమము సుస్థిరమయ్యెను.

ఐర్లాండునఁగూడ 'ప్రాటెస్టెంటు' మతమును స్థాపించి, దాని నాంగ్లరాజ్యమునకు లోఁబడఁజేయుటకు రాణి ప్రయత్నము చేసెను. ఐర్లాండులు కాథొలిక్కు మతమందు దృఢమయిన యభిమానము గల వారగుటచే రాణి సంకల్పము నెఱవేర్చుకొనుటకుఁ గ్రూరముగాఁబనిఁజేయ వలసి వచ్చెను. ఆంగ్లేయులమీఁది కచ్చటి బారనొకఁడు సేనను బోగుజేసి యెదురొడ్డెను గాని వెంటనే జయింపఁబడుటచే నాలని స్వాధీనమందున్న గొప్పజమీ, వలస వచ్చిన యాంగ్లేయులకును, స్కాటులకును, మాన్యముగా నీయఁబడెను

నానాటికి మతసంస్కారపక్షమును బ్రజలంత మోదించిన కొలఁది, ప్రాటెస్టెంటు లొప్పిన సిద్ధాంతములలోఁ గూడఁ గొన్నిమార్పులు కావల

యునని వాదించు 'ప్యూరిటనులు' కొందఱు బయలుదేరిరి. పండితులును విశుద్ధవర్తనులును మాత్రమే మతాచార్యులుగా నుండవలెననియు, వీరికిఁదగు జీతబత్తెము లియ్యవలెననియు, బైబిలులోలేని సిద్ధాంతములను నమ్మఁగూడదనియు, నారాధనస్థలములగు దేవాలయములందు నింద్రియాకర్షకములగు సంగీతములను, మతాచార్యులు ధరించు వెలపొడుగువస్త్రములను, ఆలయశృంగారములును, నుండఁగూడదనియు, నారాధనము మానసికముగ నుండవలెననియు, వీరియాశయము. మతవ్యవహారములఁ దీర్చుటకుఁ బరిషత్తులేర్పడవలయు ననియు, నందునకు మతాచార్యుఁడొక్కఁడు చాలఁడనియు వాదించు తెగవారు మఱియొకరుగలరు. ఈ విశాలసృష్టియంతయుఁ బవిత్రమగు బ్రహ్మమందిరమైయుండ నారాధనమునకు దేవాలయమను నొక ప్రత్యేకస్థల మగత్యములేదని తలచువారి దింకొకతెగ గలదు.

ఎలిజబెత్తు, తండ్రివలెనే ప్రివికౌన్సిలు (గూఢసభ) మూలమున రాజ్యము చేసెను. అందొకఁడు ముఖ్యమంత్రియై యామెకు నాలోచనచెప్పుచుండెను. బహుమితవ్యయము చేసికొని రాజ్యమునడపుకొనుటచేఁ దఱచుగాఁ బార్లమెంటుసభకూర్చుటకీమెకగత్యములేకపోయెను. కాని యీమె కడపటి రాజ్యదినమునాటికి ట్యూడరుల నిరంకుశపు రాచరికమునకు జనులు విసుగుజెందిరి. ఈమె వివాహములేకయే ముదుసలియై 1603 సం॥లో పరమపదించెను. దయనీయులై వృద్ధులగు పేదలను, రోగపీడితులై కాయకష్టము చేయలేని నిరాధారులనుఁబోషించుటకును, దృఢకాయులై పాటుఁబడనొల్లక తిరిపె మెత్తుసోమరులను నిర్బంధించిపాటుపడునట్లు చేయుకృషిశాలల నిర్మించుటకును, బ్రజలపైఁబన్నుకట్టుటకునొక శాసన మీరాణికాలములోఁ జేయఁబడెను. అది 1834 సం॥ వఱకు నమలులో నుండెను.

ఇంగ్లాండుదేశము నలుప్రక్కలనీటిచేఁజుట్టఁబడియున్న యొక చిన్న ద్వీపము. నౌకాబలము ప్రబలమైయున్నఁగాని విదేశరాజుల దండయాత్రలనుండి రాజుదానిని గాపాడలేడు. దీనివిస్తీర్ణము కడుచిన్నది

యగుటచేఁ బ్రజావృద్ధియైనకొలఁది ధనాకర్షకములగు చేతిపనులు (ఇండస్ట్రీ) వృద్ధికానియెడల దారిద్ర్యదేవతకు నిత్యనివాసమగును. మఱియు నుదర పోషణార్థము దేశదేశములకుఁ బోయి యందలి ప్రజలుతగ్గుచువచ్చినఁ గాని చేతిపను లెంతవృద్ధియైనను దారిద్ర్యము మట్టుపడదు. ఇంతియకాక చేతి పనులకొఱకు విదేశమునుండి వస్తుసామగ్రి దిగుమతియగుటకు వాడుకపడ వలెను. ఇంగ్లాండుదేశ మిప్పుడు యుద్ధనావల బలముగలదై సముద్రము మీఁద నజేయమైయుండుటవలన ట్యూడరుల కాలములోవలె విదేశరాజుల భయముఁ గలుగుట కవకాశము లేదు. ఆంగ్లేయదేశమున మూడుసంవత్సర ముల కొకసారి పదిలక్షల జనసంఖ్య పెరుగుచున్నను, కానడా, దక్షిణ ఆఫ్రికా, ఆస్ట్రేలియా మొదలగు సామంత దేశములు విశాలములై వారి కాతిథ్య మిచ్చుచున్నందున దారిద్ర్యపీడలేదు. ఇతర దేశములనుండి వస్తు సామగ్రి విశేషముగా నింగ్లాండున దిగుమతి యగుచుండుటచే, మడిమాన్యము లులేక కాయకష్టముచే జీవించు జనసామాన్యమున కన్నపానములు సుభిక్ష ముగ దొరకుటయేకాక విదేశములకు వారుచేసిన వస్తువు లెగుమతియై అమిత మైన సంపదలభించుచున్నది. ఇట్లన్ని విధముల నైశ్వర్యముతోఁ దులదూఁగు టకుఁ బ్రారంభబీజము లీ యెలిజబెత్తురాణి కాలములోనే నాటఁబడినవి.

ఒలందు (హాలండు) ప్రాంతభూములలోనున్న ప్రాటెస్టంటులు కాథొలిక్కు మతాభిమానియగు స్పానియారాజు నాధిపత్యమునుండి విడివడి స్వతంత్రులగుటకు యుద్ధముచేసిరని పైనివ్రాసియున్నాము. ఇప్పుడు ఒలందు, రాజ్యమను పేరఁబఱగు నేడురాష్ట్రములును బెల్జియము దేశమును గూడి ఒలందు ప్రాంతభూములని యిచటఁ వాడఁబడెను. ఈయుద్ధమునాటి కీరెండురాజ్యములును స్పానియారాజు క్రిందనుండెను. ఈయుద్ధములో నారాజునకు బెల్జియము దేశమోడిపోవుటయు, ఒలందురాష్ట్రములుజయించి స్వతంత్రములగుటయుఁ దటస్థించినందున, నారాజునకిష్టమగు పూర్వ మతాచార పద్ధతినొల్లని బెల్జియము దేశపుసాలెవాండ్రు దేశమువదలి, తమ

నూతన మతప్రచారమునకు కనువుగా నున్న ఇంగ్లాండునకు వలసవచ్చిరి. ఈ నేతగాండ్రకొలఁదిచే యింతవఱ కింగ్లాండునఁ దయారుచేయఁబడిన యున్ని పట్టియ మున కెగుమతియగుచువచ్చినది. ఇప్పుడా పనివాండ్రు ఇంగ్లండును గాపాడి గాఁ జేసికొన్నందున, నప్పటిపుట్టిన యున్నితో నప్పటనే వస్త్రములు నేయఁబడి యితరదేశములకెగుమతి చేయఁ బడుచువచ్చినవి. అందువలన నానాటికి దేశమునందుఁ జేతిపనులును వర్తకమును గూడ వృద్ధియాయినవి.

రోమకరాజ్యము పూర్వకాలమున మిగుల ఘనత వహించినదనియు, నయిదవశతాబ్దము నాటికే సామంతరాజ్యములను నిలుపుకొనలేనంత దుర్బల మయినదనియు, ఎనిమిదవ హెన్రీ కాలమునకు సామంతరాజ్యములు విడిపో వుటయే కాక, ఇటలీదేశమే పరరాజుల యాశకుఁ బాత్రమై కొంతవఱకు స్పాని యాదేశమునకు వశమయ్యెననియుఁ జదువరులెఱిఁగియున్నారు. మధ్యధరా సముద్రము చుట్టునున్న దేశములలో 'యిటలీ' కడు ప్రాచీనకాలమందే ఘనత కెక్కి, ఐశ్వర్యముతోఁ దులఁదూగుచుండెను. ఐరోపాదేశమందలి వర్తక మంతయు నిటలీమీఁదుగా నాఫ్రికా మొదలగు నితరదేశములకు వ్యాపించు చువచ్చినది. ఐరోపాకు పశ్చిమదిశను దక్షిణపుకొననున్న పోర్చుగలుదేశము నకుఁ బేరు తెచ్చిన 'వాస్కోడిగామా' అను నావికుఁడాఫ్రికాఖండపుదక్షిణ భాగమును జుట్టి 1498సం॥లో నావికయాత్ర చేయఁగలిగెను. ఈమార్గమితఁడు చూపువఱకు నైరోపాఖండమునా రాసియాఖండమునకు వచ్చుటకు దెరువుగాన కుండిరి. ఈ రహస్యమును దక్కినవారికంటె ముందుగా నెఱిఁగినవారగుటచే పోర్చుగీసు లిండియాదేశమును 'ఈస్టిండియాద్వీపము' లనఁబడు సుమాత్రా జావా మొదలగు ద్వీపములను గనుఁగొని యచ్చటికివర్తకము విరివిగా వ్యాపిం పఁజేసి భాగ్యవంతులైరి. ఈ 1498సం॥లోనే కొలంబసను స్పానియా నావికుఁ డమెరికాదేశమును 'వెస్టు ఇండియాద్వీప' లనఁబడు దక్షిణ అమెరికాకు నుత్త రమునను్న ద్వీపములను గనుఁగొని యుండుటచే స్పానియులు నానాటి కీ దేశమును గూర్చి ప్రజ్ఞగాఁ దెలిసికొని సామంత రాజ్యముల నేర్పఱచు

కొని వర్తకమును వృద్ధిచేసి సంపన్నులైరి. పోర్చుగల్లునకు మూఁడుతట్టుల స్పానియాదేశము చుట్టియుండుటచేతను, దానికంటె స్పానియా మిగుల విరివిగల దగుటచేతను, 1580 సం॥ లో సామంతద్వీపములతో 'పోర్చుగల్లు' స్పానియాకులోఁబడెను. అంతట స్పానియావశమందున్న 'ఒలందురాష్ట్రము' లేమను మాతృదేశముతోఁబోరాడి పైని జెప్పిన విధమున విజయము నొందినవి. ఈ యొలందురాష్ట్రములకుత్తరపశ్చిమదిశలను సముద్రము చుట్టియుండుటచే నచటిప్రజలు నావికనైపుణ్యమునకుఁ జిరతరముగాఁ బేరుపడియుండిరి. స్పానియాయధికారమునుండి విడివడి స్వాతంత్ర్యము నొందినతరువాత, స్పానియా యెడల స్పర్ధచే నాదేశపుసామంత భూములను జయింపసంకల్పించి అమెరికా మొదలగు స్పానియా స్వాధీనత రాజ్యములతోఁ బాటు స్పానియా వశమందున్న పోర్చుగల్లుయొక్క సామంత ద్వీపములనుగూడ 'ఒలందులు' స్వాధీనపఱచుకొనిరి. ఇట్టి యున్నతదశ పొందినకాలములోనే 'ఒలందులు' మనదేశమునకు వచ్చి కొన్నాళ్లు వర్తకము సాగించిరి. అందుచేఁ గొంతకాలము 'ఒలందుల' ప్రాభవము ప్రపంచమందంతట విస్తరించియున్నది. ఈ కాలమున నింగ్లాండుయొక్క విదేశ ప్రభావము లేనేలేదు. ఎలిజబెత్తు కాలముననె యాంగ్ల నావికు లమెరికా మొదలగు దూరదేశములకు యాత్రలు చేయ నేర్చుకొనిరి. ఇంగ్లీషునావికులు నానాటికిఁ బ్రబలినకొలఁది యొలందులతో నీటియుద్ధములు చేసి వారి ప్రాభవమును రూపుమాపి మనయాంగ్లేయులు నీటిమీఁద నజేయులైరి.

అధ్యాయము. 10.

—:0:—

ట్యూడరు రాజుల కాలములోఁ బ్రజలయోగక్షేమములు.

—:0:—

ట్యూడరు రాజులకుఁ బూర్వము పార్లమెంటుయొక్క యధికారము ప్రబలమై వారియనుమతిలేక రాజుక్రొత్తగ పన్నుకట్టఁ గూడదనియు నూతనశాసనములఁ జేయఁగూడదనియు, రాజునకు సహకారులుగనుండు మంత్రులపై నేరములను బార్లమెంటువారు విచారించి వారిని దండింపవచ్చునని స్థిరపడియుండెను. గులాబియుద్ధములో బారనులు(సామంతరాజులు) నశించిపోయిరి. మతాచార్యులు సంపదంధులై యుచితకృత్యములందుఁ బ్రమత్తులై యుండుటవలనఁ బ్రజానురాగమునకు దూరులైరి. అందుచే రాజునకును బ్రజలకును మధ్యవర్తులుగాఁ బూర్వము ప్రవర్తించుచువచ్చిన మతాచార్యులిప్పుడు రాజే దిక్కని నమ్ముకొనవలసిన వారైరి. పార్లమెంటులోని కామనుశాఖవారిని (సామాన్య జనప్రతినిధులు) నియమించుకొను సామాన్యజనమునకు గులాబియుద్ధముతో సంబంధము లేకపోవుటచే వారు వర్తకమును విరివిగా సాగించుకొని మిగుల సంపన్నులయిరికాని రాజుపైఁ బ్రతిఘటించి రాజ్యతంత్రమును నడపింప నలవాటుపడినవారు కాకపోవుటవలన, దేశమందలి యల్లరుల మాటుపఱచి కృషివాణిజ్యముల కాటంకము లేకుండ నేలినఁజాలునని రాజునే నమ్ముకొనియుండిరి. ఈ కారణములచే నిరంకుశముగ రాజ్యమేలుటకు 'ట్యూడరు' రాజుల కవకాశము గలిగెను. ఇట్లని వారు ప్రజాభయములేక బాధపెట్టియేలిరని తలఁపఁగూడదు. ఆంగ్లజనులు వీరపురుషులు. వీరు తిరుగఁబడినయెడలఁ గాపాడుకొనుటకు రక్షకసైన్యమైనను రాజునకాకాలములోలేదు. అందుచే 'ట్యూడరురాజు' లెంతకఠినములను, జట్టములకు వ్యతిరేకముగను బనిచేసినను బ్రజాద్వేషము కనఁబడినతో

డనే వెనుకకు మరలుచుఁ బ్రజాస్వాతంత్ర్యమును గాపాడుటకేర్పడిన నిబంధనములఁ నెన్నఁడు మీఱకుండ జాగరూకులై రాజ్యముచేసిరి. మఱియుఁ బార్లమెంటుయొక్క యధికారమును వీరు కాపాడుచుఁ బనిచేసిరి. గులాబి యుద్ధములో లార్డుశాఖవారు చాలవఱకు నష్టమయినందున, వాఱవ హెన్రీ కాలములోఁ బార్లమెంటునకు వచ్చిన లార్డులలో సగముమందియైన ఏడవ హెన్రీయొక్క మొదటి పార్లమెంటులో లేకపోయిరి. హెన్రీ VII హెన్రీ VIII ల కాలములో నురిశిక్షకుఁ బాత్రులై యాసగము మందిలోఁగూడ ననేకులు నశించిరి. మఠను లుద్వాసనముచేయఁబడుటచే, నెనిమిదవ హెన్రీ కాలమునఁ బార్లమెంటులోని మఠాధిపతు లంతరించిరి అందుచేఁ బార్లమెంటులో మతప్రవర్తకుల సంఖ్య సన్నమై లౌకికులగు లార్డులసంఖ్య యధికమైనది. ఈ లౌకికులగు లార్డులు చాలవఱకు నశింపఁజేయఁబడిన మఠముల భూములను మాన్యములుగా రాజువలనఁ బొందినవారేయగుటచే వీరు రాజునకు భృత్యులైయుండిరి. వర్తకము వివివియయినకొలఁది పల్లెలు పట్టణములయి ప్రాముఖ్యత వహించుచు వచ్చినవి. ఈ నూతన పట్టణముల వారికి పార్లమెంటునకు సభ్యులను నియమించుకొను నధికారము క్రొత్తగరాజే యియ్యవలసివచ్చెను. రాజానుమతమును జెల్లించు పట్టణములకే యిట్టినియమన స్వాతంత్ర్యమునిచ్చుచు 'ట్యూడరు'రాజు లాపట్టణములనుండివచ్చు 'కామనులను'గూడ వశమందుంచుకొనుచు వచ్చిరి. మఱియు వేల్సుమండలమును నెనిమిదవ హెన్రీ యాంగ్ల దేశమునకుఁగలిపి, దానిని జిల్లాలుగ విభజించి, ఆ జిల్లాలవారికి ప్రతినిధి నియమనస్వాతంత్ర్యమునిచ్చి, తన యిష్టమును నెఱవేర్చు కామనులను వృద్ధిచేసికొనెను. మాన్యములిచ్చి లార్డులను, నియమన స్వాతంత్ర్యములిచ్చి కామనులను లోఁబఱచుకొని పార్లమెంటు మూలముననే ట్యూడరులు స్వేష్టానుసారముగ రాజ్యము చేయఁగలిగిరి. క్రొత్తగఁ బన్ను కట్టుటకుఁ బార్లమెంటునకేకాని రాజునకు స్వాతంత్ర్యములేదని స్థిరపడియున్న చట్టమును మీఱకుండ, యుద్ధములను మానుకొనుటవలనను, మితముగ వ్యయముచేసి కొనుటవలనను, జట్టములు మీఱినవారికి గొప్పజుల్మానాలను

విధించుటవలనను, మఱియు నిట్టి చట్టమునకు విరుద్ధముగాని యితరసాధన
ములవలనను, రాజ్యము నడపుటయే కాక, సప్తమహెన్రి విశేష
ధనమును గూడఁ బెట్టఁగలిగెను. ఎనిమిదవ హెన్రీ దుబారియై తండ్రి
కూడఁబెట్టిన ధనమును వెచ్చించుటవలనఁ బార్లమెంటు వారిని ధనము
కోరి యంతో నిష్ఠురము మీఁదఁ బొందఁగలిగెను. మఱియొకతఱిఁ బ్రజలను
ష్యునకున్న స్వస్వ మింతయని నిర్ధారణము చేయించి, అందుఁగొంతపాలుతన
కిమ్మని కోరఁగాఁ బ్రజలు తిరుగఁబడిరి. అందుచే నతఁడు తన ప్రయత్నమును
మానుకోవలసివచ్చెను. భాగ్యవంతునివలనఁ గానుక గాఁ ధనము చేపట్టు నాచారము
నాలవ ఎడ్వర్డు నెలకొల్పఁగా, మూఁడవ రిచార్డు కాలములో నది చట్టమునకు విరుద్ధ
మని రద్దుపఱుపఁబడెను. మూఁడవ రిచార్డు వంశపరంపరాధికారముచే రాజ్యమునకు
వచ్చినవాఁడు కాఁడు గనుక నాలవ ఎడ్వర్డుయొక్క శాసనము నురద్దు చేయుట
కాతని కధికారము లేదని మిషపెట్టి సప్తమ హెన్రీయును, నాతని కుమా
రుఁడును ధనవంతులఁ బిలిపించి ధనమిమ్మని కోరి, యీయని వారిని గారాగృహము
నకుఁ బంపుచువచ్చిరి. ఇంతియె కాక యెనిమిదవ హెన్రి సంపన్నులవలన ఋణ
మని పేరుపెట్టి బలవంతముగ సొమ్ముపుచ్చుకొని రాజుగారికిచ్చిన ఋణములు మరలఁ
బుచ్చుకొనఁగూడదనియు, నట్లు పుచ్చుకొన్నవారు తిరుగ రాజుగారికిచ్చి
వేయవలెననియు, రెండుసారులు చట్టములనుగూడఁ జేయించెను. ఎలిజబెత్తు
కూడ నప్పుడప్పుడిట్టి ఋణములఁ బుచ్చుకొనుచువచ్చెను గాని, అసలుసొమ్ము
మాత్రము తిరుగ నిచ్చుచు వడ్డికి బదులు బిరుదుల నొసఁగుచు, సన్మానవచనము
లతో సంతోషపెట్టుచు ఋణదాతలఁ దృప్తి చేయుచువచ్చెను. ఇతరదేశముల
నుండి దిగుమతియగు వర్తకపుసామగ్రిమీఁదఁ బన్నుకట్టుటకుఁ బార్లమెంటువారి
యడ్డము లేకపోవుటచే, రాజువానిపైఁ బన్నుకట్టెను. ఇంతియకాక గులాబి
యుద్ధములు ముగిసినతోడనే ప్రతికక్షులోని బారనుల జమీ లేడవ హెన్రీకి నిమరము
లుద్వాసనము చేయఁబడుటచే మఠమాన్యము లెనిమిదవ హెన్రీకిని, జేరినందున
వాని విక్రయమువలన వీరికి ధనము సమకూరినది. అందుచేఁ జట్టములలో
విధింపని చొప్పున నియమితసమయములందుఁ బార్లమెంటుసభను సమకూర్చక యే

ట్యూడరు రాజులు పాలింపఁగలిగిరి. ఏడవ హెన్రీ యొక్క కడపటి యయిదు సంవత్సరముల రాజ్యములో నొకసారి యయిన పార్లమెంటును బిలువలేదు. 1523-1529 సం- వఱకుఁ బార్లమెంటులేకయే యెనిమిదవ హెన్రీ రాజ్యము చేసెను. ఎలిజబెత్తుకూడ నొకతడవ నయిదుసంవత్సరములు పార్లమెంటును గూర్చ నక్కఱలేకుండ గడపుకొనెను.

పార్లమెంటువారి యనుమతిలేకుండ రాజు క్రొత్త చట్టములను జేయఁ గూడదను పట్టును ట్యూడరులు విడువలేదు కాని, రాజాజ్ఞలను పేరుపెట్టి యిచ్చవచ్చినట్లు నిబంధనములను (ordinances) బ్రకటించుచు వచ్చిరి. ఈ యాజ్ఞలే చట్టములవలె నమలు జరుగవలెనని 1539 సం॥ లో నెనిమిదవ హెన్రీ యొక శాసనమును జేయించుకొనెను గాని, ఆఱవ ఎడ్వర్డు కాలములో నీ శాసనము రద్దుపఱుపఁబడెను. కాని ఆఱవ యెడ్వర్డు కాలములోఁ బనిచేసిన మంత్రులిట్టి నిబంధనములను బ్రకటనము చేయుట మానలేదు. ఇట్లే మేరీయును, ఎలిజబెత్తునుగూడ నిబంధనములను బ్రకటించిరి. ఇట్టి నిబంధనములలో నొక దాని నిచట వివరింప ముచ్చటయగుచున్నది. లండను పట్టణమునందు మాత్రము ముద్రాయంత్రముండవలెననియు నక్కడ దచ్చుపడు పుస్తకములు కాంటరిబరి ప్రధానాచార్యుడును, లండనుబిషపును, అంగీకరించినఁగాని ప్రకటింపఁబడఁ గూడదనియు నాఱునెలలోన నేర్పడిన ముద్రాయంత్రములు తీసివేయఁ బడవలెననియు వింతయగు నొక నిబంధనము యెలిజబెత్తుకాలములో వెలువడినది.

రాజమంత్రులు రాజువలననే నియమింపఁబడిన వారగుటను బట్టి యీ ట్యూడరుల కాలములో రాజువలననే శిక్షింపబడుచు వచ్చిరి కాని వారిపైఁ బార్లమెంటువారి కట్టి యధికారము లేకపోయెను. రాజాజ్ఞల నమలుజరుపుటకుఁ బ్రీవీకౌన్సిలు ముఖ్యసాధనము. నార్మనురాజుల కాలమునుండియు నొక మంత్రి మండలము వారి సహాయము చేతనే రాజ్యము నడచుచు వచ్చినది. రాజవంశము వారును, బంధువులును, విశేషోద్యోగస్థులును, రాజునకాంత

రంగిక మిత్రులును, యీప్రీవికౌన్సిలులోఁ గూడుచుండిరి. నార్మనుల ప్రభుత్వమునుగూర్చి వ్రాసినప్పుడు, ఈకౌన్సిలునే 'రాజుగారికోర్టు' (Curia Regis) అనివివరించియున్నాము. క్రొత్తచట్టములను జేయుటకును, పన్నులుకట్టుటకును, న్యాయవిచారణము చేయుటకును వీరే దక్షులై యుండిరి. పదమూఁడు పదునాలుగు శతాబ్దములందు న్యాయవిచారణనిమిత్తము క్రొత్తగఁ గోర్టులు స్థాపింపఁబడినవి. ఆకాలమునందే శాసననిర్మాణమునకును, పన్నులుకట్టుటకును సర్వాధికారమును వహించినపార్లమెంటుసభ యేర్పడినది. అందుచేఁబూర్వపు'రాజుగారికోర్టు' నశించినదని చెప్పవచ్చును గాని, చట్టముల నడపుటకు రాజే ప్రధానాధికారియై యుండుటచేత, నందునిమిత్తమాతని కాలోచనము చెప్పుచు నడపువారిసభయొకటి కావలసి వచ్చినది. అందుచేతనే 15 వ శతాబ్దమువఱకును విశేషరాజకీయోద్యోగులును గొందఱు బారనులును, మఠాధిపతులునుగూడి 'రాజుగారికోర్టు' అను పేరుతో మాంత్రిత్వము నడపుచుండిరి. ఈకోర్టునకే 15 వ శతాబ్దమందు ప్రీవికౌన్సిలను పేరువచ్చినది. ప్రాయికముగ రాజ్యతంత్రమును నడపుటయందు సర్వాధికారము వీరిచేతియందేయున్నది. ఈకౌన్సిలునకు సభ్యులనేర్పఱచియు న్యాయముగను, చట్టములమీఱకుండగను, ప్రవర్తింపఁ బ్రమాణములఁ జేయించియు వారికి జీతములనిచ్చియు, వారుచేయవలసిన పనికిఁ దగు కట్టుబాటుల నేర్పఱచియు వారిని తమవశమందుంచు కొనుట కనేక విధముల పార్లమెంటువారు ప్రయత్నములుచేసిరి. గులాబియుద్ధమునకుఁ బూర్వము బారనుల ప్రాభవము మిక్కుటమై యుండుటచే, ప్రీవికౌన్సిలువారు స్వతంత్రులై రాజులను లొంగక ప్రతిఘటించుచువచ్చిరి. ఆయుద్ధములో బారనులునశించుటచేతను మఠము లుద్వాసనము చేయఁబడినపిమ్మట మఠాధిపతు లంతరించుటచేతను, రాజానుగ్రహమును సంపాదించుకొని ముందుకు రావలెనని యత్నించు కామందులు ట్యూడరులకాలములో ప్రీవికౌన్సిలు సభ్యులుగ నుండుటచేతను, ఈకాలపు కౌన్సిలువారు రాజునకులోఁబడి నడచుకొనువారై యుండిరి. అందుచే రాజీసభవారిలో నిరంకుశుఁడై విశేషరాజకార్యములు వచ్చినప్పుడు

తనయిష్టమును సాగించుకొనుచుండెను. పార్లమెంటులో విచారింపఁబడుబిల్లులనుగూర్చియు దొరతనమువా రవలంబించవలసిన రాజ్యపద్ధతినిగూర్చియుఁ గ్రిందియుద్యోగస్థులఁ యుచితపరివర్తనముల గూర్చియు, నీకౌన్సిలువారే పని గలిగియుండిరి. న్యాయనిర్ణయము చేయుటకు రాజేముఖ్యాధికారియనియాంగ్ల రాజనీతిలోఁ జిరతరముగా స్థిరపడిన సిద్ధాంతాంశమైయుండెను. రాజ్యమందలి కోర్టులన్నిఁటికి నధికారమిచ్చినవాఁడు రాజే. చట్టములో నిర్ణయింపఁబడనికొ్రొత్త నేరము జరిగినప్పుడు రాజే నిర్ణయము చేయవలెను. బలాఢ్యులై సామాన్యపుకోర్టులకు లొంగని ముష్కరులగు జమీందారులను ప్రీవీకౌన్సిలులో విచారించి, ట్యూడరు రాజులు లోఁబఱచుకొనఁగలిగిరి. సామాన్యపుకోర్టులో జడ్జీలిష్టమువచ్చినట్లు తీర్పుచెప్పి ప్రజలను బాధించకుండఁ దగిననిబంధనము లేర్పఱచఁబడెను. ప్రీవీకౌన్సిలు వారినట్టినిబంధనము లడ్డుపెట్టవుగనుక సామాన్యపు కోర్టులలో దండితులుకారని తోఁచినవారిని ప్రీవీకౌన్సిలువారు విచారించి, రాజ్యమునందలి యల్లరుల నణఁచఁగలిగిరి. అందుచేతనే వీరికాలములోఁ బ్రబలిన మతవిషయికములగు పోరాటములలో రాజుపైఁ దిరుగఁ బాటు లేకుండఁ గాలముగడచినది.

గ్రామసభలును, శతకూటములను, ట్యూడరులకాలములలో నంతరించినవి. ట్యూడరులకుఁ బూర్వము మండలసభలో న్యాయవిచారణము చేయుచు వచ్చిన షరీఫుపేరికాలములో మండలసేనానాయకుఁడై యాతనికి "షరీఫు" అను పేరుపోయి, 'లార్డులూటినెంటు' అను పేరువచ్చినది. మండలసభవారి స్థానమున సంచారపుజడ్జీలు వెలసి పార్లమెంటునకు సభ్యులను నియమించుటకుఁ దగుప్రయత్నములజేయుచుఁ మండలవ్యవహారములను జక్కఁబెట్టుచువచ్చిరి. పార్లమెంటునకు సభ్యులనుగోరుకొను నధికారముపూర్వము పట్టణవాసులలో గొందఱికియ్యబడినది. నానాటికీ పట్టణములు విరివియైవృద్ధిపొందినను ప్రతినిధి నియమనస్వాతంత్ర్యము పూర్వ మట్టి యధికారము గలవారియందేనిలిచి యున్నది. అందుచే విశేష జనసంకులములైన పట్టణములయందుఁ గొద్ది మందికే. 1835 సంవత్సరమువఱకుఁ బార్లమెంటు తోడను మునిసిపలు వ్యవహారములతోడను సంబంధము కలిగియున్నది.

లౌకిక వ్యవహారములలో ట్యూడరురాజులు రాజకీయపూర్వాచారములను, బూర్వరాజులకాలములో స్థిరపడినచట్టములను గట్టుపడినడచుకొనిరి కాని, మతవిషయములందు పోపునకుండు సంబంధమును వీరుతొలగించుటవలన వానికి నిరంకుశాధికారమంతయు వీరిపరమయ్యెను. ఆంజవవంశరాజులకాలములో 'పోపు' యొక్క ప్రేమయును బలముగానుండుటచే మతాచార్యులను వశపఱచుకొనుటకు రాజులుపలుసారులు ప్రయత్నములుచేసి విఫలులైరి. ట్యూడరులకిమ్మట రాజ్యమునకువచ్చిన స్టూవర్టురాజులందఱు కాథొలిక్కు మతమందుఁ గొంతయభిమానముగలవారగుటచే మతాచార్యులను గౌరవించుచు వచ్చిరి. ఎనిమిదవహెన్రియును, ఎలిజబెత్తును, ఆంగ్లికాన ప్రధానాచార్యులను దామే నియమించినవారగుటచే వారిని లౌకికరాజకీయోద్యోగస్థుల వలెనే పరిగణించుచు, నుద్యోగమునుండి తొలగించుచువచ్చిరి. మతవిషయములైన కక్షలలో దేనియందును వారికి నుగ్రాభిమానము లేనందున కాథొలిక్కులనియు ప్రొటెస్టెంటులనియు వ్యత్యాసము చూడక రాజప్రతిష్ఠితమైన యారాధనపద్ధతికి వ్యతిరేకించిన వారిని రాజ్యాజ్ఞ నెఱవేరునట్లు కాపాడుటకై క్రూరదండనము పాలుచేయుచుండిరి. వీరికాలములోఁ బ్రజాబాహుళ్యమునకుఁ బ్రాచీనమతవిషయమునఁగాని నూతనమతవిషయమునఁగాని స్థిరవిశ్వాసములేదు- పోపుయొక్క విదేశాధికారమును తొలగించుకొనుటకే వారికిఁ బట్టుదలయుండెను. ప్రజలకేదో యొకమతమందు స్థిరబుద్ధియున్నయెడల, నీప్రభువులుకూడ నామతమునే కాపాడియుందురు. అందుచేఁ బ్రాచీన మతమును గాని నూతనమతమునుగాని పూర్ణముగఁ జేపట్టక మధ్యమార్గము నవలంబించి ప్రజానురాగమునుగూడఁ గట్టుకొని కేవలనూతనమార్గమునం దభిమానముగల ప్యూరిటనులను దండించుటకు వీరి కవకాశముగలిగినది. ఎలిజబెత్తుయొక్క మంత్రులుకొందఱు ప్యూరిటనుల మతమం దభిమానముగలవారగుటచేఁ గొంతకాలము వీరికి బాధకలుగలేదు కాని ప్యూరిటనులకుఁ బ్రతిపక్షమువాఁడొకఁడు 1583 సం॥లో 'కాంటరుబరి' ప్రధానాచార్యపదవికి వచ్చిననాటనుండియు రాజప్రతిష్ఠిత మతమునకు భిన్నాభిప్రాయులగువారిని దండించుటకేర్పడిన హైకమీషనుకోర్టుమూలమున 'ప్యూరిటనులు, చిరకాలము పడరాని బాధలపాలైరి.

ఎనిమిదవ హెన్రీ కాలములో మఠమాన్యములను విక్రయముఁ బొంది లార్డులైనవారు ట్యూడరు రాజుల యంతిమదినములనాటి కైశ్వర్యమునందును, ఘనతయందును, వ్యవహారనిర్వాహక పాటవమునందును వృద్ధినొందిరి. గులాబి యుద్ధమునకుఁ బూర్వముండిన బారనుకుటుంబములతో నీనూతనలార్డుల వివాహ సంబంధములఁ జేసికొని యౌన్నత్యమును, ధనికులగు వర్తకులతో వియ్యమంది సంపదనుఁ బొందిరి. గులాబియుద్ధములో నంతరించిన బారనులవలె వీరు మొఱటు బంటులుకాక రాజభక్తిగల నాగరికులు. మఱియుఁ బ్రజాస్వాతంత్ర్యమును బార్లమెంటు మూలమునఁ గాపాడుకొనుటకు సమర్థతలేక రాజునకు లొంగియుండిన కామనులవలెఁ గాక, ఈనూతన ప్రభువులు పార్లమెంటును బలపఱచి రాజుయొక్క నిరంకుశాధికారమును సాగనీయక ప్రజల స్వాతంత్ర్యమును బలపఱుప సమర్థులు. ముద్రాయంత్రములు వెడలి గ్రంథరాజములలో గప్పబడియున్న జ్ఞానధనము దేశమున నాబాలగోపాలము నావరించుటచేతను, రాజునబలని యదటును బాప రక్షింపఁగలపోపునకు దేశమునం దధికారము తొలగుటచేతను, జీవనాధారమగు మడిమాన్యములు దివాణము పాలగుటచేతను, మోక్షసామ్రాజ్యమునకుఁ బురోహితులే ప్రధానసోపానములనియెంచెడు మూఢసిద్ధాంతములు కల్లలని జనసామాన్యమునకు బోధపడుటచేతను, పూర్వము లార్డులవలె రాజునకులొంగక వేఱుతెగవారైయున్న మఠాచార్యులు ట్యూడరులకాలములో 'దాసోహ' మనవలసినవారై పార్లమెంటులోని పూర్వపు ప్రాముఖ్యతను గోలుపోయిరి. ఏడవహెన్రీ రాజ్యమునకు వచ్చిననాటికంటె కామనులు సంపన్నులును బలాఢ్యులునైరి. వర్తకము, (ఇండస్ట్రి) మొదలగుధనాకర్షణ వృత్తులు పెంపొందినవి. ఎలిజబెత్తు కాలములోఁ బ్రజలకైశ్వర్యము మిన్నుముట్టినది. ముద్రాయంత్రములవలనను, విరివిగా వెలసిన పాఠశాలలవలనను, సాహిత్యగ్రంథ విజృంభణముచేతను బ్రజలయందు జ్ఞానాభివృద్ధియైనది. నావికయాత్రలకు జను లలవాటుపడి విదేశవర్తకము వృద్ధిచేయుటవలనను స్వదేశ స్వజాత్యభిమానములు జనులయందుఁ బాదుకొని విదేశ సంసర్గమును దొలగించుకొను సంకల్పము వృద్ధియై తమప్రయత్నములు

కొనసాగుటవలనను, ప్రజలకు ధైర్యస్థైర్యములు పెరిగి స్వశక్తి గౌరవము హెచ్చెను. ప్రాచీనమతము మూఢసిద్ధాంత దూషితమనియు, బైబిలులోని సత్య సిద్ధాంతములే యాచరణీయములనియు నొకదృఢ విశ్వాసము ప్రజాబాహుళ్యమునందు వేళ్లుపారి యుండుటచే, కామనులు పూర్వమువలె లార్డులకును, మతాచార్యులకును భృత్యులై యుండక స్వతంత్రముగ వ్యవహరించుకొను సామర్థ్యము గలవారై పార్లమెంటులో బలవంతులైరి.

అధ్యాయము 11

—:O:—

నిరంకుశప్రభుత్వమునకును పార్లమెంటునకును బోరాటము.

1603-1630.

—:O:—

ట్యూడరు రాజుల యనంతరము రాజ్యము చేసిన నాలుగురు రాజులును స్టూవర్టు వంశమువారు. [illegible] యుద్ధముల కాలమున [illegible] లను వలన నిం[illegible] వంకను [illegible] రాజుల [illegible] వంకను [illegible] యున్నందున నప్పుడు రాజ్యము చేసిన ట్యూడరు రాజుల కాలమున పార్లమెంటుయొక్క యధికారము కొంతవరకు [illegible] నిరంకుశాధికారమును నెరపిరి. [illegible] కాలము స్టూవర్టు ప్రభువులు ట్యూడరులవలె నిరంకుశముగ రాజ్యము చేయ నిశ్చయించిన వారయినందున [illegible] ప్రజలతోడి పోరాటములతోఁ గడచి, తుదకుఁ బ్రజాప్రభుత్వము [illegible] కారణమయ్యెను.

మొదటి జేమ్సు స్టూవర్టు రాజులలోఁ బ్రథముఁడు. క్రీస్తుశకము 1603 సం|| లో రాజ్యభారము వహించినప్పుడు [illegible] లేక రాజు పట్టిన పట్టు [illegible] వాఁడయి యుండెను. ఒక్క రాజు సింహాసనములో నున్న ప్రజలందరి [illegible] స్వాతంత్ర్యము [illegible] యుండెను. 1559 సం||లో [illegible] యుండెను [illegible] తలుపులు [illegible] ప్రొటెస్టంటు మతస్థులు [illegible] పరాదు.

రాజదండన మిట్లిచ్ఛాప్రవృత్తికిఁ బ్రతిఘటించుటవలన పార్లిమెంటు మతాభిమానియగు ఎలిజబెత్తు నెలకొల్పిన నూతన మతము కూడ బైబిలులో నిర్ణీతమైన సిద్ధాంతములకు వ్యతిరేకముగఁ గొంతకర్మ కాండ కవకాశమిచ్చుచున్నదని యెంచి యందునకు సమ్మతింపక విమతులగు ప్యూరిటను తెగవారొకరు వెలసిరని చదివియున్నాము. ఈప్యూరిటనులు సత్ప్రవర్తకులును, అగాధభక్తి మహితులును, ఈశ్వరసేవకొఱకు జీవితమును ధారవోయువారు నగుటచే ఎలిజబెత్తు మతమునందుఁ బ్రజలకు వీడని నమ్మకమున్నను, ఏదోయొకవిధమున ప్యూరిటనులను రాజు కూడఁ గట్టవలెనని జనులుకోరియుండిరి. తానేర్పఱచిన కర్మకాండనొల్లని ప్యూరిటనులు తనచేఁ బాలింపఁబడుచున్న దేవాలయములలో నాచార్యపదవియందుండఁగూడదని శాసించి, ఎలిజబెత్తుప్యూరిటనులను వెలివెట్టెను. కాఁబట్టి మొదటిజేమ్సు రాజ్యమునకు వచ్చి, ప్యూరిటనులను యథాస్థానములకుఁ బిలిపించునని ప్రజలు కొండంత యాశఁ బెట్టుకొనియుండిరి. ఆంగ్లరాజ్య పదవికి వచ్చునప్పటికే జేమ్సు స్కాట్లండున రాజ్యము చేయుచుండెను. ఎలిజబెత్తువలన నురిశిక్షకుఁ బాలైన మేరీకి నీతడు కొమారుఁడును, ఎనిమిదవ హెన్రీకి దోబుట్టువగు మార్గరెట్టునకుఁ బ్రపౌత్రుడునై యుండుటచే, ఆంగ్లస్కాట్లండు దేశములీతని మూలమున నేకఛత్రాధిపత్యమునకు వచ్చినవయ్యెను. కాని చట్టములును, మతప్రచారమును, పార్లమెంటును, వేర్వేఱుగనే యుండుచు వచ్చినవి.

ఈతఁడువిద్యాధికుఁడును సువక్తయునగును గాని, స్వలాభాసక్తుఁడును పిఱికిపందయుఁగావునసీత డపనిచేసినను దేశముయొక్క క్షేమము నాలోచించక స్వప్రయోజనమునే పాటిగాఁబట్టి వ్యవహరించెను. స్కాట్లండులోని దేవస్థానములయం దెదివఱకే ప్యూరిటనుల యభిమతానుసారముగ నారాధనపద్ధతి స్థిరపడి ధర్మకర్తృత్వమొక్క ప్రధానాచార్యుని చేతిలో నుండక కొందఱు మతాచార్యులు కూడియున్న పరిషదుల యాజమాన్యముక్రింద నడచుచుండెను. ఆంగ్ల దేవళములం దట్లుకాక రాజనియతులయిన ప్రధానాచార్యులే

ధర్మకర్తలైయుండుటచే, ప్యూరిటనుల యిష్టముసాగనిచ్చినయెడల స్కాట్లం
డునందు వలెనే యింగ్లాండునఁగూడ పరిషదుతేర్పడి రాజానుమతమును
లక్ష్యపెట్టక స్వేష్టాను వర్తనములకు దిగుదురని రాజునకు భయము కలిగెను.
అందుచే ప్యూరిటనుల మొఱాలించుట కవకాశమిచ్చి రాజు సభజేసినను,
1604 సం॥లో పార్లమెంటువారిని మతవ్యవహారములందు జోక్యముపుచ్చుకో
నియ్యక ప్యూరిటనులను మఱింత బహిష్కారము చేయుటకు మతాచార్యుల
కుత్తరువు చేసెను. పార్లమెంటునకును రాజునకును బ్రబలిన వైరమునకు
నీ ప్యూరిటను ప్రమేయము ప్రథమమున నంకురార్పణము చేసెను.

ఇఁక 'కాథొలిక్కులను' గూర్చి కొంత ముచ్చటింపవలసి యున్నది.
ఎలిజబెత్తు ప్రాణములఁదీయుటకు వీరు యత్నించి, యుండుటచేతను దేశ
మందలి మతవ్యవహారముల విషయమున పోపే సర్వాధికారియను పట్టుదల
వీరికి స్థిరపడి యుండుటచేతను, ప్రజాబాహుళ్యమునకును పార్లమెంటు
వారికిని వీరిపైననురాగము సడలియుండెను. అందుచే ఎలిజబెత్తు కాలమున
నొకటి వెనుకనొకటి కాథొలిక్కులకు బాధకముగ శాసనములుచేయఁబడెను.
కొందఱు రాణికిఁబ్రతిఘటించియుండినను కాథొలిక్కులెక్కువమందియామె
యెడలఁబ్రభుభక్తితో నుండుటఁ దలపోసి జేమ్సువారియెడఁ గృపఁజూపిన
యెడ రాజభక్తి వీడరనినమ్మి చట్టముల నమలు జరుపక దినములు గడుపవలెనని
తలపెట్టి యుండెనుగాని పార్లమెంటు భవనము క్రిందిగదులలోఁ దుపాకి
మందుజేర్చి, రాజుతోఁగూడ పార్లమెంటు సభవారందఱు పరశురామప్రీతి
యగునట్లు చిచ్చుముట్టింపఁ దలపెట్టి పాటుపడుచున్న కాథొలిక్కుల
కుతంత్రమొకటి 1605సం॥లో బయలుపడెను. దుస్సంకల్పులగు నీ యాతతా
యినుల సంఖ్య పదునేనుగురికంటె నధికముగ లేకున్నను, వీరి టకటొంకు
తనమువలన, కాథొలిక్కులు మఱింత క్రూరశాసనముల పాలైదుర్గతినొందిరి.

జేమ్సు రాజ్యతంత్రమును బూనునప్పటికి స్పానియారాజుతో వైరము
ప్రబలియుండెను. ప్రాటెస్టంటులు కాథొలిక్కులను విపక్షతలేకుండ నందఱు

రాజులును బరస్పర వైరములు వీడి స్నేహమున నుండవలెనని కోరినవాఁడగుటచే జేమ్సు రాజ్యమునకు వచ్చినతోడనే స్పానియా ప్రభువుతో సంధిఁగూర్చుకొని తన కొమారుని నా రాజపుత్రికతో వివాహము చేయుటకు మంతనముల నడపెను. ఇట్టి వియ్యమొడఁగూడిన యెడల నైరోపా ఖండమందలి మతవైరములను మాటు పఱుపవచ్చునని జేమ్సు తలచియుండెను. కాథోలిక్కు ప్రభువులకెల్ల స్పానియారాజశిరోరాజయి యుండుటచే నీపరిణయాపేక్షచేనైన నాంగ్లకాథోలిక్కులను జేమ్సు కొంతయూపరింపవచ్చునని తలంచి స్పానియాప్రభువు వివాహప్రాయబారములను నడుపనిచ్చెనుగాని, [illegible] దాంపత్యమునకు మాత్ర మాతఁడంతరంగమున నొడఁబడిన వాఁడు కాఁడు. అతని యింగితము నెఱుగక జేమ్సు పెడత్రోవనుండి జనకంటకముగ వ్యవహరించుచుఁ బ్రజలలో వైరము పెంచుకొనెను. ఇంతియకాక మొదటనుండియు స్పానియాతోడి సఖ్యముగాని, ఆరాజతోడి వియ్యముఁగాని ప్రజలకిష్టములేకుండెను.

ఈ తరుణమున దక్షిణ అమెరికాలోని ప్రాగ్భాగములయందు బంగారు గనులున్నవని రాజునకుఁ దెలిసి, అదిస్పానియా రాజునకు సామంతదేశమగుటచే స్పానియులతోఁ బోరాటములేకుండ బంగారము తెండని నియమించి రాజు కొందఱు నావికుల నచటికిఁ బంపెను. స్పానియులతోఁ బోరాటములేకుండ నీయుద్యమము కొనసాగదని యెఱిఁగినవారయ్యును, రాజు ఋణగ్రస్తుఁడై యున్నందున బంగారమును జూచినతోడనే క్షమింపకపోఁడను నమ్మకముతో నీనావికు లచటికిఁబోయి స్పానియులతో మిక్కుటముగఁ బోరి తుదకు విఫలమనోరథులై స్వదేశమునకుఁ జేరుకొనిరి. ఈ నావికుల చేష్టలవలన స్పానియా రాజునకు నింగ్లాండుపై ద్వేషము పట్టకుండఁ జేయుటకై వీరి నాయకుఁడైన ప్రఖ్యాత వీరాగ్రేసరుని జేమ్సు రిదీయించి జనవిద్వేషమునకుఁ బాత్రుఁడయ్యెను.

జేమ్సుకూతురొక జర్మను మండలాధిపతిని వివాహమాడెను. ఈతఁడు నూతన మతాభిమాని. ఈమండలమునకు సమీపముననున్న ప జీయొక మండలమువారు ప్రొటెస్టెంటు మతాభిమానులగుటవలన, తమకిప్పుడధిపతిగనున్న కాథోలిక్కు ప్రభువును వెడలనడచి జేమ్సుయొక్క జామాతనధిపతిగా నేర్పఱచుకొనిరి. ఇట్లు బహిష్కరింపఁబడిన ప్రభువు జర్మనుదేశమునకుఁ జక్రవర్తియు, స్పానియారాజునకు బంధువును నగుటచే సామంతుఁడై జేమ్సునల్లుని బదభ్రష్టుఁజేసెను. మనరాజు స్పానియారాజు సహాయమునఁ గోరి యల్లుని యాపదను దొలగింపఁ బాటుపడెనుగాని యూతఁడు శుష్కప్రియవచనములతో సరిపెట్టెను. ఆంగ్లప్రజలు మఱింత రాజవిద్వేషులై స్పానియా రాజుతో వియ్యమునకు నీవువదలి, స్వదేశగౌరమును గాపాడి, జనకంటకులగు కాథోలిక్కుల పైచట్టముల నములుజరుపుమని పట్టుపట్టి రాజును నిర్బంధించిరి.

ఇట్లు పార్లమెంటువారును రాజును, ప్యూరిటనులను గుఱించియు కాథోలిక్కులను గురించియు, స్పానియారాజుతోడి వియ్యమును గుఱించియు భిన్నాభిప్రాయులై ప్రతికక్షులఁ దగిలి యుండిరి. వీరి బలాబలములను బట్టి పంతము నెరవేరవలసియున్నది. అందుచే నుభయుల సామంతమును గూర్చి యిచట విచారించవలసి యున్నది.

వర్తమాన రాజ్యపద్ధతి చొప్పున పార్లమెంటువారి మనసునకు వచ్చినవానినే రాజు మంత్రిపదమునకు నియమించుకొనవలసి యున్నది. కామనుల యభిమతము ననుసరించియే యామంత్రిరాజ్యతంత్రమును నడపవలసియున్నది. జేమ్సుకాలమున నట్లుకాక రాజున కిష్టమైనవాఁడే మంత్రిత్వమునకు వచ్చుచుండెను. అతఁడుపార్లమెంటువారియిష్టానిష్టములను లక్ష్యపెట్టక రాజాను మతమును జెల్లింపవలెను. తానుతలపెట్టినపనిని పార్లమెంటువారికిబోధపఱచుటకాని, వత్సరమున కొకసారి పార్లమెంటు సభ చేయుటకాని, ఇప్పటివలె నాతనికివిధిలేదు. అందుచే రాజునకు కామనులు ప్రతిబంధకముగ నడవలేరు. ఐనను, పార్లమెంటు సమ్మతినొందకుండఁ గ్రొత్తచట్టములు చేయుటకుఁగాని

క్రొత్తపన్నులఁ గట్టుటకుఁ గాని, స్థిరపడిన చట్టములకు వ్యతిరేకముగ వ్యవహరించుటకుఁగాని రాజునకు స్వతంత్రము లేకుండుటవలన, రాజు చేష్టలను బ్రతిఘటించుటకు కామనులకుఁగూడ కొంత యవకాశము లేకపోవుటలేదు. రాజునకు ధనము పార్లమెంటువారే యియ్యవలసి యుండుటచే, ఇష్టమున్నను, లేకున్నను పార్లమెంటు సభ చేయక తప్పదు. ఈకాలమున పార్లమెంటులో కామనుశాఖవారి ప్రాభవమే హెచ్చుగానున్నదని యిదివఱకే చెప్పఁబడినది. కాఁబట్టి కామనుల మతానుసారముగ రాజును, రాజు మతానుసారముగ కామనులును నడచుకొనవలసిన కాలము వచ్చినది. కాని, స్టూవర్టురాజులార్యులును పార్లమెంటువారి ప్రమేయము నొల్లనివారగుటచే నెనుబదివత్సరములవఱకు జిగీషతో నిరువురును బోరాటము జరుపుకొనిరి.

రాజ్యపద్ధతిలోఁ గనఁబడిన లోపములన్నిఁటిని సవరింపుమని కామనులు రాజును గోరుచువచ్చిరి. ఆతఁడందున'కొడఁబడనినాఁ డాతనికి ధనమియ్యక నిరాకరించుచు వచ్చిరి. అందుచే పార్లమెంటు సభ తఱచుగఁ జేయుట కాతఁడిష్టపడక, వారితో నిమిత్తము లేకుండగనే ధనాకర్షణము చేయుటకు మార్గములను వెదకుచువచ్చెను. ఎలిజబెత్తు కూడ నిట్లు ధనస్వీకారము చేసియున్నదిగాని, ఆమె దుర్వ్యయము చేయదను దృఢవిశ్వాస మామెయెడఁ బ్రజలకు నిలచియుండుటచే నామెపయి ద్వేషము కలుగలేదు. జేమ్సుయెడనట్టి నమ్మకము ప్రజలకు లేనందున పార్లమెంటుసభ కూడినప్పుడెల్ల రాజుతో నసహనము బలమగుచు వచ్చెను. లంచము, సురాపానము మొదలగు చెడు నడతలు బహిరంగముగా రాజసభలో జరుగుచున్నప్పుడు రాజుపైఁ బ్రజానురాగ మెట్లుండును? రాజమంత్రియొకఁడు రాజుగారి హైకోర్టులో చాన్సెలరు జడ్జిగానుండి కక్షదారులయొద్ద ధనరూపముఁ గానుకలను స్వీకరించుచు రాఁగా, కామనుశాఖవారభియోగకులుగానుండి లార్డ్సశాఖవారియెదుట నామంత్రిపై లంచపు నేరము మోపి విచారణము చేయించి దండనపాత్రుని జేసిరి. దోషస్థులగు రాజమంత్రులు విశృంఖలముగఁ బోకుండ వారిని పార్లమెంటు

వారు వండించు సదాచారము స్థిరపడుటకు దారిదీసిన ప్రయత్నములలో నిదియే మొదటిది.

స్పానియతోడి వియ్య పడియాన యింకను దృఢముగ నుండుటచే యువరాజగు చార్లసునకు మంత్రిని సాయమిచ్చి యాతనిని స్పానియాదేశమునకు రాజు పంపెను. ఆంగ్ల కాథొలిక్కులపైని జట్టములను రద్దుచేయవలెననియు నందునకు బంధకముగా వివాహానంతరము వధు వొకసంవత్సర కాలము స్పానియాలో వాసముచేయవలెననియు నిందున కొడంబడనిపక్షమున వివాహము జరుగఁగూడదనియు స్పానియులు నిబంధన లేర్పఱచినందున విఫల మనోరథుఁడై యువరాజు తిరిగివచ్చెను. ప్రిన్సు, డెన్మార్కు ఒలందు దేశాధీశులతో సఖ్యము గూర్చుకొని స్పానియాకు బుద్ధిచెప్పి జర్మను రాష్ట్రముపై దండెత్తి పద భ్రష్టుఁడైన బావమఱది కాతని స్వమండలాధిపత్యమిప్పింపవలెనని యువరాజు సంకల్పించి వలదన్న తండ్రిని జీవాట్లుపెట్టి స్పానియాతోడ నావిక యుద్ధము చేసెదనని పార్లమెంటు వారికి వాగ్దానముచేసి వారివలన సొమ్ము పుచ్చుకొని యెంతో రభసముతో దాడివెడలెను. ఈసేన సంకల్ప సిద్ధి పొందకయే భోజనసదుపాయము లేక వందలకొలది మృత్యువువాతఁబడి హతశేషులతో నిల్లుచేరికొనిరి. పార్లమెంటువారు సొమ్మిచ్చుటలో యువరాజు కాథొలిక్కు యువతిని బరిణయమైనయెడల వైవాహిక నియమములలో నాంగ్ల కాథొలిక్కుల ప్రమేయ ముండఁగూడదనియు జర్మనురాష్ట్రము మీఁదికి యుద్ధమునకుఁ బోఁగూడదనియుఁ గూడ నాతనివలన వాగ్దానములనుజేయించికొనిరి. ఈనియమములను మీఱి, కాథొలిక్కు మతాభిమానియైన ఫ్రాన్సు రాజపుత్రిని యువరాజు పాణిగ్రహణము చేసికొని యాంగ్లకాథొలిక్కులపయి ప్రతిబంధక శాసనముల నమలు జరుపనని ప్రతిజ్ఞచేసెను. అందుచే పార్లమెంటువా రతని నమ్మజాలకపోయిరి. పైనిజెప్పిన ప్రతిజ్ఞ చేసినప్పుడు బావమఱదికి నష్టమండలాధిపత్యము నిప్పించుటలో జర్మనీరాజుతోఁ బోయందు ఫ్రాన్సురాజు తనకుఁ దోడుపడునని యువరాజు తలఁచి

యుండెను. వివాహానంతరమా ప్రభువు తనకు బ్రితిపక్షుఁడగుట చూచి, ఫ్రాన్సు తో నాతఁడు యుద్ధముతలపెట్టెను. అంతట మొదటి జేమ్సు కాలధర్మము నొందినందున మొదటి ఛార్లెసు 1625 సం॥లో రాజ్యభారమువహించి, తన మాటయందు నమ్మకముతప్పి యుద్ధమునకు ధనమియ్యనొల్లని పార్లమెంటు సభపయిఁగోపించి దానిని రెండుసారులు ముగించి, పార్లమెంటుయొక్క అంగీకారములేకయే ధనమార్జించుటకుఁ బలుత్రోవలఁ ద్రొక్కెను. సంపన్నులఁబిలిపించి బలాత్కారముగా ఋణమిమ్మని కోరుటయు, నందున కొల్లని వారిని గారాగృహమున కంపుటయు నొక ధనాకర్షణ సాధనముగాఁజేపట్టి రాజుకొందఱను వరకమున కంపెను. చట్టములకు వ్యతిరేకముగఁ బ్రజలను జయిలునకుఁ బంపఁగూడదనియు, జయిలునందలి యధికారులకు ఖయిదీ యొక్క నేరమును వివరించియుండు వారంటు యొకటిఁ బంపవలెననియు, ఖయిదీయొక్క బంధుమిత్రులు రాజుగారికోర్టు (The Court of Kings Bench) లో పిటీషను దాఖలు చేసిన మీదఁట వారు జయి లధికారులను బిలిపించి పైవారంటులో నుదాహరింపఁబడిన నేరమును జూచి విచారణముపఱకు రిమాండులో నుండునట్లుగాని, జామీనుయిచ్చి విచారణదినమున కోర్టుయెదుర హాజరగునట్లుకాని, ఉత్తరువు చేయవలెననియుఁజట్ట మొకటి స్థిరపడి యుండెను. రిమాండులోనుండున ట్లుత్తరువయినయెడల, విచారణదినము నిర్ణయించవలెనని కోరుటకు ఖయిదీకి స్వతంత్రముండెను. ఋణమియ్యనందులకు రాజుగారిచే ఖయిదులోనుంచఁబడినవారు కోర్టువారికిఁ బిటీషను యిచ్చినొనఁగా వారంటులో నేర ముదాహరింపఁబడనందున ఖయిదీలను రిమాండున నుంచుటకుఁగాని, విచారణదినము నిర్ణయము చేయుటకుఁగాని తెన్నుకానక, తమయుద్యోగములు రాజానుగ్రహము నపేక్షించి యున్న వగుటచే జడ్జీలు రాజప్రీతినిఁగోరి, ఖయిదీలను రిమాండులోనుంచిరి.

అంతట రాజు ఫ్రాన్సుమీఁదికి దండెత్తి వెళ్లిభూతాదులకు వలెఁ సామగ్రిచాలినంత సిద్ధముచేసికొనక పోవుటచే మఱలివచ్చి ఖయి

విడుదల చేసిన యెడలఁ బ్రజలకు రాజభక్తి కుదిరి మఱియొకసారి యుద్ధమునకుఁ బోవుటకుఁదగు ధనమునిచ్చెదరని యూహించి, మూడవసారి పార్లమెంటుసభఁగూర్చెను. రాజుకోరిన బలత్కారఋణములఁ గూర్చియు, స్వతంత్రవర్తకులైన ప్రజలను గారణము చెప్పకుండ ఖయిదు చేయుటను గూర్చియు దోషస్థాపనము లేనప్పుడు జడ్జీలు ఖయిదు విడుదల చేయకుండుటను గూర్చియు, ప్రజలయావేదనముఁ బార్లమెంటులోఁ జర్చింపఁబడి (1) పార్లమెంటు చట్టమువలననియ్యఁబడకుండ స్వతంత్రముగ రాజు ఋణముగాని, పన్ను గాని మఱియేయితర కానుకగాని ప్రజలవలనఁ బుచ్చుకొనఁగూడదనియు, (2) కారణము చెప్పకుండ నెవ్వనిని ఖయిదు చేయఁగూడదనియు, పార్లమెంటువారొక చట్టము చేసి రాజునకుఁ గొంత ద్రవ్యమిచ్చిరి. ఈద్రవ్యముతోఁ బంపఁబడిన యుద్ధవీరులు కొందఱు భూతాదికి లేక హతులైరి. మొదటి ఛార్లెసు విసికి 1629సం॥ లో ఫ్రాన్సుతోడను 1630సం॥ లో స్పెయినుతోడను సఖ్యము చేసికొనెను.

అధ్యాయము. 12.

———:o:———

నిరంకుశ ప్రభుత్వమునకును పార్లమెంటునకును బోరాటము.

1609– 1688.

———:o:———

ఇట్లు కామనులును రాజులును సఖ్యపడి చట్టము చేసికొన్నను రిపీ వైరము లింతటితో ముగియలేదు. కర్మకాండ బైబిలులోని సిద్ధాంతములకు విరుద్ధమని క్రొత్త బోధకులు బోధించినతోడనే, ప్రజాబాహుళ్యము నూతన మతము నవలంబించిరి. ఈ క్రొత్త మతమునకుఁ గొంతకాల మలవాటుపడిన మీఁదట దానివలన నారాధనకాండలోఁ దెచ్చిపెట్టఁబడిన మార్పులు సిద్ధాంతములకు సంబంధించని స్వల్పవిషయములనియు, ప్రాచీనారాధన పద్ధతియే శ్రేష్ఠమనియు బోధించువారు బయలుదేరిరి. రాజు వీరిపక్ష మవలంబించి దేవాలయములం దాచార్యపదవియందు వీరిని నియమించి గౌరవించెను. ఈమతము ప్రజాబాహుళ్యమునకిష్టములేనందున, కామనులకును, రాజునకును మతవిషయమున భిన్నాభిప్రాయములు ప్రబలియుండెను. రాజేశ్వరాంశసంభూతుఁడుగనుక పార్లమెంటువారి చట్టములకువ్యతిరేకముగ రాజ్యము చేసినను, ప్రజలు రాజునకు విధేయులైయుండవలెనని రాజుపక్షము వారును, పార్లమెంటువారి చట్టములను మీఱి రాజువ్యవహరింపఁ గూడదని ప్రొటెస్టంటులును బ్రతికక్షులఁ దగిలియుండిరి. జను లవలబించియున్న ప్రొటెస్టంటు మతమునుగుఱించి బోధించుటగాని గ్రంథములఁ బ్రకటించుటగాని కూడదని శాసించుచు రాజొక ప్రకటనము చేసెను. ఏసిద్ధాంతము బోధింపఁబడుటకుఁ దగినదో యేది తగినదికాదో నిర్ణయించు నధికారము కామనులగు విమత మతాచార్యులయందే యుండుటచే, ఈ ప్రతిక

కక్షలు ప్రజ్వరిల్లెను. అందుచే పార్లమెంటువారు సభ చేసినప్పు డుభయ పక్షముల వారికిని కలహము పెరిగి సభలో కలవరముప్పుట్టెను. రాజుసభ జరుపలేక ముగింపవలసివచ్చెను.

మొదటిఛార్లెసు స్వాభిప్రాయదురభిమానము కలవాఁడగుటచే జనానురాగమునకై లక్ష్యపెట్టక, తనయాజ్ఞలను నిరంకుశముగఁ జెల్లించుకొనుట యందే పట్టుదలఁ గలిగియుండెను. మతవిషయమునఁ దనయిష్టానుసారము ప్రజలనడపుటకుఁ గామనుల ప్రతికక్షవారిలోఁ బ్రముఖుఁడగు వానినొకనిని మంత్రిపదమునకు నియమించెను. తనమతమునకు విముఖులగు వారియెడ సీతనికి సహనము లేశమును లేనివాఁడగుటచేతను, ఉపాసనకుఁ గర్మకాండ యావశ్యకమని యాతనియభిమత మగుటచేతను, కామనుల కీతని మతాచారములును సిద్ధాంతములును సరిపడవు. ఈశ్వరుఁడు దేశకాల పరిచ్ఛేదము లేనివాఁడగుటచే వానిని నారాధించుట కొక్క దేవాలయమే పవిత్రస్థానము కాదనియు విశ్వమంతయు బ్రహ్మమందిరమే యనియు, నిష్కలంకమైన మానవహృదయమే యీశ్వరుని దివ్యతీర్థమనియు కామనుల యభిమతము. సుసచ్చారిత్రులును, సురాపానాదివ్యసనములు లేనివారును, వెలపొడుగునస్త్రము లాదిగాఁగల వేషముల నొల్లనివారును, సత్యమని నమ్మిన దానికొఱకుఁ బ్రాణములనైన లక్ష్యము చేయక పాటుపడువారును నగుటచే, దాంభికులును వంచకులును, వ్యసనమగ్నులును, అవినీతులును నగు నితరమతమువారితో వారికిఁ బొత్తుకూడదు.

పైనిఁజెప్పిన రాజమంత్రి కాంటరుబరి యాలయ ప్రధానాచార్య పదవి యందుండుటచే, తనమతమునకు విపక్షులగు కామనులదండింప నుపాయము [illegible]ంచెను. ఎలిజబెత్తు రాణి కాలములో 1558 సం॥నఁ బుట్టిన రాజే పోపుస్థానమున మతవిషయములందు సర్వాధికారము రాజు సమ్మతించిన మతమునుండి విడిపోయిన వారిని విచారణ కోర్టుల నేర్పఱచుటకీ చట్టమే రాజునకధికార

మిచ్చి యున్నది. ఇప్పుడీచట్టము ననుసరించి హైకమీషను కోర్టొకటి స్థాపింపఁబడెను. కాల్వినుల మతానుసారము బోధించు మతాచార్యుల నీకోర్టువారుపదభ్రష్టులఁ జేయుచుండిరి. దేవాలయములో శిరోవేష్టనము ధరించినవారును మోకాళ్ళనొత్తుటయొక్క యీశ్వరప్రసాదమును స్వీకరింపనొల్లనివారును, ఈకోర్టువారు విధించు జుల్మానాలకుఁ గాని ఖయిదునకుఁ గాని పాలగుచువచ్చిరి. మాటలవలనఁ గాని, పనులవలనఁ గాని, వ్రాతలవలనఁ గాని, రాజుయొక్కయు మంత్రులయొక్కయు నాగ్రహమునకుఁ బాత్రులగు వారికెంతకెంతటి కఠిన దండనము విధించుటకు మరియొక కోర్టుకూడ స్థాపింపఁబడెను. కఠినములై, దుర్గములై, విక్రమించిన దండనములను దండించుట కీకోర్టుపేరు చరిత్రాంశములలో నుండియున్నది. ఇప్పుడీకోర్టును విచారణసందర్భము ప్రకారముచేసి రాజు తనమంత్రులనే యంజీలనుగా నియమించెను. పెద్దజుల్మానాలు వేయుటయు, చెవులవెంట్రుకలు కోసి కొరడా దెబ్బలు కొట్టుటయు, కొంపలకుఁ బ్రాగిరాయినులతో వెంబడించుటయు చెవులుకోయుటయు మొదలగునవి యీకోర్టు విధించిన దండనవిధానములు. సత్యమని నమ్మిన సిద్ధాంతములను నిరాకరింపక, సత్యవంతులై యూరంటికీనములకుఁ బాత్రులైన వారందరును సనాధిపాత్రులయి పాడుకొనియున్నందున నిట్టియాశ్వరభక్తుల పాపనాశనములంటే కాపాడుచు దండించుచు చేయుమార్గము వదలక స్వప్రకారముగఁ బ్రజలఁ బాడుచుకొనుచు వచ్చిరి. పార్లమెంటుసభ చేయుకదని రాజుసిరంకుశుడుగ నిర్భయముగ నారంభించుటయు, అంగ్లేయప్రజలు నెలకొల్పఁబడిన స్వాతంత్ర్యచరిత్రము నేలు చేయుటయు, మాత్రకులు మూర్ఖాచారములు వెలయుచుండుటయుఁ బ్రజల స్వాతంత్ర్యమును నిరాకరించుటయు సహింపలేక, స్వాతంత్ర్యమానీయుడె కాలమునసే యమితకాలము వలనఁ బోయి సుఖముగ జీవించుచు నంగ్లప్రజలు యుద్ధము పరంపరలఁ బొందిరి.

వెంటువర్తుయొక్క మంత్రిత్వము నడపువారిలో 'వెంటువర్తు' అను వాతఁడు ఐర్లాండునకు రాజప్రతినిధియై 1633వ సంవత్సరములో నాదేశము నేలఁబోయెను.

ఐర్లాండులోని కాథోలిక్కులును, ప్రొటెస్టెంటులును, రెండుకక్షులుగా విడిపోయి యైకమత్యములేక భిన్నాభిప్రాయులైయుండిరి. ఈమతభేదము ఇంగ్లాండునఁగూడనున్నను, కాథోలిక్కులసంఖ్య స్వల్పమగుటచే రాజువారి యెడసుముఖులైయున్నను, బహుసంఖ్యాకులైన జనబాహుళ్యము నెడల [illegible] యాటలు సాగక యొరిగియుండవలసివచ్చెను. ఐర్లాండునందట్టి దేశ భావములేనందున, రెండుపక్షనిరంతరముగఁ [illegible] యిద్ధము ఐర్లాండుకొనుచుండెను. ఈతనిపాలనము బహు [illegible] మున్నందునను, అధికకష్టములకు వెను [illegible] పార్లమెంటు [illegible] ని మొనసప్రముట్టించెను, ఈతని [illegible] యును [illegible] నును [illegible] నెను.

అంతట ఛార్లిస్సు [illegible] వీరు క్రొత్త [illegible] కులు [illegible] చేయుచుండిరి. [illegible] నాయకులను మరికొందఱు [illegible] పార్లమెంటు [illegible] [illegible] ఉదారత్యాగముగఁ [illegible] మును దుర్భరముగా [illegible] యుండెను. ఇందుకు తోడుగ [illegible] పార్లమెంటు [illegible] [illegible] రాజులు [illegible], ఇందుకు [illegible] [illegible] ముగఁ [illegible] నెను. [illegible] రాజ్యకాంక్షలు [illegible] [illegible] పట్టణముల [illegible] [illegible] నాయకులు [illegible] యుండెను. [illegible] [illegible] ప్రొటెస్టెంటు [illegible] [illegible] పట్టణములను [illegible] పట్టణవాసులనుండి [illegible], అను [illegible] కట్టించుటకొరకు క్రొత్తపన్ను [illegible] చేయ [illegible] నెను. ఈక్రొత్త పన్ను జమచేయుటకు పార్లమెంటువారి యనుమతిఁ [illegible] కొంపునట్టియైన [illegible] లేనంత [illegible] కొందరికి [illegible] [illegible] యును [illegible] పెట్టుకొని యుండనందున [illegible] పన్ను నిచ్చుటకుఁ బ్రజలు సమ్మతింపక విరక్తితోఁ [illegible] మంశికి. "హాంప్డన్" [illegible]

నొక దృఢ ప్రతిజ్ఞుఁడగు దేశాభిమాని యీపన్ను చెల్లించనని నిరాకరింపగా పార్లమెంటు సభాస్థానమైన వెస్టు మినిస్టరు భవనమందుఁ బన్నిద్దఱు జడ్జీలు రాజునకును హాంప్డెనునకును గలిగిన వివాదాంశమును గూర్చి విచారించి న్యాయైక శూరులగు నేవు రాతని పక్షమునను, అధికార భీరులగు నేడ్వురు రాజుపక్షమునను నేకాభిప్రాయులైనందున, రాజుపక్షమునఁ దీర్పుచెప్పిరి. (1634.)

ఈశ్వరాంశవలన రాజ్యపదవికి వచ్చినవారిని పార్లమెంటు చేసినచట్టము లడ్డుపెట్టజాలవు గనుక పార్లమెంటువారి యనుమతి లేక రాజు క్రొత్త పన్ను కట్టఁగూడదను శాసనములను మీఱి పన్ను విధించుటలో రాజువలన లోపములేదని రాజుపక్షమున వాదించిన జడ్జీల యభిప్రాయము. తుదకు రాజు పక్షముననే యీవివాదాంశము స్థిరపడినందున రాజుయొక్క నిరంకుశాధికారము నెలకొల్పంబడెను. ఎలిజబెత్తుకాలములో నిట్టి రాజనీతి పక్షముగ వాదము చేయుటకైనఁ దలఁపు గలుగదు. చిరకాలమునుండి యేర్పడిన రాజతంత్రముల కీనీతి కడువిరుద్ధముగనున్నది. దేశక్షేమము నాలోచించి ఆయా కాలములయందలి యుల్లరులను బట్టి ట్యూడరు రాజులప్పుడప్పుడు శాసనవిరుద్ధముగ రాజ్యతంత్రమును నడపినను, వారందఱును ప్రజల యనురాగమునుగూడఁ గట్టుకొనుటయందు జాగరూకులై యుండుటయు, శాసనవిరుద్ధముగ వ్యవహరించి నప్పుడు ప్రజలు రాజుతోఁ బోరుచుండుటయు చదువరులెఱిగియే యున్నారు. జేమ్సును ఛార్లెసును వెనుకటి వారివలెఁగాక ప్రజాక్షేమమునుగాని వారి యనురాగమునుగాని కాపాడుకొనుటకుఁదల పెట్టక, ప్రజలను, పార్లమెంటును, దుదకుఁ జిరకాల ప్రతిష్ఠితములైన శాసనములను గూడ లక్ష్యపెట్టక విశృంఖలముగా రాచరికము చేయ సమకట్టిరి. నేఁటి కీజడ్జీల తీరుమానముతో నిచ్చవచ్చినట్లు శాసనములను రద్దుచేసి యేలుటకుఁగూడ రాజునకు స్వాతంత్ర్య మలవడినది.

ఇక్కడి కింగ్లాండునందును, ఐర్లాండునందును, ప్రజాద్వేషము ప్రబలియుండెను. ఛార్లెసుయొక్క మంత్రియొకండు స్కాట్లండు నందలిమతాచారములను మార్చవలెనని ప్రయత్నించుటచే నాదేశమునందుఁగూడ రాజుపైఁ బ్రజానురాగము తొలఁగిపోయెను. ఆంగ్ల దేవాలయములందలి యారాధన పద్ధతి దెచ్చిపెట్టి, అచటయున్న మతాచారమును మార్చుఁ బ్రయత్నము జరిగిన తోడనేస్కాట్లండుయొక్క రాజధానియైనయెడింబరోపట్టణమునందుఁ బ్రజలు దొమ్మికిరేగిరి. ఈకలవరము దేశమంతట వ్యాపించి ప్రజ లాయుధహస్తులై బయలుదేరి బలాత్కారముగ నీ మార్పులను మాన్పుకొనుటకు రాజుపైఁ బ్రతిఘటించిరి. పనిపాటలు చేసికొని జీవించు కష్టజీవులును, చిల్లర రయితులును, గూడినట్టియు, నదనుకొలఁద బలవంతపెట్టి సమకూర్చఁబడినట్టియు సేనతప్ప స్థిరమై చిరకాల శిక్షితమైన రక్షకసైన్యము రాజునకులేదు. ఈసిపాయులును స్కాటులవిపత్తులు తమకును గనిపెట్టుకొని యున్నవని గుర్తెఱింగి వారితో స్నేహభావమున నుండిరి. ఇందునకుఁ దోడుగా కాథొలిక్కు నాయకులు వీరిపై నియమింపఁబడిరి. సైనికుల కది పొడకట్టినతోడనే నాయకులను జంపి వేసి వందలకొలఁదిఁగా బారిపోవుచువచ్చిరి. ఇందునకుఁదోడు చార్లెసుపార్లమెంటుసభ చేసి స్కాటులపై యుద్ధమునకు ధనమిండని కోరఁగా వారంగీకరింపరైరి. అందుచే స్కాటులు పొలిమేరదాటి, యింగ్లాండునకు వచ్చిరి. అచ్చట చార్లెసుపైనివివరించినప్రతికూలసేనలతో విడిసియుండెను. ఇంగ్లాండునందుపార్లమెంటుసభ చేసివివాదాంశమును బరిష్కరింపుఁడనిస్కాటులతోఁ బాంగ్లసైనికులుగలసి యేకగ్రీవముగారాజును గోరుకొనిరి. అందుచే రాజు 1640 సం॥లో పార్లమెంటు సభ చేసెను.

ఈసభ తక్కినవానికంటె మిక్కిలి ప్రసిద్ధివహించినది. ఇంతవఱకును రాజుయొక్క యధికారము ప్రబలుచుండెనుగాని యీ ప్రాబల్యము నీ సభవారు తుదముట్టించి శాసనములను రాజు స్వేచ్ఛానుసారము మండెన్నఁడు ద్దుపఱచి యేలుట కవకాశములేకుండఁ జేసిరి.

రాజప్రతినిధిగా ఐర్లాండు నేలుచున్న వెంటువర్తును మంత్రిగాఁ బిలిపించుకొని రాజు పార్లమెంటునకుఁ బోఁగానే, రాజద్రోహియని వెంటువర్తుపైని కామనులు నేరము మోపి లార్డులను జడ్జీలుగాఁ జేసి వారియెదుట బహుదినములు విచారణము జరిగించిరి. ఈతఁడు ప్రజలస్వాతంత్ర్యమునకును, చట్టములకును, విరోధియై వర్తించెననియు, పార్లమెంటుసభకు విరోధియనియు ఐర్లాండునందును నింగ్లాండునందును ననేక విషయములలోఁ జట్టములకు వ్యతిరేకముగ వ్యవహరించెననియు నీతనిపై నేరము మోపఁబడెను. చార్లెసు పార్లమెంటు సభ చేయకుండ నిరంకుశాధికారము నెఱపి కఠినక్రూరముగను న్యాయవిరుద్ధముగను, వ్యవహరించిన కార్యములన్నిటిలో నాతనికిఁ గుడిభుజమై నిలచినవాఁడీతఁడే. అందుచే పార్లమెంటువారి కీతనియెడ దయాదాక్షిణ్యములు లేకపోయెను. కాని యీతనిని రాజద్రోహపు నేరమునకు దండించుటకుఁ దగిన నేరము ఋజువుకానందున, నీతని నురిశిక్షకుఁ బాలుచేయుట కీతనికొఱకొక క్రొత్త బిల్లుచేసి పార్లమెంటువా రీతని నురిదీయించిరి (1641).

సమయముగనిపెట్టి చార్లెసు మునుపటివలె నిరంకుశముగ రాజ్యము నడపకుండ, పార్లమెంటుసభను మూఁడుసంవత్సరముల కొకసారి తప్పక రాజు సమావేశము చేయుచుండవలెననియు, రాజట్లు సభ చేయనియెడల ప్రజలు సభ్యులను నియమించుకొని పార్లమెంటుసభ చేసికొనవచ్చుననియు, పార్లమెంటువారి యనుమతిలేకుండ నెగుమతి దిగుమతి సరకులమీఁద రాజు పన్నువసూలు చేయఁగూడదనియు, హాంపుడను కేసులో జడ్జీలు చెప్పిన తీర్పు శాసనవిరుద్ధమనియు, 'ఒడపన్ను' అను పేర రాజువసూలుచేసిన పన్ను శాసనవిరుద్ధమనియు, రాజసమ్మతమతానుసారముగ వర్తించనివారి దండనము నిమిత్తమేర్పడినకోర్టులు మాపుచేయవలెననియు, పార్లమెంటువారు క్రొత్త చట్టములను జేసి రాజానుమతిని బొందిరి. కాంటరుబరీ ప్రధానాచార్యుని గారాగృహమునకుఁ బంపిరి. కర్మకాండ దేవాలయములందు మాన్పఁబడినది.

ఇట్లు క్రొత్త చట్టములను చా[illegible] [illegible], కొన్ని [illegible] సారము నడవనక్కఱలేకుండ నుపాయ [illegible] పార్లమెంటువారు వెంటువెంటను [illegible] కొన్ని [illegible] యము చేసికొని పార్లమెంటును [illegible] [illegible] పెట్టెను. అసంగతి పార్లమెంటువా[illegible], [illegible] రాజు సభను ముగింపఁగూడదని యొ[illegible] [illegible]. [illegible] రాజు పార్లమెంటు సభ ముగించుట [illegible] [illegible] ప్రముఖులగు వారినిఁ దనకు మంత్రు[illegible] [illegible] నుండె పార్లమెంటుసభను ముగించు[illegible] [illegible] కష్టమూహించెనుగాని, అట్లుచేసి [illegible] [illegible] యీయాలోచనము మాని వేసి, వారిపై రాజద్రోహ నేరము [illegible] యెడల, నాయకులు లేక కామనులు [illegible], [illegible] చట్టములను దీసివేసి నిరంకుశముగ [illegible] [illegible].

రాజు పన్నుచున్న కుతంత్రములు [illegible] [illegible] దేదో యొకయుపాయము పన్ని [illegible] క్రొత్త [illegible] అతఁడట్లు చేయుటకవకాశము [illegible] పతెవనియు దూరదృష్టులగు [illegible] [illegible].

చట్టములలో సందేహాస్పదములై రెండర్థముల [illegible] [illegible] లున్నప్పుడు, వానియర్థమును నిర్ణయించి [illegible] దీర్పుటకు [illegible] చట్టము నీకాలమున దొరతనమువారు చేయుచున్నారు. [illegible] నట్లు కాదు. రెండర్థముల కవకాశమున్నప్పుడే [illegible] యర్థము నవలంబించి, జడ్జీలు తన చేని [illegible], [illegible] [illegible]ఁ బరిష్కరింప బడవలసినప్పుడు, [illegible] దీర్పు [illegible]. [illegible] రాజిట్టి యర్థ నిర్ధారణశాసనము నంగీకరించుచు. [illegible] [illegible]ర్థమును స్థిరపఱిచ్చుశాసనము చేసినయెడలఁ బ్రజల స్వాతంత్ర్య[illegible] భంగము

కలుగును గనుక పార్లమెంటువారట్టి శాసనముఁ జేయనొల్లరు. ఈకారణములచే శాసనములందు నిర్దిష్టముగాను సందేహ రహితముగాను నిబంధనములు లేనప్పుడు, వానియర్థమును గుఱించి రాజును పార్లమెంటువారును వివాదములుపడి, నిజమైన యర్థముయొక్క పరిష్కారమునకుఁ గోర్టువారి నేశరణు చొచ్చుట యావశ్యకము. కోర్టులలోని న్యాయాధికారులయెడ నిగ్రహానుగ్రహసమర్థత రాజునందే యుండుటచే రాజుపక్షముననే యర్థనిర్ణయము జరుగక తప్పదు. అందుచే నిట్టి యవకాశమును బురస్కరించుకొని రాజు క్రొత్త చట్టములను మీఱివచ్చునని కామనుల నాయకులు తలఁచి, రాజమంత్రులను, రాజుగారికోర్టులలోని న్యాయాధికారులను, రాజకీయోన్నతోద్యోగస్థులను, ఇక ముందు పార్లమెంటువారే నియమింపవలెనను, రాజున కట్టినియమనాధికారము లేకుండఁజేయుటయును, చట్టములను [illegible]ట్టింప నాలోచించుచుండిరి. మఱియు దేశసమష్టిమీఁద రక్షకసైన్యమీకాలమున లేకపోయినను, ప్రతిమండలమందును మాన్యముల ననుభవించు కట్టుబడి బంట్లుగలరు. వారిపై నాయకులను నియమించు నధికారము రాజునందే యున్నది. ఈయధికారము కూడ రాజునకు లేకుండఁజేసి పార్లమెంటు వారి చేతిలో నుంచుకొనవలెనని కామనుల నాయకులు తలపోయుచుండిరి.

ఇట్టి యుపాయములతో నగత్యములేదనియు, క్రొత్త చట్టములకు సమ్మతించిన వెనుక రాజు హానిని మీఱఁడనియు, తలఁచువారి తెగయొకటి యీసమయమున నేర్పడుచున్నది. మఱియు కామనులకును, రాజభక్తులని వ్యవహారనామములతో వాడఁబడిన యీతెగవారికిని భిన్నాభిప్రాయములు మతవిషయమునఁ గూడ బలపడియున్నవి. కామనులలోఁ జాలవఱకు దేవాలయాధికారులును మతవిషయములను నడపుటకు పరిషత్సభవా రుండవలెను గాని మతాచార్యుఁ డొక్కఁడు చాలఁడని వాదించువారయి యుండిరి. ఇట్టి పరిష్కారమున కంగీకరించని వారందఱు రాజభక్తసంఘములఁ జేరిరి.

కామనుల నాయకులు తమ యుద్యమములు నెఱవేర్చుకొను నిమిత్తము రాజ్యమునకు వచ్చినది మొదలుగా రాజు చేసిన దుష్పరిపాలనమునుగూర్చియు, పార్లమెంటువారు ప్రజాక్షేమ కరముగఁ జేసిన మంచి చట్టములను గూర్చియు,వివరించుచు,యిఁక ముందు పార్లమెంటువారు విశ్వసించఁదగినవారే మంత్రులుగా నియమింపఁబడ వలననియు, రాజునకిష్టమునకు వచ్చినవారు నియమింపఁబడఁగూడదనియు నొకపత్రికను పార్లమెంటులో నాలోచనకుఁ దెచ్చిరి. ఉభయపక్షులవారు రాత్రులు నిశీథసమయములవఱ కిందునుగుఱించి చర్చించి తుదకు దానిని ఒట్టముచేసిరి. దీనిని ప్రజలకుఁ దెలియునిమిత్తము ప్రచురము చేయఁగా, కామనులకు రాజునం దెంతమాత్రము నమ్మకములేదను సంశము వెల్లడి యయ్యెను.

ఈవిషయము పార్లమెంటులోఁ జర్చింపఁబడు చుండఁగా,స్కాటుల బలమును దన పక్షమునకుఁ గూడఁగట్టుకొనుటకై రాజు స్కాట్లాండునకుఁ బోయి యుండెను. (1641) వారుకోరిన కోర్కెలనెల్లఁదీర్చినయెడల వారు తనవంక బలమై యింగ్లాండున నుద్యమముల నెఱవేర్తురని రాజు తలఁచెను. అంతట ఐర్లాండులోని కాథొలిక్కులు రేగి ప్రాటెస్టెంటుల నాబాలగోపాలము వధించిరని వార్త వచ్చెను. ఇందువలన కాథొలిక్కులను దన వంకకుఁ దెచ్చుకొనుటకు రాజే యీఘోర వధ చేయించెనని యాంగ్లప్రజా బాహుళ్యమునకుఁదోఁచి వారికి రాజునెడ విశ్వాసముమరింత దూరమయ్యెను.

అంతట ఛార్లెసు లండను పట్టణమునకు మరలి వచ్చునప్పటికి, పార్లమెంటు సభాభవనము చుట్టును లండను పట్టణవాసులను పార్లమెంటువారు కావలియుంచుకొని యుండిరి. ఇదిచూచి రాజభటు లైదువందలవారు రాజు చుట్టునుండి రాజున కంగరక్ష చేయుచుండిరి. కామనులు కావలియుంచిన వారిని రాజు పంపివేయఁగా వారు భయపడి తమ రక్షక పురుషులను పార్లమెంటుచుట్టు నుంచుకొనుటకు సెలవిమ్మని రాజునుగోరుకొనిరి. కాని యాతఁడందున కంగీకరింపలేదు. అంతట పార్లమెంటుసభలో నేవురమీఁద రాజద్రోహపు నేరము మోపఁబడె నావని పట్టుకొని యొప్పగింప కామనులను

రాజు కోరెను. వారిని బట్టి యప్పగించుటకు కామనులు నిరాకరించిరి. సేనా సమేతుఁడై పార్లమెంటుసభకుఁ బోయి వారిని మఱలం బట్టుకొనవలెనని రాజు ప్రయత్నించెనుగాని యేతనికోరిక నెఱవేరలేదు. (1642).

ప్రతి మండలమందును మాన్యములు గొనియున్న కట్టుబడి బంట్లకు (Militia) నాయకులను పార్లమెంటువారే నియమించవలెనుగాని రాజు నియమింపఁగూడదని నొక చట్టమును బుట్టింప కామనులు ప్రయత్నించి రాజు నడుగఁగా నాతఁ డందున కంగీకరింపలేదు. అందుచే పార్లమెంటునకును రాజునకును 1642సం॥లో యుద్ధము ప్రారంభమయ్యెను. రాజువలన లోపము లేదనియు, పార్లమెంటువారే సర్వాధికారమును జూరఁగొన సమకట్టియున్నారనియుఁ దలంచి కొందఱు రాజు పక్షమును బట్టిరి. రాజునందు విశ్వాసముంచలేనివారందఱు పార్లమెంటు పక్షమైరి. లండనువాసులు పార్లమెంటు పక్షమున నుండి యీయుద్ధములోఁ దమవ్యయములను దామే భరించిరి. గొప్ప కుటుంబములవారు దరవానుమీఁద రాజువంకకును, కాయకష్టములచే జీవించువారును, వ్యవసాయదారులును పార్లమెంటువంకకును జేరిరి. ఇంగ్లాండుపశ్చిమ భాగము రాజును, పూర్వదిశ పార్లమెంటును జేపట్టెను. రాజుపక్షమున గుఱ్ఱపుసవారుల పలనాటుపడి కీర్తిఁ బొందినవారుగల వీరశిఖామణులుండుటచే సామాన్య జనులగు కర్షకులతోఁ గూడియున్న పార్లమెంటుపక్షమువారు కొంతకాలము వఱకు గెలుపొందలేకపోయిరి.

యుద్ధము ప్రారంభమైనప్పుడు పార్లమెంటులోఁ గొందఱు మత వ్యవహారములు పరిసన్మండలముల వలన నెఱవేర్పఁబడవలెననియు, కొందఱు మతాచార్యులవలన నిర్ణయింపఁబడవలెననియు భిన్నాభిప్రాయములతో నుండిరి. పరిసన్మండల నాయకత్వము నంగీకరింపని వారు రాజు పక్షమునకుఁ బోవుటవలనఁ బార్లమెంటులో నందఱు నేకాభిప్రాయులై యుండిరి. వీరికి మతాంతర సహనమెంతమాత్రము లేదు. ఐనను వీరిలోఁ గూడ మతాంతరసహనము గలిగినయెవరి కిచ్చవచ్చినట్లు వారీశ్వరారాధనము చేసికోవలెననియు మతాచార్యులుగాని,

పరిషన్మండలము వారుగాని రాజుగాని మరియొకరి యారాధనవిషయమున జోక్యము పుచ్చుకొనఁగూడదనియు నెంచువారి తెగ యొకటియుండెను. ఈ తెగ యెలిజబెత్తు నాటనుండియు వెలసియున్నదిగాని యాకాలమునవీరల్ప సంఖ్యాకులై యనామకులైయుండిరి. నేటికి వీరిసంఖ్య వృద్ధియై నలుగడల వ్యాపించియున్నది. వీరుమతవిషయమున బహుపట్టుదల గలవారు. బైబిలు వేదమును ఛాందసులవలె నోటిపాఠముగ వల్లించి బహునిష్ఠాగరిష్ఠులై విశుద్ధ వర్తనులైన మాననీయులు. ఆలివరు క్రామువెల్లు అనునతడు వీరినాయకుఁడు. ఇప్పుడు పార్లమెంటులో వీరిప్రభ యధికమయి మూఁడు యుద్ధమంతయు వీరి వలనే జయప్రదముగ సాగింపఁబడెను. రాజుపక్షము వారికంటె వీరుమిన్నలైన యశ్వవారులు. 1644సం॥లో క్రాముడెల్లు నాయకత్వమున్నాని, స్కాటులను సహాయము చేసికొని, యనేక యుద్ధములలో రాజునోడించి యాతనిసేనను బరి మార్చెను. మార్సటనుమూరు యుద్ధములోని జయము (1644) వలన నాంగ్లదేశ మందలి యుత్తర భూములన్నియు పార్లమెంటువశమైనవి. ఈజయోత్సాహ ముచేఁ బరిషత్ప్రచారకులకుఁ బూర్వప్రొటెస్టంటుల నాయకత్వము విడిపిం పఁబడి యుద్ధమంతయుఁ గ్రాముడెల్లు తెగవారి నాయకత్వమునకొప్పింపఁబడెను. వీరితోమరుసటివత్సరమున రాజు స్వయముగ యుద్ధముచేసి, పోరి, పరాజి తుఁడై స్కాటుయోధుల చేతులలోఁ బడెను.

ఇంతటితోనైనపార్లమెంటువారి కోరికలఁదీర్చి సుఖముగా నుండవలెనని రాజునకు బుద్ధిపుట్టలేదు. పరిషత్ప్రచారకుల యిష్టానుసారముగ దేవాలయ ములందుమతాచార్యులనుదొలఁగించి పరిషదుల నిలుపుటకుఁగాని, మతాంతర సహన పక్షము వారైన యుద్ధవీరుల యిష్టానుసార మెవరియిచ్ఛవచ్చినట్లు వా రీశ్వరారాధనము జరుపుకొనుటకు గాని, రాజంగీకరించక యుభయులకును వైర ము పెంచినయెడల తనమాటలుసాగునని యాశకలవాఁడైనవ్యవహారము లతోఁ గాలవిలంబనము చేయుచుండెను. స్కాటులు పరిషత్ప్రచారకులగుటచే రాజు తమకోర్కెఁ దీర్చనొల్లఁడని కనిపెట్టియాతనిని పార్లమెంటువశము చేసి తమత్రోవను బోయిరి (1647). రాజునకుసదుద్దేశము లేశమైననున్న

యెడల నేదోయొకవిధమున పార్లమెంటుతో సఖ్యమొదఁగూడియుండును. పార్లమెంటు సభ్యులలో నింటిపోరు తెచ్చి పెట్టుటయే యేకసంకల్పముగాఁ గలవాఁడగుటచే, ఆలయములలోఁ బిషప్మండలముల నెలకొల్పి మతాచార్యులఁ దొలఁగించెదనని స్కాటులకు వాగ్దానముచేసి వారలను బిలిపించికొని వారిసహాయమునఁ బార్లమెంటును గెలువఁదలఁచెను. పార్లమెంటువారనాయాసముగా స్కాటులనోడించి రాజుయొక్క కుతంత్రములకు నాగ్రహావేశఁ బరవశులై రాజు నురిదీయ సంకల్పించిరి. (1648) రాజులకుఁ బ్రజలవలననే రాచరికము ప్రాప్తించినదనియు, వారియధికారము జనకంటకమైనప్పుడు రాజు దండనపాత్రుఁడనియు వారియభిప్రాయము. కాని, పార్లమెంటులోని పరిష్త్రత్వచారకులగు వారు రాజు నురిదీయ సమ్మతింపరైరి. అందుచే క్రాము వెల్లుపక్షము వారు పరిష్త్రత్వచారకులను పార్లమెంటునుండి వెలిఁబుచ్చి మిగిలిన యేబది ముగ్గురును మంతనముచేసి ప్రజాద్రోహపునేరమునకు రాజుపై నేరమును విచారించుటకు 135 గురిని న్యాయాధికారులుగ నియమించిరి. ఈవిచారణములో ఛార్లెసు స్వరక్షణార్థము వాదమునకుదిగక, ఆంగ్లజనబాహుళ్యమండలు నేకగ్రీవముగా నియమించిన న్యాయాధికారులకుఁగాని తనపై నేరమును విచారించుట కధికారము లేదనియు, ఈన్యాయాధికారులట్లు నియమింపఁబడినవారు కాకపోవుటచే వీరికిఁ దనపై విచారణాధికారము లేదనియు మాత్రము పలికెను. తుదకు ఛార్లెసు 1649 సం॥ లో బహిరంగముగా రాజమార్గములో నురిఁదీయఁబడెను.

———:0:———

అధ్యాయము. 13

—— :o: ——

నిరంకుశ ప్రభుత్వమునకును పార్లమెంటునకును బోరాటము

—— :o: ——

ప్రజాప్రభుత్వము.

—— :o: ——

1649-1660.

—— :o: ——

రాజునురిదీయుటకు జనబాహుళ్య మంగీకరించినది కాదు. పార్లమెంటులో నగ్రశాఖవారగులార్డులు రాజుపై నేరమును విచారించుటకుఁ గూడ నంగీకరించరైరి. అందుచేఁ దామే చట్టములను జేయుట కధికారులమని కామనులు స్థిరపఱచుకొని న్యాయవిచారణనిమిత్త మొక హైకోర్టు స్థాపించుకొనిరి. రాజుపై నేరమును విచారించుటకు జడ్జీల నేర్పఱచిన 53గురే యిప్పుడు పార్లమెంటునందు సర్వాధికారులై నిరంకుశముగఁ బ్రజాపాలనము చేసిరి. రాజ్యమేలుటకు రాజు గాని లార్డులు గాని యుండనక్కఱలేదని స్థిరపఱచి రాజ్యమును పేరునకుమాత్రముగాఁ బ్రజాప్రభుత్వమని వాడ మొదలు పెట్టిరి. ఇంగ్లాండు, ఐర్లాండు, స్కాట్లండు లందలి జనులు రాజవధకు దుఃఖించి యాతని కొమారుని రెండవ ఛార్లెసును సింహాసనమునకు రప్పించవలెనని కోరుచుండిరి. విజయసింహులగు యోధులతోఁ గూడిన పార్లమెంటువారికి రాజను పేరే కంటకముగ నున్నందున నాతని బిలిపించుట కింగ్లాండులో సాధ్యముకాకుండెను. ఐర్లాండులోని ప్రొటెస్టంటులును కాథొలిక్కులును గూడ నేకీభవించి రెండవ ఛార్లెసును బిలువనంపిరి. ఆతఁ డింకను మార్గమధ్యముననుండఁగానే క్రామ

వెల్లుసేనతో నైర్లాండునకుఁ బోయి తన్నెదిరించిన యుద్ధవీరులనందఱ నుసురులు వాపి దేశమును జాలవఱకు వశపఱచుకొని యింగ్లాండునకు మరలివచ్చెను. ఈవార్త చెవినిబడఁగానే చార్లెసు మాప్రలోపఁ బ్రొక్కి స్కాట్లండునకుఁ బోయెను. ఆ దేశస్థులు వెంటనే యాతని రాజుగాఁ జేకొనిరి గాని క్రామువెల్లు సేనతో వెనువగిలి యుద్ధముచేసి స్కాటులనోడించెను (1650). ఈతఁడు స్కాట్లండునుండి యుద్ధములోఁ బనిఁదగిలియున్న సమయములోనే యింగ్లండు ప్రజలు తనపక్షమున నిలిచి క్రామువెల్లు నోడింతురను నాసతో ఛార్లెసు ఇంగ్లండును జేరెను. ఈవార్త విని క్రామువెల్లు అతని వెన్నుఁదన్ని యాతని సేనను పటాపంచలుచేసెను. ఛార్లెసు ప్రాణములు దక్కించుకొని బహుకష్టములతో ఫ్రాన్సుదేశమును జేరుకొనెను.

ఇట నింగ్లాండున క్రామువెల్లు మొదలగు సేనానాయకులును కామనులును గూడ న్యాయమై దేశక్షేమకరమైన రాజ్యపద్ధతి నెలకొల్పవలెనని యాలోచించుచుండిరి కాని యొకరిపద్ధతి యొకరికిఁ బనికిరాలేదు. స్టూవర్టువంశము వాఁడగు రెండవ ఛార్లెసు తమకు రాజుగావలెననెడి జాడ్యము ప్రజలను విడిచి పెట్టువఱకుఁ దామే ప్రభుత్వము నేలవలెనని కామనులును, వెంటనే యీ పార్లమెంటు ముగింపఁబడి క్రొత్త పార్లమెంటు యేర్పడవలెనని క్రామువెలు ప్రభృతులును భిన్నాభిప్రాయులై యుండిరి. నిజమునకుఁ గఠినములైన పన్నులు విధించి వసూలుచేసినసొమ్మనగత్యముగా వెచ్చించియు, క్రూరములైన పెక్కుపనులు చేసియు, నిరంకుశముగ కామనులు చిరకాలము రాజ్యతంత్రము నడపియున్నారు. ఈ సభ ముగించుమార్గము గానక, క్రామువెల్లు సేనాసమేతుఁడై పార్లమెంటునకుఁ బోయి సభ వెలుపల సేనను బరివేష్టింపించి నిలిపి, తాను లోనికిఁ జని కొంతదూరము సభవారిని బొగడి రానురాను క్రోధావేశపరవశుఁడై వారిని న్యాయమార్గులనియు, స్వలాభాపేక్షులనియు ననేకవిధముల నిందించుచుండఁగా, సభవారడ్డుపెట్టిరి. అతఁడు వారియడ్డమును లక్ష్యముచేయక సైనికులఁ బిలిపించి సభలోనున్న వారినందఱను వెడలనడపించెను(1653).

పిమ్మట క్రామువెల్లు ప్రభృతులు 165 గురిని పిలిపించి పార్లమెంటు సభ చేసిరి. వీరు దేశాచారములను చట్టములను మార్చవలెనని సంకల్పము కలవారు. ఇందునకుఁ గొందఱు సమ్మతింపనందున నేకాభిప్రాయము కుదరక విసికి తమయధికారమంతయు క్రామువెల్లునకే యర్పణము చేసి ముగించిరి.

ఇంతవఱకు క్రామువెల్లు సేనానాయకుఁడే యైనను, ఇప్పుడు ప్రాయికముగాఁ బ్రభువై ప్రజారక్షకుఁడను పేరువహించి, క్రమముగాఁ బార్లమెంటు సభలను జేయుచు, చట్టముల కనుగుణముగాఁ బరిపాలనము చేయుటకొడఁబడెను. (1653) తనమతమువారికి స్వేచ్ఛానుసారముగ నీశ్వరారాధనము చేసికొను స్వాతంత్ర్యమియ్యవలెననియు, అందఱకును సమాధానమగునట్లు రాజ్యమును నడుపవలెననియు క్రామువెల్లు కుతూహలముతో నీపనికిఁ బూనికొనెను గాని యాతఁడు శత్రుమధ్యమునఁ బని చేయవలసివచ్చుటచే నీతనికిని, యాతఁడు కూర్చిన మొదటిపార్లమెంటునకును సరిపడక యాసభ ముగించి చట్టములకు వ్యతిరేకముగఁ బ్రవర్తించియు, పార్లమెంటుసాహాయ్యము లేకుండఁ బన్నులఁ గట్టియు, పోటువు చెప్పకుండ జనులను ఖయిదునకుఁ బంపియు ననేకవిధములనిరంకుశముగ రాజ్యము చేయవలసివచ్చెను. పాపమాతఁడిట్లు నిరంకుశముగ రాజ్యమునడుపుటకిష్టపడినవాఁడు కాఁడు. ప్రజలాతని సదుద్దేశములనుబట్టి యాతనికి సహాయము చేయరైరి. ఎలిజబెత్తు తరువాత మతాచారములలోఁ జేయఁబడిన మార్పులకు విసికియా పోపేర్పరచిన మతమే పునరుద్ధారణము కావలెననియు, ప్రజాప్రభుత్వము పోయి యథాపూర్వరాజ్య పద్ధతి యుండవలెననియు ప్రజలంగలార్చుచుండిరి. గనుక క్రామువెల్లు 1656సం॥లో మఱియొకసారి పార్లమెంటుసభను గూర్చి తనకు విరోధులగు నూర్వుఱు సభ్యుల నందుండి వెడలఁగొట్టి, పెక్కులు చట్టములను జేసెను. ఈ పార్లమెంటువారాతనిని రాజుగాఁ జేయవలెనని కూడ యత్నించిరి కాని ఛార్లెసు నురిఁదీయుటలోఁ బనిచేసిన యోధులును, వారి నాయకులును, నొక రాజును బంపి మఱియొక రాజును కొదిగియుండుట న్యాయముగ నాలోచించి యందున కంగీకరించనందున, క్రామువెల్లునకుఁ గూడ రాజనిపించుకొనవలెనని యున్నను, ఆపని కొనసాగలేదు.

క్రామువెల్లుమీఁదఁ బ్రజల కెంతమాత్ర మనురాగము లేకపోయినను, ఆతనిబుద్ధికుశలతవలనను, యోగ్యతవలనను, ముత్తముమీఁదననుకూలముగానే రాజ్యమునడచెను. దేశమందల్లరులు లేకుండనిష్కంటకముగ జేసియు, బుద్ధిశాలురును, సమర్థులును, నగువారిని వెదకి సేనానాయకులుగను జడ్జీలుగను మఱియితరోద్యోగస్థులుగను నియమించియు వాణిజ్యము పెంపొందుటకును విద్యాభివృద్ధియగుటకును సుకరములైనమార్గము లేర్పఱచియు ప్రజాసౌఖ్యస్వాతంత్ర్యముల కనుకూలముగ శాసనములను సవరించియు ననేకవిధముల సుభిక్షముగ నీతఁడు రాజ్యముచేసెను. ఇదివఱకు నింగ్లాండు స్కాట్లండు ఐర్లాండులలో పార్లమెంటులు వేర్వేఱుగ నుండుచువచ్చినవి. ఈతఁడాంగ్లులపార్లమెంటునకే స్కాట్లండునుండియు, ఐర్లండునుండియు, సభ్యులను బిలిపించివారికిఁ జోటిచ్చెను. ఈపద్ధతియే యిప్పుడును జరుగుచున్నది. ఈతనిరాచరికము బహున్యాయముగను మొత్తముమీఁదఁబ్రజలయెడ దయాసహితముగను నున్నది. తనకుశత్రుపక్షముననున్నవారిని దనవంకకుఁదెచ్చుకొనివారినిసమాధానపఱచుకొనుట కీతడెంతయుఁబాటుపడెను. 1640సం॥లో నేర్పడిన పార్లమెంటు నాటనుండియు ప్యూరిటనుల ప్రభావము ప్రజ్వలించెను. ఈపార్లమెంటువారు దేశమందు నాటకవినోదము లుండఁగూడదని నిషేధించి నాటకులను గొరడాదెబ్బలు కొట్టించిరి. చిరకాలమునుండి పండుగదినములలో జనులు మైదానములందు గుంపులుకూడి యచట నాట్యగానములును, దండపట్లుపట్టుటయు, మున్నగు వినోదములఁ దగిలి క్రీడించుట యీదేశాచారము. ఈ వినోదముల నీప్యూరిటను పార్లమెంటువారు మాన్పించిరి- ఆదివారము పవిత్రదినమని వారి మతసిద్ధాంతమగుటచే నాదినమున నెట్టిక్రీడయుజరుగఁగూడదని నిషేధింపఁబడినది. జూదగాండ్రును, త్రాగుబోతులును, కఠినముగ జుల్మానాలపాలయిరి.

మతవిషయములందుఁగూడప్యూరిటనులు పెక్కుమార్పులను దెచ్చిపెట్టిరి. ఆలయములందు మతాచార్యులను దీసివేసి పరిషన్మండలములనిలఁబెట్టిరి. ఆరాధనమునకు నిర్ణీతమైన ప్రార్థనగ్రంథమునుమాన్పించి యిష్టానుసారము భక్తులు

వ్యగ్రతార్తి కొలఁది నీశ్వరారాధనము చేయవచ్చునని సెలవిచ్చిరి. ఈమార్పుల నొల్లనిమతబోధకులు పదభ్రష్టులైరి. ఆరాధనవిషయమున స్వేచ్ఛానుసారము వివిధమతములవారు నడచుకొనవచ్చునని ప్యూరిటనులకు మతాంతరసహనమునంగీకరించినను, కాథొలిక్కుల కట్టి స్వాతంత్ర్యమియ్యలేదు. క్రామువెల్లు తన తెగవారివలె దురభిమానములేనివాడుగనుక నాతనియేలుబడిదినములలో కాథొలిక్కులు స్వగృహములం దిచ్చవచ్చిన ట్లీశ్వరార్చనము జరుపుకొను స్వాతంత్ర్య మనుభవించిరి.

మతవిషయిక జ్ఞానము వృద్ధియై జనులకు మూఢసిద్ధాంతములం దాదరము తప్పి యున్నకాలమందు ఛార్లెసు కాథొలిక్కుల కర్మ కాండములను నెలకొల్పి యెట్లు జననిందపాలయ్యెనో, అట్లే ప్యూరిటనులును జనాభిప్రాయములకు ముందంజవేసియు జనులు రోసిన మార్పులను దెచ్చిపెట్టియు నట్లు ప్రజాద్వేషమును సంపాదించుకొనిరి. అప్పుడు బయలుదేరుచున్న పిన్నకాలునకు మత విషయమున ప్యూరిటనులు తెచ్చిపెట్టు నిర్బంధము లెంతమాత్రము సంపడలేదు. ప్రాచీనాచారములకలవాటుపడిన వృద్ధులు పూర్వాచారముల నే కోరుచుండిరి. ప్యూరిటనుల లోపము లెన్ని యున్నను మొత్తముమీఁద వారి వలన దేశమున కమూల్యమైన యుపకారము జరిగినది. పాపము లన్నను దుర్వ్యసనము లన్నను, ప్రజలకు రోతపుట్టించిరి. నిర్ణీతములైన కృత్యములందుఁ బ్రాలుమాలికలేక జాగరూకతతో నెఱవేర్చవలెనను నీతి జనులందుఁ బాదుకొలిపిరి. దినచర్యయందు ధర్మము తప్పక ప్రతిస్వల్పవిషయమందును బ్రవర్తించుటకుఁ బాటుపడవలెనను పూనిక నేర్పిరి.

ఆఫ్రికాదేశపు దక్షిణాగ్రము దాటి అమెరికాప్రాంత భూములకు నౌకాయాత్రలు జేయ నేర్చుకొని యనేకులు మొదటిజేమ్సు కాలములో నమెరికాఖండమునకువలసఁబోయి నివాసము లేర్పఱుచుకొనిరని చెప్పియున్నాము. ప్యూరిటను లీకాలమున 20000 మందివఱ కమెరికాకుఁబోయి వాణిజ్యమును వృద్ధిచేసిరి. వీరి విజృంభణమును జూచి యీసగించి ఛార్లెసు మరణానం

తరము, ఒలందు, లాంగ్లేయులతో 1652-1653 వఱకు రెండువత్సరములు యుద్ధములకు డీకొని యోడిపోయి క్రాంవెల్లుతో సంధిచేసికొనిరి.

రాజు నురిఁదీసి రాజ్యపదవి నాక్రమించుకొన్న క్రాంవెల్లునెడ విదేశరాజులు గౌరవముఁజూపలేదనివేఱ చెప్పనక్కఱలేదు. ఐననాతనితోఁ గయ్యమునకుఁ గాలుద్రవ్విన యొలందుల దుస్థితిఁ గన్నమీఁదట విదేశరాజులకు భయోత్కంపములు హెచ్చినవి. విదేశరాజులతో వ్యవహరించుటలో నాయా దేశములందు దుస్థితి ననుభవించుచున్న ప్రొటెస్టంటులకు దొరతనము వారివలన నేయాపదలును గలుగకుండఁ గాపాడుట ముఖ్యోద్దేశముగా ముందుంచుకొని క్రాంవెల్లు వ్యవహరించెను. సావాయి మండలాధిపతి తన యేలుబడిలోనున్న ప్రొటెస్టంటులను కాథొలిక్కుమతము చేపట్టుడని నిర్బంధించుచుండెను. సావాయిమండలము ఫ్రాన్సురాజునకు లోఁబడియున్న సామంతదేశ మగుటచే ఫ్రాన్సురాజొకప్పుడు క్రాంవెల్లుయొక్క సహాయమును గోరఁగా సావాయి ప్రొటెస్టెంటుల దురవస్థను మాన్పించుటకు నారాజుతో నేస్తమునకాతఁడొడఁబడఁడయ్యెను(1655) దక్షిణపమెరికాకు నుత్తరదిశనున్న వెస్టుయిండియాదీవులతో నాంగ్లనావికులు వర్ కముసాగించుటకు స్పానియావలననవరోధములు గలిగెను. బైబిలనువారివేదమును స్వాయముగ జదువుకొనుస్వాతంత్ర్యమును కాథొలిక్కులు జనసామాన్యమునకంగీకరింపరు. వెస్టుయిండియా దీవులలోని స్పానియులు కాథొలిక్కులు. అందుచే నాద్వీపములకుఁ బోయిన యాంగ్లప్రొటెస్టెంటులు బైబిలు చదువుకొనుటకు వలను పడక బాధలఁ బడుచుండిరి. వీరి యిబ్బందులను దొలఁగించు సదుద్దేశముతో నాకాలమున ఫ్రాన్సునకును స్పెయినునకును జరుగుచున్న యుద్ధమందు క్రాంవెల్లు ఫ్రాన్సుపక్షమునసహాయుఁడై స్పెయినుతోఁ బోరి జమేకా ద్వీపమును నాంగ్లకాలనీ(సామంతభూమి)గాసంపాదింపఁగలిగెను(1655). జర్మను ప్రాగ్భాములయందు ఫ్రాన్సునకు స్పెయినులో యుద్ధము సంప్రాప్తమైనప్పుడు ఫ్రాన్సునకు 6000 సిబ్బందిని క్రాంవెల్లు సాయమునంపి యొకపట్టణమును బారితోషికముగా నాంగ్లరాజ్యమునకుఁ గలుపుకొనెను (1658).

ప్రజా బాహుళ్యమున కింకను రెండవచార్లెసుఁ బిలిపింపఁ గోర్కె యున్నను క్రామువెల్లుయొక్క మహోపరచరిత్రకు సంతుష్టులై, స్వదేశమందు సుభిక్షముగ నేలుటకును, విదేశములలో దేశమునకుకీర్తిసంపాదించుటకును, ప్రజలు మిగుల సంతసిల్లిరి. అంతటకాలవక్రతచే నాతఁడు వ్యాధిగ్రస్తుడై 1658 సం॥లోఁ బరంపదించెను. తండ్రితరువాత యాజమాన్యమునకు వచ్చినకభోరక్రామువెల్లు తండ్రివలెఁ బ్రజలను వశపఱచుకొనసమర్థుఁడుకాఁడు- అతఁడు శూరశిఖామణికాకపోవుటచే పార్లమెంటులోని వరూధుల కాతఁడునచ్చలేదు. కొన్ని మాసములుచూచి, అతనియధికారమంతయు పార్లమెంటువారు తామే చేపట్టి చార్లెసు నురికిఁబంపిన వెనుకటి పార్లమెంటువారిని సభకుఁబిలిపించిరి. ఈసభ్యులకును వరూధులకును నేకవాక్యత కుదురక తగవులాటతోఁ గాలము గడుపవలసి వచ్చెను.

ఈయరాజకత్వముఁ జూచి ప్రజలు రెండవచార్లెసును బిలిపింపనిశ్చయించి స్కాటుల సేనానాయకు నొకనినిందులకు నియోగించిరి. అతఁడు లండను పట్టణమునకుఁబోయి వెనుకపార్లమెంటునుండి వెడలఁగొట్టఁబడిన సభ్యులను దిరుగ సభకుఁబంపఁగా వారుసభకుఁబోయి సభనుముగించిరి. (1660)పిమ్మట క్రొత్తపార్లమెంటు యేర్పడి రెండవచార్లెసునకు సింహాసనము గొనుమని స్వాగతమిచ్చి దేశమునకు రప్పించిరి. (1660)

—:0:—

అధ్యాయము. 14,

నిరంకుశ ప్రభుత్వమునకును పార్లమెంటునకుఁ బోరాటము.

1660-1689.

క్రాముమెల్లునాయకత్వముక్రిందఁ బోరినబంటులును, అతనికొమారుఁ డేర్పఱచిన పార్లమెంటుసభ్యులును మతికొందఱునుదప్ప, తక్కిన ప్రజలందఱును రెండవచార్లెసునకుఁ బట్టాభిషేకము చేసిరి. ఆబంటుల సంఖ్యయత్యల్పమైనను, ఆయుధహస్తులును యుద్ధవిద్యయం దారితేరినవారును నగుటచే పార్లమెంటువారు వారి జీతభత్యములకు వలయుధనమిచ్చి వారినిండ్లకు సాగనంపిరి. మొదటిచార్లెసు పైనేరము విచారించుటయందును, అతని నురిఁదీయుటయందును బనిఁబుచ్చుకొన్న వారిని కొందఱి నురిదీఁసి, కొందఱజన్మఖయిదునకుఁ బంపిరి. ప్యూరిటను ప్రభుత్వకాలమున దివాణమువారు వ్యసనములు లేక మర్యాదగావర్తించుచు వచ్చిరి. రెండవచార్లెసు శృంగారపురుషుఁడుగనుక నీతఁడు రాజ్యమునకురాఁగానే విటకాండ్రతోడను, వినోదపరాయణులతోడను, డంబాచారులతోడను, దివాణము నిండిపోయెను.

మొదటిచార్లెసు అంగీకరించిన చట్టములమాత్రమే అమలులో నుంచఁబడి, ఆతనిపై నేరము మోపిన పార్లమెంటువారును, క్రాముమెల్లును, అతని పార్లమెంటువారును, చేసినచట్టములన్నియు రద్దుచేయఁబడినవి. ఇంగ్లాండు స్కాట్లండు, ఐర్లండుదేశములలో వేఱువేఱుపార్లమెంటులు నెలకొల్పఁబడినవి. పరిషన్మండలములు తొలఁగింపఁబడి, మతాచార్యులు వెలసిరి. రాజానుమతినొందిన యారాధన గ్రంథమును వాడనివారు దోషస్థులయిరి. రెండవ

చార్లెసును బిలిపించిన పార్లమెంటులో ననేకులు పరిషత్ప్రిచారకు లున్నందున, ఆసభ వెంటనే ముగింపఁబడెను. మఱియొక పార్లమెంటు సమకూర్పఁబడెను (1661) రాజునకును పార్లమెంటునకును జరిగినవివాదములలో రాజపక్షమున నున్న వారందఱు నీపార్లమెంటులోఁ జేరిరి. మతాచారములను నీఱుచేసిరని ప్యూరిటనులవాసన వీరికిఁ గిట్టదు. ప్యూరిటనులదండించునిమిత్తమనేక కఠినశాసనములు చేయఁబడినవి. పట్టణములలో ప్యూరిటనులకెట్టి యుద్యోగములును లేకుండఁజేసిరి. రాజసమ్మతిమతాచారములకు వ్యతిరేకముగ నీశ్వరారాధనము చేసిన వారిని, జుల్మానాలు వేసియు, ఖయిదు చేసియు, దేశాంతరప్రవాసశిక్షవిధించియు, నిర్బంధించిరి. ఐనను బ్రజలుమాత్రమువీరు చేసిన సహోద్ఘనమును సహింపలేదు.

ఇంతవఱకును కాథొలిక్కు మతమునుండి విడిపోయినవారిని ప్రాటెస్టంటులనియు వారికంటెను మానసికారాధనమును గోరువారిని ప్యూరిటనులనియు, మతాచార్యులు తొలఁగింపఁబడి మతవ్యవహారములను బరిషత్తులవారు నడపవలెనను వారిని బరిషత్ప్రిచారకులనియు, (Presbyterians) మతాంతరసమానధర్మమును బాటించి యెవరియిష్టము వచ్చినట్లు వారు దేవతారాధనము చేసికోవలెనను వారిని క్రామువెల్లు పక్షమువారనియు, వేఱువేఱు నామములు వ్యవహారములో నున్నవి. ఇకఁ ముందువీరందఱును విమతులని (Dissenters) వాడఁబడుదురు. రాజసమ్మతి మతాచారములను విడనాడి స్వేచ్ఛానుసారము ప్రత్యేకాలయములను నిర్మించికొని యారాధనము జరుపవలెనని వీరి ప్రతిజ్ఞ. దీనిని నెఱవేర్చుకొనుటకు వీరుపడిన బాధలు ముందు వివరింపఁబడును.

మొదటిచార్లెసు కాలము మొదలు నేటివఱకు దేశమునకుఁ దటస్థించిన యాపదలన్నియు నారాజునుండియుండిన పార్లమెంటువారి రాజకీయములచే సంప్రాప్యములయ్యెననియు, సమానస్వాతంత్ర్యధర్మములుగలిగి రాజును పార్లమెంటును గలసి నడిపించిన దొరతనమే యోగ్యమైనదొరతనమనియు. రెండవ చార్లెసుయొక్క మొదటిపార్లమెంటువారు కొంతకాలము యోచించుచుండిరి. స్టూవర్టురాజులకందఱకును సామాన్యముగానున్న గర్వమే యీతనిని బాధించు

చుండుటచే, సర్వవిషయములందును దానే సర్వాధికారిననిరాజునకుండు గర్వము నెదురొడ్డవలసిన యగత్యము వెంటనే పార్లమెంటువారికిఁ దటస్థించినది. క్రామువెల్లుపక్షమునఁ బ్రజానురాగమంతగా లేకున్నను, దుర్లంఘ్యముగ నాతఁడు తనమాట చెల్లించుకొనఁ గలుగుటకుఁ గారణమాతఁడు నిలుపుకొన్న స్థిరరక్షకసైన్యమే. కావుననాతనివలెనే తాను విశేషరక్షకసైన్యము నిలుపుకోవలెనని రాజుకోరెను. పార్లమెంటువారిందునకు మారు చెప్పిరి. పార్లమెంటు సెలవులేకుండ నిష్టానుసారము వాడుకొనుటకు విశేషధనమిండని రాజుకోరెను. పార్లమెంటువారిందునకంగీకరింపరైరి. పంతము నెగ్గించుకొనుట కుచ్ఛనీచములు లేక యేయుపాయములను బన్నుట రాజునకు స్వభావము. ఆఁడినమాటతప్పుటకును, వంచనము చేసి ధనమార్జించుటకును, ఇంతటివాఁడు లేడు. ఈతనికేమతము నందును నభిమానమంతగా లేదు కాని, అంతర్యమున కాథొలిక్కుమతమందుఁ గొంతయిష్టమున్నట్లు కానఁబడును. విమతులకారాధనస్వాతంత్ర్యమిచ్చియైన కాథొలిక్కులకట్టిభాగ్యము సమకూర్పవలెనని యీతనికిఁ గుతూహలమున్నది. కాని, అందువలన నెట్టియిక్కట్టులున్నవోయని వెనుదీయవలసి వచ్చెను.

1664సం॥లో నొలందులతో యుద్ధము సంప్రాప్తము కాగా, పార్లమెంటు వారీతనికి విశేషధనమిచ్చిరి. ఈతనియుద్ధచరిత్రము మొదట కొంచెము జయప్రదముగనుండెను గాని పిమ్మట పరాజయము సిద్ధమయ్యెను. అందుచేఁ గామనుల కీతనిపైననుమానము గలిగి విచారింపఁగా, నీతఁడు యుద్ధపరిమేయమును గట్టిపెట్టి క్రీడావినోదములకు మునిఁగితేలుచున్నట్లు తేలినది. అందుచే నీతని కియ్యఁబడినధనమెట్లు వెచ్చింపఁబడెనో వివరింపుమని కామనులాతనినడిగిరి. అంతట ఒలందులతో వారికిష్టమైనట్లు సంధిచేసికొనవలసి వచ్చినది. (1667)

ఈ యపజయము నడిపినప్పుడు లండనునకు రెండాపదలు గొప్పవి తటస్థమైనవి. 1665లో లండనుపట్టణమందు మహామారిజాడ్యము ప్రబలి నూటికిఁ బదిమందిని తనవాతవేసికొన్నది. వెంటనే కార్చిచ్చుపుట్టి యాపట్టణములో రెండుభాగములు పరశురామప్రీతియయ్యెను. ఇట్లుకఠినములైనపన్నులు ఒలందు

యుద్ధము, మహామారి, కార్చిచ్చు, అన్నియు గుమిగూడి దేశమునకు నెన్న రాని పీడ కలుగఁజేసినవి. ఇన్నిటికిని మంత్రి నుత్తరవాదినిజేసి రాజద్రోహాపనే రమునకు రాజు వాని నురిదీయించెను. (1667)

విదేశవార్తలను గురించి యొకింత మన మీసందర్భమునఁ దెలిసికొన వలసి యున్నది. ఇక్కడికి నూఱుసంవత్సరములక్రిందట స్పానియాయొక్క ప్రాభవము మిన్నుముట్టి తేరిచూడరానిదై యుండెను. దానికిప్పుడు వాసి దగ్గిపోయి, అభ్యుదయము ప్రాన్సుదేశమున కెత్తుకొనియెను. ప్రాన్సు నకు మూఁడు వైపుల స్పానియా సామంత భూములుండుటచే వానిని జయించి తన రాజ్యమునకుఁ జేర్చుకొనవలెనని ప్రాన్సురాజు తలపెట్టి యుండెను. ఈతని మహాప్రయత్నము చూచి పొరుగులు భయభ్రాంతులై యుండిరి. అందుచే స్వీడను, హాలండు(ఒలందు)లతో ఛార్లెసు సంధిగూర్చుకొని, స్పానియాతోడ సఖ్యపడునట్లు ప్రాన్సును నిర్బంధించుటకుఁ బ్రయత్నము చేయఁగా పార్ల మెంటు మిక్కిలి సంతసించి, అతనికి ధనమిచ్చెను. కాని, పార్లమెంటువారి యిష్టము లేకుండ నేలుటకుఁ దగిన ధనము నీవిషయమీఁద సంపాదించుకొనఁ దలపెట్టిన వాఁడే కాని ఛార్లెసు ప్రాన్సుమీఁద నెదురొడ్డఁ గుతూహలము కలఁవాఁడు కాఁడు. ఈసంగతిని గనిపెట్టి ప్రాన్సురాజు ఛార్లెసుతో సఖ్యము చేసికొని అతనికి (ఛార్లెసునకు) ధనమిచ్చునట్లును, అతఁడు ప్రొటెస్టెంటుమతము విడిచి, కాథొలిక్కు మతమవలంబించునట్లును, ప్రాన్సురాజుతోఁ గూడి హాలండుతోఁ బోరునట్లును నొడఁబఱచెను. ఈయేర్పాటు దేశమందుఁ బ్రకటముకాకుండ నతి రహస్యముగా రాజు దాచిపెట్టెను (1670).

కాథొలిక్కు మతప్రవేశము చేయుటకు ఛార్లెసు సాహసింపలేక, విమ తులగువారు బహిరంగముగను రహస్యముగనుగూడ స్వేచ్ఛానుసార మీశ్వ రారాధనము చేసికొనవచ్చుననియు, కాథొలిక్కులు రహస్యముగ నట్లు చేసి కొనవచ్చుననియు నొకప్రకటనము చేసెను. శాసనవిరుద్ధముగ నిట్టి సమానము నంగీకరింప నీప్రకటనము చేయుటకు రాజునకుస్వతంత్రము లేదనియు నట్టిప్రక

టనము ధర్మవిరుద్ధమనియుఁ దీర్మానించి దానిని రాజు రద్దుపఱచుకొనువఱకు నాతనికి ధనమియ్యమని పార్లమెంటువారు పట్టు పట్టిరి. (1673.)

ఈప్రకటనముఁ జేసినతోడనే రాజు హాలండుపైకిగాడి వెడలుటచే, (ఫ్రాన్సు) రాజుతో రాజు చేసిన సమయమును గూర్చి ప్రజలకుఁ దెలియక పోయినను, అట్టి యేర్పాటొకటి జరిగియుండవలెననియు, రాజు సేనాసహాయమును గూర్చుకొని బలిమిపై ప్రాటెస్టంటుమతమునడఁచి కాథొలిక్కుమతమును నెలకొల్పు ప్రయత్నము మీఁద నుండి యుండుననియు, పార్లమెంటువారు సందేహించినవారలై హాలండుమీఁదికి రాజుతీసికొనిపోవుచున్న సేనకునాయకులందఱు కాథొలిక్కులగుటఁగనిపెట్టివారిని దొలఁగింప నొకయుపాయము పన్నిరి. దీనిని బోధపఱచుటకు కాథొలిక్కుమతరహస్యము నొకదాని నిచట వివరించెదము. జీవునకును దేవునకును మధ్యవర్తియై జీసను నరులపాపములను బాపుననియు నాతనిని స్మరించి రొట్టె సమర్పించిన యెడల నా రొట్టె జీససుయొక్క శరీరముగ మారుననియు, ఆతని కర్పించిన పానక మాతని రక్తముగ మారుననియు, వానిని స్వీకరించినయెడల జీససున కనుగ్రహము కలుగుననియు కాథొలిక్కు సిద్ధాంతము. అందుచే ఛార్లెసుసేనలో కాథొలిక్కుమతము వారిని గుర్తించుట కుపాయముగా, పైనిజెప్పఁబడిన కాథొలిక్కు సిద్ధాంతమునందు విశ్వాసములేదని దివాణమువారియుద్యోగస్థులలోగొప్పవారుప్రమాణముచేయవలెననియుపార్లమెంటువారురాజుచే నొక చట్టమును జేయించిరి. (1673) ఈపరిశోధనమువలన ననేకులు కాథొలిక్కులుద్యోగమున నున్నట్లు తేలినందున పార్లమెంటువారు మునుపటికంటె భయభ్రాంతులైరి. అందుచే ప్రాటెస్టంటు ప్రభువైన హాలండు రాజుతోఁ బోరుటకు పార్లమెంటు సమ్మతింపక ధనమియ్యమని యడ్డుపెట్టిరి. వారిని దృప్తి పఱచుటకై హాలండుతో రాజు సఖ్యము చేసికొన వలసి వచ్చెను (1674)

విమతులనివాడఁబడువారు ప్రాటెస్టంటులే యనిపైనవ్రాసియుంటిమి. వీరిని, కాథొలిక్కులను, గూడఁగట్టుకొని పార్లమెంటునణఁగ ద్రొక్కుటకు

రాజు యత్నించుచున్నట్లు పార్లమెంటువారు కనిపెట్టఁగానే ప్రాటెస్టెంటు మతములోని యంతర్భాగముల కున్న స్వల్ప యాచారభేదములను బాటి చేయక, అందఱు నేకాభిప్రాయులై ప్రాటెస్టంటు మతమును పార్లమెంటును గాపాడుకొనవలెననియు నీనిసంరక్షణార్థము రాజుతోఁ బోరినను దప్పులేదనియు పార్లమెంటులో నొకవంకవారు యోచింప మొదలుపెట్టిరి. ఎన్ని లోపములున్నను రాజునకువ్యతిరేకముగ యుద్ధముజేయుటధర్మము గాదను వారి రెండవ తెగయే వారిలోఁ బ్రబలముగానున్నది.

చార్లెసునకు సంతానములేనందున నతని తరువాత కాథోలిక్కు మతస్థుఁడగు జేమ్సు రాజ్యార్హుఁడై యుండెను. ఈతనిని రాజ్యమునకు రాకుండఁ జేయుట కొక చట్టమును జేయవలెనని మొదటి తెగవారి కభిప్రాయమున్నను, అధిక సంఖ్యాకులైన రెండవ తెగవారు "నావిష్ణుః పృథివీపతిః" అను నమ్మకము గలవారగుటచే వారి యాటలు సాగలేదు. అందుచే నీపార్లమెంటు సభను ముగించునట్లు రాజును సమ్మతిపఱచిన యెడలఁ దమ యిష్టము నెఱవేర్చెడు మఱియొక పార్లమెంటేర్పడవచ్చునని వారాశించియుండిరి.

ఫ్రాన్సు మీఁదికి యుద్ధమునకు రాకుండునట్లు చార్లెసు నొడఁబఱచి యాతనికిఁ బ్రతిసంవత్సరము ఫ్రాన్సురాజు కొంతమూల్యము నిచ్చుచుండెను. కొంతకాలమునకు చార్లెసు ఫ్రాన్సురాజునువిడిచిపెట్టిపార్లమెంటుతో మంచిమాటలాడ మొదలుపెట్టిఫ్రాన్సునకు బలవద్విరోధిగా నున్నహాలండుప్రభువునకుఁ దనతమ్ముఁడగు జేమ్సుయొక్క కొమార్తెనువివాహముచేసి, పార్లమెంటువారంగీకరించినయెడల, ఫ్రాన్సుమీఁదికియుద్ధమునకుఁ బోయెదనని వారితోఁ జెప్పి, అందు నిమిత్తము వారివలన నమితముగ ధనముగొనెను. చార్లెసు నిజముగా ఫ్రాన్సుతోఁ బోర నంతరంగమున నుద్దేశించెనని చెప్పుటకువీలులేదు. కాని వలసినంత ధనము సంపాదింపఁగలిగి తత్సాహాయ్యమున సేనను బోగుచేయుట కవకాశమును గూర్చుకొనెను. ఈసైన్యమును పార్లమెంటుమీఁదికి యోగించునేమోయని వారును, దనపైఁ బంపునేమోయని ఫ్రాన్సు

రాజును, భయపడుచుండిరి. ఈయాపద తప్పించుకొనుటకై రాజునకు ప్రతిపక్షులుగా నున్న పార్లమెంటు తెగవారికి లంచము లిచ్చి, పార్లమెంటు సభను ముగించునట్లు రాజు నొడంబఱచెదననియు, రాజుతనమీఁదికి రాకుండఁగాపాడవలెననియు పార్లమెంటు వారితో ఫ్రాన్సురాజు రాయభారములు జరిపెను.

ఈసేనలు పార్లమెంటుమీఁదికి రాజుపయోగించునేమో యనుభయముతో జనులిట్లుకంపించుచుండఁగా, కాథొలిక్కులు రాజునుజంపిరాజ్యమును స్వాధీనముచేసికొను ప్రయత్నములలో నున్నారని జనశ్రుతియొకటి బయలుదేరెను. (1678) ఈభయముచే పార్లమెంటులో కాథొలిక్కులుండకుండఁ జేయునమకట్టి ఆంగ్లదేవాలయములమీఁదను మతవ్యవహారముల మీఁదను, రాజే సర్వాధికారి గాని పోపునకెట్టి యధికారమునులేదనియు, ప్రసాద స్వీకారవిషయమున కాథొలిక్కుల సిద్ధాంతమునుసమ్మమనియు, పార్లమెంటు సభ్యులందఱును ప్రమాణములు చేయునట్లొక చట్టమును బుట్టించిరి.

తనపై యుద్ధమునకుఁ బూనినందులకుఁ బగఁదీర్చుకొనుటకై, ధనము కోరి చార్లెసు మంత్రిచే ఫ్రాన్సురాజునకు వ్రాయించిన యొకయుత్తరము నాతఁడుబయలుపెట్టిపార్లమెంటుసమ్ముఖమునకుఁ దెచ్చెను. మంత్రిప్రాణములను గాపాడుటకయి మఱియొకమార్గము గానక చార్లెసు పార్లమెంటుసభను ముగించవలసి వచ్చెను(167

సింహాసనమునకు భావికర్తయగు జేమ్సు కాథొలిక్కు మతమునాఁడై నను దైవాంశవలనఁగాని రాజ్యాధికార యోగ్యతకలుగదనియు, అతఁడే రాజు కావలెననియు నెంచువారు టోరీలనియొక పక్షమువారును, ఆతఁడు ప్రాటెస్టంటు కాకపోవుటచే నాతనికి రాజ్యార్హత లేదని వాదించు వారు విగ్గులని మఱియొకపక్షమువారునుబయలుదేరిజనసామాన్యము రెండుపక్షములుగా విడిపోయెను. ఈకాలమున కాథొలిక్కులవలని భయమువిరివిగా వ్యాపించియుండ్డుట దున1679సం॥ లో చార్లెసుపిలిపించినపార్లమెంటులోవిగ్గులే యధిక సంఖ్య

వార్లై యుండిరి. ఫరాను రాజునకు పేష వ్రాసిన మంత్రిని దొలఁగించియు, సైనికులను బంపివేసియు, నీపార్లమెంటు వారిని బుజ్జగించి వారిని సుముఖులను జేసికొనవలెనని చార్లెసొక యత్నము చేసెను గాని వారి దారికి రానందున నీ సభ ముగించి మఱియొక సభ చేయుఁగా వారును నట్లేయైరి. ఈరెండు సభలును లండనుపట్టణములోఁ జేయఁబడినవి. ఈపౌరులు చాలవఱకు విగ్గులుగనుక యిట్లాయినదని చింతించి, ఆక్స్ఫర్డులో సభ జరుపనుద్దేశించి రాజు మఱియొక పార్లమెంటు సభ నాపట్టణమునఁ జేయఁగా, లండను విగ్గులచ్చటి కాయుధహస్తులై మూగిరి. అందుమీఁద వేఱుపాయము లేక యీసభను గూడ రాజు ముగించెను. (1681) జేమ్సును రాజ్యమునకు రాకుండఁ జేయుటకుఁ బట్టుపట్టిన విగ్గుల బల మధికముగా నుండుటచే రాజుమాటసాగలేదు. జేమ్సును దప్పించిన యెడల, చార్లెసు అనంతరము రాజ్యార్హత్వముఁ గలవా రెవ్వరని స్థిరపఱుచుటలో పార్లమెంటువారికి భిన్నాభిప్రాయములు పుట్టెను. చార్లెసునకు భోగభార్యవలనఁ బుట్టినవిలియము పక్షమునఁ గొందఱును, అతఁడు ధర్మపత్నీసంతానము కాఁడు గనుక చార్లెసు సోదరియగు మేరీపక్షమునఁ గొందఱును, నుండిరి. జేమ్సును దప్పించినయెడల, విమతులప్రాభవ మెక్కువై, వెనుక ప్యూరిటనులనాటి పాట్లుమరల వెలయుఁ గలవని భయపడి కొందఱు విగ్గులు టోరీలయిరి. ఇందునకుఁ దోడుగ రాజును జంపి రాజ్యము స్వాధీనము చేసికొనుటకు కాథోలిక్కులు కుట్రపన్నుచున్నారను కింవదంతిచేఁ గంపితులై విగ్గులనేకులు నిరపరాధులగు కాథోలిక్కుల నురిదీయుచుండుటచే, ప్రజాభిప్రాయము విగ్గులకు విముఖమయ్యెను.

కారణము చెప్పకుండ జనులను గారాగృహమునకంపఁ గూడదనియు, విచారణము లేకుండ ఖయిదీలను ఖయిదులో నుంచఁగూడదనియు మొదటి చార్లెసు కాలమందొక చట్టము పుట్టినదని చెప్పియుంటిమి. ఐన నేదోయొక విధమున మంత్రులు దీనికి విరుద్ధముగాఁ దమయాగ్రహమునకుఁ బాత్రులైనవారిని నిగళబద్ధులఁ జేయుచు వచ్చిరి. ఇందున కపకారము తప్పించుటకై ఖయిదీని

గారాగృహమునకుఁగొనిపోఁబడుటకుఁ బూర్వము జడ్జీలాతని కొకచీటి నియ్యవలెననియు, విచారణమునకు హాజరగుదురని నమ్మతగిన వారిని రిమాండులోనుంచ నక్కఱలేదనియు, ఖయిదీ చీటిని జూపఁగానే జయిలరు ఖయిదీని జడ్జీయెదుట హాజరు పెట్టవలెననియు, విగ్సులొక మహోప కారమైన చట్టమును బుట్టించిరి. ఖయిదీలు చిరకాలము రిమాండులో నుండనక్కఱలేకుండ వెంటనే నేరమువిచారణము జరుగునట్లుకూడ నియమముచేయఁబడెను.

అప్పుడు ఫస్టు పార్లమెంటును ముగించినవెనుక, పూర్వమువలెనే చార్లెసు పాత్రిస్సు రాజువలన ధనముపుచ్చుకొనుచు నాలుగుసంవత్సరములుపార్లమెంటు లేకుండనే కాలముగడపెను. మఱియు, పూర్వపు రాజువలన మునిసిపలు స్వాతంత్ర్యమును బొందినపట్టణముల కట్టిస్వాతంత్ర్యములను దీసివేసి, రాజుతన కిష్టమైనవారిని మునిసిప లుద్యోగములందు నియోగించెను. పూర్వము పార్లమెంటునకు సభ్యులను నియమించుకొనుస్వాతంత్ర్యము పట్టణములలో నసేకుల కుండుచుండెను. తన కనుకూలురైన వారిని పార్లమెంటునకుఁబంపుట కొఱకుఁబడిన కొందఱు సంపన్నులకు మాత్రమట్టు స్వాతంత్ర్యమునునిలిపి, రాజు తక్కిన వారికిలేకుండఁ జేసెను. ఇందుచే విగ్సులను పార్లమెంటులో లేకుండఁజేయుటకు చార్లెసుతలపెట్టియేదోయొకదోషస్థాపనముమీఁదవిగ్సులను గారాగృహ బద్ధులఁజేసియు, జుల్మానాలు వేసియు, నురిదీసియు, బాధించుచుండెను.

తమకోరికలలో నొక్కటియుఁ జెల్లలేదని విచారించి,విగ్సులు ముందు చేయవలసిన దేమని యాలోచించుచుండిరి. వెనుక క్రామువెల్లునాయకత్వముక్రిందఁబోరిన సైనికులు కొందఱు విగ్సులవిషాద హేతువును గనుఁగొని. వారికిఁదెలియకుండనే రాజును జేమ్సును మార్గమున నొంటరిగ నున్నప్పుడు తుపాకితోఁ గొట్టిచంపవలెనని యొకకుతంత్రముపన్నిరి. ఈతంత్రమునువిగ్సుల యాలోచనములును, రాజమంత్రుల చెవినిబడఁగా, విగ్సులనురాజద్రోహులని యురిశిక్షల పాలుచేసిరి. (1683)అంతటరాజు1685సం॥లోఁగాలధర్మము నొందినందున నాతని సోదరుఁడుజేమ్సురాజ్యమునకువచ్చెను.

ఈతఁడు రాజ్యముఁ బూనిన నాలుగు మాసములలోనే కొందఱు విగ్గులు బలముతో చార్లెసు యొక్క భోగకాంతా పుత్రుఁడగు విలియము ఇంగ్లాండుపై దాడి వెడలఁగా రాజసేన వానినోడించి, నరికివేసి దేశమంతట నురికంబముల నిలపెట్టి యాతనికి సాయము చేసిన విగ్గులను వేనవేలుగా నురిదీసిరి.

రెండవ జేమ్సు యోగ్యతగాని ప్రజ్ఞగాని లేని కఠినచిత్తుఁడు. తానొక సేనను నిలుపుకొని కాథోలిక్కుల పైఁ జట్టములను రద్దు చేయుటకు సాధనముగా విశేష ద్రవ్యమును బొందవచ్చునను నడియాసతో నాతఁడొక పార్లమెంటు సభను బిలిపించెనుగాని, వారందఱు టోరీలైనను, రాజు కోరిన రెండు విషయములను నంగీకరించనందున వారిని బంపివేసి (1685) మరల పార్లమెంటును బిలువకయే కాలముగడపెను.

నరహత్యాపు నేరమునకు దండింపఁబడినవారిని రాజు చిత్తానుసారము క్షమింప వచ్చునుగదా! ఆవిధముగానే రాజున కిష్టమైన యెక్కొక్క మనుష్యుని చట్టము మీఱినను క్షమింపవచ్చునని యొక స్వతంత్రి మేర్పఱచుకొని పార్లమెంటు లేకుండ, రాజ్యము చేయవలెనని రాజు సమకట్టి తనకనుగుణముగఁ దీఱుమానము చెప్పనలుగురుని జడ్జీలుగా నేర్పఱచుకొనెను. ఇందుమూలముగ కాథోలిక్కుల కుపకారము చేయుటకు రాజొక యుపాయము పన్నెను. రాజకీయోద్యోగస్థులు కాథోలిక్కు మత సిద్ధాంతములకు వ్యతిరేకముగఁ బ్రమాణములు చేయవలెనని రెండవ చార్లెసు కాలములో నేర్పడిన చట్టముల నమలులోనుంచక, కాథోలిక్కులకు విశేషాధికార పదము లీయవలెనని రాజు తలపెట్టి ఆమతస్థులనొకని కుద్యోగమిచ్చి, అతఁడు స్వమత విరుద్ధముగఁ బ్రమాణము చేయుటకు నిరాకరించినందున కాతనిపై నేరము మోపించి పైని చెప్పఁబడిన జడ్జీలయెదుట తీరుమానమునకుఁ దెప్పించెను. ఇచ్ఛ వచ్చినపుడొకానొకని విషయమున శాసనధిక్కారమును రాజు మన్నింపవచ్చునని జడ్జీలు తీర్పు చెప్పిరి. ఈతీర్పు నాధారము చేసికొని, కాథోలిక్కులకనేకుల కుద్యోగములిచ్చియు, కళాశాలలలో గౌరవపదవులందు నిలిపియు, తనయాలోచనసభలో

మంత్రులుగ నియమించుకొనియు, రాజనేక విధముల కాథొలిక్కుల నాద రించెను (1686).

మతాచార్యుల కీచర్యలు రుచించవని రెండవజేమ్సెఱుంగని వాఁడు కాఁడు. అందుచే విమతపక్షమువారిని తనవంకకుఁ గూడఁ గట్టుకొనఁ దలంపుతో కాథొలిక్కులును విమతులునుగూడ స్వేష్టానుసారముగ బహిరంగముగను, స్వగృహములందును నీశ్వరారాధనముఁ జేసికొన వచ్చునని యొకసమాన శాసనమును జేసెను (1687). దేశచారిత్రమందు స్థిరపడియున్న చట్టములని ట్లుకారణముగ నిరసించుటకు రాజున కధికారముగలదా యని జనులునిశ్చేష్టులైరి. ఒక్కొకతరుణమందుఁ జట్టముల నమలుచేయక నిలుపుటకుస్వాతంత్ర్యమును రాజులు చిరకాలమునుండి యనుభవించుచు వచ్చిరని యితిహాసములఁ దడవుచు రాజుతన విపరీతచర్యలను సమర్థించుకొనుచు వచ్చెనుగాని వెనుకటిరాజులిట్లుప్రజల సమ్మతిని బురస్కరించుకొని చట్టములయమలును నిలిపియుండుటయు, ఈరాజట్లుకాక ప్రజాభిప్రాయ విరుద్ధముగ నడచుకొనుటయుఁ దటస్థించుటచే, ఈతని చర్యలంతకంతకు జనద్వేషమునుబుట్టించి చట్టములను మీఱుటకు రాజు స్వతంత్రుఁడు కాఁడని యాబాలగోపాలము నేకవాక్యతగఁ దలఁచునట్లు చేసినవి.

పార్లమెంటు పేరుతలపెట్టకూడదని జేమ్సు మొదట నుద్దేశించినను, కాథొలిక్కులపై నిషిద్ధశాసనములను రద్దుపఱచు చట్టమొకటి పార్లమెంటు పురస్సరముగఁ బుట్టింపవలెనని యాతనికిప్పుడు కోరిక పుట్టెను. అతనికేండ్లుపైఁబడుచున్నందున, తనవెనుక నీచట్టము తిరుగనమలునకు వచ్చి కాథొలిక్కుల బాధించునని యాతనికి భయముపుట్టెను. తన కనుకూలురైన సభ్యులను పార్లమెంటునకుఁ గూడఁగట్టుటకుసాధనముగ, పట్టణములలోను, పల్లెలలోను, నుండు టోరీమేజస్ట్రీలను దొలఁగించి కాథొలిక్కులను విమతమువారిని వారి స్థానమున నెలకొల్పెను. ఇందుచే దేవాంశ సంభూతుఁడగు రాజుమాట కడ్డు చెప్పఁగూడదని వాదించుటోరీల కాతనిపై మొగము మొత్తెను. పాప

మామతమువారైన నీతని కనకూయరు గారైరి. ఆరాధన స్వాతంత్ర్యము తమ కిచ్చి నందునకు వారెంత హర్షించినను, తమతో సమానముగ కాథోలిక్కుల కట్టిస్వాతంత్ర్యము కలుగుటకు వారికిష్టములేదు. ఇంతియేకాక రాజుపై ద్వేషించియున్న టోరీలును విగ్గులును విమతపక్షమువారిపల నే ప్రాకెట్టంటులే యగుటచే, రాజుతోఁ గలిసి శాసననిరాకరణమున కంగీకరించవలదనియు, రాజుపక్షమునఁ జేరక తమవనా సైదుకొద్దినయెడల, నారాధన స్వాతంత్ర్యము ముందుశాసనరూపమునఁ దామేయిచ్చెదమనియు టోరీలును విగ్గులును గలసి విమతపక్షమువారితో నమ్మఁబలుకుచుండిరి.

ప్రిజలతో విరోధము కూడదని యెన్నిచక్కటలు చెప్పినను రాజు వానినిఁ బెడచెవిని బెట్టెను. మఱియొక మతాంతరసహనశాసనము నొకదానిని బ్రచురించి యారాధనకాలమం దన్నిదేవాలయములందును దానిని జదువు నట్లు రాజుత్తరువు చేసెను. ఇట్లు చదువుటకు నిరాకరించి కొందఱు మతాచార్యులు రాజునకొక విజ్ఞాపనము వ్రాసి, యీశాసనము ధర్మవిరుద్ధమనియు, మనస్ఫూర్తిగా దానిని గౌరవించి యారాధనసమయమునఁ జదువఁజాలమనియు విన్నవించుకొనిరి. పూర్వపు మూఢాభిప్రాయములను విడనాడి విగ్గులవలె నే టోరీలును జట్టములను మీఱినప్పుడు రాజునెడభక్తి యుంచఁ గూడదనితలంచుచుండిరి. ఈవిజ్ఞాపనము వేలకొలఁదిగా ముద్రింపఁబడి దేశమంతటను వెదఁజల్లఁబడినది. రాజద్రోహకరముగ నీవిజ్ఞాపనము వ్రాయఁబడినదని దానినివ్రాసిన మతాచార్యులపై నొకనేరము రాజుగారికోర్టులో విచారింపఁబడెను. న్యాయసభాస్థలి యంతయు జనులతో నూపిరిసలుపక నిండి యుండెను. కాటికిఁ గాళ్లుచాపుకొనియున్న రాజుయొక్క యాగ్రహము కంటె ముందురాఁబోవు పార్లమెంటుయొక్క యాగ్రహమునే పాటిచేసి జడ్జీలు రాజుచేసినమతాంతరసహనశాసనము ధర్మవిరుద్ధమని నిర్ణయించి, విజ్ఞాపనము వ్రాసిన మతాచార్యులు నిర్దోషులని తీరుమానించిరి. ఈ తీరుమానమున కన్నిమతశాఖలవారును నత్యంతసంతుష్టులై జడ్జీలను మిన్నుముట్టఁగొనియాడి యుత్సవములు చేసికొనిరి. (1688) అంతట జేమ్సునకు పుత్రిసంతానముకలి

గెను. జేమ్సు రాచరికమునకు జనులువిసికి స్టూవర్టువంశము వారికి రాజ్యార్హత లేకుండఁ జేయఁదలఁచి, మొదటి చార్లెసుయొక్క దౌహిత్రుఁడగు మూఁడవవిలియమున కాహ్వానపులేఖనంపిరి. ఈలేఖలో విగ్గులును టోరీలును గలిసిరి. ఆకాలమున విదేశరాజులకుఁ గంటకుఁడుగానున్న ఫ్రాన్సు రాజువలన జేమ్సు సుంకము గొనుచుండుటచే, మూఁడవ విలియముయొక్క రాకకు వారుకూడ సహాయపడిరి. విలియము సేనాసమేతుఁడై దేశమునదిగి విగ్గులచేతను టోరీలచేతను స్వాగతము నొందెను. రెండవ జేమ్సు "బ్రతికి యుండిన సుఖములఁబడయవచ్చు" నని తలదాఁచుకొనుటకు ఫ్రాన్సునకుఁ బోయెను.

అప్పుడొక పార్లమెంటు సభ జరిగినది. సింహాసన మనధిష్ఠితముగా స్థిరపఱచి మొదటి చార్లెసుయొక్క కొమార్తెయైన మేరీతోడఁగూడిన మూఁడవ విలియమునకుఁ బట్టాభిషేకము చేసిరి. ఆతరుణమందు పార్లమెంటువారు ప్రజాస్వాతంత్ర్య పత్రికనొకటి లిఖించి, పార్లమెంటుతో నాలోచించకుండ నిరంకుశముగ స్టూవర్టురాజులు రాజ్యము జరుపఁ జేపట్టిన రాజ్యపద్ధతి శాసనవిరుద్ధమనియు, పార్లమెంటుసభ తఱచుగాఁ జరుగుచుండవలెననియు, పార్లమెంటువారియనుమతిలేకుండ రాజుస్థిరముగ సేననిలుపఁగూడదనియు, పన్నులఁ బుచ్చుకొనఁ గూడదనియు, చట్టముల నిరాకరించఁ గూడదనియు, ఉన్న చట్టముల నమలుజరుపక నిలుపుచేయఁ గూడదనియు, మొదలగు రాజధర్మములను నిరూపించి, ఆరాజాచే చట్టము చేయించిరి(1689).

—— :0: ——

అధ్యాయము. 15.

—:o:—

రాజ్యపద్ధతి నిర్ధారణమగుట,

1699–1702

స్టూవర్టు రాజులకాలములోఁ బ్రబలియున్న తగవు నేటి కీస్వాతంత్ర్యపత్రికతో పార్లమెంటున కనుకూలముగను రాజునకు వ్యతిరేకముగను బరిష్కృతమయినది. జానుకాలమునఁ బ్రజాస్వాతంత్ర్య రక్షకముగఁ బుట్టిన చార్టరువలెను, మొదటిచార్లెసు నాటి స్వాతంత్ర్య పత్రికవలెను, ఇది ప్రజలకు మిక్కిలి సంరక్షకమయినది. దీనివలన రాజకుటుంబమువారికి పరంపరముగావచ్చు వారసత్వ క్రమముకూడ మారిపోయినది. పార్లమెంటువారిచ్చిన యధికారమే యాధారముగా నేలవలసిన మూఁడవ విలియము మొదలుగాఁగలముందు రానున్న ప్రభువులు వైనాంశవలన రాజపదవికి వచ్చినామనియు, అందుచే పార్లమెంటువారును వారిచట్టములును మమ్ము నిరోధింపఁ జాలవనియుఁ జెప్పుకొనుచుఁ దమమాట కడ్డములేకుండ వ్యవహరించుట కవకాశము తప్పిపోయినది. రాజపదవిని పావనముగాఁ జూచు టోరీల కీకారణముచేతనే ముందువచ్చు రాజులయెడ భక్త్యతిశయము లేకపోయెను. పార్లమెంటువారివలన నియమింపఁబడిన రాజులయెడ వాదరాతిశయముగల విగ్గులింతటినుండి ప్రముఖులై రాజునం దధికారమునామమాత్రమునిలఁబెట్టి పార్లమెంటుమూలమునఁ దామే రాజరికము నడపించిరి. రాజే సర్వాధికారిగను పార్లమెంటువారు రాజుయొక్క నిరంకుశ చరిత్రనడ్డుపెట్టు నుపదేశకులుగను నింతవఱకు నెగడిన పూర్వపు రాజ్యపద్ధతి మారిపోయెను. పార్లమెంటు ముఖమున ప్రజా ప్రతినిధులే సర్వాధికారులయి యేలగలిగిన దినములు ప్రారంభమైనవి.

ఇట్టి మార్పునకుఁ దోడుపడి విలియమునకు రాజ్యమొసఁగిన వారిలో గొందఱు (Dissenters) విమత పక్షమువారుండిరి. అందుచే వెనుక రెండవచార్లెసు కాలములో వీరికి బాధకముగ వెలసినప్రతిబంధక శాసనములను రద్దుపఱచి వారికారాధన స్వాతంత్ర్య మిచ్చు తరుణము వచ్చినది. అందుచే విమతులకందఱకు నారాధన స్వాతంత్ర్యము నొసఁగి వారు ప్రత్యేకముగ నాలయముల నిర్మించుకొనుటకంగీకరించుచు మతాంతర సహన శాసనమను పేర 1689సం॥లో నొకచట్టము చేయఁబడెను. ఇంతమాత్రముచేత విమతులు రాజసమ్మతమైన మతము నవలంబించిన వారితో సమానస్థితికివచ్చి నట్లు తలఁపఁగూడదు. వారిపలె విమతులు రాజకీయోద్యోగార్హులు కారు. దేవాలయమందాచార్య పదవికిఁ బనికిరారు. ఈలోపము సవరణమగుటకు నేఁడాదిగా నూటయేఁబది సంవత్సరములు పట్టినది.

ప్రాన్సు దేశమునకుఁ బ్రవాసము వెళ్లిన జేమ్సునెడఁ గొందఱు మతాచార్యులు భక్తియుక్తులయి యుండిరి, అందుచే విలియము పట్లను, అతనిరాణియగు మేరీవిషయమునను, రాజభక్తితో వర్తించెదమని యందఱు మతాచార్యులును బ్రమాణములు చేయవలెననియు, అందున కొడఁబడనివారాచార్యపదవిని వదలు కొనవలెననియు నొకచట్టము చేయఁబడెను(1689). ఇట్టి ప్రమాణమున కంగీకరింపక 400 మంది యాచార్యత్వమునకుఁ దిలోదకములు విడిచి పెట్టిరి. ఫ్రాన్సు రాజును సేనతో దేశమునకుఁ బిలిపించి విలియమునోడించి జేమ్సునకు నష్టరాజ్యము నిప్పించవలెనని తంత్రములు పన్ను వారి తెగ యొకటి తలయెత్తినది. యీ యుప్వరసంఖ్య ప్రబలలేదు గాని, పెక్కు కుట్రలు పన్ని దొరతనమువారికిఁ గొన్ని వత్సరములవఱకు వీరుకొంత యాందోళనము కలుగఁ జేసిరి.

పార్లమెంటువారి ప్రాముఖ్యతను బలపఱచు రెండు క్రొత్త పద్ధతులు బయలుదేరినవి. దొరతనమునకంపకమను శిరోభూషణము వంటివారు గనుక వెనుకటి రాజులు దివాణ ప్రమాన్యములవలనవచ్చునాదాయమును, పార్లమెంటువా

రిచ్చుధనమును తమకుతోఁచినరీతిని వెచ్చించుచుండిరి. రాజుకోరుధనమును పార్లమెంటువారిచ్చిన నిచ్చువచ్చును; లేకున్న మానవచ్చును గాని, ఇచ్చిన సొమ్మును వ్యయపఱచువిషయమున వారికి జోక్యమెన్నఁడును లేదు. రాజ్యాంగములలో దీనికింత ద్రవ్యము వ్యయపెట్టవలెనని నియమించుచు రాజునకుద్రవ్యమిచ్చెడు నాచారము నూతనముగా 1688సం॥లో పార్లమెంటువారు ప్రారంభించిరి. రాజునకు 1200000 సవరనులిచ్చి, అందు సగము సివిలధికారుల నిమిత్తమును, తక్కిన సగము మిలిటరీ యుద్యోగస్థుల నిమిత్తమును, వెచ్చింపవలెనని నియమించిరి. నానాఁటికీ యాచారమును బలము చేయుచు రాగా రాగా, ఇప్పుడు కామనుశాఖవారు దొరతనమువారికి బాపతున కెంత వెచ్చించవలెనో నిర్ధారణము చేయుచున్నారు. పూర్వము, ఎగుమతిదిగుమతిసరకులమీఁదఁ గట్టఁబడు పన్ను రాజునకు యావజ్జీవము నొసఁగుచు వచ్చిరి. ఈ పార్లమెంటువారట్లు కాక నాలుగు సంవత్సరములకు మాత్రమీ పన్ను విలియమునకిచ్చిరి. ఈ యాచారము వలన దివాణమంతయు ధనవిషయమున కామనుశాఖవారి చేతిలోనికి వచ్చినది. దివాణపుసొమ్ము విషయమున కామనులే సర్వాధికారులైరి.

మీరు మొదలుపెట్టిన రెండవ యాచారము మిలటరీ నేరములను గురించి పైన వివరించిన స్వాతంత్ర్య పత్రికనుబట్టి, పార్లమెంటుయొక్క యంగీకారము పొందకుండ రాజు స్థిరముగా సేననుంచుకొనఁగూడదని యేర్పడియున్నది. దేశరక్షకసే… లేకుండఁ జేయుటయే దీని ముఖ్యోద్దేశము. ఈ సేనయే మొదటి చార్లె… బ్రాణగొడ్డమై ప్రజాప్రభుత్వము తెచ్చిపెట్టినదని టోరీలకును, దీనిచే… రమున రెండవ జేమ్సు నిరంకుశముగ నేలఁబలపెట్టఁగలిగినాఁడని విగ్గులకును, ఈ రక్షక సేనను రాజు నిలుపుకొనుట కిష్టము లేకపోయెను. దేశముమీఁదికి యుద్ధము వచ్చిన యెడలఁ గాపాడుకొనుటకుఁ బ్రతిమండలమందునను కట్టుబడి బంటులే చాలునని వీరియభిప్రాయము. ఆ కాలపు రాజులలో ఫ్రాన్సు రాజునకు లోకవిఖ్యాతమై యుద్ధనైపుణ్యము గల సేన గలిగియుండెను. అట్టి బలియునితో నాంగ్లదేశమునకు యుద్ధము సంప్రాప్తమైనందున సేనను దిరుగ సమకూర్చవలసిన యాదను వచ్చినది. ఈ సేనను యుక్తముగా సమర్థించు

టకుఁదగిన శిక్షాస్మృతియు, దానినమలు జరుపుటకుఁ దగిన న్యాయసభలును, నావశ్యకములైనవి. అట్టిశాసనములు గాని కోర్టులుగాని యిదివఱకు దేశమున లేవు. బంట్లుకొందఱు శత్రుపక్షమునకుఁ దిరిగినప్పుడు రెండవజేమ్సు వారి నురి దీయించెను. నిజమునుబట్టి చూచినయెడల నీదండనము శాసనవిరుద్ధమని చెప్పక తప్పదు. అందుచే సేనలో 1689సం॥లోఁ దిరుగఁబాటుజరిగినప్పుడు వారి దండనార్థ మొకచట్టము చేయఁబడి యొకసంవత్సరముమాత్ర మమలులో నుంచఁబడెను. అంతటితో నవసరముతీరనందున మఱియొక వత్సరము వఱకు గడువు పెంచవలసి వచ్చినది. మొదటరక్షకసైన్య మగత్యము లేదనియు, అగత్యమున్నట్టు తోఁచినవెనుక దానిని తమయాధిపత్యము క్రిందనే యుంచుకోవలెననియు, పార్లమెంటువా రనుకొనుట చేతనే సేనాప్రవర్తకశాసనము స్థిరముగాఁబుట్టలేదు. ఇట్టిశాసన మొకటి యిటీవల 1881 సం॥లోఁ బుట్టినదిగాని దానికిని ప్రతివత్సరమును నాయువు పోయవలసి వచ్చెను. అట్లు పునరుజ్జీవితముచేయనియెడల శత్రుపక్షము పట్టినబంటును కంట్రాక్టుమీరినందునకు సామాన్యులను దండించినట్లు దండింపవలెనుగాని వేఱుసాధనములేదు. సేనానాయకుని బంటు కొట్టినయెడల దెబ్బలాట నేరమునకు విధింపవలసిన దండనమే బంటునకును విధింపవలెను. ఇట్లుసాంవత్సరిక శిక్షాస్మృతులవలన దివాణపు సిబ్బంది మీఁద గూడ పార్లమెంటువారే యధికారము చేత నుంచుకొనఁగలిగిరి.

విలియము రాజ్యమునకు వచ్చుటకు స్కాటులును, ఐర్లండువారును నిరాక్షేపముగ నంగీకరించిన వారు కారు. 1688-9లలో స్కాట్లండును ఇంగ్లాండును వేర్వేఱు రాజ్యములే. రెండింటికిని రాజుమాత్ర మొక్కఁడు. కాఁబట్టి రెండవజేమ్సును ఆంగ్లసింహాసనమునుండి తొలగించిన మాత్రమున స్కాట్లండు రాజ్యమునకుఁగూడ వాతఁడు నీరువదలనక్కఱలేదు. ఇంగ్లాండు దేశమువారవలంబించిన మార్గమును స్కాటులామోదించిన నామోదింపవచ్చును, నిరాకరించిన నిరాకరించవచ్చును కాని, స్టూవర్టు రాజులయెడ స్కాటు లనుకూలురు కారు. వారిమతమునకు వారినివిడిచిపెట్టక వారిమతవ్యవహారముల మార్పులను దెచ్చి పెట్టుటకుఁ బ్రయత్నముచేసియు, కఠినములైనచట్టములను జేసియు,

ననేక విధముల స్వాతంత్ర్యములు ప్రజాభిమానమును సంపాదించుకొనిరి. అందుచే స్కాట లండులని కలిపి వదలినవని స్కాట్లండు లత్యంత సంతసములో రాజ్యభారము బూనుమని విలియమునకు స్వాగతమిచ్చిరి. ఆంగ్లేయులవలెనే వీరును స్వాతంత్ర్యార్థపత్ర ము నొకదానిని వ్రాసి, స్కాట్లండునందుండు పరిపూర్ణదేశాధిపత్యము ప్రభా రమువు రాజునకుండఁగూడదనియు, పార్లమెంటువారిచ్చిన యధికారమే రాజ పదవికాధారము గాఁగొని విలియము రాజ్యము చేయునట్లును, అతనివలన నంగీకారమును గొని యొప్పిసికొని బట్టుగ గట్టిరి

ఇట్లుండ రెండవజేమ్సుపక్షమున నక్షిణభాగమునందలి పోరాడిన స్కాటులు లేరనుకొనఁగూడదు. అట్టివారందరును ముందు రెండవజేమ్సు పక్షమున యుద్ధము చేసి 1690సం॥లో నోడిపోయిరి. వారినడఁచుటకు కొండ దుర్గములు కట్టఁబడెను.

ఐర్లాండునందట్లు కాక, ఆదేశము వారు రెండవ జేమ్సువలెనే కాథో లిక్కు మతస్థులగుటవలన నాతని రాజరికమే ప్రొటెస్టెంటుమతము వాఁడగు విలియమురాజరికముకంటె ననుకూలముగ నుండునని తలఁచి, ఈ క్రొత్త రాజునకు దేశము స్వాధీనము కాకుండఁ జేయుటకు మూఁడు సంవత్సరము లెడతెగని యుద్ధము చేసి, తమయిష్టానుసార మీశ్వరారాధనము చేసికొను టకును విలియమంగీకరించునట్లును, జేమ్సుయొక్క యేలుబడిలో రాజరికమున సంపాదించుకొన్న మాన్యములనుభవించునట్లును 1691 సం॥న సంధి చే సికొనిరి. స్కాట్లండునకువలెనే యైర్లాండునకును ప్రత్యేక పార్లమెంటు గలదు. కాని ఆదేశపు పార్లమెంటునకువలె నైరిషుపార్లమెంటునకు స్వతంత్రముగ వ్యవహరించు నధికారములేదు. ఈపార్లమెంటులో ప్రొటెస్టెంటు లధికమై కాథోలిక్కుల విద్యార్థులు స్వదేశమందుఁ గాని విదేశమందుఁగాని విద్యనే ర్చుకోఁగూడదనియుఁ వారుభూవసతుల సంపాదింపఁగూడదనియు, పార్ల మెంటునకుసభ్యులను నియమించుకొనఁగూడదనియు నాయుధముల నుంచు కోఁగూడదనియు, ప్రొటెస్టెంటుకన్యలను వివాహమాడిరేని మాన్యభూము లుంచుకొనఁగూడదనియు, మొదలగు క్రూరశాసనములను జేసిరి. ఇందుచే

విలియమురాజు పాలనకాలములో జనబాహుళ్యమున కనిష్టదాయక మయినది

ఇంగ్లాండునకు రాకపూర్వము విలియముహాలండుదేశమునకు రాజు. ఆదేశమునకును ఫ్రాన్సునకును బద్ధవైరమున్నదని వాచకులకు వేఱుగఁజెప్ప నక్కఱలేదు. ఫ్రాన్సురాజు యుద్ధవిద్యయందారితేరిన పదాతిబలగమును వ్యూహనైపుణ్యముగల సైన్యాధినాయకులను సంపాదించుకొని, జర్మనీ, స్పానియా, హాలండు దేశములమీఁదికి దాడివెడలుచుండుటయు, రెండవ జేమ్సు దుర్బలుఁడై యాతనితో స్నేహముగనుండుటయు, విలియమునకుఁ గంటకముగనుండి, ఆరాజు బలమడిగింప బద్ధకంకణుఁడై రెండవజేమ్సురాజు గానున్నంతకాలము తనపూనిక నెఱవేఱదని యూహించి, ఆంగ్లరాజపదవికి సమ్మతించెను. ఫ్రాన్సురాజు గర్వాపహారము నకై జర్మనులును స్పానియులును హాలండువారును చేసికొన్న సమాఖ్యసంఘములో నాంగ్లేయులకూడ చేర్చుకొను టకు కావలయునని ప్రయత్నించెను. [illegible] సమయమున ఫ్రాన్సు రాజు రెండవజేమ్సు పక్షమునవలంబించి [illegible] ప్రయత్నములు చేసెను. ఆసమయమున విలియము [illegible] వెంటనే ఫ్రాన్సుతోడ నాంగ్లదేశమునకు ఘోరయుద్ధము సంప్రాప్తమయ్యెను. ఈయుద్ధములో నాంగ్లేయులు మొదట్లోనను చెప్పఁదగిన లెక్కలేనన్ని ధనము వ్యయపెట్టి సామంతదేశమును, జగదేకవీరులను ప్రఖ్యాతిని సంపాదించుకొనిరి. ఈయుద్ధము వారు గర్వముచేఁ గాల్దువ్వి కొనితెచ్చుకొన్నది కాదు. యుద్ధము చేసి స్వాతంత్ర్యములబలని గోలుడిపి స్వాతంత్ర్యమునకు గడించుకొన్నట్టిదో, రెండవ జేమ్సును రాజుగా నంగీకరించి నిరంకుశాధికారము నకు లొంగియుండుటో, నిర్ణ యించుకొనవలసివచ్చి [illegible] ముగ వారీయుద్ధమునకు భిక్షువులు కావలసివచ్చినది. ఈయుద్ధము 1689 సం॥ మొదలు 1697 సం॥ వఱకును జరిగినది. 1697లో ఫ్రాన్సురాజు విలియముతో సఖ్యము చేసికొని రెండవజేమ్సు పక్షమున నికపోరాడననియు, విలియమును,

ఆంగ్లరాజుగా నంగీకరించెదనని యు నొడంబడెను. ఈసంధివలన రెండవజేమ్సు వలని పీడ దేశమునకు వదలినది.

విలియము తనమాటపూర్తిగాఁ దీర్చివేయలేఁడను ధైర్యముతో పార్లమెంటువారనేకశాసనముల నీతనికాలమునఁ జేయించిరి. పైనివివరించిన ట్లనేక విధముల రాజ్యప్రవర్తకత్వవిషయమున శాసనులే ముఖ్యాధికారులై యేర్పడినందున, పార్లమెంటులేకుండ రాజుదేశము నేలునేమో యని భయపడుట కవకాశము తప్పిపోయినది. ఎవను దనకిష్టమైన పార్లమెంటువారిని చేర్చుకొని, ఆపార్లమెంటు వారియెడఁ బ్రియలకనురాగముని [illegible] పోయినను [illegible] ప్రకారము నేలెనో యని భయము కలిగినది. అట్లు చేయుట కవకాశములేకుండఁ జేయవలెనని యూహించి, [illegible] పార్లమెంటు [illegible] మొదటి సభ జరిగినది [illegible] పై [illegible] పార్లమెంటే లేకుండ [illegible] చేయబడెను (1694).

[illegible] ఆలోచించియు, [illegible] ములందు [illegible] లను గుర్తించియు, [illegible] ప్రాంచు వార్తాపత్రికలుండవలెను. కాని, [illegible] కలిగియుండుటకు రాజు లింతవఱకు [illegible] వారు కారు. [illegible] మొదటిచార్లెసు మొదలుగాగల [illegible] రాజులును, [illegible] వర్తలను, [illegible] రెండవ చార్లెసు [illegible] 1679 [illegible] 1695 [illegible] 1692 [illegible] 1693 [illegible] బోయియుండు లేక [illegible] నాటినుండియు [illegible] కరము

నిర్వహించు సివిల్ చట్టములెప్పటి అధికారికి కలము యొక్క విశృంఖలమార్గమును నిరోధించు సాధనములేదు. దొరతనమువారి చర్యలను విమర్శించి నిందించు వ్రాతలు దొరతనముయొక్క పరువునకు భంగము తేగలవుగనుక సివిల్ చట్టము క్రింద దోషములగుచు చెప్పబడెనుగాని రాజద్రోహపు నేరమగునని నిర్ణయించు చట్టములేదు. అందుచే 1693 సం॥ నాటనుండి వార్తాపత్రికలయందున్న ఖండన శక్తికి ఇదివరకు దొరతనమువారి చర్యలను నడపుకొనవలసివచ్చినది. విలియము తరువాత రాజ్యమునకువచ్చిన అనిరాణికాలములో అనేకులు రాజకీయవిషయములనుగూర్చి గ్రంథములలోను వార్తాపత్రికలలోను వ్రాయుచువచ్చిరి. ఇందుమూలమున క్రమముగా ఇంగ్లండుదేశమునకు రాజ్యతంత్రమందు జనబాహుళ్యము శక్తిప్రదర్శించుకొన నేర్చుకొనెను.

పూర్వము నేరము మోపబడిన వారిని విచారించుటలో జరుగవలసిన చర్యమిక్కిలి న్యాయవిరుద్ధముగనుండెను. ముద్దాయిపై వచ్చినఫిర్యాదుప్రతి విచారణమునకుబూర్వమునకు ఇచ్చెడువారుకారు. ముద్దాయితరఫుసాక్షులను ప్రమాణముచేయించి సర్కారుసాక్షులను విచారించినట్లు విచారణము చేసెడువారు కారు. ముద్దాయితరఫున వాదించుటకు వకీలునుగుదుర్చుకొన నిచ్చెడివారు కారు. రాజద్రోహపు నేరము మోపబడినప్పుడీ నియమములు ముద్దాయీలకు మిక్కిలి అన్యాయకరములుగనుండుచువచ్చినవి. రాజుగారియిష్టమునుగని పెట్టి జడ్జీలుతీర్పు చెప్పచువచ్చిరి. ప్రజ్ఞావంతులగులాయర్లనుగొప్పతనమువారేతమపక్షమునవాదించుటకేర్పరచుకొనుచువచ్చిరి. ఆజువవెడ్వర్డుకాలములో నీనేరమును రుజువుచేయుటకిద్దరుసాక్షులకుం దక్కువ యుండగూడదని శాసనమేర్పడినది. పదునేడవశతాబ్దమందీ నేరమును గుఱించిజరిగినవిచారణముమిక్కిలి యన్యాయముగను దయావిహీనముగను జరిగినది. అందుచే 1695సం॥లో విచారణసంబంధముగానెకొన్ని మార్పులు చెయ్యబడినవి. విచారణప్రారంభమునకుం బూర్వమే ఫిర్యాదునకలును జూరరులపట్టికనకళ్లుముద్దాయీలకియ్యవలెననియు వకీలును నేర్పరచుకొని ముద్దాయీవాదించుకొనవచ్చుననియు, ముద్దాయీ

సాక్షులను బ్రమాణముమీఁద విచారించవచ్చుననియు, నేరముజరిగినదన్న దినమునుండి మూఁడుసంవత్సరములలోపల ఫిర్యాదుదాఖలుకావలెననియు మొదలగు నిబంధనములతో నొకచట్టము చేయఁబడినది.

విలియమును జంపవలెనని యొకకుట్రజరుగుట ప్రజలకుఁదెలిసి, యాతనిని గాపాడునిమిత్తము లార్డులును కామనులును వేలకొలఁదిజనులును నొకసంఘముగ నేర్పడి, రెండవజేమ్సు పక్షమువారి దుష్ప్రయత్నములనుగొనసాగనియ్యకుండుటకును, విలియమున కేదేని యాపదసంభవించినయెడల వారి దుష్టులు శిక్షింపఁబడు కృషి చేయుటకును, ప్రమాణములు చేసికొనియొక పత్రికపై సంతకములు చేసిరి.

విలియము సంతానహీనుఁడు. ఈతనికి రాజ్యమిచ్చినపుడే, ఈతని వెనుక రెండవ జేమ్సుయొక్క కొమారునకు రాజ్యార్హత లేదనియు, విలియము సంతానహీనుఁడైనయెడల నాతనిమఱదలు, ఆనిరాణియు వారి వంశమువారును రాజ్యార్హులనియు స్వాతంత్ర్యపత్రికయందు నిర్ధారణము చేయఁబడినది. ఈరాణికిఁ గూడ సంతానము నిలువనందున, వారి మెతరువాత రాజ్యమునకు రాఁదగినవారిని నిర్ణయించుటకును మఱికొన్ని యితర విషయములను బరిష్కరించుటకును 'సెటిలు మెంటు ఆక్టు' 1701 సం॥ లోఁ జేయఁబడెను. దీనిని బట్టి మొదటి చార్లెసుయొక్క సోదరియగు ఎలిజ బెత్తుకూఁతురు రాణి యగునట్లు స్థిరపఱచఁబడెను. ఇప్పుడు రాజ్యము చేయుచున్న సప్తమ ఎడ్వర్డు ఈమె కేడవ తరమువాఁడు. ఈచట్టములో ననేకములును నితరవిషయములున్నవి. విదేశస్థుఁడికముందు పార్లమెంటు సభ్యుఁడుగా నుండుటకుఁ గాని, జవాణము క్రింద నుద్యోగము చేయుటకుఁగాని యర్హుఁడు కాఁడు. పార్లమెంటువారు నియమించినఁదప్ప, ఇంగ్లాండుతో సంబంధములేని యితర దేశముల పక్షమున రాజు యుద్ధమునకుదిగఁగూడదు. కామనులు నేరము మోపివిచారణమునకు దెచ్చినవాని నేరమును రాజు క్షమించఁగూడదు. ఆంగ్లదేవాలయములకు రాజే యజమాని. అందుచే రెండవజేమ్సువలె రాజు కాథొలిక్కుమతస్థుఁడైన యెడల, ప్రొటె

స్టెంటు మతాభిమానులైన దేశస్థుల కనర్థదాయకమగును. ఇట్టివై పరీత్యమున కవకాశములేకుండఁ జేయుటకు రాజు దేశసమ్మతమైన మతమునంగీకరించిన వాఁడు గావలెనని నియమ మొకటి యేర్పరుపఁబడినందున, నిఁక ముందు రెండవ జేమ్సు వంటి మతాంతరులు వంశపరంపరాధీనముగ రాజ్యార్హులైనను, సింహాసన మునకు వచ్చుట కవకాశము లేదు. రాజు దైవాంశసంభూతుఁడను మూఢాభిప్రాయము నప్పటికి టోరీలలోఁగూడ బలముడిగి శుష్కించినదని దీనిని బట్టి యూహింపఁదగియున్నది.

జీర్ణమైన ప్రివీకౌన్సి లను బున రుద్ధారణము చేయుట కీచట్టములో నొక నిబంధనమున్నది. ప్రివీకౌన్సిలు పూర్వము చక్కఁబెట్టిన రాజకార్యములను యథాప్రకారము నడపించుచుండవలెననియు, ఆసభవారు చేయు తీర్మానముల క్రింద నందలిసభవారు సంతకములు చేయవలెనని యును నిబంధనము నిర్ణయించు చున్నది. ట్యూడరు వంశ రాజుల కాలములోనే కౌన్సిలువారే రాజకార్యము లన్నియుఁ జక్కఁబెట్టుచుండిరి. స్టూవర్టు వంశ రాజులనాఁడు రాజులు కొంప [illegible] [illegible] [illegible] [illegible] మ ముండుటవలన వారి [illegible] [illegible] మంత్రు [illegible] [illegible] కాముకుల కిష్టములేని పనినిగూర్చి రాజు [illegible] కాముకులు దండిం చెదరని భ [illegible] [illegible] మంత్రులు [illegible] లోచనముల నడుప నారం భించిరి. ఇట్టి గోప్యమును బెడఁగొట్టుటకై పైనిచెప్పబడిన నిబంధన మేర్పడి నది. కాని కాముకుల కోర్కె నెఱవేరుట మాత్రము కాలస్థితినిబట్టి దుస్తరము. ఇటీవలి కాలమున దొరతనమందు నిజముగాఁ బని కలుగఁ జేసికొనని నిష్ట మున్నను లేకున్నను, ప్రఖ్యాత పురుషులకు గౌరవ సూచకముగ ప్రివీకౌన్సి లరు బిరుదము రాజుచే నొసగఁబడుచుండెను. అందుచే నే వ్యవహారమైన తీర్మానించ వలసి వచ్చినపుడు ప్రివీకౌన్సిలరులుబహు సంఖ్యగల వారగుట వలన

వెనువెంటపని జరుగ నాటంకము గలుగుచు వచ్చెను. అందుచేఁ గొంతమంది మంత్రియిగానుండు నగత్యము కలిగెను. వీరు నిరంకుశముగ బ్రవర్తించకుండ ముందు శతాబ్దములోఁ దగకట్టుబాట్లు చేయఁబడెను.

పార్లమెంటులో నర్థభాగమువారైన కామనులే రాజ్యాంగములన్నిటిలో సర్వాధికారులై యుండిరిగదా. అందుచేనీరు లంచ పంచముల కపేక్షించి దుర్జనతలకుదిగకుండఁ గాపాడవలసియున్నది. వీరిచర్యలనువిమర్శించిమందలించుటకు వార్తాపత్రికలైన నంతగా లేవు కొన్ని కొన్ని ప్రదేశములలోని జనులు రాజునకుగాని మంత్రికిగానిలోఁబడిన వారగుటచే సంస్థానముల నుండి వచ్చిన కామనులు వారి యిష్టానుసారముగానే పార్లమెంటులోఁ బని చేయుచు వచ్చిరి. కామనులలో నధికులకు నాయకుఁడై నడపించువానికి పార్లమెంటు సంబంధమునైనయుద్యోగములిచ్చుచునిప్పటివలె ఆ కాలమున నేర్పడలేదు అందుచేమంత్రులకు సహాయకులు పార్లమెంటులో ద్రోహముగా పెరుగుచువచ్చిరి. [illegible] ఈ దురాచారమును [illegible], రా[illegible] క్రింద నుద్యోగములవారును, [illegible] వారును కామనుల సభలోని సభ్యులుగా [illegible] నిబంధన నొకటి చేయఁబడినది ఇది కొంతవరకు క్షేమకరమైనదైనను దివాణములో విశేషోద్యోగములుగలవారికిఁ గూడ కామనుల సభకు వచ్చుట కవకాశము తప్పిపోయెను. అందువలన నొరిలినవారి సంఖ్యలను గుర్తించి ప్రత్యక్షముగాను కామనులకు నోరకక చిక్కుపడవలసివచ్చెను. అందుచేనిబంధనముకొన్నివత్సరములలో మార్పుచేయఁబడి 1706సంవత్సరమునకుఁ బ్రస్తుత మేర్పాటుచేయఁబడిన యుద్యోగములలో నుండువారుతప్ప తక్కినవారు కామనులలోసభ్యులై యుండవచ్చుననియు, దొరతనమువారి క్రిందియుద్యోగమును సభ్యుఁడు గాఁబొందినయెడలఁ బ్రజలకు వానియెడననురాగమున్న పక్షమున వానిని

తిరుగ సభ్యత్వమునకు నిలుచుకొనవలెననియు మఱియొక నిబంధనము చేయఁబడెను. ఈ నిబంధనమే నేటివఱకు అమలులోనున్నది.

ఈ యాక్టువలనఁ దెచ్చిపెట్టఁబడిన మఱియొక నిబంధనమువలన జడ్జీలు యావజ్జీవమును లేక సరిగాఁ ప్రవర్తించినంతకాలము, నుద్యోగము చేయవచ్చునని యు, వారి జీతములింతయని నిర్ధారణము కావలెననియు, లార్డులును కామనులును గూడ కలిసికాని వారిని యుద్యోగమునుండి తప్పించఁ గూడదనియు విధింపఁబడెను. అందుచేఁ దమయిష్టానుసారము తీర్పు చెప్పుఁడని స్టూవర్టు వంశరాజులు జడ్జీలను నిర్బంధించినట్లిక్కాలమున రాజు నిర్బంధించుటకవకాశము లేదు. ఈ నిబంధనమువలన జడ్జీలు నిర్భయముగ న్యాయనిర్ణయము చేయుచు ప్రపంచమందంతట గౌరవార్హులైరి.

పార్లమెంటు సభలమూలమునఁ ప్రజలు తెలియఁజేసిన ప్రకారము రాజు కట్టుపడి నడచుకొనవలెనని నేటికి రాజనీతి స్థిరపడెను. ఆంగ్లరాజ్యపద్ధతి రాజపూర్వక ప్రజాపరిపాలన పద్ధతి యని చెప్పవచ్చును. రాజునకు కీర్తియు, బిరుదులును, దక్కువలేదు. పూర్వపు రాజులలో నగ్రగణ్యులగువారు చట్టములకు మించి సాగించిన యధికారవిశేషములు నామమాత్రములై నిల్చియున్నవి. ఆతఁడింకను మతవ్యవహారములందును, రాజకార్యపరిష్కారమందును, న్యాయాధికారమునందును, నీటిమీఁదను మెట్టమీఁదను రక్షక సేనానాయకత్వమునందును, అద్వితీయశిఖామణియే. కాని యీ వ్యవహారములన్నిటియందును కామనులచేతను, వారు నమ్మి నియమించిన మంత్రులచేతను నిర్ణయింపఁబడిన మార్గము మీఱకుండ రాజు నడచుకొనవలసినవాఁడయ్యెను.

అంతట రెండవజేమ్సు కాలధర్మము నొందినందున 1701సం॥ ఫ్రాన్సు దేశరాజు తన కొమారుని జేమ్సుయుడ్వర్డును ఆంగ్లదేశాధిపుఁడని ప్రకటనము సేయ నారంభించెను. ఫ్రాన్సురాజు జేసిన ప్రకటనమునకు నాంగ్లజనులొక్క పెట్టున మిక్కిలిమీఱిన క్రోధావేశముతో ఫ్రాన్సుమీఁదికి యుద్ధమున కాయత్తపడుచుండఁగా 1702 సం॥ లో విలియము కీర్తిశేషుఁడయ్యెను.

అధ్యాయము. 16.

రాజ్యపద్ధతి నిర్ణయమగుట. ఆనీరాణి, మొదటిజార్జి.

1702–1727

ఆంగ్లజనులు ఫ్రాన్సుతోడియుద్ధమున కాయత్తపడుచుండిరని పూర్వాధ్యాయమున వ్రాసియుంటిమి. ఆకాలమున స్పానియాదేశాధీశుఁడు సంతానహీనుఁడై చనిపోయినందున ఫ్రాన్సుదేశపు యువరాజొకవంకను ఆస్ట్రియాదేశప్రభువొకవంకను స్పానియా రాజ్యమునకు వారసులమని వాదులాడుచుండిరి. ఇటలీలోఁ గొంతభాగమును, జర్మనీలోఁ గొంతభాగమును, అమెరికాదేశమునకుఁ దూర్పుదిశను గొన్నిదీవులును, స్పానియాదేశమునకు సామంతదేశములుగానుండెను. ఇంతవిశేషరాజ్య మిదివఱకే విస్తరించియున్న ఫ్రాన్సురాజ్యమునకుఁ గలిసినచో, ఫ్రాన్సురాజు మర్త్యుఁడై యితరరాజులను మననీయఁడని భయపడి, ఆస్ట్రియాప్రభువునకు సాహాయ్యపడి యుద్ధములో ఫ్రాన్సురాజుతోఁ బోరుటకై రోపాదేశములోని యితరరాజులందఱు నాలోచించుచుండిరి. మూఁడవవిలియముకూడ ఫ్రాన్సురాజుగర్వ మడఁచుటకే యీయుద్ధమునఁ బనిఁ బుచ్చుకొనుట కుద్యమించియుండ, నంతట రెండవజేమ్సు కాలధర్మము నొందుటయు, జనాభిప్రాయమునకు వ్యతిరేకముగ నాతనికొమారునకాంగ్లసింహాసనమునఁ బట్టముగట్టి యాటంకపుష్టూవర్టుల ప్రభుత్వము తెచ్చిపెట్టవలెనని ఫ్రాన్సురాజు తలపెట్టియు, స్టూవర్టు పెనుభూతమును మారణహోమము చేయుటకయి పరిజలేక వాక్యముగా యుద్ధమునకు సన్నద్ధులగుటయుఁ దటస్థించెను. దైవవశమున వీరాధిపుఁడగు విలియమీ మహాత్తరతరుణమున స్వర్గస్థుఁడైనను, ఆంగ్లవీరశిఖామణు లీయుద్ధమునఁ దమకును దేశమునకును జగత్ప్రసిద్ధముగ యశోవర్ధనులై యౌరోపాఖండములో నద్వితీయప్రఖ్యాతిని సంపాదించిరి. ఆంగ్లవీరులలో ధీరోదాత్తుఁడు మార్లబరోడ్యూకు జర్మనీ, స్పానియా, మధ్యధరానముద్రము, అమెరికా— ఇట్లనేకప్రదేశములలో నేకకాలమున యుద్ధము

చేయవలసివచ్చెను. జర్మను దేశములో ముమ్మరముగా యుద్ధము జరిగెను. అచ్చట ఫ్రాన్సు నెదిరించి పోరిన ఆంగ్ల, ఒలందు, జర్మనులాదిగాగల వరూధినీబృందము లకు మార్ల్బరో ముఖ్యనాయకుఁడు. యుద్ధము ప్రారంభమైన రెండు సంవత్సరముల వఱకుఁ బేరెత్తి చెప్పఁదగిన వీరచరిత్రములు జరుగలేదుగాని జర్మనీలో 'బ్లెను హేము' అను పేరి దేశమందు జరిగిన మహాయుద్ధములో (1704) ఫ్రాన్సురాజు శిఖపుచ్ఛ్రమువంచి నూతనిసైన్యములో రెండువంతులను యమునివాత వేసి మార్ల్ బరో శాశ్వతకీర్తిని సంపాదించెను. ఈతరుణమందే మఱియొక మహావీరుఁడు స్పానియాతీరమున షికారుచేయుచు నా ప్రాంతముల రేవుపట్టణములకు నాయకమణియని చెప్పఁదగిన జిబ్రాల్టరుపట్టణమును స్వాధీనపఱచుకొనెను. జర్మనుప్రాంతములందే మార్ల్ బరో మఱిమూఁడుయుద్ధములలో విజయుఁడైనందుకు జర్మనీనుండి [illegible] వారిని వెడలించి, ఫ్రాన్సుయొక్క యుద్ధపుపరవసమునుడిగించి [illegible] మహా[illegible] నాయకుల యుగుగులు వాపెను. అట [illegible] మార్ల్ బరో [illegible] ముఁడు [illegible] వారంతా [illegible] 1713 [illegible] సంధి [illegible] వారైరి.

[illegible] రాజ్యము [illegible] విక్రాంతి [illegible] కాలములో [illegible] బలపడి అధికార మంతయుఁ దమస్వాధీనము [illegible] దగవులాడుచునచ్చిరి. ఈకాలము [illegible] వారిరై [illegible] కంటె [illegible] నుండవలెనని కోరినవారు కారు. మతవ్యవహారము లందు భిన్నాభిప్రాయులై దేశసామాన్యమతము నంగీకరించిన వారి సే యుద్యోగములయందుంచి విమతులను వానినుండి బహిష్కారము చేయవలెనని టోరీలును, ప్రాటెస్టంటు లగువారందఱును, సమాన స్వాతంత్ర్యముల ననుభవించునట్లు చట్టముల నడపవలెనని విగ్గులును, బట్టుదలగలవారై యుండిరి.

మొదటి రెండు సంవత్సరములు టోరీలప్రాభవ మెక్కువగనుండుటచేఁ దమ కోర్కెదీర నొకచట్టము చేయఁ బాటుపడిరిగాని పార్లమెంటులోని లార్డులు విగ్గులగుటవలన నీచట్టము నవుబరిటీలోనే సందుగొట్టెను. పిమ్మట ఫ్రాన్సుతోడి యుద్ధము బలమగుటచేతను, ఆయుద్ధములో విగ్గులపక్షమువాడగు మార్ల్‌బరో ప్రముఖుడగుటచేతను విగ్గులే పార్లమెంటులో బలపడిరి. ఈకాలమున ఘనులును సంపన్నులును నగు భూస్వాములును, ఐశ్వర్యవంతులగు వర్తకులును, విమతులును, విగ్గులపక్షముననుండిరి. యువకులగు భూస్వాములును, సామాన్యమతాచార్యులును, పేదలగు పెక్కండ్రు జనులు టోరీలపక్షముననుండిరి. లెక్కకు విగ్గులు తక్కువవారే కాని, ఆంగ్లదేశమందలి ధనిక బాహుళ్యమును ప్రజ్ఞావంతులును విగ్గులవంక నే యుండుటచేత నుండు రాజ్యమ్మునకు వచ్చిన యిద్దరు జార్జిలకాలములోను విగ్గులే రాజ్యము నేలిరి.

ఇంగ్లాండు స్కాట్లండును నేకమగుటచే [illegible] పార్లమెంటును నిర్మించిన 'యూనియను అక్టు' [illegible] ప్రస్తావింప [illegible] కాఁజా [illegible] స్కాట్లండును [illegible] నొక్కడా నే [illegible] గాని, [illegible] అంగీకరింప [illegible] మాట చెల్లించుకొనలేని వారైరి. [illegible] రాగా నే పార్లమెంటులో విషయదీయఁబడెను ఆంగ్లపార్లమెంటులో ప్రతినిధులధికముగ నుండుటచే వారు దురాశగలవారై స్కాట్లండునుండి యింగ్లాండునకు నెగుమతియగు సరకులమీఁద దుర్భరములైన పన్నులు కట్టించియు, నితరదేశములందు ఇంగ్లాండునకు సామంతభూములుగానున్న ప్రదేశములలో స్కాటులు వర్తకము చేసికొనఁగూడదనియు, స్కాట్లండులోఁ బండించియు, చేయఁబడినట్టియు వస్తువులే కాని యితరదేశములనుండి స్కాటులు ఖరీదు చేసిన వస్తువుల నింగ్లాండునకుఁ దేఁగూడదనియు మొదలగుచట్టములను వాణిజ్యమును

జంపివేయ నాలోచించి స్వలాభమును గాపాడుకొన మొదలుపెట్టిరి. ఈ కారణముచే నాంగ్లేయులుచేయు నన్యాయమును గుర్తించి స్కాటులు మొఱపెట్టుకొనఁగా, స్కాటులఁ బాధలనుఁ దొలఁగించి యాంగ్లేయులతో సమానస్వాతంత్ర్యములియ్యక తప్పదని వేమలకుఁ దోఁచి, విలియమును బ్రోత్సాహపఱచఁగా, రెండుజాతులవారి నేకముచేయు నుపాయముల నాలోచింపుఁడని పార్లమెంటువారికి సందేశముఁ బంపెను. అతఁడంతటితోఁ జనిపోయినందున దమగతిఁ జూచువారు లేక స్కాటులు పార్లమెంటువారు మతవిషయమునను, వాణిజ్య విషయమునను, ఆంగ్లేయులతో సమముగ స్కాటులకు స్వాతంత్ర్య మియ్యనియెడల, ఆనిరాణితరువాత నాంగ్లేయరాజ్యమునకు వచ్చినరాజు స్కాట్లండునకు రాజుగా నుండఁగూడదని 1703-1704 సం॥లో నొకచట్టము చేసికొనిరి. ఇట్లు స్కాట్లండు విడిపోయినయెడల ఫ్రాన్సురాజు చేతిలోఁబడి యాదేశ మింగ్లాండునకు వెన్నుపోటు కాఁగలదని యింగ్లీషువారు భయపడి యుభయులను గలుపు కమీషనరుల నేర్పఱచుటకు రాణికి పార్లమెంటువా రధికార మిచ్చిరి. ఆంగ్లేయులు ముప్పదియొక్కరును, స్కాటులు ముప్పదియొక్కరును, గలిసిన యొకయూనియను యేర్పఱచఁబడెను. ఇంగ్లాండును స్కాట్లండును గలసి యొకరాజ్యముగ నేర్పడవలెననియు, దానికి 'గ్రేట్‌బ్రిటను' అను వ్యవహారనామ ముండవలెననియు, వెనుక వేఱుగానున్న రెండుజండాలను దీసివేసి రెండుదేశములకు నొకజెండా నిలుపవలెననియు, రెంటికి నొకటే పార్లమెంటుండవలెననియు, ఈపార్లమెంటులో స్కాటులు లార్డులలోఁ బదునాఱుగురును కామనులలో నలువదియైదుగురు నుండవలెననియు, దొరతనమువా రిచ్చవచ్చినట్లు బిరుదులిచ్చి లార్డులను వృద్ధిచేయఁగూడదనియు, దేశమందున్న ఘనులనుండి లార్డులను స్కాటులే నియమించుకొనవలెననియు, ఈయూనియను సమాఖ్యలోని ముఖ్య నిబంధనములు. స్కాటులకున్న దివాణపుబుణము నాంగ్లేయులు దీర్చివేసిరి. ఇంగ్లాండువలన 200000 సవరనుల నేలపన్ను వచ్చినయెడల స్కాట్లండు 48000 సవరనులు నేలపన్ను చెల్లించవలెను. ఇదివఱకు కమములలోనున్న చట్టములే స్కాట్లండులో నడుపఁబడవలెను. ఇదివఱకున్న కోర్టులే యికముందును

మాండవలెను. స్కాట్లాండులో నిజమతముగు కిరుకుండుగులు మార్చబడకుండ స్కాచువారి పార్లమెంటువారును, ఆంగ్లేయమతస్థుల పాలనయు యథాప్రకారముండు నట్లాంగ్లేయ పార్లమెంటువారును వేర్వేరు శాసనములను జేసికొనిరి. ఈ షరతులను పైని వ్రాసిన ప్రకారముగ నమోదుచేసి రెండు సంయుక్త పరిపాలనసభవారు నిర్ణయించిరి. (1707).

ఈ సంధివలన స్కాటులకు గాని, ఆంగ్లేయులకు గాని, ఐర్లండువారికి గాని నష్టము లేదు గాని యుండు రెండు దేశములకును దీనివలన క్షేమమే కలిగెను. స్కాటులు ఇంగ్లాండునుండి విడిపోయి స్వతంత్రులై యుండి యుద్ధములను తెచ్చిపెట్టుకొని మునుపటి మార్గమును విడిచి ఆంగ్లేయులతో సమాన హక్కులతో వ్యాపారము చేసికొనుటవలన స్కాటులకు ఐశ్వర్యము కలిగెను. ఈరీతిగా పూర్వమునుండి దరిద్రరాజ్యములలో మిక్కిలి హీనగతియందున్న స్కాట్లండునకు దీనివలన తక్కిన రాజ్యములకు జేరిపోవు ఐశ్వర్యము వచ్చెను.

1714లో ఆనిరాణి చనిపోవునప్పటికి ప్రజలు మిక్కిలి భయాందోళనము పడుచుండిరి. రెండవ జేమ్సుయొక్క కొమారుడగు జేమ్సుస్టూవర్టును తిరుగ రాజ్యమునకు బిలిపించవలెనని కొందరు కుట్రలు జరుగుచుండెను. జేమ్సు సంతతివారి యెడ బద్ధవిరోధులైన విగ్గులలో ప్రముఖుడగు నొకడ్యూకును కోశాధిపతిగ(Lord high Treasurer.)నియమించి, రాణి చనిపోయినందున స్టూవర్టుల బాధ తొలగవచ్చునని జనులు కొంత ధైర్యము చిక్కబట్టిరి. సెటిలుమెంటు ఆక్టు ప్రకారము రాజ్యమునకు రావలసిన మొదటి ఛార్లెసుయొక్క మేనగోడలు ఆనిరాణికి పూర్వమే పరలోకగతురాలగుటచే, ఆమె పుత్రుడును జర్మనులోని హానోవరుమండలమునకధిపుడునగు మొదటి జార్జిరాజయ్యెను. స్టూవర్టుల పక్షపాతులీతని రాక కష్టపెట్టుదురేమోయను భీతి కలిగినదికాని వారు దుర్బలులగుటవలన నట్టి యవరోధము కలుగలేదు. ఫ్రాన్సురాజు చేసిన స్నేహ సంధినిబంధనముల నాతడు మన్నించి స్టూవర్టుల పక్షపాతమును వదలు

కొనెను. ఐనను మరుసటి సంవత్సరము స్కాట్లండునందును, ఇగ్లాండునందును, స్టూవర్టుల పక్షమువారు కొందఱు కత్తి చేపట్టి కయ్యమునకు డీకొనిరి. ఈసమయమున జేమ్సుష్టువర్టుకూడ స్కాట్లండునకు వచ్చి తనపక్షము వారితోఁ గలిసెను. ఆంగ్ల నాయకులు వారి ననాయాసముగా నోడించి వారిలోఁ బ్రముఖులగు వారిని నలువది మందిని యురిదీసి, మఱి కొందఱను విదేశములకు వెడల నడచిరి.

ఈ కారణములచేఁ బ్రజలు స్థిరచిత్తులు గాక కంపించుచుండిరి. పార్లమెంటిప్పటికి మూఁడు సంవత్సరములనుండి పనిచేయుచున్నందున విలియము కాలమును బట్టి క్రొత్త పార్లమెంటేర్పడవలసి యున్నది. కాలస్థితినిఁ బట్టి యున్న పార్లమెంటును ముగించుట వివేకపక్షముఁ గాదని యోచించి, యొకసారి యేర్పడిన పార్లమెంటేడు సంవత్సరములవఱకుఁ బని చేయవచ్చుననియు, ఇప్పుడున్న పార్లమెంటు మఱినాలుగు సంవత్సరము లుండవచ్చుననియు నొక శాసనము చేయఁబడెను (1716) ఇప్పటివఱకు మూఁడు సంవత్సరము లుండిన పార్లమెంటేడు సంవత్సరముల వఱకుండు నియమము వచ్చెను.

మొదటినుండియు స్టూవర్టులకు [illegible] హానోవరు వంశమువారినిఁ దెచ్చి పెట్టినవారు [illegible] విగ్సులే కనుక నీ జార్జికిఁ బట్టము గట్టఁగానే, విగ్గులే మంత్రులైరి. [illegible] యాంగ్ల భాషాపరిచయము జార్జికి లేనందున మంత్రుల [illegible] రాజుమాటాడ వలసివచ్చెను. ఇంతేకాక యాంగ్ల రాజ్యస్థితి యాతనికి బాగుగాఁ దెలియదు. జర్మనీయొక్కయు [illegible] రాజకార్యములే కాని [illegible] ఈకారణములచేఁ దన్ను [illegible] ఆంగ్ల [illegible] భారమున్నందున జార్జి [illegible] కాలము గడపెను. ఇందుచే [illegible] క్రిందనడి [illegible] వచ్చిన రాజుయొక్క యధికారము మఱింత [illegible] వచ్చి కామనుల యధికారము హెచ్చెను.

అంతట ఫ్రాన్సు రాజు చనిపోవుటయు, ఆతని మునిమనుమఁడు మైనరై నందున, ఆర్లియన్సు డ్యూకు గార్డియనుగా నుండి రాజ్యము నడుపుటయుం దటస్థించెను. ఈ మైనరబ్బాయి పైచయిపోయిన మొదల రాజ్యార్హుఁడైన గార్డియను తనను స్పెయినుదేశపు రాజువలన నాటంకము రావచ్చునని వెఱపుగొనియుండుటచే నాంగ్ల రాజుతోడి సఖ్యము నపేక్షించియుండెను. ఇటు నాంగ్ల రాజపదవి కంగలార్చుచున్న స్టూవర్టువంశము వారికి ఫ్రాన్సు రాజు తప్పయితరబలము లేదని యాంగ్లేయులు గుర్తెఱింగి, స్టూవర్టుల వలని భయమును బాపుకొనుటకు ఫ్రాన్సురాజుతోడ సఖ్యము గోరుచుండిరి. ఈ కారణములచే విగ్గుమంత్రులు ఫ్రాన్సురాజుతో సఖ్యము చేసికొని [illegible] వచ్చినను నొకరికొకరు సహాయపడునట్లు కొడంబడిరి (1717). ఈ [illegible] కూటమునఁ నితరదేశాధిపతులు గూడఁ జేర్చుకొనఁబడిరి [illegible] హాలండు రాజును, జర్మను చక్రవర్తిని, గూడఁ జేర్చుకొనిరి. [illegible] స్పెయిను రాజు [illegible] [illegible] సాహాయ్యమునఁ [illegible] స్పెయినుకు [illegible] [illegible] వెను. ఈ [illegible] [illegible] కాలమున [illegible].

[illegible] ఫిఘము [illegible] యుండెను. [illegible] రాజుగాని [illegible] కాపుకొనుటకు [illegible] [illegible] యుండెను. ఈ కాలమున [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] లయినవి. [illegible] [illegible] యుండుటచే, [illegible] స్వాతంత్ర్యము వానికి లేకపోయెను. [illegible] ఫ్రాన్సుకేతెర్ప వనకొలంది, పూర్వపు పట్టణములలోనివారును జట్టుపన్నుల నిపించుపని

వాండ్రును, ఆఫ్యాక్టొరీల చుట్టును మూఁగుచు వచ్చుటచే, వాపల్లెలు పట్టణములై జనసంకులము లయినవి. ఇట్లు పట్టణములుగఁ బరిణమించిన ప్రదేశములు పూర్వపు సెవ్వ్య భూములగుటవలన, నాభూస్వాములు చెప్పినట్లెల్ల నందలి వోటరులు (పార్లమెంటునకు సభ్యుల నియమించు పరిణాధికారముగల గలవారు) నడచుకొనుచు వారుచేపట్టిన మంత్రిపక్షమును పార్లమెంటులోఁ బలిచేయుటకు కోరఁబడిన వారినే పార్లమెంటు సభ్యులనుగ నియమించుకొన వలసి వచ్చినది. ఇస్లే పూర్వము ప్రఖ్యాతిగని యిప్పుడు హైన్యమునకు వచ్చిన పట్టణములవారును, అందలి సంపన్నులు చేపట్టిన మంత్రి పక్షమునఁ బలిచేయుటకు కోరఁబడిన వారినే పార్లమెంటులో కామనులనుగా నియమించు కొనుచుండిరి. సముద్రతీరప్రదేశములవారు రాజునకుఁ గాని మంత్రికిఁ గాని యిష్టమైన వారినే పార్లమెంటు సభకుఁ బ్రతినిధులుగాఁ బంపుచు వచ్చిరి. విశేషభూవసతి గల భూస్వాములు తమవశమందున్న రయితులమూలమునఁ దమ కనుకూలురయినవారిని పార్లమెంటునకుఁ బంపునట్లేర్పాటు చేయఁగలిగిరి. కాఁబట్టి యీకాలపు పార్లమెంటుసభ్యుల నిజముగాఁ బ్రజల ప్రతినిధులని చెప్పుటకంటె, రాజుయొక్కయు విశేషసంపన్నుల యొక్కయు భూస్వాములగు గొప్పవారియొక్కయుఁ బ్రతినిధులని చెప్పఁదగియున్నది. అందుచేవిలియము రాజ్యమునకువచ్చిన తరువాత కామనుల యధికారమభివృద్ధి నొందినదని చెప్పుటకంటె, దేశమందలిగొప్పవారికుటుంబముల యుమ్మరావుల ప్రాభవము ప్రబలమయినదని చెప్పవలసియున్నది. ఈ ఘనకుటుంబముల వారి యనుమతిని సంపాదించుకొనకుండ రాజ్యవ్యవహారములను జక్కఁబెట్టుటకు మంత్రికిఁగాని రాజునకుఁగాని కొంతకాలమువఱకు సాధ్యము కాలేదు. వీరిసాయమును సంపాదించుకొనుట కీకుటుంబములలోని ముఖ్యులకు దివాణములో ముఖ్యోద్యోగము లియ్యవలసి వచ్చినది. రాజ్యనిర్వాహ కర్తృత్వము ప్రాయికముగ వీరిచేతులలోనె యుండుచు వచ్చినది. రాజునకున్న పరమాధికారము కొంతలేకపోలేదు గాని మొదటి జార్జియు రెండవ జార్జియు

నాంగ్లదేశాచారముల నెఱుఁగని విదేశీయులగుటచేఁ దమ స్వాతంత్ర్య మెంతవఱకున్నదో కూడ విస్మరించి దినములు గడపుటచే నమాత్యులు మఱింత ముప్పిరిగొనిరి.

ఈకాలమున నాంగ్లప్రజలు రాజ్యవ్యవహారముల యెడల మత్తులయి యుండుచు వచ్చిరి. ఇందునకుఁదోడుగా మంత్రులు తమయిష్టానుసారముగ రాజ్యతంత్రమును నడపుటకు కామనులఁగూడఁ గట్టుకొనుటకై వీరికి లంచ ములు గూడనిచ్చుచువచ్చిరి. ఈదురాచారము రెండవచార్లెసు కాలములో స్వల్పముగఁ దలయెత్తి విలియము రాచరికములో బాహుళ్యముగ విస్తరించి మొదటిజార్జి నాటికి విజృంభించినది. అందుచే పార్లమెంటువారు మును పటివలె ప్రజలయొక్క క్షేమములే ప్రధాన ప్రయోజనములుగఁ జూచుకొని వర్తింపక, రాజుచెప్పినట్లును మంత్రి చెప్పినట్లును దలయూచుచు వచ్చిరి. ఇట్లయినను, ప్రజాటంకమైన పని జరిగినప్పుడు, పార్లమెంటువారు మంత్రి తోడను రాజుతోడను నేకమయినను, ప్రజలు తమ కష్టములను ముస్మరము గాఁ బ్రకటనముచేసి వానినివారణముచేసికొనుచుండిరి. ఇంగ్లాండులోనున్న నాణెములకంటెఁ దక్కువవెలగల నాణెములను మంత్రి1724సం॥లో నైర్లాం డులోఁ దెచ్చి పెట్టినప్పుడు ప్రజలురేగి వార్తాపత్రికల మూలమునఁ బెద్ద సందడిచేయఁగా మంత్రి యానాణెములను రద్దుపఱచవలసి వచ్చెను.

అధ్యాయము. 17.

రాజ్యపద్ధతి నిర్ధారణమగుట,

రెండవజార్జి, 1727–1760.

మొదటిజార్జి 1727సం॥లోఁ బరంపదించినందున నాతనికొమారుఁడగు రెండవజార్జి రాజ్యమునకు వచ్చెను. రాజుమారినను మంత్రి మారలేదు. దిగుమతి వస్తువులమీఁదఁ జిరకాలమునుండి పన్నుపుచ్చుకొను నాచారము స్థిరపడి యున్నది కాని సరకులు దేశములో నొకచోటనుండి మఱియొక చోటికిఁ గొనిపోఁబడి నందుకుఁ బన్నుగట్టుట జనులిదివఱకు నెఱుఁగరు. మంత్రి 1733సం॥లో పార్లమెంటువారిని సమాధానపఱుచుకొని యిప్పుడు మన దేశములో నున్న అబుకారీ పన్నువంటి పన్ను పొగాకు మొదలగు వస్తువుల మీఁదఁ గట్టుటకుఁ బ్రయత్నించెను. ఈ పన్నున కిష్టపడక ప్రజలు నలుదిక్కులనుండి ఘోషపెట్టఁగా మంత్రితన ప్రయత్నమును మానుకొన వలసి వచ్చెను.

ఆమెరికాకుఁ దూర్పుదిక్కుననున్న దీవులను స్పెయినుదేశమువా రాక్రమించుకొని విరివిగావర్తకము సాగించుకొనుచు ధనవతులగుట చూచి యాంగ్లవర్తకులు కూడ నట్లు చేయఁ బ్రారంభించఁగా స్పానియులకు వారి పొడగిట్టక యాంగ్లవర్తకులను గడుబాములపాలుజేసి, తుదకొకయోడపట్టఁ గలిగిన సరకులు మాత్రము సంవత్సరమున కొకసారి యాంగ్లేయు లెగుమతిచే యుటకు సమ్మతించిరి. ఈనియమమునకుఁ గట్టుపడక యితరులయోడలయందు రహస్యముగాఁ దమసరకుల నిమిడించి యాంగ్లేయులు వర్తకము సాగింప మొదలుపెట్టినందున, స్పానియావారోడలను వెదకించుచు నీదొంగతనమును గనిపెట్టుచు నాంగ్లవర్తకులను దండించుచు వచ్చిరి. వీరికష్టములను నివారించుట కాంగ్లమహాజను లొక్కపెట్టున స్పానియాతోడ యుద్ధమునకుఁబూను

కొనిరి గాని వీరి ప్రయత్నము మొత్తము మీఁద జయప్రదము కాలేదు. ఈ యుద్ధసందర్భమునఁ బంపఁబడిన యొక నావికుఁడు భూప్రదక్షిణము చేసి నాలుగుసంవత్సరములకు దేశము చేరుకొనఁ గలిగెను.

అంతట నాస్ట్రియా చక్రవర్తి పరలోకగతుఁడైనందున నాతనికొమార్తె రాజ్యమునకు రాకుండఁ జేయుట కొకజర్మను మండలాధిపతి యుద్ధమారంభించెను. ఫ్రాన్సురాజు ఇతనికి సాహాయ్యుఁడై సేనలనంపెను. ప్రష్యారాజు కొంతదేశము నాక్రమించుకొనఁ దలఁచియొకపంకను పుట్టించెను. ఈ కల్లోలములో నింగ్లాండుహాలండువారాస్ట్రియావంక నిలిచిపోరిరి. ఆంగ్లసేనకు రాజే నాయకత్వము వహించెను. ఫ్రెంచివా రనుకని పెట్టి స్టూవర్టుపక్షము వారినిబురికొల్పి వారికి సేనలను సాహాయ్యము చేసిరి. కాని, రెండవజేమ్సుమనుమఁడు పరాజితుఁడై ఫ్రాన్సునకుఁ బారిపోయి ప్రాణములు రక్షించుకొనెను. అంటనాస్ట్రియా యుద్ధముకూడ నాంగ్లేయులకుఁ గీర్తిప్రదముగ లేనందున 1748సం॥లో జరిగిన సంధివలన యుద్ధముముగిసెను. ఆరుసంవత్సరములు దేశమునకు విశ్రాంతికలిగెను గాని ఫ్రాన్సుతోడి జగడమటుపిమ్మట మఱల మొ నప్తవర్షములు ఘోరముగా యుద్ధము జరిగెను. ఉత్తరఅమెరికాదేశమీకాలమున ఫ్రెంచివారి స్వాధీనమందుండెను. ఆదేశమందలి తూర్పుభాగమున 1300000 మంది యింగ్లీషువారు కాపురముండిరి. వారికిస్థలము చాలకపశ్చిమముగాఁ బోయి కాపురములు కుదుర్చుకొనవలెనని వారుయోచించుచుండిరి. పశ్చిమమున నున్న ఫ్రెంచివారి సంఖ్య 60000కంటె నెక్కుడు లేకున్నను, ఆంగ్లేయుల రాకనరికట్టుటకు సరిహద్దు నేర్పఱచి దుర్గములు కట్టుటకు ఫ్రెంచివా రారంభించిరి. ఈకాలమందే 500000 యకరములకు జార్జివలనఁ బట్టాపుచ్చుకొని అమెరికాకు వలసపోవుట కాంగ్లేయులకంపెనీ యొకటి యేర్పడి యుండెను. ఫ్రెంచివా రేర్పఱచిన హద్దుదాఁటి ఆంగ్లేయులు రాఁగా ఫ్రెంచివారు వారినోడించిరి. ఆంగ్ల దొరతనమువారి యుత్తరువుపొంది యొక యాంగ్లనాయకుఁడు 2000మందిసేనతో ఫ్రెంచివారి మీఁదికిదాడివెడలెనుగాని యాతఁడు పరాజితుఁడై వెనుకకు మరలవలసివచ్చెను. ఈకారణ

ములచే నుభయులకును యుద్ధముప్రారంభమయ్యెను. ప్రష్యాదేశపురాజు జార్జికి మేనల్లుడు. ఈతని వంచించుటకు, ఆస్ట్రియా ప్రాన్సు, స్వీడను, సాక్సని దేశముల రాజులందఱు కలిసిరి. ఈసంగతి తెలిసికొని ప్రష్యారాజు మేనమామ యొండను జేరి, యాతని కాంగ్లేయులు 67000 సవరనులు ప్రతిసంవత్సర మిచ్చునట్లును, ఆతఁడాంగ్లేయులతోఁ గలిసి ప్రాన్సుతోఁ బోరునట్లును సఖ్యము చేసికొనెను.

ఈయుద్ధము జర్మనీదేశమందును, ఇండియాదేశమందును, అమెరికా యందును, పోర్చుగలురకమందును నొక్కసారిగా నడచుకొనెను. ఆకాలమున మంత్రిగానున్న విలియముపిట్టు బహుబుద్ధిశాలియు, కడునేర్పరియు, దూరదృష్టిగలవాఁడునగుటచేత, అతఁడు సూరాగ్రేసరులైనయుద్ధవీరులను నియమించి బహునైపుణ్యముతో యుద్ధము సాగించినందున జయప్రదముగను, జగద్విఖ్యాతిగను, యుద్ధముకొనసాగెను. ఈయుద్ధము 1763సం॥లో పారిసుపట్టణమునజరిగినసంధివలన ముగిసెను. దీనివలన నమెరికాలోని ఫ్రెంచివారిబలమడుగంటెయాదేశములోని కనడా మొదలగు నుత్తరభాగమును, వెస్టిండియా దీవులనఁబడుపశ్చిమ ద్వీపములును ఆంగ్లేయుల పరమయ్యెను. ఈయుద్ధమువలననే యిండియాలో ఫ్రెంచివారి ప్రాభవమడుగంటి యాంగ్లేయుల దొరతనము పాదుకొనెను.

1600సంవత్సరమున సుమత్రా జావా మొదలగునీస్టిండియాదీవులతో వర్తకము చేయుస్వాతంత్ర్యమును ఎలిజబెత్తురాణీవలన సంపాదించుకొనియాంగ్లవర్తకులు కొంచెమువర్తకము ప్రారంభించుటయు, పిమ్మట 1609సం॥లో వారు మొదటిజేమ్సువలన నట్టిస్వాతంత్ర్యమును స్థిరపఱచుకొని 1612సం॥లో నిండియాకువచ్చి సూరతుపట్టణమున ఫాక్టొరీకట్టుకొనివర్థిల్లి, తమవర్తకమునకడ్డము వచ్చినదొంగలనుబుడతకీచులనఁబడుపోర్చుగీసులను నోడించుటయు, 1640 సం॥లో చెన్నపట్టణములో సెంటుజార్జికోటను, 1698సం॥లో కలకత్తాలోవిలియముకోటను, కట్టుకొనియు పోర్చుగీసు రాజపుత్రిని వివాహమైరెండవచార్లెసు

కట్నముగఁ గొన్న బొంబాయిరేవుపట్టణము విత్తముగ గ్రహించియున్నట్టి వొంది ధనాకర్షణమందే కృతోద్యములైయుండుటయు సందర్భమునకు చెందిన సంగతులే కనుక విస్తరింప నక్కఱలేదు. ఈకాలమున ఫ్రెంచివారిందియాదేశము నాక్రమించుకొనఁదలఁపెట్టుటయు రాబర్టుక్లయివను నాంగ్లేయ సేనాపతి వారిని మార్గ్రానియోడించి వారిమగటిమి దూలించుటయు, నానాఁటి కాంగ్లేయులు దేశమును వశపఱచుకొనుటయు, 1761 సం॥ నాఁటికి వారియాధిపత్యము పాదుకొనుటయు, నీరెండవజార్జి కాలములో నేతటస్థించెను. ఇంతలో రెండవజార్జి 1760 లోఁ బరంపదించినందున నతని జ్యేష్ఠపౌత్రుఁడగు మూఁడవజార్జి రాజ్యమునకు వచ్చెను.

ఆనిరాణీ కాలములోను, జార్జిలకాలములోను, నెన్నఁడును రాజ్యతంత్ర విశేషములు జరుగలేదు కాని, వీరికాలములో ప్రివికౌన్సిలు మూలముగ రాజకార్య నిర్వాహమంతయు జరుగుచుండెను ఇట్టిప్రస్థానము మంచిదించి మంత్రిమండలి(Cabinet) యొకటియేర్పడి దానిమూలముగ రాజ్యవ్యవహారము లన్నియు జరుపఁబడు శాసనవిధిస్థమైన యాచారమొకటి యేర్పడెను. రాజ్యవ్యవహారములందు దారిచూపి రాజును నడపుటకే ప్రివికౌన్సిలేర్పడినదనియు, ఇటీవల సంపన్నులను ప్రఖ్యాతపురుషులను గౌరవించుటకుమాత్రము ప్రివికౌన్సిలరను బిరుదిచ్చి రాజులు సన్మానించుటచే వారిసంఖ్య పెరిగిపోయి వారిలోఁ గొందఱనుకూల సభ్యులతోఁ బాలోచనములఁ జేసుకొని రాజ్య వ్యవహారింపవలసిన యావశ్యకము తటస్థించినదనియు, స్టూవర్టులు పార్లమెంటు నిరోధమును సహించనివారై ప్రివికౌన్సిలులోని కొందఱంతరంగిక సభ్యుల మంతనము చొప్పునఁ నిరంకుశముగఁ బనిచేయుఁగా, నీయాంతరంగిక మంత్రిమండలిలో నెవ్వని దురాలోచనము వినిరాజు దుష్ప్రవృత్తము చేయుచున్నాడో తెలిసికొనుటకు వీలుపడక యట్టిదురాలోచనములను చెప్పువారిని కామన్సు దండింపలేక పోయిరనియు, ఇట్టిదుస్థితిఁ బొడమకుండ మూఁడవవిలియము కాలములో 'సెటిలు మెంటుఆక్టు' మూలమున నొకనిబంధనము చేయుటకు కామన్సు ప్రయ

త్నము చేసిరనియు నిదివఱకే చెప్పియున్నాము. స్టూవర్టువంశ రాజుల కాలము లో నీమంత్రిమండలి రాజానుగ్రహము నాశ్రయించుకొన్నవారిచే నేర్పడినది. రాజు ప్రాభవము క్రిందుపడి పార్లమెంటువారి యధికారము హెచ్చిన తరువాతి కాలములో పార్లమెంటువారి విశ్వాసమును సంపాదించుకొన్న వారే మంత్రిమండలిగ నేర్పడిరి.

మొదటి ఛార్లెసు నెదిరించిన పార్లమెంటునాటనుండియు సభ వారిలో రెండుపార్టీలేర్పడినవి. ఈపార్లమెంటువారు రాజశాసనవిరుద్ధముగఁ జేసిన పనులన్నియుఁ దెలిసి రద్దుపఱచిరని చదువరు లెఱింగియున్నారు. అంతట నుండి ఛార్లెసు శాసనసమ్మతముగ నడచుకొనుననియు, శాసనవిరోధములను దెచ్చిపెట్టకుండ నాతనినిఁక నిరోధించు నిబంధనములను పార్లమెంటు చేయ నక్కఱ లేదనియు నొకపక్షము (Party) వారును, ఆతఁడు నమ్మఁదగఁడనియు పార్లమెంటు మఱికొన్ని చట్టములు చేసి, చట్టముల నమలుజరుపుటకు రాజునకున్న యధికారమునుగూడ రాజునకు లేకుండఁ జేయవలెననియు, మంత్రిమండలిని పార్లమెంటువారే యేర్పాటుచేయవలెననియు రెండవపక్షము (Party) వారును, భిన్నాభిప్రాయులై విడిపోయిరి. ఈ విధముగ నున్న చట్టములలో మార్పులు చేయనగత్యము లేదని యెంచు పూర్వాచారాభిమాను లొకపక్షము (పార్టి) గాను, జనులలోఁ గాలక్రమమున మార్పులు గలిగిన కొలఁది తదనుసారముగాఁ జట్టములలో మార్పులు చేయఁబడవలె నను సంస్కారాభిమాను లొకపక్షముగాను, నీ మొదటి ఛార్లెసునాటి పార్లమెంటువారి కాలమునుండి నేటివఱకును రెండుపక్షములు (పార్టీలు) దేశములో వెలసియున్నవి. ఉభయపక్షముల (పార్టీల) వారును గొప్పగా పార్లమెంటుసభకు సభ్యుల నియమించుకొను నపను గలిగినప్పుడు తమతమ పక్షమున పార్లమెంటులోఁ బనిచేయుట కిష్టపడువారినే నియామకులు చేసికొందురు. అందుచే నొకప్పు డొకపక్షము వారును మఱియొకప్పుడు రెండవపక్షము వారును పార్లమెంటులోఁ దమపక్షమున నున్న యధికారసంఖ్యాకులగు స్వపాక్షిక సభ్యులను బట్టి ప్రముఖులై తమయిష్టము వచ్చినట్లు రాజతంత్రమును నడుపఁ బాటుపడుదురు. ఒకపక్షము

వారు ప్రముఖులై పనిచేయుచుండ రెండవపక్షమువారు ప్రతికూల ప్రయత్నములను జాగరూకతతోఁ జేయుచుందురు. ఈపక్షములు కామనులలోనే కాని, లార్డ్సులలో లేవు. ఇట్టిప్రముఖులైన పక్షమువారే మంత్రిమండలి నేర్పఱచుకొందురు. ఈమండలిలోఁ బ్రముఖుఁడగు వాఁడు నాయకుఁడై ప్రధాని యనఁబరఁగుచు రాజునకాలోచనము చెప్పుచుండును. ప్రతిపక్షమువారు తెచ్చిపెట్టుయత్నంబులను ఎదిరించుకొని కామనులలో బలాఢ్యులైనవారు తాము కోరినక్రొత్తచట్టమునుగూర్చి బిల్లుసిద్ధము చేయుదురు. దీనిని లార్డ్సులు తమకనుకూలమయినయెడల స్థిరపఱచెదరు; లేనియెడల నిరాకరించెదరు. లార్డ్సులు స్థిరపఱచినబిల్లునకుఁ బ్రాయికముగ రాజాసమ్మతించును. నిరాకరించుటకుఁగూడ నాతనికి స్వాతంత్ర్యములేకపోలేదు. ఇది వర్తమానమున వెలసియున్న రాజనీతి.

ఇట్టిపార్టీల విపక్షత మొదటిచార్లెసు కాలములోనే యేర్పడినను మూఁడవవిలియము రాచరికములోఁగాని పైవివరించినచొప్పున కామనులలోఁ నధికులకిష్టమైన మంత్రిమండలి నేర్పఱచవలసిన యావశ్యకము రాజునకుఁ బొడకట్టలేదు. ఆతనికాలములోఁ బ్రాముఖ్యత వహించినవిగ్గుల నిరోధమును తొలఁగించుకొని తనకుసముఖులని తోఁచిన మంత్రిమండలిఁ గుదుర్చుకొని పనిజరుపుకొనుటకాతఁడు యత్నించెను గాని కొంతయనుభవము కలిగిన కొలఁదివిగ్గులనుండియే మంత్రిమండలిని నియమించుకొనవలసి వచ్చెను. విలియము తరువాత ఆనిరాణీకాలములో టోరీలుప్రబలులగుటవలన టోరీమంత్రిమండలియే రాజ్యమునడపెను. ఆపైఁబిమ్మట మొదటిజార్జికాలమున విగ్గుల మంత్రికూటముప్రబలి టోరీలనడఁగ ద్రొక్కెను. ఇట్లుకామనులలోఁ బ్రముఖులైనపార్టీవారికి విశ్వాసపాత్రులైనవారే కాలక్రమమున వ్యవహారసాకర్యార్థము మంత్రికూటముగ నేర్పడెడునాచారము కుదురుపడెను. పేరునకు మీదరాజునకు విధేయులైనను, నిజమునకువారు కామనులలోఁ బ్రబలులైన పార్టీవారికి విధేయులై రాజ్యతంత్రముల నడపవలసినవారైరి.

• ఒకపక్షమున రాజుపాక్షికము వహింపవలసిన వాఁడు కావందునను, రాజేదోయొక వంక కనుకూలముగ నడచుకొనక పోయినయెడల

రాజకార్యములు తెలివేరనందునను, రాజ్యతంత్రియును నడపుటలో రాజునకున్న యధికారమంతరించి పోవలసివచ్చెను. మొదటిజార్జి దేశభాషాపరిచయములేనివాఁడగుటచే, మంత్రికూటమువారు మంతనములఁజేయు సభలకు రాజు పోవుట మానుకొనెను. దీనినిబట్టి రాజుతో నిమిత్తములేకుండ మంత్రికూటమువారు రాజకార్యములను గుఱించి మంతనము నడపుకొను నాచారమొకటి తలయెత్తి స్థిరపడి యిప్పుడు ముఖ్యమైనిలిచెను. ప్రతిసభకును నధ్యక్షుఁ డొకఁడుండవలెను గనుక, రాజునకీ మంత్రికూటములో నధ్యక్షత తొలఁగినప్పటినుండియు, ప్రముఖులైన కామనుల పార్టివారందఱకును గౌరవభాజనుఁడైన మంత్రియే యధ్యక్షుఁడగుచు వచ్చెను. కొంతకాలమున కీతఁడే ప్రధానమంత్రి (Prime Minister) యయ్యెను. తుదకు కామనులలో బలమైన పార్టికి నాయకుఁడే ప్రధానమంత్రియై రాజ్యమును నడపువాఁడయ్యెను. ప్రజలు కామనులనియమించుటచేతను కామనులనాయకుఁడు ప్రధానియై రాజుకంటెను నెక్కుడధికారము వహించియుండుటచేతను, దివాణపు నుద్యోగస్థులందఱిలోను బ్రధానియే సర్వవిషయములందు నధికారగరిష్ఠుఁడు. ఈతని యధికారమునకు మితి పెట్టి నియమించు చట్టమేదియు లేదు గాని యాచారముగా నాతఁడు మూఁడువిషయములను గుఱించి ముఖ్యముగఁ బనికలిగియుండును. ప్రాయికముగ నీతఁడు రాజ్యాంగములన్నిటిమీఁదను నియామకత్వము వహించియుండును. ఇందునకుఁదోడ తనయిష్టమునుబట్టి యేదోయొక రాజ్యాంగమునుదన వశముఁబెట్టుకొనినను బెట్టుకొనవచ్చును. ఒక్కొక్క రాజ్యాంగమున కధ్యక్షుఁడై నియమింపఁబడినవాఁడే, తత్కార్యనిర్వాహకమునకు వలయుపద్ధతుల నేర్పఱచుకొనుటకు జవాబుదారుఁడైయుండును. అయినను రాజ్యసమష్టిని బట్టి యాయా రాజ్యాంగధర్మము నిర్ణయించవలసివచ్చినప్పుడా రాజ్యాంగాధ్యక్షుఁడైనవాఁడు ప్రధానమంత్రితో నాలోచించి యాతఁడు నియమించినట్లు నడువవలెనుగాని తన యిచ్చవచ్చినట్లుపనిచేయరాదు. ఆయా రాజ్యాంగ విషయముల దివాణపుసొమ్ము వెచ్చించవలసినప్పుడు ప్రధానియే సర్వాధికారిగాని రాజ్యాంగాధ్యక్షునకావిషయమున స్వాతంత్ర్యము లేదు. రాజ్యాంగములన్నిటికిని

సమముగా నొక్కొకదాని తారతమ్యమును బట్టి ద్రవ్యము వెచ్చింపఁజేయు బాధ్యత ప్రధానియందున్నప్పు డన్యుల కీవిషయమున స్వాతంత్ర్య మెట్లు గలుగును? ఇంతియ కాక విదేశవ్యవహారములను జక్కఁబెట్టుట కేర్పడిన కార్యదర్శి ప్రధానికిఁ జూపకుండ నే కాగితమును దాచఁగూడదు. ప్రధానిపై మోపియున్న పనులలో నిది మొదటిది.

మంత్రిమండలికిని రాజునకును మధ్యవర్తిగానుండి యొకరియుద్దేశముల నొకరికిఁ దెలుపుచు రాయబారమును నడుపుట ప్రధాని చేయవలసిన పనులలో రెండవది. మంత్రిమండలిలోని యితరుల కీవిషయమునఁ బనిచేయు స్వాతంత్ర్యము లేదు. రాజ్యాంగ విషయమున సమయాయిషి కావలసివచ్చినపుడు రాజు రాజ్యాంగాధ్యక్షుని బిలిపించి తెలిసికొనవచ్చును గాని, రాష్ట్రసమష్టికి సంబంధించిన ధర్మములనుగూర్చి వారితో రాజు మంతనము నడపుట రాజనీతికి విరుద్ధము. ఇందునకు వ్యతిరేకము జరిగినయెడల నట్టి యవినీతికిఁ జోటిచ్చిన రాజ్యాంగాధ్యక్షుని ప్రధాని యుద్యోగమునుండి తప్పించును. ఇందునకు రాజొడఁబడఁడేని తానే యుద్యోగమును జాలించుకొనును.

మంత్రిమండలికిని పార్లమెంటునకును మధ్యవర్తియై రాయబారముల నడపుట ప్రధానియొక్క మూఁడవపని. మంత్రిమండలియొక్క యభిప్రాయములు పార్లమెంటువారికిఁ బ్రధానిమూలముగఁ గాని, ప్రధానియుత్తరువును బొందినవానివలనఁ గాని తెలుపఁబడవలెను. లార్డులలోని వాఁడు గాని కామనులలోని వాఁడు గాని యే రాజ్యాంగమునకయిన నధ్యక్షత వహించిన యెడల నా యంగమును గూర్చి యేదైన సమయాయిషి తనశాఖవారికిఁ దెలుపవచ్చును. ప్రధాని లార్డులలోనివాఁ డయినను కామనులలోనివాఁ డయినను గావచ్చును. ఏశాఖలోనివాఁ డయినయెడల నాశాఖవారికిఁ బ్రధానియే నాయకుఁడు. ఆశాఖవారికిఁ గొన్ని విషయములలో రాజ్యతంత్రములనుగూర్చి ప్రధాని ర్మములను జెప్పవచ్చును.

ప్రధానికిని మంత్రిమండలికినిగల సంబంధమునుగూర్చి యింకను చెప్పవలసియున్నది. మంత్రిమండలమునకు సభ్యుల నేర్పఱచుకొను స్వాతంత్ర్యము ప్రధానికిఁ గలదు. తనపార్టీవారిలో సమర్థులను బలుకుబడిగల వారిని జూచి తన యిష్టమునకువచ్చిన వారినిమంత్రికూటమునందుఁ బ్రధాని జేర్చుకొనును. ఒకసారి మంత్రికూట మేర్పడిన తరువాత రాష్ట్రసమష్టి సౌకర్యార్థ మవలంబించవలసిన రాజనీతినిగూర్చి మంత్రికూటము వారితోఁ బ్రధాని విధిగా మంతనము చేయవలెను. మంత్రికూటము వారిలో నెవ్వడయినఁ బ్రధానికంటెను మంత్రిమండలికంటెను భిన్నాభిప్రాయుఁడైన యెడల తన యుద్యోగమును జాలించుకొనవలెను. లేకున్న వారియభిప్రాయములకుఁ గట్టుపడవలెను. మండలిస్థులగు ననేకులిట్లు ప్రధాని కంటెను నితర సభ్యులకంటెను భేదాభిప్రాయులగువారు తమ పనులను జాలించు కొనవలెను. కామనులలో బహుసంఖ్యాకులు ప్రధాని మాటాడుచు నాతనికిఁ జేయూఁతయయి నిలిచినంతకాలము ప్రధానిరాజ్యమునడపుట రాజనీతి ధర్మముగ స్థిరపడి యున్నందున మంత్రికూటమువారెందఱాతనికి భిన్నాభిప్రాయులైనను, దమ యుద్యోగములఁ జాలించుకొని తొలఁగిపోవలసినదే కాని యాతని పదవికి భంగముకలుగదు. ప్రధానికి విమతులగు మంత్రిమండలివా రుద్యోగములు విడిచిపెట్టి కామనులలో నాతనికిఁ బ్రతికూలముగఁ బనిచేసి ప్రధాని తలపెట్టినపనికి వ్యతిరేకముగ కామనులలో నధిక సంఖ్యాకులు వోట్లిచ్చునట్లు చేయఁగలిగిన యెడల, ప్రధాని తన యుద్యోగము విడిచిపెట్టవలసి వచ్చును. అంతేకాని మంత్రికూటములో సభ్యులాయుద్యోగములనున్నంతకాలము ప్రధానికి భక్తితో సాహాయ్యము చేయుచు నాతనికి లోఁబడి యుండవలెను. రాజునకుఁగాని పార్లమెంటునకుఁగాని ప్రధానిపైఁ బ్రీతి తొలఁగునట్లు పని చేయఁగూడదు.

ఇఁక మంత్రిమండలివారి మంతనములనుగూర్చి చెప్పవలసియున్నది. ఈమండలి సభ్యులందఱు ప్రివీకౌన్సిలుసభవారే. ప్రివికౌన్సిలనగా రహస్యముగఁ బనిచేయు నాలోచనసభయని యర్థము గనుక రాజనీతివిషయము

మంతనము జరుగుకాలములోఁ జర్చింపఁబడిన యంశములనుగూర్చి మంత్రిమండలమువారు బయటఁజెప్పమని ప్రమాణములు చేయుదురు. ఈ సభలో జరిగిన విషయములనుగూర్చి పత్రికలలో వ్రాయఁగూడదు. అందుఁజేరిన ప్రతిమంత్రియు మాండలికులలో నధిక సంఖ్యాకుల యభిప్రాయము లెట్లున్నవో కనిపెట్టుచు వాని ననుసరించి నడుచుకొనుచుందురు. ఇట్లు నిర్ధారణము చేయఁబడిన యంశము ప్రతిమంత్రియు నంగీకరించిన నిర్ధారణాంశముగా నెన్నఁబడును. ప్రధాని సమస్తమును కార్యకర్తయును నైనయెడల ప్రాయికముగా నాతనిమాటయే యీ సభలోఁ జెల్లుచుండును

నిరంకుశాధికారముతో రాజ్యము చేయు రాజువలె నీ మంత్రిమండలి యేకవాక్యముగను, రహస్యముగను సమ్యక్సంశ్లిష్టముగను బని చేయుచున్నను కామనులు తమయెడల సుప్రసన్నులై యున్నంతకాలమే మంత్రిమండలివారు రాజ్యము చేయ దక్షులయియుందురు. అందువలన నిరంకుశాధికారియగు రాజువలెఁ బ్రజలయోగక్షేమములను మఱచి వర్తించలేరు. కామనులలో రెండు (పార్టీ) పక్షములుండుటవలన, ప్రబలులైన పార్టీవారి యభిప్రాయములనుబట్టి మంత్రిమండలివారేర్పడుచుకొను రాజనీతికూడ మారుచుండును. ఇట్లని యాంగ్లరాజనీతి స్థిరమయిన ధర్మములకులోఁబడని చంచలస్వభావము కలదని తలఁపఁగూడదు. కామనులలోని (పార్టీల) పక్షములవారు స్థిరరాజ్యధర్మములకు సంబంధములేని విషయములందెంత భిన్నాభిప్రాయులయినను ప్రధానధర్మములను గూర్చి యేకవాక్యతగనే పనిచేయుదురు. కాథొలిక్కులును ప్రొటెస్టెంటులును మతసిద్ధాంతవిషయమున భిన్నాభిప్రాయులైనట్లు పార్లమెంటు పార్టీలకు రాజ్యాంగ మూలసిద్ధాంతముల విషయమున నభిప్రాయ భేదములేదు.

కామనులకును బ్రధానికిని యభిప్రాయభేదము కలిగినప్పుడు ప్రధాని పని చాలించుకొనునని పయిని జెప్పియున్నాము. అందుచే నిప్పుడు పదభ్రష్టుఁడైన ప్రధానికిఁ బ్రాణవిత్తమానభంగములేదు. రాజే మంత్రుల

నేర్పఱచుకొను వెనుకటి కాలమున నట్లు కాక, పార్లమెంటు వారికి సరిపడని రాజధర్మమును మంత్రి యవలంబించినప్పు డాతనిని తొలఁగించునుపాయము రాజునందే కాని తమయందు లేకపోవుటవలన మంత్రిని రాజద్రోహపు నేరమునకు విచారణను చేయించి, నేరము స్థిరపడదని తోఁచినప్పుడు న్యాయవిరుద్ధముగ చట్టమునకు విపరీతార్థము చెప్పుచు ననేకపాట్లుపడుచు వచ్చిరి. ఇట్టి దురవస్థ తప్పిపోయి యిప్పటి మంత్రిమాండలిక రాజ్యపద్ధతి జార్జిలకాలములోఁ బ్రారంభమయి పందొమ్మిదవ శతాబ్దమునఁ గాని స్థిరపడలేదు.

అధ్యాయము. 18

సంధ్యా కాలము.

మూఁడవజార్జి—1760-1820.

ఇంతవఱకును రాజుయొక్క నిరంకుశాధికారము తొలఁగి పార్లిమెంటు యొక్క యధికార ప్రాభవము పెంపొందుటనుగూర్చి చర్చించియుంటిమి. పార్లమెంటుశాఖలలో కామనులే సర్వాధికారమును జేపట్టఁగలిగిరని చదివి యుంటిరి. పార్లమెంటునకు సభ్యులను నియామకము చేయుటలో నిజముగాఁ బ్రజలకష్టసుఖములను గాపాడువారినే పార్లమెంటు సభ్యులనుగ నిర్ణయించు కొనుటకుఁ బ్రజలకవకాశమిచ్చెడు పద్ధతు లాకాలమున లేవు. ఐశ్వర్యము చేతను నధికారము చేతను సామంతులగు విగ్గులే తమకులోఁబడిన ప్రజలచేఁ దమ కనుకూలురగు వారిని పార్లమెంటు సభ్యత్వమునకు నియమింపఁ బాటు పడుచుండెరి. అందుచే కామనులు పొందినట్లు వెనుకటి యధ్యాయములలోఁ జెప్పఁబడిన యధికారాధిక్యమంతయు సామంత విగ్గుల కుటుంబములవారి చేతులలో నే చేరియున్నది. ఈస్వల్పసంఖ్యాకులగు విగ్గకుటుంబములవారధికార పరిమత్తులై రాజుయొక్క కుతంత్రములకులోఁబడి యొకరితోనొకరు తగవు లాడ మొదలుపెట్టిరి. ఇప్పుడు రాజ్యమునకువచ్చిన మూఁడవజార్జి విశేషబుద్ధి శాలియు విద్యాసంపన్నుఁడును గాకపోయినను "పట్టినకార్య మీశ్వరుఁడు పట్టిన" ను విడువని దృఢప్రతిజ్ఞుఁడై రాజను పదవికిఁగల గౌరవమును బూర్ణముగాఁ గాపాడి రాజ్యమునందా నేముఖ్యుఁడైయేలవలెనను బూనికతోఁ బనిచేసిన వాఁడగుటచేతను, మొదటిజార్జి, రెండవజార్జివలెఁ గాక యాంగ్లభాషాపరిచయము పూర్ణముగాఁ గలిగి యింగ్లాండునఁ బుట్టి పెరిగినవాఁ డగుటచేతను, సామంతులగువిగ్గుల చేతికీలుబొమ్మవలె వారాడించినట్లాడనొల్లక వారిగర్వమడంచెను. ఈతని 60 వత్సరముల దీర్ఘపురాచరికమందే, అమెరికాదేశమువారు స్వాతంత్ర్య ధర్మముకొఱకుఁ బోరాడి సిద్ధసంకల్పులైరి. ఫ్రెంచివారితోడ

వైరము బలపడి యుండిపోయినందు వారియధికారము నామమాత్రావశేషమై యాంగ్లేయుల యాధిరాజ్యము మొలకెత్తినది. మానవులకు సౌఖ్యాధారములైన వస్త్రపరికరాదులు యంత్రమూలమున నల్పకాలములో గణనాతీతములుగాఁ జేయఁబడి పేదసాదలకు సుఖోపకరణము లనాయాసముగా లభించుటయే కాక విదేశవాణిజ్యమువృద్ధియై, సంపన్నులనుగాక కూటిపేదలనుగాక మధ్యతరగతియందుండు గృహస్థు లైశ్వర్యవంతు లైరి. ఇట్టిమాధ్యస్థ గృహస్థులే వర్తమానమందు రాజ్యతంత్రమును దేశక్షేమకరముగ నడపుచున్నారు. రెండవ జార్జి నాటికి మహోన్నతులైయున్న విగ్గుసామంతకుటుంబముల పరువమును దొరతనమును నడచి, యీమధ్యస్థ గృహస్థుల నాయకత్వమునకు దారితీయుట కీమూఁడవజార్జి కాలమున ననేకకారణములు పనిచేసినవి. ప్రాచీన పద్ధతిపోయి నూతన పద్ధతికిఁ జోటిచ్చుట కనువుపడినకాలము గనుక యీరాజు కాలము సంధ్యాకాలమని వాడఁబడెను.

మూఁడవజార్జి సింహాసనమునకువచ్చిన 1760సం॥ నాటికి స్పెయినుఫ్రాన్సుతోఁగూడి యింగ్లాండుమీఁదికి దాడివెడలఁ బ్రయత్నము సేయుచుండెను. అప్పుడు ఫ్రాన్సుతోడి యుద్ధమును జయప్రదముగ నడపించిన విలియముపిట్టు స్పెయినుదేశము ముట్టడింప సమకట్టియుండెను. స్వతంత్రుఁడును దృఢచిత్తుఁడునగు నిట్టిబుద్ధిశాలిని మన్నించిన మొదలఁ దనయాటలు సాగవని యీతనికి విసుగుపుట్టింపి యుద్యోగమును మానుకొనునట్లు చేయుటకై రాజీతనిమాటవినక మఱియొకమంత్రితో నాలోచించి ఫ్రాన్సుతో నైక్యము నొడఁగూర్చుకొనుటకుఁ బ్రయత్నము చేసెను. అందుపై పిట్టు యుద్యోగమును జాలించుకొనఁగా రాజు బ్యూటు అను వానిని బ్రధానిగాఁ జేసికొనెను. ఐనను మంత్రిమండలివారు కామనులకు సమ్మతమైన రీతిని రాజ్యమునడపఁ బ్రయత్నించుచునచ్చిరి. కామనుల ప్రాభవమును సహించనివాఁడు గనుక రాజ నేవులను ప్రధాని పదమునకు నియమించి వారివలనఁ దనయిష్టము నెఱవేరనందున, కామనుల కత్త-

వాదులు కానివారల సాహాయ్యమును గుర్చుకొనుచు వచ్చెను. మంత్రి మండలివారొకవిధమున రాజ్యతంత్రము నేర్పఱచుకొనఁగా, దానిని భంగపఱచుటకు రాజే రహస్యంపుమంత్రగాండ్రను బంపి, సామోపాయముల చేతను లంచములచేతను కామనులను దనవంకకుఁ ద్రిప్పి తనయిష్టమును సాగించుకొనుచు వచ్చెను. యుద్ధము ప్రారంభించుటకును, సంధిచేసికొనుటకును, పార్లమెంటుసభను పిలిపించుటకును ముగించుటకును, దేవాలయవిషయమునను, రాజకీయోద్యోగముల విషయమునను, నిచ్చవచ్చినవారి కుద్యోగములనిచ్చియు, బిరుదులనిచ్చియు సత్కరించుటకును, దనయెడలఁ బ్రజలకు గౌరవముపుట్టించు మఱికొన్ని యుత్సవములు వేయుటకును విశేయము రాజ్యమునకు వచ్చుపాటికి రాజున కధికారము గలదు. జార్జిల కాలములో నీయధికారము రాజు స్వతంత్రముగాఁ సాగించక పార్లమెంటుము ద్వారా జేయవలసి వచ్చినది. పార్లమెంటులో నిమిత్తములేకుండముగ నీపనులను నెఱవేర్చవలెనని రాజిప్పుడు బద్ధకంకణుఁడయ్యెను. పనులను నెఱవేర్చుకొనుటకుఁ బూర్వపురాజులు పార్లమెంటును విడిచిపెట్టి పనిచేసిరి. మూఁడవజార్జి వారివలెఁగాక కాలముననే తనయిష్టమును జెల్లించుకొనెను. తనయిష్టమునుగా వోటుచేయునట్లు పార్లమెంటుసభవారిని గుదిఁ గట్టుకొనుటకు సమస్తోపాయములను రాజుపయోగించి తుదకు సిద్ధసంకల్పుఁడయ్యెను. కామనుల బలము నాధారముచేసి కొని రాజ్యతంత్రమును నడపెడు మంత్రిమండలియుండగా, రాజెట్లుదీనికి భిన్నముగ నడుపఁగలిగెనని వాచకుల కొకసందేహము బాధింప వచ్చును. కాని యీక్రింద నుదాహరింపఁబడిన కారణాంతరములను బట్టి రాజుకోరికకు కామనులు ప్రతిముఖులై ప్రతిఘటించుటకు మారుగా సుముఖులై దానిని జెల్లించుచు వచ్చిరి.

(1) మంత్రిమాండలిక పద్ధతి నూతన రాజకీయాచారముగాని ప్రాబల్య చిరకాలమునుండి యేర్పాటుపడిన ప్రాచీనాచారముగాదు. ఈయాచారమును సమర్థించు శాసనములులేవు. రాజ్యతంత్రమును నడపుటకు రాజే

ప్రధానాధికారి యని జనబాహుళ్యము తలంచుచుండిరి. న్యాయసభలలో లాయరులు నిర్లేపవాదప్రతివాదములు చేయుచుండిరి. రాజ్యతంత్రము రాజుచే నియమింపఁబడకుండ మంత్రిమండలిచే నియమింపఁబడుటవలన దేశమునకుఁ గలుగు లాభములింకను విగ్గులకే బాగుగాఁ దెలియవు. అందుచే మంత్రి మండలి వంక నిలిచి రాజుయొక్క సంకల్పములను భంగపఱ్చవలె నని కామను లెఱుఁగరు. (2) లండను మొదలగు రెండు మూఁడు గొప్ప పట్టణములందు నాగరికులకుఁ గొందఱకుఁ దప్ప తక్కిన జనబాహుళ్యమునకు మంత్రిమండలివారికిని, రాజునకును, జరుగుచున్న వివాదాంశమునుగూర్చి యంతగా దెలియదు. ఇంతియకాక రాజకీయ వ్యవహారములను గూర్చిమన దేశమందుఁ బ్రజలు పాలుమాలి యున్నట్లే ఆకాలమం దాంగ్లప్రజలును నీవ్యవహారములందు శ్రద్ధపుచ్చుకొని పనిచేయుటకుఁ జక్కఁగా నేర్చుకోలేదు. (3) కొందఱు కామనులు రాజునకుఁ బ్రతికూలురైయున్నను లంచపంచ మునకు లోఁబడుచువచ్చుటచే రాజువభీష్టము నెఱవేరుట కవకాశము గలిగెను. పార్లమెంటులో కామనులు జరిగించువాద ప్రతివాదములను వార్తాపత్రికల మూలమున దేశమందు నెవఱ్ఱునాచారమింకను బయలుదేరనందున కామనులకు జననిందవలన భయములేదు. జననిందవలన శిక్షితులుగాక కామను లపినీతులై రాజుయొక్క దుస్తంత్రములకుఁ గే లొగ్గువారైరి లంచము మూలముగనే కాక దండోపాయముల మూలముగఁ గూడ రాజు కామనులను లోఁబఱచుకొనెను. (4) మఱియుపార్లమెంటునకు సభ్యులనియమించుకొను పద్ధతిలోఁ గూడ ననేకములులోపము లుండెను. పార్లమెంటుయొక్క యధికారము ట్యూడరు రాజులకాలము నాటికే స్థిరపడినందున, ట్యూడరులును స్టూవర్టులును గూడ పార్లమెంటు లేకుండఁ బని చేయఁజాలక, తమ కనుకూలముగ వోట్లనిచ్చువారి సంఖ్య వృద్ధిచేయుటకై చిన్నపల్లెలలోని సామాన్యులకుఁ గూడ పార్లమెంటునకు సభ్యుల నియమించు కొను స్వాతంత్ర్యము నిచ్చుచువచ్చిరి. ఇట్లుస్థానికజనుల ఘనతను గాని స్థలము యొక్క యౌన్నత్యమునుగాని జనసంఖ్యనుగాని పాటించక

స్వల్పజనసంఖ్యగల పల్లెలకుఁ బట్టణములకు లేని సభ్యనియమనస్వాతంత్ర్య మియ్యఁబడినది. మఱియు నొకకాలమున ఘనతవహించి బాహుళ్యముగా సభ్యనియమనాధికారము నొందిన పట్టణములు కాలక్రమముచేఁ బల్లెలైనవి. నానాటికిఁ బ్రాముఖ్యత వహించి జనసమృద్ధములైన పట్టణములలో నత్యల్పసంఖ్యాకులకే యొక్కనియమనాధికారము నుండుటయు వచ్చినది. ఈ కారణములచే రాజానుగ్రహము కలుగునని చాలవలననిట్టి నియమనాధికారము గలవారికి వర్తమానముల నంపియు లంచముల నొసఁగియు రాజు తనకిష్టమైనట్లు పార్లమెంటులోఁ గూర్చుండ నియ్యఁగలవారినే పార్లమెంటు సభ్యులుగా నియమింపఁబడునట్లు చేయుచుండెను. కొన్ని ఘనకుటుంబముల కొక్కొక్కదానికి 6, 8, 10 మంది సభ్యులను గూడ పార్లమెంటునకుఁ బంపు నధికారముగలదు. పిరికిలోఁబడినవారు వీరికిష్టులైనవారిని సభ్యత్వమునకు నియమించునట్లు చేయుటకుఁ గూడ నాయకులు వలను గలిగియుండెను. రాజకీయ వ్యవహారముల గోడు తెలియని వారికి లంచమిచ్చి సభ్యుల నేర్పఱచునట్లు చేయుటకు సంపన్నులెంతో ద్రవ్యమును వెచ్చించుచు వచ్చిరి. జాను విల్కిసు అను పార్లమెంటుసభ్యుఁడు రాజునకు వ్యతిరేకముగ నడచుకొనఁగా కామన్సులు రాజుమాట కెదురుదాటక యాతని లంచముల కాశించి యాతనికిఁ జేయరాని యవమానములఁ జేసి యాతని కెన్నో బాధలు పెట్టిరి. విదేశరాజులతోడి సంబంధమునుగూర్చియు మఱియితర రాజకీయ వ్యవహారములనుగూర్చియు రాజు ప్రతిసంవత్సర ప్రారంభము నందున నొకలేఖను పార్లమెంటువారి యెదుటఁ జదువు నాచార మెంకాలముగలదు. ఈలేఖలో ఫ్రాన్సుతోడి సఖ్యము కొఱకు జరుగుచున్న ప్రయత్నములను గూర్చి రాజు వ్రాసిన సంగతులను జానువిల్కిసు ఖండించి యొక్క వార్తాపత్రికను బ్రకటింపఁగా నాతనిని [illegible] నేరము నకై పట్టుకొనిరి. పార్లమెంటు సభ్యుఁడగు వానినట్టి నేరమునకుఁ బట్టుకొనుటకు జారీకాఁబడిన వారంటులో నీతని పేరు నిర్దేశింపఁబడలేదు.

వార్తాపత్రికలోని ఖండన వాక్యములను వ్రాసినవారిని, దాని నచ్చువేసిన

వారిని, ప్రకటించిన వారిని బట్టుకొనుట కీవారంటులో నధికార మియ్యఁబడెను. వారంటు నిర్దిష్టముగా నున్న పేరులఁ జైవార్తాపత్రిక తో సంబంధమున్నవారలెందరో యనేకులను బట్టుకొనుటకవకాశమిచ్చెను. నుక నిర్దిష్టవారంట్లు శాసనవిరుద్ధములని 1765 సం॥లో ధర్మాగారికోర్టువారు తీర్మానిం చిరి. 1766 సం॥లో విగ్గుమంత్రిమండలి ప్రబలమైయున్నందున నిట్టి యనిర్దిష్టము లగు వారంట్లు ధర్మవిరుద్ధములని పార్లమెంటువారు నిర్ధారణము చేసిరి.

కోర్టువారు తీర్మానము చేయుటకును గాలవిలంబనము సహింపలేక, రాజ్యాంగ సభ్యులైన కామన్సువారు 1763 సం॥లో పైఖండనవాక్యములు రాజద్రోహ కరములైన నిందావాక్యములని తీర్మానించి, యీవార్తాపత్రిక బహిరంగముగా నగ్నికాహుతి కావించి విల్కిసును పార్లమెంటునుండి తరిమి వేసిరి. లండను నాగరికులు పార్లమెంటుసభవారి చర్యలనొల్లక విల్కిసుపక్ష మును జేపట్టిరి. కొంతకాలమునకు పార్లమెంటువారు వ్యతిరేకులైయున్నట్లు కనిపెట్టి కోర్టువారితీర్మానము బయలుపడకమును పే విల్కిసు ఫ్రాన్సు నకుఁ బారిపోయెను. కొన్ని సంవత్సరముల కాంగ్లండునకు మరలి రాఁగా మిడిల్‌సెక్సుమండలమువా రాతని తమకుఁ బ్రతినిధిగ పార్లమెంటు సభకుఁ బంపిరి. అప్పుడు పార్లమెంటు సభ్యునిగా నంగీకరింపక యాతఁడు ఖండన వాక్యములను వ్రాసినందులకు పార్లమెంటువా రాతని నందుండి దూరముగ వెడలఁ గొట్టిరి. మరియొకసారి మండలమువా రాతని బ్రతినిధిగ పార్లమెంటునకుఁ బంపఁగా నీతనికి సభ్యత్వార్హత తప్పిపోయినదని విడనాడి యాతనికంటెఁ దక్కువవోటులు సంపాదించుకొన్న మరియొకనిని పార్లమెంటునఁ జేర్చుకొ నిరి. పార్లమెంటునకు సభ్యులనియమించుకొను స్వాతంత్ర్యము ప్రజలకే కాని పార్లమెంటుసభ వారికి లేకపోయినను, పార్లమెంటుసభవారు రాజుతోఁగూడ నేకమై ప్రజల ధర్మములనే మఱచియుండుటచే నిట్టి వైపరీత్యము తటస్థ మయ్యెను. ఇందునకుఁ బ్రజల కాగ్రహము మిన్నుముట్టెను. లండను నాగరికులు పార్లమెంటును న్యూనతపఱచుటకు విల్కిసునకు లండను మేయ

[illegible] కారణముచే 'ఆర్థిక బిల్లు' యొక్క [illegible]. మొదట [illegible] సభలకు గల సేపలు [illegible] గలవి, పార్లమెంటు [illegible] ప్రజాస్వామ్య [illegible] లను గాపాడవలయున. సభ చాలించి సభ్యులను [illegible] రాజునకు విజ్ఞాపనమంపిరి. [illegible] పార్లమెంటు [illegible] నియమించుకొను విషయములో గల లోపములను [illegible] పార్లమెంటు సభవారిట్లు ప్రజాధిపాలకులకు [illegible] విశేషప్రతిపత్తి స్పష్టమయ్యెను. సభ్యుల [illegible] స్వాతంత్ర్య [illegible] జరుగవలసియున్నవి. ఆ కాలమున [illegible] పార్లమెంటు సభ్యులకు [illegible] వారు [illegible] నిట్టి శాసనవిస్తారణముతో [illegible], [illegible] గొన్ని మార్పులు చేయుటకు [illegible] జేతపనులవలన, బాధ్యతనొందిన [illegible] పార్లమెంటు సభ్య నియమన స్వాతంత్ర్యము [illegible] యుండెను. [illegible] రాజపక్షము వారికిని [illegible] కొనసాగలేదు. కాని, [illegible] రంగముగా మంత్రిపక్షమున [illegible] దేశము [illegible] పార్లమెంటు సభ [illegible], అంతయు [illegible] జర్పించుటకు [illegible] ప్రారంభించెను. [illegible] రాజ్యతంత్రము [illegible]

* పార్లమెంటు కలిసి ప్రసంగములను [illegible] గాని [illegible] రాజ్యతంత్రమును [illegible] తప్పిపోయెను.

ఈ కాలములో పార్లమెంటులో జరుగు వాదప్రతివాదములను వార్తాపత్రికలలో ప్రచురము చేయు నాచారము క్రొత్తగా వెలసినది. పార్లమెంటు చర్చలను గోప్యముగానుంచవలెనని [illegible] కాలము

లనేకప్రయత్నములను జేసిరి. రాజునిరంకుశుఁడై ప్రతికూలురగు పార్లమెంటు సభ్యులను దండనను చేయుచువచ్చుటచే, పార్లమెంటుచర్చలు గోప్యములుగా నుండుటయే పూర్వకాలమున క్షేమకరముగానుండెను. పార్లమెంటుసభవారెన్నిపాట్లుపడినను దుర్నీతుఁడగు నెవ్వఁడో యొకఁడు పార్లమెంటులో జరిగినసంభాషణములను రాజునకుఁ జెప్పుచుండుటయును, రాజాగ్రహగ్రస్తుఁడై యట్టిసంభాషణములను జేసినవారిని దండించుటయుఁ దఱచుగాఁ దటస్థించుచు వచ్చెను. ఇటీవల ముద్రాయంత్రములు వెలసినతరువాత, పార్లమెంటులో జరిగిన చర్చలనువినుటకు రాజునకును, ఆతనిమంత్రులకు నేకాక, ప్రజలకుఁగూడ ముచ్చటయ్యెను. మొదటిచార్లెసుకాలము నాటనుండియు వాదప్రకటనమునకు పార్లమెంటుసభవారు సుముఖులై యుండిరి కాని, ఒక్కొకప్పుడు ప్రకటనము చేసినవారిని పార్లమెంటుసభవారు దండించుచునే యుండిరి. పార్లమెంటుసభలో వాదములు జరుగునప్పుడు వాదప్రతివాదములను వ్రాసికొనుటకు లేఖకులను లోనికి రానిచ్చెడువారు కారు. అందుచేఁ బత్రికలలోఁ బ్రకటింపఁబడువాదప్రశంసలసంపూర్ణములుగను, సత్యవిరుద్ధములుగను నుండుచువచ్చినవి. పార్లమెంటు సభవారి యభిప్రాయములు జనాభిప్రాయమునకు వ్యతిరేకముగనున్న చార్లెసు మొదలుగాఁగల రాజులకాలమందుఁ బ్రకటింపఁబడిన వాదప్రశంసలలోని లోపములనుబట్టి పత్రికాసంపాదకులను పార్లమెంటుసభవారు దండనపాత్రులనుజేయుచు వచ్చిరి. 1771 సం॥లో జానువిల్కిసుప్రోత్సాహపఱుపఁగాఁ గొందఱు పత్రికాధిపతులు పార్లమెంటుచర్చలను బ్రకటించిరి. వీరిని బట్టుకొనుటకు పార్లమెంటుసభవారాజ్ఞాపించిరిగాని పత్రికాధిపతులీయాజ్ఞను దృణీకరించి పట్టుపడరైరి. అందుమీఁద వీరినిబట్టుకొనుటకయి రాజుత్తరవు చేసెను. దీనినిబట్టి యిద్దఱను బట్టుకొనిరిగాని లండనుపట్టణ ప్రధానాధికారి (Lord Mojor) శాసనవిరుద్ధమైన నేరమును జేసినట్లీయుత్తరువులలో వివరింపఁబడనందున నీపత్రికాధిపతులఁ బట్టుకొనఁగూడదని నిర్ణయించి వారిని విడుదల చేయించెను. ఈపత్రికాధిపతులు పార్లమెంటులో సభ్యులే కనుక వారిని బిలువనంపి, పార్లమెంటుసభవారు వారిని గారాగృహమున కంపిరి. పార్ల

మెంటులో నిందునకుఁ బ్రతిపక్షిగా నున్నవారును లండనుపట్టణ వాసులును దీనికంగీకరించక వారియాగ్రహమును జూపించుచు నీవ్యవహారము నింతటితోఁ జాలించుకొనిరి. నాటనుండియుఁ బ్రజాక్షేపమునకు వెఱచి, పార్లమెంటు చర్చలను సరిగాఁ బ్రకటించిన వారిని నిరాక్షేపముగా వదలిపెట్టిరి. ఇట్టిప్రకటనములవలన రాజకీయవ్యవహారములనుగూర్చి ప్రజలకు శ్రద్ధపుట్టెను. ఇంతకుఁ బూర్వము శాసనముల ప్రాభవమే యధికముగా నుండుచువచ్చెను గాని, ఈ ప్రకటన స్వాతంత్ర్యము స్థిరపడినకొలది వార్తాపత్రికలే పార్లమెంటుచర్చలను బాహాటముగఁ బ్రకటించుచు విమర్శించుచు ఖండించుచు రాజ్యతంత్రమును సన్మార్గమున నడపుటకు ముఖ్యసాధనములయ్యెను. రాజ్యవ్యవహారములను గుఱించి బుద్ధిమంతులు గ్రంథములను వ్రాయుచు సాధకబాధకములను విమర్శించుచువచ్చిరి. ఇట్టివిమర్శనములు పార్లమెంటుసభవారి యెడలను దొరతనమువారియెడలను నిందాస్వభావముగలవని విమర్శకులను పార్లమెంటుసభవారు దండనపాత్రులనుగఁ జేయుచువచ్చిరి. చేయఁబడినవిమర్శనము నిందాస్వభావముగలదని తీర్మానించువారు జడ్జీలయియుండిరి. వీరికి జూరీలు సహకారులుగా నుండిరిగాని, విమర్శకుఁడు శిక్షార్హుఁడగునా కాఁడా యనునంశమును తీర్మానించుటయే వీరిపని యగుటచే, ఇదినిందాస్వభావముగలది, ఇది కాదని, తీర్మానించుపని జడ్జీలయందే యుండెను. జడ్జీలు పార్లమెంటుయొక్క యనుగ్రహమును, రాజానుగ్రహమును గోరి వారియిష్టానుసారము నడచుకోవలసినవారైనందున నిట్టి వ్యవహారములలో న్యాయమును జరుపకుండుటకు విశేషావకాశము కలిగియుండెను. ఈబాధను తొలగించుటకు 1792 సం॥లో మహాసభ యీ విషయములకై యొకఆక్టు చేయఁబడెను. దీనినిబట్టి చేసినపని నేరమగునా కాదాయనునంశమును, విమర్శకుఁడు దోషస్థుఁడగునా కాఁడా యనునంశమును, నిర్ధారణము చేయుపని జూరీలయందేయుంచఁబడుటచే, రాజకార్యములసాధకబాధకములనుగుఱించి వ్రాయువారు జంకును గొంకును లేక గ్రంథములను బ్రకటించుచు వచ్చిరి. దొరతనమువారిపైకిఁ దిరుగఁబోవుటకుఁ బురికొల్పు వ్రాతలే యింతటనుండి శిక్షాపాత్రములైనవి కాని, అందునకుఁ గొంచెమైన ఖండనగ్రంథముల కపా[illegible]ప్పెను.

అధ్యాయము. 19.

అమెరికాయుద్ధము (1775-1782)

మూడవ జార్జి.

ఇంగ్లాండునకును ఫ్రాన్సునకును 1756-1763సం-లకు జరిగిన సప్తవర్ష యుద్ధములో, అమెరికాదేశీయులింగ్లాండుసాహాయ్యము నపేక్షించి వారిమూలమున విజయులైరి. 1763సంలో పారిసుపట్టణమున జరిగినసంధి నాటనుండియు నమెరికనులకు శత్రుభయము తొలఁగిపోయెను. ఈ యమెరికనులు వెనుక యింగ్లాండునుండి వలసవచ్చినవారై యుగుటచే వారి కింగ్లాండు మాతృదేశము. అమెరికా పెంపుడుభూమి. దీనికిఁ దగు వాచకపద మాంధ్రమున లేనందున కాలోనీ యను నాంగ్లపదమునే యిట వాడవలసి వచ్చినది. ఈరెంటికిని నిట్టి తల్లిపిల్లలసంబంధ మగుటచేతనే ఫ్రెంచివారివలన నమెరికనులకాపద వాటిల్లినప్పుడు మాతృదేశము జోక్యము పుచ్చుకొనవలసి వచ్చినది. ఐనను మాతృదేశమునకును కాలోనీలకును నన్యోన్యసంబంధము నిర్ధారణము కాకపోవుట చేనప్పుడప్పుడు కలఁతలు పొడచూపుచువచ్చినవి. తమ్మును జిన్నగాఁ జూచుట లేదనియు, తమదేశమునకు వచ్చు గవర్నరులు సమర్థులు కారనియు, చట్టములు న్యాయవిరుద్ధములనియు, కాలోనీవారు గొణఁగుకొనుచువచ్చిరి. ఫ్రెంచివారి తోడియుద్ధమునాటికున్న హద్దుదాటి పశ్చిమముగఁ బోయి యమెరికనులు నివాసములేర్పఱచుకొనఁగూడదనియు, మాతృదేశీయులవర్తక సౌకర్యమునకు వారవరోధములు పెట్టఁగూడదనియు, మాతృభూమితోఁ దమ్మును రక్షించుచున్నందులకు కాలోనియనులు మాతృదేశమునకుఁ బన్ను చెల్లించవలెననియు ఆంగ్లేయులు తలఁచుచుండిరి.

కాలోనియనులకుఁ బన్నుకట్టునిశ్చయమునే తుదకిరెండు దేశములకును నెయ్యముపోయి కయ్యము ప్రజ్వరిల్లెను. 3-వ జార్జికిఁ బూర్వమెన్నఁడు కాలోనియనులకుఁ బన్నుకట్టుటకు మాతృదేశము ప్రయత్నము చేయలేదు. ఆ

నచ్చుటకమెరికను లాడఁబడలేదు. ఫ్రెంచివారితోడి యుద్ధము సంప్రాప్త మైననాఁటినుండియు నమెరికాదేశము సంపన్నమై ప్రాముఖ్యత వహించి తోడి దేశములలో నెన్నికకు వచ్చెను. అందలి వివిధమండలములవారొక్కొక్క రాజకార్యసమితి నేర్పఱచుకొని ఆంగ్లేయప్రభు నాధిపత్యముక్రిందఁ దమ స్వాతంత్ర్యమును గాపాడుకొనుచు రాజకార్యములను నెరవేర్చుకొనుచుం డిరి. వీరిస్వాతంత్ర్యప్రతిష్ఠ నణఁగఁవలెనని జార్జిప్రభుకంకెంతయుఁ గోరియుండెను. వీరిసంరక్షణార్థము ఫ్రాన్సుదేశముతోడ సల్పించినయుద్ధమునకొఱకుఁ జేయ బడిన ఋణముల విమోచనము నిమిత్తమాంగ్లేయులకుఁ బన్నులధికముగఁ గట్టఁ బడెను. ఈఋణముయొక్క దుర్భరభారము తగ్గించుటకై యమెరికాదేశీయులవలనఁ గొంతపన్ను వసూలుచేయవలెనను తలంపుతో 1765 సంII లో స్టాంపుఆక్టుఁ సంబంధములైన పత్రములన్నిటికి స్టాంపులుండవలెనని తీర్మానించఁబ ర్లమెంటు సెలవులేకుండ రాజుస్వతంత్రుఁడై పన్నుకట్టఁగూడదని ప్రజలకష్టసుఖములను గాపాడుకొను నిమిత్తము ప్రతినిధులను నియ వి పార్లమెంటునకు సభ్యులుగఁ బంపుకొనవలెననియు, పార్లమెంటు బ్రజలంగీకరించి విధించుకొన్న పన్నులనేకాని ఇతరములను చఁ గూడదనియు నాంగ్లరాజనీతిప్రకరణమునందు స్థిరపడియున్నవి రికనుబయాత్ర దేశమునుండి వలసవెళ్ళినవారైనను మాతృదేశీయుల నాటుబడినవారే కనుక, నీతిరాజనీతివిరుద్ధమైన పన్నునచ్చుకొనము ..యు, స్టాంపులేకపోయినను లావుసంబంధములైన పత్రములు చెల్లవలెననియు నొక్కిముక్కిగా నమెరికనులందఱు నిశ్చయించుకొనిరి. ఇంటనింగ్లాండునఁ గొందఱిట్టిపన్ను రాజనీతివిరుద్ధమని విమర్శించి వాదించిరి. అందుచే నాంగ్ల దొరతనమువారీ చట్టమును 1766 సంII లో మార్పుచేసికొనిరి. కాని మరుసటిసం వత్సరమునందే యమెరికాయందు నిలుపఁబడిన దొరతనమును బోషించునిమిత్త మును, ధర్మపరిపాలనార్థము నిలుపఁబడిన న్యాయసభలఁ బోషించు నిమిత్త మును, తేయాకు మొదలగు నాఱువస్తువులపైఁ బన్నుగట్టుట కొకరివిన్యా సతిరుగ నెలకొల్పఁబడెను. ఈపన్నుకూడ రాజనీతికిఁదప్పినదేయని యమె

రికనులు నిరాకరించిరి. 1770 సం॥లో నొక్క తేయాకుమీఁదనే పన్ను నిలిపెద మఱి దానినుండ నిచ్చి తక్కినయైనవస్తువులమీఁద పన్నుతొలఁగించి, అమెరికనులను సమాధానపఱుపవలెనని యాంగ్లదొరతనమువారు పాటుపడిరిగాని అమెరికను ప్రజలవలన నియమితులగు ప్రతినిధులాంగ్లపార్లమెంటులో సభ్యులుగానుండి యీపన్నులు విధించలేదుగనుక మొదలేపన్ను లియ్యమని కలోనియనులు నిరాకరించిరి.

ఇదియిట్లుండఁగా మఱియొక కలహకారణము తటస్థించెను. అమెరికాదేశపుసరకు లమెరికనుల యోడలమీఁద నింగ్లాండునకు రాఁగూడదనియు, ఆంగ్లదేశపుసరకు లమెరికాకాంగ్లయోడలమీఁద రాఁగూడదనియు, నిషేధించు చట్టములా కాలములో నమలులోనున్నందున, రహస్యముగఁ గను మొఱఁగించి అమెరికనుపడవలు అమెరికాసరకుల నింగ్లాండునకుఁ గొనిపోకుండ జాగ్రత పెట్టు నిమిత్తము పోలీసుభటులు సముద్రతీరమునఁ గాచుకొని యుందురు. ఒకసారిపోలీసువారిట్టి రహస్యముగనిపెట్టి దిగుమతి సరకులను దెచ్చిన యమెరికను పడవవాండ్రను బట్టుకొనఁగా నమెరికనులు పోలీసువారినుండి పడవవాండ్రను విడిపించిరి. ఇందువలన నానాటికాంగ్లదొరతనమువారు నిల్పిన పోలీసువారికిని, అమెరికనులకును, వైరము హెచ్చి 1770సం॥లోఁ గొందఱను పోలీసువారు చంపుటఁ దటస్థించెను. నాఁటనుండియు నమెరికనుల మనస్సులో నాంగ్లదొరతనము మీఁదవైరబుద్ధి నాటుకొనియుండెను.

తేయాకుమీఁది పన్ను నిలుపఁబడినందున నమెరికనులు దాని నుపయోగించుట మానుకొనిరి. అంతకును నాంగ్లదొరతనమువారు పన్ను మాఫుచేయకుండుటఁ జూచి, అమెరికాదేశమునకు దిగుమతికివచ్చిన కొన్ని తేయాకుపడవలలోని తేయాకునముద్రిన కప్పించిరి. ఇందునకుఁ బ్రతిఘాతముగా నాంగ్లదొరతనమువా రమెరికనులందఱనుదండింపఁదలపెట్టి (1773) బోస్టనురేవునుండియోడల రాకపోకలనరికట్టి, మెసాచుసెట్టుకాలనీ (మండలము) యొక్క స్వాతంత్ర్యమును రద్దుపఱచిరి. ధర్మసంస్థాపనమునకుఁ బూనుకొన్న కలోనియనుల ధర్మదీక్షయింతటితో నొక్కపోవునా? ధర్మప్రతిజ్ఞను

విడువవలవని రాజకార్యసమితివారు దేశస్థులకుఁ బ్రబోధించి, ఆంగ్లగవర్నరు నాధిపత్యము నొకమూలకుఁ ద్రోసిపుచ్చి, తామే స్వతంత్రముగ నొక ప్రతినిధి సంఘము నేర్పఱచికొని మండలరాజకార్యములను చేసుకొన నారంభించిరి. ఇట్లొకమండలము స్వాతంత్ర్యమును దీక్షవేసినందులకన్ని మండలములవారు నేకమై తమకుఁ గూడ నట్టి యిక్కట్టు పుట్టునంచుఁ గాపాడుకొనుటకై యాకాలమున నమెరికాయందు వెలసియున్న పదుమూఁడు మండలములనుండియు నేఁబదియేవురు ప్రతినిధులు 1774 సం॥లో కాంగ్రెసుగా సమకూడి స్వాతంత్ర్యనిర్ధారణ పత్రికనొకటి లిఖించి, ఆంగ్లేయులతో సమముగా సర్వస్వాతంత్ర్యములను గోరుచు నింగ్లాండుతోడి వర్తకమే కూడదని బహిష్కారనిర్ణయము చేసికొని, ఆంగ్లరాష్ట్రమహాజనులకును, కనడాయను నుత్తరదేశవాసులకును, రాజునకును, పత్రికలనంపిరి. ఇందుపైఁ బ్రధాని యమెరికనులపైఁ బన్నుమాపుచేయుట కిష్టపడెను గాని రాజతనిమాటలు సాగనియ్యఁడయ్యెను. అమెరికావారి కష్టసుఖముల నంతగా నెఱుఁగనివారై పార్లమెంటుసభవారుకూడ రాజుతో నేకాభిప్రాయులై కలోనియనులకు గర్వపరిహారము చేయవలెనని పట్టుపట్టిరి. ఇంగ్లాండు జనసమృద్ధము ధనసమృద్ధము బలవంతమునునగుటవలన, యుద్ధవిద్య నెఱుఁగని స్వల్పసంఖ్యాకులైన పేద యమెరికనుల నవలీలగ జయించవచ్చునని యాంగ్లజనులు తలంచియుండిరి. కాని, అమెరికనులు కష్టజీవనులైన దృఢకాయులగుట వలనను, కడుదూరముననున్న యింగ్లాండునుండి యుద్ధవీరులను యుద్ధపరికరములను దెచ్చుకొనవలసిన కష్టమాంగ్లేయుల కుండుటచేతను, స్వాతంత్ర్యసంపాదనార్థ మమెరికనులకు బలవత్తరమగు తీవ్రప్రతిజ్ఞ యుండుటచేతను, విజయలక్ష్మి యమెరికనులనే యాశ్రయించెను. అతిదుచ్చేఁబికికిపంచలై పాకీపోక యమెరికనులు తమముంగలనిల్వలేరను నాంగ్లేయుల దంభోక్తులు యుద్ధముయొక్క ప్రారంభ చరిత్రములోనే యమెరికనుల విజయములవలన కల్లలైనవి. అందుచే యుప్పొంగిన్న విజయోత్సాహముతో కలోనియనులు 1775 సం॥లో మరల కాంగ్రెసుసభ చేసి యుద్ధమునకు వలయు ధనమును గూడఁ బెట్టి 'జార్జివాషింగుటను' అను ప్రసిద్ధ వీరుని

సేనానాయకత్వమునకు నియమించిరి. అదివఱకీ కలోనియనులలో నొకరిపై నొకరికుండు పరస్పర వైరముల నీ దేశసామాన్యోపద్రవమునుండర విస్మరించి యందఱు నేకభావముతో నీమహాపురుని నాయకత్వమును గొడఁబడిరి. ఈ తఁడు కలోనియనులను యుద్ధవిద్యయందు నేర్పరులఁజేసెను. కాలోని లన్నిటిని సమష్టిమీఁద నడుపునిమిత్తము సాంఘిక స్వతంత్రరాజ్యపద్ధతి యొకటి యుండవలెనని కాంగ్రెసువారు నిశ్చయించి స్వాతంత్ర్యపత్రిక నొకదానిని స్థిరపఱుచుకొని, ఇంగ్లీషుకు శత్రులైన ఫ్రెంచివారి నీయుద్ధములోఁ దమకు సాహాయ్యము కోరి దూతలనంపిరి. ఫ్రెంచివారు సాయముచేయుట కంగీకరించుటకుఁ బూర్వమే సరటోగా యనుచోట నాంగ్లేయులను నమెరికనులు ముట్టడివేసి 5750 మందిని ఖయిదీలనుగాఁ బట్టుకొని తక్కిన వారిని నిరాయుధులనుజేసిరి. (1777)

ఈ పరాజయమునకు సిగ్గుపడి యింగ్లాండున మంత్రులమెరికనులతో సంధిచేసికొనఁదలఁచి వారిపైఁబన్నుగట్టుటకు నాంగ్లపార్లమెంటునకు నెందలే యధికారములేదని యంగీకరించుమని రాజును బలవంతపెట్టిరి గాని జార్జిమూఁడెంత పట్టుదలతో యుద్ధమునడపి యమెరికనుల లోఁబఱచుకొనవలెనని సంకల్పించియుండుటచే వారి ప్రయత్నములు కొనసాగలేదు. ఇంగ్లాండువంటి బలాఢ్యమైన దేశము నెదిరించుట కమెరికనులు తగుదురా యను సందేహముచే ఫ్రాన్సురాజు వీరికి సహాయము చేయుట కొకవత్సరమువఱకు తడవు చేసెను. సరటోగా యొద్ద నమెరికనులవలన నాంగ్లేయులు పొందిన పరాజయ వృత్తాంతమును ఫ్రెంచివారు విన్న మీఁదట మాత్ర మట్టిసంశయమును విడనాడి, 1778 సం॥ లో గష్టసుఖము లేవివచ్చినను నొకరికొకరు సాహాయ్యులై నిలుచునట్లు ఫ్రెంచివారమెరికనులతో సంధిచేసికొనిరి. ఈవార్త యింగ్లాండునఁ దెలియఁగానే, పరాజయమువలని దైన్యముదిగజారి, కడమట్టయుద్ధము సాగించవలెనను పూనిక యాంగ్లేయుల నావహించెను. ప్రపంచమునఁగల రాజ్యములన్నిటిలో నింగ్లాండు బలపరాక్రమములందుఁ గడుమిన్నయని

యాంగ్లేయుల కొకపాయప్రతిష్ఠ యయుండుటచే ఫ్రెంచివారితోడ నమెరిక నులు చేసికొన్న కూటమికి వాసుజంకలేదు. ఈయుత్తరాంతరమందే స్పెయినును కూడ నమెరికాతోఁ గలసెను. ఈ సంవత్సరమునఁ బ్రారంభమైన ఘోర కలహము నానాఁటికి నలుగడల నల్లుకొని, యూరోపాయం దాంగ్లేయులను సాహాయ్యము చేయుట కొక్కరాజైనలేకుండ నందఱును విరోధులై కాల్వక మునుపఁ బ్రతిఘటించిరి. ఇంతకుమును నజేయమై తుపాకిఁ గ్లాండు దిగ్విజయము చేసి జగత్ప్రఖ్యాతితో రాణిల్లెను. స్పానియులును ఫ్రెంచివారుగలసి యింగ్లాండుపై దాడివెడల సమకట్టి, ప్రాన్సుదేశమునకును, ఇంగ్లాండు దేశము నకును, మధ్యనున్న యింగ్లీషుకాలువలో నోడలనడిపించి సరిహద్దు వారిక్కవా రంభించిరి. ఇంగ్లాండురాజ్యముక్క వర్తకము నరికట్టుట కుద్దేశించి మధ్యధరాస ముద్రమునను పలుపుచుంచిపడి జిబ్రాల్టరు రేవు నాంగ్లేయుల స్వాధీనము నుండి తప్పింపవలెనని 1779-1782 సం॥ వఱకు ముట్టడించి విఫలులైరి. ఇంతట నొల్లండులుకూడ శత్రుకూటమునఁ గలసిరి. ఐరోపాయందు కొంత యాటలు సాగనందున నిండియాలో స్వదేశరాజులను బురికొల్పి యాంగ్లేయులనుండి తఱుమవలెనని ఫ్రెంచివారు మహారాష్ట్రులతోఁ గుతంత్రములు సాగించిరి. ఐనను మొదటి గవర్నరుజనరలుగానున్న వారను హేస్టింగ్సు మహారాష్ట్రుల నోడించి యాంగ్లేయ రాజ్యమును గాపాడెను. అఁట నమెరికాలోనైన నీ శత్రుకూటముయొక్క దుష్ప్రయత్నములంతఁగాఁ గొనసాగలేదు.

ఇట్లింతటను నాంగ్లేయు లజేయులై యుండఁగా, అమెరికాలో నాంగ్ల నాయకుఁ డొకఁడు యార్కుటవునులో విడిసియున్నతఱిని, అమెరికనుల నాయకుఁడగు వాషింగ్టనును గలసు, ఫ్రెంచివారు సముద్రపు తట్టునను, ముట్టడించిరి. తినుబండారములకు లోబుబడి యాంగ్లభటులు ఆకట నకనక లాడుచుండిరి. వెనుకటిసనదులో గావాటిపరాజయమును బోలిన పరాజయప్రతిలంపు నను లోనై యాంగ్లనాయకుఁడు శత్రువులచేతఁ జిక్కెను. ఈయోటమికిఁ దలయెత్తలేక ప్రధాని పదిచాలింపుకొనెను. ఆంగ్లేయుల పరాభవముచే నుత్సహింపఁ బడి యైర్లాండు దేశస్థు లాంగ్లేయుల క్రూరమైన దొరతనమునుండి విడిపడఁ

డలపెట్టిరి. పేరునకై ర్లాండునకు నొక సేనయు, ఒక పార్లమెంటును, కొందఱు మేజస్ట్రీటులును నుండిరి గాని, ఐరిషుజన బాహుళ్యమునకు వీనిలోఁ బ్రవేశమే లేదు. ఆదేశములో ప్రాటెస్టెంటులకంటె కాథొలిక్కు లైదురెట్లుండిరి. ఇంత మంది కాథొలిక్కులకును సమస్తదేశమం దెవిధమైన స్వతంత్రముగాని యధికారము కాని లేదు. ఆదేశపుకోర్టులలో కాథొలిక్కులు ప్లీడర్లుగానైనఁ బనిచేసికొనఁగూడదు. పార్లమెంటునకుఁ దమపక్షమునఁ బ్రతినిధులనుబంపుకొనుటకు స్వాతంత్ర్యములేదు. కాథొలిక్కుల భూవసతులన్నియు రాజద్రోహము మోపి క్రమక్రమముగా దివాణమునకు దొరతనమువారు కలుపుకొనిరి. మత విషయములో మాత్రము వారి యిష్టానుసారము దేవతార్చనము జరిగించుకొను స్వాతంత్ర్యమియ్యఁబడినది. తక్కిన యన్ని విషయములలోను జనబాహుళ్యమంతయు ప్రాటెస్టెంటుల కూలిపనులు చేయుచు, వారికి నీళ్లుమోయుచు వారికిఁగట్టెలనుగొట్టుచు నికృష్టజీవనము చేయవలసినవారయిరి. మిగిలిన ప్రాటెస్టెంటులకు దేశాభిమానములేక, ఐర్లాండును బ్రవాస ప్రదేశమునుగాఁ జూచుకొనుచు, ఐరిషుదేశవాసులమని చెప్పుకొనుటయే ప్రతిష్ఠాభంగముగాఁ దలంచుచు, మాపూర్వు లాంగ్లేయులనియు స్కాటులనియుఁ బ్రతిష్ఠలుపలుకుచు నివసించుచున్నారు. ప్రాటెస్టెంటులలోఁగొందఱు పరిపత్త్వచారకు లున్నారని యిదివఱకే చెప్పియున్నాము. ఐర్లాండునందలి ప్రాటెస్టెంట్లలో పరిపత్త్వచారకులు సగమువఱకున్నందున వీరుకూడ కాథొలిక్కులతోఁబాటుగ బాధలపాలై యుండిరి. రాజానుమతమగు మతము నవలంబించిన ప్రాటెస్టెంటులు ప్రజలలో ద్వాదశాంశముందురు. దొరతనసంబంధమయిన యధికారమంతయు గొప్ప ప్రాటెస్టెంటు భూస్వాముల చేతులలోను, తక్కిన క్రిందియుద్యోగములన్నియు నీద్వాదశాంశమగు ప్రాటెస్టెంట్ల చేతులలోను న్నవి. వెనుకటిరాజులనాఁడు ఐరిషుపార్లమెంటును రాజువశమందుంచుకొనుటకుఁగా నుచితానుచితము లాలోచించక పార్లమెంటునకు సభ్యుల నియమించుకొను స్వాతంత్ర్యమియ్యఁబడిన నల్పజనపదములు (Rotten boroughs) బలవంతులగు ప్రాటెస్టెంటు భూస్వాములకు నానాటికి వశమైనవి. వీరి

మూలమున నీభూస్వాములు తమకు వశవర్తులై మసలుకొను కాపులను గూర్చుకొని, తాము లార్డులై, విశృంఖలముగ దేశము నేలుచుండిరి. ఆంగ్ల దొరతనమువారు పంపిన రాజప్రతినిధికి వీరే మంతనకాండ్రై ప్రాయికముగ రాజకార్యములను దామే నడపించుచుఁ, బ్రతిఫలముగ పెన్షనులను, ఉద్యోగములిచ్చినందులకు లంచములను స్వీకరించుచు దోఁచిగాండ్రై ధనము గూడఁ బెట్టుచుండిరి. ఈ కారణములచే నొకశతాబ్దమునుండి యైర్లాండు కడుహీనముగఁ బరిపాలింపఁబడుచుండెను. ఇంగ్లాండులో నీదొరతనమువారికి సంబంధముండుటచేతను, ఐరిషు పార్లమెంటువారింగ్లీషు పార్లమెంటునకు లోఁబడినవారగుటచేతను, కొంతవఱకైన వారిలోనుండవలసి వచ్చినది కాని లేకున్నచో నింక నెట్టిదురితములపాలగునో చెప్పనలవి కాదు. ఇంగ్లాండునందలి ప్రివీకౌన్సిలు వారాలోచించి స్థిరపఱచిన చట్టములను నీయైరిషు పార్లమెంటు వారు తలయూఁచవలెను; లేకున్న నిరాకరింపవలెను. అంతేకాక దేశముయొక్క స్థితిగతులననుసరించి క్రొత్తమార్పులను జేయుటకు వీరికి స్వాతంత్ర్యము లేదు. ఐరిషు పార్లమెంటులో లార్డులు చేయు పనుల నాంగ్లపార్లమెంటులోని లార్డు లప్పీలుకోర్టువారుగానుండి విమర్శించుచుండిరి. ఇంతటితో సరిపెట్టక, మూఁడవవిలియము కాలమునుండియు నైర్లాండుల వర్తకమును జంపివేయుటకును, వ్యవసాయమును వర్ధిల్లకుండఁ జేయుటకును ఇంగ్లాండనేకప్రయత్నములఁ జేసెను. ఐర్లాండుల పశువులనుగాని గొఱ్ఱెలనుగాని యింగ్లాండురేవుపట్టణములకైర్లాండు లెగుమతి చేయకుండ నాంగ్ల పార్లమెంటువారు నిషిద్ధశాసనముల నెలకొల్పి, ఆంగ్లభూస్వాములకు లాభమును సంపాదించిపెట్టిరి. ఇంగ్లాండులోని యున్నివర్తకులకు లాభముతక్కువగునని యుంచి యైర్లాండువారు నున్ని నెగుమతి చేయఁగూడదని నిషేధించిరి ఇట్లనేకపాట్లుపడి దుష్పరిపాలనమునకు దారిద్ర్యదేవతను దోడు చేసిరి. అది యేమిపాపమోకాని దరిద్రులయందే సంతానవృద్ధి యధికముయి దారిద్ర్యపీడ నినుమడించుట ప్రకృతిమర్యాద గనుక, నికృష్టజీవనులగు కాథొలిక్కుల జనసంఖ్య మితిమీఱి పెరుగుచుండెను. ఇన్నిటికిఁ దోడు క్షామముకూడ నీదేశమునకే కాపురము వచ్చి దేశమును భూలోకనరకమును జేసినది.

కాథొలిక్కు లష్టకష్టముల నొక్కరేగి తమకష్టములను నివారణము చేసి కొనుటకుఁ బ్రయత్నించుచుండఁగా స్వదేశప్రొటెస్టెంటులే వారి నణఁచుచువచ్చిరి. రాజకీయ వ్యవహారములను జక్కఁబెట్టుకొనుటను గురించి వారంతఁగా నెఱుఁగరు. సాంఘికవ్యవహారలోపములు దుస్సహములై బాధింపఁగాఁ దమప్రొటెస్టెంటులే తిరుగఁబోయిరనుచు నూహించుకొనిరి. హానోవరు జార్జి రాజ్యమునకు వచ్చినప్పుడు ప్రొటెస్టెంటులవలని కార్యములను గొంతవఱ కుఁ దొలఁగించి కాథొలిక్కులను రక్షింపవలెనని కొంతప్రయత్నము చేయఁబడెను. ఇందున కిష్టములేనివారై, ఐరిషుపార్లమెంటువారు ఇంగ్లండువారి తమవారికి ప్రత్యుత్తరమిచ్చుటకు బిల్లు చేయుటకు నిరాకరించి, ఇంగ్లండుపార్లమెంటు వారి యాధిపత్యమును దొలఁగించి తమకు స్వతంత్రముగఁ జట్టములు చేసికొనుట కధికారమిమ్మని కోరిరి. ఈ వ్యవహార మప్పుడింతటితో ముగియలేదు. అమెరికాయుద్ధము ప్రారంభమైనతరువాత నైర్లాండువారి ప్రార్థనముల నిరాకరించినయెడల ఫ్రెంచివారితో వారేకమగుదురనియు, అందువలన నింగ్లాండు తోడి సంబంధము నైర్లాండు వదలించుకొని స్వాతంత్ర్యము వడయుననియు భయముపుట్టఁ జొచ్చెను. ఫ్రెంచివారు దండెత్తుదురను భయము కలుగఁగానే, ఐర్లాండును గాపాడుటకుఁ దగిన రక్షకసైన్యము లేనందున, మీ దేశమును శత్రువులనుండి కాపాడుకొను సాధనములను మీరే కూడఁబెట్టుకొన వలసినదని యాంగ్లేయదొరతనమువా రైరిషుప్రజలకు సందేశము పంపిరి. ఇందున కధికులై 1779సం॥లో నలుబదివేలమంది వాలంటీరు లాయుధహస్తులై నిలఁబడిరి. వీరందరు ను ప్రొటెస్టెంటులును, ప్రొటెస్టెంటు నాయకులచే నడపఁబడువారునై యుండిరి. ప్రొటెస్టెంటులలో మహావక్తయు ప్రసిద్ధుఁడునగు గ్రట్టను దొర, ఐర్లాండు పార్లమెంటువారు దేశకాలస్థితులనుబట్టి స్వతంత్రముగఁ జట్టములు చేసికొనుట కధికారము కలిగియుండవలెననియు, ఐరిషుపార్లమెంటులోని వారు చేయుపనులమీఁద నాంగ్లేయుల కపీలధికార ముండఁగూడదనియు బోధించుచుండిరి. పైఁజెప్పఁబడిన వాలంటరులతో కాథొలిక్కు లేకభావములేక యుదాసీనులై యుండుట చూచి, వారి కష్టములనుగూడఁ దొలఁగింపఁ

బాటుపరాజవంశమును యొప్పించివారి సాయమును సంపాదించిరి. ఇందులను గూడి తిరుగఁబడుదురని భయముగలిగి యాంగ్లేయులు తమపక్షమున కిరి నెడు రొడ్డ నొక్కఁడైన భటుఁడు లేకుండుట తెలిసికొని, అక్కడ, ఆ వెరి కామాట యెట్లున్నను యింగ్లండు ఐర్లాండులను సమాధానపఱుచుటయే ముఖ్యకర్తవ్యమని మంత్రిమండలివారాలోచింప వలసినవారైరి.

ఇట్లు అమెరికాను, ఐర్లాండును నిరంతరశత్రువుగా నెలవైనను రాజు యొక్క ప్రయత్నము వ్యర్థమయ్యెను. దేశమందేర్పడిన యిరుపక్షములలోఁ బ్రబలులగు వారి మంతనమునకుఁ గట్టుపడి యాంగ్ల రాజ్యాంగ [illegible] వేర్చ పలసియుండెను. స్థిరపడిన దేశాచారములను [illegible] కానే సర్వాధికారిగా యేలుచున్నను దుస్సాధ్యమగు వానికిఁ [illegible] మంత్రులను, బాసలను, కల్లతనములను నాధారము చేసి, తన [illegible] నడుచుకొన్న లార్డునార్తు అను ప్రధానిని నామమాత్రముగా [illegible] వచ్చినట్లు రాజ్యము చేసె. జార్జి విఫలమనోరథుఁడై ఇంత [illegible] తరణము గాని మంత్రిమండలివారు నడుపునట్లు నడుచుకొనవలసినవాఁ డయ్యెను. గతపది వత్సరములలో జార్జి చేసిన స్వీకరాజ్యము నడుపుటఁ కెన్నఁడు సాధ్యము కాదు. అందుచే 1783 సం॥లో మంత్రిమండలి విగ్గులతో 'రాకింగ్‌హాము' అను ప్రధాని యాధిపత్యము క్రింద నైర్లాండునకు రాజకీయ విషయములందును కోర్టువ్యవహారములందును స్వాతంత్ర్యమలవడుటయు, అమెరికాతో సఖ్యము సమకూరుటయుఁ దటస్థించెను. ఐర్లాండు పార్లమెంటునకు సర్వస్వాతంత్ర్యము నిచ్చుచు నాంగ్ల పార్లమెంటువారొక శాసనమును జేసిరి. రెండు దేశములకును రాజొక్కఁడే యను విషయము దప్ప, ఇతర విషయములందొకదానితో నొకదానికి సంబంధము లేదు. అమెరికను యుద్ధమును జాలించి వారికిఁగూడ స్వాతంత్ర్యము నిచ్చుటకు రాయబారము లారంభింపఁబడినవి. వెనుక ఓడించినవారిని అమెరికనులను సమాఖ్య చేసికొన్నప్పుడు వారందఱకును సమాధానమయిన రీతిని దప్ప, యింగ్లాండుతో సఖ్యము చేసికొనఁ గూడదని యేర్పాటు జరిగెను. ఇటీవల స్పానియా వీరితోఁ గూడినప్పుడే పద్ధతిమీఁద నే వారికి నెయ్యము కదిరెను.

ఇప్పుడాంగ్లేయులు రాయబారము లారంభింపఁగానే జిబ్రాల్టరు రేవును దమ కిచ్చినఁగాని సంధి పలుకు పడదని స్పానియులును, ఇండియాలో బంగాళ దేశము తప్ప తక్కినదంతయుఁ దమపరము కావలెనని ఫ్రెంచివారును పట్టు పట్టిరి. భూమిమీఁద నాంగ్లేయుల కిప్పుడు కొంచెము మెఱిఁగియున్నను, నీటిమీఁద వారి ప్రాభవము కొఱఁతపడలేదు. 1780సం॥లో రాడ్నీ యనునొక ప్రసిద్ధ నావిక నాయకుఁడు స్పానియుల యోడల గుంపు నోడింపఁగా నది చెల్లాచెదరై నశించి నాలుగుమాత్రము దేశమును జేరఁగలిగినవి. అమెరికా దేశమునకుఁ బశ్చిమమున నున్న ద్వీపులలో ఫ్రెంచివారియోడ లీ యాంగ్ల నావిక నాయకునితోఁ బోరలేక చెల్లాచెదరై 1782సం॥లో నష్టపడిపోయెను. తుదకు నీటిమీఁద నాంగ్లేయులతోఁ బోరలేక జిబ్రాల్టరునొద్ద వీరినోడింప వలెనని స్పానియులును ఫ్రెంచివారును వీరిపైకిఁ బడి యప్పుడుఁగూడ నోడి పోయిరి. అంతట చిరకాలవిలంబనమునకుఁ దావీక యమెరికను సంఘరాజ్యము లను పేరితోఁ బరగుచున్న కాలనీలు సర్వస్వతంత్రములయి రాజ్యము నడుపు కొనునట్లును, అమెరికాలో నుత్తరభూములగు కెనడా మండలమును, న్యూఫ వుండులాండుద్వీపమును, నాంగ్లేయులు నిలుపుకొనునట్లును 1782సం॥లో నమె రికనులును నాంగ్లేయులును సఖ్యపడిరి. ఇంతటితో నమెరికాతోడి యుద్ధము ముగిసెను. ఈ సఖ్యమే ఫ్రెంచివారితోడను స్పానియులతోడను సఖ్యము లకు దారితీసెను. ఈయుద్ధమువలన ఫ్రెంచివారికేమియు లాభము కలుగలేదు. స్పానియులు మాత్రము రెండుద్వీపములను సంపాదించుకొనిరి. ఇంగ్లాండు యొక్క జగద్విస్తృతిప్రతాపము నడఁచుటకు వీరిద్దఱు తలపెట్టిరి. అమెరి కను కాలనీలు విడిపోవుటతప్ప, ఇంగ్లాండున కెట్టికొఱఁతయుఁ గలుగలేదు. విడిపోయిన యమెరికావలని నష్టము నిండియా పూడఁదీసినది. అమెరికా లోనైన యుత్తరభూములు దీని స్వాధీనములోనే యుండెను. పశ్చిమ ద్వీపుల కపాయము కలుగనే లేదు. ఈ యుద్ధముతో నాంగ్లేయుల నావికప్రతిష్ఠ మఱింత వృద్ధియయ్యెను. ఈ యుద్ధసమాప్తికాలమున మాత్రము దేశము నకుఁ గలిగిన లాభనష్టముల యథాస్థితి జనులకు గోచరింపక విశేషనష్టము

కలిగినట్లే భావింపఁబడుచు వచ్చినది. ఇంతటితో నింగ్లాండుయొక్క వాసి యొక్కపోయెనని భ్రమించువారు తలఁచిరి. ఆంగ్లేయుల భావిచరిత్రమే వారి యభిప్రాయము యథార్థమునకు దూరమని తెలియఁజేయఁగలదు. ఈ యుద్ధమువలన వచ్చిన నష్టములను బాపుకొనవలెనని యిప్పటికిని పూనికతో నాంగ్లేయులు పాటుపడి యిండస్ట్రీలను వృద్ధిచేసికొనిరి. దీనివలన నిదివఱకెన్నం డెఱుఁగని ధనాభివృద్ధి కలిగినది. ఆస్ట్రేలియాయం దాంగ్లేయులు నివాస మేర్పఱచుకొని వర్తకమును విరివిచేసికొనిరి. నానాటికి నమెరికాలోఁ దుల్యమైన రాజ్యమొకటి యీ యాస్ట్రేలియాయందు కనుపడెను. అఁట అమెరికనులును నీ యుద్ధము చాలించుకొని స్వదేశమునందు నభివృద్ధి నొంది సరిలేని సంపదను, ఐశ్వర్యమును, ప్రఖ్యాతిని సంపాదించుకొనిరి. ఇంతటనుండి యాంగ్లేయు లింగ్లాండునందే పెంపొందుటకు మాఱుగ నచటను నంటకొని విరివిగ రెండవ గోళార్థమం దమెరికనులను వేగముతో వృద్ధినొంది ప్రపంచమున నెల్లెడల వ్యాపింపఁగలిగిరి. 1783 సం॥లో నమెరికాలో ముప్పది లక్షలమాత్రము ముండిరి. ఇప్పుడు దేశమంతయు నాక్రమించుకొని నాలుగు కోట్లవఱకు విజృంభించిరి. సంఖ్యయందును, సంపదయందును, బలమందును, అమెరికనులిప్పుడు మాతృదేశవాస్తవ్యుల మించియుండిరి. ఇంగ్లాండును, అమెరికాయును, నిఁక ముందెన్నఁడు నేకరాజ్యముగఁ గలిసికొనలేకపోయినను, అన్నిలక్షణములలో నిరువురు నేకస్వభావము గలవారు. ఓడలవలనను, తంతివార్తలవలనను, రెండు దేశములకును గలదూరము నానాటికి సన్నగిలుచున్నది. ఒకరితో నొకరికిఁ గాలక్రమమున నెయ్యము పెంపొందుచున్నది. దేశాచార భేదములును, రాజనీతివ్యత్యయములును దినదినము సమసిపోవుచున్నవి. ఆస్ట్రేలియాయం దేర్పడుచున్న యాంగ్లశాఖ అమెరికనులవలెనే మాతృదేశమునుండి విడిపోవచ్చును. అయినను నీమూఁడు దేశములందును బ్రజల యాచార వ్యవహారములు సమములే. ఈ దేశములలోని ప్రజలు వృద్ధినొంది యమెరికాయందుఁ గొన్నియర్బుదములుగను, ఆస్ట్రేలియాయందుఁ గొన్నికోట్లుగను పెరిగినయెడలఁ బ్రపంచమందలి యితరదేశములలోఁ గూడఁ దమ యాచారములను, రాజకీయ స్వాతంత్ర్య ధర్మములను, ఆంగ్లభాషను, ఆంగ్ల విజ్ఞాన పుంజమును, ప్రసాదించి నాగరికబీజముల నంతట వెదఁజల్లఁగలరు.

అధ్యాయము, 20

—— .o. ——

ఇంగ్లాండుయొక్క యింటస్ట్రీల ప్రాభవము. 1782–1792.

మూఁడవజార్జి

ఇంగ్లాండునుండి అమెరికా విడిపోయినతరువాత ప్రపంచచరిత్రమారి పోయినది. ఇంగ్లీషువారు మొదట నాదేశమునకు వలసపోయనప్పుడది యనామకమై నాగరికతావాసనలేక యాటవికజనులతో నిండియుండెను. ఆంగ్లేయులచట నివాసములను గూర్చుకొన్నతరువాతనైనను, మాతృదేశవిసర్జనముకలుగువఱకునునీదేశమునకునామరూపములులేవు. స్వదేశస్వాతంత్ర్యము సంపాదించుకొనవలెననియు, విదేశపారతంత్ర్య మనర్థదాయకమనియు, పరస్పరవైరము దుర్బలహేతువనియు, సాముదాయకప్రయోజన మపేక్షణీయమనియు, మొదలగు రాజనీతుల నమెరికనులు మాతృదేశముతోడి యుద్ధములో నేర్చుకొని దేశాభిమానమును జాత్యభిమానమును బెంపుచేసికొని దేశసామాన్యముతో సంబంధించిన రాజకార్యములలో నప్రమత్తులై సకలకళలందును వృద్ధినొంది సరిలేని యైశ్వర్యమును సంపాదించుకొనిరి. ఇంతటి విస్తీర్ణదేశమును నష్టపోయి జీర్ణమైన యాంగ్లదేశ మెట్లు వైన్యోపహతమై యదుగంటక కష్టసముద్రమును దాటఁగలుగునని తటస్థదక్షులు శంకాశీలురై తల లూచుచుండిరి. కాని భావిచరిత్రనుబట్టి చూచినయెడల మనుపటికంటెను, ఇంగ్లాండుదేశము ప్రతాపమహితమై ధైర్యస్థైర్యములతో ముందంజ వేసి జగదేకప్రతిష్ఠావంతమై వర్ధిల్లినది- అమెరికాయుద్ధమును వెన్నుదన్ని దశవత్సరముల స్వల్పకాలములో ఘోరయుద్ధమున ముంచివేసిన ఫ్రెంచివారి యుక్కడఁగించుటలోను, ఫ్రెంచివారికి నాయకుఁడగు నెపోలియను నూఁతగాఁగొని నలుగడలఁగవిసిన యైరోపారాజ

మండలిని వాటర్లూయుద్ధమునఁ ద్రుణీకరించుటలోను, ఆంగ్లదేశము చూపిన బలపరాక్రమము లపూర్వదృష్టములై ప్రపంచమును నివ్వెఱపఱచెను. డస్సి, తలవంపులపాలై యమెరికాఁయుద్ధమును జాలించుకొనవలసిన దైనను, అభ్యుదయపరంపరలతో నిండినయింగ్లాండుయొక్క తరువాతివత్సరము లమెరికనుల యభ్యుదయ దినములకంటె ఘనగౌరవములందుఁ దీసిపోవునవి కావు.. ఇప్పుడన్నిశాఖలయందుఁ గన్నులపండువ చేయుచున్న యింగ్లాండు మహోన్నతి యాదురదృష్టపు యుద్ధము నాఁటనుండియే ప్రారంభమైనది. గణించుచున్న పదునెనిమిదవ శతాబ్దము నాటి ప్రజల నిస్సారుష పరిమత్తతను గడఁద్రోచి దానిస్థానమున లౌకికవ్యవహార నీతిరతియు, పరోపకార క్రియాదీక్షయు, అవ్యాజదైవభక్తియు, నెలకొల్పిన దీకాలమహిమయేకాని వేఱుకాదు. ఈకాలమందే సాహిత్యగ్రంథములు వేనవేలుగా వృద్ధియై జ్ఞానధనమును నలుగడల వెదఁజల్లినవి. ఈకాలమునందే ఆంగ్లజనులు వ్యవసాయమే యేకవృత్తిగాఁగలిగి యనుభవించుదారిద్ర్యమును బాపుకొని, యిండస్ట్రీలను వస్తునిర్మాణ (వ్యాపారములను) వృద్ధిచేసికొని ధనవంతులై సుఖసాధనములగు గృహోపకరణములన్నిఁటిని విరివిగాఁ దయారుచేసికొని, ప్రపంచమంతయుఁ దమయొద్ద నేవానిని విలుచునట్లును దేశమును గామధేనువనఁదగినట్లును మార్చివేసిరి. జార్జియొక్క రాచరికమునకుఁ బ్రథమదినములలో దేశమంతటను గాలువలు త్రవ్వఁబడి వర్తకద్రవ్యములను నొకచోటనుండి మఱియొకచోటికి సుకరముగాఁ గొనిపోఁబడుటకు మార్గము లేర్పఱచఁబడెను. జేమ్సువాట్టుఅనువాఁడు నీటియావిరిమూలమున బండ్లను నడపుసాధనమును గ్రొత్తఁగాఁగనిపెట్టెను- ఈయమెరికాయుద్ధకాలములోనే దేశమునకుధనాభివృద్ధి కలుగుటకుమార్గములన్నిఁటిని సూచించునొక గ్రంథరాజము బయలువెడలెను- మతవిషయమున సంస్కర్తలుబయలువెడలి సన్మతధర్మములనుబోధింప నారంభింపఁగామతాచార్యులు పూర్వమువలె జంతువుల వేటలయందుఁ గాలమువ్యర్థపుచ్చక జ్ఞానబోధయం దప్రమత్తులై పనిచేయ నేర్చుకొనిరి. సంపన్నులువిషయలోలురై పూర్వమువలెనీతితప్పి వర్తించు

టకు మారుగా సత్యనిరతులై వర్తించుటకు నేర్చుకొనిరి. దుష్టవర్తనులును, అవినీతులును, అజ్ఞానులును, దేహసౌఖ్యముతప్పి బాధపడువారును, దరిద్రులును, విటకాండ్రును బూర్వమువలె ననాదృతులై సన్మార్గమునుజూపి యాదరించువారు లేక భ్రష్టులుగా వలసిన కాలము మారిపోయినది. వీరిదుర్గతినిబాసి పరలోకచింతయు, పాపభీతియు నేర్పుట కెందరో పరోపకారులు బయలుదేరిరి. పని పాటలనుండి విశ్రాంతి కొఱకేర్పడిన యాదివారములందుఁ గాయకష్టములవలన జీవించుపనివాండ్రకు జ్ఞానోపదేశము చేయుటకుఁ బాఠశాలలు ప్రారంభింపఁబడినవి. అసాధులచేనపాయము నొందినవారికిని, దుఃఖాక్రాంతులై యుండువారికిని చిత్తశాంతియొనర్చ యుచితముగ నన్నపానములిచ్చి మందులిచ్చుటకు ధర్మవైద్యశాలలును, ధర్మసత్రములును, దేవాలయములును వెలసినవి. ఆఫ్రికా మొదలగు దేశములలో మనుష్యులనుజంతువులవలెఁ గ్రయవిక్రయములను జేసికొనుచు, వారికష్టసుఖముల నాలోచింపక జంతువులచేఁ బనిచేయించినట్లు పనిచేయించుకొనుచుండు బానిసలవ్యాపారమప్పుడు విరివిగా వ్యాపించియుండఁగా దానిని నిర్మూలము చేయుటకు దయార్ద్రహృదయులగు నుపకారపురుషులు కంకణముగట్టిపోరాడి మాన్పించి ధన్యులైరి. ఆకాలమందు ఖయిదీలబాధలువర్ణింపనలవికాక యుండెను. దయాసముద్రుడైన యానికృష్టపురుషుల బాధలకుజాలినొంది 'జానుహోవర్డు' అనుధర్మచిత్తుఁడు మిక్కిలికష్టతోడను బట్టుదలతోడను గారాగృహములకుఁ బోయివారికష్టములను జూచివానిని నివారించు మార్గములనాలోచించి పార్లమెంటువారికి విన్నవించెను. జయిలరులు తమయుద్యోగములను ధనమువెచ్చించి సంపాదించుకొను చుండిరి. వీలయినంతవఱకు ఖయిదీలను బాధించివారి వలనధనము పోగుచేసికొనుచుండిరి. విచారణమువిూఁద కోర్టువారు రిమాండుఖయిదీలను నిర్దోషులని తీరుమానించి విడుదలచేసినను జయిలరులు తమకురావలసిన ధనమునిచ్చువఱకుఁ బోనియ్యమనితిరుగ ఖయిదులో నుంచుచువచ్చిరి. నేరమునకుఁదండనముపాలైనఖయిదీలును, ఋణదాతలకుసొమ్ము తీర్పలేక ఖయిదుపాలయిన వారును లుంగలులుంగలుగా నొక్కచోటనే

యుంచఁబడుచు వచ్చిరి. ఖయిదీలలో స్త్రీపురుషులనైన వేఱుచేయక యొక చోటనే యుంచుచువచ్చిరి. ఏజయిలును భూలోకనరకముపలెఁ గ్రూర కృత్యములకును జారత్వమునకును నిలయమైయుండెను. వీనినుండి తప్పించు టకు మృత్యువయిన నడ్డుపడవలెను. తేమదేవత బలిపుచ్చుకొనవలెను. ఈ దురితనిలయములలో నిత్యనివాసము చేయుచున్న జ్వరదేవతకుఁ బునఁబెట్టు కొనవలెనుగాని మఱియొకగతిలేదు. ఈసంగతులనన్నిటిని హోవర్డుస్వయ ముగాఁ గన్నులతోఁజూచి వానివలన ఖయిదీలకుఁగలుగు బాధలననుభవ ముచేఁ జూడవలెనని కారాగృహములోపలి యొకయిరుకు-చీఁకటి గదిలో నున్న ఖయిదీ యొకదీనిరక్షింపుఁడని కోరునంత బాధపడుచుండఁగాఁ దానా గదిలో నుండఁగలిగి నంతసేపుతలుపు మూసికొనియుండి చూచెను. ఇట్టి యనుభవపూర్వకమైన యథార్థవాక్యములతో హోవర్డు ఖయిదీలబాధలను వివరించుచునొక గ్రంథమును బ్రకటించగా నాంగ్లదొరతనము వారితఁడు తెలిపినమార్గముల ననుసరించి కారాగృహములందలి యేర్పాటులను మార్చు కొనిరి. ఈతఁడింగ్లాండులోని చెఱసాలలను బాగుచేయుటతోఁ దృప్తినొం దక హాలండు జర్మనీమొదలగు దేశములలోని జయిలులనుగూడఁ బరీక్షించెను. ఈతని దయాంతరంగమింతటితోఁ దృప్తినొందక ప్లేగువ్యాధిపీడితులగువారి బాధనపనయించుటకుఁ దత్కారణములను గనుకొనుటకై యీవ్యాధిగ్రస్త స్థలములకుఁబోఁగా నాతనికిజ్వరముసోకి యుసురుబాపెను.

లోకోపకారముగ జీవనము ధారపోయుటయే యీశ్వరప్రీతికర మగు కర్మకాండమను సద్ధర్మమే దేశమున నాటుకొన్న కొలఁది స్వదేశపరదేశ వివక్షతయు, స్వజాతివిజాత్యభిమానమును సమసిపోయి, విశాలవిశ్వమంతయు బ్రహ్మమందిరమనియు, మానవకోటియంతయు భ్రాతృసమానమనియుఁ బ్రజలెంచుచు వచ్చిరి. దేశకాలజాతిభేద వివక్షతనెఱుఁగని యిట్టిసర్వజన సౌభ్రాతృతా బుద్ధివలననే యాకాలమందు హిందువులుకూడ నాంగ్లేయు లవలెనే దుష్పరిపాలనమునుండి రక్షింపఁబడవలెనని జనసామాన్యము తలం చుచువచ్చిరి.

బానిసపు వర్తకమీకాలమున విరివిగా వ్యాపించియున్నదని చెప్పియుంటిమి. విదేశములకు ఎలిజబెత్తుకాలమున నావికయాత్రలు నడపిన నావికులు నీగ్రోజాతివారిని కుత్సితోపాయములవలన వశపఱచుకొని వారిని బానిసలనుగా విక్రయించి ధనము సంపాదించుకొనుటకు సిగ్గుపడరైరి. స్పానియాతోడి యుద్ధములో నాంగ్లనాయకుఁడగు మార్లబరోయొక్క ప్రతాపమువలన నింగ్లాండునకులభించిన లాభములలో నాఫ్రికానుండి స్పానియా రాష్ట్రమునకు బానిసలను గొనిపోయి విక్రయించుకొనుట కాంగ్లేయులు పొందిన ప్రత్యేకస్వాతంత్ర్యమే ప్రధానమైనది. ఆంగ్లేయులు క్రొత్తగా నమెరికాయందు నివాసము లేర్పఱచుకొన్న తరువాత నాదేశమందును, దానికిఁ బశ్చిమముననున్న ద్వీపములందును, బానిసలవ్యాపారమును దెచ్చిపెట్టినవా రాంగ్లేయులే. లివర్పూలు పట్టణమందలి వర్తకుల భాగ్యములో సగము వంతు బానిసల వ్యాపారమువలననే లభించినది. ఈబానిసల వర్తకమువ కంటె ఘోరతరమును పాపకరమును నైన దింకొకటి లేదు. ఈదుర్వ్యాపారమువలననే యాఫ్రికాఖండము నాశమై నికృష్టగతికి వచ్చినది. బానిసలు పడు బాధలు వర్ణింపఁ దరముగాదు. ఇట్లన్నివిధముల నీవ రక్తము ఘోరమైనను, అమెరికా యుద్ధమునకుఁ బూర్వ మింగ్లీషువారి యుల్లములందు దయాంకురములు మొలకలెత్తలేదు. ఈయుద్ధ సమాప్తియైన తరువాతనే యీవ్యాపారము కడుహేయమై దుర్భరముగాఁదోఁచి శాసనమూలమున దీనినిమాన్పవలెననిగోచరించినది. 1788సం॥లో నిందునిమిత్తము పార్లమెంటులో నొకబిల్లుప్రస్తావించఁబడినదిగాని, ఈవ్యాపారమువలనధనముసంపాదించుచున్న లివర్పూలు వర్తకుల యాటంకము వలనను, కామనులకు దీనిని మాన్పవలెనని తీవ్ర సంకల్పము లేనందువలనను, ఈప్రయత్నము కొనసాగలేదు. ఐనను నానాటికి దీనిని నిర్మూలింపవలెనను పూనిక విజృంభించుటచే పార్లమెంటువారు దీనిని నిషేధించుచు శాసనమును జేసిరి. ఈవ్యాపారము మాన్పఁబడిన తోడనే బానిసతనమే రూపుమాసెను.

మూడవ జార్జి రాజ్యమునకు వచ్చునాటికే యింగ్లాండు చేతిపనులకుఁ బ్రసిద్ధివడసియున్నను, జనబాహుళ్యమునకు వ్యవసాయమే ముఖ్యవృత్తిగా నుండెను. చేతిపనులు క్రమక్రమముగా మెల్లఁగా వృద్ధియగుచు వచ్చినవి. వీనియందుఁ బనిగలిగియున్న జనసంఖ్య స్వల్పముగానే యుండెను. వీనివలన దేశము సంపన్నమైనదని చెప్పుటకుఁదగినంత వ్యాప్తిలేదు. చిరకాలము నుండి యున్ని వర్తకము సాగుచున్నందున, తక్కినపనులకంటె నిదియే యెక్కువగా నుండెను. బట్టలనేత మాంచెస్టరువంటి యొకటి రెండు పట్టణములందుమాత్రము జరుగుచుండి నందున పదునెనిమిదవ శతాబ్దమందు బట్టల యెగుమతి 50000 సవరనుల విలువకంటె మించలేదు. దూది పట్టు సరకులును నిట్లే స్వల్ప మాత్రములై యుండెను. మొత్తము మీఁద నేతపనులవలన దేశమునకు ధనము వృద్ధియగుచున్నదని చెప్పుటకు వీలులేదు. ఆకాలమున నింకను గనులఁ ద్రవ్వి, ఇనుము మొదలగు లోహములను నేలబొగ్గుమూలమునఁ గరగించుకొనుపని విరివిగా సాగుచుండ లేదు. ఇందునకు నేలబొగ్గు పనికివచ్చుననియే యప్పటివారికిఁ దెలియకవంటచెఱకునే యుపయోగించెడివారు. అప్పుడు స్వీడను నుండి బాహుళ్యముగా నినుప సామానులఁ దెచ్చుకొనుచు వచ్చిరి. ఇనుపవస్తువులను జేయుటలోఁ బనివాండ్రకు నైపుణ్యమే లేకపోవుటవలన విరివిగా వస్తువులు తయారుచేయఁబడుట కవకాశము లేకపోయెను. ఉన్ని నేత, నూలునేతయు, మనదేశములో వలెనే గుడిసెలయందుఁ జేతులతో జరుగుచుండెను. ఆవిరి యంత్రములు వెలసిన తరువాతనే వీని నేతకొఱకు ఫాక్టొరీలు బయలుదేరికోటానకోటులుగా వస్త్రములు తయారు చేయఁబడుచు వచ్చినవి.

ఒక వేళ విరివిగా వస్త్రములు తయారుచేయఁబడినను, ఆకాలమందు సరకుల నొకచోటనుండి మఱియొకచోటికిఁగొనిపోఁబడుటకుఁగాల్వలు మొదలగు బాటలేర్పడ నందున, నవినిరర్థకములు. వర్తకమువృద్ధియై బండ్లు పెరగిన కొలది పూర్వపు మెట్టబాటలు చెడిపోయినవి. మఱియు వర్తకము బండ్లు

పోవుటకువలనుపడని గుఱ్ఱపువడదారులగుండ, పల్లెలమీఁదుగా, సాగవలసివచ్చెను. అందుచే ఉన్నివర్తకము చాలవఱకు గుఱ్ఱముల మీఁద పోవలసివచ్చుటచే బట్టలవిలువకంటె కూలి యెక్కువయ్యెను. నేలబొగ్గుమొదలగు గురుపదార్థములను గొనిపోవుటకు సదుపాయములు బొత్తుగా లేనందున సముద్రతీర పట్టణములకును గొప్ప నదులగుండ మాత్రమే పోవలసివచ్చెను. మాంచెస్టరు నగరమునకుఁ గొంతదూరములో నేలబొగ్గుగనికలఁవాడొకడు తనగని నిరుపయోగముగా నుండుట కనిపెట్టి, మాంచెస్టరుసమీపమున నున్ననదివఱకు కాలువ త్రవ్వినయెడలఁ బడవలగుండ బొగ్గునచ్చటికిఁ గొనిపోవచ్చునని యూహించి, యొక కాలువ త్రవ్వెను. పిమ్మటనచ్చటినుండి నదిగుండనొక 'యక్విడక్టు' అను నంతర్వాహినిమూలమున మాంచెస్టరువఱకును గాలువను సాగించవలెనని యూహపుట్టి, కాలువ పెంపు చేయఁబడెను. 1767సం॥లో నీకాలువపూర్తి కాఁగానే సరకులను స్వల్పవెలలకునొకచోటనుండిమఱియొక్కచోటికి సులభముగఁగొనిపోవుటకిదియే యుపాయమని కనఁబడినందున దేశమంతటను నచిరకాలములోనఁ గాలువలల్లుకొనెను. ఇందుమూలమున నాంగ్లవర్తకము విరివిగా నాదేశములోనే నలుగడలకు వ్యాపించెను. పనివాండ్రవిశేషలాభము నొందవచ్చునని మూఁకలుమూఁకలుగాఁ జేతిపను లారంభించిరి. ఇంతవఱకును నేలబొగ్గువలని యుపయోగమును బాగుగా జనులెఱుఁగకపోవుటవలన భూమిలోనది రాణివాసము చేయవలసివచ్చెను. ఇటీవలకనిపెట్టి యింగ్లాండుయొక్క యుత్తరభూములందిదివఱకు వంటచెఱకుతోఁ గరఁగింపఁబడు నినుము నిప్పుడు నేలబొగ్గుతోఁగరగింపనేర్చుకొనిరి. దీనివలన నేఁబది సంవత్సరములలో 20000 సవరనులవిలువగల పనిమాత్రముజరుగుచుండు నినుమువర్తకము 1700000 సవరనులవఱకుఁ బెరిగినది. మఱియేఁబదివత్సరములలో నఱువదిలక్షలవఱకు వృద్ధియైనది. ఈయినుమువ్యాపారము నందలి యభివృద్ధిబట్టియే యైరోపాఖండమున కంతకును ఇండస్ట్రీలలో నింగ్లాండు మిన్నయైనది. కాలక్రమమున నినుముతో పాటుసీసము, రాగి, తగరముకూడ నుపయోగమునకు వచ్చినవి. ఆవిరియంత్రములు బయలుదేరి గనులను ద్రవ్వుట

మును, తర్విర్వీన లోహములను పనికిఱిట్లుగాఁ జేయుటకును, ఇండస్ట్రిసంబంధములైన పనులనన్నిటిఁ దయారుచేయుటకును నుపయోగింపఁ బడుచుండు నింగ్లాండుయొక్క యిండస్ట్రిల ప్రాభవము విజృంభించలేదు. 1776 సం॥లో నమెరికా యుద్ధము ముగియునాఁటికి కాపిటలంపిగ్రము లన్ని పనులనిమిత్తము బాహుళ్యముగా నుపయోగింపఁ బడినది.

బట్టలనేత విషయములో వలసినంత నూలుదొరకక నేతగాండ్రు కొంతకాలము చిక్కుపడిరి. తరువాత నొకమంగలివాడు కనిపెట్టిన యంత్ర సాహాయ్యమున నూలు సమృద్ధిగా దొరకి నేతగాండ్రు చేతిలో నేయఁ జాలనంత యధికముగాఁ దయారుచేయఁబడుచు వచ్చినది- అమెరికాయుద్ధము సమాప్తమయినతరువాత నేతయంత్రములుకూడ వెలసినవి- ఇట్టి యంత్ర సాహాయ్యముచేతనే నేతబట్టల వర్తకమునం దింగ్లాండు తక్కినదేశము లన్నిఁటికంటె మించి, ధనవంతమై, ప్రెంచివారితోడఁ దట్టమయిన ఘోర యుద్ధములో నిలువఁగలిగెను-

ఇట్లు విజృంభించిన యిండస్ట్రి వ్యాపారము లింగ్లాండున నుత్తర భూములలో విరివిగా వ్యాపించుటచే దక్షిణప్రాంతమునందలి జనులు చాల మంది నుత్తరమునకు మారిరి- ఫాక్టొరీలు కర్మశాలలు పట్టణములలో నేర్పడుటచేఁ బూర్వము ఫలవంతములగు భూములవలనఁ బ్రాముఖ్యత వహించిన యూళ్లలోని జనులు పట్టణములకుఁ జేరుకొనిరి. ఈవ్యాపార వృద్ధిచే వర్తకులును, ఫాక్టొరీ యధికారులును, బూర్వము వలె మూలమూలల నొదిగియుండక నలుగురిలోఁ దలయెత్తుకొని తిరుగుచు నీతి వర్తనులును, బరోపకారశీలురును, విశుద్ధచరితులును, భగవద్భక్తులునయి ఘనతకెక్కిరి. వీరికిట్టిగౌరవాతిశయము రాకపూర్వము దేశములో విశేషభూస్వాములే గౌరవభాజనులయి యుండుటవలన వారే పార్లమెంటులో సభ్యులై మంత్రి మండలివారై రాజ్యభారమును వహించి రాజకార్యదక్షులయి యుండిరి,

మూఁడవజార్జికాలములో రాజే దుర్నీతు లవలంబించుటవలన వీరుస్వప్రయోజనపరులై ద్రవ్యలోభముచే నక్రమలాభముల కాసించుచు సత్పక్షమం దాదరములేక స్వపక్షదురభిమాన ఘూర్వహులయి, రాజ్యతంత్రమును నడపుట కసమర్థులై, అధికారము ధనసంపాదనమునకు సాధనముగాఁ జూచుకొనుచుండిరి. రాజ్యాంగములన్నిఁటిలో ననగత్యములగు వ్యయములగుచుండెను. వ్యాపారదక్షులగు వర్తకసంఘమువారి కీయమితవ్యయము, పార్లమెంటువారి దుష్ప్రవర్తనయు హేయముగానుండెను. ఇంతేకాక వర్తకసంఘము వారు ధనవంతులును, ఐశ్వర్యవంతులును, నైయుండుటచే, తమకు రాజకార్యనిర్వాహకమందు జోక్యములేక, సామాటురాములగు భూస్వాముల కట్టియధికారము లుండుటకు సహించనివారయి, విగ్గులవారతనమును రూపుమాపఁ బూనుకొనియుండిరి. అందుచే నిప్పుడధికారమును వహించియున్న విగ్గులతో వీరికిఁ బ్రతికక్ష ప్రబలియుండెను.

స్పెయినుతోడ జరిగిన సప్తవర్ష సంగ్రామమందు దేశమునకు యశోవర్ధనుండయి రాజ్యతంత్రమును నడపి కీర్తిశేషుఁడైన పిట్టు విగ్గులకు విరోధియుఁ బ్రజలపక్షమువాఁడునై ప్రజలగౌరవాతిశయముచే వీరినణగఁ ద్రొక్కెను. ఈతఁడు స్వర్గస్థుండయినను, ఈతని నాయకత్వము క్రింద శిక్షితులయిన మంత్రికూటమువారు కొందఱింకను రాజ్యభారముఁబూనియుండిరి. ఈతని ద్వితీయపుత్రుఁడగు విలియముపిట్టు యిరువ-రెండు వత్సరముల చిఱుతప్రాయమువాఁడయినను విద్యాధికుఁడును, పితృశిక్షవలన రాజకార్యములం దారితేరనవాఁడును, ప్రజ్ఞావంతుఁడును, బ్రజలగౌరవమును జూరఁగొన్నవాఁడును, అయి పూజ్యుండయిన జనకునిచే నలంకరింపఁబడిన పక్షమువారిలోఁజేరి పార్లమెంటులోఁబలికిన మొదటి యుపన్యాసముతోడనే పార్లమెంటువారికి గౌరవపాత్రుఁడయ్యెను. ఈతఁడు వివేకముతోఁ బదునెనిమిది వత్సరములు ప్రధానమంత్రియయి రాజ్యభారమును బూని తన చిత్తస్థయిర్య మాహాత్మ్యముచే రాజుచేతను, బ్రతిపక్షులచేతను దాసోహ

ములననిపించుకొనెను. ప్రజలచే నియమింపఁబడిన పార్లమెంటువారాల మున రాజు నిరంకుశాధికారమునడపి దేశమును యుద్ధములోదింపి తలవంపుల పాలు చేసినందున, పార్లమెంటుయొక్క సభ్యనియమనములోనున్న లోపములే రాజునకిట్లు నడచుకొనుటకవకాశమిచ్చినవనియు, వీనినిసవరణముచేసినఁగాని దేశమునకు క్షేమముగలుగదనియు, విలియముపిట్టు కనిపెట్టి ఇందునిమిత్తము తండ్రియేర్పఱచిన పద్ధతిననుసరించి యొకబిల్లును పార్లమెంటు యెదుటఁ బెట్టెను. ఇట్టి సవరణమునకు సమ్మతించిన యెడల పార్లమెంటు సభ్యులలో ననేకులకు వచ్చులంచములు పోవుననియు, కొందఱకుఁ బలుకుబడి తగ్గుననియు, భయముపుట్టుటచే వారాబిల్లును నిరాకరించిరి. దీనికి బదులుగా బర్కు అను వాఁడు పార్లమెంటు సభ్యులు నియమింపఁబడుటలో రాజుపయోగించిన నింద్యోపాయములకవకాశముతొలఁగించుటకుద్దేశించిమఱియొకబిల్లుతెచ్చెను. రివిన్యూ ఆఫీసర్లును గవర్నమెంటు కంట్రాక్టరులును పార్లమెంటులో సభ్యులుగా నుండఁగూడదనియు, దొరతనమువారి రాజ్యాంగములందలి యనగత్యములైన యుద్యోగములను దగ్గించవలెననియు, ఈబిల్లుయొక్క యభిప్రాయము. ఈబిల్లు శాసనముగఁ జేయఁబడెనుగాని, సభ్యనియమనములోనున్న లోపములన్నియు దీనివలనఁ దొలఁగలేదు.

అధ్యాయము 21.

విలియము పిట్టు

మూఁడవజార్జి

విలియముపిట్టు యితరమంత్రుల వంటివాఁడు కాఁడు. ఫ్రెంచివా రాంగ్లేయులకుఁ గృతాపరాధులనియు, వారితో నెన్నఁడును సఖ్యము కూడ దనియు నాకాలమున పార్లమెంటు సభవారును మంత్రిమండలివారును దల చుచుండిరి. సంఘసామాన్య మంతయు సౌఖ్యపడినఁగాని అందలి జను లెవరికి వారు సౌఖ్యము గాంచలేరనియు, ప్రపంచమందలి రాజులందఱును సుఖముగ నున్నఁగాని యొక్కొక రాజ్యమునకు సౌఖ్యముగలుగదనియు, 'సర్వేజనా స్సుఖినోభవంతు,' 'లోకాస్సమస్తాస్సుఖినోభవంతు,' అను ధృఢవిశ్వాసముతోఁ బాటుపడి రాజ్యతంత్రమునునడపఁ బ్రయత్నించినవాఁడు విలియముపిట్టు. పైని వివరించిన ప్రకారము ప్రజ లన్ని విషయములందు నద్భుతముగా వృద్ధి లోనికివచ్చిరి. ఈపదునెనిమిదవ శతాబ్దమందు జనసంఖ్య మునుపటికంటె నినుమడించినది. జనసంఖ్యకంటెను ధన మధికముగాఁ బెరిగినది. అందుచే వెనుకటికంటె నొకయప్పుడమువఱకు నమెరికా యుద్ధమువలన దివాణము నకు ఋణ మెక్కువగాఁ బెరిగినను, అదియొకభారముగాఁ దోఁచలేదు. అమె రికా విడిపోవుటవలనదానితో నింగ్లాండునకువర్తకము పెరిగినది. వర్తకముతో ఇండస్ట్రీ పెరిగినది. ఇట్టియభివృద్ధిని మఱింత పెంపుచేసి రాజ్యము నభ్యుద యపరంపరలకు నిలయమగునట్లు నడపుట కసమాన ప్రజ్ఞావిశేషము ప్రధాని కుండవలెను. కాయకష్టమే ధనలక్ష్మికి పెంపుడుతల్లి; పనివాండ్రిపని కిష్టమైనట్లు వారు తమ యోగక్షేమములను గాపాడుకొని యయిశ్వర్య వంతు లగునట్లు స్వాతంత్ర్యము కలిగియుండవలెను. అట్లు కాక పని వాండ్ర యిష్టప్రవృత్తికి నడ్డములు కల్పించి యిచ్చవచ్చిన వృత్తుల నవలం బించుట కవకాశమియ్యకుండుటయు, నీదేశములో నీవృత్తులుమాత్రమే యుండవలెనని నియమించుటయు, నిచ్చవచ్చిన ట్లన్నిదేశ ములకును వర

కము సాగించుకొనకుండ నిరోధ శాసనములు చేయుటయు, నొక దేశము నకు మఱియొక దేశమునకును బరస్పర సంబంధము స్వేచ్ఛగా నడవకుండ నడ్డుపెట్టుటయు—— ఇట్టినిరోధములవలన పనివాండ్రును వర్తకులును నష్టపడి పోవుటయేకాక, రాజ్యము ధనహీనమగును. ఇట్టియనిరోధములను దొలఁగించుటకుఁ బాటుపడి విలియము పిట్టు పనిచేసినందున నీతని రాజ్యపద్ధతి క్రొత్తత్రోవలు త్రొక్కెను. విదేశవర్తక విషయమున నెట్టియడ్డులు లేకుండఁ జేయవలెననియు, రాజ్యాంగసంబంధములగు ననేక వ్యయములను దగ్గించి భారముగా నున్నపన్నులను దీసివేయవలెననియు, నితఁడు కొంత కృషిచేసెను గాని యీసద్ధర్మములు దేశమున స్థిరపడుటకుఁ జిరకాలము పట్టెను. రాజధర్మములలో నిట్టిసంస్కారములను జేయుటకీతఁడు పాటు పడు కాలముననే ఫ్రాన్సు దేశమువా రట్టి సద్ధర్మముల నవలంబించి, ఇందునకుఁ బ్రతిహుఁడైన తమరాజును దేశమునుండి లేచివేసి ప్రజాపరి పాలన పద్ధతులను నెలకొల్పుకొనుటవలన నైరోపా యంతయు నల్లకల్లోలమయ్యెను. మఱియు నాకాలమునఁ బనివాండ్రు చేసినవస్తువును దగిన ధరకు విక్రయించుకొని లాభమునుబొందుట కవకాశములేకుండఁ గొందఱు గొప్పవర్తకులు గుత్తగొని పనివాండ్రయొద్ద తక్కువవెలలకు వస్తువులను గొని హెచ్చుధరలకు విక్రయించి లాభము నొందుచుండిరి. పిట్టు యొక్కబలమంతయు వర్తకసంఘమువారిమీఁదనే యున్నందునఁ నీతనిదేర్పాటులకు వర్తకు లొకపట్టున నంగీకరించరైరి. పిట్టు శాంతము వహించి బహు నైపుణ్యముతో వారిని తననంకకుఁ దెచ్చుకొనఁగలిగెను. ఈతఁడు పైనఁజెప్పినసద్ధర్మముల ననుసరించి రాజ్యతంత్రమును మార్చఁ దలపెట్టిచేసిన ప్రథమ ప్రయత్నమే సాగలేదు. పార్లమెంటుసభ్యుల నియమించుటలోఁ గలలోపము లమెరికాయుద్ధము జరుగుచున్న కాలములోనే మంత్రులు కనిపెట్టి యునేక లనేక ప్రయత్నములు చేసిరి. కామనులలో రాజునకు లొంగక స్వతంత్రులై యున్న మండలమునకు మునుపటికంటె నెక్కువమందిసభ్యులఁ బంపుకొనన నధికారమిచ్చుట కీసిలండ్రిపాటు

పడెను. రిచిమాండను మఱియొక డ్యూకు, సంవత్సరమునకొకసారి పార్లమెంటుసభ్యులు క్రొత్తగ నియమింపఁబడవలె ననియు, దేశమును సమాన వైశాల్యముగల మండలములుగా విభజించి ప్రతిమండలము నుండియు సమానముగా సభ్యులు పార్లమెంటునకు వచ్చునట్లేర్పఱచవలెననియు జనులకందఱకును సభ్యుల నియమించుకొను నధికారముండవలెననియు, వాదించుచు వచ్చెను. పూర్వ ప్రాముఖ్యతను బోఁగొట్టుకొని హీనగతికి వచ్చిన ప్రదేశములకు సభ్యుల నియమించుకొను స్వాతంత్ర్యము తీసివేసి జనసంకులములైన మండలముల కియ్యవలెనని జాను విల్కిసు చెప్పుచు వచ్చెను. ఇప్పుడు విలియము పిట్టు యిందువిషయమయి యొకబిల్లు1785సం॥ లో పార్లమెంటు వారి యెదుటఁ దీసికొనివచ్చి నిర్జన ప్రదేశములకుఁ గాలక్రమమున సభ్యులను దీసివేయుటకును, అట్టి 36 ప్రదేశముల కిప్పుడే తొలగించుటకును, ముఖ్యమండలముల కట్లుతగ్గిపోయిన సభ్యుల నిచ్చుటకును, ఏర్పాటు చేసెను. ఇందునకడ్డము చెప్పకుండ రాజును గూడ సమాధాన పఱచెను. జీర్ణప్రదేశములందలి సభ్యులకు నష్ట పరిహారార్థము ద్రవ్యమిచ్చి సమాధాన పఱచుటకుఁగూడ యత్నించెను. కాని ప్రజాసామాన్యము కాని పార్లమెంటుసభవారు కాని దీని యుపయోగమును గ్రహించుపాటి ప్రజ్ఞావంతులు గాకపోవుటచే నీబిల్లును నిరాకరించిరి. ఈబిల్లు విచారణమునకువచ్చునాటికిపార్లమెంటులో లంచములు పుచ్చుకొను దురాచార మడుగంటినది. బర్కు అను వాఁడు చేయించిన శాసనమునుబట్టి దివాణముతో సంబంధము గలవారందఱు పార్లమెంటునకు దూరము చేయఁబడినందున రాజు పూర్వమువలె సభ్యులఁ గూడఁగట్టుకొని పనిచేయుట కవకాశము తప్పినది. అందుచే పిట్టుయొక్క బిల్లుమిక్కిలి యావశ్యకము కాదని తోఁచి దానిని నిరాకరించిరి.

పార్లమెంటు విషయమున పిట్టుయొక్క ప్రయత్నములు నిష్ఫలములైనను, దివాణమునకు వ్యయము తగ్గించుటయందును, పన్నులను తగ్గిం

చుటయందును నీతని కోరిక కొనసాగినది. ఈతఁడు మంత్రిపదమును బూను నాటికి దివాణమున కప్పిచ్చుటకుఁ బ్రజలు వెఱచుచుండిరి. ఎగుమతి దిగుమతి సరకులమీఁద దుర్భరములైన పన్నులుండుటచే వానినుండి తప్పించు కొనుట కనేక మాయోపాయములు పన్ని వర్తకులు దొరతనమువారిని వంచించుచుండిరి. అందుచే సర్కారునకు పన్ను తక్కువ జమ యగుచువచ్చినది. ఈలోటు పూడ్చుటకు నూతనముగా పన్నులు గట్టుచు వచ్చిరి. ఈలోపములను సవరించి దివాణముయొక్క ఋణమును దీర్చుట కెంతేని పిట్టు ప్రయత్నము చేసెను. వర్తకులు దొరతనమువారిని వంచించకుండ నెగుమతి దిగుమతులమీఁద పన్ను తగ్గించెను. సారాయిమున్నగు మద్యద్రవ్యములమీఁద పన్ను కట్టెను. రాజ్యాంగములలో జీతములను, ఉద్యోగములను, ఇతరవ్యయములను, తగ్గించుట కుపాయములను నిర్ణయింపనిమిత్తము కమిషనరుల నేర్పఱచెను. ఇండస్ట్రి వృద్ధినొందినందున పన్ను లధికముగా వచ్చుచుండెను. పన్నులు తగ్గించిన కొలది దివాణమునకు ధనము హెచ్చుచుండెను. ఇందుచే పిట్టు రెండు సంవత్సరములలోఁ బదిలక్షలు ఋణము తీర్చెను.

ఆంగ్ల పార్లమెంటునకు లోఁబడ నక్కఱలేకుండ నైర్లాండులోని పార్లమెంటునకు స్వాతంత్ర్య మియ్యఁబడెనని చెప్పియుంటిమి. ప్రజల దౌర్భాగ్యస్థితి యింతటితోఁ దొలఁగలేదనియు, దీనికి మూలకారణము దారిద్ర్యమే కాని మఱియొకటి కాదనియు పిట్టుకనిపెట్టి, ఆదేశపు పసువుల నిర్లాండున కెగుమతి చేయఁగూడదని యిదివఱలో నములులోనున్న చట్టమును దీసివేసి దుర్భరములైన పన్నులులేకుండ నాదేశస్థు లింగ్లాండుతో వర్తకము సాగించుకొనునట్లేర్పఱచ వలెననియు, నిందువలన నైర్లండు ప్రజల కాంగ్ల దొరతనమువారి యెడ భక్తివిశ్వాసములు పెరుగుననియు, వారు ధనవంతులును, ఐశ్వర్యవంతులును నగుదురనియు, పిట్టు తలంచి, ఇందువిషయమై పార్లమెంటులో

నొకబిల్లును 1785సంలోఁ దీసికొనివచ్చి, యాంగ్లవర్తకులును విగ్గులును దెచ్చిపెట్టిన
యడ్డములన్నిటిని నివారణము చేసి, యాంగ్ల పార్లమెంటు వారిచే నొప్పించగా,
ఐర్లాండు పార్లమెంటు సభ్యులు దూరపుచూపు లేనివారై యాబిల్లును నిరాక
రించి, మంత్రియొక్క సదుద్దేశము కొనసాగకుండఁ జేసిరి.

ఆకాలమున ఫ్రెంచివా రాంగ్లేయులకుఁ గ్రూరాపరాధులని యాంగ్లే
యులు తలంచుచుండిరని చెప్పియుంటిమి. ఇట్టియభిప్రాయము మవివేకలక్షణ
మనియు, నొకదేశమువా రొకదేశమువారికి జన్మతరముగా విరోధులగుట
మానవస్వభావ విరుద్ధమనియు, నుభయులకును బరస్పరానురాగము పెరిగినఁ
గాని యెవ్వరికిని సౌఖ్యముగలుగదనియుఁ దలపోసి పిట్టు 1787సం॥లో నుభయ
దేశములవారొకరితో నొకరు నిర్బంధ రహితముగా వర్తకముసాగించుకొను
నట్లు ఫ్రాన్సుతో నొకవాణిజ్య సమాఖ్య చేసెను. ఇందువలన నుభయదేశ
ములకును వర్తకము విరివిగా వృద్ధియైనది. కాని యీక్రింద వివరించిన ఫ్రాన్సు
దేశపు రాజకార్య సంక్షోభమువలన నీసౌజన్యము చిరకాలము నిలుచుట
కవకాశము లేకపోయెను.

ఇంతవఱకును జరిగిన యింగ్లాండు చరిత్రములను బట్టి యైరోపాయందలి
యితరరాజ్యములుకూడ నిట్లేయున్న వనితలంపఁగూడదు. రాజుప్రజల
కష్టసుఖములనట్లుండనిచ్చి, ఇచ్చవచ్చినట్లు నిరంకుశముగ నేలుటకెంతయేని
యవకాశమున్నది. సిరిసంపదలచేతను రాజసన్మానముచేతను ఘనతకెక్కిన
వారు తక్కినప్రజాసామాన్యమునకు లేనిస్వాతంత్ర్యములను జేపట్టి యధికులమని
గర్వపడవచ్చును. మతవ్యవహారములందు జోక్యముగలుగఁ జేసికొని జగదేక
పూజ్యులమని కొందఱు చెప్పుకోవచ్చును. జ్ఞానోపదేశము బ్రాహ్మణులకును,
రాజధర్మము క్షత్రియులకును, వాణిజ్యము వైశ్యులకును, కృషిగోరక్షణా
దులు శూద్రధర్మములనియు, వృత్తులుకొన్నికొన్ని శాఖలజనులకు ముఖ్య
ధర్మములుగా నేర్పడియొకశాఖవారు రెండవశాఖవారివృత్తులుచేయుట గౌర
వహానియనియు— ఇట్టివర్ణ వ్యత్యయములును జాతిభేదములును దేశమునందు

రించు యభివృద్ధికష్టముగనుండి దేశమునుహీనగతికిఁ దేఁ[illegible]. క్షత్రి
త్రిమఖేదములలంకరింపక, సర్వజన సౌభ్రాతృత పద్ధతి, [illegible]మును,
ఐశ్వర్యమును గనుట ఆంగ్లేయమహాజనుల భాగ్యమేకాని [illegible]నదేశము ల
వారి కట్టియదృష్టము పట్టలేదు. మతాచార్యులు మనబ్రాహ్మణులవలెనే
యగ్రస్థానమువాక్రమించుకొనవలెనని [illegible] శతాబ్దము[illegible]కఁ గను
హాలు లప్రటియము, ప్రొటెస్టెంటు [illegible] ల యర్థము[illegible] విరోధించివారి
ప్రాభవమును [illegible] [illegible] [illegible] [illegible]
ములోఁ [illegible] 1688 [illegible] [illegible]
[illegible] [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] [illegible] [illegible]
ములం [illegible] జాత్యైశ్వర్యాదిలౌకిక [illegible] [illegible]
లేకుండ జనులందఱు సమానులన్న సత్యమువలనే [illegible]. కనుఁ
బైనను, నికృష్టులైనను [illegible] [illegible] మానబాధ్యతే
లెండ్రిలాద్యగానున్నందన [illegible] లార్డులశాఖలోఁ [illegible] లేదు.
అతఁడు చిల్లరదుకాణము పెట్టుకొని పండ్లుసలను లమ్ముకొని [illegible] నిరుపే
దతోసమముగా పార్లమెంటులోకా [illegible] గూర్చుండవలసినదే. పర
కులములేని యాధిక్యతయు స్వాతంత్ర్యమును లార్డులగువారికి లేదు. సామాన్య
జీవనులగువారికంటె నధికులమని చెప్పుకొనుటకు పర్మకులకట్టి యన్యకారాధ
క్యముకు లేదు. విద్యాధికులును వివేకమహితులునగు నాంగ్లజనుల యభిప్రాయ
యము నడచినదారినే రాచరికము నడుచుచున్నది. అహా! ఆంగ్లమహాజనుల
భాగ్యమేభాగ్యము.

ఐరోపాఖండలి యితరరాజ్యములందిట్లుకాదు. ఈశ్వరార్పన
విషయమందు నామమాత్రమునకే కాని నిజమైన స్వాతంత్ర్యము ప్రజలకు

లేదు. రాజ్యతంత్రము నిరంకుశాధికార భూయిష్టము. నైష్ఠిక సాంఘిక రాజకీయ వ్యవహారములన్నింటిలోను నీచాధిక తారతమ్యములు వ్రేళ్లుపాఱి యున్నవి. మన దేశములోవలె జాతిభేద వ్యత్యయము దురత్యయమై పాదు కొనియున్నది. ప్రజలిష్టము వచ్చిన యిండస్ట్రీ చేసికొనుటకు స్వేచ్ఛాప్రవృత్తి లేదు. చట్టములకు జనులందఱు సమబాధ్యులు కారు.

ఈకాలమున నలుగడల వ్యాపించుచున్న జ్ఞానవిశేషమునకును, ఇట్టి తారతమ్య భూయిష్టమైన సాంఘిక ప్రచయమునకును, గల వైపరీత్యమును జదువరులే యెఱిఁగియున్నారు. ప్రతిదేశమందును వివేకులును, జ్ఞానులును నగుప్రభువులు చట్టములను సద్ధర్మానుగుణముగ సవరింపఁ బాటుపడి యీ నికృష్ట తారతమ్యములను జంపివేయుచున్నారు. ప్రష్యాప్రభువగు ఫ్రెడరిక్కు మహనీయుఁడును, ఆస్ట్రియా చక్రవర్తియగు రెండవజోసెఫును, ఫ్రాన్సురాజ్యతంత్రవివేకియగు టర్గాట్టును, ఇట్టిసంస్కరణ క్రియాపర తంత్రులై పనిచేయుచుండిరి. ఆకాలమున ఫ్రాన్సుదేశముననున్న సాంఘిక పద్ధతులీసర్వజనభ్రాతృభావమునకుఁ గడువ్యత్యయములుగ నుండెను. రాజాసర్వాధికారి. సిరిసంపదల యందగ్రగణ్యులైన వారికి రాజకీయ వ్యవహారములలో జోక్యమే లేదు. వీరికి జనసామాన్యముకంటె నెక్కుడు స్వాతంత్ర్యములు గలవు. సామాన్యజనులవలె వీరు దివాణమునకుఁ బన్నులుగట్టనక్కఱలేదు. వర్తకులకును, బనివాండ్రకును వాణిజ్యస్వాతంత్ర్యములేదు. కొందఱు సంఘములుగా నేర్పడియిండస్ట్రీలవిషయమునను, వాణిజ్యవిషయమునను, పోరితనము వారివలన లైసెన్సులను బొందియుండిరి. అందుచే వర్తకులకును, పనివాండ్రకును భేదములేర్పడి యున్నవి. సత్కులమందుఁబుట్టినవారిముందఱ వర్తకులును, బనివాండ్రును, నికృష్టులుగనుక నుత్తమకులము వారికిని వర్తకులకును దూరమయ్యెను. ఇట్లయ్యును రాజ్యములన్నింటిలో ఫ్రాన్సురాజ్యము గౌరవపదవి యందే యుండెను. రాచరికము మొత్తముమీఁదఁ బ్రజలకు సుభిక్షముగా నుండెను. ధనముకొందఱయందు మాత్రము పోగుపడక జనబాహుళ్యములోఁ గొంచెమించుమించుగా సమముగావ్యాపించి యుండి మొత్తముమీఁదనితరదేశ

ములకంటె నధికముగ ధనవంతమని చెప్పఁదగియుండెను. కడుధనవంతులునుఁ గడుపేదలును గాక నడిమితరగతిలోనుండు మధ్యమగృహస్థులు సూక్ష్మబుద్ధియుండును, వివేకసంపదయుండును, నితరదేశములవారిని మించియుండిరి. అప్పుడురాజైన పదునేడవ లూయికాలములోఁ బండితు లిష్టానుసారము గ్రంథములను బ్రకటించుకొనుట కెట్టి నిరోధమును లేదు, ఆంగ్లగ్రంథరాజములనుండి ఫ్రెంచు దేశపండితులు నేర్చుకొన్న సర్వజనభ్రాతృభావధర్మములను, రాజనీతిధర్మములను, జక్కఁగా జనసామాన్యమునకు విశదముగా బోధపడునట్లుఁ బండితులనేకులు గ్రంథములను వ్రాసిదేశమంతటను వెదఁజల్లిరి. ఆంగ్లేయులదేశమందు వ్యాపించియున్న నీతివాక్యములును, దీనదయాళుత్వమును, సర్వజనసమత్వధర్మమును, సాధుపరితాపమునెడల జాలియుఁ, బాపభ్రష్టులును, పేదలునగువార యెడల నుపకారశీలమును, సత్పురుషులవలంబింప వలసిన ధర్మములను, నుద్ఘోషించుచు వేలకొలఁదిగ్రంథకర్తలు గ్రంథములను గుప్పలుకుప్పలుగా రచించిరి. ఇట్లువెదఁజల్లఁబడిన జ్ఞానరాశివలన సంఘమందు నాటుకొనియున్న నీచాధిక తారతమ్యములు స్వభావవిరుద్ధములని జనులు తలంచుచుండిరి. తత్త్వవిచారణముతో సంబంధించిన గ్రంథములు మతాచార్యుల ప్రగల్భములను దూషించి యాస్తికసత్యములను బోధించినవి. లార్డులమునుపటివలె కోటల మూలమున రయితులను పెట్టుబాధలకు సైరించి యూరకుండక రయితులు మొఱలిడనారంభించిరి. వర్తకనిరోధమునకును దుర్భరంపుపన్నులకును సహించక వర్తకసంఘమువారు దొరతనమువారిపై విద్వేషులైయుండిరి. ఉమ్మరావులు రాజ్యతంత్రములో జోక్యము లేదనుటకుఁ గుందుచుండిరి. స్వదేశమందీయిబ్బందులను నివారించుకొనుమార్గము గానక యమెరికా యుద్ధములో నమెరికనులపక్షమునఁ బ్రజలుకుతూహలమును గనఁబఱచగా వాలంటరులను బోగుచేసిరాజు వారికిఁ దోడుపంపెను. స్వాతంత్ర్య సంపాదనమునకుఁ బోరుచున్నయమెరికనులను జూచి ఫ్రెంచి వారుకూడ స్వాతంత్ర్యభాగ్యము కొఱకుఁ గంగలార్చ మొదలుపెట్టిరి. అమెరికనులకుఁ దగినసాయముచేయుటకు

రాజునొద్దధనము లేకపోయెను. మఱియొకమార్గము గానక ఫ్రెంచివారిపార్లమెంటును 1789సం॥ లోఁ బిలిపించి లార్డులనుగూడఁ బన్ను చెల్లించుఁడని రాజు వేఁడుకొనెను. అందుపై నీ సభలు స్వాతంత్ర్యవిషయమున ఫ్రెంచివారి హృదయములందు పెల్లుగా నాటుకొనియున్న సంకల్పాగ్నికణములు లాక్కుపెట్టినఁ బ్రజ్వరిల్లెను. ఫ్రాన్సురాజధానియగు పారిసుపట్టణములో జనులుగొప్ప రేగి దవాణముకోటను ముట్టడించి దాని నగ్నిహోత్రున కాహుతి చేసిరి. ఫ్రాన్సులోనిపల్లెలలో [illegible] ముట్టడింపఁగా, నచట రహస్యాక్రమవర్తులు తుపాకుల [illegible] [illegible] వేసి [illegible] టర్కీ [illegible] మును బోలెండును [illegible] పెల్లెత్తియుండెను. [illegible] [illegible] [illegible], ప్రభుత్వము ప్రవర్తియుఁగాక, [illegible] కష్టములుగాకెల్లగా [illegible] ములలోఁ [illegible] ప్రెంచిరాజ్యాంగతంత్రపు [illegible] డిరి. [illegible] రహస్యాక్రమవర్తులకో [illegible] దమలోఁ [illegible]. ప్రభుత్వ దీనిఁజూచి యూరకుండ లేక యింగ్లాండు తోడను [illegible] సఖ్యముగూర్చుకొని రహస్యాక్రమవర్తులతో యుద్ధముచేసి ఫ్రెంచిరాష్ట్రము చెడకుండఁ గాపాడుటకేర్పఱచుకొనెను. ఈసంగతి తెలిసి రహస్యాక్రమవర్తులు యీ మహాప్రయత్నములను సడలించెను.

అంటుఫ్రాన్సులోఁ గోటను గూలఁ బెట్టుటతో నూరకుండక 1789సం॥ లో పారిసులోఁ జేరినదొమ్మిగాండ్రు రాజును పార్లమెంటును ముట్టడివేసి, యింతవఱకును రాజునడపుచున్న నిరంకుశాధికారమును విడిచిపెట్టునట్లును, ఫ్రాన్సులోనిమండలముల ప్రత్యేకపు పార్లమెంటులను రద్దుపఱచునట్లును, మతాచార్యులకును నమ్మరావులకును నున్న స్వాతంత్ర్యాధిక్యములను దీసివేయునట్లును, ప్రజాప్రతినిధుల మూలమున రాజ్యము చేయునట్లును నొడఁబఱచిరి. ఆంగ్లేయులు చట్టములకును, నధికారమునకును గట్టుపడుస్వభావము

గలవారగుటచే ద్వేషించినవారనేకుల నొల్లరైరి. ఈయల్లకల్లోల మడంగిన పిమ్మట వారు పరుల దాస్యమువిడిచి స్వాతంత్ర్యమునుగలవారై, ప్రస్తుతము [illegible] కీర్తిసంపదలను సాధించుచున్నారు. అప్పటికాలములో నాంగ్లేయుల వశమందున్న దేశమందు స్వాతంత్ర్య [illegible] గవియున్న ద్వేషించినవారి [illegible] [illegible]

[illegible]

[illegible] పటముగాజేసి నేస్తికనాంగ్ల [illegible] విడచి, కొత్తపద్ధతినున్న రాజకుటుంబముయొక్క [illegible] వారలను గూడ సాహాయ్యముచేయవలెనని కొందరాంగ్ల ప్రాజ్ఞ వార పత్రికలు గ్రంథములఁ బ్రకటించిరి. ఇతరరాజులమాట యెట్లున్నను, తానుమాత్ర ముంగ్లాండు నిట్టిపనికొడిగట్టి నియ్యనను ద్వేషించినసంస్కర్తలను పెట్టు, అభయహస్తమిచ్చెను. ఆంగ్లదేశమునఁ బూర్వాచారాభిమానులు చేయురోపనమును జెడచెవిని బెట్టి నష్టశేషమైన యమెరికాలోని కనడా మండలము వారిని దృష్టిపటిమకై పెట్టు, ఆమండలమును రెండుభాగములు చేసి, యొక్కొక భాగమునకు రాజకార్యనిర్వాహకము నిమిత్తమొక్కొక ప్రతినిధి సంఘ

మేర్పఱచుకొనుటకు స్వాతంత్ర్యమిచ్చెను. అంతఫ్రాన్సున నానాటికి సంస్కర్తలు క్రూరకృత్యములకు దిగవలసివచ్చెను. రాజు 1791 సం॥లో విదేశములకుఁ బలాయితుండై ప్రాణములఁ దక్కించుకొని యితరరాజులశరణుఁ జొచ్చెను. దేశ మరాజకమయ్యెను. ఆస్ట్రియాచక్రవర్తియు ప్రష్యా చక్రవర్తియుఁ దమ్మునుశరణుసొచ్చిన ఫ్రాన్సురాజుతోఁగలిసి ఫ్రాన్సు మీఁదికి యుద్ధమునకు బయలుదేరుట కంతఁగాఁ బూనుకొనక, ఫ్రాన్సులో యుక్తమైన రాజ్యపద్ధతి నెలకొల్పునిమిత్త మయిరోపా రాజులందఱు తోడుపడవలెనని యొకప్రకటనమున మాత్రము చేసిరి. ఫ్రెంచివారి వ్యవహారములో జోక్యము పుచ్చుకొనని పిట్టు స్థిరచిత్తుఁడై యుండెను. ఆస్ట్రియా ప్రష్యారాజులుచేసిన ప్రకటనము నాధారముచేసికొని ఫ్రాన్సులో రాజభక్తులగు వారువిదేశరాజులు దేశముపైకి యుద్ధమునకు వత్తురని సంస్కర్తలను భయపెట్టిరి. ప్రజాపరిపాలనముపోయి రాజపరిపాలనముమరల ప్రాప్తించునేమోయని భయపడిరా వారు ఆస్ట్రియామీఁదికి యుద్ధమునకుఁబోఁదలపెట్టిరి. రాజభక్తులునుసంస్కర్తలును గలసి, యాస్ట్రియా చక్రవర్తి పోగుచేసిన సేనను బంపివేయుమని కోరిరి. ఆచక్రవర్తి యందున కామోదించెనుగాని ఆతఁడు వెంటనే చనిపోయినందున 1792 సం॥ లో రెండుదేశములకును యుద్ధము ప్రారంభమయ్యెను.

అధ్యాయము, 22.

—.o.—

ఆంగ్లదేశము, ఫ్రాన్సురాజ్యనిపాతము 1782-1801

—.o.—

మూఁడవజార్జి.

—.o.—

ఇంతవఱకు ఫ్రెంచి వారవలంబించిన రాజ్యధర్మము లాంగ్లేయు లవలంబించినవే కాఁబట్టి యాధర్మముల సంస్థాపనముకొఱకుఁ బాటుపడుచున్నతమకు ప్రష్యా (జర్మనీ) యుద్ధములో నాంగ్లేయులు సాహాయ్యపడుదురని ఫ్రెంచి వారు పేరాసపెట్టుకొని యుండిరి. ఈయుద్ధములో నేపక్షమును జేపట్టక తటస్థుఁడనై యుండెదనని పిట్టువారికిఁ దెలియఁజేయఁగనే, అతని యింగితమును దెలిసికొనలేక, తా మవలంబించిన స్వాతంత్ర్యధర్మయుద్ధ మింగ్లాండున కంగీకారములేదని తలఁచిరి. జర్మనీదేశమును ఫ్రెంచివారీయుద్ధమున నాక్రమించుకొన్నను దాను గలుగఁజేసికొనననని శపథముచేసియు, ఆంగ్ల రక్షకసేనను దగ్గించియు, పన్నులనుగుదించి నివాణమునకు రవిన్యాతగ్గించియు, ననేకవిధముల ఫ్రెంచివారిని దన తటస్థతను గూర్చి నమ్మించుటకు పిట్టు యెన్ని ప్రయత్నములను జేసినను, ఫ్రెంచివారి కాతనిపై నమ్మకము గలుగలేదు. ఇందునకుఁదోడుగా బర్కు అను నాంగ్లగ్రంథకారుఁడు ఫ్రెంచి వారిచేఁతలను ఖండించుచు గ్రంథములనువ్రాసెను. ఫ్రెంచివారిచేఁ దఱుమఁబడిన యుమ్మరావులను మతాచార్యులను నాంగ్లేయులాదరించి వారి దుర్దశకు జాలిపడుచుండిరి. అందుచే నాంగ్లేయులు దమ ప్రయత్నములకుఁ బ్రతికూలులయి యున్నట్లు ఫ్రెంచివారనుకొనిరి. ఐనను పర్యాలోచనముమీఁద నాంగ్లజనసామాన్యమునకు ఫ్రెంచివారిమీఁదనిట్టి భిన్నాభిప్రా

యయుండఁగూడదనియుఁ, బ్రతినిధులయిన వారొక్క లార్డ్సులలోనే కాని తక్కినవారియం దుండరనియు, ప్రజలు పార్లమెంటును సంస్కరించుకొనఁ గోరియుండఁగా లార్డ్సులే వానికాటంకములు కలుగఁజేయుచున్నారనియు, ఈలార్డ్సు ఇంగ్లాండులో [illegible] యిట్లు ప్రజాస్వాతంత్ర్యమునకుఁ బ్రతి ఘటించుటలో నూరకుండక ఐర్లాండుదేశమును పీడించుచుండుటయుఁ గూడ ప్రజా స్వాతంత్ర్యమునకు [illegible] స్వదేశములను [illegible] స్వాధీనమునం దుంచు కొనుచున్నారనియు, [illegible] ఇంగ్లాండులోని లార్డ్సులయొక్కయు, ప్రభు త్వమువారియొక్కయుఁ [illegible] బ్రజాస్వాతంత్ర్యము [illegible] గా [illegible], [illegible] ఇంగ్లాండు [illegible] ఐర్లాండు [illegible] యింగ్లాండుపై యుద్ధమునకుఁ [illegible] మహా [illegible] పెంచుచుండెను. ఆట [illegible] లార్డ్సుమీఁ దను దొరతనమువారిమీఁదను బ్రజాద్వేషము రగులుకొల్పుచుండిరి. ఈ దుష్ప్రయత్నములవలన దొరతనమువారికిఁగాని లార్డ్సులకుగాని యెట్టి యాప దయుఁ గలుగకుండ జనులందఱు నేకముఖులై స్వదేశరాజకార్య సంస్కార ప్రయత్నములను గట్టిపెట్టి, యీవిదేశపీడనువదల్చుకొనుట కప్రమత్తులై యుండిరి. అంత జర్మను లెనుబదివేలమంది సేనను గూర్చుకొని ఫ్రాన్సుమీఁదికి బయలుదేరిరి. నలుగడల యుద్ధము పెంచుకొనుటయేకాని, శత్రుసేనల నెదిరించి నిలుచుటకుఁ దగినసేనా సమృద్ధి పెంచినవారికిలేదు. జర్మనుల రాక చెవినిబడఁగానే పారిసుజనులు కలగుండుపడి రాజున్నచోటికిఁబోయి యాతని పదభ్రష్టునిజేసి కారాగృహమందుంచిరి. ఒకప్రతినిధి సభ సమ

కూడి ఫ్రాన్సు దేశమున కెన్నఁడును రాజులేకుండ స్థిరపఱచుటకుఁ బ్రయత్నము చేయుచుండఁగా రాజకుటుంబమువారు రాజ్యాకాంక్షాగ్రహము చుట్టును జేరి పరి[illegible] [illegible] కోపవశమునే వారు [illegible]రంభించిరి. అందుపై క్రొత్త [illegible] స్థాపించిన నరహంతకులు కొందఱు రాజకుటుంబము వారిని, [illegible] చంపిరి. అంతట ఫ్రాన్సుపయిఁ గలిగిన జర్మనులసేన [illegible] రాజులక వెనుకకు మరలెను. [illegible] ఫ్రెంచివారి [illegible] [illegible]

[illegible] ఇంతవఱకును [illegible] యుద్ధ [illegible] చేసనుగాని, ఫ్రెంచివారు మీఁదమీఁద వచ్చి, హాలండును ముట్టడించుట చేతను, ఆస్ట్రియులు ఫ్రాన్సు రాజకీయ [illegible]క్రాంతులయి యుద్ధమున కభిముఖులగుట చేతను, తప్పని సరిగా పిట్టు యుద్ధమున కొడఁబడెను. 1793సం॥ లో ఫ్రెంచివారు యుద్ధప్రకటనము చేసిరి. అంతవఱకును స్థయిర్యచిత్తముతో రాజ్యమునునడపిన పిట్టుయొక్క బలము దీనితో నీరసించెనని చెప్పవలసి యున్నది. పార్లమెంటెట్లున్నను రాజుకోరికలెట్లున్నను, ప్రజల చంచల చిత్తమెట్లీడ్చినను జలించక తాను దేశక్షేమకరమని స్థిరపఱచుకొన్నట్లింతవఱకును రాజ్యమునునడపించిన పిట్టు యీయుద్ధము ప్రారంభమయిన నాటనుండియుఁ గాలగతి యెట్లీడ్చిన నట్లే, ప్రవాహములోఁ గొట్టుకొనిపోవు తృణమువలె, జడునిభంగి, నడచుకోవలసిన వాఁడయ్యెను. ఫ్రెంచివారిని

జూచి యాంగ్లదేశమందుఁ గూడ సంస్కారపక్షమువా రాయుధహస్తులై విచ్చలవిడిగా బయిలుదేరి పార్లమెంటు సభ్యులను దొరతనమువారిని దోఁచుకొని తలలు బ్రద్దలుకొట్టుదు రేమోయని వెఱపుపుట్టెను- ఈ భయముచేఁ గోర్టులుకూడఁ శాసనవిరుద్ధముగాఁ బ్రజలను ఖయిదుచేయుట కారంభించినవి. పదిమంది కూర్చుండి సభకూడి దొరతనమువారిని గుఱించి మాటాడుకొనుట రాజద్రోహమని వాకట్టుచట్టములు బయలుదేరెను. పత్రికాధిపతులను జీటికి మాటికిని కఠినదండముపాలు చేయుచువచ్చిరి. ఫ్రాన్సుపక్షముగ మాటాడుకొనువారిని బోలీసువారు ముష్కరముగఁ దరిమి వేయుచునచ్చిరి. ఇంతయేల? పార్లమెంటులోని లోపములు సవరణము కావలెనని స్కాట్లండులో వాదించినంత మాత్రమున నొక సంస్కర్తకు యావజ్జీవ ద్వీపాంతర వాసదండనము విధింపఁబడినది. ఐనను, నిట్టిభయోత్పాతమునకుఁదగినయగత్యము లేకపోవుటచే నీకట్టడిపనులను దొరతనమువారు వెంటనే విరమించిరి. ఫ్రెంచివారి నేశల నామోదించు సంఘమువారిని రాజద్రోహపునేరమునకు విచారణముచేసి 1794సం॥ లో దోషస్థులు కారని తీర్మానించుటచేఁ బ్రజలకు గుండెవదుట వడెను. ఫ్రెంచివారి రాజ్యవిప్లవము జరుగునన్న భయము పూర్ణముగా మట్టు పడినను, పార్లమెంటు సభ్యుల విషయమునను, నితరవిషయములందును, ముఖ్యముగా జరుగవలసిన మార్పులనుగుఱించి తలపెట్టుటకే ప్రజలకు మనసొప్పనందున నివి వెనుకఁబడెను.

ఆస్ట్రియా యొకప్రక్కను, జర్మనీయొక మూలను, స్పానియా యొకదిక్కునను ఫ్రాన్సుదేశమును 'ముట్టడింపగా, నింగ్లాండుకూడ శత్రువులకు సాయమయి కొంతకాలము ఫ్రాన్సుతో యుద్ధముచేసెను. మొదట ఫ్రెంచివారు వీరివలన కొంతచిక్కుపడిరి. కాని, తోడనే ధయిర్యము చిక్కఁబట్టి యెదిరించగా నాస్ట్రియావారును వారివెంట జర్మనులును వారివెనుక స్పానియులును ఫ్రెంచివారితో సఖ్య పడిరి. అమెరికాయుద్ధమందు విశేషఋణములపాలగుటవలన నాంగ్లేయులు రక్షకసేనను దగినస్థితిలో

నుంచలేకపోయిరి. అందుచే వీరివంకఁ బోరిన సయినికులకు యుద్ధసంబం ధమయిన యనుభవము లేదు. హాలాండు ఫ్రెంచివారి వశమయ్యెను. అందుచే నాంగ్లేయులిప్పుడు హాలాండు స్వాధీనములో నున్న విదేశద్వీపములమీఁదఁ బడి జావా మలాకాదీవులను స్వాధీనము చేసికొనిరి. అమెరికాలో ఫ్రెంచివారి వశమందుండుచువచ్చిన వెస్టిండియా దీవులుకూడ వీరికి వశమయ్యెను. ఆఫ్రికా పశ్చిమ కొననున్న దేశముకూడ నాంగ్లేయుల పరమయ్యెను.

ఫ్రాన్సుదేశమున నిప్పుడు రాజకార్యములను చక్కబెట్టుచున్న ప్రతినిధిసంఘమువారు కొంతవఱకు శాంతచిత్తులై క్రూరపంషనములను మాని వేసి, డైరక్టరీ యనుపేర నొకసంఘము నేర్పఱచుకొని సుకరముగా రాజ్యము నడపుచుండిరి. ఇందుచేఁగొంతయాశపుట్టి ఫ్రాన్సుతో సఖ్యము చేసికొనవలెనని పిట్టు యత్నపడెను. యుద్ధమువలన దివాణమునకు ఋణము పెరుగుచుండెను. యుద్ధనైపుణ్యముగల సేన లేకపోవుటచే నాంగ్లధనమును, ఆస్ట్రియాజర్మని సయినికులను యుద్ధములోఁ బోషించుటకు విశేషముగా వెచ్చించవలసివచ్చెను. పిట్టుయొక్క యాలోచనములను గ్రహించలేకయాంగ్లజనులు మాత్రముయుద్ధముమీఁదనే మనసు పెట్టుకొనియుండిరి. ఒకమూల నైర్లాండు దేశమునఁ బ్రజల యల్లరులు చల్లారలేదు. ఇష్టానుసారముగా రాజ్యము నడపుకొనుటకు వారిపార్లమెంటునకు సర్వాధికారమియ్యఁబడినను, ఆపార్లమెంటులోఁ జేరియున్న ప్రాటెస్టెంటులు ప్రజలను మరింత బాధపెట్టుచుండిరి. పార్లమెంటునకు సభ్యులనియమించుకొను స్వాతంత్ర్యము కాథోలిక్కులకు లేదు. ప్రాటెస్టెంటులతో సమముగా వర్తకము చేసికొనుటకుగాని, మడిమాన్యములు సంపాదించుకొనుటకుగాని, కాథోలిక్కులకు స్వాతంత్ర్యములేదు. ఇట్టియధికారము కాథోలిక్కులకుఁ గలుగఁ జేసినయెడలఁ దాము పొందుచున్న యక్రమలాభమునకు భంగముగలుగునని లార్డులిందునకు సమ్మతింపరైరి. ఇంగ్లాండునుండి యీదేశమునకుఁ బంపఁబడిన

వైసురాయు (రాజప్రతినిధి) లెంతో లంచము లిచ్చినఁగాని లార్డులు వారి కోరకున్నను సాగనియ్యకుండిరి. ప్రొటెస్టంటుల మాట కాథోలిక్కులను ఏమాట పరుప్రచారకులకును సరిపడక యొకరేటిని నొకరు కాటేసి వేయుచుండిరి. పర్తకమున కష్టముగా నున్న నిబంధనమును దీసి వేసి నిర్బాధకముగా వర్తకమునుపాయములను యైర్లండు ప్రజలకుఁ గలుగఁ జేయుటకై యత్నము చేసిన ప్రయత్నముల కైర్లండు కొని లార్డులు ప్రతిఘటించుటయు [illegible] నిర్ణయములను గ్రహించఁగలము. తన [illegible] మేనెను.

[illegible]

[illegible]లోచనము చుండిరి. కినుక నికృష్ట దశలోనున్న కాథోలిక్కులను ద్వేషించి వారి పరచరిత్రము మానసోత్సాహము ప్రవర్తించినది. ఈ రహస్యముగ లార్డుల మదమడంచుట కుపాయము లేర్పఱచుకొని, వారిని నిద్రాహారములకు దూరము చేయుచుండిరి. క్రూరహత్యలను జేసియు జనులు కలగుండుపడునట్లు కఠినకృత్యములు చేసెయు, జనసామాన్యము నణఁగఁద్రొక్కుటకు లార్డులు పూనుకొనిరి. పార్లమెంటులోని లోపములను సవరణము చేయుట కెన్ని ప్రయత్నములు జరిగినను లార్డులు వానికి సమ్మతింపక జనసామాన్యము నెడల మఱింత కాఠిన్యమును వహించిరి, 1794సం॥ లో కాథోలిక్కు లందఱకును ప్రొటెస్టంటులతో 'సమాన స్వాతంత్ర్యముల నిచ్చుటకు, నాంగ్లరాజప్రతినిధి యుత్సుకుఁ డయ్యెను- ఓట్లు, యిందున కామోదించు వాఁడే కాని యాతని మంత్రిమండలివా రిందునకుఁ బ్రతిపక్షు లగుటవలన నైర్లండు దేశ

మువారు నిరాశచేసికొని యయిర్లండు లార్డులను రూపుమాపుటకు సాహాయ్యము కోరి ఫ్రాన్సువారు 1796సం॥ లోఁ హోయి యాదేశమువారికి కరణా సాచ్చిరి.

ఫ్రాన్సులో రాజ్యభారము వహించియున్న డైరెక్టరీసంఘము వారు తమ దేశములోఁ గయ్యాములకుఁ గాలుద్రువ్వు [illegible] కల్లోలము కొంతవఱకు కడఁగ చచ్చునని యెంచికొని [illegible] చేసి యయిర్లండునకు సాయముఁ బంపుట [illegible] ఈవార్త యయిర్లాండునఁ దెలిసినగాని [illegible] ప్రయత్నము చేసెను. అంతట [illegible] [illegible] [illegible] గురించి [illegible] 25 [illegible] లనైర్లాండునందు [illegible] మును సెల్లా [illegible] చేయుటచే [illegible] ఫ్రాన్సును జేరవలసి వచ్చెను. ఇట్టు ఐర్లండునఁ [illegible] సాయము పేడిరందులకై లార్డులు భటులను [illegible] విడిచిపెట్టిరి. ఈభటులు నిర్దయులై స్త్రీలను జెఱపట్టియు, ఇండ్లను దోఁచుకొనియు, మనుష్యులను వధించియు దేశమును నరకతుల్యముగఁ జేసిరి. ఈవార్త యయిర్లండునఁ బడఁగానే జనులయందుఁ దగ్గర [illegible] బాధంపఁబడుచున్న యయిర్లండు ప్రజలు [illegible] వారినే నమ్ముకొని యుండిరి.

ఫ్రెంచివారికిఁగూడ నైర్లాండులకుఁ దోడ్పడుటకుఁగుమానాలను తప్పేను. నెపోలియనుయొక్క మహాశూరచరిత్రమువలన ఫ్రెంచివారికి యుద్ధములో సఖ్యముకూడిన యాస్ట్రియా కూడ ఫ్రాన్సుకు దాసోహమన వచ్చినది. ఒలందులును స్పానియులును ఫ్రెంచివారియాజ్ఞలను శిరసా


వహించి యింగ్లాండుపై వారలుటసుస్థిరముగానుండిరి. ఇందఱునుగలసి ఫ్రాన్సునకును యింగ్లాండునకును మధ్యగానున్న యింగ్లీషుకాలువ నాక్రమించుకొన్నయెడల నైర్లాండునకును, ఇంగ్లాండునకును, లక్షలకొలఁది సేనలను ఫ్రెంచివారుపంపి దేశములనుముట్టడివేయఁగలరు. అసాహాయ్యులైయాంగ్లేయులిట్లు కంపించుచుండఁగా, స్పానియులయోడలను హాలండువారియోడలను బంపి వారిమూలమున నైర్లాండునకు సాహాయ్యార్థము తమచేఁబంపఁబడు సేనలను గాపాడుకొనుటకు ఫ్రెంచివారు ప్రయత్నముచేసిరి. అంతట స్పానియులును, హాలండులును, నీటిమీఁద నాంగ్లేయులకోడిపోయిరి. అందుచే ఫ్రెంచివా రైర్లాండునకు సేనను బంపఁలేకపోయిరి. తుదకైర్లాండులువారికి తామే యుద్ధమారంభించి, కొంతయుద్ధమైనతరువాతఁ దమకున్న మతవైరములనుబట్టి యొకరితో నొకరుఁ బోరాడ మొదలుపెట్టిరి. అందుచే నాంగ్లసేన వీరిననాయాసముగాఁ బరిమార్చెను. ఇక్కడ నైర్లాండులోఁ బ్రజలేయుద్ధమారంభించిరని ఫ్రెంచివారికిఁ దెలియగాఁ దొమ్మిదివందల సేనలనువారికి సాహాయ్యముగాఁబంపిరి, అప్పటికేయైర్లాండుకల్లోలము చల్లారిపోయినందున నాంగ్లేయులీ ఫ్రెంచివారి నవలీలగా నోడించిరి. నీటిమీఁదను నేలమీఁదను నిష్ఫలులై ఫ్రెంచివారిఁక నైర్లాండునకు సాయముచేసి యింగ్లాండును వంచింపవలెనను దలంపుమానుకొని, ఇండియాలో నాంగ్లేయులనోడింపఁ దలపెట్టిరి. హైదరాలీపరిభుత్వముక్రింద మైసూరురాజ్య మీకాలమునఁ దక్షిణరాజ్యములకంటె బలాధికమయియుండుటచేత, నవాబు కొమారుఁడగు టిప్పుసులతానుతనతండ్రియాంగ్లేయులతో నొంటరిగాఁ బోరియపజయమునొందినసంగతి మనసునందుంచుకొని, ఫ్రెంచివారి సాహాయ్యమున పేక్షించి యాంగ్లేయులను గర్నాటకమునుండి వెడలఁగొట్టవలెనను సంకల్పముతోనుండి ముప్పదివేల సైన్యము నంపుడని ఫ్రెంచివారినిగోరెను. ఇండియాకుఁబోక పూర్వమీజిప్టును స్వాధీనముచేసికొని యచ్చటినుండి ఇండియాకుఁ బోవలెనని ఫ్రెంచివా రుద్యమించి, యీజిప్టునుస్వాధీనముచేసికొనిరి. ఫ్రాన్సునుండి నిరాటంకముగా సేననుబిలిపించుకొని, యీజిప్టుమూలముగ నిండియాకు సేననుబంపిటిప్పునకుఁదో

యాంగ్లేయులను గర్ణాటకమునుండి తఱమవచ్చునని నెపోలియను ధైర్యము తెచ్చుకొని సాహాయ్యమునకు వచ్చుచున్నానని టిప్పువకు వర్తమానము నంపి ఫ్రాన్సునుండి సేనవచ్చునని వేచియుండెను. ఈసేనమధ్యధరాసముద్రముగుండ రావలసియున్నది. ఆంగ్లనావిక నాయకుఁడగు నెల్సను ఫ్రెంచివారిరాకఁ గనిపెట్టి వారితో ఘోర యుద్ధముచేసి ఫ్రెంచివారియోడలను దొమ్మిదింటిని బట్టుకొని నాశముచేసియు రెండింటి నగ్నిహోత్రున కాహుతి సల్పియు నైదువేల ఫ్రెంచినావికులనువధించియు, ఫ్రెంచివారి సిగపువ్వుఁద్రుంచివేసెను. నాటంగోలె ఫ్రెంచివారి పతాకము మధ్యధరాసముద్రమునుండి రూపుమాసెను. ఫ్రెంచివారికిని నెపోలియనునకును నెడబాపులయ్యెను. ఈజిప్టు మూలముననిండియామీఁదికి దాడివెడలనాతఁడు పన్నిన వ్యూహముభంగమయ్యెను. తుద కీజిప్టును నిలుపుకొనుటయే కష్టమయ్యెను. అంట టిప్పుసులతాను ఫ్రెంచివారియాశ వదలుకొని స్వతంత్రముగ నాంగ్లేయులమీఁదికిఁ గవిసి యోడిపోయి హతుఁడయ్యెను,

ఐర్లాండులోనికల్లోలమింక నుజల్లారలేదు. ఆంగ్లపార్లమెంటుతో సంబంధములేకుండ నైర్లాండు పార్లమెంటువారు రాచరికము నడపుకొనుటకు స్వాతంత్ర్య మిచ్చుటవలననవర్థకమే తటస్థించినందున నైర్లాండులోపార్లమెంటు లేకుండరద్దుపఱచి యాదేశమునుండి ప్రతినిధులాంగ్ల పార్లమెంటునకు వచ్చునట్టుల నేర్పాటుచేయఁదలఁచి పిట్టు, ఒకచట్టమును 1800సం॥లోఁ జేయించెను. తమ ప్రాభవమునకు భంగము కలుగునని ఐర్లండులోని లార్డులీచట్టమునకనేక యాటంకములను దెచ్చిపెట్టిరి. మఱియొకయుపాయము గానక, యీచట్టమున కడ్డము వచ్చినవారికెల్ల పిట్టు లంచములు విరివిగానిచ్చి వారి యవరోధమును నివారణముచేసెను. ఇఁక ముందు రెండు దేశముల నొక్కటే పార్లమెంటు యిగ్లాండున నేర్పడి యుండెను. ఈపార్లమెంటున నైర్లండునుండి నూఱుగురు కామనులును, ఇరువదెనమండ్రులార్డులును, నల్వురుమతాచార్యులునువచ్చుచుం డా దేశముయొక్క యోగక్షేమములను జక్కఁబెట్టుకొందురు. ఈ రెండు

దేశములవారును వర్తకనిరోధములు లేక స్వేచ్ఛగా వర్తకము సాగించుకొను నట్లేర్పాటు చేయఁబడెను. ఇప్పుడమలులో నున్న చట్టములే ముందైగ్గండులో నమలు జరుగునట్లును, ఆంగ్ల పార్లమెంటు వారిగత్యమును బట్టి వానిని మార్చుటకును రద్దుపఱచుటకును, గ్రొత్త చట్టములను చేయుటకును, నధికారము వహించునట్లును, నియమింపఁబడెను. కాథొలిక్కులు ప్రొటెస్టంటులతో సమముగా సర్వస్వాతంత్ర్యముల ననుభవించునట్లు కూడ జట్టము చేయవలెనని యుదారచిత్తుఁడగు పిట్టుప్రధానమంత్రి యుండెను గాని మూర్ఖశిఖామణు లగు మూఁడవజార్జిరాజు త్రివి ప్రయత్నములను సాగనియ్యలేదు.

ఫ్రెంచివారు నానాదేశములపైని దండెత్తి వానిని స్వాధీనపఱచుకొనుట ప్రారంభించిరి. ఏదేశమునకుఁ బొంచియున్నను ... యీదేశములను స్వాధీనము చేసికొనుచుండెను. ఫ్రెంచివారిప్పుడీ దేశముపై దండెత్తి ... స్వాధీనము చేసికొనిరి. ఈదేశముల వారోపాయంబలి రాజులందఱు భయభ్రాంతులై ఏకముగాఁ బొంచఁ దలఁపోయుచుండిరి. ఫ్రెంచివారితోడీయుద్ధమున నాంగ్లజనులు ముందంజ వేయుచుండిరి. అందుచే 1803 లో ముందు ఫ్రాన్సుతోడను పిమ్మట హాలండుతోడను నాంగ్లేయులు యుద్ధప్రకటనము చేసిరి. 30000మంది జీతబత్తెములనుగోరకయే కోరనిబంటులై నిలిచిరి. నావిక బలమును బలపఱచియు, విదేశరాజుల నేకముగను చేసియు ఫ్రాన్సుగర్వమడంపవలెనని పిట్టు వ్యూహము పన్నెను. ఫ్రెంచివారికి నెపోలియను చక్రవర్తియై, ఇటలీకి రాజుగాఁ బట్టాభిషిక్తుడయ్యెను. ఫ్రెంచివారియొక్కయు స్పానియులయొక్కయు నోడలు కలిసి ట్రఫాల్గరునొద్ద నెల్సను అను ప్రసిద్ధనావికయోధునితో యుద్ధము చేసి యోడిపోయెను. అంటి నాస్ట్రియాలో రష్యనులను ఆస్ట్రియనులను గూడ, నెపోలియను నెదిరించి పోరి యాతని కోడిపోయిరి. ఈపరాజయమును విని గుండెలవిసి పిట్టు స్వర్గస్థుఁడయ్యెను.



నెపోలియను బోనాపార్టు.

ఆతని పిమ్మట నధికారమును వహించిన మంత్రిమండలి వారు యుద్ధ ప్రయత్నములను సడలించక, ఫ్రాన్సురేవు పట్టణముల నుండి యింగ్లాండునకు కెగుమతి యగు సరకుల నాంగ్ల దేశమునకు దిగుమతి కాకుండ నరికట్టు శాసనములను జేసిరి. ఐరోపాఖండమును జాలవఱకుఁ దనపుడిసెట నుంచుకొన్న నెపోలియను,యిందునకుఁ బ్రతిఘాతముగా నాంగ్లేయుల వర్తకపు సరకు లితరచోటుల కెగుమతి కాకుండ బహిష్కార ప్రకటనము చేసి యాంగ్లవర్తకమును నాశము చేయఁ బూనుకొనెను. రష్యా కూడ ఫ్రెంచివారితో సఖ్యము చేసికొనెను. అందుచే నైరోపాలోని దేశములలో దేనికిని నాంగ్లేయులు సరకుల నెగుమతి చేయుటకు వలను దప్పిపోయెను. ఐరోపాయందలి యుత్తరదేశములతో వర్తకము సాగుటకు బాల్టికు సముద్రమే యాధారము. ఆంగ్లవర్తక పోడ లీసముద్రమునకు రాకుండ హాలండుదేశము వారియోడల నచట ఫ్రెంచివారు కావలియుంచిరి. అందుచే నాంగ్లేయు లచటికొక నావికయాత్రనడపి యచటిహాలండుల యోడలను ఖయిదుచేసి, యాంగ్లదేశమునఁ జేర్పించుకొని, వర్తక నిరోధమును దొలఁగించుకొనిరి.

పోర్చుగలుదేశము చిరకాలమునుండి యాంగ్లేయులతో మైత్రిగలిగి యుండెను. ఈ దేశములో నింగ్లీషువారికి విశేషవర్తకముండెను. ఈ దేశమున నింగ్లీషువారిమాట నిరాటంకముగ సాగుచుండెను. ఈ కారణములచే నెపోలియను ఆంగ్లవర్తకనిరోధకముగఁ బ్రచురించిన ప్రకటనమునకు పోర్చుగీసులు లక్ష్యపెట్టరైరి. స్పానియాలో రాజకుటుంబమువారు కల్తలుపడి నెపోలియనుయొక్క సాహాయ్యముఁ గోరఁగా నాతఁడందులకు సమ్మతించి, పోర్చుగలుదేశమును స్పానియులతోఁ దానుసమముగఁ బంచుకొనుట కేర్పఱచుకొని నెపోలియను స్పానియులకు సేనాసాహాయ్యమునిచ్చి, పోర్చుగలు స్వాధీనము చేసికొనుటకు గొందఱ యుద్ధభటులనంపెను. స్పానియారాజు తనరాజ్యమును నెపోలియను జేతులలోఁ బెట్టి రాచరికమును చాలించుకొన్నందున,

నాతనిసోదరుఁడు స్పానియా రాజయ్యెను. స్పానియులుగాని, పోర్చుగీసులుగాని ఫ్రెంచివారి రాచరికము నొల్లక తిరుగఁబడిరి. వీరాధిపతుఁడగు వెల్లింగ్టను నాయకత్వము కోరఁబోరి యాంగ్లేయులు ఫ్రెంచివారిని మొదట పోర్చుగలునుండియుఁబిమ్మట స్పానియానుండియుఁ దఱిమివేసిరి. ఆంగ్లవర్తకనిరోధకముగ నెపోలియను జేసినప్రకటనమును మన్నించుట రష్యావారికిని స్వీడనుజనులకును గష్టముగానుండినందునవారిద్దఱునుగలిసి ఫ్రాన్సుమీఁదికి డీకొనిరి. వీరితో జర్మనులుకూడఁగలిసిరి. ఇందఱునుగూడి ఫ్రాన్సుఁజొచ్చి నెపోలియను నోడించఁగా నాతఁడు 1814 సం॥లోఁ జక్రవర్తిత్వమును విడిచిపెట్టి, యెల్బాదీవికిఁబోయెను. ఇట్లు పోరినరాజమండలివారు నెపోలియనువలని పీడనుపదల్చుకొనుటకేకాక, ఫ్రాన్సుదేశమునజీర్ణమైనరాచరికమునుబున రుద్ధారణము చేయుటకుఁగూడ సంకల్పించినవా రగుటచే, నందఱునుగలిసి పూర్వ రాజకుటుంబములో పదునెనిమిదవ లూయికిఁ బట్టాభిషేకము చేసిరి.

ఇట్లు పదునొకండు మాసములుగడియుఁగా. నెపోలియనుమరల ఫ్రాన్సునకువచ్చి, తనవెనుకటిసేనాధిపతులను గూడఁగట్టుకొనెను. రాజుమరల పలాయితుఁడై ప్రాణములు కాపాడుకొనెను. జర్మనీ రష్యామొదలగు వివిధదేశాధీశులాంగ్లేయులతోఁగూడి నెపోలియనుతో వాటర్లూయొద్ద1815సంలో ఘోరయుద్ధముచేసి యాతనినోడించిరి. ఆంగ్లపతాధిప నాయకుఁడగు వెల్లింగ్టను డ్యూకుయొక్క యద్వితీయ పరాక్రమమువలన నైరోపారాజమండలిలో నాంగ్లదేశమునకుఁబ్రఖ్యాతిమిన్నుముట్టెను. నెపోలియను మరలఁ జక్రవర్తిత్వమును వదలుకొనెను. ఆతనిని సెంటుహెలీనాయను నాంగ్లద్వీపమందు జీవితాంతమువఱకు ఖయిదుచేసి, ఫ్రాన్సురాజ్యమునకుఁ బదునెనిమిదవ లూయిని రాజుఁగా స్థిరపఱచిరి.

ఇంతటితో నైరోపాలోని కల్లోలముచల్లారెను. అన్నిదేశములవారును యుద్ధము చాలించుకొని విశ్రాంతినొందిరి. ఉత్తరపాఫ్రికా ప్రాంతములయందలి మహమ్మదీయరాజులు చిరకాలమునుండి దొంగతనములు చేయుచు

సముద్రముమీఁదుగఁ బోవునోడలను బోఁచుకొనుచు నంపలి క్రైస్తవులను బానిసలనుగఁ జెఱపెట్టుచుండిరి. ఆంగ్లదేశమునకును ఫ్రాన్సునకును మధ్య నున్న యింగ్లీషు కాలువలోఁగూడఁ గొంతకాల మీదొంగతనము సాగినది. ఇంగ్లాండులో ధార్మికులు తురుష్కుల కుంకవలిచ్చి బానిసలగు క్రైస్తవులకు స్వతంత్రము కలుగఁజేయునిమిత్తము దానధర్మములు చేయుచువచ్చిరి. పూర్వమువలెఁగాక యీతురుష్క ప్రభువులబలము నానాటికి తగ్గిపోయెను. క్రైస్తవమతాభిమానులైన రాజుల కీతురుష్కుల క్రూరకృత్యములుదుర్భరములై తోఁచెను. పూర్వకాలమున జనులకు బానిసతనము నింద్యాచారముగఁ దోఁచలేదు. జనులలో నాగరికతయు నీతియుఁ బెంపొందిన కొలఁది యిది దురాచారముగఁ గన్పడెను. ఆంగ్లేయులు 1807 సం॥లో బానిసల క్రయవిక్రయములవలనలాభమునొందు వర్తకమును మాన్పుకొనిరి. 1815 సం॥లో నెపోలియనుగూడ బానిసలవర్తకము నడఁచివేసెను. నెపోలియను నోడించినప్పుడు సాంఘిక రాజమండలివారు యోచించి ఆఫ్రికా యుత్తరభూములలో బానిసలైయున్న క్రైస్తవులను తురుష్కుల స్వాధీనమునుండి విడిపించుటయును, ముందెన్నఁడు తురుష్కులీదురాచారము నవలంబించకుండ నిషేధించుటయును, నిశ్చయము చేసికొని యొక నావికబలము నా దేశముమీఁదికిఁబంపి మహామ్మదీయప్రభువునకుఁదమవచ్చిన సందేశమును దెలిపిరి. ఆతఁడు ప్రత్యుత్తరము చెప్పనందున, నాతనిపట్టణమును ముట్టడించి యొత్తుడుకలుగఁజేసిరి. తుదకాతురుష్కరాజు శత్రులరాపిడికోర్వలేక 1813 సం॥లో క్రైస్తవుబానిసలను బంధవిముక్తులఁ జేసి ముందీదురాచారమును మాన్పునట్లు సమయము చేసికొనెను.

ఆకాలమున శిక్షాస్మృతి నాగరికతలేని పశుప్రాయులకుఁ దగినట్లు క్రూరదండనముల నియమించుచుండెను. దొంగతనము, అబద్ధపు దస్తావేజులను సృష్టించుట, జేబులలో వస్తువులను హరించుట, మొదలగు స్వల్పదోషములకే యురిశిక్ష విధింపఁబడియుండెను. సామాన్యముగా ననుదినమును జరుగుచుం

డు నిట్టి 160 నేరముల కురిశిక్ష యేర్పడియుండెను. దయాళురగు కొంద ఱుదారచిత్తులు పాటుపడఁగా 1818 సం॥లో బహుశ్రమమీఁద శిక్షాస్మృతి సవరణమునిమిత్త మొక కమిటీవారేర్పడి, నాగరికులకు సరిపడునట్లు దయాదాక్షిణ్యములతో శిక్షాస్మృతి మార్పఁబడినది.

ఈ కాలమున మఱియొక శ్లాఘాపాత్రమైన చట్టము వెలసెను. మనుష్యులను పశువులతోఁ దుల్యముగఁ గ్రయవిక్రయముల పాలుచేసి వారికి స్వాతంత్ర్యమియ్యక, వారి కష్టసుఖములను జూడక పనిచేయించుకొను దురాచారమొకటి బాహుళ్యముగా నలుగడల వ్యాపించియుండెను. దయాగుణమును బెంపొందించుచు, మానవజీవితముయొక్క ఘనతను బోధించుచు, జనసామాన్యమునకుఁ బాపభీతియు నీతిరతియుఁ గలిగించుచు నీశ్వరభక్తి నిగఱపు మతబోధకులు పదునెనిమిదవ శతాబ్దమున వెలసిరి. వీరిసదుపదేశములవలన వేలకొలఁదిజనులు విశుద్ధవర్తనులై యమోఘభక్తులైరి. జనులలో నీశ్వర విశ్వాసము పెంపొంది పాపభీతి యధికమైనది.

అమెరికా దేశములోను వెస్టుయిండియా దీవులలోను ఆంగ్లేయులు పాదుకొన్నప్పుడు, ఆఫ్రికానుండి బానిసలను దెచ్చి యాంగ్లేయులు బానిసల వర్తకమును విరివిగా సాగించుచువచ్చిరి. మార్గమధ్యమున నోడలలో నీబానిసలు పడుబాధలు లాంగ్లదేశమునఁ దెలిసి కడుఁ జాలిపుట్టించి కొంద ఱుదారచిత్తుల యందీదురాచారమును వేర్లతో రూపుమాపవలెనను కోరిక గలుగఁజేసెను. బానిసలకష్టములను గనుఁగొని రిపోర్టుచేయుటకు 1788 సం॥ పిట్టు ఒక కమిటీవారిని నియమించెను. కడువిషాదకరమైన వీరి రిపోర్టువచ్చినతరువాత బానిసలవ్యాపారము శాసనవిరుద్ధమనియు దండనపాత్రమనియు శాసించునిమిత్తము 'విల్బరుఫోర్సు' అను దయాళుఁడు పార్లమెంటులోఁ బాటుపడఁగా, నీనర విక్రయమువలన ధనార్జనము సేయుచున్న లివర్పూలు మొదలగు రేవుపట్టణముల వర్తకులిందున కొడఁబడక వానిప్రయత్నము లనేకవత్సరముల వఱకు సాగనియ్యరైరి. ఇందున కొకసంఘము వారేర్పడి, విఘ్నములకు లక్ష్యపెట్టక

సర్వకాలములందును నిట్టిచట్టము పుట్టించుటకు నైరంతర్యముగఁ బూనికతోఁ బాటుపడిరి. బానిస లెక్కడున్నను వీరడ్డుపడి వానిని విడుదలచేయించుచు, విముక్తులగు బానిసలకు వాసయోగ్యముగ నొక కాలనీని నిర్మించిరి. కొంతకాలమిట్లు బానిసలకొఱకు ప్రయత్నములు జరుగుచుండఁగా బానిసలవర్తకములోని బాధలేకాక, బానిసతనపుదురాచారముయొక్క హేయత్వముకూడ లోకవిదితమై బానిసతనము నిషేధింపఁబడవలెనని తోఁచినది. అందుచే 1807 సం॥ లో నీసంఘమువారి ప్రయత్నములు సఫలములై దొరతనమువారు బానిసలవ్యాపారము దండనపాత్రము చేసినప్పుడు, తమప్రయత్నము లంతటితోఁ గడముట్టినవని విరమింపక మఱింత శ్రద్ధాతిశయముతోఁ బనిచేసి, ఆంగ్లరాష్ట్రములో నెచ్చటను బానిసలజాతియే లేకుండ పేయుమాయునట్లు 1833 సం॥లో శాసనము జేయించిరి.

అధ్యాయము. 26.

యుద్ధానంతరమున దేశస్థితి. 1815-1820.

మూఁడవజార్జి.

మూఁడవవిలియము రాజ్యమునకువచ్చిన 1688సం॥ మొదలు వాటర్లూ యుద్ధముజరిగిన 1815సం॥ వఱకు 126 సంవత్సరము లెడతెగనియుద్ధములలో నాంగ్లేయులు మునిఁగియుండిరి. ఇరువదినాలుగుసంవత్సరములు తీవ్రయుద్ధములందుఁ గడచెను. 1688 సం॥ పూర్వము పదిలక్షలకులోపుగానున్న దివాణపుఋణము1816సం॥ నాటికెనిమిదియర్బుదములయ్యెను. రాజ్యతంత్రమునంతను నిర్వహించుటకు దొరతనమువారికిసంవత్సరమునకు డెబ్బదిలక్షలువ్యయపడలేదు గాని యీ యుద్ధవ్యవహారములను సమర్థించుటకుమాత్రము సంవత్సరమునకు డెబ్బదిలక్షలు చాలకపోయెను. దివాణమునకు ఋణమయ్యెననుటవలన దుర్భరములైనపన్నులనుగట్టి దివాణము పోగుచేయఁగలిగిన ధనము వ్యయపడఁగా లోటుపడిన మొత్తమనియే యర్థముగనుక, నీ యుద్ధములవలనఁ బ్రజల కెంతయొత్తుడు కలిగెనో వాచకు లూహించెదరు గాక!

బిడ్డమొగముచూచి ప్రసవవేదనమును మఱచిన తల్లివలెఁ గట్టకడపట వాటర్లూయుద్ధమం దాంగ్లేయులు విజయలక్ష్మిని జూఱఁగొనుటచే, దేశము యొక్క దారిద్ర్య[illegible] విస్మరించి, ఇంగ్లాండుయొక్క మాహాత్మ్యమునకు హద్దులేదని ప్రజలు దర్పించియుండిరి. ఫ్రాన్సుజనులతోడి కడపటియుద్ధము 1793సం॥లోఁ బ్రారంభమైనది. 1762సం॥లో దివాణమునకు రెండుకోట్లకుఁదక్కువగానున్న రాఁబడి 1814సం॥లోఁ బదియర్బుదములుగానీయుద్ధకాలమందే పెరి

గెను. పూర్వముకంటె 1810-1814 సం॥ల మధ్య నూలుబట్టల యెగుమతి మూఁడురెట్లు వృద్ధియయ్యెను. ధనికకుటుంబములవారును సామాన్యగృహస్థులును నైశ్వర్యముతోఁ దులఁదూగుచు భోగము లనుభవించుచుండిరి. ఎందఱో వీరులను, ఎంతో ధనమును గోల్పోయినను దేశమి ట్లభ్యుదయమునందుట కడువింతగఁ దోఁచకమానదు.

ఐనను సూక్ష్మదృష్టితోఁ జూచినప్పుడుమాత్రమీయైశ్వర్యము భ్రాంతిమూలకమైన బాహ్యలక్షణమే కాని నిజము కాదని తోఁపకపోదు. యుద్ధసంబంధమైన మితిమీరజేసినవ్యయమే యిట్టి యాభాసైశ్వర్యమునకుఁ గారణము. ఆదాయములోఁ బదియవపాలుగాఁబడిపన్నుగా దొరతనమువారికిఁ బ్రజాస్వాములిచ్చికొంతయుద్ధవ్యయభారమునుదమపై వేసికొనిరి. కాని, కడుభారముగాఁ బెరిగినదివాణపు ఋణమును దరువాతి ప్రజలే తీర్చుకొనవలసినవారైరి. ఈ దేశఋణముపై సంవత్సరమునకు మూఁడుకోట్ల సవరనులు వడ్డీనే చెచ్చుకోవలసివచ్చెను. ఈ సొమ్ము కూడఁబెట్టుటకు దొరతనమువా రాహార పదార్థముల మీఁదను, చేతిపనులమీఁదను పన్ను లెక్కువచేయుటచే, నొక్కొకఁడు సంవత్సరమునకు నిరువది మూఁడు రూపాయల పన్నధికముగా భరింపవలసి వచ్చెను. ఇంతటితోఁ బ్రజలబాధలు ముగియలేదు. నెపోలియనుతోడి యుద్ధములవలన సేనలకు పరికరములును వస్త్రశస్త్ర సామగ్రియు నమితముగా నింగ్లాండునుండి యెగుమతి చేయఁబడుచుండెను. ఐరోపాఖండమువారందఱును సుఖజీవనాధారములైన పరికరములన్నిఁటిని యాంగ్లేయదేశమునకువచ్చి కొనుచుండిరి. యుద్ధముచల్లారినవెనుక నిట్టియైశ్వర్యమునిలువదుకదా! అందుచే 1815సం॥ లో రెండుకోట్ల సవరనుల కిమ్మతుగల నూలుబట్టలయెగుమతి తరువాతి పదిసంవత్సరములలో నొకకోటి యిరువదినాలుగు లక్షలయ్యెను. ఉన్నిబట్టల యెగుమతియింతకంటెను హీనగతికివచ్చెను. చేతిపనులవలన జీవించువాండ్ర గతియుఁ గడుచింతాకరముగ నుండెను. మగవారు వ్యవసాయము చేయుచుండఁగా, నాఁడువాండ్రు చేతిరాట్నములు పెట్టుకొని నూలు

వడ(కి పొట్ట(బోసికొనుచువచ్చిరి. నూలువడకెడు యంత్రములు వెలయుట చే నీనంసారములును, బట్టలు నేయుయంత్రములు బయలుదేఱుటచే(జేతి మగ్గములే జీవనాధారముగ(గలసాలెవాండ్రు కుటుంబములును క్షామదేవత వాత(బడినవి. పందొమ్మిదిరూపాయల వెలగల వస్త్రమునకు ధరయారు రూపాయలకు(దగ్గిపోయినది. 1816సం॥ లో వెలసిన నేతయంత్రములు 80 కోట్ల సాలెవాండ్రు యంత్రసాహాయ్యము లేకుండ(జేయ(గలిగినంతపని చేయుచున్నవి. యుద్ధము ముమ్మరముగానున్నప్పు డితరదేశములీ యంత్ర సాధనముల నెఱుంగమిచే ఏనిమూలమున కోటానుకోట్లుగా వస్త్రములు తయారుచేయ(బడుచున్న యాంగ్లదేశమునకు వచ్చినవస్త్రములు కొనవలసి వచ్చినందున, వర్తకము వృద్ధియయ్యెను. యుద్ధకల్లోలముడి(గి దేశముచల్లా రినతరువాత నాంగ్లేయులను జూచియితరదేశములవారుకూడ యంత్రసాధన ముల నవలంబించుటచే నాంగ్లవర్తకము కాల్రోడ్చి కుంటువడినది. అగత్య మును మీాఱివస్తువులు తయారగుటయు కొనువారులేక వస్తువులువిలువ తగ్గి పోవుటయు, ఫాక్టొరీకూలీలను మఱింత బాధించెను.

ఇందునకు(దోడుగా సేద్యభూముల విషయమున జరిగినమార్పులు వ్యవసాయదారులను దారిద్ర్యదేవతకు బలియచ్చినవి. పూర్వము ప్రతి(గ్రా మమందును భూమిసాముదాయకముగ నుండుచువచ్చుటచే, సేద్యగాం (డెవరికి(గావలసినభూములను వారుసాగుచేసికొని, కొంతభూమిని సాము దాయకముగ దూడలబీడుగా నుంచుకొని మనుగడ(గడపుకొనుచుండిరి. కృషిశాస్త్రము వృద్ధికా(గా కొంతభూమినిబంపులక్రింద విభజించుకొని వారుపయిరులను బండించుకొనుటకారంభించిరి. సాముదాయకభూమి కావరణముల నేర్పఱచుకొని యున్నివర్తకులు గొఱ్ఱెలబీడులుగా నుపయో గించుకొనిరి. యుద్ధకాలములో గోధుమల విలువ యమితముగా(బెరుగు టచే సాముదాయకభూములు వేగముగ నొక్కొ-సారిపంపులక్రింద విభాగిం ప(బడిపోయినవి. విదేశములనుండి దిగుమతినరకు లాంగ్లదేశమునకు రాకుం

నెపోలియను నిషేధ ప్రకటనము చేయుటచే, గోధుమలు యవలు మొదలగు నాహారపదార్థములు విదేశములనుండి రాక స్వదేశమందు ఫలించినస్వల్పమే గతియై ధరలు హెచ్చెను. ఇందుచే వ్యవసాయము మిగులవృద్ధియై భూస్వాములకు భాగ్యమెక్కుఁగొనెను గాని, స్వతంత్రులై బ్రతుకుచువచ్చెడు సేద్యగాండ్రు కూలిజీవనము చేయవలసి స్వాతంత్ర్యమును బోఁగొట్టుకొనవలసినవారైరి. యుద్ధముచల్లారినతరువాత గోధుమలకు ధరతగ్గిపోయి భూస్వాములకును వ్యవసాయదారులకును జాలనష్టముసంభవించెను. ఈభూస్వాములు పార్లమెంటు మెంబరులే కనుక తమకునష్టమురాకుండఁ గాపాడుకొనుటకు గోధుమలు క్వార్టరు 1కి 4సవరనుల చొప్పుననమ్మవలెనని 1815సం॥ లోఁ జట్టమొకదానినిఁ బుట్టించిరి. స్వదేశ మందలిగోధుమ లీధర కమ్ముడగువఱకును విదేశములనుండి గోధుమ లెగుమతికాకూడ దనికూడ విధింపఁబడెను. 1780-1790 సం॥మధ్య గోధుమల కిందులో నగమైన ధరలేదు. లండను మొదలగుపట్టణవాసు లీబిల్లుపార్లమెంటులోఁ జర్చింపఁబడుకాలమున నట్టిచట్టమును భరింపఁజాలమని మొఱపెట్టుకొనిరి. ఫాక్టొరీలలోఁ గూలిచేసి యార్జించుకొన్న కూలిడబ్బులను వెచ్చించి యాహారపదార్థములను సంపాదించుకొనవలసినవారుగనుక ఫాక్టొరీకూలీల కీచట్టము మిక్కిలిబాధకముగానుండెను. వీరిమొఱాలించక పార్లమెంటువారు వ్యవసాయదారుల పక్షమునుండి యీచట్టముమజేయఁగా, కూలీలుగుంపులుగా బయలుదేరి రొట్టెలుచేయుస్థలములు కొల్లగొట్టియు, ఫాక్టొరీలకుఁబోయియంత్రములనువిఱుగఁగొట్టియు, నల్లరులారంభించిరి. నావికభటులును యుద్ధభటులునుయుద్ధము ముగిసినతరువాత జీవనాధారము లేక యీదొమ్మిరేగినకూలీలతోఁ గలిసిరి. వేవసాదతారతమ్యము లేకసర్వజనులు సమానముగా ధనధాన్యసంపదలను బంచుకొని యనుభవించవలెననుసిద్ధాంతములను బోధించుబోధకులు బయలుదేరిరి. ప్రజలును దొరతనమువారును దేశదారిద్ర్యమును నివారించుమార్గము తోఁపక నిర్భరులైరి.

ప్రజల కష్టసుఖములను గాఢముగా నెరుగువారు పార్లమెంటునకు సభ్యులుగ నియమింపఁబడునట్లు తగినయేర్పాటులు లేకపోవుటవలననే దొరతనమువారి దేశోపద్రవమును నివారింపలేక పోయిరని కనుఁగొని, పార్లమెంటునకు సభ్యులను నియమించుకొను విషయమున మార్పులు కావలెనని వాదించుసంస్కర్తలు కొందఱు బయలుదేరిరి. బహుస్వల్పమగు చందాకు విక్రయింపఁబడుచు, సర్వజనసాధ్యములై వెలసులభముగల వార్తాపత్రికలుతలయెత్తి దొరతనమువారి లోపములను నలుగడల వెదచల్లినవి. కూలీలు సైతమీపత్రికల మూలమున రాజకార్యవ్యవహారములనుబోధపఱచుకొనిపార్లమెంటుసవరణము నిమిత్తము పట్టుదలగలిగియుండిరి. 'విలియముకాబెట్టు' అనుబుద్ధిశాలి విరామములేకుండ నిరువదితొమ్మిదివత్సరము లొకవార్తాపత్రికను వెలసులభముగఁ బ్రకటించి జనసామాన్యమునకు రాజకీయవ్యవహారములందు రుచిపుట్టించెను. దొరతనమువారికిఁ బన్నులుచెల్లించు వారందఱు సంవత్సరమునకొకసారి కామనులను నియమింపవలెననియు, ఆకాలముననింతకంటెఁ బ్రజాక్షేమకరమైన కార్యమింకొకటి దొరతనమువారుచేయఁ గలిగినది లేదనియు నీవిలియముకాబెట్టుతనపత్రికలో1816సంII ప్రకటింపఁగా, ప్రజలందఱాతఁడు చెప్పిన మార్గమునవలంబించి దొరతనమువారి కొత్తుడుకలుగఁ జేయమొదలు పెట్టిరి. ఇంతకుఁ బూర్వము కూలివాండ్రెట్టి దట్టిదని నిర్దేశింపరాని కోరికను బెట్టుకొని యల్లరులు చేయుచు వచ్చిరి కాని, కాబెట్టు యొక్క త్రోవ చూపఁగా దానినందుకొని స్థిరమైనపూనికతో పార్లమెంటు సభ్య నియామకత్వమునుగూర్చియు, పార్లమెంటుతోసంబంధించినయితరమార్పులనుగూర్చియుఁ బాటుపడనేర్చుకొనిరి. లాంకషైరు, యార్కుషైరు మొదలగుమండలములలోఁ బ్రతిపట్టణమునందును బల్లెయందును సంస్కరణసంఘము లేర్పడినవి. ఈసంఘములనుండి ప్రతినిధు లేర్పడివా రందఱును గలిసి సంవత్సరమునకొకసారి పార్లమెంటుసభ్యుల నియామకము కావలెననియు, దొరతనమువారి క్రిందియుద్యోగస్థులు సభ్యత్వమున కర్హులుకాకుండ నిషేధింపఁ బడవలెననియు, దొరతనమువారికిఁబన్నులు చెల్లించునట్టిపదునెనిమిదివత్సరములు పైఁబ

డినప్రతి మనుష్యుఁడును సభ్యులను నియమించువిషయమున వోటుసేయుట కర్హతగలిగి యుండవలెననియు, 2000 మందికొక్కఁడుచొప్పునపార్లమెంటు లోని శాసనులశాఖలోసభ్యులుండవలెననియు, నీతివర్తనులును బుద్ధిశాలురును నగువారందఱును సభ్యత్వమున కర్హులై యుండవలెననియు, కొన్నిపద్ధతులను నిర్ధారణము చేసికొనిరి.

మొట్టమొదట నీ సంస్కరణ సభవారు దొరతనము వారి యధికారమును దిరస్కరించకుండ నీ సంస్కార కార్యములను గుఱించి చక్కఁగా బోధించుచు, చట్టముల మీఱిన వారిని పోలీసువారి కప్పగించుచు, సాధువృత్తి నవలంబించి పనిచేసిరి. కాని లండనుపట్టణమువా రొకసభలో నీ సంగతులను జర్చించిన మీఁదట 1816సం॥లోఁ బ్రజలు శాంతము దూలి దుకాణములను దోపిడి చేసిరి. అందువలన దొరతనము వారి కాగ్రహము వచ్చి యిట్టి సభలు జరుగఁ గూడదనియు, రాజకీయ విషయములనుగూర్చి ప్రజల కావేశము గలుగునట్లు మాటాడఁ గూడదనియు శాసనము చేసిరి. ఇందుకు సంస్కరణ సభలవారు కంటగించి కొందఱు సామోపాయములను గాని దండోపాయములను గాని యవసరమునుబట్టి యవలంబించి తమపట్టిన కార్యమును నెఱవేర్చుకోవలెనని శపథములు చేసికొనిరి. మఱికొందఱు దండోపాయములు తగవనియు సామోపాయముచే దొరతనమువారిని దమ వంకకుఁ ద్రిప్పుకొనవలెననియుఁ బూనుకొనిరి. 1817-1819 సంవత్సరములో నంతకంతకుఁ బ్రజలకును పార్లమెంటువారికిని వైరము బలమయ్యెను. ప్రజలలో దారిద్ర్యము మిక్కుటమయ్యెను. మూఁడవజార్జికి నాకాలమున మతిభ్రమణము తటస్థించుటచేఁ బ్రతినిధియై యేలుచున్న యాతని కొమారుఁడు నాలవజార్జి యనగత్యముగా దివాణపు సొమ్మును, పెన్షనుల క్రిందను, దగిన పనిలేక జీతములుమాత్ర మనుభవించు సాపాటురాముల క్రిందను, దన చుట్టునుండు పరివారము క్రిందను, నమితముగా వ్యయపెట్టుచుండెను. ప్రజల కష్టములను లక్ష్యపెట్టక పార్లమెంటువా రూరక యుండిరి. సభలలో రాజకీయ వ్యవహారములు చర్చించుట దండ్యము

కాపండ 1816సం॥లో నొక శాసనము మాత్రము పుట్టెను. అందుచే సంస్కరణ సభలవారు సభలలో నల్లరులు జరుగకుండఁగా పాటుటకై ప్రజలను సిపాయిలవలె డిల్లు నేర్పిరి. ఆ కాలమున బర్మింగ్ హాము పట్టణము ఇండస్ట్రికిఁ బ్రసిద్ధి కెక్కియుండెను. ఐనను పార్లమెంటునకు సభ్యుల నియమించుకొనుటకుఁ బల్లెలకున్న స్వాతంత్య్ర మీ పట్టణములకులేదు. ఈ లోపమును పార్లమెంటు వారికిఁ దెలియఁజేయుటకై యొక సంస్కారదీక్షాపరుని నియామకము చేసికొనిరి. ఆతఁ డిందున కుప్పొంగి పార్లమెంటునకుఁ బోకపూర్వము దొరతనమువారికి వ్యతిరేకముగా రాజద్రోహమునకుఁ బురికొల్పు నుపన్యాస మొకదాని నియ్యఁగా దొరతనమువా రాతనిని జెఱఁబెట్టిరి. ఇంతటితో ధైర్యము విడువక మాంచెస్టరు పట్టణవాసులు తమ యిబ్బందులను పార్లమెంటునకుఁ దెలుపుటకు మఱియొక ప్రవక్తను నియమించుకొని యొక సభ చేసి యాతని నందున కధ్యక్షునిగాఁ గోరుకొనిరి. జనులు బారులు తీరి సిపాయిలవలె నడచుచు మందలుమందలుగా సభాస్థలికిఁ జేరుకొనుచుండిరి. దొరతనమువారి మెజస్ట్రేట్లును సేనానమేతులై కాచియుండిరి. అచటఁ జేరిన మాంచెస్టరుకూలీలు నిరాయుధులై హేలాగతిని సు వస్త్రములతో గుమిగూడి, "స్వాతంత్ర్యము" సర్వజనులు సమానులు, "ప్రతిసాంవత్సరికపు పార్లమెంటులు" సర్వజనులకు సభ్యనియమనాధికారము" 'ధాన్యాదుల ధరలను శాసనముల నియమించఁగూడదు' అను చిహ్నములతో నలంకరింపఁబడిన జండాలను ధరించియుండిరి. దండోపాయాభిమానులగు కొందఱుమాత్రము "సర్వజనసమాన ప్రాతినిధ్యము లేక మరణము" అను చిహ్నముగల జండాను ధరించిరి. ఆ దినమున సభాధ్యక్షత వహించినవా డిదివఱ కొకచోట రాజ నిందాకరముగ మాటాడినందున కాతని బట్టుకొనుట కొకవారంటు జారీయై యుండెను. సభాధ్యక్షు డున్నతాసనము నెక్కి తల చూపగానే యశ్వవారు లాతనియొద్దకుఁ బోయి యాతనని బట్టుకొనిరి. అచ్చటకూడిన సభవారందఱు చెల్లాచెదరై దొమ్మిచేసిరి. రంగమంతయు విరిగిన పతాకములతోడను, గాయములు తగిలి

దొరలుచున్న జనులతోడను, జీకాకుగానుండెను. ఇంతటితో దొరతనము వారు కలగుండుపడి సభల నరికట్టియు వాకట్టుచట్టములఁజేసియు; ననేక విధముల బలాత్కారముగఁ బ్రజల కోరికల నడచివేసిరి. ఇందునకుఁ బ్రజలాగ్రహించి, కొందఱు మంత్రిమండలివారిని జంపుటకొక కుతంత్రము పన్నిరి. ఇది పట్టుపడినందున నీకుతంత్రగాండ్రురిదీయఁబడిరి.

నెపోలియను నోడించిన వెనుక యైరోపాయొక్క స్థితిని గుఱించి కొంత చెప్పవలసియున్నది. ఐరోపాయందలి రాజ్యములన్నిఁటిలో నాంగ్ల దేశమందున్న రాజ్యాంగపద్ధతులే యున్నట్లు వాచకు లూహింపఁగూడదు. అప్పటి రాజమండలివారు చాల దేశములలో నిరంకుశాధికారము చెల్లించుచుండిరి. అందుచే నాంగ్లేయుల రాజ్యపద్ధతులను జూచి, నిరంకుశాధికారియైన రాజును జంపి, ప్రజాప్రతినిధిపద్ధతిమీఁద రాజ్యమును నడపఁ దలపెట్టిన ఫ్రెంచివారి చేష్ట లైరోపారాజమండలి కంతకును గష్టముగా నుండెను. ఫ్రెంచివా రైర్లాండునకు సాయము చేయుటకుఁ బూనుకొన్న నాటనుండియు నాంగ్లేయులుకూడ వారియెడ భయభ్రాంతులయి పార్లమెంటు సంస్కారమునుగూర్చి తలపెట్టుట మానుకొనిరి. అగత్యములైన మార్పులకుఁగూడఁ జోటియ్యని దొరతనమువారి భయకంపమే పైని వివరింపఁబడిన ప్రజాపరివేదనమునకు ముఖ్యకారణము. ఐరోపారాజమండలివారందఱు గలిసి యేదేశమునను బ్రజలు స్వాతంత్ర్యమునిమిత్తము ప్రజాప్రభుత్వమునిమిత్తమును బాటుపడకుండ నడఁచివేయుటకును, నెపోలియనువలన నితరదేశములందుఁ దెచ్చిపెట్టఁబడినమార్పులను రద్దుపఱచి, వానిని పూర్వపు నిరంకుశాధికారస్థితికిఁ దెచ్చుటకును నొకసమయము చేసికొనిరి. ఆంగ్లేయులు వారితోఁ గలియలేదు. రాజమండలియొక్క యీ పూనికవలన ననేకదేశములం దల్లరులు బయలువెడలినవి. స్పానియాదేశములో రాజును బంధించి ప్రజాప్రతినిధుల నేర్పఱచి సంస్కారపక్షమువారు రాజ్యతంత్రమును మార్చుకొనిరి. రాజమండలివారు స్పానియుల ప్రయత్నములను భంగపఱుపఁ బ్రయత్నించి కొంత సేననంపి సంస్కర్తల నోడించిరి.

ఈసమయమున గ్రీసులు తురుష్క ప్రభువుల యాధిపత్యమును జెడఁ ద్రోసి స్వతంత్రు లగుటకుఁ బూనుకొనిరి. ప్రాచీనకాలమందుఁ బ్రపంచమంతయు ననాగరికమై యున్నకాలమున గ్రీకులు సకల కళ లందును బ్రఖ్యాతి వహించి స్వతంత్రులయి యనేక మహావీర చరిత్రముల నడపించిరి. అట్టి మహనీయుల సంతతివా రగుటచే నీ కాలపు గ్రీకులకు స్వాతంత్ర్యభాగ్యము సమకూర్పవలెననియే యైరోపారాజులకంద ఱకును వారియందభిమానముగలిగినది. కొంతకాలము గ్రీకు లసాహాయ్యులై తురుష్కులతోఁ బోర యొకప్పుడు గెల్చియు మఱొకప్పుడోడి పోవుచు స్వాతంత్ర్యముకొఱకుఁ బోరాటము సల్పుచుండిరి. అంతట రష్యా వారును, ఫ్రెంచివారును, ఆంగ్లేయులును, గలిసి గ్రీకులకు సాయముచేసి తురుష్కుల 1872 సం॥ లో నోడించి, వారికి స్వాతంత్ర్య మిచ్చునట్లు తురుష్కుల నొడఁబఱచిరి.

———

అధ్యాయము 24.

పార్లమెంటుయొక్క సంస్కారము.

నాలవజార్జి, నాలవ విలియము. 1820–1837.

మూఁడవ జార్జికి దేహారుగ్మతవలన రాజకార్యదక్షత తప్పిన 1810సం॥ నాటనుండియుఁ బ్రతినిధిగ రాజ్యము నేలిన నాలవజార్జి, తండ్రి 1820సం॥లోఁ జనిపోయినతరువాత రాజాయెను. పార్లమెంటు సంస్కార (reform) మీతని కాలములో జరుగలేదుగాని, వర్తకమునకు కష్టముగానున్న కొన్ని నిబంధనము లీతని కాలమున మార్పునొందినవి.

పూర్వకాలమున నోలందులు (Holland) విరివిగా నోడలవర్తకము సేయుచుండిరి. వారి ప్రాభవము నడఁగఁ ద్రొక్కి స్వదేశవ్యాపారమును వృద్ధిచేయుటకయి ప్రజాపరిపాలనము (Common wealth) నడపిన క్రాము వెల్లును నిటీవల రెండవ ఛార్లెసునుగూడ విదేశవస్తువు లాంగ్లేయుల యోడలమీఁద నే కాని యింగ్లాండున కెగుమతి కాకూడదని నిషేధశాసనమును జేసిరి. ఇందునకుఁ బ్రతిహతముగా నాంగ్లయోడలమీద నమెరికాకు వచ్చు సరకులకు మితిమీఱిన పన్నులు గట్టఁబడినవి. అందుచే నమెరికా నుండి సరకులను దెచ్చుకొనుటకుఁగాను ఆంగ్లయోడలు కాళీగా నచటికిఁ బోయి సరకులఁ దెచ్చుకోవలసివచ్చెను. అట్లే యాంగ్లదేశమునుండి సరకులఁ దెచ్చుకొనుట కమెరికాయోడలు కాళీగా రావలసివచ్చెను. అందుచే

సరకులయొక్క మతికగు వ్యయము రెట్టింపుగాఁ బెరిగెను. స్వదేశ పోడలనియు, విదేశపోడలనియు, భేదములేకుండ దిగుమతిసరకు లన్నిఁటికి సమముగాఁ బన్నుగట్టుటకు 1823 సం॥లో నొకచట్టమేర్పడెను. ఇతరదేశములనుండి దిగుమతియగుపట్టు, ఉన్ని మొదలగు సరకులమీఁదఁగూడఁబన్ను లెక్కువగా నుండెను. ఇందువలన నాంగ్లసాలెవాండ్రకుఁ గావలసినంతపట్టునూలు దొరకక ఫ్రెంచివారితో సమముగఁ బట్టుబట్టలను నేయలేకపోయిరి. ఇంగ్లాండున నేయఁబడిన పట్టుబట్టలు దొంగతనముగా ఫ్రాన్సునుండివచ్చిన పట్టుబట్టలేయని నమ్మించి యమ్ముకొనుటకు వర్తకులెన్నో కృత్రిమోపాయముల వెదకుచుండిరి. ఇతరదేశములనుండి వచ్చిన యున్ని కలుపకుండ నింగ్లాండున తయారయిన యున్నితో నేతసాగనందున నీవిషయమునఁగూడ నేతగాండ్రను వర్తకులను బాధపడుచుండిరి. అందుచే, నీకఠినములయిన పన్నులు కూడఁ దొలఁగించఁబడినవి. వెస్టుయిండియా దీవులయందు బానిసలు మిక్కిలి బాధలపాలగుచుండఁగా వారిబాధలను దగ్గించుటకుఁ గొన్ని నిబంధనములు చేయఁబడినవి. కూలీలు కట్టుకట్టి పనికిరాక నిర్బంధించి ఫాక్టోరీయధికారులవలన జీతము లెక్కువ చేయించుకొనుచుండఁగా నట్టి నిర్బంధమును గూడదని నిషేధించుచు 'దానిని దండ్యముగాఁజేసిన చట్టములు పుట్టినవి. దీనివలనఁ గూలివాండ్రు నష్టపడుచుండుట కనిపెట్టి 1824-1824 సం॥ లో దొరతనమువారికి వ్యతిరేకముకానంతవఱకు కట్టుకట్టుట దండనార్హముకాదని నిశ్చయింపఁబడెను. దేశదరిద్రమును బాపుటకు విదేశములనుండి గోధుమలు మొదలగు ధాన్యాదు లింగ్లాండున కెగుమతి కావచ్చునని యంగీకరింపఁబడెను. ఈపూర్వులచే దేశమునకు ధనధాన్యాదులు వృద్ధియై ప్రజలకల్లోలము కొంతవఱకు మట్టుబడెను.

పార్లమెంటు సంస్కారము విషయమునఁ గొంతప్రయత్నము జరిగినది కాని పూర్ణముగాఁ గొనసాగలేదు. సభ్య నియమనస్వాతంత్ర్యము (franchise) నాధారముచేసికొని లంచముల కాసించి ధనార్జనము చేయు

‘గ్రాంపౌండ్’ను ప్రదేశము వారికున్న స్వాతంత్ర్యము తీసివేయఁబడి యార్కు-మండలము వార కియ్యఁబడెను. ఈరాజు కాలములో కాథోలిక్కుల యిబ్బందులను తొలఁగించుటకుఁగూడ కొంతప్రయత్నము జరిగెను. ఆ రాధన కాలమందు జరుగు పరిపాలనాకార్య విషయమున ప్రొటెస్టెంటులకును కాథోలిక్కులకును భేదముండుటచే ప్రొటెస్టెంటులవలె కాథోలిక్కులు పరిపాలనకార్యములను చేయఁగాని కాథోలిక్కులు పార్లమెంటులో సభ్యులగుటకుఁ గాని నిషేధశాసనము లేర్పడియుండెను. ప్రొటెస్టెంటులోఁగూడ నూతనమునా రవలంబించిన యారాధన పద్ధతులలోఁ గొన్ని మార్పాచారము లున్నవని తలఁచు కొందఱు (dissenters) పక్షమువారుండిరి. వీరుకూడ కాథోలిక్కులవలె పౌరతనమువారికి లేనట్టి యుద్యోగముల కర్హులుకాకుండ నిషేధశాసనములు పుట్టెను. ఈపట్టము న్యాయవిరుద్ధముగా నుండుటచే 1828 సం॥లో దానిని రద్దుచేసి మతశాసనమున్న చాలువరకు నిరసించి యొకశాసనము చేయఁబడెను. అందుచే నిమతులగు ప్రొటెస్టెంటులకే లాభము కలిగెను గాని కాథోలిక్కులు నిషేధమునందే నిలిచియే యుండెను. ఐర్లండులోని కాథోలిక్కులు సభగూడి తిరుగుబాటు లేవఁగొట్టుకొనుటకుఁ బూనుకొని, కాథోలిక్కు మతస్థుఁడైన ఓకానెల్ అనువాని పార్లమెంటు సభ్యునిగా నియమించిరి. ప్రొటెస్టెంటు మతానుసారము ప్రమాణము చేసినఁగాని యాతఁడు పార్లమెంటులోఁ గూర్చుండుటకుఁ గాని యితరులతోఁ బాటు వోటుచేయుటకుఁగాని యాతనికి స్వాతంత్ర్యము లేదు. అందుచే నిట్టి నిషేధమును తొలఁగించుటకు పూర్వపు ప్రమాణము చేసిన ప్రొటెస్టంటులనేకాని యితరులను పార్లమెంటు సభ్యులుగా నియమింపఁగూడదని కాథోలిక్కుసభవారు నిరసించిరి. కాథోలిక్కులకు విరోధకముగానున్న నిబంధనములను మార్చినఁగాని పని సాగదని మంత్రివర్గమువారు భయపడి ప్రొటెస్టంటులతో సమాన స్వాతంత్ర్యములను కాథోలిక్కుల కిచ్చుచు 1829 సం॥లో నొకశాసనము చేసిరి. ప్రతిమనుష్యునకును సత్యనిరతి యుండవలెననియు, సత్యనిరతుఁడగువానికి స్వగౌరవముండవలెననియు,

నందుచేఁ బ్రమాణము చేయుట స్వగౌరవమునకు భంగకరమనియుఁ దలంచు క్వేకరు లనఁబడు తెగవారు కొందఱు గలరు. పార్లమెంటు సభ్యులు ప్రమాణము చేయకుండ సభలోఁ గూర్చుండుటకే యర్హత లేనందున, క్వేకరులు పార్లమెంటునకు దూరమైరి. వీరికి పార్లమెంటు సభ్యత్వమున కర్హత గలుగఁజేయుటకై 1833 సం॥ లో పార్లమెంటు సభ్యులు ప్రమాణము చేయ నక్కఱలేదనియుఁ గ్రమముగాఁ బని చేయుదుమని సభ్యులు మాట చెప్పినఁ జాలుననియు నొక చట్టము చేయఁబడినది. బైబిలు పూర్వభాగము మాత్రము ప్రమాణముగ విశ్వసించు యూదులనఁబడు తెగవారు కొందఱు గలరు. 1858 సం॥ లోఁ బుట్టిన చట్టములో వీరికిఁగూడ పార్లమెంటు సభ్యత్వమున కర్హత గలిగినది.

ఇంగ్లాండుయొక్క పరిమాణ మంతయు 120000 చదరపు మైళ్లకంటె నెక్కువ లేదు. ఆ దేశమున మూఁడుసంవత్సరముల కొక లక్ష జనసంఖ్య పెరుగుచుండును. ఇట్లు పెరిగినజన మితర దేశములకుఁ బోయినఁగాని యింగ్లాండున నిలువఁ జోటులేకను దారిద్ర్య మెక్కువగుచును గడు పీడాకరమగును. అందుచే దొరతనమువా రితర దేశముల నాక్రమించుటకు నిరంతరము ప్రయత్నములు చేయుచు వచ్చిరి. 1783 సం॥ లో ద్వీపాంతరవాస దండనపాత్రులైన దోషస్థు లాస్ట్రేలియా దీవికిఁ బంపఁబడిరి. దోషస్థు లా దీవిని బాగు చేసి వాసయోగ్యముగఁ జేయుటచే 1803 సం॥ లో మఱికొందఱు వలసపోయిరి. పిమ్మట 130000 జనులు 1826 సం॥ లో కనడా ఆఫ్రికా దక్షిణభూములు, ఆస్ట్రేలియా మొదలగుచోట్లకు, వలసపోయిరి. ఇట్లు జనులు వృద్ధియయినకొలఁది, ఆస్ట్రేలియాద్వీప మంతయు నాంగ్లేయులపరమై యైదు మండలములుగా విభక్తమైనది.

యూరోపా రాజమండలివా రితర దేశములలో నిరంకుశ ప్రభుత్వమును చెల్లించుటకుఁ జేసిన ప్రయత్నములవలన పోర్చుగలు ఫ్రాన్సు మొదలగు దేశములలోఁ గల్లోల మధికముగా నుండెను. ఫ్రాన్సు దేశములో రాజమం

వచ్చినారు నిలిచిన [illegible] వారు [illegible] వాక్ప్రతులు స్వేచ్ఛ నడచెరియు, వజీవుల [illegible] మార్చెయు, నిశ్శృంఖలాధిపత్యము ను (absolut monarchy) [illegible]. [illegible] వారందునకు సహింపక 1830సం॥ లో [illegible]. [illegible] యింగ్లాండుకు చేరెను. [illegible] రాజను పేరు మార్చి [illegible] రాజన [illegible]. [illegible] ఖండ మంతయు [illegible] ప్రకొని స్వాతంత్ర్యమును సంపాదించు [illegible]. రాజమండలివారు పాలించెను [illegible] [illegible] అంతట [illegible] 1830 సం॥ లో [illegible] బ్రిజలు స్వాతంత్ర్యము [illegible] ప్రజాసామాన్యము [illegible] రాజను [illegible] దింప బాళవుచ్చెను. [illegible] మంత్రులు [illegible] [illegible] రాజత్వము [illegible] గాను [illegible] టువారు శాసనములను చేయునప్పుడు [illegible] దెను. ఇందునకు [illegible] బనాలు వెడలినందున [illegible] మోపించుకొనుటకు మార్గ [illegible]. [illegible] యొకటి చిరకాలమునుండి [illegible] వనియే [illegible] గ్రహింపబడును. ఈ [illegible] కాక యే రాజ్యపద్ధతి ప్రజా [illegible] శ్రేష్ఠమని యొకనియమము నేర్పడి, అట్లు [illegible] కనబడిన రాజకీయాచారములు [illegible] ఖండించెను. ఈ [illegible]

ముండఱ నాచార ప్రాప్తించిన సహనపిపాసనము చాటునఁబడెను. దేశసామాన్యమునకు రాజులవలనఁగాని విశేషభూస్వాములు మొదలగు సమ్మర్దావులవలనఁగాని ప్రయోజనము లేదనియుఁ, బ్రజాప్రతినిధిపద్ధతిని రాజ్యము నడపుటయే పరమ సుఖదాయకమనియు, ప్రతిమనుజుఁడును తనపరమసుఖమును తాను సాధించుకొనుట స్వభావసిద్ధము గనుక ప్రజాబాహుళ్యమువారు సమష్టిగను సుఖసౌకర్యములను సాధింతురేగాని యితరులు తమను రాజసేవ [illegible] యొక్కరును సాధించుట స్వభావవిరుద్ధమనియు సిద్ధాంతీకరించిరి. [illegible] బెంథాము. ఈతని సిద్ధాంతము యొక్క ప్రాబల్యము [illegible] నీతినిర్ణయకర్తలు యొప్పుడమలులోనున్న యుద్ధకాల [illegible] సిద్ధాంతసాహాయ్యము నుండెను, వానిని రద్దుపరచుటకు [illegible] బాటుపడిరి. ఇట్టిసందర్భ వ్యాసములను బ్రచురించు పత్రికలు వెలువడుచుండెను. ఈ విషయములను గూర్చి వాదప్రతివాదములు సభలలో జరుగుచుండెను. [illegible] సిద్ధాంతపక్షమువారని ఖండించు ప్రయత్నములు చేసిరి.

ఆంగ్లేయులు సామాన్యాచారపరాయణులు. ఈకాలమున నమలులోనున్న పార్లమెంటు సభ్యులను నియమించుకొనుపద్ధతి రెండువందల సంవత్సరముల క్రిందట యేర్పడినది. ఈమధ్యకాలములో దేశకాలములు విశేషముగా మార్పు చెందినవి. పార్లమెంటు సభ్యులు 1859 సం॥ లో 424 గురు ధనికులకు లోఁబడియుండే నియోజకవర్గములనుండి పార్లమెంటునకుఁ బంపఁబడినవారే. వీరివలనఁ దమ కిష్టములైన [illegible] కొనవలసిన ప్రజలకును వీరికిని సంబంధమే లేదు. సభ్యులను నియమించు స్వాతంత్ర్యముగల వర్గాలలో నివసించువారు జీవనోపాధి నిమిత్త మెవ్వరినో యొకధనికుని నాశ్రయించుకొని యాతనిచేతి కీలుబొమ్మలవలె నాతఁడు చెప్పినట్లు నడచుకొనుచుండిరి. పార్లమెంటునకు సభ్యుఁడు గాఁగోరువాఁడీ [illegible] కొన్నఁగాని సంకల్పసిద్ధుఁడు కాఁడు. ఇందు నిమిత్తమై వాఁడు వెచ్చించు 5000 సవరనులకుఁ దక్కువగాకుండ వ్యయ

పెట్టవలసియుండెను. ఇంతధనము వ్యయపెట్టినను, [illegible] కాక, యిట్లు సభ్యత్వమును సంపాదించుకొనువారు పార్లమెంటులోనున్న కాలములో తిరిగి సంవత్సరమునకు వేయి [illegible] చొప్పున [illegible] యుంచుకొనుచుండిరి. ఇంతేకాక పార్లమెంటునకు [illegible] సంఖ్యలోఁ గూడ నొకచోటికిని మఱియొకచోటికిని [illegible]. స్కాట్లండువంటి [illegible] దేశమునుండి పార్లమెంటునకు [illegible] పంపఁగ, కార్నువాలనొక్క [illegible] నలువది [illegible] వచ్చుచుండిరి. ఇట్టి స్కాట్లండులో [illegible] లేదు. ఏదు వేలు వోటర్లుండిరి. ఇంగ్లాండులోనైనను పార్లమెంటునకు సభ్యుల [illegible] కొను స్వాతంత్ర్యము విషయమున నొకచోటికిని [illegible] చోటికిని కను వ్యత్యాసముండెను. కొన్నిపట్టణములలో [illegible] సర్కార ములేక మునిసిపలు సభ్యులమాత్రమే [illegible]ది. కొన్నిచోట్ల గృహస్థులందఱు కట్టిస్వాతంత్ర్యము కలదు. ఇంతే కాక [illegible] కొందఱు ధనవంతులైరి. ఇంగ్లీషు [illegible]. కూలి వాండ్రసంఖ్య బలమయ్యెను. వీరికిఁ గూడ పార్లమెంటు [illegible] మున్నయెడల దేశమునకల్లరులు [illegible]. [illegible] లేక పోవుటవలన వీరువిరామములేక దొరతనమువారి [illegible] కలుగఁ జేయుచుండిరి. దొరతనమువారుగాని పార్లమెంటుగాని [illegible] వుంచుటయు, దొరతనమువారు దివాణమునకిచ్చిన [illegible] పఱచుటయు, దుస్తరమైన దివాణపు బుణమొకంక బాధించుటయు మొదలగు కారణములన్నియు గుమిగూడి [illegible] కారణము లయ్యెను. [illegible] 1830-వ సంవత్సరమున నింగ్లాండులయొక్క [illegible] నాలవ జార్జి కాలధర్మమునొందినందున, పార్లమెంటు సంస్కారము [illegible] లైన పార్లమెంటుసభ్యు లుద్యోగములు చాలించుకొని [illegible] వలసివచ్చినది. పిమ్మట రాజ్యమునకువచ్చిన నాలవవిలియము సంస్కర

పక్షము వారు. క్రొత్తగా నేర్పడిన పార్లమెంటువారును సంస్కార మున కనుకూలురే. ఈ కారణమువలనే 1831సం||లో లార్డుజానురస్సెల్ పార్లమెంటుసంస్కరణమునకై యొక బిల్లు ప్రస్తావనమునకుఁ దెచ్చెను. ప్రజలందు సంభ్రమము హెచ్చుగా నుండెను. వేలకొలఁది పిటీషనులు పార్లమెంటులో దాఖలయ్యెను. పార్లమెంటు సభాభవనము జనులతో నిండిపోయెను. లోపల జరుగు వర్తమానములను తెలిసికొనుటకై వేలకొలఁది జనులు వెలుపలఁ గనిపెట్టుకొనియుండిరి. ఓటువేయు వేళజేరి వృత్తాంతమును దేశమునకంతకుఁ గొనిపోవ గుఱ్ఱపు రౌతులు సిద్ధముగా నుండిరి. పార్లమెంటునకు సభ్యులను నియమించు స్వాతంత్ర్యము ననుభవించుచున్న 60 పల్లెల కట్టి యధికారమును తొలగించి, ఇదివఱకిద్దఱు సభ్యులనుపంపుచుండు మఱి 47 ప్రదేశములకు నొక్కొక్కనినే పంపునట్లు చేసియు, పెరుగనట్టియధికారము పొందలేని పట్టణములకు క్రొత్తగ 87 గురు సభ్యులనుపంపి పెట్టియు, లండను పట్టణమునకు మఱి యెనమండ్రు సభ్యులనువృద్ధిచేసియు, ఆంగ్లమండలములకు 65 గురను స్కాట్లండుమండలములకు 5 గురను, ఐర్లాండు మండలములకు 3 గురను వేల్సుమండలమున కొక్కనిని సభ్యులను క్రొత్తగా వృద్ధిచేసియు, నీనవీన సంస్కరణము చేయుటకీబిల్లు ప్రస్తావింపఁబడెను. ఈమార్పులవలన నిదివఱకు 658 గురుగా నున్న కామనులసంఖ్య 596 గురకుఁ దగ్గిపోయినది. ఇదివఱకు పట్టణములలో మునిసిపలాఫీసర్లే పార్లమెంటునకు సభ్యుల నియమించుచుండిరి. ఈబిల్లువలన నీపద్ధతి మాన్పఁబడి సంవత్సరమునకుఁ బదినవరసులపన్ను చెల్లించు గృహస్థుల కందఱకు నీస్వాతంత్ర్యమియ్యఁబడినది. దేశమునందు నైదులక్షల జనుల కిందువలనఁ గ్రొత్తగా వోటుచేయుట కధికారము కలిగినది. ఈ మార్పులను గూర్చి యేడుదినములు పార్లమెంటులోఁ జర్చ జరిగెను. పూర్వాచార పరాయణులగు వారీ మార్పులవలన కామనుసభవారి యధికారమునకును లార్డుల స్వాతంత్ర్యమునకును భంగము కలుగునని వాదించిరి. సంస్కారపక్షమువారీ మార్పులు చాలవనియు సభ్యులకు వోట్లనిచ్చువారలను రహస్యమైన నిందకుఁ బాలుగాకుండను, దాము కోరి

సభ్యుని పేరు తెలియకుండను, రహస్యముగానుండు లాగునఁ బెట్టెలో వోటు చీటియుంచునట్లు నియమముండవలెననియు, సంవత్సరమున కొకసారి పార్లమెంటుసభ్యులు నియమితులు కావలెననియు, సర్వజనులకును వోటు చేయు నధికారముండవలెననియు వాదించిరి. పిమ్మట నీబిల్లును పార్లమెంటు లోని కామను శాఖవారి యెదుటఁ జదువుట కుత్తరు వియ్యఁ బడెను. దీని గూర్చి యభిప్రాయభేదములు మెండుగా నుండెను. లార్డులును, మతాచార్యులును, దేశాధిపతులును, నావికభటులును, కళాశాలాధికారులును, లాయరులును, యీబిల్లున కంగీకరించలేదు. పత్రికలును జనబాహుళ్యమును, నిందునకామోదించిరి. వార్తాపత్రికలు మొత్తముమీఁద బిల్లుయొక్క పక్షము గానేయున్నవి. వోట్లుపుచ్చుకొనఁగా 302 బిల్లునకనుకూలముగను 301 బిల్లునకువ్యతిరేకముగను వోట్లువచ్చినవి. తరువాత మంత్రిమండలి వారీబిల్లులోఁ గొన్ని మార్పులు కావలెనని తెలియఁజేసిరి. ఈ మార్పులగత్యమా కాదా యని వోట్లుపుచ్చుకొనగా నగత్యమని చెప్పిన వారికంటె నగత్యము లేదని చెప్పిన వారే 22 రెక్కువైరి. అందుచే మంత్రిమండలి వారోడిపోయినందున పార్లమెంటుముగించి క్రొత్త పార్లమెంటేర్పఱచ వలసివచ్చెను. ఇందువలనఁ బ్రజలీబిల్లుయొక్క మంచిచెడ్డలాలోచించుకొని యందున కనుగుణముగాఁ బనిచేయఁగల పార్లమెంటుసభ్యులను గోరుకొనుట కవకాశము కలిగినది.

పిమ్మటక్రొత్తగా నేర్పడిన పార్లమెంటులో సంస్కారపక్షము వారధికముగానుండిరి. అందుచే నీబిల్లు రెండవసారి పార్లమెంటులోఁ జదువఁబడినప్పుడు మూఁడుదినములు చర్చజరిగి, మంత్రిమండలి వారును, బిల్లునకుఁ బ్రతిపక్షులును, దెచ్చిపెట్టిన యాటంకములు నివారణములై, చివరకు కామనులచే నంగీకరింపఁబడినది. లార్డులుమాత్ర మీబిల్లున కంగీకరింపక దీనిని త్రోసివేసిరి. ఇందునకుఁ బ్రజలలోఁ బుట్టిన యాగ్రహావేశమునకు హద్దు ఎ. పార్లమెంటులోని లార్డులశాఖయే లేకుండఁ దీనివేయవలెనని ప్రజలు

ఘోషపెట్టిరి. బిల్లునకు వ్యతిరేకముగనున్న లార్డ్సులను వీధులవెంబడి నడచుటకు వీలులేకుండ ముట్టడివేసిరి. 60000 మంది సంతకములుచేసి రాజునకు పిటీషనుబంపుకొనిరి. లండనులోజనులు దొమ్మిచేసి తలుపులు బ్రద్దలుకొట్టిరి. దేశమంతయు నల్లరులతో నిండియుండెను. కొంచెము శాంతమువహించిన యెడలఁ బ్రజలకోరిక నెరవేరుననియు, పార్లమెంటుయొక్క సంస్కారప్రయత్నమును మానుకొనుటకు దొరతనమువారుద్దేశించ లేదనియు, నమ్మఁబల్కి ప్రజలయుద్వేగమునడఁచుఁ గొందఱు లార్డులుప్రయత్నించిరి. ఈయల్లరులు చల్లారుటకు నెలదినములు పార్లమెంటునకు ముగింపఁబడెను. పిమ్మటనైనను రాజకీయవ్యవహారములనుగూర్చి దేశమునసభలు జరుగఁ గూడదని దొరతనమువారు ప్రకటనము చేసిరి ఈబిల్లునకుఁ బ్రతిపక్షముగా వాదించిన యొకలార్డుపైఁ గవిసి బ్రిస్టలుపట్టణవాసులు ఘోరమైనదొమ్మిచేసి, పోలీసువారిని తఱిమివేయఁగా సిపాయిలదండును పిలిపించిపోరాటము మాన్పవలసివచ్చినది. జయలుఖానాలను బ్రద్దలుకొట్టి ఖయిదీలను విడుదలచేసిరి. మతాచార్యులభవనము లగ్నిహోత్రునకర్పణము చేయఁబడినవి. తుదకీదొమ్మి శాంతపఱచునప్పటికి కనేకులుహతులైరి. ఇంగ్లాండుదేశమంతటను, ఈబిల్లునకుఁ బ్రతికూలురుగానున్న మతాచార్యుల ప్రతిమలు దహనము చేయఁబడెను.

పార్లమెంటుసభ మరల 1831 సం॥ డిసెంబరు నెలలో సమకూడెను. కొన్ని మార్పులతో మూఁడవబిల్లు తేఁబడెను కామనులసంఖ్యతక్కువ కానక్కఱలేకుండ మునుపటివలె 658 గురను నిలిపిరి. ఈబిల్లునకు కామనులామోదించిరి. లార్డ్సుసభవారు బహుకష్టముమీఁద నంగీకరించి దీనిలో నగత్యములైన మార్పులను జేయుటకొరకు కమిటీవారిని నియమించిరి. కమిటీవారుచేసిన మార్పులతోఁ గూడిన బిల్లును దుదకు లార్డులయెదుటఁ బెట్టఁగా వారంగీకరించినట్లు కనఁబడలేదు. ఇప్పుడు రెండు మార్గములున్నవి. మంత్రివర్గ వారి యభిప్రాయానుసారము లార్డులు బిల్లునంగీకరించనందున మంత్రి.

లివా రుద్యోగములను జాలించుకొనవలెను. లేదా, బిల్లున కనుకూలపక్షము వారిసంఖ్యను వృద్ధిచేయు నిమిత్తము క్రొత్తగాఁ గొందఱు కామనులకు లార్డు బిరుదు నిచ్చునట్లు రాజును వేడవలెను. క్రొత్తలార్డులను దెచ్చిపెట్టుటకు రాజున కంగీకారములేదు. అందుచే మంత్రిమండలివా రుద్యోగములను జాలించుకొనిరి. బిల్లుప్రకారముచట్టము చేయకుండ విడువఁగూడదని కామనులు రాజును వేడికొనిరి. ప్రజాసంక్షోభ మంతకంతకు విజృంభించుచుండెను. పన్నులను జెల్లించమని నిశ్చయము చేసికొని బర్మింగామునలో నొకసభ యేర్పడెను. ప్రజలాయుధములను సిద్ధము చేసికొనుచుండిరి. దొరతనము వారితోఁ బ్రజలుయుద్ధమునకు దిగునట్లుసూచనలుగానవచ్చుచుండెను. అప్పుడు వేఱుమార్గము కనఁబడక, రాజుక్రొత్తలార్డుల నేర్పఱచుట [illegible]లకు సమ్మతించెను. బిల్లునకుఁ బ్రతిపక్షులుగానున్న లార్డులప్పుడు అముపట్టుడల నిష్ప్రయోజనమని తలఁచి బిల్లుచట్టమగుట కంగీకరించిరి. లార్డులు తెచ్చిపెట్టిన మార్పులకు కామనులుకూడ సమ్మతించిరి. అందుచేబిల్లు చట్టమయ్యెను. రాం దునకు స్వయముగా నంగీకారమునిచ్చుట కొల్లక కమీషనరుల నేర్పఱచి నందున, రాజుస్థానమున వారిచట్టమున కంగీకరించిరి. ఈక్రొత్తచట్టము ననుసరించి పార్లమెంటు యేర్పఱచుట, కనువుగా నదివఱకున్నపార్లమెంటు ముగింపఁబడెను.

పార్లమెంటుసభ్యులలో నిట్టిమార్పులను బుట్టించుటకుఁ బ్రజాబాహుళ్యమున కింతపట్టుదల యేలకలుగవలెనని వాచకులకొకవింత తోఁపక పోదు. ఆకాలమునఁ బ్రజల యూహాపోహలనుగూర్చి యోచించినఁ

శ్రద్ధ వారణముగాదు. రాజ్యాంగ స్వాతంత్ర్యములును, ధన

ములును, విద్యాసంపదయు, జనులందఱకును సమాన

శ్యమునకు సౌఖ్యముకలుగదనియు, అట్టిసా

కనుకూలించునట్లు రాజ్యాంగ పద్ధతు లమరియుం

ట్టపద్ధతులను నెలకొల్పుట కనుకూలమైన పార్లమెం

టుండవలెననియు, జనులందఱును సమానముగా వోటుచేసి యేర్పఱచిన పార్లమెంటు ప్రతినిధులను నెలకొల్పవలెననియు, కొందఱు బోధకులుబోధించియు, వార్తాపత్రికలను గ్రంథములను రచించియుఁ, బ్రజాసామాన్యమునకు నాయకులైయుండిరి. అందుచేపార్లమెంటు సభ్యనియామక విషయమున మార్పులు కలిగినయెడలఁ బ్రజాదారిద్ర్య నివారకములైనచట్టములుపుట్టునని ప్రజలు కొండంత యాశపెట్టుకొనియుండిరి. కూలివాండ్ర జీతములు తగ్గింపఁబడినయెడల నందఱును గట్టుగట్టి పనిమాని ఫ్యాక్టరీల యధికారుల నిర్బంధించి తగినజీతము లేర్పఱచుకొను నిమిత్తము పరస్పరసాహాయ్యసంఘము లేర్పడియున్నవి. రాజ్యాంగ వ్యవహారములను జర్చించు సంఘములుకొన్నియున్నవి. ప్రజలకు సులభముగ రాజకీయ వ్యవహారములను గూర్చి తెల్పుట కనువుపడు వార్తాపత్రిక లున్నవి. 1832 సం॥ న వెలసిన క్రొత్తచట్టము ప్రకారమేర్పడిన పార్లమెంటు వారికిఁగూడఁ బ్రజల సంఘములయందంతగా నిష్టములేదు. వారిచరిత్రయు నందుచేతఁ దగినట్లే యున్నది. లీడ్సు పట్టణమందేర్పడిన యొకసంఘమువారు పార్లమెంటులో వోటుచేయుట కధికారములేనివారు దివాణముయొక్క ఋణమును దీర్చనక్కఱలేదని వాదించుచుండిరి. కూలివాండ్రనాయకుఁడగు నొకఁడొకవ్యాసము వ్రాసి కూలివాండ్రందఱును నొకనెలవఱకు పనికట్టిపెట్టవలెననియు, నంతకును బ్రజలు బుద్ధితెచ్చుకొని ధనధాన్యములను మడిమాన్యములను నందఱకును సమముగాఁ బంచిపెట్టనియెడలఁ గూలీలు బలిమిని బంచుకోవలెననియుఁ గూలీలను హెచ్చరించెను. కూలీలకు పెట్టిపన్నులు నుండఁగూడదని యొకసంఘమువారు వాదించుచుండిరి. ఇంగ్లండు ప్రజలనఁ దయారయిన సరకులమీఁదఁగాని, యాహారపదార్థముల మీఁదగాని పన్నుగట్టుటవలనఁ గొందఱకుఁ సుఖోప కరణము లధికముగా లభించుటయు, కూలీలు దారిద్ర్య మనుభవించుటయుఁ దటస్థించుచున్నదనియు, నందుచే నిట్టిపన్నులు మాపుగావలెననియు, ఆస్తినిబట్టి పన్నుతరతరముగా నేర్పడవలెననియు, పార్లమెంటునకు సభ్యులను వోటుచేయు నధికారములేనివారికిఁ బన్నులుండఁ గూడదనియు సేనలోఁబనిచేయ నగత్యములేద

నియు పాడించుచున్నవారియొక్క సంఘములు వారు బయలుదేరిరి. చెప్పఁబూనుకొన్న చోనట్టిసంఘములు నేఁటికిని దేశమంతటను వ్యాపించియున్నవి. సంఘములన్నియు నేక ప్రయోజనము నిమిత్తము పాటుపడునట్లు సమావేశము చేయుటకై లండను పట్టణమునందొక (నేషనల్) జాతీయసంఘమేర్పఱచియుండఁజనే కము చేయఁ బాటుపడిరి. కూలీలకొఱకు సింధువులనుండు సభలకు కాఁజాల వని యొక కూలీలసంఘము ప్రత్యేకముగ నేర్పడినది. న్యాయార్జితమైన యాస్తిని పవిత్రముగాఁ జూడవలెననియు మనుజులందఱు పుట్టుకచే స్వాతంత్ర్యములను సమానులును ననియు, నందుచే నైతికసుఖముల కందఱకు సమానస్వామ్యము గలదనియు, ధారతమును వారట్టి సహజధర్మములను పాలించి శాసనములను చేయవలెను గాని కొందఱ ప్రత్యేక ప్రయోజనమును గాపాడఁగూడదనియు, నిరువదియొక్క సంవత్సరములు పైఁబడిన ప్రతిమనుష్యుఁడును దినాణము యొక్క యాదాయవ్యయముల విషయమునఁ బని పుచ్చుకొనుట కర్హుఁడనియు, మనుష్యుని యొక్క స్థితిగతులతో సంబంధములేకుండ, విద్యావివేక విశుద్ధవర్తనములనుబట్టి పార్లమెంటు సభ్యులను వోటుచేయు స్వాతంత్ర్యముండవలెననియు, నియమముల నేర్పఱచుకొని యీకూలీల సంఘము వారు పని చేయుచుండిరి. అందుచే పార్లమెంటు సంస్కారపక్షమున బిల్లువిచారణమునకు వచ్చినప్పుడాబిల్లులోని నిబంధనములు చాల పనికిరావని తలంచిరి. ఇతరకూలీలసంఘములు కూడ నీనిబంధనముల నవలంబించిరి. తుదకు 1832 వ సం॥ నఁ జేయఁబడిన చట్టమునుబట్టి సంవత్సరమునకుఁ బదిసవరనులపన్ను చెల్లించని వారలకు సభ్యులను నియమించుకొను స్వాతంత్ర్యము లేకపోయెను. అందువలన నీపన్ను చెల్లించని పట్టణవాసులకును, వ్యవసాయము విరివిగాజరుగు ప్రదేశములలోని వ్యవసాయపు కూలీలకును పార్లమెంటునకు సభ్యులను నియమించుకొను నధికారములేకపోయినది. మదిమాన్యములుగల రయితులకుమాత్రము పార్లమెంటులో ఐక్యముకలిగినది. సంస్కార దీక్షాలవారి దోష్యలేశముచే నిట్టిలోపముకొన్ని (టికి మెన్నినను, 1832వ సం॥పు అక్టోబరుఁ నుగులాభము లవంత

త్రి

ఈయాక్టువలన నదివఱకు వోటుచేయు స్వాతంత్ర్యములేని యేఁబది వేలమంది కట్టిస్వాతంత్ర్యము కలిగినది. పార్లమెంటులో లార్డులశాఖవారు ప్రముఖులై తమయిష్టమువచ్చినట్లు ప్రజలను లోఁబఱచుకొని వారిస్వాతంత్ర్యమున కడ్డుపెట్టి సభ్యులను నియమింపఁ జేయుచుండిరి. ప్రజల కిట్టియుపరోధము తొలఁగిపోయెను. లార్డులశాఖవారే యిదివఱకు సర్వాధికారులై యేలుచుండిరి. ఇప్పుడు ప్రజానిధులతో నిండియున్న కామనుశాఖవారే సర్వాధికారులైరి. ఈ చట్టమునుగుఱించి లార్డులు ప్రతిపక్షులై యడ్డము రాఁగా, రాజు ప్రజలపాలిటనుండి, క్రొత్త లార్డులను దెచ్చిపెట్టి, యిదివఱకున్న లార్డులనోడింపఁజలపెట్టి, లార్డులను లోఁబఱచుకొన్నందున, లార్డుశాఖవారి బల మణఁగిపోయి, ఇఁకముందు వారి గర్వమడఁచునుపాయము వెల్లడియయ్యెను. తీవ్రముగాఁ బ్రజలుపట్టుపట్టినయెడల రాజును దమవంకకుఁ ద్రిప్పుకోవచ్చుననియు, రాజుమూలమున లార్డులను లొంగుబాటునకుఁ దేవచ్చుననియు, ప్రజలకు స్పష్టమయ్యెను. అందుచేనిఁకముందుఁ బ్రజలు రాజుయొక్కగాని లార్డులయొక్కగాని యధికారమును దొలఁగఁ ద్రోయుటకుఁ బ్రయత్నము చేయక, కామనులయధికారమును వృద్ధిచేయుటకుఁ బాటుపడ నారంభించిరి. ఈకారణముచేతనే ఫ్రాన్సు మొదలగు నితర దేశములందువలె నింగ్లాండునందు దొరతనమువారియెడల జనుల కంతద్వేషము కలిగినను, రాజును దొలఁగించుటకుఁ బ్రజలు బూనుకొనక, చిరకాలమునుండి స్థిరపడిన రాజకీయసామోపాయముల నాధారముచేసికొని రాజ్యతంత్రములను గాలానుగుణముగ మార్చుకొనిరి. కామనులను గూడఁగట్టుకొని తీవ్రముగా రాజ్యతంత్రములం దగత్యములగు మార్పులను జేయించుకొనుటకుఁ బాటుపడినయెడల రాజుగాని లార్డులుగాని ప్రజలకోరికల కెదురాడఁజాలరను నమ్మకము ప్రజలయందు స్థిరపడినది. అందువలననే, సంస్కారదీక్షతో నేర్పడిన ప్రజాసంఘములకు 1832 సం॥ రపు ఆక్టువలనఁ దనివి తీఱకపోయినను, ఘోరకృత్యములకుఁ బ్రజలయందుఁ దెగువపుట్టక, మఱికొన్ని సంస్కారములకొఱకు నమ్మికతోఁ బాటుపడు ధైర్యముక నది.

నూతనశాసనపరిశోధకు లేర్పఱచిన పార్లమెంటువారు అగత్యములైన మార్పులను జేయుటకు సమ్మతించినవారేకనుక కొన్ని ముఖ్యములైన సంస్కారములీ రాజుకాలమున జరిగినవి. ఆంగ్లదొరతనమువారి రాష్ట్రములో నెచ్చటను బానిసతనముగాని బానిసలవ్యాపారముగాని లేకుండునట్లేర్పఱచి, యట్టినిషేధము వలన నష్టపడినవారికి నష్టము కూడఁ దీయుంచుటకును దొరతనమువారు 20000000 సవరనులు పరిహారమిచ్చిరి (1833). నోరులేని జంతువుల బాధించువారిని దండించుటనిమిత్త మిదివఱకే 1824 లో నొకచట్టము చేయఁబడినది. ఆకాలమున నెద్దులను బోట్లాడించియుఁ గోడ్లకుఁ గత్తులఁగట్టి పందెములు వేసియు వినోదించుచుండిరి. ఇట్టి క్రూరవ్యాపారములు భరింపరానివగుటచే నిట్టివినోదములను నిషేధించుచు 1833సం||లో నొకచట్టమును జేసిరి. ఇండస్ట్రివృద్ధియైనకొలఁది ఫాక్టరీలేర్పడి నిర్దయముగా చిన్న బాలురచేఁ గఠినముగాఁ బనిచేయించుచుండిరి. 13 సంవత్సరములకు లోఁబడిన వయస్సుగలపిల్లలచేఁ దినమునకు తొమ్మిదిగంటలకంటెను, 13-18 సం||ల లోపు వయస్సుగలవారిచే దినమునకుఁ బండ్రెండు గంటలకంటెను నెక్కుడుపని చేయించఁగూడదని 1833 సం||లో నొకచట్టము చేయఁబడెను.

హిందూదేశమునందువలె నింగ్లాండునందు యాచ్ఞావృత్తి లేదు. ఎలిజబెత్తురాణి కాలమందు దారిద్ర్య మెక్కువకాఁగా, నే యూరిపేదల నా యూరివారే పోషించుకొనవలెనని చట్టము చేయఁబడెను. సోమరులను బలవంతపెట్టిపని చేయించుటకును, గ్రామస్థులకుఁ బేదలనిమిత్తము పన్నుగట్టి దానినిగూర్చి పేదల పోషణార్థ ముపయోగించుటకును నిబంధన లేర్పఱుపఁ బడెను. కొన్నిగ్రామములలో నిట్టియేర్పాటుల నక్రమముగా జరుగుచు వచ్చుటచే, సంతసముపాయము లేనిగ్రామముల పేదలట్టిగ్రామములందుఁ జేరుచువచ్చిరి. ఇందువలన నీకడపటి గ్రామస్థులకు భారమధికముకాఁగా నొకయూరిపేదలు మఱియొకయూరికిఁబోకుండ నియమము లేర్పడెను. అందుచేఁ గూలిచేసికొని జీవించునుద్దేశముతోఁ గూడఁ బేదలొకచోటనుండి

మఱియొక చోటికిఁ బోవుట కాటంకము గలిగెను. ఫ్రెంచివారితోడి దీర్ఘకాల యుద్ధదినములందు క్షామపీడితమైన కొలఁది నీ నిబంధనములు దుర్భరము లయ్యెను. అప్పుడు దేశమున పక్కపక్కల బయలువెడలుచున్న ఫ్యాక్టోరీలకు విచ్చలవిడిగాఁ గూలిపనినిమిత్తము పోవునట్లు పట్టణములు చేయించుకొనఁ బాటుపడినయెడలఁ గొంతభారము తగ్గియుండును. గ్రామస్థుల కీయాహా తోఁపక, ఆహారపదార్థముల ధరలనుబట్టియుఁ జీవసంసారమందు కుటుంబ భారమునుబట్టియు నుపకార వేతనములనిచ్చుట కారంభించిరి. పేదలపుఁ గాయకష్టము చేసి జీవింపనక్కఱలేకుండ నన్నదాన హిరణ్యదానములిచ్చుట మన దేశము నాచారములవలన సోమరిపోతులు పెరిగినట్లే యీయుపకార వేతనముల వలన దేశమందు పైత్యాయము, ముందు మాఱు, కలిగినంతలోఁ గడుపుకొనుట, మొదలగు గృహస్థధర్మము లడుగంటినవి. కుటుంబమును పోషింపఁగల సామర్థ్యము నాలోచించుకొనక పాటకజనులు కన్నులుమూసికొని వివాహము లాడి సంతానవృద్ధిచేసి భూభారమును పెంచుచుండిరి. కూలి యెక్కువగ నున్నదని ధనవంతులు కూలీలనుమాన్పించి, కూలిలో రెండుపంతులు మాత్ర మిచ్చి పనిచేయించుకొనుచుండిరి. తక్కువపడిన మూఁడవవంతు గ్రామాధి కారు లుపకార వేతనముల క్రింద నిచ్చుచుండిరి. ఈ దురాచారములవలనఁ బన్నిచ్చువారు దరిద్రులగుటయు, దరిద్రులాత్మగౌరవము లేక పరాన్నభక్షకులగుటయుఁ బ్రబలించెను. అందుచే దొరతనమువా రీదురాచారమును మాన్పుట కుపాయముల నాలోచించుటనిమిత్తము కమీషనరుల నేర్పఱచిరి. వారిరిపోర్టు ననుసరించి యొకచట్టము (1834) చేయఁబడెను. ఇంతటనుండి దొరతనమువారే యీ వ్యవహారమును నమర్థించిరి. గ్రామమునకొక్కటి చొప్పుననున్న ధర్మసత్రములను తీసివేసి, కొన్నిగ్రామముల నొకయూనియనుగాఁ జేసి యూనియనుకొక్కటిచొప్పున ధర్మసత్రముల నేర్పఱచి, వానిని గాపాడునిమిత్త మొక బోర్డువారిని నియమించిరి. దృఢకాయులగు పేదలకు సాహాయ్యవేతనములనిచ్చు నాచారము మాన్పఁబడినది. కాయ కష్టము చేసికోఁగలిగిన కూలివాండ్రు కష్టార్జననిమిత్తమన్యగ్రామములకుఁ

బోఫురుటు శాటంకములేకుండ పాలింపబడెను. నానాటికి కనుపకమ్మి దారులు విరివియైనకొలది కూలివాండ్రకు కష్టమైయున్న పాటులను మానిరి. అందుచే నదివఱకధికముగా జీతములిచ్చుచుండిన కూలీలకు జీతములు తక్కువయ్యెను. ఇంతవఱకు దొరతనమువారివలన ధనసాహాయ్యమును బొందుట కలవాటుపడిన దేవళములకిచ్చు సాయమును ప్రత్యేకముగ నిలిపివేయుటయు, లేనియెడల ధర్మసత్రములకుఁబోయి యాచించుట కలవాటైనవారు కూలిపని చేయుమనుచు మాకలిగానున్న ముఖముమటయు సంభవించెను.

ఇక్ష్వాకాయకష్టముల కలవాటుపడినవారు కాకపోవుటచేతను, ధాన్యాదులనుగురించి చట్టములు కఠినముగానుండుట చేతను, ఏవ ఉపరివోవు ఘోరము కష్టములపాలైరి. దైవాధీనమున 1834-వ సం॥లలోఁ బంటలు పుష్కలముగా ఫలించినందున, దేశముకొంత సుభిక్షముగనే యుండెను గాని క్షామటంకము ఏర్పడి ప్రజలను మిక్కిలి బాధించెను. 1837 సం॥ లో విలియము స్వర్గస్థుడైనందున, మూఁడవజార్జి యొక్క తృతీయపుత్రసంతానమగు విక్టోరియా మహారాజ్ఞి పదునెనిమిదేండ్ల ప్రాయమున సింహాసనమునకువచ్చెను.

అధ్యాయము. 25.

———.o.———

విక్టోరియా మహారాజ్ఞి.

———.o.———

మొదటిజార్జి రాజ్యమునకు వచ్చిన నాటనుండియు, ఇంగ్లాండు రాజే హానోవరను జర్మను రాజ్యమునకుఁ గూడ రాజై యుండెను. హానోవరు రాజ్యమందు స్థిరపడియున్న యాచారమును బట్టి పురుషులే కాని స్త్రీలు సింహాసనమున కర్హులు కారు. అందుచే విక్టోరియా రాణి నాటనుండియు హానోవరు రాజ్య మాంగ్లేయ సింహాసనమునుండి విడిపోయినది.

అమెరికా యుత్తరదేశ ప్రాంతములనున్న కనడాదేశము రెండు భాగములై యుండెను. పల్లపుభాగమున ఫ్రెంచివా రధికముగా నుండిరి. వీరి కిని దక్షిణ యింగ్లీషువారికిని జాతియందును మాటయందును, మతమందును, నాచారములందును గమవ్యత్యయమున్నది. దీనివలనఁ బుట్టు వైరములకుఁదోడు ఫ్రెంచివారిపై నాధిరాజ్యమునడుపుచున్న యాంగ్లదేశపు దొరతనమువారి కఠినపరిపాలనము వేధించుచుండెను. అందుచే మనరాణి సింహాసనమునకు వచ్చి నాటికే కనడాప్రజలు దొరతనమువారిపైఁ దిరుగఁబడిరి. ఈకల్లోలమడచి యాదేశపు ప్రజలకుఁ దమ వ్యవహారములను దామే పార్లమెంటుసభ వంటిదియొక ప్రతినిధిసభ కూర్చుకొని పరిష్కరించుకొనునట్లును, దేశములోని రెండు భాగములు నొక్కటిగాఁ గూడునట్లును 1841-వ సంవత్సరములో నాంగ్లేయ దొరతనమువా రేర్పాటుచేసి వారి కోరికల నీడేర్చిరి.

ఆకాలమున టపాయుత్తరములకు గమ్యస్థానముయొక్క దూరభారమును బట్టి టపాకూలి యేర్పడి, యది మిక్కిలి యధికముగా నుండుటవలన



విక్టోరియా మహారాజ్ఞి.

నుత్తరప్రత్యుత్తరములను జరుపుకొనుటకు సామాన్యప్రజలకుఁ గష్టముగా నుండెను. ఉత్తరము చేరవలసి స్థానముయొక్క దూరభారములతో నిమిత్తములేకుండ స్వల్పమొత్తమును టపాకూలిగా నేర్పఱచుటవలన వర్తకము వృద్ధియై, యుత్తరప్రత్యుత్తర సౌకర్యము కలిగెను. ఇంతవఱకును బ్రిజల విద్యాభివృద్ధినిమిత్తము దొరతనము వారు ధనము వెచ్చించెఱుఁగరు. 1835 సం॥ లో పార్లమెంటువారీపనికిఁ గ్రొత్తగాఁ బూనుకొనిరి. పాఠశాలలందు జరుగుచున్న విద్యాభ్యాసము యుక్తముగా జరుగునట్లు నడపించుటకు 1839 సం॥ లో నినస్పెక్టరులను నియమించిరి. రాజ్యమునందలి బాలకులందఱ కును జరుపునేర్పాటు కొఱకనము సాకనభిక్షువు విద్యాధికులు బోధించుచుండిరి. ఆకాలమున నీప్రయత్నము నిష్ఫలముగాఁ దోఁచెనుగాని నానాఁటికి సర్వజనుల విద్యాభ్యాసవిషయమునఁ దగు నేర్పాటులు చేయఁబడెను.

విక్టోరియారాణి సింహాసనమునకు వచ్చిన మొదటి యిరువదియేండ్లు దేశమందు క్షామము తఱచుగ నుండెను. కాయకష్టజీవనులగు కూలివాండ్ర దుర్గతి మేరమీఱెను. పంటలు క్షీణించుటచే దుర్భిక్షము వృద్ధియై ధాన్యముల ధరలు పెరిగెను. ఉత్తరప్రాంతమునందలి కూలీలు ఫ్యాక్టరీల చుట్టును గుంపులు గుంపులుగా మూఁగుటచేత నానారోగ్యము వసతులు లేక జనసమ్మర్దమాయెను, వైద్యాధికులను దుస్థితియు నధికములగుచుండెను. ఫ్యాక్టరీ యధికారులనేకకష్టోపాయములను బన్ని కూలీలను జీతబత్తెములియ్యక బాధపెట్టుచుండిరి. ఫ్యాక్టరీలలోను గనులలోను బనిచేయుకూలీలపడు బాధలు వర్ణింపశక్యముగాకుండెను. వీరిదుర్గతిని బరిశీలించి రిపోర్టు చేయుటకు కమీషను లేర్పడెనుగాని యారిపోర్టులఁ జూచియు పార్లమెంటువారేమియుఁ జేయ లేకపోయిరి. కూలీలకు పార్లమెంటులో సభ్యత్వము దొరకినయెడలఁ దమబాధలు తొలఁగవచ్చుననియుఁ, గూలీలు పార్లమెంటుసభలో నున్న పెద్దల ధనవంతులనొద్ద ప్రోగుపడియున్న మడిమాన్యములును ధనధాన్యములును పేదలకు బంచిపెట్టవలయుననియుఁ గూలీలు తలఁచుచుండిరి. ఆకాలమున నింగ్లాండు

స్కాట్లాండు, ఐర్లండు దేశములలోని జనసంఖ్యలో 6023752 గురు యుక్తవయస్సువచ్చిన పురుషులుండిరి. ఇందులో 839519కి మాత్రము వోటుచేయు నధికారముండెను. కొన్నిచోట్ల 2011గురు వోటరులిరువదిమంది సభ్యులను నియమించుచుండిరి. మఱికొన్నిచోట్ల 86072 గురు వోటరులున్నను గాని యిరువదిమందిసభ్యులేర్పడరైరి. ఈసంగతుల నాధారము చేసికొని 3000 మందిలండనుపురవాసులు సభకూడి యీయాఱువిషయములలో పార్లమెంటు పద్ధతి మార్పు కావలెనని యొకచార్టరు లిఖించి పార్లమెంటువారికిఁ బంపుకొనిరి. యుక్తవయస్సువచ్చిన ప్రతిపురుషునకును వోటుచేయు నధికారముండవలెననియు, పార్లిమెంటులో సభ్యుఁడగుటకు వసతి యుండనక్కఱలేదనియు సంవత్సరమునకొకసారి పార్లమెంటునకు సభ్యులు నియమింపఁబడవలెననియు, సభ్యులను నియమించువోటరులసంఖ్య దేశమంతటను సమముగానుండవలెననియు, పార్లమెంటులోఁ బనిచేయు సభ్యులకు జీతములేర్పడవలెననియు, వోటరులు కోరుకొను సభ్యుల పేర్లు తెలియకుండ వోటుల నొకపెట్టెనుంచునట్లొక యేర్పాటు కావలెననియు, నీచార్టరుపత్రికలోని యాఱు విషయములై యున్నవి. విక్టోరియారాణిఁ బూర్వము నాలవవిలియమురాజుయొక్క రాజ్యావసానసమయమున లండను కూలీలసభ (London Working Men's Association), వారీచార్టరునులిఖించి తమలో నాల్వురు నొకకమిటీగా నేర్పఱచి సంస్కారపక్షమువారగు నాలుగురు పార్లమెంటు సభవారితోఁ గూడ యీయాఱువిషయములను గుఱించియు నొకశాసనమును బుట్టించుటకొఱకు బిల్లును వ్రాయుటకు వారిని నియమించిరి. 1838 సం॥ నొకబిల్లు సిద్ధముచేయఁబడి ప్రచురింపఁబడెను. దీనిని బట్టి చట్టమును జేయించవలెనని ప్రజలు చేసిన ప్రయత్నములు ప్రారంభదశలో నల్లరులకుఁ జోటియ్యక కొన్ని కట్టుబాటులకు లోఁబడి గౌరవనీయముగా నుండెను. ఈ బిల్లులోని నిబంధనములననుసరించి చట్టము పుట్టినంతమాత్రముచేత నే దేశమునకు క్షేమము కలుగదుగదా! ఆ నిబంధనములవలని లాభములను గ్రహించి వానివలనవట్టి లాభమును బొందుటకుఁ దగినవివేకమును గార్యదక్షతనుబ్రజలు నేర్చుకోవలెను.

అందుచే నిట్టి ప్రయత్నములందుం [illegible] ప్రజానాయకులు కూలీలకు విద్యావివేకము [illegible] మూలమునను బోధించుచుండిరి. [illegible] లేక నీతిమంతులగు [illegible] పుస్తకాగారముల (librari[illegible]) [illegible] చుండిరి. ఈ సంఘములలో [illegible] ములుజరుగుచుండెను. [illegible] [illegible] సామ్రాజ్యములను [illegible] [illegible] రాజయొక్కయు [illegible] ప్రజాస్వాతంత్ర్య [illegible] [illegible] ప్రతిచే [illegible] [illegible] రాజశాస్త్ర [illegible] [illegible] యీకాలము [illegible] వలనెట్టిన [illegible] ద్దు మంటుసభ [illegible] మాప్రజానాయకుల [illegible] వృద్ధియగుచుండుట చేతను, [illegible] ముట చేతను, కూలీల సభలలో [illegible] ప్రతినక్తులు తెగుతో మాటలాడ [illegible]. [illegible] విడిచిపెట్టి [illegible] పాయములను చేపట్టినంగాని కార్యసాఫల్య [illegible] వారికిం [illegible]లేదు. విద్యావివేకములను వృద్ధిం జేసికొని నీతివంతులై సురాపానాది దురాచారములను విడనాడవలెనను సాత్త్విక ధర్మములను విడిచి

పెట్టి, సర్వోపాయముల చేతను పార్లమెంటునిర్మాణములోఁ జైని చెప్పఁబడిన విషయములను గూర్చి మార్పులను బొందవలెనని కూలీలు బద్ధకంకణులైరి. ఈయుద్యోగములలో నదోపద్రవములందు రాజకీయసభలు తలలెత్తి యంతకంతకు విజృంభించి భయాంకరములను బుట్టించుచుండెను. నానాఁటికిఁ గూలీలయుద్యోగములు రాజ్యపాలకులను వర్తకులను గూడఁ దాకెను. వాగ్వాదములకు బదులు పరిస్థితి సాంతముగ మార్చెను. సామోపాయములనే నమ్ముకొని దొంగచేతలవంటి కిరాతకృత్యములు కాలక్రమమున వెలువడియుండగా. అంతవరకు శాంతముతోడ కిరీటోద్యమములు చెందోపాయముల ననుసరించి 1838 1848 వఱకు ననేక సభలలో కిరీటోద్యమములు ఉద్భవించబడి దౌర్జన్యములు వచ్చెను. కాని దేశమందలి సంస్కారపక్షమువారుగాని రాజ్యపాలక సంఘమువారుగాని యీకూలీలప్రయత్నములకు సహాయము చేయుటకుఁ బూనుకొనక ద్వేషించెను, కిరినిగ్రహమయిన మార్గముల నవలంబించినందుకుఁ బనివారు గునప్రయత్నములు లేనం దువలనను, కొనసాగింప దొరకకపోయి పార్లమెంటుసభవారి యాదరమును సంపాదించు కొనలేకపోవుటచేతను, కిరీటోద్యమము దొరతనమువారంతకంతగా లక్ష్యము కలుగకపోయెను. లక్షలకొలఁది కూలీలు సంతకములతో నిండిన పిటీషనుల నొప్పచెప్పిని పార్లమెంటు సభవారికిఁ బంపుకొన్నను, వారిచేనవి మల్లుగాఁ జూడఁబడెను. 1848 సం॥లో పార్లమెంటునకు వచ్చిన పిటీషనులో సుమారు ఐదులక్షల మంది సంతకములుండెను. దొరతనమువారియెడ మిక్కిలి నిందాస్వభావముగల మాటలతో పిటీషను వ్రాయఁబడుటచే పార్లమెంటు సభవారు దీని నుపయోగింప నిరాకరించిరి.

ఇంగ్లండు వర్తకులకును వస్తునిర్మాణకులకును దగుప్రోత్సాహము కలిగించునిమిత్తము విదేశములనుండి దిగుమతియగు వస్తువులమీఁద కఠినముగాఁ బన్నులు కట్టఁబడెను. దేశమందు పంటలు తక్కువగుటచేతను విదేశములనుండి వచ్చుధాన్యాదిపదార్థముల మీఁదపన్ను విశేషముగానుండుట

చేతను, ప్రజల కేకఫుక్కైనవారకక భాధపడుచుండుట చూచి 1842సం॥లో 750 తిను బండారపు వస్తువులమీఁద దిగుమతిపన్ను తగ్గింపఁబడెను, దీని వలన దివాణమునకు రాఁబడి తగ్గినందున పార్లమెంటు సభవారు ఆయుదాసంవత్సరములు మాత్రము వసూలు చేసినపని వార్షికమైనచేసి, ఆదాయముమీఁది పన్ను క్రొత్తగాఁ బెట్టిరి.

ఐర్లాండు ఇంగ్లాండుతోఁ గలిసి యున్నాండు నుండి యాంగ్లపార్లమెంటునకు సభ్యులను పంపించుట కిదివఱలో నేర్పాటు చేయఁబడెనని చెప్పియుంటిమి. ఆంగ్లదేశ వ్యవహారముల వంటిగల ఐర్లాండు దేశ రాజకార్యములు కష్టమ్యానములై యుండుటచేతను, పార్లమెంటులో నధిక సంఖ్యాకులుగా నున్న యాంగ్లసభ్యుల కైర్లండు వ్యవహారములందు శ్రద్ధ లేకపోవుటచేతను, ఐర్లండుదేశవ్యవహారములనుజక్కఁబెట్టుట కా దేశమునందే వేఱుగ నొక పార్లమెంటేర్పడవలెనని వాదించువారు కొందఱు బయలుదేఱిరి. వీరిని నడపిన నాయకుఁడు సామోపాయముల చే యుపలంపించి బోధించుచుఁ గొంతకాలము పని చేయుఁగా నీతని ప్రయత్నములు సఫలములు కాకుండుట చూచి 1842 సం॥లో యౌవనపురుషులు కొందఱు సంఘముగాఁ జేరి దండోపాయములను బోధింపనారంభించిరి. 1843సం॥లో ఇరువది లక్షల జనులు కూడిన సభలో ఐర్లాండునకుఁ బ్రత్యేకపు పార్లమెంటేర్పడి యాంగ్లపార్లమెంటునకు లోఁబడకుండ స్వతంత్రముగ రాజకార్యములను నడపవలెనని ప్రశంసలతోఁ దీవ్రముగ సంభాషణములు జరుగఁగా ఆంగ్లేయ ప్రభుత్వము వారు ప్రముఖులను రాజద్రోహపు నేరమునకు క్రిమినలు కోర్టులో విచారణము చేసిరి. కడకీవిచారణములో వీరికి విడుదలయినను, ప్రజలకు భీతిగలిగి వారి యుద్యోగము మడఁగెను.

1846 సం॥లో నాహార సంబంధములగు దిగుమతి సరకులమీఁదఁ జాలవఱకు పన్ను తగ్గింపఁబడినను, ధాన్యములమీఁద పన్నుమాత్రము తగ్గింపఁబడలేదు. అందుచేఁ జీవనమునకుఁ గూటికిఁ గష్టమయ్యెను. ఈకరినపుపన్నుల వలన వ్యవసాయపుదారులును భూస్వాములును భాగ్యవంతు

నైరి. ఆకాలమునఁ బ్రధాని యీ దుర్భరంపుపన్నులను దొలఁగింపఁ దలఁపు గల్గియు, పార్లమెంటులోని భూస్వాములయు సేద్యగాండ్రయుఁ బ్రతికూల ప్రయత్నములవలన నేమియుఁ జేయలేక పోయెను, అంతట 1845 సం॥ లో ఐర్లండు దేశస్థుల ప్రధానాహార ద్రవ్యమగు నురలగడ్డల పంటకుఁ దెగులుగొట్టుటచే క్షామము సంభవించుట మయ్యెను. దిగుమతిధాన్యాదులమీఁదఁ బన్నులను దీసివేసినఁ గాని, ధరతగ్గి క్షామము మట్టుపడునని ప్రధాని పార్లమెంటుసభవారికి నచ్చచెప్పి బహుకష్టము మీఁద 1846 సం॥ లో నీ క్రూరమైన పన్నులను దీసివేసెను. ఇంతటితో నీ కష్టములు గట్టెక్కలేదు. ఏఁబది వత్సరములలో ఐర్లండు ప్రజలు 5000000 గా నుండువారు 800000 గానయిరి. ఇంగ్లాండు వృద్ధికిఁ దగినట్లు ధనాకర్షణ సాధనములు వృద్ధి కానందున దారిద్ర్య మెక్కువయ్యెను. 1846 సం॥ లోఁ గూడ నురలగడ్డలపంటకుఁ దెగులు గొట్టినందున 4000000 మంది కూటికి మొగము వాచిరి. జనవృద్ధియైనకొలఁది, కుటుంబభారము వహించుటకుఁ దెరువుగానక పేదసంసారులు, భూస్వాముల నాశ్రయించి స్వల్పముగా భూములను గుత్తకుఁ గొని తమ కుటుంబ పోషణమునకుఁ జాలినను లేకున్నను భూముల పంటకు మించిన నభాగమిచ్చుట కొడఁబడి చిన్నచిన్న సేకీలు సాగుచేయుచువచ్చిరి. ఈ సేకీలు పండని వత్సరములలో జీవనాధారమునకుఁ దప్పి సేద్యగాండ్రు క్షుధార్తులగుచుండిరి. వేలకొలఁదిజనులీ 1845-1846 కఱవులలోఁ జచ్చిపోయిరి. దొరతనమువారు కఱవు మరమ్మతు లారంభించిరి. అదియుఁజాలక 1847 సం॥ లో వంటశాలలను దేశమంతటను బెట్టించి యాహారమును బంచిపెట్టిరి. ఇప్పటికే వేనవేలు క్షామదేవత వాతఁబడినందున దొరతనమువారిపైఁ బ్రజలకు ద్వేషము వేళ్లుపాఱెను.

కఱవుదినములు గడచినతరువాత, సేద్యభూములను జిన్నసేకీలుగాఁ బంచి యమరకము చేయుటవలన, కర్షకులకుఁదగిన ప్రతిఫలము దొరకక దారిద్ర్యమునకు దారి తీయుచున్నట్లు కనిపెట్టి భూస్వాములు కర్షకులను

వెడలఁగొట్టి భూములను స్వాధీనము చేసికొన నారంభించిరి. హిందూ ధర్మ ప్రకారము పుట్టినతోడనే కుటుంబపాస్తియందుఁ బుత్రునకుఁ దండ్రితో సమానస్వామ్యము గల్గినందున నభియోగము చేసి పుత్రుని వగపాలు పంచుకొను నవకాశము కలుగుచున్నది. సోదరులందఱును సమానముగాఁ గుటుంబపాస్తి పంచుకొనుటకర్హులు. పాశ్చాత్యుల ధర్మప్రకారమట్లుకాక జ్యేష్ఠపుత్రునకే తండ్రియాస్తి వారసత్వముచే సంక్రమించును. అందుచే నొకప్పుడు విస్తారము మాన్యములను గలిగియున్న వంశములో మనదేశమునందువలె రెండు మూడు తరముల నాటికా వనతులు ఖండ ఖండములుగాఁ జీలిపోవుటసమాయుగా, ఇంగ్లాండు మొదలగు దేశములందు వంశ పరంపరముగా జ్యేష్ఠాన్వక్రమమున విశేషవస్తు లొక్కొక్కని యందే నిలిచియుండును. అందుచే స్వల్పప్ర నేకులపద్ధతియందు దోషములు గనఁబడిన యీ కాలమందు భూస్వాము లక్షనేకులను పిసాపుమాన సేద్యగాండ్రను వెడలఁగొట్టుట కవకాశము కలిగినది. ఇట్లు లక్షలకొలదిగా వెడలఁ గొట్టఁబడిన సేద్యగాండ్రు దొరతనమువారి సహాయమును! భూస్వాములయెడను స్థిరవిద్వేషులై యమెరికా దేశమునకు వలసపోయిరి. కొందఱు దేశమందేయుండి దొరతనమువారిపైఁ దిరుగఁబడి యోడిపోయి యదాయదలై నలుగడలకుఁ బాఱిపోయి (1848) కొందరొకపడికిఁ బట్టుపడి విదేశవాస దండనమునకుఁ బాలైరి.

ఈ పాడు 1848 సం॥ లో యూరోపా ఖండమంతయు నల్లరులతో నిండియుండెను. జనులందఱకును పార్లమెంటు సభ్యులను నియమించుకొనుటకు స్వాతంత్ర్య మియ్యనందునకు ఫ్రాన్సుదేశస్థులు రాజును దేశమునుండి వెడలనడచి ప్రజాప్రభుత్వపద్ధతిని నెలకొల్పిరి. ఆస్ట్రియాలోఁ బ్రజలాయుధములను ధరించి చక్రవర్తిపైఁ దిరుగఁబడి స్వాతంత్ర్యములను సంపాదించుకొనఁ బోరాడుచుండిరి. ఆస్ట్రియా చక్రవర్తి స్వాధీనములోనున్న యిటలీలో జనులు ప్రభుత్వమువారి నెదుర్కొని వారినిఁ దఱిమి స్వతంత్రులగుటకుఁ బ్రయత్నించుచుండిరి. ఖండఖండములుగా విడిపోయి చిన్నచిన్న రాజులకు లోఁబడియున్న జర్మను రాష్ట్రములోఁ బ్రజలీ రాజమండలిని దో

లఁగించి రాష్ట్ర సమష్టిమీఁద ప్రజాప్రతినిధుల యాధిపత్యమును స్థాపించు కొనుటకుఁ బాటుపడుచుండిరి. ఈ యలజడిలో నాంగ్లకూలీ లూరకుండఁ జాలక పార్లమెంటున కొక పిటీషనుబంపి 5000 మందితో నాయుధ సహితముగా పార్లమెంటు మీఁదకు దాడివెడలెదమని భయపెట్టిరి. వీరియల్లరిని సహించనివారై కృషివాణిజ్య జీవనులగువా రాయుధములనుధరించి దొరతనమువారిపక్షము వహించి రెండు లక్షలమంది పోగుపడిరి. వీరినిఁజూచి కూలీల సైన్యమువారు భయభ్రాంతులైరి. వారినాయకుఁడుతలదాఁచుకొనెను. నాటనుండియుఁ గూలీలపీడ చాలవఱకు మట్టుపడెను. ఐరోపాఖండము స్వాతంత్ర్యముకొఱకుఁ బాటుపడిన దేశములగతియు నిట్టిదేయయ్యెను. ఇటలీ, ఆస్ట్రియా, జర్మనీదేశములందలి ప్రజాప్రయత్నము లాయాయిరాజులవలనఁ దుదముట్టింపఁబడెను. ఫ్రాన్సుదేశమందుఁ బ్రజాప్రతినిధులవలన రాజ్యము నడపుకొనలేక ప్రజలు నెపోలియను సంతతివాని నొకనిని ప్రెసిడెంటుగా నేర్పఱచుకొనిరి. అతఁడు ప్రజాప్రతినిధులను జంపివేసి, స్వాతంత్ర్య రక్షణార్థ మాయుధములను జేపట్టినవారి నందఱను సంహారించి నిరంకుశుఁడయ్యెను.

స్వదేశమందును విదేశములందును నల్లరులిట్లు మట్టుపడుటచే సర్వజనులును బరస్పర కలహములులేకుండ మైత్రితో నుండఁదగినకాలము వచ్చినదనియు, నొక దేశమునకును మఱియొక దేశమునకును వైరకారణములు పొసఁగినప్పుడు పూర్వమువలె యుద్ధమునకు డీకొనక యితరరాజుల పంచాయితీ తీరుమానమునకుఁ గట్టువడి సఖ్యపడుదురనియు జనులు తలంచుచువచ్చిరి. దేశమునందలి పనివాండ్రకుఁ బ్రోత్సాహము కలిగించుటకు వివిధదేశముల నుండి చేతిపనులను శిల్పనైపుణ్యమును దెలుపు వింతవస్తువులను దెప్పించి 1851 సం॥ లో వస్తుప్రదర్శనము చేసిరి. నీటియావిరియొక్క శక్తివలన నోడలను బండ్లను నడపుటకు జనులు నానాటికి కలవాటుపడిరి. జనులలో రాకపోకలు వృద్ధియై వాణిజ్యము హెచ్చినది. ఆ కాలమున పొగబండి గంట కెనిమిది మైళ్ళుచొప్పునఁ బోవుచుండెను. ప్రతినూతన విషయమునకును బూర్వా

చారపరాయణులు వెనుకంజవేయుచుండుట సహజము గనుకఁ గొంతకాలమా బండపై నెక్కుటకే కొందఱు వెఱచుచుండిరి. 1844-45 నాటి కిట్టి మూఢాభిప్రాయములు మారిపోవుటచే నింగ్లాండున నలుగడల నినుపదారు లల్లుకొన్నవి. ఫ్యాక్టరీలలోని కూలీల దుర్గతినిగూర్చి యిదివఱకు వ్రాసియుంటిమి. మొదట వారు కూలి పనిచేయుకాలములో సగము కాలమే యూనువారును బాలురును కూలిపని చేయునట్లును, పదునెనిమిది వత్సరములకులోఁబడిన యీడుగల బాలురు దినమునకుఁ బండ్రెండు గంటలకంటె నెక్కుడుకాలము పనిచేయఁ గూడదనియు, బాలురును స్త్రీలును గనులలో భూమిక్రిందఁ బనిచేయఁ గూడదనియు 1832-52 సం॥ లలోఁ గూలీల సంరక్షణార్థము చట్టములు చేయఁబడెను.

ఆ కాలమున టర్కీదేశపురాజు బలహీనుఁడై యుండెను. గిల్లికజ్జా పెంచి రష్యారాజు టర్కీరాజు నోడించి యాతనిదేశము నాక్రమించుకొనవలెనని సమయము వేచుచుండెను. టర్కీదేశములోని క్రైస్తవులు స్వల్ప విషయములందు వివాదములు పెంచుకొని రెండు తెగలుగా విడిపోయిరి. టర్కీరాజువీరిలో నొక తెగవారి పక్షమును బట్టెను. దీనినిఁ గనిపెట్టి రష్యా రాజు రెండవ తెగవారి పక్షమును జేపట్టి టర్కీరాజుతోఁ గయ్యమునకుఁ గాలుద్రువ్వెను. అంట ఫ్రాన్సుదేశమున నిరంకుశాధికారము వహించియున్న నెపోలియను యుద్ధములో మహావీర ప్రతాపమును జూపి ప్రఖ్యాతి నొందవలెనని సమయము వేచియున్నందున టర్కీరాజుతోఁ గూడెను. ఇంగ్లాండునకీ యుద్ధములో జోక్యము కలుగఁజేసికొని రష్యాతోడ వైరము పెంచుకొన నిష్టములేదుగాని 1853 వ సంవత్సరాంతమున రష్యాచక్రవర్తి టర్కీ రాజుతో యుద్ధప్రకటనము చేసినప్పు డాంగ్లేయులు ఫ్రాన్సురాజుతోఁ గలిసి రష్యామీఁదికిఁ గవియవలసి వచ్చెను. నెపోలియనుతోడి యుద్ధము ముగిసిన నలువది సంవత్సరములనుండి యుద్ధపరిచయము మాంగ్లభటులకు లేకపోవుట ఫ్రెంచిభటులు యుద్ధభారము నాంగ్లేయులమీఁదికిఁ ద్రోచి మస్తు యకపోవుటచేతను, ఆంగ్లేయులు రష్యావారిని వెనువెంట

నడచలేక 1855 సం॥ వఱకును నొంటరిగాఁ బోరాడవలసి వచ్చినది. ఆ సంవత్సరమున రష్యావారు పూర్ణముగా నపజయము నొంది ఫ్రెంచివారితోడను, ఆంగ్లేయులతోడను సంధిచేసికొనిరి (1855)

హిందూదేశమునకుఁ బరరాజులు దండెత్తి వచ్చుటకుఁ గాబూలు, ఆఫ్గనిస్థానము, నను దేశములు ముఖ్యమార్గములు. ఫ్రాన్సుదేశస్థులుగాని, రష్యా దేశస్థులుగాని మధ్యధరాసముద్రమును దాటి ఈజిప్టు, టర్కీ, పరిషియా దేశములగుండ కాబూలు, ఆఫ్గనిస్థానములమార్గమునని౦డియాకుఁ జేరవచ్చును. ఈశత్రువులనుండి యిండియాను గాపాడుకొనుటకు నాంగ్లేయు లనేక ప్రయత్నములు చేయుచువచ్చిరి. నెపోలియను టిప్పు సుల్తానునకు సాహాయ్యమునుబంపి యాంగ్లేయుల నిండియానుండితఱుమవలెననితలపెట్టియుండుగా నీజిప్టును స్వాధీనము చేసికొనఁగా, నాంగ్లేయు లాతనిప్రయత్నములను విఫలీకరించిరి. రష్యారాజునకిదివఱకే పరిషియా దేశమునఁ గొంతభాగము స్వాధీనమయ్యెను. ఇందునకుఁ దోడుగా టర్కీదేశమునుగూడ స్వాధీనము చేసికొను నుద్దేశముతోఁ బయిని వివరింపఁబడిన క్రిమియాయుద్ధమును బ్రారంభింపఁగా నాంగ్లేయులాతనితోఁ బోరి యోడించిసంధిచేసికొనిరి. ఇప్పుడు పరిషియాదేశమున నారాజు తన సభాకూటమునన్ను యాంగ్లమంత్రి నవమానపఱచి యాఫ్గనిస్థానము మీఁదికి దాడివెడలెను. పరిషియాదేశములో రష్యావారు సామంతులై యుండుటచే, పరిషియాప్రభువు హిందూదేశమునకు దండయాత్ర నడపుట కాంగ్లేయులుసహింపక, హిందూదేశమునుండి సేనను బంపి పరిషియాలో దక్షిణభాగ మాక్రమించుకొనిరి. ఇంతటితో పరిషియాప్రభువు బుద్ధితెచ్చుకొని యాంగ్లేయులతో సఖ్యము చేసికొనెను (1857)

ఆస్ట్రియాచక్రవర్తి యిటలీదేశమును జక్కఁగాఁ బాలించక ప్రజలను బాధపెట్టుచున్నందున విదేశపరిపాలనమును దొలఁగించుకొని స్వరాజ్యమును సంపాదించుకొనుటకు దేశీయులు ప్రయత్నములు చేయుచుండిరి

ఫ్రాన్సుదేశము నేలుచున్న నెపోలియను యిటలీదేశమువారికి సాహాయ్యపడు టకు సమ్మతించియు జాగుచేయుచున్నందున, కాలవిలంబమునకు సహింప లేక, కొందఱిటలీదేశస్థు లింగ్లాండునందే ఫ్రాన్సుదేశ చక్రవర్తిని జంపుటకు మందుగుండు సామానులను సరఫరాచేసిరి. ఈసంగతి ఫ్రాన్సుదేశమువారికిఁ దెలిసి, యింగ్లాండుపై దండెత్తవలెనని బెదరించిరి. ఇందున నాంగ్లేయులు భయభ్రాంతులయి, దొరతనమువారు నిలిపిన రక్షకసేనయు, నావికబల మును, ఫ్రెంచివారి నెదిరించుటకుఁ జాలవని తలఁచి, ప్రజలు స్వంతసొమ్ము వ్యయపెట్టుకొని యాయుధములను కొనుక్కొని యుద్ధవిద్య నేర్చుకొనుటకు సమ్మతించినందున వాలంటియరులనుభటులసంఘము లేర్పడెను. 1859 సం॥లో నిల్లుప్రతిజ్ఞ చేసినవారు 170000 యుండిరి. ఐనను, ఫ్రాన్సుచక్రవర్తి యింగ్లాండుదేశముమీఁదికి దాడి వెడలుటకు మారుగా నిటలీ దొరతనమువారగు నాస్ట్రియనులమీఁదికి వెడలి వారినోడించి వెంటనే వారితో సఖ్యపడి యుద్ధ మును విరమించెను. ఆకాలమున నిటలీదేశములో మాజినీ, గారిబాల్డియను నిద్దఱు దేశభక్తులు మిన్నుముట్టిన దేశాభిమానముతో విదేశరాజ పరిపాల నమునుండి దేశమును విడిపించి స్వరాజ్యలక్ష్మిని నెలకొల్పుటకుఁ ద్రీనముగాఁ బాటుపడుచుండిరి. ఆశాభంగ మొనరించిన ఫ్రాన్సుచక్రవర్తి పనులను దైన్యమునొందక, యీ యుదారచరితుల ప్రోత్సాహముచే ముప్పిరిగొన్న యుత్సాహముతో నిటలీదేశమువారు మహావీరులయి యాస్ట్రియా దొరతనము వారితో యుద్ధముచేసి స్వాతంత్ర్యమును సంపాదించుకొనిరి (1860)

అధ్యాయము 26

విక్టోరియామహారాజ్ఞి

1867–1901

పార్లమెంటు సభ్యులలోఁ గొందఱు కాలానుగుణముగాఁ గ్రొత్త మార్పులను జేసి దేశము నభివృద్ధికిఁ దీసికొని రావలెనని పాటుపడువారయి విగ్గులనియు, నట్టి సంస్కారములచే రాజకీయాచారములకు స్థిరత్వము తప్పిపోవునని వారి ప్రయత్నముల నడ్డపెట్టి యంతలిలోపములను వెదకుటయుండే పనిగలిగి యుండువారయి టోరీలనియును రెండుపక్షములుగా విడిపోయి, వారివారి పక్షముగానున్న జనాభిప్రాయమునుబట్టి యేర్పడిన కామన్సుల సాహాయ్యమును సంపాదించుకొని యొకప్పుడు విగ్గులును మఱియొకప్పుడు టోరీలును రాజ్యతంత్రమును నడపించుచున్నారని యిదివరలోఁ జెప్పియున్నాము. మన రాణికాలములో నీపార్టీలవారి కీనామములు మారిపోయి సంస్కారకాములు లిబరలనియు, సంస్కారవిముఖులు కన్సర్వేటివులనియు వాడఁబడుచుండిరి. న్యాయైక దీక్షతోడను, ఈశ్వరభక్తితోడను, మితిలేని దేశాభిమానముతోడను నీరాణికాలమునఁ జిరకాలము ప్రధానిగానుండి రాజ్యతంత్రమును నడపిన గ్లాడ్‌స్టను లిబరలుపార్టీవారికి నాయకుఁడుగా నుండెను. కన్సర్వేటివు పార్టీవారికి డిస్రాయెలి నాయకుఁడు. పార్లమెంటు సభ్యనియామక విషయమునను, ఇతర రాజకీయ వ్యవహార విషయములను నగత్యములైన మార్పులను జేసి కూలీలకుఁగూడ పార్లమెంటులో జోక్యము కలుగఁజేయవలెనని లిబరలపార్టీవారి సంకల్పము. ప్రజాక్షేమమునకు సాధకములగునట్లు చట్టములను మార్చవలెననియు నైరోపాఖండమందలి రాజమండలిలోనింగ్లాండుమిన్నయై యుచ్చట దుర్నయములు జరిగిన నడంచుచు, కాలనీలను దనలో నిమిడ్చుకొని యేకఛత్రాధిపత్యముగా రాజ్యము చేయవలెనని కన్సర్వేటివు పార్టీవారి ప్రతిజ్ఞ.

విదేశ వ్యవహారములలో జోక్యము పుచ్చుకొనక దివాణమునకు వ్యయము తగ్గించవలెనని లిబరలు పార్టివారు తలంచుచుండఁగా, వ్యయమగునని లోభించక కాల్బలమును నావికబలమును వృద్ధిజేసి విదేశమందును స్వదేశమందును ధర్మసంస్థాపనార్థము పాటుపడి దిగ్విజయము చేయవలెనని కన్సర్వేటివులు తలపోయుచుండిరి.

ఈ కాలమున వ్యవసాయపు కూలీవాండ్రును ఫ్యాక్టొరీ కూలీలును పార్లమెంటు వ్యవహారములలో సంబంధము కలుగఁజేసికొనుటకు ముమ్మరముగాఁ బ్రయత్నములు చేయుచుండిరి. అందుచేఁ బట్టణములందు 5 నవరను లద్దెనిచ్చెడు గృహయజమానులకును, పది నవరనుల నద్దెనిచ్చు కాపురమువారలకును పార్లమెంటు సభ్యులను నియమించు నధికారమియ్యఁబడినది. జనపదములందు (Counties) 12 నవరను లద్దెనిచ్చువారికిఁ గూడ నిర్వాచనస్వాతంత్ర్యమియ్యఁబడినది (1867). ఈ రూల్పువలన నిర్వాచనస్వాతంత్ర్యము 1000000ల జనులకుఁ గ్రొత్తగాఁ గలిగినది. ఐనను, దీనివలన సామాన్యగ్రామములలో నివసించు కాయకష్టజనమున కిట్టియధికారము లేకపోయినది. చేతపనులు విశేషముగాఁ జరుగనిచోట్ల జనులకుఁ బ్రతినిధులు లేవు. మొత్తముమీద 7000 మంది జనమైనలేని 42 పల్లెలకొక్కటికి నొక్కఁడు చొప్పున పార్లమెంటుసభ్యులుండిరి, 1751000 మంది జనసంఖ్య గల 142 గ్రామములకు 172 గురు సభ్యులు మాత్రముండిరి. చేతపనులకు విశేషముగాఁ బ్రసిద్ధికెక్కి 1832000 మంది జనము గలిగిన లివర్పూలు, మాంచెస్టరు బర్మింగాము, గ్లాస్గో పట్టణములకు 4 గురు మాత్రము సభ్యులుండిరి. ఇంతియకాక పంటలు చెడిపోయి కఱవులు హెచ్చినకాలమున భూస్వాములకు స్వామ్యము తొలఁగించి భూములు తమకు స్థిరపఱచుకొనవలెనని రయితులకుఁ గోరికలు వేల్లుపారినవి. ఈలాభములు పార్లమెంటువారు తమకుఁ గలుగఁజేయుట కొడఁబడనందునఁ దామే పార్లమెంటులో సభ్యులైయట్టిలాభమును బొందవలెనని రయితులకుఁ బట్టుదల కలిగినది. ఈ ప్రజాభిప్రాయమున

కనుగుణముగా లిబరలుపార్టీవారును కన్సర్వేటివు పార్టీవారును గూడ పల్లెలలోని రయితులకు పార్లమెంటునకు సభ్యులను నియమించుకొను స్వాతంత్ర్యమిచ్చుట కంగీకరించిరి. దివాణ ముద్యోగస్థులకును వారినౌకరులకును గూడనిట్టి స్వాతంత్ర్యమియ్యఁబడెను. 15000 మందికి తక్కువైన జనులు గల పట్టణములకు సభ్యుల నంపకుండఁ జేసి, 1600-50000 లవఱకు జనములు గల పట్టణములకొక్కొక్క సభ్యుని పంపుట కధికారము స్థిరపఱుపఁబడెను. ఈకారణముచే నిదివఱకు 658 గా నున్న కామనుల సంఖ్య 670 వఱకు పెరిగెను (1884-1885) విద్యావివేకములు లేని స్వాతంత్ర్య మనర్థదాయకమే కాని క్షేమకరము కాదు గనుక పార్లమెంటుతో సంబంధము సామాన్యజనులకుఁ గలుగఁజేయు నిమిత్తము పుట్టిన చట్టములను సార్థకపఱుప నుద్దేశించి, దేశము నందలి బాలురందఱును విధిగాఁ బాఠశాలలకుఁ బోయి విద్యాభ్యాసము చేయవలెనని శాసించి, వారి సుఖావాసమున కనువగు మందిరములను దేశమంతటఁ గట్టించిరి (1870).

పార్లమెంటులోని సభ్యుల యేర్పాటునుగూర్చి యెన్నిచట్టములు పుట్టినను సభ్యులను నియమించు స్వాతంత్ర్యముగలవారు లంచములు పుచ్చుకొని నీతితప్పి వర్తించుచుండిరి. పార్లమెంటులో సభ్యత్వము సంపాదించుకొన నాశించువారు వోటరులకు లంచమిచ్చి తమ పేరు వ్రాయించుకొనుచుండిరి. ఇందుచే నిట్టి దురాశను లేకుండఁ జేయుటకై వోటరుల కిష్టమైనవారి పేరు చీటిమీఁదవ్రాసి గోప్యముగా నొక పెట్టెలోనుంచు పద్ధతి యేర్పఱుపఁబడెను. ఇంతటితోడను లంచములుగొను దురభ్యాసము పోలేదు. వోటుచీటిమీఁద వ్రాయఁబడిన పేరును నితరులు తెలిసికొనుటకు వీలులేకపోవుటచే నిద్దఱు సభ్యత్వమునకుఁ బ్రయత్నము చేయునప్పు డెవరికిఁ దగినట్లువారికి నవుఁ జెప్పి, యుభయులయొద్దను నీతిమాలినవోటరులు లంచములు పుచ్చుకొనుచు వచ్చిరి. ఇటీవల పదిసంవత్సరముల నుండి లంచమిచ్చిన వారికిని పుచ్చుకొన్నవారికిని కఠినదండనమును విధించునట్టి చట్టములు చేయఁబడుటవలన నీ దురాచారము తొలఁగలేదు.

ఐర్లాండు దేశము వారివలన మనరాణీకాలములో మిగుల కల్లోలము జరిగెను. ఆంగ్లపార్లమెంటు సభవారితో సంబంధములేకుండ స్వతంత్రముగా రాజకార్యములను దీర్చుకొనుట కైర్లాండులో పార్లమెంటు కావలెనని వీరుచే యుచున్న సంరంభమునుగూర్చి యిదివఱకె చెప్పబడియున్నది. ఇప్పుడమె రికాదేశమునుండి యుద్ధభటులను సాహాయ్యము తెచ్చుకొని యైర్లాండు నలుగడ లను, అమెరికాలో కెనడాయను నుత్తర భాగములయందును, ఇంగ్లాండునం దును నొక్కపారిగా కొమ్ముపెంచి, దొరతనమువారికి నొప్పులుకలుగఁజేసి తమ యపేక్షలను దీర్చుకొనవలెనని యైర్లండుదేశమువారు కుట్రచేసిరి. జనబాహుళ్యముయొక్క కూటముచే జరుగవలసిన యుక్తికుతంత్రములు బయలుపడక దాగవున్నను దొరతనమువారికిఁజాడ పొడఁగని యెదిరించఁగా మబ్బువిడిపోయినట్లే మూకలు విడిపోయిరి (1867). ఐర్లాండు ప్రజలలో నూటికి డెబ్బదియయిదుగురు కాథోలిక్కుమతస్థులు. తక్కిన పాతికమం దియు ప్రాటెస్టంటులు. ఈప్రాటెస్టంటుల యారాధనార్థ మీదేశమున నేర్పఱుపఁబడిన దేవాలయములను, ఆచార్యులను, బోషించుటకైత్తె మామత మునకుఁ బ్రతిపక్షులైన కాథోలిక్కు మతస్థులనుండి పన్నువసూలు చేయఁ బడుచుండెను. మఱియు కాథోలిక్కులకు భూములుండఁగూడదని రాజశాసన ముండుటచే ప్రాటెస్టంటు భూస్వాములు క్రూరులై విధించిన కఠినమైన శిస్తు లిచ్చుటకొడఁబడి ప్రాటెస్టంటుల భూములనుగొని కాథోలిక్కులు సాగుచేసికొని బ్రతుకవలసిన వారైరి. పంటలు చెడిపోయినప్పుడు బ్రతు కు తెరువుగానక యాకటిచెల్లిన నీసేవ్యగాంచుచు మఱింతబాధలపాలగుచుం డిరి. ఐర్లండుప్రజల యిల్లుమలకీ రెండును బ్రధానకారణములని యూ హించి వాని నివారణమునకై గ్లాడ్‌స్టను మొదలగు లిబరులపార్టివారు ప్ర యత్నము చేయుచుండిరి. అందుచే పార్లమెంటులో నీపార్టివారి యధికా రము స్థిరపడినతోడనే 1869 సం॥ లో కాథోలిక్కులు ప్రాటెస్టంటుల దేవాలయములకుఁబన్నులియ్యనక్కఱలేకుండ శాసించఁబడెను. సేద్యభూముల విషయమై ఐర్లండు రయితులక్షేమముకొఱకు 1870 సం॥ లో నొక

చట్టముపుట్టెను. కవులుభూములను మరమ్మతు చేసిన రయితులు కవులు వదలుకొన్నను, ఇనాందారులవలన భూమి నుండి తొలఁగించఁబడినను, చేసినమరమ్మతునకుఁ దగిన పరిహారము రయితులు భూస్వాములవలనఁ బొందునట్లును, ఇనాందారులువిక్రయించుట కొడఁ బడినయెడల రయితులు మాన్యమును నిలుపుటకు వలయుధనము దొర తనమువారు రయితులకప్పిచ్చునట్లును, నీశాసనమును విధించుచున్నది. ఐన నింతటితో రయితులకుఁ దృప్తి కలుగలేదు. తాము సేద్యము చేయు భూములయందుఁ బూర్ణమైనస్వామ్యము తమకే కలుగవలెనని రయితులాశించి యుండిరి. ఇంతవఱకుఁ దమకోర్కెలను దొరతనమువారు నెఱవేర్చలేదని రయితులు మఱింత యల్లరులకు దిగిరి. ఆంగ్లేయులతోను విడఁబడి స్వరా జ్యమును సంపాదించుకొనుటకు వారు బద్ధకంకణులైయుండిరి. తమ కోర్కెలు నెఱవేర్పఁబడునంతవఱకును వాఙ్గ్లపార్లమెంటులో దేశసేవయు జరుగ కుండునట్లైర్లండునుండి వచ్చినసభ్యులు ప్రతివిషయమును గుణించియు విరామము లేకుండ నధికప్రసంగములు చేసియు, సేవనితలపెట్టినను బహుభం గుల నాక్షేపణలను, ఖండనములను జేసియు, ననేకవిఘ్నములపనిఁ జెడఁగొట్ట నారంభించిరి. ఇట్లుచేసినయెడల విసిగివేసారి తమకోర్కెల నెఱవేర్చెదరని వారియభిప్రాయము. ఇంతటితో నూరకుండక, రయితుల సేద్యములో నున్న భూములనుండుభూస్వాములస్వామ్యము లేకుండఁజేసితమకే స్వామ్య మునిలుపుకొనవలెనని వారియభిప్రాయము. ఈయుద్దేశము నెఱవేర్చుకొను టకుఁ బహుమారు దొమ్మిజరిగించిరి. వీరియుద్యోగమునడఁచుట కప్పుడు రాజ్యభారమును వహించియున్న కన్సర్వేటివుపక్షమువారసమర్థులని యాం గ్లేయులకుఁ దోచినందున వారియాధిపత్యము పోయి లిబరలు పార్టివార ప్రాభవము బయలుపడినది.

ప్రజాక్షేమకరముగాఁ జట్టములను జేసినయెడల నైర్లండుదేశస్థుల కల్లోల మణఁగునని గ్లాడుస్టను వలపోసి కమీషనరు కోర్టునొకదానిని నూ



విలియము ఇవార్టు గ్లాడుస్టను.

తనముగా స్థాపించి రయితులు భరింపరాకుండఁ గట్టఁబడిన శిస్తులనుగూర్చి విచారణముచేసి తగ్గించునట్లేర్పఱచెను. ఈకోర్టువారు విచారణముచేసి, రయితులకు భూస్వాములచేఁ గట్టఁబడిన శిస్తు నిజముగా దుర్భరమై యున్నట్లు తేలినందున, నూటికి ముప్పది మొదలు ఏబదివఱకు శిస్తులను దగ్గించివేసిరి. తమ యల్లరివలన నిట్టి లాభము కలిగినది గనుక మఱింత గోలవెట్టిన యెడల దొరతనమువారు కంపితులై భూస్వాములకుఁ బరిహారమిచ్చి సేద్యభూముల యందు వారికిస్వామ్యమురద్దుపఱచిరయితులకేభూములను గట్టిపెట్టుదురని దురాశపుట్టి రయితులు మఱింత దుండగములకు సిద్ధపడిరి. వీరి నడఁచు తెరువు దొరకక దొరతనమువారు నాయకులగువారిని నలువదిమందిని బట్టుకొని ఖయిదుచేసిరి. అందుపై జయిలునుండి వీరు ప్రజలను మఱింత రేపి, దొరతనమువారు పాదాక్రాంతులై రయితులకోరికలను నెఱవేర్చువఱకు భూస్వాములకు కాసయయిన శిస్తు వసూలియ్యవలదని రయితులను ప్రోత్సాహపఱచిరి. దేశములోఁ జాలవఱకు రయితులు శిస్తు వసూలియ్యక నిరాకరించిరి. దొరతనమువారు కఠినదండనములు చేసి వీరి మూఁకల నడంచ మొదలు పెట్టిరి. ఇందునకుఁ బ్రతిహతముగాఁ బ్రజలు చిత్రవధలారంభించిరి. కారాగృహమందున్న ప్రజానాయకులీయల్లరులను శాంతపఱచెదరని యూహించి దొరతనమువారు వారిని విడుదలచేసిరి. భూస్వాములకు శిస్తు వసూలియ్యకుండ రయితులేర్పఱచుకొన్న కట్టుబాటును రద్దుపఱచెద మనియు, సాధ్యమగునంతవఱకు కల్లరులను మాన్పెదమనియు ఖయిదీలు శపథము చేసిరి. ఈ రాయభారములుజరుగుచుండఁగానే యాంగ్ల రాజప్రతినిధిని, (Viceroy) నాతని సాహాయ్య కార్యదర్శిని (Under Secretary) రయితులు క్రూరవధ చేసిరి. (1882). తుదకు సామోపాయములు నిష్ప్రయోజనములై తోఁచినందున, దొరతనమువారు కఠినతవహించి, శిక్షాస్మృతిని నిర్దయతో నమలు జరిపి దుష్టులను దండించుచు వచ్చిరి. ఐనను ప్రజల దౌష్ట్యము మాత్రము సంపూర్ణముగఁ జల్లారలేదు.

స్వరాజ్య స్వాతంత్ర్యము కొఱకు పాటుపడుచున్న యైర్లాండు జను లకు స్వతంత్రముగ నొకపార్లమెంటు నిచ్చి కొన్నికట్టుబాటులతో దాని నాంగ్ల పార్లమెంటుయొక్క యాధిరాజ్యముక్రింద నుంచినయెడల, వాదేశ స్థుల కల్లోల మడఁగునని గ్లాడ్‌స్టను 1886 సం॥లో నీవిషయమున నొకబిల్లును పార్లమెంటుయెదుటఁ బెట్టినప్పుడు మంత్రిమండలివారు బిన్నాభిప్రా యులై వాద ప్రతివాదను లారంభించి యిద్దఱు పనిచాలించుకొనిరి. ఈ బిల్లు శాసనము కాకూడఁదని కన్సర్వేటివు పార్టివారు మీటింగులుచేసి జను లకు బోధింపనారంభించిరి. ఐర్లాండునుండి పార్లమెంటునకు సభ్యులుగా వచ్చినవారిలో ప్రాటెస్టంటు లీబిల్లు శాసనమైనయెడల కాథొలిక్కుల ప్రాభవమువృద్ధియై తమవాసి మొక్కపోవునని భయపడి బిల్లునకుఁ ప్రతిపక్ష ముగా గోలచేసిరి. అందుచేఁ నీబిల్లు రెండవసారి పార్లమెంటులోఁ జదువఁ బడినప్పుడు లిబరలుపార్టివారిలోఁ గొందఱు కన్సర్వేటివులతోఁగలిసి బిల్లును నిరాకరించిరి. గ్లాడుస్టను పార్లమెంటును ముగించెను. క్రొత్తపార్లమెం టునకు నియమింపఁబడు సభ్యులనుబట్టి యైర్లండుస్వరాజ్యము నంగీకరించువా రధికముగా నియమింపఁ బడినయెడల జనాభిప్రాయ మట్టి స్వరాజ్య మునకు సుముఖముగా నున్నట్లును, దప్పినయెడల విముఖముగానున్నట్లును, దేలుననిపార్లమెంటు ముగింపఁబడెను. తుదకేర్పడిన పార్లమెంటుసభవా రైర్లాండు స్వరాజ్యప్రతిముఖులే యగుటఁ జేసి గ్లాడుస్టను పని చాలించుకో వలసివచ్చెను. ఇందునకునిరుత్సాహులై యైర్లాండుదేశస్థులు మరలరయితు లీనాందారులకు శిస్తువసూలీయకుండఁ గట్టుకట్టించఁ బూనుకొనిరి కాని దొర తనమువారు కఠినముగా నిగ్రహదీక్ష వహించి పనిచేయుటచే నీరిప్రయ త్నములు విఫలములయ్యెను.

వీరికెటులైన స్వరాజ్యమిచ్చి తనివిపఱచి ధన్యుఁడనుగావలెనని గ్లాడు స్టను బద్ధకంకణుఁడై యెనుబదిమూఁడు వత్సరముల వార్ధిక్యదినములుపయిఁ బడినను,మరలఁబ్రధానమంత్రిపదవినంగీకరించిపార్లమెంటులోనైర్లండుస్వరా జ్యమునకైనబిల్లును పెట్టి కామనుశాఖవారి యంగీకారమునుబొందిలార్డుశాఖవారి

యెదుటకుఁ బంపెను. లార్డులు తమ యాధిక్యమునకు భంగము కలుగునని భయపడి యీబిల్లును నిరాకరించిరి (1893). ఇప్పుడు గ్లాడుస్టనునకు రెండుమార్గములున్నవి. పార్లమెంటును ముగించి, క్రొత్తపార్లమెంటునకు సభ్యులను నియమింపుఁడని ప్రజలకుఁ దెలియఁజేసి, వారు నియమించు సభ్యులయభిప్రాయము తనబిల్లున కనుకూలముగా నుండునో మాఱుత్రోవ నుండునో చూడవలెను. అప్పుడు పార్లమెంటులో బహుసంఖ్యగలవా రైర్లాండుస్వరాజ్య పక్షమున నున్నయెడల, లార్డుల ప్రతిబంధకము బాధించదు. 1832 సం॥లో శాసనముగఁ జేయఁబడిన మొదటి రిఫారముబిల్లునాటి ముచ్చటయే యిప్పుడును జరుగును. కాలము తప్పి వచ్చినదని నాలుక గఱచుకొని విసుగుకొనుచునైన లార్డులు బిల్లు శాసనమగుట కంగీకరించవలెను. లేనియెడలపార్లమెంటులోనిబహుసంఖ్యాకులమాట పాటించి రాణి యీబిల్లున కనుకూలముగా నున్నవారికి లార్డుపదవులను నిచ్చి లార్డులసంఖ్య పెంపుచేసినయెడల తుదకు బిల్లున కంగీకరించినవారి సంఖ్యయే బలమై బిల్లు శాసనమగును.

ప్రజాభిప్రాయము తానుతలపెట్టిన యైర్లాండుస్వారాజ్యము పక్షమున నుండదేమోయని గ్లాడుస్టనునకు సంశయము కలిగినయెడల, ప్రస్తుత మప్పటికాబిల్లుసంగతి తలపెట్టక చాటునఁబెట్టి కొంతకాలమునకుఁ బ్రజానురాగము తనవంకకు మరలునట్లు ప్రజాక్షేమకరముగఁ గొన్నిచట్టములను జేయించి, ప్రజలు తనబిల్లున కామోదింతురను ధైర్యము కలుగఁగానే తిరుగ నీబిల్లును పార్లమెంటునెదుటఁ బెట్టుట ప్రధానమంత్రి యవలంబించవలసిన రెండవ పద్ధతి.

ఆ కాలచక్రమును బరీక్షించి చూచినచో నీబిల్లును బ్రజలామోదించెదరను నమ్మకము ప్రధానికిఁగలుగలేదు. అందుచే నీవ్యవహారము చాటునఁబెట్టియితర వ్యవహారములను గూర్చి ప్రధాని పనిబూనుకొని యొకసంవత్సరము పనిచేసి 1894సం॥లోఁ బనిచాలించుకొనెను. తరువాత ప్రధానియైనరోజుబరీ ఇంగ్లాండు

దేశమువా రీయైర్లాండువారి స్వరాజ్యమునకుఁ బ్రతికూలురుగానున్నంత కాల మైర్లాండునకు స్వరాజ్యము సిద్ధించదని విడిచిపెట్టెను. వర్తమానమందు రాజ్య తంత్రమును నడపుచున్న లిబరలపార్టివారు కూడ నైర్లాండునకు స్వరాజ్య మిప్పించవలెననిపాటుబడుచున్నారు. కానియింకను గార్యసాఫల్యముకాలేదు.

ఇంగ్లాండునుండి యిండియాకు మెట్టమీఁద నీజిప్టుగుండ వచ్చుట కొక మార్గము గలదు. ఈజిప్టుదేశమునకుఁ దూర్పుగా నరుణసముద్ర (red sea) మున్నది. మధ్య ధరాసముద్రమున కరుణ సముద్రమునకు మధ్య సూయజు కాలువ గలదు. ఈ కాలువ తఱచుగాఁబూడిపోవుచుండును. 1869సం॥లో నీ కాలువ యిట్లు పూడిపోకుండఁ దగునేర్పాటులు చేయుటకు జాయంటు స్టాకు కంపెనీ యొకటి యేర్పడి కాలువ ద్రవ్వఁబడెను. నాటనుండి నింగ్లాం డునుండియు నిండియాకుఁ బ్రయాణము సుకరముగా జరుగుటకు సదుపా యముకలిగెను. దీనిని గనిపెట్టి యాంగ్లదొరతనమువారు సూయజు కెనాలు కంపెనీలో సగము భాగము నా దేశము ప్రభువునొద్ద 4000 000 సవరను లకుఁ విలిచిరి. ఇంతకుఁ బూర్వము ఈజిప్టు కైంచివారి స్వాధీన మందుండెను. ఈసూయజు కాలువ త్రవ్వఁబడక పూర్వమింగ్లాండుమొద లగు దేశముల నుండి యిండియా, చైనా, ఆస్ట్రేలియా మొదలగు దేశములకుఁ బోవు వర్తకుల యోడలాఫ్రికాఖండమునకు దక్షిణపు కొననున్న 'గుడు హోపు' అగ్రమునుజుట్టి సముద్రముమీఁదఁ బ్రయాణము చేయుచు వచ్చి నవి. ఈ కాలువ త్రవ్వఁబడినతరువాతఁ బూర్వపు చుట్టుదారిని విడిచిపెట్టి వర్తకు లీ మెట్టదారి నవలంబించిరి. ఇంగ్లాండునుండి పూర్వ మాలుమానము లకుఁ గాని కలకత్తాకుఁ జేరఁజాలని యోడ లిప్పు డాలుహారములలోఁ జేరు చున్నవి. ఈ కారణముచే సూయజు కాలువ కంపెనీలో నాంగ్ల దొరతనము వారు భాగములను విలుచుటకు వెచ్చించిన ధనమునకు వడ్డీగా దివాణ మునకు విశేషము రివిన్యూ వచ్చు లగుచున్నది. ఈ విక్రయమునాటనుండియు నాంగ్లేయుల కీజిప్టు వ్యవహారములందు శ్రద్ధపుట్టినది.

1879సం॥లో ఈజిప్టు దేశ ప్రభువుయొక్క దుష్పరిపాలనము ప్రజాపీడాకరమయ్యెను. ఆంగ్ల దొరతనమువారికిఁ బూర్వమే ఫ్రెంచిదొరతనమువారీదేశమందుఁ బ్రబలియుండిరి. వారితోఁగూడి యాంగ్ల దొరతనమువారు గూడ నీజిప్టు రాజకార్యములందు జోక్యముపుచ్చుకొని 1879 సం॥లో నీజిప్టు ప్రభువును బదభ్రష్టునిఁ జేసి యాతని కుమారుని ప్రభుస్థానమున నిలిపి యాతనికి ఫ్రెంచి వారొకమంత్రిని, నాంగ్లేయు లొకమంత్రిని సాహాయ్యమిచ్చి, వారిని దప్పించుటకా ప్రభువున కధికారము లేకుండఁజేసి, యాదాయవ్యయముల నీమంత్రిద్వయము చక్కబెట్టు నట్లేర్పఱచిరి. ఈ యేర్పాటు రాజునకు సమ్మతమే కాని, అంతదనుకఁ దమయిచ్చవచ్చినట్లు జనులను బీడించి ధనవంతులగుట కలవాటుపడిన స్వదేశోద్యోగస్థులకు సరిపడలేదు. స్వరాజ్యము నిలిపెదమని ప్రతిజ్ఞలు పలుకుచు నొక స్వదేశ సేనానాయకుఁడు బయలుదేరి కాల్బలమును గూడఁ గట్టుకొని, క్రొత్తగా నిలుపఁబడిన ప్రభువును ఖయిదుచేసి, విదేశమంత్రులను దేశమునుండి వెడల నడచెను (1882). ఈతని నణఁచుటకు ఫ్రెంచివా రాంగ్లేయులతోఁ గలసిరాక వెనుకపట్టిరి. అంతట స్వదేశీయులు పెచ్చుపెరిఁగి యూరోపియులను పేరులేకుండ వధించిరి. ఆంగ్లేయు లందుమీఁద నాగ్రహముగొని సేననంపి దేశము నాక్రమించుకొనిరి. స్వరాజ్య ప్రతిష్ఠాపనాచార్యుఁడగు నా సేనానాయకుని, నాతనికి సహకారులగు ప్రముఖులను, ఖయిదుచేసి సింహళద్వీపమునకు వెడలఁగొట్టి పదభ్రష్టుఁడైన రాజపుత్రుని మరల సింహాసనమందుంచిరి. ముందిట్టి దుండగముల కవకాశము లేకుండ నాంగ్ల దొరతనమువా రీజిప్టునం దొక రక్షక సేనను నిలిపిరి. అంతట సౌడను ప్రాంతములందు మతావేశపరవశుఁడొకఁడు తాను ప్రపంచాంశమం దవతరించుననని మహమ్మదీయులు నమ్మెడు 'మహాది' యను ప్రవక్తనని చెప్పుకొనుచు, నాకాలమునఁ బ్రజలను బాధించుచున్న యీజిప్టు రాజకీయాధికారులనుండి దేశమును రక్షించెదనని బయలుదేరెను. ఈతనిచుట్టును మూగిన ఫకీరుల దండీజిప్టు దొరతనమువారి బంట్లనోడించెను. ఆంగ్ల సేనానాయకు లిద్దఱు వారికడ్డమురాఁగా వారి నిద్దఱను దునుమాడి

తుదకు విసివి వేసారి ఆంగ్ల దొరతనమువారు సౌడను ప్రాంత భూములను వానిగతికి వదలిపెట్టిరి.

ఈజిప్టురాజు 1896 సం॥ ప్రాంతములయందు సౌడను మండలమునుండి ఫకీరులదండును వెడలఁగొట్టిస్వాధీనము చేసికొనవలెనని ప్రయత్నము చేయగా నందున కాంగ్లదొరతనమువా రామోదించిరి. ఫ్రెంచిదొరతనమువారి కీవార్త కర్ణశూలమై సోకినందున దీని నడ్డుపెట్టుట కనేక ప్రయత్నములు చేసి తుద కీయుద్ధమున నీజిప్టురాజునకు వలయు ధనము దొరకకుండఁ గుతంత్రములఁ బన్నిరి. ఆంగ్ల దొరతనమువా రారాజునకు 5000 నవరసు లప్పిచ్చి యాతని యుద్ధయాత్రను సాగించిరి. ఈ దండయాత్రిజయప్రదముగాముగిసెను(1898). అందునకుఁ బ్రతిఘాతముగ నాంగ్ల వర్తకులేర్పఱచుకొన్న దారుల నడ్డుపెట్టి ఫ్రెంచివారు కొంత ప్రదేశము నాక్రమించుకొనుట కనేక భంగుల సేనాసమూహములను నంపుచువచ్చిరి. అట తూర్పుతట్టున నీఫ్రెంచివారు సాయము దేశముమీఁదికి దళముకొనివెళ్లి దాని నాక్రమించుకొనుట కారంభించి కొండొకవడి కాంగ్ల దొరతనమువారితో 1898 సం॥లో సఖ్యపడిరి. మఱికొంత కాలమునకు ఫ్రెంచిసేనాపతి యొకఁడు నూఱ్వుర సైనికులవెంటఁబెట్టుకొని, 'ఆఫ్రికామధ్య భాగమునుదాటి ఫషోడాపట్టణము నాక్రమించుకొనెను. ఈరూపమునఁ గ్రమక్రమముగా నైలునదీప్రాంతములయందుఁ గొంతప్రదేశమును స్వాధీనమం దుంచుకొనవలెనని ఫ్రెంచివారు సమకట్టిరి. ఈసేనాపతి నాఫ్రికానుండి పారిస్సునకు మరలివచ్చునట్లుత్తరువు చేయనియెడల యుద్ధము ప్రారంభమగునని నిశ్చయముగా నమ్మవచ్చునని యాంగ్లప్రధాని ఫ్రెంచిదొరతనమువారికి వర్తమానము పంపెను. అందుపై ఫ్రెంచిదొరతనమువారు పర్యాలోచనచేసి, తమమిత్రుఁడగురష్యారాజు తమకుసాహాయ్యము చేయుట కొడఁబడకపోవుటచేతను, స్వదేశమందలి రాజకార్యము లప్పుడు తమకాందోళనముకలుగఁజేయుటచేతను, నాంగ్లేయులతో ఫ్రెంచివారు 1889సం॥లో సఖ్యముచేసికొని నైలునదీప్రాంతభూముల

యం దాంగ్లేయులు రాజ్యమును జెల్లించుకొను నట్లంగీకరించిరి. ఇండియా దేశమునకు ఫ్రెంచివారివలన నాపద గలుగకుండఁ గాపాడుకొనుటకే యాంగ్ల దొరతనమువారి కిన్ని కష్టములు గలిగినవి.

1887 వ సంవత్సరము జూను 21 వ తేదితో రాజ్ఞిగారి ప్రభుత్వ కాల మేఁబదిసంవత్సరములునిండెను. ఈసుదినజ్ఞాపకార్థముగా సకలదిగంత వ్యాప్తమైన విశాలరాజ్య విస్తారమం దెల్లెడలను బండుగలుచేయఁబడెను. రాజ్ఞిగారిసామంతదేశములనుండియుత్తమాధికారు లనేకు లానాఁడు లండను నగరమున జరిగినయుత్సవము నలంకరించిరి. ఈరాజ్ఞీమతల్లిని దలఁచుకొనుచు నామె యేలుబడిలో నారోగ్యైశ్వర్యములననుభవించుచుఁ గృతజ్ఞులై యున్న కోట్లప్రజలు పండుగలుచేసికొని యామె నకళంక హృదయములతోఁ గీర్తించి వినోదించిరి. ఎల్లెడల నైకకంఠ్యముగఁ బ్రజలు కనఁబఱచిన యుత్సాహమే యామె సామ్రాజ్యత్వమును (Imperialism) జాటినది.

ఈయుత్సవములో నాంగ్లేయుల ప్రాభవము బయలుపడువఱకును దొరతనమువారు పరరాజులతో నైయ్యము నపేక్షించి జాగ్రత్తతో మసలుకొనుచువచ్చిరి. ఈనాటనుండియు స్వశక్తి విశ్వాసము హెచ్చి, ధైర్యముతోఁ బరరాజులతో వ్యవహరించుచుండిరి. 1870 సం॥ ప్రాంతములందు నాంగ్లేయులు ఫ్రాన్సు, ఇటలీరాజులతో నైయ్యముగూర్చుకొనియుండిరి. జర్మని, ఆస్ట్రియా, రష్యారాజులేకమై విదేశవ్యవహారములలో నొకరికొకరు సాహాయ్యము చేసికొనుచుండిరి. 1882 సం॥లో నీజిప్టుయుద్ధము పొసఁగినప్పుడు ఫ్రెంచివారు శ్రద్ధతప్పియుండుటచే నాంగ్లేయు లభిమానించుకొని యుద్ధముకొనసాగించి యాదేశములోఁ దమయాధిపత్యమును బలపఱచుకొనుటచే ఫ్రెంచివారిబలము నామమాత్రమైనది. ఇదికారణముగాఁగొని యాంగ్లేయులపై ఫ్రెంచివా రసూయాగ్రస్తులైరి. ఐనను ఆంగ్లదొరతనమువారిని జీటికిని మాటికిని విసిగించుటయేకాని ఫ్రెంచివా రసాహాయ్యులగుటఁజేసి, భీతిగలుగన ట్లేదియుఁ జేయఁజాలకపోయిరి.

అంతట రష్యాచక్రవర్తి రాజద్వేషము వహించిన కొందఱుప్రజలచే 1881 సం॥లోఁ జంపఁబడెను. అతనికొమారునికిని జర్మనుచక్రవర్తికిని సఖ్యము కూడలేదు. అందుచే జర్మను, ఆస్ట్రియా చక్రవర్తులు రష్యాచక్రవర్తినివిడిచి పెట్టి, ఇటలీరాజును దమలోఁ జేర్చుకొనిరి. మారుతోడు కనఁబడక రష్యాచక్రవర్తి ఫ్రాన్సురాజుతో సెయ్యముచేసికొనెను. ఇదివఱకే రష్యాచక్రవర్తి యిండియామీఁదఁ బడు నేమోయని యాతనియెడ నాంగ్లేయులు శంకాశీలురై యుండిరి. ఈజిప్టు వ్యవహారములనుబట్టి యాంగ్లేయులకును ఫ్రెంచివారికి నెడమొగము పెడమొగములుగా నుండెను. అందుచే నీరాజకూటములతో సంబంధముపెట్టుకొనక యాంగ్లదొరతనమువా రుదాసీనులై యుండిరి. అదను గలుగునెడ నాస్ట్రియా, జర్మను, యిటలీ, రాజత్రయము వంకకే యాంగ్లేయు లొరగవలసియున్నది. ఐనను జర్మనుల కాంగ్లేయు లంతగాఁ బ్రేమాస్పదులుకారు. ప్రపంచమంతయు నాంగ్లేయు లావరించుకొనియుండగాఁ, జర్మనులుకూడ జనము స్వల్పముగానున్నచోటులను వెదకి వారిని నాక్రమించుకొన మొదలుపెట్టిరి. ఏకఫలాపేక్షులై పనిచేయుచున్న వీరిద్దఱకును సెయ్య మంతగాఁ గుదురుననుటకు వలనుపడదు. అందుచేదొరతనమువారటురష్యా, ఫ్రాన్సు, రాజద్వయకూటమునుగాని, యిటు జర్మనీ, ఆస్ట్రియా, యిటలీ, రాజత్రయకూటమునుగాని చేపట్టక మాధ్యస్థులై యెవ్వరినినొప్పించక, తామునొవ్వక, తప్పించుక తిరుగుచుండిరి.

విదేశవ్యవహారములలోఁ గొంతకల్లోల మీకాలమునఁ బుట్టినది. ఐరోపాదేశమందలి టర్కీసుల్తాను, అర్మీనియాదేశములో నున్నజనులను వధించుట కుత్తరువు చేసెను. ఈచిత్రవధ 1895-97 సం॥ లలో బాహుళ్యముగాజరిగెను. రష్యాదొరతనమువారి కీయర్మీనియా ప్రజలనాశము సమ్మతమైనందున నూరకుండిరి. టర్కీదేశములో వర్తకము పెంచుచున్న జర్మనుచక్రవర్తి వీరినాశమువలన వర్తకము పెరుగవచ్చునని తలంచి యూరకుండెను. ఫ్రాన్సు, ఇటలీ, అమెరికాదొరతనములవారు కల్లవగపులతో నూరార్చి, అర్మీనియా ప్రజానాశమునునివారణముచేయుటకుఁ దలపెట్టరైరి. ఇంగ్లాండుదొరతనః

వారి కిందువిషయమై జోక్యము కలుగఁ జేసికొనవలె నని తలఁపు గలిగినది గాని, అట్లు చేసినయెడల రష్యాజర్మను ప్రభుత్వములవారితోఁ బోరాటము తెచ్చిపెట్టుకోవలసి వచ్చునని భయము కలుగుటచే వారును నుదాసీనులైరి.

అంట దక్షిణపమెరికాదేశములో నాంగ్లకాలొనీయైన గయానాకును, యూనైటెడుస్టేట్సు అనఁబడు నమెరికా పౌరతనమువారి వశమందున్న వెనిజూలా రాజ్యమునకును మధ్యగానున్న యడవిప్రదేశములో బంగారు గను లున్నవను వదంతి పుట్టినందున, సరిహద్దునుగురించి తగవువచ్చెను. ఈతగవు యుద్ధమునకు దారితీయునట్లు బహ్వారంభసంభ్రమము కలిగినదిగాని, ఆంగ్ల మంత్రిమండలివారు వేగిరపాటు విడచి దూరదృష్టి గలవారై శాంతముతో బ్రవర్తించినందున, పంచాయితీదారుల తీరుమానమును మూలమున తగవు పరిష్కృతమయ్యెను.

మఱియొకమూల గ్రీకురాజు టర్కీప్రభువుతో యుద్ధమారంభించి గ్రీకుదేశమున కుత్తరమున టర్కీప్రభువు స్వాధీనమందున్న మాసిడోనియా మీఁదికి దాడివెడలెను. టర్కీసుల్తాను ముందర గ్రీకురాజు కడునల్పుఁ డగుటచే నీయుద్ధమున 1887 సం॥ నోడిపోయి సఖ్యము చేసికొనెను.

1897వ సంవత్సరము జూన్ 20తేది విక్టోరియా రాజ్ఞియొక్క రాచరికమునకు షష్టిపూర్తియయ్యెను. 1887 వ సం॥ నాటి యుత్సవములవలెనే యీసుదిన జ్ఞాపకార్థ మాంగ్లరాజ్య విస్తారమంతయుఁ బండుగులతో నిండిపోయెను. సామంతదేశములనుండు ప్రభువులు రాజ్ఞిదర్శనము చేసి యుత్సవదినమునందు జోహారువులొనర్చి ప్రభుభక్తి ప్రకటనము చేసిరి. ఈయుత్సవమును డైమండుజూబిలీ యందురు.

ఇంతటితోనైన విదేశరాజకార్యముల యాందోళనము చల్లారలేదు. చైనాదేశముతో వర్తకము చేసి తమదేశములోఁ దయారుచేయఁబడు వస్తువుల నాదేశమున కెగుమతిచేయుటకు సదుపాయములను గుదుర్చుకొను

టక్కై చీనాదేశమందలి రేవుపట్టణములను రష్యా, జర్మనీ, ఫ్రాన్సు, జపాను దేశముల దొరతనములవా రాక్రమించుకొనిరి. ఈవిషయమున నాంగ్లేయు లీరాజమండలికిఁ దీసిపోలేదు. కాని, యాంగ్లేయుల వర్తకపద్ధతులును, ఇతరరాజుల వర్తకమర్యాదలును, భేదముగానుండును. ఆంగ్లేయులస్వాధీనమందున్న రేవుపట్టణముల కొక్క యాంగ్లేయులేకాక యేదేశమువారైనను దిగుమతిసరకులను బంపవచ్చును. తక్కినరాజులట్లుకాక తమస్వాధీనమందున్న రేవుపట్టణములకు దిగుమతియగు తమదేశపువస్తువుల పయిని పన్నులేకుండఁ జేసికొని ఇతరదేశవస్తువులు దిగుమతియైనయెడల వానిపైఁ గతినముగాఁ బన్నులుకట్టుదురు. ఇందువలనఁ దమదేశపువర్తకుల సరకులు స్వల్పధరలకు విక్రయింపఁ బడుట కవకాశముగలిగి యితరదేశస్థులసరకులు దిగుమతికాకుండ నాగిపోవుననియు, నందువలనఁ దమదేశస్థులవర్తకము పెంపగుననియు, నాయాప్రభువుల సంకల్పము. ఆంగ్లేయు లీమర్యాద నవలంబించక, సర్వదేశములనుండియు సరకులేవిధములైన యడ్డములునులేకుండఁ దమదేశమునకునుఁ దమస్వాధీనమందున్న దేశములకును దిగుమతియగునట్లు వర్తకపద్ధతి నేర్పఱచుకొనిరి. విదేశీయులను రూపుమాపవలెనను సంకల్పముతో చైనాదేశపు ప్రజలు దొమ్మిరేగి వారిని జంపనారంభింపఁగా నచ్చట యుద్ధముచేసి వారి నోడించిరి.

ఇంకను విదేశకల్లోలము ముగియలేదు. దక్షిణాఫ్రికాలో బోయరులతో. 1899సం॥లో నొకయుద్ధముప్రారంభమై 1902సం॥లో ముగిసెను. ఈయుద్ధప్రారంభమందు బోయరు లాంగ్లేయులఁ బెక్కుసారు లోడించి చాలబాధపెట్టిరి. ఇన్నిఁటినోర్చుకొని, తుదకు జయప్రదముగా యుద్ధమును ముగించుప్రయత్నములను జేయుచు శత్రుల ముఖ్యపట్టణములను స్వాధీనము చేసికొనునప్పటికి యుద్ధముసాంతమగు లోపలనే 1901 వ సం॥ జనవరి 22 వ తేదిని విక్టోరియామహారాజ్ఞి స్వర్గస్థురాలగుటవలనఁ బ్రజలందఱు దుఃఖసాగరమున మునిఁగిరి. ఆంగ్లసింహాసనము నీసాధ్వీమణి యఱువదిమూఁడు వత్సరము లలంకరించెను. మూఁడవజార్జి యేఁబదితొమ్మిది వత్సరములకంటె నధికముగ రాజ్యముచేయలేదు.

అధ్యాయము 27

వలస దేశములు.

ఆంగ్లేయులు విదేశములకు వలసపోయి వాని నాక్రమించుకొని యాంగ్లదొరతనము వారి యాధిపత్యముక్రిందికి లోఁబఱచుకొన్న సామంత భూములనే మరియొక పేరులేక యాంగ్లనామముతో కాలోనీలని యీ గ్రంథమున వాడఁబడును. ఆంగ్లదొరతనమువా రమెరికాలోని వర్జీనియా మండలమునకు బోవఁ దమదేశస్థులకు 1606 సం॥లో నిచ్చిన మొదటియాజ్ఞా పత్రికతో కాలోనీలు ప్రారంభమయి పదునేడవ శతాబ్దమందు వృద్ధియై పదునెనిమిదవ శతాబ్దమునాటికి విజృంభించినవి. ఇప్పు డాంగ్లదొరతనము వారికి యుద్ధమందు విడిపోయిన సంఘరాష్ట్రము (United States) లనఁబడు నమెరికాదేశము గాక, యైదుచోట్ల నీకాలనీలల్లుకొని యున్నవి. (1) అమెరికాలో నుత్తరదిశనున్న కనడా డొమినియను, (2) దక్షిణపమెరికాకుఁ దూర్పుగా నుత్తరపార్శ్వమునను్న వెస్టు యిండియా దీవులు, (3) కేపుకాలొని కలుపుకొని దక్షిణ ఆఫ్రికాభూములు, (4) ఆస్ట్రేలియా ద్వీపము, (5) న్యూజీలండు ద్వీపము, ఈ యయిదును ప్రసిద్ధిపడసిన గొప్ప కాలొనీలు. కనడా డొమినియనులో (1) అప్పరు కనడా, (2) లోవరు కనడా, (3) న్యూబ్రన్సువిక్కు, (4) నోవస్కోషియా, (5) నార్తువెస్టరన్ టెరిటరీ, (6) బ్రిటిషుకొలంబియా, (7) ప్రిన్సు యెడ్వర్డుద్వీపము అను నేడు సంస్థానములుకూడి యున్నవి. ఇందు ప్రతి సంస్థానమునకును ప్రత్యేకముగ నొక్కొక్కస్థానికప్రతినిధిసంఘ ముండి స్వతంత్రముగా నాసంస్థాన రాజకార్యములను జక్కఁబెట్టుచుండును. సంస్థానములన్నిఁటి సమష్టి మీఁదను రాజకార్యములను బరిపాలించుటకు గవర్నరు జనరలొకఁడు వేఱువేఱుసంస్థానములవారిచే నియమింపఁబడి యావజ్జీవము పనిచేయు సినెటు అనఁబడు సభవారి స్థిరసంఘ మొకటియు నేర్పడియున్నవి. ఒక్కొక సంస్థానమున కిందఱని నియమితులైన ప్రతినిధులతోఁ గూడి

యుండు పార్లమెంటువంటి ఆలోచనసభ యొకటియు, కనడా డొమిని యనువారి సమష్టివ్యవహారముల విషయమై యీసమష్టి ప్రతినిధి సభవారే సర్వస్వతంత్రులయినను కొన్ని విషయములలో నాంగ్లదొరతనము వారికి లోఁబడియుందురు అందుచే వారి పరిపాలనపద్ధతి కలోనియలుగవర్న మెంటు, ఫెడరలుగవర్నమెంటు అనివాడఁబడును. దీనిని దెనుగునవిశిష్టస్వరా జ్యపద్ధతియని చెప్పవచ్చును. రాజకార్య స్వాతంత్ర్యము గలుగుటచేఁ బ్రజలు కృషివాణిజ్యాదులను వృద్ధిచేసికొని దినదినాభివృద్ధిగాంచిసుఖించుచున్నారు.

వెస్టిండియాదీవు లనెడు రెండవ కాలొనీజనుల కంత యభివృద్ధి లేదు. ఈదీవులఁలో జెఱుకుకాఫీపంటలు విశేషముగాఁబెరగును. బానిసల వ్యాపారము విరివిగా సాగుచున్నప్పు డీదీవులకు వలసవచ్చిన యాంగ్లేయు లీబానిసలను గూలీలుగా నుపయోగించుకొని స్వల్పవ్యయమునకే విలువగల పంటలను బండించుకొని భాగ్యవంతులైరి. 1832 సం॥లో బానిసలవ్యాపారము మాన్పఁబడిననాఁటనుండియు వ్యవసాయవ్యయ మధికమై వీరికి లాభముకొంత తగ్గిపోయినది. ఇంతియుకాక విదేశవస్తువులపయిని దిగుమతిపన్ను నాంగ్లే యులు కట్టక యితరదేశములవారికి వర్తకసౌకర్యము కలుగఁజేయుటచే, జర్మనుఫ్రాన్సుదేశములవారు చెఱుకుపంటల శ్రమపడిపండించ నక్కఱ లేకుండ, బీటుమొక్కలనుండి పంచదారవంటి తియ్యనిపిండి తయారుచేసి పంచదారకంటెఁ దక్కువధరకు విక్రయింప నారంభించిరి. ఇందువలన దీవులలోనున్న కలోనియనులు మఱింతదుర్గతికిఁ బాలైరి. ఇటీవల పొగాకు, కోకో, కొన్నిపండ్లజాతులు, విశేషముగా నీదీవులయందు బండిం చఁబడుచు వచ్చినవికాని, అందువలన వీరిదుర్గతి మూలమట్టుగాఁ దొలఁ గినదని చెప్పవీలులేదు.

దక్షిణాఫ్రికా కాలొనీలనఁబడు మూఁడవకాలొనీలస్థితి దినదిన ప్రవర్ధ మానముగనే యున్నది. 1815 సం॥ నాటికి కేపుకాలొనీయను ఆఫ్రికా దక్షిణ భాగమును, పశ్చిమోత్తరదిశనున్న యైదాలు రేవుపట్టణములును, తూర్పుకోన సమీపమున నున్న మారిషసు అను దీవులను మాత్రమాంగ్లేయుల వశమందుండెను.

కేపుకాలొనీ హాలండు దేశము వారి కాలొనీయగుటచే నచట నాంగ్లేయులు స్వల్పముగా నుండుచువచ్చిరి. 1815సం॥లో నీకాలొనీ హాలండు నుండి విడిపోయి యాంగ్లేయుల పరమైనది. నాటనుండియు వీరు గుంపులు గుంపులుగా నచటికి వలసవచ్చి తూర్పుభాగము నాక్రమించుకొని విస్తరించిరి. వీరికిని డచ్చి (హాలండు జనుల నీపేరుతో వాడుదురు) వారికిని తగవులుఁ బ్రబలినవి. 1838 సం॥ లో నచ్చట స్థిరపడిన యాంగ్లేయులకుఁ జోటుచాలక యుత్తరముగాఁ బోయి 'ఆరెంజిరివరు కాలొనీ, నేటాలు' అను రెండు రాజ్యములను స్థాపించుకొనిరి. వారిని వెన్నుదన్ని డచ్చివారుకూడ నచటికిఁ బోయి వారి రాజ్యములను దమ కేపుకాలొనీలోఁ గలుపుకొని మఱింత యుత్తరముగాఁ బోయి ట్రాన్సువాలు కాలొనీ యొకటి స్థాపించుకొనిరి. ఆంగ్లేయు లీప్రాంతములందుఁ గాలు పెట్టినది మొద లాదేశమునందలి స్వదేశజనులగు జూలూజాతివారు వీరితో నిత్యమును గలహము పెంచుకొని పోరాడుచుండిరి. జూలూజాతివారు కొంత నాగరికత ననుభవించువారై బుద్ధిశాలురగు రాజుల యేలుబడిలో నుండి చుట్టుప్రక్కలనున్న యితరజాతులవారిని లోఁబఱచుకొనిరి. వారి రాజాంగ్లేయులను గూడ బెదిరింపనారంభింపఁగా నాంగ్లసేనాపతి యుద్ధమునకు దిగి యాదేశస్థులను సాహాయ్యము చేసికొని పోరి యోడిపోయెను. అందుపై నింగ్లాండునుండి మఱియొక సేనాధిపతి గొప్పదండుతో వచ్చి జూలూరాజు నోడించి యాతని రాజ్యము నాంగ్లదొరతనము వారి పరము చేసెను.

ఈ యుద్ధమునకుఁ బూర్వమే ట్రాన్సువాలు రాజ్యము నాంగ్లేయులు స్వాధీనము చేసికొనిరి. డచ్చి దొరతనమువా రిందున కంగీకరించక తగవులాడి కార్యము కానక 1880 సం॥ లో యుద్ధమునకుడీకొని యాంగ్లేయుల బలగమును రూపుమాపిరి. కేపుకాలొనీలోను నేటాలులోను, నున్న యాంగ్లసేనలు ట్రాన్సువాలులో వారికిసాహాయ్యార్థము బయలుదేరగా, డచ్చివారడ్డగించివేసి మజూబా వెట్టయొద్ద నాంగ్లసేనాని నోడించి యాతని

జంపివేసిరి (1881). అందుపై గ్లాడుస్టన్ డచ్చివారితో సంధిచేసికొని వారి స్వాతంత్ర్యము నంగీకరించెను(1884).

ఇట్లుండఁగా ట్రాన్సువాలులో బంగారుగనులు బయలుదేరుటచే నాంగ్లేయులు మూకమూకలుగా నచటికిఁ జేరికొనిరి. ఈరాజ్యమునకు 'జొహానెసబర్గు' అనునది ముఖ్యపట్టణము. ట్రాన్సువాలు రాజ్యము నేలుచున్న డచ్చిదొరతనమువా రీగనులను ద్రవ్యలాభమునొందలేకపోయిరి. అయిన నాంగ్లేయు లట్టిలాభమును బొందుట కిష్టపడరైరి. విద్యా వివేకసంపద యెంతయున్నను ఆంగ్లేయులను గొప్పయుద్యోగములకు దూరముచేసిరి. రాజకార్యములలోను, ఆదాయవ్యయములలోను ఆంగ్లేయులకు జోక్యమియ్యరైరి. పన్నులుకట్టుటలో నాంగ్లేయుల యభిప్రాయములనుగాని కష్టసుఖములనుగాని పాటింపరైరి. ప్రభుకోటిలోనివార మనియు, రాజకార్యైకదక్షులమనియు, పాలితప్రజలకుఁ దమతో సమాన స్వాతంత్ర్య స్వామ్యము (Rights) లులేవనియు మూఢాభిప్రాయములను బాటించి, డచ్చిదొరతనమువా రాంగ్లేయులను గ్రించుదనముతోఁ జూచుచువచ్చిరి. డచ్చివారి దుష్పరిపాలనమునకాంగ్లేయులు సహింపఁజాలక 1895సం॥లో 'జమైసను' అనువాని నాయకత్వముక్రింద నైదువందల యాశ్వవారులను బోగుచేసికొని ట్రాన్సువాలురాజ్యముమీఁదికి దాడివెడలిరి. డచ్చివారి నిఁకబోయరులని వాడుకము. బోయరు లాంగ్లేయ యాశ్వికసేన నోడించి ఖయిదుచేయఁగా వారాయుధములను శత్రువులకర్పణచేసి ప్రాణములను దక్కించుకొనిరి.

జమైసనుయొక్క దండయాత్రతో నాంగ్లదొరతనమువారి కాఫ్రికాలో ననేకకష్టములు సంప్రాప్తములయ్యెను. బోయరుల కాంగ్లేయులమీఁద జాతివైరము ప్రబలమయ్యెను. బోయరుల కధ్యక్షుఁడు క్రూగరు ఆంగ్లేయులతో యుద్ధము తప్పదని నిశ్చయించుకొని యైరోపానుండి యాయుధములను విరివిగాఁ దెప్పించి యాతఁడు యుద్ధసన్నాహమునం దుండెను. ట్రాన్సువాలు రాజ్యమునకు దక్షిణమునకున్న ఆరెంజిరాజ్యమువా రీతనికి

చోడ్పడి యాంగ్లేయులతో యుద్ధము చేయుట కొడఁబడిరి. ఆరెంజిరాజ్యమునకు దక్షిణముననున్న కేపుకాలొనీలోని బోయరులుకూడ వీరితోఁ గలసిరి. ఆంగ్లేయుల ప్రభుత్వము బోయరులందఱకును గంటక ప్రాయముగ నుండి స్వరాజ్యాభిమానము మిన్నుముట్టెను. జమైసను దండయాత్ర జరిగిన రెండుసంవత్సరములవఱకు నాంగ్లేయులు రాజ్యాంగ స్వాతంత్ర్యములను బోయరులతో సమముగాఁ బొందుటకు రాయబారములు నడపుచుండిరి. ఆంగ్లేయుల కట్టిస్వాతంత్ర్యము నియ్యఁగూడదని బోయరుదొరతనము వారికిఁ బిట్టుగియుండెను. అందుచే బోయరులవలన దమకుఁ గార్యసిద్ధి కాదని నిశ్చయించుకొని, విక్టోరియారాజ్ఞి కాంగ్లేయులు 21000 మంది సంతకములతో నొకపిటీషను బంపుకొని తమకు బోయరు ప్రభుత్వమువారివలన రాజకీయస్వాతంత్ర్యమిప్పింపుమని కోరుకొనిరి. (1899). 1884 సం|| లో గ్లాడుస్టను బోయరుల స్వాతంత్ర్య మంగీకరించినప్పుడు, ఆంగ్లదొరతనమువారికి బోయరుదొరతనమువారిమీఁద నెంతవఱకధిరాజ్యము నిలపెట్టఁబడినది? ప్రస్తుతమాఫ్రికాలోనున్న యాంగ్లేయుల కష్టములెట్టివి? —అను రెండువిషయములనుగూర్చియు బోయరు ప్రెసిడెంటు క్రూగరును, ఆంగ్లరాజప్రతినిధియు నొకచో సభచేసి చర్చించిరి. ఆంగ్లేయులకు రాజకీయస్వాతంత్ర్యము నిచ్చువిషయములో నుభయులకును భిన్నాభిప్రాయములేర్పడినవి. ఐదు సంవత్సరములాఫ్రికాలో నివసించిన యాంగ్లేయులకు బోయరులతో సమాన స్వాతంత్ర్యము లుండవలెననియు, బోయరుల ప్రతినిధి సభలో నాంగ్లేయ ప్రతినిధులుకూడఁ జేర్చుకొనబడవలెననియు నాంగ్లరాజప్రతినిధి పట్టుపట్టెను. బోయరుల ప్రతినిధిసభలో ముప్పదియొక్కరు సభ్యులుండిరి. ఈసభకయిదుగురు నాంగ్లసభ్యులనుమాత్ర మంగీకరించెదననియు, నేడుసంవత్సరములాఫ్రికాలో నివసించిన యాంగ్లేయులకు మాత్రమే బోయరులతోడి సమాన స్వాతంత్ర్యమిచ్చెదననియు, నట్టియాంగ్లేయులు మఱికొన్నికట్టుబాటులకు లోఁబడవలెననియు క్రూగరు పట్టుపట్టెను. ముందెన్నఁడైన బోయరులకు నాంగ్లేయులకును దగవులు పుట్టినయెడల నుభయులును నొక విదేశరాజును

బంచాయితీదారుగాఁ గొనుకొనవలెననికూడ క్రూగరు కోరెను. బోయరు లాంగ్లదొరతనమువారికి లోఁబడినవారేయని యాంగ్లేయులునమ్మియుండుటచే వారితోఁదగవువచ్చినప్పుడు మఱియొకదేశపురాజుయొక్క పంచాయితీకిలోఁ డుట ఆంగ్లదొరతనమువారికిఁదలవంపులుగా దోఁచెను.అందుచేక్రూగరుకోరిన పంచాయితి పద్ధతి కంగీకరించినయెడల, బోయరులమీఁద నాంగ్లేయులాధి రాజ్యత వదలుకొనినట్లగును. ఆ కారణముచే క్రూగరు చెప్పినపద్ధతుల కాంగ్లరాజప్రతినిధి యంగీకరించఁడయ్యెను. కాఁబట్టి బోయరులతో యుద్ధముచేయవలసి వచ్చెను.

దక్షిణఫ్రాఫికాలోనున్న యాంగ్లేయులసేన 6000మాత్రముండెను. బోయరు వీరులు 75000 మంది యుండిరి. బోయరులబలమింతఁగా నుండునని యెఱుఁగక యాంగ్లదొరతనమువారు 20000 మంది యుద్ధభటులను మాత్రము యుద్ధమునకుఁబంపిరి. నెటాలు మండలములో మాఫికెంగు, కింబర్లె పట్టణములం దున్న 12000 మంది యాంగ్లసేనమీఁదికి బోయరులుగవిసి వారినోడించిరి. ఆంగ్లసేన రెండుభాగములుగావిడిపోయి డండీ, లేడీస్మిత్తు, అను స్థానములకు బోఁగా బోయరులుమార్గమున మఱిరెండుయుద్ధములలో నాంగ్లేయుల నోడించిరి. ఓడిపోయిన యుద్ధభటులనుఁగూడ దీసి యాంగ్లనాయకుఁడు తిరుగ బోయరులను దలపడెనుగాని వారిధాటికి నిలువలేక లేడీస్మిత్తు పట్టణము నకుఁ బారిపోవలసివచ్చెను. వీరు గమ్యస్థానమును జేరుకొను లోపలనే మఱి యొక బోయరుసేన యడ్డమై వారిని చెఱఁబెట్టిరి.

అట లేడీస్మిత్తులోని యాంగ్లసేనను బోయరులు ముట్టడించి ఫిరంగు లనువారిపైబారుపెట్టికాల్చుచువెలుపలినుండి వారికాహారపదార్థములు కాని, సేనాసాహాయ్యమును గాని చేరకుండనడ్డగించిరి1896సం॥లో9 తేది సెప్టంబరుమొ దలు తే 16 ది సెప్టం బరువఱకు ఆంగ్లసేన మిక్కిలి కష్టములనుభవించెను. వీరి సాహాయ్యార్థము పంపఁబడిన యాంగ్లభటులు మూఁడు చోట్లబోయరులవలన నోడింపఁబడిరి. ఈ వార్త యింగ్లాండునకు బోయి యుద్ధభటుల నందఱను సమ

కూర్చియుఁ గాలోనిలను సాహాయ్యము కోరియు, దేశమందలి వాలంటిరు భటులను బిలిపించియు నాంగ్లదొరతనము వారు మహాట్టహాసముచేసి, లార్డు లాబర్ట్సు అను వృద్ధసేనాధిపతిని నాయకునిగా నియమించి, అతనికి లార్డు కిచనరును తోడుచేసి ఆఫ్రికాకుఁబంపిరి. 1900సం॥ జనరలు బుల్లరను నాంగ్ల వీరుఁడు లేడీస్మిత్తులో బాధలపడుచున్న సేనకు సాహాయ్యార్థము బయలు దేరి మూఁడుదినములు బోయరులతో యుద్ధము చేసి యోడిపోయెను. మఱి రెండుసార్లు వేలువేలు త్రోవలగుండ లేడీస్మిత్తునకుఁ జేరఁబ్రయత్నము చేసెనుగాని బోయరుల ధాటికాగలేక వెనుకకు మరలెను. నాలుగవసారి మఱియొకమార్గముపట్టి యెనిమిదిదినములు బోయరులతోఁబోరి క్షామపీడితులై దిగులుపడియున్న యాంగ్లభటుల కన్నపానముల నిచ్చి బుల్లరు రక్షించెను. బోయరు లంతట లేడీస్మిత్తుముట్టడిని జాలించి యుందుండిమరలిపోయిరి.

బోయరుల భటసమూహము లంతయు 75000 కంటె నెక్కువలేదు. యుద్ధప్రారంభమునుండియు నాంగ్లేయుల కపజయమే కలుగుచుండుట చూచి, లార్డులాబర్ట్సు 200,000 మంది యశ్వవారులతో 'ఆరెంజిఫ్రీస్టేటును' ట్రాన్సువాలు రాజ్యమును ముట్టడించి, బోయరుల ప్రెసిడెంటగు క్రూగరును నోడించెను. అందుపై నాతఁడు హాలండుదేశమునకుఁ బోవలసివచ్చెను. క్రాంజి మొదలగు బోయరుల మహావీరులునుగూడ నిట్లే యోడిపోయిరి. అందుచే 1902 సం॥ మేనెలలో బోయరులుసంధిచేసికొని, ఆత్మరక్షణార్థము కొన్నియాయుధములను మాత్ర ముంచుకొని తక్కిన యుద్ధపరికరముల నాంగ్లేయులకిచ్చివేసిరి. యుద్ధప్రారంభమునుండియు బోయరు లాంగ్లేయులకుఁ జేసిన యపకృతులను క్షమించి, దేశమునందున్న బంగారుగనులనుస్వాధీనము చేసికొని ఆంగ్లేయులు యుద్ధసమయమున నాశముచేసిన బోయరుల వసతులను బాగుచేసికొనునిమిత్తము 3000000 సవరనులను బోయరుల కాంగ్లదొరతనము వారనుగ్రహించిరి.

ఆస్ట్రేలియాద్వీప మాంగ్లేయుల నాలుగవకాలోనీ. ఆంగ్లదేశమున ద్వీపాంతరవాసదండనపాత్రులైనదోషస్థుల నీద్వీపములకుఁబంపుచుండెడివారు.

అందుచేఁ గొంతికాలమువఱకు నీద్వీపములకు వలసవచ్చుట నిందాపాత్రముగా నుండుటచే నాంగ్లేయు లిచ్చటకు వచ్చుటకు వెనుకఁదీయుచుండిరి. 1864 సం॥లో దండింపఁబడినదోషస్థులనీద్వీపమునకుఁబంపుట దొరతనమువారు మానుకొని దానికిఁ బట్టియున్న నిందనుదొలఁగించిరి. అప్పటినుండియు నాంగ్లేయులు వేలకొలఁదిగా నిచ్చటఁజేరి కాలక్రమముల నాదేశవాసులను రూపుమాపిరి. న్యూసౌతువేల్సు అను నీద్వీపము యొక్క దక్షిణభాగమునందు లోకమునందలి బంగారుగనుల నన్నిఁటిని మించిన సువర్ణపుగనులు బయలుపడినవి. ఇటమూగిన జనసంఖ్యనుబట్టి యీభాగమును దక్షిణభాగముల నుండి వేఱుచేసి విక్టోరియా యను పేరుపెట్టిరి. ఈగనులనుండి 4000000 సవరనుల విలువగల బంగారము ప్రతిసంవత్సర మెగుమతి చేయఁబడును. ఈద్వీపముయొక్క యితరభాగములయందునుగూడఁగొలఁదిగనో గొప్పగనో బంగారుగనులు బయలుపడినవి. అందుచే ద్వీపమంతట పల్లెలు వృద్ధియై పట్టణములుగా మారిపోయినవి. ఈగనులలోఁ బనిచేయుటకుఁ గావలసినవారికంటె నధికముగా జనసంఖ్య వృద్ధియైనది. ఈబంగారుగనులు బయలు పడకపూర్వ మీద్వీపమునఁ బ్రవేశించినవారు సేద్యము చేసికొని గొఱ్ఱెలను బెంచుటతప్ప మఱియొక వృత్తి లేక యొక్కొక్కఁడు వేయియకరముల చొ॥ భూమినాక్రమించుకొని నివాసము లేర్పఱచుకొనిరి. గనుల కాశించి యీద్వీపమును జేరిన మిక్కిలి ప్రజలకు వ్యవసాయమే గతియై పూర్వపు మాన్యస్వాములతోఁ బోరాటములు పెట్టికొని భూమికొఱకుఁ దగవులాడుచువచ్చిరి. ఇట్టిమాన్యస్వాముల సంఖ్యకంటె వ్యవసాయపు నేలకొఱకుఁదగవులాడు రయితుల సంఖ్యయే యెక్కువయ్యెను. ద్వీపమంతయు న్యూసౌతువేల్సు, టాస్మేనియా, వెస్టు ఆస్ట్రేలియా, సౌతు ఆస్ట్రేలియా, విక్టోరియా, క్వీన్సులాండు — అను నాఱుభాగములుగా విడిపోయియున్నది. దక్షిణభాగములు శీతలప్రదేశములగుటవలన నాంగ్లేయులకు వాసయోగ్యములయి యున్నవి. ఉత్తరభూము లుష్ణప్రదేశములగుటవలనఁ జైనావారిని గూలీలనుగాఁ బెట్టుకొని ధాన్యములను జెఱకుపంటను పైరుచేయించుదురు. ద్వీపముయొక్క

మధ్యభాగములకు నీటివసతి తక్కువగుటచే వ్యవసాయమునకు పనికిరాక యడవిలో నిండియుండును. పైని జెప్పఁబడిన యారుభాగములును బ్రతినిధి సభలమూలమున నేనికది స్వతంత్రమై రాజకార్యములను జరుపుకొనుచున్నది. అన్నిభాగములకును సమష్టిమీఁద నొక ప్రతినిధి సభయొక్క యాధిపత్యముక్రిందఁ గనడా డొమినియనువలె ఫెడరల్ దొరతనము నేర్పఱుపఁ బ్రయత్నములు జరుగుచున్నవి.

ఆస్ట్రేలియా దీనికి దక్షిణ దిక్కునఁ దూర్పుకొననున్న న్యూజీలండు ద్వీపము పైదవగొప్ప కాలొనీ. ఇందుత్తరమున నొకటియు, దక్షిణమున నొకటియు, దీనికి దక్షిణమున చిన్నద్వీపము మఱియొకటియు మూఁడుద్వీపములు గలిసియున్నవి. విక్టోరియారాజ్ఞి కాలములోనే 1839 సం॥ లో మొదట నాంగ్లేయు లీద్వీపములకు వలసవచ్చిరి. ఆస్ట్రేలియాలో స్వదేశవాసులంతఁగా లేకుండుటచే దానినాక్రమించుకొనుట కాంగ్లేయులు విశేష శ్రమపడ నక్కఱలేకపోయినది. ఈ న్యూజీలండు దీవులయందట్లు గాక, మెయోరీలను స్వదేశవాసులు వేనవేలు వసించియుండిరి. వీరుక్రూర స్వభావము గలవారును, కడుబుద్ధిశాలురును బరాక్రమమహితులు నగుటచే నాంగ్లేయు లీద్వీపములలోఁ గాలుపెట్టినదిమొదలు ముమ్మరు యుద్ధము చేసి యాంగ్లేయులను వెడలఁగొట్టి స్వదేశమును గాపాడుకొనవలెనని మహాబలపరాక్రమములతో యుద్ధము చేసిరిగాని బలాఢ్యులగు నాంగ్లేయుల ముందఱ నిలువఁజాలక పోయిరి న్యూజీలండువారికి పార్లమెంటులో నలుగుర సభ్యులను నియమించుకొను నధికారమిచ్చి, వారికిఁ గొన్ని మడిమాన్యములిచ్చి ఆంగ్లదొరతనమువా రీద్వీపము నేలుచుండిరి. ద్వీపములు మూఁడును నాలు వేర్వేఱు భాగములుగా విభజింపఁబడి యొక్కొక్క దానికిఁ బ్రత్యేకముగ నొక్కొక్క ప్రతినిధి సభయేర్పడెను. ఈసభలే రాజకార్యములను గొంతకాలము నెఱవేర్చెను. 1875 సం॥ లో నీవేర్వేఱు ప్రతినిధి సభ లొక్కటిగాఁ జేయఁబడినవి. ఆస్ట్రేలియావలెఁ గాక యీదీవులయందు నీటివసతి బాగుగానుండుటచే సమశీతోష్ణములుగలిగి యాంగ్లేయు

లకు వాసయోగ్యముగా నుండును. ఈదీవుల నుండియే మాంసము విశేషముగా నింగ్లాండునకు కెగుమతి యగుచున్నది. మనదేశమునందు నల్లమందు, సురాపానద్రవ్యములు, ఉప్పు, వ్యాపారములు దొరతనమువారిచేఁ జేయఁబడుచున్న ట్లీదీవులలో (ఇండస్ట్రి) వర్తకము మొదలగు పనులన్నియు దొరతనమువారిచేత నే చేయఁబడును.

పైనిజెప్పిన కాలొనీలుకాక సుమాత్రా జావా మొదలగు నీస్టిండియా దీవులును, ఇండోచీనామలయభూములును, పినాంగుమలాకా సింగపూరు దీవులును గూడ నాంగ్లేయుల యాధీనములో నుండెను.

కలొనియను లోకప్పుడాంగ్లదేశమునుండి కాలొనీలకు వలసపోయిన వారలే కనుక నింగ్లాండు దేశస్థులతో నేకభాషావాచకులును, ఏకమతాభిమానులును, ఏకజాతి సంభూతులునైయుండిరి. అందుచే వారిలో వారికన్యోన్యానురాగమును నభిమానమును విడిపోలేదు. దూరభారమును దగ్గించుటకు నిసుపదారులును తంతిమార్గములును నేర్పడియున్నవి. ఎచ్చటనే దేశమునవున్నను ఆంగ్లజనుల కపాయము గలుగకుండ నాంగ్లదొరతనము నారభిమానించుకొని కాపాడుచున్నారు. ఆంగ్లదొరతనమువారికి బోయరులతో యుద్ధము సంప్రాప్తమై పరాజయముగలిగినప్పుడు కాలొనీలలోనున్న యాంగ్లేయులు మాతృదేశముపై నభిమానముంచి ఆఫ్రికాకు సాహాయ్యము నేనలనంపిరి. ఈకారణములచేఁ బైనివివరింపఁబడిన కాలొనీలనుండి యాంగ్లపార్లమెంటునకును బ్రతినిధులను దెచ్చుకొని ఆంగ్లరాష్ట్ర సమష్టి రాజకార్యములను నందఱకనుకూలముగాఁ బరిష్కరించుకొనుచు, నాంగ్లదేశరాజే యాంగ్లజనవాసితమయిన ప్రదేశముల కన్నిఁటికి రాజై నాజ్ఞ చెల్లించుచుండునట్లును, ఏకాలొనీ వారా కాలొనీయొక్క ప్రత్యేక రాజకార్యములను బ్రత్యేకము జక్కఁబెట్టుకొనుచు నాంగ్లదొరతనము వారికిఁ బన్నులనియ్యనక్కఱలేకుండ స్వతంత్రముగఁ బనిచేసికొనునట్లును, రాష్ట్రసమష్టిమీఁద ఫిడరల్ పాలనాపద్ధతిని నెలకొల్పవలెనని యాంగ్లరాజకార్యదీక్షులు ప్రయత్నములుచేయుచున్నారు. లార్డు కిచనరును నిట్టిఫిడరల్ పాలనావ్యూహమునకు నాయకునిగాఁ గొంఁదిదినముల క్రిందటనే యేర్పఱచుటచే నాంగ్లేయుల సంకల్పములు నెఱవేరుచున్నవని చెప్పుటకు సంతోషమగుచున్నది.

అధ్యాయము. 28.

ఉపసంహారము

ఇండియాదేశము - స్వరాజ్యము.

ఆంగ్లదేశ రాజ్యాంగనిర్మాణచారిత్ర మింతవఱకు సవిస్తరముగ వివరింపఁబడినది. ప్రపంచమందలి యితరదేశములం దిప్పుడు వెలసియున్న రాజ్యపద్ధతులన్నిటికంటెను నాంగ్లరాజ్యపద్ధతి బహుశ్లాఘాపాత్రమును, ప్రజలకు నెక్కుడు శ్రేయోదాయకమును నని నిశ్చయముగఁ జెప్పవచ్చును. రాజువలనఁ బ్రజలకుఁగాని, ప్రజలవలన రాజులకుఁగాని, సంపన్నులవలనఁ బేదలకుఁగాని, యధికారాధిక్యతవలన నెట్టియాపదయుఁ గలుగకుండఁ గాపాడుటకాంగ్లరాజ్యపద్ధతికంటె నుత్తమసాధనము లేదు, పరరాజులవలని యపాయము గలుగకుండ దేశమును రక్షించుకొనుట కాంగ్లమహాజనులయందున్న దేశాభిమానమే పెట్టనికోటవంటిది. మతభేదము లెన్నియున్నను, బేదసాదల తారతమ్యమెంత యున్నను, దేశీయు లందఱియందును జాత్యభిమానము (National feeling) నైకమత్యమును జక్కఁగాఁ బాదుకొనియున్నవి- ప్రప్రథమమున జమీదారులే ప్రముఖులై రాజు నిరంకుశాధికారమును జేపట్టకుండఁ బ్రతిఘటించుటయుఁ దరువాత జమీదారులంతరించి ధనాధికులును భూస్వాములును వారిస్థానమునఁ బ్రవేశించి ప్రజాక్షేమమును గాపాడుటయు, నానాటికి కృషివాణిజ్యాదులు వృద్ధియైనకొలఁది కోటీశ్వరులును గాక కూటిపేదలును గాక యైశ్వర్యవంతులగు మాధ్యమికగృహస్థులు ప్రముఖులై రాజ్యతంత్రమును దేశమునకు క్షేమకరముగ నడపుటయు, మొదటి 'రిఫారము ఆక్టు' వలన నిట్టి రాజకార్యదక్షత సామాన్యజనులకుఁగూడ వ్యాపించుటయుఁ గట్టకడపట పట్టణవాసులలోఁ బ్రతిగృహస్థునకును, బల్లెలలో వ్యవసాయమే జీవనముగాఁగల ప్రతిరయితునకును, ఫాక్టొరీలయందుఁ గూలిచేసికొని జీవించు కూలివాండ్రకునుగూడ, నిట్టి రాజకీయ వ్యవహారస్వాతంత్ర్యము గలుగుటయు, నాంగ్లదేశీయులపాలిటి మహా

భాగ్యమని నొక్కి చెప్పవలసియున్నది. ఇట్టిభాగ్యలక్ష్మీవీరికి లభించుటకు వీరు జర్మనీదేశమునుండి వలసివచ్చి యాంగ్లభూమియందుఁ గాలుపెట్టినది మొదలుగా నేటివఱకును నిరంతరాయముగాఁ బాటుపడి, రాజనీతిని బ్రజాప్రతినిధిప్రభుత్వ పక్షముగామార్చుకొని ధన్యులైరి. ఇప్పుడువర్ధిల్లుచున్న రాజ్యాంగనిర్మాణము వీరుమఱియొక దేశమువారినుండి క్రొత్తగాఁదెచ్చి పెట్టుకొన్నదిగాక, యాంగ్లదేశమునకు రాకముందే వారనుభవించుచున్న రాజకీయాచారములను గాలానుగుణముగ వృద్ధిచేసికొనియేర్పఱచుకొన్నదే యని వేఱుచెప్పనక్కఱలేదు. అన్నిదేశములందువలెనే యాంగ్లదేశమునందును రాజులుదైవాంశ సంభూతులనియు, వారుచేసినదెల్లను బ్రజలచే శిరసావహింపఁ బడవలెననియు, మతాచార్యులు దేవునికి సాక్షాత్ప్రతినిధులనియు, మూఢసిద్ధాంతములు బయలుదేరి కొంతకాలము దేశమును బాధించినవి. ఆంగ్లజనుల నలంకరించుచున్న సుగుణసంపదయే వారిని గాపాడి వారిదేశమున కీపీడలు లేకుండఁ దొలఁగించినది. కాఁబట్టి యాంగ్లేయుల గుణసంపదకు మూలబీజమును వాచకులు గ్రహింపవలెను.

మనుష్యునకు నితరప్రాణులతోఁబాటు స్వార్థపరుఁడై పరుల కష్టసుఖముల నాలోచింపక పాటుపడు ప్రవృత్తిధర్మ (Principle of struggle for existence) మొకటియుఁ బరార్థప్రాప్తినిగోరి యైహికార్థమును లక్ష్యపెట్టని శీలముగలిగి ప్రవృత్తిధర్మమునకు విరుద్ధమగు నివృత్తిధర్మ (Principle of altruism) మొకటియు,నీరెండుధర్మముల నేదోయొకదాని నవలంబించుటకు స్వాతంత్ర్యముగల యిచ్ఛా (Freedom of will) శక్తియు, నివృత్తిధర్మమును బ్రవృత్తిధర్మమునుండి వేఱుచేసి మనస్సునకు గోచరింపఁజేయు సాక్షిచైతన్యమును (Conscience) గూడనున్నవని హిందూవేదాంతులును పాశ్చాత్య పరిణామవాదులును (Evolutionists) సిద్ధాంతీకరించియున్నారు. ఈరెండుధర్మములను సమానములుగా నుపయోగించుకొనుచు, నివృత్తిధర్మముల కనుకూలముగాఁ బ్రవృత్తిధర్మములను నడపుకొన్నయెడల, మనుష్యుఁడు పురుషార్థపరుఁడై, స్వతంత్రుఁడై, న్యాయైక

శీలుఁడై, పరోపకార సంకల్పుఁడై, ధైర్యసాహసములు గలవాఁడై, పరాక్రమశాలియై స్వశక్తివిశ్వాసమును, నాత్మగౌరవమును గలవాఁడై యిహపరసౌఖ్యముల ననుభవింపఁగలఁడు. కేవలము ప్రవృత్తిధర్మములనే ప్రధానము చేసికొని నడచుకొన్నయెడలఁ దామసగుణము వృద్ధియై యహంభావము, దంభము, లోభము, స్వప్రయోజన పరత్వము, స్వజాత్యభిమానము, పరద్వేషము, క్రౌర్యము, గర్వము మొదలగు రాక్షసగుణములు పట్టువడి, కీర్తిపౌరుషములకుఁ జెడి,యధోగతి పాలగును. కేవలము నివృత్తిధర్మములను పాటించి ప్రవృత్తిధర్మముల నాదరింపనియెడల, నేలవిడిచి సాముచేయువాఁడై,యిహపరములకుఁజెడి, తామసగుణమువృద్ధియై, దైన్యము, దాస్యము, దురభిమానము, పిఱికితనము, కుత్సితము, నిరుత్సాహము, క్రియాశూన్యత, జడత, మొదలగు హేయగుణముల కాటపట్టగును. ప్రవృత్తిధర్మము మనుష్యునకు స్వస్వధర్మములను (Personal rights) బోధించును.నివృత్తిధర్మము పరులయెడలఁ బాటింపవలసిన విధులను(Duties) బోధించును.

ఆంగ్లేయులకును, హిందువులకునుగల తారతమ్యమును సుకరముగాఁ దెలియజేయుట కీతత్త్వవివరణ మిచట చేయఁబడినది. ప్రవృత్తిధర్మములను లక్ష్యముగా నుంచుకొని ప్రతిమనుష్యునకుగల మనోబుద్ధులను వృద్ధిచేసికొనవలెననియు, సృష్టిలో మనుష్యుఁడు పరతంత్రుఁడుగాక స్వతంత్రుఁడై స్వబుద్ధినడపినట్లు నడచుకోవలెననియు, ఈశ్వరునికిని ఈశ్వరాంశమైన యాత్మసాక్షికిని (నివృత్తిధర్మమునకును) దప్ప పురుషుఁడు పరశక్తికిదాసుఁడుకాఁగూడదనియు,నాంగ్లేయులనుష్ఠించుపరమధర్మములు. స్వేచ్ఛానుసారము మతవ్యవహారములను జరుపుకొనుట కాంగ్లరాజ్యములో నాటంకములు గలుగగాఁ గొందఱాంగ్లేయు లమెరికా దేశమునకు వలసపోయియచ్చట తమ స్వాతంత్ర్యమును గాపాడుకొనుటయుఁ దమయాలోచనము నంగీకారమును లేక యాంగ్లపార్లమెంటువారు ,తమపయిన విధించిన పన్నుకట్టుకోమని నిరాకరించి యాంగ్లదొరతనమువారి నెదిరించితాము స్వతంత్రరాజ్యమును సంపాదించుకొనుటయు, పార్లమెంటుయొక్క యధి

కారములు దిగఁద్రొక్కి నిరంకుశముగ నేలఁదలఁచుకొన్న రాజులతో నిరంతరముగాఁ జిరకాలము ప్రజలు పోరి సిద్ధసంకల్పు లగుటయు, మతవిషయమున పోపుయొక్క నిరంకుశశ్రీముఖములను లక్ష్యపెట్టక యతనియాచారత్వమును దొలఁగించుకొనుటయు, నిట్టిమహావీరచరితము లన్నియు వీరియందుఁ బాదుకొనియున్న చిత్తప్రవృత్తిధర్మ స్వాతంత్ర్యశీలముచేతనే వారనడపఁగలిగిరి. ఈగుణము వారియందుండుటచేతనే వారికాత్మగౌరవము, స్వశక్తివిశ్వాసము, దృఢప్రతిజ్ఞయు, ధైర్యమును మెండుగానున్నవి. ఇట్లని వీరాత్మప్రవృత్తినే (Individualism) కేవలము పాటించినవారుగాక నివృత్తిరూపములైన యంతరాత్మధర్మములను బ్రవృత్తిధర్మముతో సమముగాఁబాటించువారుగనుకనే, వారిచరిత్రలో వారిస్వేచ్ఛావృత్తి కెన్నియడ్డములు వచ్చినను వారించుకొని, ప్రపంచమున నెక్కడ యేజాతివారు స్వేచ్ఛాసంపాదనకొఱకుఁ బాటుపడుచున్నను, వారికిశరణమిచ్చి, పరోపకారమే పరమార్థముగాఁగలిగి బానిసలవ్యాపారమును మాన్పించి, దేశకంటకులగు నధికారులను రూపుమాపి, విషయలోలురై చెడిపోక, ప్రపంచచరిత్రలో నిరుపమాన యశోవిశాలురై వర్థిల్లుచున్నారు. స్వశక్తి విశ్వాసము గలవారగుటచే, వారియందుపాయకల్పనము, సాధనసంపాదనము, క్రియాదీక్షమొదలగుక్రియాంగకలాపము వారిసొమ్మై విజయలక్ష్మిని వారికి వశవర్తినిఁజేసెను. ప్రవృత్తిధర్మములకుఁ దోడునీడలై వారిలో నివృత్తిధర్మములు పెంపొందుటచే వారియందుఁ బరోపకారశీలము (Altruism) వృద్ధియై, యెండలనక, కొండలనక, నాగరికులనక, ముష్కరులనక, వారిమతాచార్యులు సకలదేశములకునుబోయి, సకలభాషలను నేర్చి, ప్రపంచమంతయు వ్యాపించి, వారుకాలుపెట్టిన ప్రదేశములను దమబుద్ధిబలముచే బాగుచేసి విద్యావివేకములను వెదజల్లినారు. వీరికిమనోనిగ్రహము మెండుగానుండుటచే, వీరుప్రాయికముగాఁ బూర్వాచార పరాయణులుగా నుందురు. ఐనను నివృత్తిధర్మ సంపద యెక్కుడుగాఁ గలిగిన యొకతెగవారు కాలానుగుణముగ మనసాంఘిక రాజకీయాచారములను

మార్పుచేసి, దేశమందుజడత్వము (Stagnation) పీఠము గట్టుకొనకుండఁ గాపాడవలెనని సంకల్పించుచుండుటయుఁ బ్రవృత్తిధర్మసంపద యెక్కుడుగాఁగలిగిన మతియొకతెగవారు రెండవతెగవారి ప్రయత్నములలోని లోపములను గనఁబఱచుచువారు విశృంఖలముగాఁ బోకుండ జాగ్రతపెట్టుచుండుటయు, నుభయపక్షములవారును, దమతమయభిప్రాయములను జెల్లించుకొనవలెనని పూనుకొని ప్రజాబాహుళ్యమునకు హితబోధ చేయుటయు, నీ చరిత్రలోమనము చూచియున్నాము. ఇందువలననే వారుజడత్వములేక యభివృద్ధిపరంపరల నందుచున్నారు.

ఆంగ్లేయులకున్న స్వతంత్రతా శీలముయొక్క ఫలముగావారిప్రవర్తనమునకు దారిచూపినడపుటకుఁ దమహృదయము నేనమ్ముకొందురుగానిపరతంత్రమును జోరనిచ్చి యితరుల నిబంధనలను గౌరవించరు. మనదేశీయులలో నట్లుకాదు. ప్రతిమనుష్యునకును, బ్రవృత్తిధర్మములతోఁబాటు నివృత్తిధర్మములుండుటవలన, నెంతవఱకుఁ బ్రవృత్తిధర్మముల నడపవలెనో, యెంతవఱకు నివృత్తిధర్మముల మూలమునఁ బ్రవృత్తిధర్మములను నిగ్రహింపవలెనో, యెవరిబుద్ధికివారికే తోఁచునని యాంగ్లేయుల మతము. మనదేశస్థుల కట్టి స్వశక్తి విశ్వాసములేదు. మనలో బయలుదేరిన స్మృతులు మన ప్రవృత్తిధర్మములను నడపుటకు మార్గము లేర్పఱుచుచున్నవనియు, సంసారులకట్టి మార్గములను గనుగొనుటకు శక్తిలేదనియు, శాస్త్రనియమముల ననుసరించి మతసాంఘిక వ్యవహారములను మనము జరుపుకొనవలెననియు వేలకొలది సంవత్సరములనుండి మనలోఁ బాటింపఁబడుచున్నపరమధర్మమై యున్నది. ఆంగ్లేయులవలె మనకాత్మగతులు ప్రమాణములు కావు. శాస్త్రమో, ఆచారమో, దయ్యమో, దేవతయో, పురోహితుడో, జ్యోతిషమో, పంచాంగమో, మనకన్నివిషయములందును నిదిదారియని చూపినవిధి (Duty) ననుసరించి మనము నడచుకొనుటకే యలవాటు పడియున్నాము గాని, తినుటకు గాని, తిరుగుటకు గాని, బట్టకట్టుకొనుటకు గాని మనకు స్వతంత్రము లేదు. ఇట్లుమనకున్న స్వస్వధర్మములను (Personal

rights) బట్టి వర్తించుట కలవాటుతప్పి, మనయందున్న నివృత్తిధర్మములను గాక, మనకంటె నితరము లగు శాస్త్రవిధుల (Duties) యందుఁ బరమ గౌరవముతో మనము యుగములనుండి నడచుకొను చున్నాము. అందుచే రాజకీయ వ్యవహారములందు మన రాజుల కాలములో మనకుజోక్యము లేదు. ఈకారణములచే మనవారి మనోవృత్తులు పోయినదారినే పోవుచు,జడత్వము (Stagnation) నొంది నూతన పర్యాలోచన కవకాశము నియ్యకపోయినవి. శాంతము, వైరాగ్యము, పరాపరాధ సహనము మొదలగుకొన్నియుత్తమ సాత్వికగుణములు మనకుఁ బట్టుపడినవి కాని, కేవలము నివృత్తి ధర్మములు పాటించినవారికిఁబ్రాప్తించు పైని వివరింపఁబడిన తామస గుణములుకూడమనలోఁ జిరముగట్టుకొనియున్నవి. మనలోఁ బారమార్థికవృత్తి (నివృత్తి ధర్మము) బ్రాహ్మణులకును, అర్థికప్రవృత్తి క్షత్రియాదులకును నాచారముగాస్థిరపడుటచేబ్రాహ్మణులకు గౌరవమధికమై బ్రాహ్మణ ధర్మములందు క్షత్రియులకునీర్ష్యపుట్టించి క్షత్రియులను గూడ రాజర్షులనుగా మార్చివేసినది. అందుచేఁ జారిత్రముల కందని పూర్వకాలమునందే క్షత్రియులు దేశరక్షణాది క్షాత్రధర్మములకుదూరగులై, కేవలము మానదీక్షాప్రధానమైన యుపనిషద్విద్యలకుఁ గారకులైరి. అందుచే విద్యావివేక సంపదగల వారియందే మనలో నంతఃకరణ విజృంభణము కలుగక పురుషార్థ ప్రవృత్తి యడుగంటి క్షాత్రము రూపుమాసి, స్వగౌరవము తప్పిపోయి పారతంత్ర్యము మనదేశమునకు నంప్రాప్తమయినది.

గ్రీకులు, మహమ్మదీయులు, మునల్మానులు, ఫ్రెంచివారు, పోర్చుగీసులు, ఒలందలు, ఇంగ్లీషువారు మొదలగు విదేశీయులెందరో మనదేశము నాక్రమించుకొని ప్రభుత్వము నడపినారు. ఈవిదేశీయు లందఱిలో నాంగ్ల దొరతనము వలననే మనదేశ మభివృద్ధికి వచ్చినది. పశ్చిమ ఖండమునుండి వచ్చినవారిలో నాంగ్లేయులుతక్క తక్కిన ముగ్గురిలో నెవ్వరు మనదేశమున రాజ్యము చేసినను, వర్తమాన మందు మనదేశమునకబ్బిన యభివృద్ధి కలుగక పోవును. వారివారి దేశముల చారిత్రములనుబట్టియే, ఫ్రెంచివారు

గాని, ఒలందులుగానిపోర్చుగీసు వారుగాని యాంగ్లపౌరతనము వారివలె మన దేశమును వృద్ధిచేయఁజాలరని నిశ్చయముగఁ జెప్పవచ్చును. కాఁబట్టి యాంగ్లేయులు మనదేశముపయి రాజ్యభారము పూనుట యిండియా దేశమునకు మంచిదినములు సంప్రాప్తమగుటకు నీశ్వరసంకల్పము కలిగినట్లే మన మెంచవలసియున్నది. మనవలన వారు వినయము, శాంతము, వైరాగ్యము, ఆత్మవిద్య మొదలగు నివృత్తిధర్మములను నేర్చుకొనుటకును, వారివలన మనము రాజ్యకార్యదక్షత, అర్థికకళలు మొదలగుప్రవృత్తిధర్మములను నేర్చుకొని తిరిగి తల యెత్తుకొనుటకును నవకాశము కలిగినది.

ఆంగ్లేయులు మనదేశమును స్వాధీనము చేసికొనుట కారంభించిన కాలములో రాజ్యము చేయుచున్న తురకలు భోగపరాయణులై రాజ్యభారమును వహించ శక్తిలేనివారైయున్నారు. స్వదేశ సంస్థానాధీశ్వరులైక మత్యములేక సంక్షోభూత రాజకార్య దక్షతలేనివారై యున్నారు. బందిపోట్లు, హత్యలు, ఘాతుకకృత్యములు, స్త్రీలను జెఱపెట్టుట, మతాంతర సహనము లేకుండుట, మొదలగు ననర్థశతము లెల్లయెడలను దేశమును బీడించుచున్నవి. దేశమందలి యిట్టి యల్లకల్లోలముల నణఁచి సుభిక్షమగు సెంట్రిలు గవర్నమెంటు పద్ధతిని నెలకొల్పి, జయైశ్వర్యతోఁబోరాడు విదేశరాజులను బలముడిగించి లోఁబఱచుకొని, దేశమునకు విదేశరాజుల దండయాత్రలవలనిపీడ తొలగించుటకుఁదగు ప్రయత్నములుచేసి, ఆంగ్లేయులు మనదేశమున కెంతేని మహోపకారము చేసియున్నారు. బుద్ధివికాసమున కవకాశము నియ్యక, పోయినదారినే పోవుటకు వలను గలుగఁజేయు పూర్వకాలపు విద్యాభ్యాసము నొకమూలఁబెట్టి మనోవిజృంభణము గలుగఁజేసి వివేకసంపదను బుట్టించు నాంగ్లవిద్యాభాగ్యమును మనదేశమునకుఁ దెచ్చిపెట్టినారు. మనుష్యునకున్న సహజస్వాతంత్ర్య ధర్మములను, నంతఃకరణము యొక్క మహద్గౌరవమును సువ్యక్తముగా బోధించు నాంగ్ల గ్రంథరాజములను మనదేశమందు వెదజల్లినారు. కృషి వాణిజ్యాదులకు వలయు సదుపాయములను వేనవేలుగా సమకూర్చినారు. విక్టోరియామహారాజ్ఞిగారు చక్రవర్తినీ బిరుదమునంది యిప్పటి

కఱువదివత్సరములు నిండకపోయినను నాంగ్లేయుల సంసర్గ భాగ్యముచేత మనకిప్పు డంతఃకరణశక్తియు, స్వామిత్వధర్మ విజృంభణమును, ఆత్మగౌరవమును, స్వాతంత్ర్య ధర్మమాహాత్మ్యమును, బోధపడి నానాటికి లౌకికపారమార్థిక విషయములందుఁ బ్రాచీనమార్గములను సవరించుకొని పురోవృద్ధికి ముందంజవేయవలెనని సంకల్పించుచున్నాము. వేయి సంవత్సరములనుండి ప్రజల విద్యాభివృద్ధులకయి శ్రద్ధపుచ్చుకొను రాజులులేక నిద్రాముద్రివహించియున్న హిందువుల మనస్సు లిప్పుడు మెళకువఁ గనుచున్నవి. పోయినదారినేపోయి జడత్వము నొందియున్న హిందువుల యంతరంగము లిప్పుడు నూతన సంకల్పముల సందడిచేఁ గదలికగలిగి తొట్రుపడుచున్నవి. అభివృద్ధిలేక మ్రాన్పడియున్న వీరిహృదయము లిప్పుడు నూతనోజ్జీవము నొంది పల్లవించుచున్నవి. చెప్పఁబూనుకొన్నచో నాంగ్ల మహాజనులతో మనకు సంబంధము కలుగుటవలన మనదేశమునకుఁ గలిగిన లాభశతము లనేకములు కలవు. అన్నిటికంటెను బ్రధానమైన యొక్క మహాద్భాగ్యమును మాత్రమిచటవక్కాణించి యీవిషయమును విరమించెదము. ఆంగ్లేయవిద్యాబీజములు మనలో నాటుకొనకపూర్వము, మనదేశవాసులు లెక్కలేని వర్ణభేదములచేతను, మతభేదములచేతను, జాతిభేదములచేతను, శాఖాభేదములచేతను, విడిపోయి భేదబుద్ధితోనున్నారము. ఇప్పుడు దైవవశమున నిట్టిభేదబుద్ధికిఁ దీవ్రతతగ్గి భావనారూపమున నైన విద్యాధికులలో సర్వజన భ్రాతృభావమొకింత మొలకెత్తుచున్నది. మఱియుఁ బూర్వమువలె, నేది యెట్లు పోయిన నేమియని యూరకుండి, కాలగతియు, దేశాధిపతుల చేష్టలును, ముష్కర ప్రజల ఘోరములును నెట్లున్నను బని గలుగఁ జేసికొనక, స్వప్రయోజనమునకు మాత్రము పాటుబడుచుండు ప్రమత్తత యిప్పుడు విద్యావివేకములుగల వారియందు నానాటికి క్షీణించుచు, దేశక్షేమముకొఱకుఁ బరోపకారశీలముతోఁ గ్రియాదక్షులై పనిచేయుటకు మనవారు నేర్చుకొన్నారు. అయినను జనబాహుళ్యము వారికి జడత్వముపోయి, సాంఘిక రాజకీయ వ్యవహారములందు జ్ఞానాభివృద్ధియుఁ బూనికయుఁ గ్రియాదక్షతయుఁ, జాగరూకతయుఁ బాదుకొని వారిమూలమున నిండియాకు సుదినములువచ్చుటకుఁ జిరకాలము పట్టును.

ఆంగ్లేయులకు మన దేశము స్వాధీనమైనకొలఁది మన దేశస్థులకును దమకునుగల తారతమ్యమును గనిపెట్టి యప్పుడు మనదేశములో వెలసియున్న రాజ్యపద్ధతులే మనదేశస్థుల చిత్తవృత్తికిఁ దగినవనియు, వారిదేశమందున్న ప్రజాప్రతినిధిపాలనాపద్ధతులు మనకు సరిపడవనియు నిశ్చయముచేసికొని ప్రెసిడెన్సీకొక్క గవర్నరును, గవర్నరునకులోఁబడినడచుకొన శాఖోపశాఖలుగల యుద్యోగస్థులను నియమించి, దేశసమష్టిమీద నన్నిప్రెసిడెన్సీలకును నాయకత్వముపూని యాంగ్లదేశమునందున్న రాజుయొక్కయు, పార్లమెంటువారియొక్కయుఁ జట్టముల నమలుజరుపుటకు గవర్నరుజనరలును నిలిపి సెంట్రిలు గవర్నమెంటును స్థిరపర్చి, పరస్పరవైరములతో నొక పరగణావారు మఱియొక పరగణాలను బాధించకుండ రాజ్యముచేయుచుండిరి. వీరికిఁ బూర్వమిట్టి యేకచ్ఛత్రాధిపత్యము లేకపోవుటచే దేశమునందు నలుగడలను నల్లుకొన్న నల్లకల్లోలమంతియుఁ దొలగిపోయి జనులు సుఖజీవనము చేయుచు విద్యాభివృద్ధియుఁ గృషివాణిజ్యాదులును జేసికొని నానాటి కైశ్వర్యవంతులగుటకు మార్గమేర్పడినది. ఇట్లుకొంతకాలము విద్యావివేకములను సంపాదించుకొని యాంగ్లేయుల గ్రంథరాజములను జదివినకొలఁది మన దేశీయులలో విద్యాధికులు మత సాంఘికాచారసంస్కారముల నారంభించిరి. ఆంగ్లదొరతనమువారు మనదేశమును దేశస్థులను బాగుచేయవలెనని యెంతతలపెట్టినను మనయాచార వ్యవహారములు వారికి బోధపడుట సులభముగా సాధ్యముకానందున, నాంగ్లేయులలోఁ గొంద ఉదారచిత్తులు మనలోని విద్యాధికులను సాహాయ్యము చేసికొని ప్రజలకష్టములను దొరతనమువారికి దెలిఁజేయుటకై యుండియూ నేషనలు కాంగ్రెసు సభనుస్థాపించి దాని ముఖమున దొరతనమువారికి సాహాయ్యభూతులుగా నుండి పనిచేయుచువచ్చిరి. ఈకాంగ్రెసు సభవారి కోరికలు చొప్పున దొరతనమువారు కొన్ని మార్పులను జేసి రాజ్యపద్ధతిని సవరించికొనిరి.

అమెరికా దేశస్థులు తమదేశపాలనావ్యూహములో నాంగ్లదొరతనమువారికి జోక్యములేకుండ విడిపోయి విశుద్ధ స్వరాజ్యపద్ధతిని స్థాపించు

కొనిరి. కనడా మొదలగు వలస భూముల వారాంగ్ల దొరతనమువారి యాధిరాజ్యమునకు లోఁబడి విశిష్ట స్వరాజ్య పద్ధతిని బాటించుచున్నారు. ఆంగ్లవారితో కోవిదులైన మనదేశభక్తులు కాంగ్రెసుసభాప్రయోజనము స్వరాజ్యసంపాదనమేయని గ్రహించి, అట్టిస్వరాజ్య మమెరికాదేశస్థులనుభవించుచున్న విశుద్ధస్వరాజ్యముగా నుండవలెనని కొందఱును, కనడా మొదలగు కాలొనీ లనుభవించుచున్న విశిష్ట స్వరాజ్యముగా నుండవలెనని కొందఱును భిన్నాభిప్రాయులై యున్నారు. వీరి యభిప్రాయము లెంతవఱ కాదరణీయములో నీచరిత్రాంశములను మనము మనస్సునందుంచుకొని యాలోచించుకొనవలెను.

ఈశ్వరావస్థకూడ దాటి యద్వితీయ పరబ్రహ్మత్వా నుభవము కలిగినఁగాని జీవునకు ముక్తి లేదని వాదించు విశుద్ధాద్వైతుల (వీరినే వాడుకలో నద్వైతులందురు) వలె, విశుద్ధ స్వరాజ్య పక్షము వా రాంగ్లేయులకు మనదేశపరిపాలనములో నెట్టిసంబంధమును నుండఁగూడదనియు, సర్వవిషయములందును సంపూర్ణ పాలనాధికారము మనచేతిలోనే యుండవలెననియు, అప్పుడుగాని దేశస్థులకును, దేశమునకును, నిజమైన స్వాతంత్ర్య భాగ్యమును, ఐశ్వర్యమును, గౌరవమును, గలుగవనియు వాదించుచున్నారు. ఈ మతమువారి ప్రయత్నములను గొనసాగించుకొనుటకుఁ గొందఱు దండోపాయశరణ్యులై (physical Force Swarajists) బాంబులు, హత్యలు చిచ్చుపెట్టుట, రాజ్యవిప్లవమున (Revolution) కుద్రేకము పుట్టించు ప్రజాబోధలు చేయుట, మొదలగు ఘాతుక కార్యకరణమునకుఁ బూనుకొనిరి. ఇంగ్లీషువారినందఱను బలాత్కారముగాఁ జంపి దేశమున వారిపేరే లేకుండఁ జేయవలెనని వీరిమహాసంకల్పము. సామోపాయ శరణ్యులగు మఱికొంద (Moral Force Swarajists) ఉదాసీనులై యాంగ్లదొరతనమువారికిఁ బ్రజలు పన్ను లియ్యఁగూడదనియు, వారిచేనియమింపఁబడిన యుద్యోగములు చేయఁగూడదనియు, వారుదేశమందు లేనట్లే ప్రవర్తించుచు వారిరాజ్యపద్ధతిని నడుపుటకుఁబ్రజలేవిధమునసాహాయ్యపడఁగూడదనియు, తటస్థమార్గము

ను బోధించుచున్నారు. ఈయుభయ పక్షములవారికిని నాంగ్లదొరతనము వారియెడల విశ్వాసములేదు.

వీరి మతము సమాదరణీయము కాదు- ఆంగ్లదొరతనమువారిపై విశ్వాసము విడిచిపెట్టుటకు వీరికిఁ బ్రబలకారణములేవు. మన దేశమున కాంగ్లవర్తకులు క్రొత్తగా వచ్చి దేశము నాక్రమించు కొన్నప్పుడు వారవినీతులై స్వప్రయోజనపరులై మనదేశస్థుల యార్థికకళాసంపదను దుదముట్టించి మన దేశమునకెంతేని యపకారమొనర్చినారనుటకు సందేహము లేదు. కాని, వీరి దుష్క్రియల కాంగ్లేయజనసామాన్య మంగీకరించినవారు కారు. రాబర్టుక్లయివు మొదలగు నాంగ్లపురుషసింహులొకరివెనుక నొకరుమనదేశమునకువచ్చిన యాంగ్లేయులు న్యాయవర్తనులై నడచుకొనునట్లు తగుపద్ధతులను నెలకొల్పుటకెంతో పాటుపడిరి. మొదటిగవర్నరు జనరలగు వారనుహేస్టింగ్సుపయి నిందమోపిబర్కు- కామనులయెదుట నుపన్యసించినప్పుడాంగ్లేయప్రజలకాతని పయిఁబుట్టిన క్షాత్రమే యాంగ్ల మహాజనులసౌశీల్యమును న్యాయరతిని జాటుచున్నది. ఎంతటిసత్పురుషునకును నధికారగర్వ ముండకపోదు. అనాయాసముగా నాంగ్లవర్తకులు మనదేశము నాక్రమించు కొనుచుండఁగా మృతజీవులవలె మనదేశస్థులు చూచియూరకున్నప్పుడు స్వార్థపరులైవచ్చిన యావర్తకులు మనకపకృతులు జేయుటయొకవింతగాదు. కాఁబట్టి సెంట్రలు గవర్నమెంటు పద్ధతి యేర్పడక పూర్వమాంగ్లవర్తకులు జరిపిన ఘోరకృత్యములకు దొరతనమువారినుత్తరవాదులనుజేసి, వారిపైవిశ్వాసమువిడిచి పెట్టుటకు మనకుఁ గారణము లేదు- ఇప్పుడురాజ్యభారమును వహించియున్న దొరతనమువారు సాధ్యమైనంత వఱకు మనల నభివృద్ధికిఁ దెచ్చుటకుఁ దగుప్రయత్నములు చేయుచున్నారు. జడత్వము నొంది జీవకళతప్పియున్న మన దేశస్థులకువారు పునర్జీవము గలుగఁ జేసినారు. మనలో బీఠముగట్టుకొనియున్న జాతిమతశాఖాభేదములతో సంబంధములేక తటస్థులైన యాంగ్లేయులే మనల సుఖముగ పాలించి యభివృద్ధికిఁ దీసికొనిరాగలరుగాని సర్వజనసోదరభావముగాని, పరాక్రమముగాని, క్రియాదక్షతగాని, రాజకీ

యవిద్యావివేకముగాని, లేని మనవారు వర్తమానస్థితి యందు రాజ్యభారమును వహింపఁజాలరు. ఆంగ్లేయులరాజరికము క్రింద మనము జాతిమతభేదము లను జాలవఱకు మఱచిపోయి, దేశాభిమానమును వృద్ధిచేసికొని, సంఘీభూత కార్యదక్షతనలనఱచు కొనవలసి యున్నది. అంతవఱకు శాంతము వహింపఁజాలక తొందరపడి మనదేశీయుల కలవాటు లేని స్వాతంత్ర్యరాజ్యధర్మములను మనము తెచ్చిపెట్టుకొన్నయెడల, ఫ్రెంచివారు మొదలగు పశ్చిమ ఖండదేశములవా రాంగ్లేయుల ప్రజాప్రతినిధి పాలనాపద్ధతిని దెచ్చిపెట్టికొని వ్యర్థసంకల్పులై దానిని నిలుపుకో లేక విడిచి పెట్టవలసి వచ్చినట్లే మన ప్రయత్నములును ఫలహీనములగును. ఆంగ్లేయుల ప్రజాప్రతినిధి పరిపాలనాపద్ధతికిఁ జారిత్రములకందని ప్రాచీనకాలమునందే మూలబీజములేర్పడి యున్నవి. ఆబీజములను బెంచినానాటికి వృద్ధిచేసికొని వానిని యుచితరీతి నుపయోగించుకొని వానివలని లాభము నొందుటకు వారు చిరకాలమునుండి యలవాటు పడియున్నారు. ఇట్టి యనుభవమనెడు పాదులేక స్వాతంత్ర్యబీజములు మొలకలెత్తవు. పెరుగవు. ఫలప్రదములుకావు. మఱియు నిట్టివిశుద్ధస్వరాజ్యపాలనాపద్ధతికి సాధారణముగా మూఁడంగములుకలసి పని చేయవలయును. జనులందఱేకభాషావాచకులుకావలయును. ఏకమతావలంబులుకావలెను. ఏకజాత్యభిమానముగలిగి యుండవలెను. అనుభవములేక, యేకభాషావ్యవహారములేక, యేకమతాభిరతిలేక, యేకజాత్యభిమానములేక, ప్రజాప్రతినిధి వ్యవహారమునకు విలక్షణమైన పారతంత్ర్యమే ప్రధానముగాగల సాంఘికరాజకీయాచారముల కలవాటుపడియున్న హిందువుల కీవిశుద్ధ స్వరాజ్యము కంటె ననర్థదాయకమైన పాలనాపద్ధతి మఱియొకటిలేదు. ప్రజ లలవాటుపడియున్న రాజకీయాచారములను మూలముట్టుగఁ దీసివేసి క్రొత్తవానిని దెచ్చిపెట్టుకొన్న ఫ్రెంచివారి చరిత్రమును జూచియున్నాము. ఉన్నయాచారములను నిర్మూలము చేసికోకుండఁ గాలానుగుణముగ జనుల స్థితిగతుల కనుకూలించునట్లు రాజ్యతంత్రమును మార్చుకొనుచు నాంగ్లేయులు వర్ధిల్లిరని చూచియున్నాము. విశుద్ధస్వరాజ్యపద్ధతి యిప్పుడున్న యాంగ్లరాజ్యపద్ధతికి విలక్షణమైనదిగాని యల్పదేహము దీర్ఘదేహమయినట్లు

సహజముగ దానినుండి క్రమాభివృద్ధినొందు స్వభావముగలదికాదు. పూర్వాపరసంబంధమును గాపాడని రాజ్యపద్ధతి మనదేశమునకేకాక యేదేశమునకును సరిపడదు. ఇంతియకాక రష్యా,జర్మనీ,అమెరికా,జపాను,ప్రభుత్వములవారితరదేశములనార్జించుకొని వర్తకసౌకర్యమును సంపాదించుకొనవలెనని కృతసంకల్పులై యదనువెదకుచున్నారు. మన హిందూదేశమున కన్ని వైపుల నుండియు నితరరాజులు దండెత్తుట కవకాశమున్నది. అన్ని దారులను గాపాడు దుర్భరభారము దొరతనమువారి పయిఁబడును. ఆంగ్లేయులీభారము యొక్క గురుత్వమును బాగుగా గ్రహించి సూయజుకాలువలో నగముభాగములను గ్రయముపొందియు, ఈజిప్టు దేశపరిపాలనమునందుఁ బ్రవేశముకలుగఁ జేసికొనియు, పరిషియాదేశమునందలి దారులను జేతఁబట్టియు, అఫుగనిస్థాన ప్రాంతములను గాపాడుకొనియు టిబెటుప్రభువును సుముఖునిజేసికొనియు, మనదేశముపయి నాశఁబెట్టుకొనియున్న పరరాజులతో నైయ్యము గూర్చుకొనియు, నెన్నియోవిధముల మనదేశమునకు శ్రీరామరక్షఁజేయుచున్నారు. మనదేశమునకు శత్రువుకాదగిన రాజమండలియంతయు నాంగ్లరాజ్య విస్తారముతో నెచ్చటనో యొకచోట సంబంధము గలవారగుటచే నాంగ్లేయులే సింహావలోకనము చేయుచు మనదేశమునకు రాగల యాపదలను మున్ముందుఁగనిపెట్టి కాపాడఁగలరు. కాఁబట్టి విదేశసంబంధములందుఁ బనిగలిగి నడపుచుండు రాజ్యాంగమును(foreign office) దేశరక్షకమైన యుద్ధభటశాఖయు, (war office) జగదేకబలాఢ్యులై యున్నయాంగ్లేయ దొరతనమువారి యాధిపత్యము క్రిందనే యుండుట యత్యావశ్యకము. అందుచేవిశిష్ట స్వరాజపద్ధతియే మనకు శరణ్యము. కాఁబట్టి దేశాభిమానులగు వారీశుద్ధస్వరాజ్య పక్షము వారిని నాంగ్లదొరతనమువారికే కాక హిందూమహాజనులకుఁ గూడబద్ధవైరులని భావించిస్వలాభాపేక్షచేతనైన వారిని నిర్మూలనముచేయుటకుఁ దొరతనమువారికిఁ దోడ్పడవలయును-

హిందూదేశముయొక్క భాగ్యవశమున విశిష్ట స్వరాజ్య వాదులగు రెండవతెగవారు దేశమందు బాహుళ్యముగానున్నారు. వీరాంగ్ల దొరతన

ము వారి యాధిరాజ్యము నొప్పుకొనుచు, స్వదేశ రాజ్యకార్యములందుమాత్రము స్వరాజ్య స్వాతంత్ర్యమును గాలక్రమమున జనులొందునకుఁ దగిన విద్యావిక్రమములును గార్యదక్షతయుఁగలిగినకొలఁది నాంగ్లదొరతనమువారి యంగీకారముతో సంపాదించుకొనఁ గోరువారయినందున వీరిమతమునకు మూలసిద్ధాంతము రాజభక్తి. (Loyalty.) ఈ ప్రధానలక్ష్యమును దప్పక, స్వదేశ స్వరాజ్యమును సంపాదించుకొనుటకు వీరుచేయవలసిన తీవ్రప్రయత్నమెంత కాలము పట్టినను, నెంతనెమ్మదిగాఁగొనసాగినను నాంగ్లదొరతనమువారినే నమ్ముకొనుచు కార్యసాఫల్యము నొందగలమని వీరికి దృఢవిశ్వాసముకలదు. కాంగ్రెసు ముఖమున వీరు దొరతనమువారికిఁ దెలియజేసికొను గోరికలను వారవెనువెంట దీర్చకపోయినను, దొరతనమువారికి హిందువుల కార్యసమర్థతను గూర్చి తగిననమ్మకము కుదురుటకుఁ బాటుపడవలెను- విశిష్ట స్వరాజ్య స్వాతంత్ర్యమును బొందుటకుఁ దగినగుణసంపదయు రాజ్యతంత్ర విజ్ఞానమును సంపాదించుకొనవలెను. ఇట్టిలక్షణములనుసముకూర్చుకొనవలసిన భారము మనపయి నెంతోఘనముగానుండగా దొరతనమువారిపయి ద్వేషము వహించుట వివేకముకాదు. మనలనిప్పుడు పాలించుచున్న యెడ్వర్డు చక్రవర్తిగారును, వీరితల్లిగారగు విక్టోరియా మహారాజ్ఞిగారును దగినసమర్థతగలిగినకొలది నాంగ్లేయులతో సమముగా హిందువులకుఁ గూడఁ దగిన స్వాతంత్ర్యముల నిచ్చెదమని వాగ్దానములను జేసియున్నారు. ఆంగ్లరాజ్యభారమును వహించియున్నవారిలో మనచక్రవర్తిగారొక్కరేకాక, ఆయన కాలోచనను చెప్పువారు పార్లమెంటువారుకూడఁ గలరు. పార్లమెంటులో లిబిరలుపార్టీ వారు ప్రాయికముగా నివృత్తిపరులై యితరులకు స్వాతంత్ర్యము నిచ్చుటకు వెనుదీయనివారు. కన్సర్వేటివు పార్టీవారు ప్రాయికముగాఁ బ్రవృత్తిపరులై మార్పులకు జంకుచు, నున్నపద్ధతిలోని సుగుణములనే పరిపరి గణించుచుందురు. ఇందునకుఁదోడుగా మాటలయందును మర్యాదలందును నాచారమునందును మనమాంగ్లేయులకు విలక్షణముగానుండుటచే వారుసామాన్యముగా మన కష్టసుఖములను గ్రహింపఁజాలరు. ఇట్టియవస్థలో

ధము లెన్నియో మనసంకల్ప సిద్ధికిఁ బ్రతిబంధకములుగా నుండగా వేగిరపాటుకూడదనియు శాంతము వహించి విశ్వాసముతోఁ బాటుబడినయెడల కన్సర్వేటివుల వలనఁ గాకపోయినను లిబరలు పార్టీవారి వలననైన మనకు స్వరాజ్యము లభించుననియు నీవిశిష్ట స్వరాజ్య వాదులకుఁ బూర్ణవిశ్వాసమున్నది.

మనదేశమందుఁ బూర్వరాజులెన్నఁడు నేక ఛత్రాధి పత్యముచేసి నడిలేదు. అశోక వర్ధన మహారాజునుగూర్చియు చంద్రగుప్తుని గూర్చియు, నట్టి ప్రతీతికలదు గాని యాసేతు హిమాచలము నేలినవారు రాజ్యమేలిరని చెప్పుటకు విశ్వాసార్హమైనయాధారములేదు. అందుచే మనదేశవాసుల కేకభాషా వాచకము గాని, యేకజాత్యభిమానముగాని వేళ్లుపారలేదు. మీఁదుమిక్కిలి వర్ణమత శాఖా భేదములు స్థిరపడియున్నవి. ఇట్టిచోనభేదము లున్నంతకాలము మనకు రాజకీయస్వాతంత్ర్యము లందని పంక్తీయనితలఁపఁ గూడదు. కనడమండలముల వర్తమాన యితివృత్త మెంతయు మనదేశమువారికి మార్గ ప్రదర్శకముగనున్నది, ఆంగ్లేయులు, ఫ్రెంచివారు, జర్మనులు, రష్యావారు, నార్వేస్వీడను దేశీయులు మొదలగు భిన్నజాతులవారును భిన్నమతముల వారును భిన్నవర్ణముల (దేహచ్ఛాయ) వారు నాదేశమును గాఁణాచిగాఁ జేసికొని, దేశాభిమాన మానినీయులై సకలదేశములకంటెఁ దమదేశమే సర్వవిషయములయందును వాసికెక్కునట్లు వృద్ధి చేయవలెనని పాటుపడు చున్నారు. వీరి నేకము ఖముగఁ జేసియన్యోన్యభేదములను మరపించి యొకప్రయోజనము కొఱకు సంఘీభూతులనుజేయు మహాశక్తి దేశాభిమానమే. ఆంగ్లేయుల యాధిరాజ్యముక్రింద స్వదేశ స్వరాజ్య పద్ధతిని రాజ్యము నడపుకొనుచుండుటచే దేశమం దన్యోన్య కలహములు గలుగునని కాని, విదేశస్థులు దాడివెడలి స్వదేశమందున్న భిన్నజాతుల వారిలో వైషమ్యములు పెంపుచేయుదు రని కాని వారికి భయములేదు. ఇట్లు భిన్నభావము మఱచి యేకీభావముతో నేకప్రయోజనము కొఱకుఁ బాటుపడునట్లా దేశస్థులఁబురికొల్పుచున్న దేశాభిమానమే మనకునుశరణ్యము.

ఆదేశము వారందఱును గలిసి దేశప్రయోజనము కొఱకుఁ బాటుపడుటకు సాధనము వారిపార్లమెంటు. మనదేశమున కట్టి సాధనములేదు. కనడా ప్రజలు వేర్వేరు జాతులవారైనను, నందఱును గొలదిగనో గొప్పగనో రాజ్యాంగ స్వాతంత్ర్యధర్మము లందభ్యాసము గలిగి యాదేశమునఁ జేరినవారగుటచే వారుపార్లమెంటును స్థాపించుకొని రాజ్యతంత్రమును నడపుకొనుచున్నారు. ఒక్కరాజే పరమాధికారిగనుండి యేలినరాజ్యపద్ధతి కలవాటుపడి ప్రజాప్రతినిధి ప్రభుత్వ మర్యాదలకుఁ జిరకాలమునుండి దూరగులమై యున్నమన కిప్పుడట్టి పార్లమెంటును దొరతనమువారియ్యజాలరు. కాఁబట్టి యేకప్రయోజనాపేక్షతో భిన్నవర్ణ మతశాఖలవారగు మనదేశస్థులు కూడి రాజకీయ వివేకమును గ్రియాదక్షతయు సంపాదించుకొనుటకు నేషనలు కాంగ్రెసు తప్పమఱి యొక అచ్చపట్టు మనకులేదు.

కాంగ్రెసు మహావ్యూహమున కంగనిర్మాణము చేయుటకు మనదేశము తొమ్మిదిభాగములుగా విభజింపఁబడినది.—అవి, చెన్నపట్టణము, బొంబాయి, యునైటెడు బంగాళాదేశము, యునైటెడు ప్రావిన్సులు(సంఘ పరగణాలు) నార్తు వెస్టరను ప్రావిన్సులు కలుపుకొని పంజాబు, సెంట్రి ప్రావిన్సులు (మధ్య పరగణాలు), బేహారు బీరారు. బర్మా. వీనికాంగ్ల భాషలో ప్రావిన్సులనిపేరు. మనభాషలో పరగణాలని వాడవచ్చును. ఈపరగణాలలో నేబదియైదు లక్షలగ్రామములున్నవి. ప్రతి గ్రామమువారును గొందఱు ప్రతినిధుల నేర్పఱచుకొని స్వరాజ్యము సంపాదించుకొనవలయునను మహాసంకల్పము ముందుంచుకొని, దానికిసాధనముగామనము దొరతనమువారివలనఁ బొందవలసిన స్వాతంత్ర్యములను గూర్చి చర్చించుటకు గ్రామకాంగ్రెసు కమిటీయొకదాని నేర్పఱచుకొని యీకమిటీవారు తీరుమానములను తాలూకా కాంగ్రెసుకమిటీవారియొక్కయు, వీరుజిల్లా కాంగ్రెసుకమిటీవారియొక్కయు నాలోచనమునకుఁ దీసికొనివచ్చుచుండవలయును. గ్రామ కాంగ్రెసుకమిటీలనుండి కమిటీలకొకరుచొప్పునఁ బ్రతినిధు లేర్పడి, యట్టిప్రతినిధులందఱుకలసి, తాలూకా కాంగ్రెసు కమిటీగాను, వీరినుండి యిట్లే జిల్లా

కాంగ్రెసుకమిటీగాను నేర్పడవలెను. ఇట్టిన్ని గ్రామములవారును, అన్ని తాలూకాలవారును, నొక్క జిల్లాకమిటీగా నేర్పడుటకు భారముగాఁదోఁచినయెడలఁ గొన్ని తాలూకా కాంగ్రెసుకమిటీల ప్రతినిధులుకూడి జిల్లాసబుకాంగ్రెసు కమిటీలుగా నేర్పడవచ్చును. జిల్లాయొక్కటికిఁగొంచెముచొప్పునఁ బ్రతినిధులేర్పడి, యిట్టిప్రతినిధులందఱును జేరిపరగణాకాంగ్రెసుకమిటీగా నేర్పడవలెను. పైని వివరించిన తొమ్మిదిపరగణాలనుండి నియమింపఁబడిన ప్రతినిధులు కూడి సమష్టి నిండియానేషనలుకాంగ్రెసు సభగా నేర్పడవలెను. ఇట్లు సంవత్సరమధ్యాంతముగాఁ బరగణాకమిటీలును, జిల్లాకమిటీలును, తాలూకాకమిటీలును, గ్రామకమిటీలును, జేసినకార్య కలాపమంతయు సంవత్సరాంతమునందు జరుగు నేషనలు కాంగ్రెసు మహాసభయందుఁ జర్చింపఁబడి నిర్ధారణము చేయఁబడిన తీరుమానములు మాత్రము దొరతనమువారికి నివేదింపఁబడును. ఇట్లేర్పడిన కాంగ్రెసుమహావృక్షము శాఖోపశాఖలుగఁ బూనికతోడను బట్టుదలతోడను బనిచేయుటకలవాటుపడినయెడలఁ బ్రజాబాహుళ్యమునకు స్వరాజ్యప్రభుత్వము వారిపయిఁబడు రాజ్యభారము యొక్క స్వరూప స్వభావములు బోధపడును. ప్రతిగ్రామమువారును దేశసమిష్టి ప్రయోజనమే ప్రధానముగాఁ గలిగి స్వప్రయోజనమును మాత్రము చూడకొనక, బహుజనాభిప్రాయమునకు దాసోహములు చేయనలవాటుపడి స్వరాజ్యభారమును నిర్వహింపఁగలుగుదురు. జాతిమత వైషమ్యములు మట్టుపడును. ఆంగ్లేయుల నేదిగ్విజయము చేయించి, ఆంగ్లమహారాష్ట్రములో సూర్యుడస్తమింపడనట్లు రాష్ట్రవిజృంభణము కావించినది యాంగ్ల మహాజనుల సంఘీభూతరాజ్యకార్యదక్షత్వమే కాని వేఱుకాదు ప్రపంచములో నేదేశమందును నాంగ్లేయుల నలంకరించుచున్న యీకార్యదక్షత చూడరాదు. స్వతంత్ర రాజ్యతంత్రమును నడపుటకలవాటు పడిన యాంగ్లేయులిట్టిక్రియాదక్షత్వము మనలో వర్ధిల్లువఱకు మనకు స్వరాజ్యస్వతంత్రమెట్లు ప్రసాదింపగలరు? కాఁబట్టి స్వరాజ్యభారము వహించుటకు వలయు కార్య దక్షత్వమును మనము పయిని వివరింపఁబడిన దేశీయమహాజన సదస్యాంగ నిర్మాణము ననుసరించి పని

చేసి నేర్చుకొన్న యెడల మనసంకల్పతీవ్రతను బట్టియు, మన పట్టుదలను బట్టియు, మన రాజభక్తినిబట్టియు మనము గాలక్రమమున నాంగ్లకొరతనము వారే కనడా మొదలగు వలసదేశములకిచ్చినట్లే మనకును విశిష్టస్వారాజ్య స్వాతంత్ర్యమును బ్రసాదింతురని నిశ్చయముగఁ జెప్పఁగలము.

సంపూర్ణము.

Вă

	మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPa A102B190
పుస్తకం పేరు	భారతీయ రాజ్యాంగ శిల్పులు
తారీఖు	25-10-24
ముందు అట్ట	Yes
వెనుక అట్ట	Yes
మొత్తం పేజీలు	337
పెద్ద సైజు పేజీలు	n/o
ఖాళీ పేజీలు	ci, vii, Bci viii, 80b,224b, 256b, 272b,
లేని పేజీలు	n/o
తయారు చేసినది	Triveni
పేజీలు విడదీసినది	Triveni
స్కాన్ చేసినది	K.Daveen
పరీక్ష చేసినది	lakshmi
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
స్కాన్ చెయ్యనివి	
తప్పులు	n/o
పరిస్థితి	Good